
నెపోలియన్ బోనపార్టి జీవితము

బ్బటు మహాత్మ్యకనుండియాం శ్రీకరణము

ద్వితీయభాగము



గ్రంథకర్త:

కమలరాజు నరసింగరావు.

ప్లిడగు. [illegible] వలి.



ప్రకాశకులు:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము.

1[illegible]12

శ్రీ

మహాశయులారా,

[illegible]వ సంవత్సరారంభము నుండియు [illegible]తము ప్రచు-
[illegible] [illegible] పూర్తిజేయించగలిగితిని ఈ రెండవభాగము-
కూడ చాలకాలము క్రిందటనే అంగీకరించియు ముద్రణా-
[illegible]ము లెక్కడ [illegible]సించి లేకుండుటాదిగాగల యిబ్బందు[illegible]
[illegible]చుటకు వీలుగాయిని నాలోపమును మన్నింప వేడువాడను.
[illegible] [illegible]పురి[illegible]లోని [illegible] రా[illegible] [illegible]శాస్త్రు[illegible]
ముద్రాక్షరశాల ప్రొప్రయిటరు శ్రీ [illegible]విల్లి వేంకటేశ్వరగా[illegible]
[illegible]రు [illegible]కరుణయుం[illegible] రెండవభాగమును తిమ
శ్రీ [illegible] ముద్రాక్షరశాలయం[illegible] [illegible] [illegible]
ప్రచురించినందులకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

OPINIONS

NAPOLEON BONAPARTE, PART ... Mr. K. Narasinga Rao ... *Pleader, Kovur; Printed at the Vag... Press, Kovur.*

The life of Napoleon Bonaparte ... Mr. ... of ... biography written ... proved and ... him ... Is he Napoleon a tyrant? Are the wars ... he was engaged ... selfishness and aggressive spirit ... is ... Mr. ... answers these questions in the negative. The book under review is ... lation of ... Life of Napoleon and has ... its ... rigour and freshness. It is claimed to be the first of ... language and the author has been greatly assisted and encouraged by ... scholars like Messrs. C. R. Reddy, R. Venkatasivudu and K. Venkatappa ... style is very simple and can be easily understood ... isters who ... ism ... be roused by a perusal of ...

THE HINDU, ... pril ... 28 ...

EMPEROR NAPOLEON BONAPARTE'S LIFE, PART II.

Mr. K. Narasinga Rao Pantulu who has already published Part I has ... out Part II of Napoleon's life. I am glad to see that this part ... ritten in the same simple and unostentatious style as Part I, and that it ... interest of the reader. The chapters describing Napoleon's marriage and ... his clemency are particularly well written. Mr. Narasinga Rao has ... in showing to the world what a good and great soul Napoleon was ... withstanding the calumniations heaped upon ... by ... interested nations. I ... that the ... Public will duly appreciate the book ... thus give the necessary ... to the author to complete the work.

R. VENKATASIVUDU, M.A.,

రాజశ్రీ కనపర్తి నరసింగరావు పంతులుగారి సముఖమునకు —

... కాలమున ... తాము ... నెపోలియన్ చరిత్ర ... భాగము చదివితిని. తమ ... మనోహరముగ నున్నది. ... జ్ఞానము గలవారికి సులభముగ తెలియగలమార్గముతో వ్రాయబడినది. ... పురుషుల చరిత్రము ... దేశాంతర ... చరిత్రములను ... చదువుటవలన ... వ్యక్తి వికసించి ... గ్రంథమును త్వరలో పూర్తిజేసిన ... దేశసేవ ...

స్వకీయుఁడు,

వం. వెంకటరంగయ్య, బి. ఏ., బి. ఎల్., ...


Sir,

తాము ... బంపిన ... ప్రతులను ... గ్రంథము ... భాషాంతరీకరణ ... నెపోలియన్ వీరాగ్రేసరుని ... మనోహరముగను విశదీకరించినందులకు తాము సర్వథా ...

Yours most sincerely,

...-29. దేవభక్త లక్ష్మీనరసింహము M. A.,

Lecturer, College, Anantapur.



శ్రీ చక్రవర్తి నెపోలియన్ బోనపార్టిగారి జీవితము.

రెండవ భాగము.

ఇరువదియాఱవ అధ్యాయము

ఇంగ్లండు యుద్ధప్రయత్నములు, స్పెయిన్ రాజు కుట్రలు, నెపోలియన్ సెక్రిటరి, బొలోన్ శిబిరసన్నాహము, ఇంగ్లండు భయకంపములు, నెపోలియన్‌ను హత్యంగావింప నేర్పాట్లు.

నిష్పక్షపాతబుద్ధి చరిత్రకారు లెవ్వరైనను యీ పునర్యుద్ధారంభమునకు కారణ వారని చెప్పి తీరుదురు. నావికాదళసంపన్నులగు ఇంగ్లీషువారు సంకట ములు గలిగింప సమర్థులుగ నుండి వాణిజ్యయోడల పట్టికొనగలిగి రికి లాభకరముగాని ... యము ... వ మదిలో ... లుగ ... ంతులు నెలవెర గ్లండు, నెపోలి ... కారు ... యుండ ... చ్చినట్లు ... మములు ప్రాయి ... యి ... ... యిన ... సింహాసనము లాక ... తివి ... స్థలము వెడలగొట్టి ... యు ... చలేగా ... యుద్ధ

౯ — హానొవరులో (Honover) మీరాజు యలెక్టరుగా లేదా?

౮.—స్విట్జర్లాండులో మీసేనల నుంచితివి గదా?

— స్పెయిన్‌లోని జిబ్రాల్టరులో మీసేనల నుంచియుండలేదా?

౧౦.—ఖండాంతరముల భూఖండముల సంపాదింప దురాశతో నున్నాడవు గదా!

— మీకు పదియుండగ, మా కొక్కటే గదా?

—ఈజిప్టు నాక్రమింపఁ దలచితివిగదా?

— ఇండియానంతయు నీ వాక్రమించికొని యుండలేదా.

అంతట ఇంగ్లండు నెల్సన్ నజీరుడు, 'వాని కాసైన్యమును దీసికొని [illegible]'' "సైన్యము లాయత్తముఁ జేయము. ఈమనిషి నణగద్రొ[illegible] క్కెదము. [illegible] స్వాతంత్ర్యముల నాశన మొనర్చుచున్నది"

[illegible] చరిత్రకారులారా యీబోనపార్టి దుర్మార్గముగ దేశమునంతయు [illegible] ముంచివేయుచున్నాడు అని వ్రాయుడు." అని చెప్పినట్లు పత్రికలో [illegible] వ్రాయబడి యుండినది.

ఫ్రెంచిరాయబారి, [illegible] యుద్ధప్రకటన [illegible] ఇంగ్లండు [illegible] అందులోని [illegible] యుద్ధ [illegible] ఈ [illegible] గోళములే యుద్ధ ప్రారంభము [illegible] ధమసందేశము లయినవి.

ఈనడతచే నెపోలియన్ కోపోద్రేకుడై యా సగముగా [illegible] కాలమందు, [illegible] మంత్రిని పిలిపించి, [illegible] మొదలు 60 సం|| మధ్యనుండు ప్ర[illegible] యింగ్లీషువారి [illegible] దేశమంతట [illegible] సముద్రోపరిభాగములు [illegible] వారి [illegible] ఫ్రెంచివారిని, [illegible] తాకట్టుగనుంచవలెనని [illegible] యిచ్చెను. ఆకాలమందు వేలకొలది, ఇంగ్లీషువారు ఫ్రాంసుదేశమునకు [illegible] దేశమందంతట నుండియుండిరి. ఇయ్యది యుద్ధవ్యవసాయమందలి [illegible] నుపలక్షితము.

[illegible] వేలకొలది గృహములలో, కలిగినక్షోభ యింతింత [illegible] ఫ్రాంసుదేశమ[illegible] తటస్థించినవారిలో [illegible] సంవాదము [illegible] మరుదెంచి [illegible] కొందరో గలరు. [illegible] పదిదశవర్షకాలములో. [illegible] ఫ్రాంసుదేశ[illegible]

పట్టమయినది. ఇంగ్లండులో నుండినపసివాండ్రు, పెద్దవారయి వారితలిదండ్రు లెవరో వా రెఱుగకుండిరి. అక్కడ డాబిడ్డలు, బ్రదికిరో చచ్చిరో వీరికిఁ దెలియకుండెను. ఇక్కడ ఫ్రాంసులో పట్టుబడినవారి భార్యలు, కుమార్తెలు, దుఃఖముతో నెందరో, యక్కడ మృతులయిరి.

ఇంగ్లండులోని పాడుబడిన యోడలే అక్కడ కారాగృహములుగ మార్చబడి వాటిలో నుంచబడిన ఫ్రాంసువా రెందరో! చనిపోయియుండిరి ఫ్రెంచిరిపబ్లికునకు బంధించిన సముద్ర తీరములందలి గ్రామములనుండు యింటియజమాను లింగ్లీషువారిచే పట్టుకోబడి యుండుటచే, దారిద్ర్య క్షుద్బాధలు వారిండ్ల తాండవమాడుచుండినవి. ఈయుద్ధమే లేనిచో, యాతీరములు, సర్వసంపదల ... తుల ...చుండెడివి

విల్లియం పిట్టు (William ... గారు ... ... దయాదాక్షి...ము లనునవి వారియందు సున్న ఆ ... మెఱు... సంపన్నుడు. గనుక, భూతదయాపశ్చాత్తాపములు ... కరుణానంద... ఆయనమనోవీథి సమీపించ నర్హత లేకుండినవి ఖయిదీలుగాబడిన ఇంగ్లీషువా... గారిచే సన్మానింపబడుచుండిరి గాని, ఫ్రెంచిఖయిదులు సర్వకష్టము లనుభవి...చుండిరి అట్టికష్టములే, ఇంగ్లీషువారికిగూడ ... దలచియుం యమానుషమని ... గలిగింపడయ్యెను. ఖయిదీల మార్పి...ందమని నెపోలియన్ జెప్పినం... ఇంగ్లండు సమ్మతింప దయ్యెను.

నెపోలియన్ ... సామర్థ్యశక్తులచే ... డు ... యుద్ధసంసిద్ధు... ... ఇంగ్లండురాజుగారి... యుద్ధారంభమయిన పదియవరోజున ...వదివేల సైన్యములతో నెపోలియన్ ... కొని 16 వేల ఖయిదీలను ... 20 వేల ... ... స్వాధీనము జేసికొని యుండెను. ... ఇంగ్లండురాజుగారి పితృ...ర్జిత యాస్తియగుటచే, ఆయన చాల దుఃఖించెను. అప్పుడు, నెపోలియన్ సంధివర్తమాన మంపియుండెను గాని ప్రయోజనము లేదయ్యె.

నెపోలియన్, అమె...లోని మిసిసిపి తీరమ... స్పానియర్డులవద్ద ... (Lusiania) యనురాష్ట్రమును విక్రయించికొని యుండెను. ... ఇంగ్లండు నోట వేసికొనగలదని, తక్షణమే ... కమియుండెను.

ఇంగ్లండు సముద్రములమీద ఫ్రెంచివారి ... ఐయుసారిన ... ...లమీద వారిబల ... లావాతముగ ... లోకమంతయు

ఎప్పుడును గ్ధులయి జూచుచుండగ, ధైర్యసాహసములతో సూక్ష్మబుద్ధితోడను, దీర్ఘాలో చనతోను,యాలోచించియాలోచించి, నెపోలియన్ కట్టకడకు ఇంగ్లండుమీద నేరుగ వడల నిశ్చయించెను. ఇంగ్లీషుఛానలు తీరమందు, యుద్ధప్రయత్నములు జరుగ సాగె.

ఇంగ్లండు తత్తరిల్లినది. మూడు లక్షలసైన్యము లాయతము లయినవి. ఫ్రాన్సుదేశ మంతయును పాటుపడ సాగినది. రెండువేల యుద్ధనావల గట్టించి, బొలోన్ రేవు ... ంచెను. వీటిలో, ... యాబదివేలసైన్యములు, పదివేలగుఱ్ఱములు, నాలుగు ... లను, తీసికొనిబో సమర్థములుగ గావించెను. ఫ్రాన్సులోని యంత్రశాలలు ... కొప్పకొప్ప నూతనఫిరంగులు, పరిపరివిధములుగ దయారు చేయించు ... ఫ్రాన్సులోని ప్రతిరాష్ట్ర ... రును ఆ... తముగ బనిచేయ బూనిరి. యుద్ధ ... లనిమిత్తము నూతనపన్నుల విధింపవలసి యుండెను. జనులు సంతోషముతో ... ... దేశజనులు ... పూరితులై గొప్పగొప్ప విరాళము ... సయునకు జేర్చిరి రాజకరోద్యోగమందలి యొకశా ... స్వ ... నోగయోడను ... ముని కొప్పగించిరి. చిన్నచిన్నపట్టణములు, చంద ... జేసికొని, కొన్ని పడవలను గట్టించియు పెద్దనగరములు, యుద్ధనావల గట్టి ... గరము 120 ఫిరంగులు గలదానను, లయన్సు న ... గలయోడను, బోర్డోనగరము 84 ఫిరంగులు గలదానిని మా ... లు గలదానిని సమర్పించి యుండెను. ఇటాలియన్ ... పబ్లికువారు ... వాణిజ్యసమాజము బుడారము ... విరాళములను యిచ్చియుం ... 19 ... లు గల ... ఇచ్చినది. ఈవిధముగ సమ ... పడవ ... యిబదికోట్లఫ్రాంకులు

నెపోలియన్ బొలోన్ పట్టణమందు బసచేసెను. సర్వప్రయత్నములు స్వయ ము ... చేయుచు, ద్రవ్యమునుబాగ ... కాకుండ, జాగ్రతగ వెచ్చించుచుండెను.

ఇట్టిసన్నాహములజూచి రష్యా చక్రవర్తి సారను అశ్చర్యపడెను, నద్యస్ట్రియ ... ప్రయత్నము ... నెపోలియను ... నున్నను, ఇంగ్లండు ...

నెపోలియన్, జోసెఫైన్ తో ... ముసు ... నదిప్రాంతములను అక్కడి సమరసన్నాహములను, స్వయముగ జూచి ... వెళ్లి, ... చుండెను.

కలే ... జలనాథి పెమటి 20 మందులు, ... , దీనిని నెపోలియన్ ... దిని ...

కు చతురోపాయముల బన్నియుండెను. వేసవికాలమందు 48 గంటలకాలము దీనిలో నిరు కదలకుండును. చలికాలమందుమంచు యావరించి చీకటిగ నుండును. తుపాను సమయములందు, ఇంగ్లండునావ లీకాలువను వదలి సముద్రములోనికిబోవుట గలదు. ... మయములందు గాని, లేక, ఫ్రెంచిఫిరంగుల నిరుప్రక్కల నుంచుకొని తటాలున మగ్గ బడి దాటుటcగాని, యీ నాలుగింటిలోనేదో యొకవిధమున నీజలసంధి దాట కల్పించియుండెను

... స్థితు లిట్లుండగ, స్పెయిన్ నెపోలియన్ కు మిత్త్రునివలె నటించుచు. ఇంగ్లండుతో కుట్రలుc బర చుండినది. ఈరాజుభార్య వ్యభిచారియు, దుర్మార్గు... రాను, అయి ... యుపభర్తయగు ... 'డాయి' యనువాడే, సర్వాధికా రాను ... చుండెను. ... నెపోలియన్ కలత్త్యభావముతో నొకయుక్తి ... ప్రాసయు ... జూచి, ' ... గరంతయు ... ంతమగు ... .

... లమందు, ... నొకపగు ... ... దయ్యాలతో ... పైభాగమందలి తాటలతోడను, యొకచిన్న తేలుడు తెపు... ట్టి ... రాత్రికాలమందు పొటిపోవుచుండగc బ... ని, నెపోలియన్ వద్దికి ... చిరి. వానిం జూచి "ఆవల యొడ్డున నీవు ప్రేమించుస్త్రీయే ... యుండి ... వృద్ధు... అంగహీనురాలును, బీదరాలును, యగు ... డ వెళ ...

... బం... కనంచు నిచ్చి. ... దిప్తప్రేమ ... ట్లు ... యామె ... పరవశుండు" అని చెప్పి ... వాని నొక పడవనెక్కించి, ... లc దెల్పు తెల్లజండాను దానికి గట్టించి, ఇంగ్లండుపడవ యేదయిన, ... సగుపడిన నెక్కించిరమ్మని యాజ్ఞాపించి పంపియుం...ను.

... లమందు గూడ, ... తనముగు... క్రటుం ... త్తరువులc జెప్పి వ్రాయించుచుండెను. ... నొకలక ... ప్రాంకులను ... నాసనమందె భోజనమును, యివ్వcబడుచుండినది. ... ... లియన్ గారికిc దెలి... ... లియనకు ... ధించుచుండిరి. ... ండగ ... కరోజుపే... ... నెపోలియన్ ... దటస్థించినది ...

తెఱచియుండినది. లోపల నెవరో పాడుచుండిరి. తొంగిజూచెను. సెక్రటరి – పిల్ల. వానితో నిట్లు సంభాషణ గావించియుండెను.

నె:— ఏమి! యింతచీకటియుండగనె బనిచేయుచున్నాడవు. నీ కెంతజీతము?

— అయ్యా నాకు సం, 1-కి 6000 ఫ్రాంకులు.

— పసివాడవు ఆజీతముతో సుఖజీవనము జేయుచున్నావు గనుకనే పాడగలిగితివి.

— నన్ను బాధించు ఇంగ్లీషువారుం గలరు. అంధుడును, వృద్ధుడును యగు నా తండ్రియు, అనాథలగు తోబుట్టువులును గలరు. వీరందరు నా చేతనే... యీపాడుగడ్డి జీవింపవలసి యున్నది

నె:— నీతండ్రి ... తోడబుట్టువుల బోషించుట నీకు గర్తవ్యము. సరే ... ఇంగ్లీషువా ... యిది యేమిటి

నా— ఋణదాతలకు తీర్చుటకు ఋణగ్రస్తుడ ఇంగ్లీషువారని పిలిచెదరు.

నె.— ఇంతజీతము వచ్చుచుండగ ఋణ మెట్లయితివి. ఋణగ్రస్తులగువారు నా ... సన్నిధిని సుండదగూడదు. ఈగంట మొదలు నిన్ను పనిలోనుండితొలగించితిని

అని చెప్పుచు వెళ్లిపోయెను. కొన్ని నిమిషములలో నొక బంటు నెపోలియను గారి వద్దనుండి నొకచీటిని దెచ్చియిచ్చెను. అది తన నిలుపుదల యుత్తర్వు యను కొని తీసికొని చదువగ నాసిలా - క్రిందివిధముగ వ్రాయబడి యుండెను.

"నిన్ను నిలిపివేయ దలచితిని యేలయనగ ఋణగ్రస్తుడవు అయితే అంధుడును, వృద్ధుడును యగు నీతండ్రిని పెండ్లికాని నీతోబుట్టువులను గూర్చి, వీరస్థితి నాలోచించి ... నీయు ... ద్యములకు వారు శిక్షనొందువా రగుదురను యభిప్రాయము ... ఒకరోజున ... యిందులో, పదివేలఫ్రాంకుల నంపాదను. ఈ ధనముతో నీ ఋణములన్నియును దీర్చికొని యిక ముందు ఋణములు జేయక వర్తింపుము. ఇందునకు ... నొకే సెలవిచ్చి పంపెదను" అని వ్రాయబడి య...

'బొలోన్' నందలి కొండలమీద నెపోలియన్ తనకుగా నొకగుడిసె వేయించికొనియుండి, సెంట్ క్లవుడ్ నగరు నందుండి, రాత్రికాలమందు ప్రయాణముచే, మఱునటి మధ్యాహ్నమునకు, అలసి చేరుచుండెడివాడు. ఈరెంటి మధ్యదూరము 180 మయిళ్లు. అట్లువచ్చి, విశ్రాంతికయినకాలము పుచ్చుకొనక జరుగుచుండు ప్రయత్నములన్నియు నాయెత్తున నుండి చూచుచుండెడివాడు. ఫ్రెంచివారి తీరమందు బురుజులఁ గట్టుట, ఫిరంగులఁ నెత్తించుట, దిబ్బలు రక్షకస్థానముల నేర్పరచుట మొదలగుపనులం జేయుచుండగ, వీరి కిబ్బంది గలిగించుటకై, ఇంగ్లీషునావలనుండి [illegible] కాల్పబడుచుండెను. అట్లున్నను [illegible], సైనికులు పాటలఁబాడుచు, పనులు జేయుచుండిరి. బొలోన్ శిఖరములు, చూచుటకొక నగరముగ గన్పట్టుచునవి. బాటలు మొదలగుసౌకర్యములు గలుగ జేయబడి యుండినవి. పడవలను [illegible] ముల దింపుటకు యంత్రము లేర్పరుపబడినవి. గట్టిముల [illegible] చుటలు దింపు [illegible], యుద్ధనావలు డీకొనినపుడు తప్పించుకొనుగూరములు యీమొదలగునవి తప్పు బడుచుండినవి. శత్రుయోధులనుండి గుండ్లు [illegible] ఉండగ, శత్రు తీరములం [illegible] దింపుటలును గురించి తర్పీదు ఏయుచుండిరి. అప్పటి యీప్రయత్నముల విపులముగ వ్రాయవలనన్న [illegible] సంపుటము లగును. చదువరుల యూహ [illegible] విడిచెదను.

ఫ్రెంచిసేన లీవిధమున సన్నాహములఁ జేయుచుండగ, ఈప్రయత్నము [illegible] చూచి, ఇంగ్లండు భయపడసాగినది. ముప్పదిమైళ్లదూరములో, రెండులక్ష పబది [illegible] సైన్యములు, 200 [illegible] పలు పదివేలగుఱ్ఱము [illegible] [illegible] యుండినవి. ప్రఖ్యాతి [illegible] నెపోలియను [illegible] సైనికుల నడపించువాడై యుండెను. నెపోలియన్ [illegible] [illegible] మున నే, [illegible] గాని, [illegible] వలసి [illegible] [illegible] సుదేహింపసాగిరి. [illegible] గాని, [illegible] రాత్రిగాని, [illegible] నచో, ఫ్రెంచివారి సీతీరము [illegible] [illegible] మని [illegible]

[illegible] 17 సంవత్సరములు మించి, 50 సంవత్సరములు [illegible] పురుషు [illegible] [illegible] [illegible] ఇంగ్లండు [illegible] [illegible] యగుచుండిరి. [illegible] ఫ్రెంచి ప్రభుత్వ [illegible] సాగిరి. సైన్య [illegible] జేయుచుండిరి [illegible]

విముఖుఁడై యుండెను. గనుక మోరోను తమలోఁ జేర్చుకొనుటయు తన్మూలమున సేనల లోబరచుకొనుటయు సులభోపాయమని దలంచియుండిరి.

నెపోలియన్ను జంపుటతోడనే రాజాభిమానులు తిరుగబడునట్లును ఇంగ్లండునుండు ఫ్రెంచిరాజులు యింగ్లీషు ధనసహాయముతో ఆయుధపాణులై ఫ్రాన్సు ల్లల గాచియుండి, తక్షణమే ఫ్రాన్సు జొరబడునట్లును, వారిని పునః ఫ్రాన్సుప్రభువులుగఁ జేయునట్లును, కుట్రపన్నిరి.

అయితే, యిందునకు మరియొక ప్రత్యవాయ మేర్పడినది. 'మోరో' శుద్ధ జనపక్షావలంబకుడు (Republican). నెపోలియన్ జీవితాంతమంతయు కాన్సల్ పదవి, ఆయనయం దుండకూడదని వాదించినవాడు ఇట్టి యీయనను లోబరచుకొనుటెట్లు? ఫ్రెంచిరాజులు తిరుగ వచ్చుట కెట్లు సమ్మతించును? అను గొప్పసందేహ మేర్పడినది. అయితే నిందున కొకసమాధానమును జెప్పకొనిరి. ఎట్లన్న, జెనరల్ పిచిగ్రూ, అనుఆయన రాజపక్షపాతియై, లండన్ నగరమం దుండెను. వారిమూలమున 'మోరో' ను [illegible] వంత పెట్టగలుగుదు మనుకొని, పిచుగ్రూను యీకుట్రలోనికిఁ దీసికొనిరి. ఇట్లు [illegible] ప్లటుంజేసికొని జనరల్ కడోడల్, రాక్షసకాయులై ఆయుధపాణు లగువారిని [illegible]ంటనుడుకొని, ఇంగ్లండువా రిచ్చిన ధనసహాయముతో, లండన్ నుండి, ఫ్రాన్సు [illegible] బయాణమాయెను.

[illegible]ండీతీరమందలి కొండపేటుల ప్రక్కన, నొకబండచీలి అయ్యాది [illegible] రహస్యమైన దొంగలదారిగా నుపయోగపడుచుండినది. ఎట్లన్న, ఆకొండచీలుపు భాగమునపడి యొకత్రాటి నిచ్చెనదింపిన, యది 200 అడుగుల క్రిందనుండు సముద్ర [illegible]వట్టమువరకు వచ్చును [illegible] దదొంగ లీత్రాటి నిచ్చెనమీదనెక్కి యాకొండలమధ్య [illegible] కొండ పైభాగమునకు దొంగసొత్తులతో బా[illegible] [illegible] యిట్లనో [illegible] డబ్బునిచ్చి, యీమార్గమును [illegible] [illegible]మార్గమునుండు ఫ్రాన్సుతీరముఁ జేరి, అక్కడనుండి బహిరంగమార్గము[illegible] [illegible] విడచి సాగు [illegible] చేలమధ్యనుండు కాపరుల గుడిసెలలోఁ నక్కడక్కడ [illegible], [illegible]చోటునుండి మరియొకచోటునకు, యీవిధముగ పొలములలో ప్రయాణ[illegible] రాజవరమునకు జేరినవా రిండ్లలోఁ, నక్కడక్కడ రహస్య[illegible] [illegible]టుంజేసికొని, రెండవవాని కంటఁబడకుండ, [illegible] రంగమైన బాటలు, మార్గము[illegible] [illegible] వదలి [illegible] గిరవలసిన ట్లేర్పరచుకొనిరి. ఇంగ్లీషు నావికా[illegible]

కొని, పైన జెప్పిన పర్వతశిఖరపాదమందుండు సముద్రతీరముం జేర్చి యుండెను పైన జెప్పియుండు మార్గములలో నీదుర్మార్గు లాచోటునుండి,యాచోటి కీవిధమున నమ్మకభటులు కొందఱితో, పారిసునగరముం జేఱఁగలిగిరి. అక్కడనుండి ఫ్రాన్సుమీద తిఱుగబడుటకు, ప్రోత్సహించుటకై చారుల కపారధనమిచ్చి పలుచోట్లకు బంపుచుండిరి. అయినను, అందరు నెపోలియన్‌ను ప్రేమించువారుగ నుండిరి. ఇదియునుగాక, రాజవర్గములోని వారునుగూడ నెపోలియన్‌యొక్క సత్పరిపాలనకు దృప్తిఁజెంది, వారియందును తిఱుగబడువారు గానరారైరి. ఈసంగతు లాయనకు నిరుత్సాహము గలిగింపసాగినవి మతగురువులుగూడ, నెపోలియన్‌ను గౌరవింపుచుండిరి రెండుమాసములు, భగీరథప్రయత్నముల జేసినమీదట,ముప్పదిమంది తిరుగబాటగువారినిమాత్రము జేర్పగలిగిరి. వారును విశేషధన మడిగియుండిరి. జార్జికడౌడల్, యీావిధమున నీ ప్రయత్నములలోనుండగ, పిచుగ్రూయును, ఆయన సహచర్లును, మోరోగారిని లోబఱచుకొన బ్రయత్నములఁ జేయుచుండిరి

'మోరో' క్రింద యుద్యోగియగు 'లజలో' యనువానిని, సులభముగ లోబఱచుకొనిరి. ఆయనమూలముగ, మోరో మొదటికాన్సలు ప్రభుత్వ మంత మొందింప, సిద్ధముగ నున్నట్లు దెలిసికొనిరి. అయితే యీదుర్మార్గపు కుట్రలుగాని, నెపోలియన్ హత్య విషయమయిగాని, ఆయనతో జెప్పక మోరోగారికుండిన ప్రభుత్వాభిప్రాయమును మాత్రమే కనుగొని యింతమాత్రముననే, యేపనిఁ జేయుటకును 'మోరో' సిద్ధుడుగ నున్నాడని భావించి, యితరుల కగుపడకుండ, విశేష చుట్టుమార్గమగు హాంబర్గుమార్గమున, లండన్ జేరి, వారికి నచ్చజెప్పెను. ఈ హంతకులందరు, లండన్ నగరమందు,సభ జేరిరి. ఆసభకు (Count ' Artois) కవుంట్ డి అర్టాయిస్ యధ్యక్షుడుగ నుండిరి. 'పిచిగ్రు' 'రివియర్' సనానులు 'కడౌడలు'ను గలియుటతోడనే, లండన్‌లోనుండు ఫ్రెంచిరాజులగు చార్లసుగారును, వీరికుమారుడగు 'బెర్రి'(Berry) ప్రభువునుగూడ పారిసుజేరి, వారిభాగపుద్రోహమును వారు జేయునట్లును, తీర్మానించికొనిరి.

పిచిగ్రుయును ఆయన సహచరులును, యొకచీకటిరాత్రిలో పడవమీద బయలుదేరి, పైకొండశిఖరముక్రిందఁ జేరి, యాత్రాటి నిచ్చెనమీదఁ బ్రాకి, శిఖరముఁజేరి, నీడనీడలఁదాగి ప్రయాణములఁ జేసి జార్జికడౌడలును పారిసునగరమందు గలిసికొనిరి. 'మోరో' 'పిచిగ్రూ'లు యొకరాత్రికాలమంను గలియునట్లునుకొనియుండిరి. 1804 సం. జనవరి నెలలో, నొకచీకటి రాత్రిలో కొన్ని గుర్తులమూలమున, యుభయులు

గలియుంట తప్ప, యీమధ్య గలియరైరి వీరిట్లు గలిసియుండగ, జార్జికడౌడలు-
వచ్చిగలిసెను. ఈయన వచ్చుటతోడనే యీయన ముఖసందర్శనము 'మోరో' గా
కిష్టపడక, మఱియొకరోజు, తనయింటియందు పిచిగ్రూను గలియవలసినదిగ జెప్పి, తా
లున లేచి వెళ్లియుండెను. ఆవెంబడి కొద్దిరోజులకు, 'మోరో' 'పిచిగ్రు' లిద్దరునుగ
కొనిరి అపుడు, ఫ్రాన్సుప్రభుత్వము తన యధీనమం దుండవలయు నని, మోరోగో
యుండెను. దీనినిజూచి, పిచిగ్రు నిశ్చేష్టితుఁ డయ్యెను తన యుద్దేశము విఫలమాయె
ఈసంగతి కడౌడలుతోఁ జెప్పగా, జ్ఞాన, దయా, దాక్షిణ్య, శూన్యుడగు వీనికం-
నెపోలియనే నిశ్చయముగ తగిన వాడని జవా బిచ్చెను. ఈవిధమున నీకుట్ర కాం
లకు, శృంగభంగమయినది ఎక్కడ శోధించినను, నెపోలియన్ కు విరోధు లగుప
రైరి సర్వజను లాయననే, ప్రేమించుచుండిరి. ఇంగ్లండులో నునుకొనియుండిన యాల
చనలకు, నిక్కడి పరిస్థితులకు, విపరీతముగనుండి యుండెను. తుద కాయనమీ
కత్యగట్టుటకుగూడ తగినంతమంది దొరకకుండిరి

పారిసునగరమందు జరుగుచుండు సంగతులవలన, యొక ద్రోహకుట్ర పన్న
బడుచున్నదని మాత్రము ప్రధమకాన్సలు గ్రహింపగలిగియుండెను. ఇదియునుగాక
హాస్సి, వర్టంబర్గు, బవేరియా రాష్ట్రములనుండు ఇంగ్లండు రాయబారులు, పారి
దిఱుగుబాటునకు బ్రయత్నించుచున్నారని, వారు వ్రాసికొనుచుండిన యుత్తరప్రత్యు
రముల మూలమున దెలియవచ్చినది. ఎట్లన్న, బవేరియాలోనుండు ఇంగ్లీషు రాయ
గారి, 'డ్రేక్' దొర, యొకఫ్రెంచివానికి జీతమిచ్చి, సమాచారములు జెప్ప గూఢచా
గ నియమించికొనియుండెను వాడు, ఆడ్రేక్ గారి వద్దినుంచివచ్చు యుత్తరముల న
కని, నెపోలియన్ కు దెచ్చి యిచ్చుచుండెను. వాటికి జవాబులు నెపోలియన్ మనసో
వ్రాయించి యిప్పించుచుండెను. అట్టియుత్తరములలో నొకటీక్రిందివిధమున యుండిన

" ప్రధమకాన్సలుమీద ప్రయత్నింపబడిన,
అన్నివిధములగు ద్రోహములకును ప్రయత్నపడవలసినది.
వేటకాండ్రగు మీరందరు, మాటుపెట్టుకొని యుండ
వలసినదేగాని, యెవనిచేత నామృగము జంపబడినను
యొక్కటే"

నని వ్రాయబడి యుండినది. ఈయుత్తరములనన్నిటిని, సర్వప్రపంచసముఖమున నుంచు
టకై నెపోలియన్ భద్రపఱచుచుండెను. ఈగూఢచారులను, పారిసునందలి పోలీసువారు

తాను జార్జికడౌడలుగుంపునకు జేరినవాడనియు కుట్రలనుగురించియు పరిపూర్ణముగ జెప్పియుండెను. మిగత ద్రోహులను పట్టుబఱచుకొనిరి వీరిలో 'యం, లాజయర్' అనువాడు చదువుకొనినవాడు. ఈతడు, యీకుట్రలలో 'మోరో' గలిసియుండెననియు ప్రథమమందు సైన్యముల చీలదీసి, రాజవర్గమునకు సహకారుడ నయ్యెదనని నమ్మించి, కుట్రదారులు పారిసుఁజేఱినతదనంతరము 'మోరో' తిఱిగిపోయి, ప్రథమ కాన్సలుపదవి తనకుఁ గావలెనని గోరెననియుఁ జెప్పెను ఈసంగతిని, నెపోలియన్ ప్రథమమందు నమ్మజాలకుండెను. గనుక తక్షణ మందు మంత్రులనాహ్వానించి యాలోచింప దొడఁగెను. ఆఖరునకు మోరోను, ఖయిదుఁజేయ తీర్మానించిరి సామాన్యన్యాయసభ లీనేరమును విచారింప జాలవనియు, (కోర్టుమార్షల్) యుద్ధసభవారివిచారణ కర్హుడనియుఁ దీర్మానించిరి. అయితే యిందునకు నెపోలియన్ సమ్మతింపకుండెను.

మఱునా డుదయమున మోరోను పట్టుబఱచుకొనిరి టెంపిల్ కోర్టునకు నడపించిరి. పారిసునగర మీవార్త విని, యాశ్చర్యసాగరమున మునిగియుండినది. వీని స్నేహితులు, కుట్రలును, ద్రోహతలంపులును మిథ్యాకల్పితములనియు, ద్రోహులనిజెప్పు జార్జికడౌడలుగాని, పిచిగ్రూగాని, పారిసునగరమందు లేనేలేరనియు, సర్వమబద్ధములనియు, వాదింప గడింగిరి మోరోను తుదముట్టింప, నీయుక్తి ప్రథమకాన్సలు బన్నినాడనిరి. ఫ్రెంచి జనక్షేమమే, తనక్షేమముగ బాలించు నెపోలియన్‌కీమాటలు, కర్ణశూలములుగ నుండినవి. గనుక, తన గౌరవముఁ గాపాడుకొనుటకును, యీవిషయము సంపూర్ణముగఁ బయటదీయుటకును, నెపోలియన్ నిశ్చయించెను. ఏలననగ, పలుమారు యిట్టి ద్రోహకుట్రలకు లోబడవలసి వచ్చుటయును, వీటిని బయటదీయ బ్రయత్నించినపుడెల్ల, యీ ద్రోహకుట్రలు, తన కారోపింపబడుటయు, యొకరినిజూచి నోర్వలేడని యనిన యపకీర్తికిని, యొకని ప్రాణములం దీయ, నేరముఁ గల్పించినాడని యేర్పడిన నిందలఁ దొలఁగించుకొనుటకును, పూర్ణవిచారణ జరిపించి, ఆమూలాగ్రముఁ బయటఁదీయ బ్రయత్నించెను.

ఈరాజవర్గమువా రేమియు, నెపోలియన్‌గారిచే పదభ్రష్టులయినవారు గారు. ఈయన పదవి నధిష్ఠించుటకుబూర్వమే, పదభ్రష్టులయి యుండిరి. ఆయన పదస్థుడయినవెంటనే, వలసబోయి యుండినవారి నెందరినో, దేశమునకు రండనియు, వారిగౌరవమున కేహానియు గలుగనివ్వననియు జెప్పిపుచ్చియుండెను. ఇట్టి కృతజ్ఞతకు మాఱుగ నీవిధమున, కృతఘ్నులయిరి గనుక, మఱి కొంతపట్టుదలతో నీవిచారణ జరి

నేరస్థు లనేకులు పట్టుబడుచుండిరి. నేరముల నొప్పుకొనిరి పసివాడగు నొ ఫ్రెంచి ప్రభు వీకస్ట్రలకు కారకుఁడని జెప్పిరి. కడౌడలు, పిచిగ్రూ లింకను పట్టుపడకుం డిరి. వారు పారిసునగరమందే యున్నట్లు, ప్రత్యక్ష సాక్ష్యముండినది. గనుక వీ రక్షణనొసగు ఎవ్వడేని మరణదండనార్హు డగునని, తక్షణమే చట్ట మేర్పరచిరి. వా దాగియుండుచోట్లు దెలిసియు జెప్పకుండిన, వారికి ఆఱుసంవత్సరముల కారాగృ ప్రాప్తి యగునని, శాసనసభవారు శాసించిరి.

పారిసు నగరద్వారములఁ గాచియుండిరి. ఎవ్వరేగాని పట్టణప్రాకారము నెక్కిన గాల్చివేయవలసినదిగ యుత్తరు వాయెను. ఇపుడు పిచిగ్రూ కడౌడలుగార స్థితి సంకటమయినది పారిసునగరమందు రాత్రివేళల కొన్నిగంటలకాలము దా నిచ్చినందులకు, అయిదు మొదలు పదివేలప్రాంకుల నిచ్చి, తల దాచికొనుచుండి ఒక సాయంత్రమందు, పిస్తోలు దీసికొని యాత్మహత్యగావించుకొన పిచిగ్రూ ప్ర త్నించగ వెంబడి యుండిన స్నేహితుడు వారించెను ఒకరాత్రి నెపోలియన్ మం లలో నౌకరగు 'మర్‌బాయిన్' గారింటికే, పిచిగ్రూ వచ్చియుండెను. ఆరా రక్షణనివ్వమని ప్రార్థించెను. ఆయన కీయన పూర్వస్నేహితుఁ డగుటచే, యూరా యుండనిచ్చి, మఱుదినమున తాను జేసినపనినిగురించి నెపోలియన్‌తో నే జెప్పె ఆయన, తనస్నేహితునకు జేసిన యుపకారమునకు సంతోషించెనే గాని, కోపగిం డయ్యెను. ఆఖరున పిచిగ్రూ పట్టుబడెను. ఒకరాత్రి నిద్రపోవుచు, ప్రక్క కత్తియు, పిస్తోళ్లను, యుంచుకొని యుండెను. భటులకస్మాత్తుగ పైనదూకి పట్టుకొని నె లియన్ సముఖమునకు దెచ్చిరి. ఆవెంబడే కడౌడలు యొకబండిలో బోవుచుండె ఒకభటు డది గనిపెట్టి, గుఱ్ఱమునాపగా, లోపలినుండి వానినిగాల్చి, గుఱ్ఱమును బా గత్తించెను. గాని, మఱియొక రడ్డమువచ్చిరి. వానినిజంపి ...గెత్తుచుండగ జను వెంబడించి పట్టుకొని తెచ్చిరి. ఆయనవద్ద యొకకత్తియు, పిస్తోళ్లను, 60 వేల బ రుసాణెముల నోట్లును, యుండినవి. ప్రథమ కాన్‌సలుగారిప్రాణములఁ దీయ ట ఫ్రెంచిరాజులతోఁ గూడి బనిజేసితినని, స్పష్టముగ నేరము నొప్పుకొనియుండెను.

ఇపుడు, 'మోరో' పిచిగ్రూలమీద నేరస్థాపన పూర్తి రుజువయినది. మరణదండనతప్ప వేఱుమార్గము లేకుండినది.

ఈవిధముగ, ప్రాణాపాయము దొలగినందున కభినందించుచు, మహామహుల (Senate) వా రొకయుత్తరమును వ్రాసిరి. నెపోలియన్ దానికి క్రిందివిధమున బిచ్చియుండెను.

"నెమ్మదిగ గృహస్థసౌఖ్యము లనుభవించుప్రాప్తము నాకులేదని చాలకాలముక్రిందటనే నట్టినాయాసలు విరమించికొని యున్నాడను. నావిధియును, ఫ్రెంచి జనాభిప్రాయమును, న న్నాజ్ఞాపించినమేఱకు, నాకృత్యములు నెఱవేర్చుటలోనే, నాకాలమంతయుం గడచిపోయినది. ఈ ఫ్రాన్సు దేశమును, యాసర్వరక్షకుడేగాపాడి, యీశత్రుల నిర్మూల మొనరింపగలడు. జనులు నిర్భయాత్ములై యుండగోరితిని ఫ్రెంచిజాతి వారి కెంతకాలము, నాప్రాణము లుపయోగపడవలసి యున్నవో, నంతకాలమును, నాప్రాణభయ ముండ జాలదు. అయితే, వారి కృపావిశ్వాసముల కెన్నడు నేను దూరస్థుడ నగుదునో, యపుడుమాత్ర మీప్రాణము లుండియు నిష్ప్రయోజనమని దలంచినాడ నని గ్రహింపగోరితిని"

అని వ్రాసియుండెను

'మోరో' 'పిచిగ్రూ'లను గురించి నెపోలియన్ పశ్చాత్తాపపడ జొచ్చెను. గనుక యొకభటుని మోరోవద్దకు బంపి నేరమునొప్పుకొని క్షమాపణగోరిన శ్రేయస్కరమని జెప్పించెను. నెపోలియన్ క్షమింప నొప్పుకొనినను, అట్టిక్షమాపణ నంగీకరింపనంతటి యహంభావ మత డవలంబించి యుండెను.

పిచిగ్రూ ప్రఖ్యాతివడసిన నాయకుడు. ఈయనకు ప్రాప్తించిన దుర్గతికి నెపోలియన్ చింతించి యీవిధముగ తన మంత్రిగారిమూలమున జెప్పిపుచ్చెను.

"హాలెండును జయించిన నాయకశ్రేష్ఠునికా యిట్టి దుర్గతి! కేయన్నిలో (Cayanne) నొకరాష్ట్రనిర్మాణ గావింప దలచితిని. ఆ నిర్మాణమునకు దగినసమర్థత, వీరియం దుండుటచే, యీయన నక్కడికంప నిశ్చయించినాడను గనుక నిర్బంధమున నున్న ఆయనవద్దకువెళ్లి, ఆయనను క్షమించినాడననియు, మోరో పిచిగ్రూలం బోలునాయకులమీద కఠినముగ వర్తింప నిష్టముగాకున్నదనియు, యీదేశనిర్మాణమున కెంత ద్రవ్యజనసామగ్రులు గావలసి యుండునో వాటినంత

యు దీసికొని వెళ్లి ఫ్రాన్సు దేశసేవ జేసి కీర్తిపొందు
మని జెప్పుము''

యని చెప్పిబంపగ ప్రథమకాన్సలుగారి యద్భుతయుదార కరుణాస్వభావమునకును తన దుర్మార్గస్వభావమునకును తలపోసికొని సిగ్గుపడి, తలవంచికొని వెక్కి వెక్కి యేడువ సాగెను. ఈవిధమున పిచ్చిగ్రూ దీనుడై కారాగృహమందు పడియుండెను.

ఫ్రెంచిప్రభువులు తమప్రాణముల దప్పించుకొనుటకై వలసపోయి యుపు డొరు లప్రాణములం దీయుటకు జేయుచుండు ప్రబలయత్నములం జూచి వారు జిక్కుపడ కుండుటకు విచారపడుచుండెను. ఒకదినమందు 'టెలిరాండు' మొదలగు మంత్రులతో నాలోచించి యేయేప్రభు వెక్కడెక్కడయుండునది సవిస్తరముగ దెలిసికొనెను వారిలో ప్రముఖుడగు (Duke d Enghien) యంగియన్ యనుఫ్రెంచిప్రభువు స్ట్రాస్ బర్గు సమీపమందుండు 'యట్టన్‌హిం' గ్రామమందుండి, జర్మని బవేరియా రాష్ట్రముల నుండు యింగ్లీషు రాయబారులతో దురాలోచనలు జేయుచున్నాడని దెలియవచ్చి నది వెంటనే నొకచారుని బంపగ, అక్కడ 'రొహన్'యను రాచకన్యను ప్రేమించి, ఆమెతో నివసించియున్నాడనిగూడ తెలిసినది. ఈయన బ్రిటిషువారిచే రహస్యవేత ముఁదీసికొనుచు, నెపోలియన్ హత్యగావింపబడిన మఱుక్షణమున ఫ్రాన్సు జేరవలసి దిగ నింగ్లండుచే నాజ్ఞాపింపబడి, పొంచియుండెను. ఇది గొప్పదేశద్రోహనేరము. ఫ్రాన్సులో జొఱబడుటకు సమయ సమాచారములఁ గాచియుండెను.

అయితే నెపోలియన్ హత్యవిషయమయిన యాలోచన యీయనకు దెలియ నట్లు, యీవల యేర్పడినది. ప్రథమమున దెలిసియుండెనేని, యీయన పట్టుదలకు కూడ నెపోలియన్ సమ్మతించి యుండడు. ఏలననగ, పోగొట్టుకొని యుండినరాజ్య మును సంపాదింప యత్నించుట మానవసహజమని భావించువాడు.

ఈపరిస్థితుల నాలోచించుటకై, మంత్రులును నెపోలియన్ యుండు సభ గూడిరి. కొందరు, ఆప్రభువును, కాగితములను అనుచరులను పట్టి తేవలసిన దనిరి. కొందరు ఆయన నివసించుగ్రామము, జర్మనికి జేరినది గనుక, యాదేశమందు జొఱ బడుట సరిగా దనిరి కట్టకడకు, మూడువందలభటులు ప్రయాణమయి, రైన్‌నదీ తీరమును జేరి దాటి, 'యట్టన్‌హిం' గ్రామముట్టడి గావించి, యాప్రభువును, యను చరులను, కాగితములను సహా, స్ట్రాస్‌బర్గునకు గొనితేవలసినట్లు దీర్మానించిరి. ఈ ప్రకారము జరిగినవెంటనే (Colonel Calaincourt) కర్నలు కలెన్ కోర్టు జర్మని లోని (Baden) బేడెన్‌ప్రభువును సందర్శించి, వారి యనుజ్ఞ బొందకనే, వారి

గాష్ట్రప్రవేశము గావించినందునకు, ప్రగముకాన్సలుగారు క్షమాపణ గోరినారని మనివి జేయవలసినట్లును, ప్రస్తుత విషమస్థితులలో, దేశద్రోహులగువారు యెల్లలనుండుట, దేశోపద్రవముగ నున్నందున, వారిని బట్టుపరచుకొను టావశ్యకముగ నేర్పడి, యనుజ్ఞతీసికొను యవకాశము గూడ, కాలయాపన జేయగూడక వచ్చినందున, యి ట్లొనర్పబడినదని మనవి చేయవలసినదిగగూడ నాజ్ఞాపించిరి. నెపోలియన్ యొక్క యీమర్యాదకు బేడెన్ ప్రభువు సంతోషించి యుండెను.

1804 సం॥ మార్చి తే 15 ది అకస్మాత్తుగ నా ఫ్రెంచిప్రభువు పడకమీదినుండి నిద్ర లేవకపూర్వమే, పోయిచుట్టుకొని, పట్టుబరచుకొని, యొకబండిలో వేసికొని, స్ట్రాస్ బర్గుజేర్చి,యక్కడనుండి పారిసునగరమునకు సమీపములోనుండు 'విన్ సెన్నెస్' నగరునకు గొనివచ్చిరి యుద్ధసభ గూడినది. విచారణకారంభించిరి ముద్దయిని హాజరు పెట్టిరి. ఆదురదృష్టుడు తనకు ప్రాప్తించబోవు దుర్గతిం దెలియక, గర్వముతో నిలిచికొని యుండెను. హత్యవిషయమయి, తనకేమియుం దెలియదనియు, ఫ్రాంసుమీద కత్తిగట్టినదిమాత్రము సత్యమనియు, ప్రస్తుతమందు ఫ్రాంసు ప్రభుత్వమునకును, నెపోలియన్ కును, తాను తనపుట్టుక, యుద్దేశ్యములచేతనే విరోధిగనుండక విధిలేదనియు, వాదించెను. ఈవాదన లంగీకరింపక, దేశద్రోహియని తీర్మానించిరి. ఇందునకు మరణదండనే శిక్ష జెప్పవలసియుండినది. అపుడు నెపోలియన్ గారిని దర్శించుటకు సెలవివ్వవలెనని యానేరస్థుడు ప్రార్థించెను గాని సెల వివ్వరైరి. ఇచ్చియుండిరేని, నిశ్చయముగ క్షమించియుండెడివాడు.

ఇట్లుండగ నేరస్థాపన అయియుండు యీ ఫ్రెంచిప్రభువునకు సంభవించిన దురదృష్టమునకు నెపోలియన్ చింతించి, ఆ సాయంకాలమందు, యొకచీటిని 'యం, రీల్'గారికి వ్రాసియుండెను. అందులో, వీరు స్వయముగ విన్ సెన్నిస్‌నగరునకు బోయి ఖయిదులోనుండిన యా ప్రభువును జూచి, ఆయన యేమి జెప్పుకొనునది స్వయముగ విచారించిరమ్మని, వ్రాసియుండెను ఈ 'రీల్' దొరగారు, చాలరోజులుగ రాత్రింబగల్లు నిద్రలేక యలసియుండుటచే, తన నెవ్వరుగాని లేపగూడదని భటుల కుత్తరవు స, యాసాయంకాలమే పరుండబోయెను నెపోలియన్ గారు వ్రాసియుండినచీటి యాసాయంత్ర మాయనకు జేరదయ్యెను. యాచీటిని, మఱునాటిసూర్యోదయము 5గంటలకు ఆయనచేతి కిచ్చిరి. లోగడి సాయంత్రముననే,కోర్టువారు, పాప మాదురదృష్ట ఫ్రెంచి ప్రభువునకు, మరణశిక్ష జెప్పియుండినందున దివిటీలవెలుతురులో దీసికొనివెళ్లియుం సూర్యోదయములోపలనే, తలవరు లాయనను గాల్చివేయ సిద్ధముగ నుండిరి.

అంతట తనజుట్టును తానే గోసికొని, తన జేబులోనుండిన గడియారమును దీసి, సమీపమందుండిన యొకయుద్యోగునిం జీరి, ఆయన చేతికిచ్చి, దీనిని జోసఫయిన్ గారు దయయుంచి 'రోహన్' రాజకన్యకకు, నాప్రేమాసూచనగ బంప బ్రార్థించితినని జెప్పి యిచ్చి, సైన్యమువంక జూచి, నారాజునకొఱకును ఫ్రాంసుదేశమునకొఱకును, నాప్రాణ సమర్పణ జేయుచున్నాడనని జెప్పెను ఉత్తర్వు యివ్వబడినది. యేడుగుండ్లు ఆయన దేహములో జొఱబడినవి. క్రిందపడెను ఈవిధముగ నాప్రభువునకు దుర్మరణము సంభవించినది. ఇది నెపోలియన్ విని మిక్కిలి దుఃఖపడెను

ఈవిధముగ, ఫ్రెంచిప్రభువు గాల్చివేయబడెనని యూరపు రాజవర్గమువా కోపావేశు లయిరి. ఇతరదేశములును, ఫ్రాంసుదేశస్థితియం దుండునట్లు దటస్థించేని వారును అట్లే జేసియుందురని నెపోలియన్ సమాధానము జెప్పుచుండెను. రష్యాచక్రవర్తిని హత్యగావింప యత్నించువారు, ఆదేశయెల్లలలో, నొకదిన ప్రయాణపుదూరములో నుండునట్లు దటస్థించెనేని రష్యా యెట్లు వర్తించునని యడుగగ రష్యాచక్రవర్తి సిగ్గుపడి యూరకుండెను.

'పిచిగ్రూ' కారాగృహమందుండి యుండెను అప్పటి కార్యావసరముల ...ని దురదృష్టవశాత్తు నెపోలియన్ వద్దనుండి వీరివిషయమయిన ప్రస్తావనరాక, కాలము జరిగిపోవుచుండినది. విచారణలు శిక్షలనొందుట కిష్టపడక, ఆత్మహత్య గూర్చి రోమన్ తత్వవేత్తయగు 'శినీకా' వ్రాసిన యుపన్యాసమును జదువుచు, పుస్తకమువలనుంచి, తన కారాగృహగదియందే, నురివేసికొని ఆత్మహత్యజేసికొని యుండెను మిగత రాజ ద్రోహ దేశద్రోహులవిచారణ నెత్తికొనిరి 'మోరో' గారింతకుపూర్వము జేసియుండిన దేశసేవను యాలోచించి, రెండుసంవత్సరములు కారాగృహప్రాప్తుడుగ శిక్ష విధించిరి. ఇది విని, నెపోలియన్ క్షమాపణ నొసగి, అమెరికా వెళ్లిపోవ సెలవిచ్చెను. అంతట తనకు ఫ్రాంసునందుండు భూస్థితుల నమ్మజూపగ వాటిని క్రమమయినవెలకంటె జాస్తివెలనిచ్చి విక్రయించికొని, ఆయన ప్రయాణ ఖర్చులకును నెపోలియన్ ద్రవ్యమిచ్చి పంపించెను.

'జార్జికడౌడలు', 'పాలిగ్నాక్', 'రివరి' మొదలగు దేశద్రోహులవిచారణ యారంభించిరి. మరణదండన విధించిరి. జార్జికడౌడలు ధైర్యసాహసముల కాశ్చర్యపడి, య వీరుడు చనిపోవుట కిష్టపడక, నెపోలియన్ క్షమించి తనవద్ద రక్షకభటునిగ నుంకొనియెదనని గూడ తెల్పెనుగాని యాపాపాత్ము డొప్పక శిక్షననుభవించెదనని, యా సాయంత్రము, ఒకశీసా మంచిసారాయి తెచ్చియివ్వమనెను. జెయిలరు తెచ్చియిచ్చె, దానిని త్రాగి, మంచిది కాదనియెను. "నీఛోటిదుర్మార్గున కదిచాలును" అని య

జేయిలరనగనే చేతిలోనుండిన సారాయిసీసాను దీసి కొట్టెను. యాదెబ్బతో నాయు ద్యోగి తక్షణమే జనిపోయెను. వీని నురిదీసిరి.

'పాలిగ్నాక్' భార్య, జోసఫయిన్ మూలముగ నెపోలియన్ పాదములం బడి తనపతిని రక్షించి, పతిభిక్షనొసగమని ప్రార్థించెను. 'ఈయన చిన్నతనమందు నాకు సహపాఠిగ నుండియు, నాప్రాణములం దీయ సాహసించి యున్నవాడు. అయి నను నీదుఃఖమును జూచి నీభర్తను క్షమించితిని'' అని జెప్పి క్షమించెను. జనరల్ 'లజా లన్కు' గూడ మరణదండన విధింపబడి యుండినది. ఆయన కొకకుమార్తె గలదు. ఆచి న్నది యొకయుదయముననే బయలుదేరి నడచి సెంట్ క్లవుడ్ నగరు సమీపించినది. నగరివాకిట అతిదీనముగ నేడ్చుచుండెను. ఆమె ముఖవర్చస్సు, చక్కదనము, పసి తనము, యామె దుఃఖములనునవి యేకమయి, యానగరి ద్వారపాలకులమనసుల గర గింప సమర్థమయినవి. వారు తిన్నగ జోసఫయిన్ గారి దర్శనమగునట్లు గావించిరి. ఆమె యీ చిన్నదానిదుఃఖమునకు పశ్చాత్తాపపడి భర్తగారితో మనవిజేసినది, గాని, ఇట్టివిషయముల జోక్యము గలిగించుకొనగూడదని యామెను మందలించి వెళ్లిపోవుచుండెను. ఆసమయమందాచిన్నది నెపోలియన్ పాదములఁబడి పాదములఁ బట్టికొని వదలకుండెను. నెపోలియన్ మనసుకరిగి యామెను జూచి యిట్లనెను

నె.—నీవెవరు ?

చిన్నది:—అయ్యా, లజలోన్కుమార్తెను. నాతండ్రి ప్రాణరక్షణ దయచేయఁ గోరు దానను.

అని బిగ్గరగ నేడ్చెను. నెపోలియన్కు కరుణపుట్టినది. క్షమించితి ననెను. చక్రవర్తిగారి యీవుత్తర్వును, తక్షణము పరుగెత్తివెళ్లి, పారిసులోని కారాగృహ మందుండు తండ్రినిజూచి కవుగలించికొని, చెప్పెనుగాని, కొన్నినిమిషములలోనే యాచిన్నదానికి మిడిగుడ్లుపడి కండ్లుతిరిగి స్మృతితప్పినది. ఆవల కొంతసేపటికి స్మృతి వచ్చినది గాని, యానిమిషముమొదలాచిన్నది, పిచ్చిదిగ మాటిపోయినది. ఈసం గతి నెపోలియన్ విని చాలచింతించి, యాచిన్నదానిని, యామెతల్లిని, పోషింపదగు నేర్పాట్లు కుత్తరువు జేసెను. హంతకులలో నింకను యిద్దరి నురిదీసిరి. ఈవిధముగ బూర్బన్ లద్రోహకుట్ర లానాటి కంతమయి యుండినవి.



ఇరువదియెనిమిదవ అధ్యాయము.

(28)

నెపోలియన్ వివాహము. నెపోలియన్ చక్రవర్తియగుట పట్టాభిషేకము.

ఈరీతిగ ఫ్రెంచిప్రభువులు, నెపోలియన్‌ను హత్యగావింప జేయుచుండెడి దుష్ప్రయత్నములచే, నూతనప్రభుత్వస్థాపిన స్థిరపఱుపవలయునను కోరికె, ప్రజల మనముల ప్రబలించినది. ఫ్రెంచిప్రభువును గాల్పించిరని ఫ్రెంచిజనులయందు, యూరపురాజుల కసూయ జనించినది. నెపోలియన్ గారి చక్కనిప్రభుత్వమునకు జను లానందించి యుండిరి. వారి కృతజ్ఞతాసూచకముగ, శాసన సభలయందును, పారిసువీథులందును, రాష్ట్రమందలి ముఖ్యనగరములందును, నెపోలియన్ గారిని ఫ్రాంసురాజ్యపట్టభద్రునిగ జేయుదుమని ప్రతిమనుజుడును జెప్పసాగిరి. ఈ యభిప్రాయమును, నెపోలియన్ గారికి విన్నవించుటకై, 'పోచి' గారు వెళ్లియుండిరి. సర్వజనాభిప్రాయపూరితమగునీపదవి నంగీకరింపుడని, ప్రజలు మనవుల నంపికొనిరి. ఇట్లంగీకరించుటచే, జనప్రభుత్వస్థానమం దొకరాజప్రభుత్వ మేర్పడినదని, శత్రురాజుల కోపాగ్ని శమింపగలదనియుంగూడ జనులు దలంచిరి

నెపోలియన్, యీఫ్రాంసు జనాభిప్రాయమును యూరపునందలి సర్వరాజసమూహమునకు దెలియజేసి, వారి యభిప్రాయ మడిగియుండెను. ఇందులో, శత్రుకోటికిం జేరిన ఇంగ్లండు, రష్యా, ప్రభువులుమాత్రము జేర్పబడకుండెను ఈ యిద్దరుఁగాక, తక్కినరాజకోటి యీ యుద్యమమున కెంతయు సంతసించితి మనిరి. ఇట్లుండగ, ఫ్రాంసులోని మహామహులసభ, (Senate) యేకగ్రీవముగ నెపోలియన్ బోనపార్టి "చక్రవర్తి"యను బిరుదుతో, ఫ్రాంసురాజ్యపరిపాలన గావించునట్లు డిక్రి జేసిరి. ఈ డిక్రిని, 1804 సం॥ మేనెల తే 18 దిన, సెంట్‌క్లవుడ్ భవనమందు, సెనేట్ సభ్యులందరు నెపోలియన్ గారికి సమర్పించి, చక్రవర్తి యని వారికి తమవందనము లర్పింపవలసినట్లును తీర్మానించికొనిరి ఆదినమందు, సభ్యులు బండ్లనెక్కి యుత్సవముతో, గుఱ్ఱపుదళసమేతులై సెంట్‌క్లవుడ్ భవనమునకై బయనమయిరి. నెపోలియన్ యును, తన సహజనెమ్మదితో వారి నాహ్వానించి యుండెను. నెపోలియన్ జోసఫయిన్‌లు

యుంచితస్థలముల నలంకరించి యుండిరి. పూర్వక్షణపర్యంతము, తన సహోద్యోగియు, తత్ క్షణమందు చక్రవర్తియు, గాచోవు నెపొలియన్ కు, సభాధ్యక్షుడగు కాంబెసిర్సు (Cambaceres) పాదాభివందన మొనర్చి యీక్రిందివిధమున విన్నవించెను.

"ప్రభో" నాలుగువత్సరములకు పూర్వమే తమయందు ఫ్రెంచిజనులకుండు ప్రేమాకృతజ్ఞతలతో వారు రాజ్యసమర్పణ గావించుటే గాక, తమయనంతర మీసింహాసనమధిష్టింప నియమించుటకును, తమకే స్వాతంత్ర్య మొసంగియుండిరి ఇపుడు తమ కొసగబడు బిరుదుచే, ఫ్రెంచిజనులు తమను తాము గౌరవించుకొనుటే తప్ప, వేఱు గానేరదు. తాము ప్రభుత్వపాలన జేయబూనినదాదిగ, జనులనుభవించు సుఖసౌఖ్యములకు, మఱి యేమూలనుగ తమకృతజ్ఞతం జూపసమర్థు లగుదురు? మాసైన్యములు నాశనమయి, బొక్కసమున యొకరువ్వగూడను లేక, దేశమందు నమ్మకమనునది నశించి కక్ష్యలు యేర్పడి, మతనాశనమయి, వ్యభిచారభూయిష్ఠమయి యున్నయాకాలమందు, తమరు బయలువెడలి, మాసేనల జయవంతములుగ జేసితిరి రాచవ్రయములకు కట్టుబాట్ల నేర్పరచితిరి. రాష్ట్రాదాయముల, మీ రుపయోగించిన విధమును జూచి, జనులకు నమ్మక మేర్పడినది. కక్ష్యలు పోఱుమాని సఖ్యత నొందిరి. మతము తిఱుగ తలనెత్తగలిగినది. జనులు చట్టబద్ధులగున ట్లొనర్చితిరి ఇట్లెన్నియో మహోపకారములం జేసితిరి." అని యనుటతోడనే, జక్రవర్తికి జయమగుగాక! యని జయజయధ్వనులు గావించిరి. ఇదివిని నెపోలియన్ యీక్రిందివిధమున జవా బిచ్చియుండెను.

"ఫ్రాంసుదేశ క్షేమకరమగు సర్వము నాకును సుఖదాయక మగును. మీజాతివారికి గౌరవమని యెంచి, నాకొసగిన యీబిరుదు నే నంగీకరించితిని. ఈపదవి, వంశపరంపరగా నుండవలయునా యనుయం

శము, ప్రజాతీర్మానమునకే వదలినాడను. నాకుటుంబ
మునకు మీ రిచ్చియుండు యీబిరుదుల కనువగురీతిన
వర్తించి, మీరు జింతింపకుండునట్లు వర్తింపగలనని
దలంచెదను. ఈ ఫ్రెంచిజాతివారి ప్రేమానప్మకములకు,
నావంశస్థులెన్నడు దూరస్థులగుదురో, యానాడు, నా
యాత్మ నావంశమం దుండజాలదు'' అని ముక్తసరుగ
జవా బిచ్చెను

'కాంబెసిర్సు' జోసఫయిన్‌గారి నభినందింపగ, నామె యానందభాష్పముల విడచుచుండినది నెపోలియన్, పోపుగారిచే పారిసునగరమందు, కిరీటధారణ పొందు నట్లునుం దీర్మానింపబడినది అప్పటి 7 వ పోపుగారు, నెపోలియన్ మిత్రుడగుటచే, పారిసున కేతెంచి పట్టాభిషేకముగావింప నొప్పికొని యుండెను.

పట్టాభిషేకమునకు బూర్వమే, ఇంగ్లండుమీద దాడివెడల నిశ్చయించి యుండెను. సర్వము సిద్ధమయినది తీరమందలి ప్రతిశిబిరమును, స్వయముగ వెళ్లిచూచి, ప్రతిపడవను స్వయముగ బరీక్షించి యుండెను.

ఇప్పు డింగ్లండు కంపమొందసాగినది. ఇంగ్లండును జయించుట యెంతకష్టసాధ్యమో, యట్టియుద్యమమునకు సరిపోవు వస్తుసంభారము లాడగూర్పబడి యుండినవి. యొకవంక పట్టాభిషేక ప్రయత్నములును జఱుగుచుండినవి. ఆల్ప్స్ పర్వతములు దాటి, పట్టాభిషేకనిమిత్తము, పోపుగారేతెంచెదరని విని జను లానందమొందిరి. నెపోలియన్ వినయవిధేయతలతో, పోపుగారికి వ్రాయించిన యుత్తరమునుబట్టి వారు వచ్చెదమని వ్రాసి యుండిరి.

ప్రకృతమందు తనభర్తకు లభింపనున్న పదవినిగూర్చి, జోసఫయిన్ కలవరపడసాగినది. చక్రవర్తి యగుటతోడనే, వారి తదనంతరము, రాజ్యార్హులగు సంతానముండవలసినది విధిగ నేర్పడుననియు, జోసఫయిన్‌ను విడనాడి, మఱియొకవివాహము జేసికొనవలసి వచ్చుననియు, జనవదంతు లుండియుండెను. ఈమెయు, భర్తతోగూడ పట్టాభిషిక్తురాలగుటకు, కుతూహలపడుచుండినది. జోసఫయిన్ మనోవేదన గుర్తెరిగి, పరిస్థితు లెట్లు పరిణమించినను, తనను విడనాడనని మాత్రము నచ్చజెప్పి యుండెను.

ఇపుడు నవంబరుమాసాంతము. పట్టాభిషేక ప్రయత్నములన్నియు, నాటర్‌డెంలో (Notredam) సిద్ధమయినవి 7 వ పోపుగారు, రోమునగరమునుండి బయలువెడలి, పారిసునకు ప్రయాణమై వచ్చుచుండెను. నెపోలియన్, గుఱ్ఱముమీద ఎదురుజని, యాహ్వానించెను. మార్గమధ్యమందు ఫాంటెన్‌బ్లోనగరునందు, 3 రోజులు విశ్రాంతితీసికొని, వీరుభయులు నొకబండిలోనాశీనులయి పారిసు జేరిరి. టులరిస్‌భవ

నమును, సర్వాలంకారభూషితగ నొనర్చి, పోపుగారికి విడిదిగ నేర్పరచిరి వీరి దర్శనార్థమై, వేనవేలుజనులు వచ్చి గవాక్షప్రాంతముల గాచియుండిరి. ఇది చూచి, పోపుగారు అప్పుడప్పుడు నెపోలియన్‌గారితో బయటవచ్చి దర్శన మిచ్చుచుండిరి. జనులు సాష్టాంగనమస్కారములు జేయుచుండిరి చూడుడు! ఈ పారిసువాస్తవ్యులు, రోము మతగురువులను వీథులవెంట దరిమి, వేటాడి కాల్చివేసినది, యిప్పటికి పదిసంవత్సరముల క్రిందటనే! ఇపు డెట్లుమాఱిరో చూడుడు!

నెపోలియన్ జోసఫయిన్‌ల వివాహకర్మ, లోగడ అమంత్రకముగ జరిగియుండినది. తన తోబుట్టువును మూరట్‌న కిచ్చి, వివాహము జరిగించినపుడు, మంత్రపూర్వముగ జరిపించియుండెను. జోసఫయిన్, తనవివాహమును మతాచారవిధిప్రకారము తిఱుగ జరిపించి, సక్రమవివాహమని స్థిరపఱుపుమని పోపుగారిని ప్రార్థించినది. పట్టాభిషేకమయిన నాటిరాత్రి, టులరిస్‌నందలి దేవళములోనే, యాదంపతులకు తిఱుగ వివాహకర్మ జరిగింపబడినది ఆనాడు, జోసఫయిన్‌కు గలిగిన యానందమువలన, యానందభాష్పములు సదా కండ్లవెంట గారుచుండుటచే, కండ్లు యెఱ్ఱబారి, మఱిరోజువరకును యట్లనే యుండియుండెను

ఈ పట్టాభిషేకము 1804 సం, డిసంబరు తే 2 దిన జరిగినది. ఆ మహోత్సవమును జూచుటకు, పారిసునగరమంతయు కుతూహల పడుచుండినది నాటర్‌డెం ప్రార్థనామందిరమును, పట్టు పరదాలు, తివాసులతో నలంకరించి, క్రిందినుండి, యిఱువదినాలుగు సోపానో పరిభాగప్రదేశమం దొకవేదిక, నిర్మింపబడినది. ఇక్కడ రాజదంపతులు పట్టాభిషేక మొందుటకై, సింహాసనముల నమర్చియుండిరి. చక్రవర్తి రథారూఢుడై వచ్చి, ప్రార్థనాలయముఁ బ్రవేసించెను. 500 మంది మేళగాండ్రు మంగళవాయిద్యములు వాయించుచుండగ, పోపుగారు చక్రవర్తి కభిషేకము గావించి ఆయ నకత్తిని, డాలును, మంత్రపూర్వముగ నాశీర్వదించెను. వెంటనే, కిరీటమును తనహస్తములతో నెత్తి,నెపోలియన్ శిరస్సున నుంచబోవుసమయమున, నెపోలియన్, యాకిరీటమును తానే తనహస్తములం దీసికొని, శిరస్సున నుంచికొనెను. చక్రవర్తినిగారి కిరీటమును, తానేయెత్తి యామెశిరస్సున ధరింపజేసెను దంపతు లిరువురు యీ మహావైభవోపేతముగ లభించిన తమపదవుల కానందించి, నేత్రానందముగ నొకరినొకరు జూచికొని, యానందసముద్రమున నోలలాడుచుండిరి. జోసఫయిన్ తలవంచి భర్తగారికి నమస్కరించినది వెంటనే, చక్రవర్తి దంపతులకు జయమని జయధ్వనులుజేసి, ఫిరంగులు గాల్చియుండిరి ఇపుడు, నెపోలియన్ ఫ్రాంసుసామ్రాజ్య చక్రవర్తి యయ్యెను.

ఆనాడు నాటర్‌డెం దేవళమునుండి, క్రిక్కిరిసిన వేనవేలుగల యా జనసముములలో, దారిజేసికొని టులరిస్ భవనప్రవేశ మగుసరికి సూర్యు డస్తమించియుం

డెను. రాజసౌధమంతయు, ఉద్యానవనముసు, దీపములతో నలంకరింపబడి శోభాయ మానమయి యుండినది బండిదిగి, జోసఫయిన్ తనగదికి వెళ్లి, మోకాళ్ల మీదబడి, యాభగవంతునికి వందనములర్పించి ప్రార్థించినది డాంబికవేషముల కసహ్యపడు నెపోలియన్, తనగదికివెళ్లి నిలిచియుండిన రాజభటునివంక దృష్టిసారించి, "వెళ్లిపో వెళ్లిపో". యని చెప్పి, తాను ధరించియుండిన పట్టాభిషేకదుస్తుల నూడదీసి యొకమూలను, నగిషి పనిజేసియుండిన పెద్దచొక్కాయి నొకమూలనుఁ బారవేసి, యిన్నిగంటలు వృథా కాలహరణము జేసియెఱుగనని తనలోతాను జెప్పికొనుచూ, వెళ్లిపోయెను.

పూర్వపు ఫ్రెంచిప్రభువుల కాలమందు, రాజాంతఃపురములు, సకల దురాచార దుర్మార్గదుర్నడతలకు బుట్టినిండ్లయి యుండినవి. నెపోలియన్ నగరు, సర్వరాజలోకము వారి కొకయుదాహరణగ నుండునంతటి, పవిత్రతలోనుంచి యుండెను. దుర్నడవడి గలవాడు, తక్షణమే నవుకరిలో నిలుపుదల కాబడుచుండెను. యాకాలమందు డి అయిగిలన్ (d' Aiguillor) యను ఫ్రెంచిరాణి భర్తను విడనాడి యిష్టమొచ్చినట్లు చరించుచుండినది. జోసఫయిన్ కష్టదినములలో యామెకీమె సహాయమొనర్చి యుండెను. ఇపుడు, యారాణిని నగరునకు రప్పించి, తనకృతజ్ఞతఁ జూపుటకు సెలవు గోరినది. నెపోలియన్ యంగీకరింపక యామె తన యంతఃపురము బ్రవేశింప ననుజ్ఞ నివ్వకుండెను. చలికాలమగుటచే పోపుగారు వెంటనే తిఱిగిపోవుటకు లేక, కొంతకాలమక్కడనే నివసించవలసిన ట్లేర్పడినది

నెపోలియన్ 'చక్రవర్తి' యని నామమాత్రమే గాని, ప్రభుత్వపాలనయంతయు జనులయందే యుంచియుండెను. జనుల ప్రాణములకును, సొత్తునకును భద్రమయినది. రాజకీయోద్యోగముల కందరు నర్హులైరి ఇష్టమగు మతస్వీకరణమున కడ్డులేదయ్యెను. సర్వమతములు, గౌరవపాత్రములుగ జేయబడినవి (Legion of honour) బహుమానబిరుదుల నొందుటకు నందరు నర్హులైరి. ఫ్రాంసు, జనపాలనా సామ్రాజ్యముగ నేర్పడినది గాని నిరంకుశసామ్రాజ్యము గానకుయ్యెను. పూర్వకాలమందు, బలవంతులాధిక్యతనొందుట, సామాన్యుల బాధించుటలు, ఉద్యోగస్థులబాధలు, భూఖామందుల యౌన్నత్యములు, మితిలేని భూస్థితులు ననుభవించు మఠములు, వంశపరంపరాది హక్కులు గల, గురుసాంప్రదాయములు, రాజ్యవరుంబడియంతయు, నొకపనికిమాలినరాజు నిరంకుశముగ వ్యయపర్చుటలు, మొదలగునవి పూర్వ ప్రభుత్వకళలుం తర్కించిజూచిన ప్రస్తుత నెపోలియన్ రాజ్యస్థాపనకు మించినది మఱియొకటి యుండజాలదని బుద్ధిమంతు లెవ్వరైనను జెప్పితీఱుదురు



ఇరువదితొమ్మిదవ అధ్యాయము



(29)

నెపోలియన్ ఇంగ్లండు రాజునకు వ్రాయించిన యుత్తరము, ఇటలీప్రయాణము, రిపబ్లికునకు సిసల్ పైనకు రాజగుట, బీదరాలుసంభాషణ, నెపోలియన్ ప్రతిదినకృత్యములు, సైనికునిభార్య, భర్తయక్రమవర్తనకు శిక్ష

ఈవిధమున ఫ్రాంసునందు తిరుగ నొకరాజప్రభుత్వ మేర్పడుటచే యూరపు రాజవర్గము సంతోషించి వారిద్వేషబుద్ధి మానుదురని దలంచెనే గాని, ఇంగ్లండు మాత్ర మాద్వేషము వదలినదికాదు. అయినను, మఱియొకమాఱు ఇంగ్లండురాజుగారికీక్రిందివిధమున నెపోలియన్ వ్రాసియుండెను.

"ప్రభో, అన్నయ్యా, సభవారును, దేశప్రజలును, నాసైన్యములును, భగవంతుడును సహాయపడి సింహాసన మధిష్ఠింపబడిన నేను ప్రప్రథమమున యభిలషించునదంతయు ప్రజానెమ్మదిమాత్రమే. ఇంగ్లండు ఫ్రాంసుదేశములు రెండును, వారివారి క్షేమాభివృద్ధులు భంగపరచుకొని, అనేకవత్సరములు యుద్ధమాడగలవు. అయితే, యిట్టిదీర్ఘకాలము, యొకలాభముగాని, యొకయంతముగాని లేకనే, యింతనెత్తురు వ్రయపరచుకొని పోరాడుచుండుట వారివారిప్రభుత్వముల కుండదగు పవిత్రకర్తవ్యము లగునా? ప్రప్రథమమున నేనే సంధికి దిగుటలో, నా కవమానము రాజాలదు. యుద్ధమనిన నాకు భయము లేదనియు, నన్ను భయపరచునది, యుద్ధమందొకటి లేదనియు,

ప్రపంచ మెఱిగియున్నదనియు దలచెదను. నేను నెమ్మదిని గోరువాడనయినను, యుద్ధము నాకెప్పుడును బ్రతికూలముగ బరిణమించినది గాదు ప్రపంచ నెమ్మది గలిగించుట కాలస్య మొనర్పకుడని వేడుచున్నాడను. మన వెనుక వచ్చువారు దానిని గావించి, సౌఖ్యపడునట్లు జేయకుడు. ఇందున కింతకంటె,మంచి సమయసందర్భములు రాజాలవు ఇట్టిసమయమును బోగొట్టితిమా, పోరెంతకాలమునకుఁ బరిసమాప్తి గాగలదో నాలోచింపుడు! గడచిన దశాబ్దములలోపల, మీ ప్రభుత్వము విశేషధనదేశముల నార్జించినది. మీ ప్రజలు, ద్రవ్యవంతులుగను సుఖవంతులుగ నుండియున్నవారు. ఇకను యుద్ధమువలన మీకు గావలసినదేమిటి? మన రెండురాష్ట్రములవారికి గావలయునంత దేశము ప్రపంచమందున్నది. మన యుభయులమును, సమాధానవర్తుల రగుదుమేని దేశమును సుఖవంతముగ జేయ మార్గములు దొరకగలవు. సర్వవిధముల నాకు ప్రియమయి పవిత్రమయిన నాకర్తవ్యమును నెరవేర్చినాడను. ఈ నాయుద్దేశ్యము మనఃపూర్వకమయినదని నమ్మగోరితిని" అని వ్రాసియుండెను

ఇందున కింగ్లండు మంత్రివర్గము, నిరాదరణ సూచించు నొకజవాబును వ్రాసి అందులో, దేశమందలి ప్రభువులతోడను, ముఖ్యముగ రష్యాచక్రవర్తితోడను సహాల నొందక, సంధిజేయ వలనుపడదని వ్రాసియుండిరి. ఇందుచే మఱియొకతుపాను ఉత్తరదిశను గూడు గట్టుచున్నదనియు, దాని ఫలాఫలములమీద ఫ్రాంసుగతి యాధారపడియున్నదని జెప్పుట తప్ప వేఱుగాదు.

ఇట్లుండగ, ఇటలీలోని 'సిసల్ పైన్' రిపబ్లికుగూడ తమకొక రాజుండుట యావశ్యమనియు, ఫ్రాంసువలెనే దామును యుండదలచితిమనియు, తమదేశస్థునిగ భావించుచుండిన నెపోలియన్ నే, లాంబార్డిరాజుగ పట్టాభిషేక మొందవలసినదిగ బ్రార్థించిరి ఇటలిప్రజలయొక్కయు, సభవారియొక్కయు ప్రార్థనల నతిక్రమింపజాలక, యాభారమునుగూడ భరింపసమ్మతించెను. ఇందుకొరకు, చక్రవర్తియు, రాణియు, పోపుగారును పారిసువదలి ఇటలికి బ్రయాణమయిరి. త్రోవలో తనబాల్య

దశం గడచిన బ్రియన్నిలో మజిలీజేసి,అక్కడనుండి గదలి,ఆల్పెన్‌పర్వతముల దాటి, మార్గమందు తానాపర్వతముల నారోహణావరోహణముల బడినబాధలు, కష్టములు, యుద్ధరంగములు మొదలగు పూర్వపరిచయస్థలములం జూపుచు,జెప్పుచు ప్రయాణము సాగించి ట్యూరిన్ (Turin) జేరి యుండిరి. అక్కడ పోపుగారిని వదలి సెలవు దీసికొని, తనభటులతో (Marengo) మెరెంగో మైదానముం జేరియుండెను. అక్కడ తన రాణిగారు వినోదించుటకు 30 వేల సైన్యములం జేర్చి తమాషాయుద్ధ మాడించియుండెను. మేనెల తే 26 ది మిలన్ (Milan) నగరమందలి దేవళములో పట్టాభిషిక్తు లయిరి అపుడు పూర్వరాజులు పట్టాభిషిక్తు లగునపుడు ధరింపబడు చుండిన ఇనుపకిరీటమును 'మాంజా' దేవాలయమునుండి గొనిరాబడినది సభవారి యెదుట తానే యెత్తికొని ధరించి, పట్టాభిషేకకాలమం దారాజులుజెప్పు పూర్వా చారము ననుసరించి, "భగవంతునిచే నిది నా కివ్వబడినది. దీనిని తాకెడువాడు నాశనమగును" అని ఘట్టిగ నఱచి చెప్పెను

మిలన్ నగరమందు, మాసపర్యంతము నివసించి, రాజ్యాంగవిషయమగు కట్టు బాట్ల నేర్పరచుటయందు అహర్నిశలు గడపుచుండెను. ఈసమయమందు, నెపో లియన్ జోసఫయిన్‌లు, షికారు వెళ్లుట దటస్థించినది. ఆనాడొక బీదరాలిగుడిసె కనాహూయముగ వెళ్లి, యామె స్థితిగతుల విచారించిరి వీరెవరో నామెకు దెలియదాయెను విచారింపగ, తనభర్తకు కూలి దొరకలేదనియును, బీదరాలననియు, బిడ్డల బోషింపలేక శ్రమపడుచున్నాననియు తనకష్టములన్నియు ప్రసంగవశాత్తు నామెచెప్పినది.

అంతట నెపోలియన్ యామెను జూచి "నీవు సుఖజీవనము జేయ నెంత వలయు?" నని యడిగెను "అయ్యా నా కింతగావలెను. ఇచ్చెడువారెవరు? అనెను. "ఎంత" అని తిఱుగ నడిగెను. "నాకు 400 ఫ్రాంకులు గావలెను. ఒకరికి 400 ఫ్రాంకు లెట్లు రాగలవు?" అని యాబీదరా లనెను. ప్రక్కనయుండు సేవకుని జూచి మూడువేలఫ్రాంకుల నామెముందర బోయించెను. ఆబీదరాలు యొకనిమిషము నిశ్చేష్టితురాలయి "అమ్మా" నాతో నెగతాళి యేల? నేను బీదరాలను" అని యనెను జోసఫయిన్ "లేదు. లేదు." ఈ సొమ్మంతయు నీయది. దీనితో భూమిని మేకలను విలువకుఁ దీసికొని నీకుటుంబము సుఖముగ జీవించుము" అనిజెప్పి వెళ్లి పోయిరి.

మిలన్ నగరమందుండగ, ఇండియాదేశమందు బ్రిటిషువా రాక్రమించిన దేశములనుగురించి, (Lord Wellesley) లార్డు వెల్లెస్లిగారు, ఇంగ్లండునకు వ్రాసి

యుండిన యుత్తరముల, త్రోవలో బట్టుపఱచికొని, నెపోలియన్‌కు దెచ్చియిచ్చిరి) ఇంగ్లండువారిండియాకు వ్రాసినయుత్తరములు గూడ నందులో యుండెను. ఆయుత్తరములలో యూరపుఖండమం దెంతజనసంఖ్య గలదో, అంత జనసంఖ్యగలదేశములు నిండియాలో నాక్రమింపుమని, వ్రాయబడిన యుత్తరము లుండినవి.

మిలన్ నుండి యీ రాజదంపతులు జినోవా (Genoa) వెళ్లియుండిరి. అక్కడ వీరి యాహ్లాదముకొరకు ఫలభరితమగు కమలాచెట్లు గలయొకతోట సముద్రములో తేలుచున్నట్లు, తేలుడుతోట (Floating garden) నొకటి నిర్మించియుండిరి.

తిఱుగ వచ్చునపుడు, ఆల్ప్స్ పర్వతముల దాటుచుండగ నెపోలియన్ పాదచారియై ముందు వచ్చుచుండెను. యొకముసలిది వడివడిగ బోవుచు నెదురుపడెను. ఇట్లు సంభాషణ జరిగినది "ఎక్కడికి బోవుచున్నదానవు. చక్రవర్తిని జూడబోయ్యెదను" "ఎందుకు, ఒకక్రూరునికిబదులు మఱియొకక్రూరుడు ఆయన నెందుకుచూచుట?" అని అనెను "అయ్యా, నెపోలియన్ మాబీదలకు రాజు. పూర్వరాజులు, ప్రభువులకును గొప్పవారికిని రాజులు." అని జెప్పుచు వడివడిగ బోవుచుండినది.

ఇటలీలో తనస్థానే "యూజినిబొహార్నైసును" (జోసఫయిన్ ప్రధమభ_ ంతు) రాజప్రతినిధిగ నేర్పరచి, పారిసునకు వచ్చియుండెను.

నెపోలియన్ ప్రతిదినకృత్యము లీవిధమున నుండినవి.

ఉదయముననే లేచి, ఆదిన మివ్వవలసియుండెడి యుత్తర్వుల నిచ్చి, తనదర్శనమున కనుజ్ఞనొందినవారిని దర్శించి, మాట్లాడి బంపునరికి, ఉదయము 9 గంట లగును అపుడు స్వల్పాహారమును దీసికొనును. ఈకాలము 8-9 నిమిషములు. వెంటనే తనగదికి వచ్చి మంత్రుల బిల్వనంపును. వారివారికి సంబంధించిన సర్వవిషయములు, వారితో జర్చించును ఇదియంతయు సాయంత్రము ఆఱుగంటలవరకు సమాప్తమగును. అప్పుడే భోజనము. భోజనబల్లముందర సహజముగ దంపతులిద్దరే గూర్చుందురు. వంట యొక్కటే తరహా గలది వారుత్రాగునది కైపులేని ప్రెంచి ద్రాక్షరసము అందులోను నీరుం జేర్చును. ఈభోజనకాలమంతయు 20 నిమిషములకు మించుట లేదు. అంతట లేచి మరియొకగదిం జేరును. అక్కడ గాచియుండు భటుండొక గిన్నెడు కాపినిచ్చును. తిఱుగ తనగదికివెళ్లి పనిం జేయును. ఈనాడు జేయవలసినది, రేపటికి నిలుపుటయనునది, ఆయన పద్ధతిగాదు. నెపోలియన్ లేచివెళ్లగనే, రాణిగారు క్రిందికివెళ్లి, కాచియుండు గౌరవనీయులగు దొరసానులతో మాట్లాడును. నెపోలియన్ భోజనానంతర మెపుడైన జోసపయిన్ గదికివెళ్లి అక్కడ జేరియుండు దొరసానులతో, నొకటిరెండు

మాటలాడి వచ్చెడువాడు పూర్వరాజుల వేషాడంబరము లీయనవద్దఁ గానరావు. బొలోన్ తీరమందలి ప్రయత్నములంజూచి ఇంగ్లండు భయఁపడి, ఫ్రాంసునకు చిక్కులుఁ గలిగింపనెంచి, ఆస్ట్రియా, రష్యా, స్వీడన్ దేశములకు నెపోలియన్ మీద నసూయ జనింపఁ జేసినది. గనుక నందరుఁ గలసి ఫ్రాంసు యుత్తరభాగమున జర్మనిమీదుగా, ఫ్రాంసుమీదఁ బడుటకుఁ దీర్మానించికొనిరి. ఈయుపాయము నింగ్లండుపన్ని, తమ లండన్ మీద నెపోలియన్ యత్నము మాన్పించుటకై బన్నినది. ఆరాష్ట్రములు వీరి మాటలకు లొంగిపోయి నెపోలియన్ మీద దాడి వెడలఁ బూనిరి.

నెపోలియన్ స్థితి సందిగ్ధముగ నుండినది ఇంగ్లీషుఛానలు దాటి ఇంగ్లండు మీదఁ దాడివెడలుటా! లేక ఉత్తరమునవచ్చు శత్రువులఁ దాకుటా! అనుసంశయ మేర్పడినది.

ఇట్లుండగ, ఏర్పాటు మేరకు, కేప్ ఆర్టిగల్ నుండి, నెపోలియన్ నావికాదళము రాకుండెను. అది వచ్చినఁగాని, సముద్రయుద్ధమనుమాట తలపెట్టఁ గూడకుండెను. మూడురోజులపర్యంతము, చుక్కాణిలతో తీరముల జూచుచుండిరి, గాని, వచ్చు జాడలుఁ గానరావయ్యెను.

అంతట నింగ్లండుమీద దాడివదలి, తక్షణమే సేనలు మందుగుండు సామానులు, ఉత్తరదిశలో జర్మనివైపున గదలునట్లాజ్ఞాపించెను.

నెపోలియన్ నడవడి బహుచిత్రమయినది ఏసందర్భమున జూచినను, భూతదయపశ్చాత్తాపములు పరిపూర్ణముగ ప్రతిఫలించుచుండినవి. ఒకపుడు గుఱ్ఱము మీద శిబిరమందు బోవుచుండగ, నొకప్రదేశములో నొకస్త్రీయును, యామెకొమరుడు నగుయొక కుఱ్ఱవాడును యుండిరి. స్త్రీ యేడ్చుచుండినది ఎందున కేడ్చెదవని యడిగెను. గాని, యామె జెప్పకుండెను. ఇంతలో నాకుఱ్ఱవాడు, తనతండ్రి తన తల్లినిఁ గొట్టినాడనియు, నందుచే నేడ్చుచున్నదనియు, తండ్రి సమీపమందుండు సైన్యపుగ్రాణ కాపుదలభటు డనియు జవాబిచ్చెను. ఆతని పేరేమని తిఱుగ నామె నడిగెను. జవా బివ్వదయ్యెను. ఏలనన, ఆయన శిక్షింపబడునేమో నని యామె భయము. అంతట, నెపోలియన్ యామెనుజూచి నిన్నుకొట్టిన నీభర్తపేరు చెప్పకున్నదానవు. నీయందెంత తప్పుండియుండునో" యని యనెను. "లేదండీ కెప్టన్ గారు, ఆయనదగ్గిర నన్నియు మంచిగుణములు. అయితే అతియనుమానము. తొందరకాడు. నన్ను పెండ్లియాడినభర్త ఈబిడ్డలకు తండ్రి" అని యాబిడ్డల ముద్దు పెట్టుకొనినది. ఆబిడ్డలు తిఱుగ నామెను ముద్దాడిరి. ఇదియంతయు నెపోలియన్

జూచి తెలుగక నిట్లనెను. 'అతని పేరు చెప్పుము. నేను చక్రవర్తిగారితో చెప్పెదను అనగనే, 'ఒకవేళ నీవే యాచక్రవర్తివయినను గూడ నేను జెప్పను." ఆయనను శిక్షింతురు' అనెను ఈ చిన్నదాని యోగ్యతకు సంతోషించి, స్త్రీమూర్ఖతకు నవ్వి, వెళ్ళిపోయెను. వెంటనే పుగ్రాణయధికార్ల రప్పించి, యామనిషి భర్తయెవరో విచారించగ, మంచినడవడి గలవాడనియు, అయితే నిర్నిమిత్తముగ భార్య ననుమానించు వాడనియుఁ దెలియవచ్చినది వానిని తనవద్దకు రప్పించెను, ఈతఁ డాసరికి నెపోలియన్ను జూచి యెఱుగడు, క్రొత్తగ నవుకరిలో జేరియుండెను. తన ఎదుటవచ్చిన పుడు' "నాయనా, నీభార్య చిన్నది. మానవతి. నీకంటె గుణవతి. యామె నెందుకప్పొ యట్లు కొట్టెదవు"అని యనెను అందునకు "ఆడువారిమాటలు వింటిమేని,వారు తప్పే జేయనట్లేర్పడును. ఎవ్వరితోడను మాట్లాడవద్దని చెప్పితిని వినక నాతోడి యుద్యోగులతో మాట్లాడుచుండును అది నాకు తలవంపులుగ నున్నది" అనెను. "ఇక్కడనే నీతప్పుసుమా! ఆడువారిని మాట్లాడవద్దనెదవు. అట్లనుట డాన్యూబ్‌నదిని మఱి యొకవంక బాఱునట్లు జేయుటకు బ్రయత్నించుట వంటిది ఇకమీదఁ గొట్టకుము. నాయుత్తరువు నీవు వినకుండినట్లయిన, చక్రవర్తిగారికిఁ దెలియగలదు. చక్రవర్తినిన్ను చీవాట్లుపెట్టిన, అప్పుడేమి చేయగలవు" అనెను. అందున కాసైనికుడు "నాభార్య నాయది. నాయిష్టమొచ్చినట్లు గొట్టవచ్చును నీశత్రురాజులపని నీవు జూచుకొని నాభార్యసంగతి నాకు విడిచిపెట్టుడని యందును" అనెను. ఇందునకు నెపోలియన్ నవ్వి "ఓ పిచ్చివాడా, నీవిపు డాచక్రవర్తితోనే మాట్లాడుచున్నావని" దెలియుమని మందలించెను. ఇది విని, దిగ్భ్రమజెంది తలవంచి "చిత్తము ఆలాగే నడచుకొనెదను' అని చెప్పి వందనము గావించెను కొన్ని సంవత్సరములకావల, యొకతరుణమందు ఆయమ, దూరముననుండగ, గుర్తుపట్టి, ఆమెపద్దకు గుఱ్ఱమునుఁ బఱుగెత్తించి, ఆమె క్షేమలాభముల విచారించి, కొన్ని బంగారునాణెము లామెకిచ్చి, వెంటనే గుఱ్ఱమును బరుగెత్తించి వెళ్ళిపోయెను.



ముప్పదియవ అధ్యాయము

(30)

బొలోన్ ప్రయత్న విఫలము

ప్రయాణము అల్మ్‌యుద్ధము శత్రువుల ఆయుధవిసర్జన కార్సికా
పాలకుని కొమరితెను మార్గమందు చోరులుగొట్టుట
పసివాడగు యంత్రజ్ఞునికృతజ్ఞత.

వెనుకటిఅధ్యాయమందు, ఉత్తరమున తుపానుగూడు కట్టుచున్నదని జదివి యున్నారు. ఇకముందు జదువఁ బోవు అల్మ్, ఆస్టరిలిట్జ్. (Ulm Austerlitz) అను [illegible]గ్రామములే యా తుపానుఫలితములు

నెపోలియన్ మీద, నకస్మాత్తుగ సేనల నడపింపసాగిరి యుద్ధప్రకటనఁగూడ జేయరైరి. పారిసులోనుండు ఆస్ట్రియామంత్రియు నక్కడనే యుండెను సర్వముఁ [illegible]ప్యముగనుంచిరి నెపోలియన్ నాశనము నిశ్చయమనుకొనిరి ఆస్ట్రియానాయకు డగు జనరల్ మేక్ (G- Mack) 80 వేల సైన్యములు గలిగి, ఫ్రాంసుఎల్లలఁ బొంచి యుండెను. రష్యా, ఒకలక్ష పదుహారువేల సైన్యములతో పొలండుమార్గమున వచ్చి, ఆస్ట్రియాసేనలం గలియునట్లనుకొని యుండిరి. వెయ్యిమయిళ్లదూరమందు, సముద్ర తీరమున నెపోలియన్ యున్నాడనియు, తమసన్నాహము లాయనకుఁ దెలియవనియు, నమ్మియుండిరి.

ఆస్ట్రియన్లు ఎల్లలఁదాటివచ్చి జొఱబడి, ఫ్రెంచివారి విహితుఁడయగు, బవేరియారాజ్యమును బట్టికొని, యారాజును తమలో గలియమనిరి మ్యూనిక్ అల్మ్ [illegible]m) పట్టణములం బట్టికొనిరి. నల్లయడవిఁ బ్రవేశించి రైన్ తీరమందు రక్షణ [illegible]ప్పరచికొనిరి వీరినింగలియ, రష్యాసేన లొకప్రక్క వచ్చుచుండెను కడకొక ప్రబల శ[illegible]వు నేమార్చి, వానిదేశమందు జొఱబడ గలిగితి మని యానందించుచుండిరి. గాని [illegible]లియన్ అట్లు మోసపడువాడు గాడు.

శత్రువు లీవిధమున దాడివెడలి యున్నారను వర్తమానము, బొలోన్ తీరమం దు[illegible]విని, తక్షణమే, దేశమందలి వార్తా పత్రికలుగాని తంతెలుగాని, తనసైన్య

ముల పోకలు, కదలుటలు ప్రచురింపగూడదని శాసించెను 20 వేలబండ్లను సిద్ధ ర్పించి, తనసైన్యసామగ్రులఁ గదలించెను. తత్పూర్వము, సైనికుల తనయెదుటికి రప్పించి దుర్మార్గులగు శత్రువుల దాడినిగురించియు, తక్షణమున తాము జర్మనిం జేరవలసివచ్చిన యావశ్యకతనుఁ గూర్చియు జెప్పుటతోడనే, సంతోషముతో చప్పట్లఁ గొట్టిరి. ఒక గంటలోపల సైన్యములు గదల నారంభించినవి. ప్రతిసేనానియు దినమున కెన్ని మయిళ్లు నడువవలసినదియు, మజిలీ లెక్కడెక్కడఁ జేయవలసినదియు, ఏమార్గముల బోవలసి నదియు, నంతయుం జెప్పి పటములవ్రాయించి యిచ్చియుండెను. ఈవిధముగ రెండు లక్షలసైన్యములు రైన్ డాన్యూబ్ నదులం దాటి బోవుచుండినవి.

ఇట్లు సైన్యముల సాగించి, తాను పారిసునకు వచ్చి మహామహుల సభనాహ్వానించి యీరీతిగ జెప్పెను. "మహామహులారా, యూరపుయొక్క ప్రకృతస్థితు లను, నాయుద్దేశమును, మీకుజెప్ప నవసర మేర్పడి నది నేను ఫ్రాంసు జనక్షేమరక్షణలకొరకును నామి త్రుల సహాయార్థమును, రాజధానినివదలి, సేనా నాయకత్వము వహింపఁబోవలసిన ట్లేర్పడినది. గనుక బోవ నున్నాడను. మనదేశవిరోధుల కోర్కెలు ఫలించి నవి. జర్మని రాష్ట్రగర్భమున, కలత లుద్భవింప జేయ గలిగిరి. ఆస్ట్రియా, రష్యా లింగ్లండువారినిఁ జేఱినవి మనలను తిఱుగ యుద్ధమునం దింపియున్నారు. కొన్ని దినముల క్రిందటివఱకును, నెమ్మదికి భంగము రాజాల దని నమ్మియుంటిని ఆస్ట్రియన్ సేనలు 'ఇన్' నదిని దాటి 'మ్యూనిక్' (Munich) ను జయించినవి బవేరియారాజును వెడలఁగొట్టిరి సంధికై, నేజేసిన ప్రయత్నములన్నియు విఫలమయినవి." అనిచెప్పెను

నెపోలియన్, జోసఫయిన్ తోగూడ బ్రయాణ మయ్యెను సైన్యము లా ప్రకారము బోవుచుండినవి. ఇపుడు, నెపోలియన్ వద్ద ప్రబలమగు సైన్యమున్నయ ఒకలక్ష యెనుబదివేలసైన్యములు గలవు. 38 వేల సైనికులు గాలితోసమానము, నేదిక్కుంజూపిన నాదిక్కునం బోవ సమర్థులుండిరి 340 ఫిరంగు లుండినవి. ఇట్లున్న శత్రువుల ప్రబలసైన్యముల నెదుర్కొనవలసి యుండెను. వారివద్ద ఆస్ట్రియా, రష్యా ఇంగ్లండు, స్వీడన్ నేపిల్సుసైన్యములుఁ గలసి, అయిదులక్షలు గలరు. ఇదియును,

గాక, ఫ్రెంచివారి కేమాత్ర మపజయసూచనలు గనుపడిన, యాక్షణమందు, శత్రువులగలియుటకు రెండులక్షల ప్రష్యాసేనలుఎల్లల సిద్ధముగ వేచియుండినవి.

నెపోలియన్ వచ్చి తనసేనలగలియగనే జయధ్వనుల గావించిరి. వారిని పురికొల్పెను. ఆస్ట్రియా సేనానాయకుడగు మేక్ (Mack) స్థితి సంకటములోనికి వచ్చినది నెపోలియన్ సేనలచే వీనిని ముట్టడింపఁ జేసెను. నెపోలియనే సర్వము స్వయముగ జూచికొనుచుండెను నిద్రగాని యాహారముగాని లేక, గుఱ్ఱముమీఁద రాత్రిఁబగలని యెఱుఁగక పఱుగెత్తుచుండెను. ఆయన మనోదేహములు అలసటయనునది యెఱుగవు. ఈసమయములో, నొకరాత్రి కుంభవర్షము గురియుచుండినది. ముద్దగట్టిపోవునంతటి చలిగాలి వీచుచుండెను తడిసి ముద్దఅయి యాచీకటి రాత్రిలో తెల్లవారువఱకును, గుఱ్ఱముమీఁద, నొకచోటనుండి మఱియొకచోటునకు బఱుగెత్తుచుండెను మఱియు, డాన్యూబ్ యుపనదులు పొంగి పొర్లి ప్రవహించుచుండినవి. మంచుచే నావరింపఁబడి త్రోవలు గానరా కుండెను. నోరుయెత్తక నిశ్శబ్దముతో, సకలకష్టము లనుభవించుచు, మా బురదలోనే, సైన్యములు ఫిరంగులు సాగిపోవుచుండినవి. నెపోలియన్ యిట్లు చ్చెడితన సైన్యభాగము నొకదానిని గలసికొనెను. అపుడు వారితో, ప్రాప్తించిన టములకు, తమకర్తవ్యమును, రాగల అపాయములకు, శత్రుసన్నాహములు మొదలగునవి యొకతండ్రి తన కష్టసుఖములను కొడుకులకు బోధించురీతిన బోధిం గ, సైన్యము లమితోత్సాహమొంది, ధైర్యసాహసము లినుమడించి నడువసాగినవి. న్ని దినములు రాత్రింబవళ్లు వర్షములు గుఱియుటచే, ఫిరంగిబండ్లు బురదలో చిక్కుకొనియుండినవి. సైన్యములు వాటినిలాగికొని ఏర్పాటుమేరకు నడచుచుండిరి.

నెపోలియన్ పన్నినవ్యూహములు, సంపూర్ణముగ జయప్రద మయినవి. ఇరువదిరోజులలో నెపోలియన్ సైన్యములు పలుమార్గముల వచ్చి, యొకచోటనుగూడ బలమయిన యుద్ధమాడకనే, కొద్ది స్వల్పతాకుడులు మాత్రము గలిగి, ఆస్ట్రియా యొక్క 80 వేల సైన్యమును ముట్టడించినవి. ఇందుచే, వారు హతమగు స్థితికి వచ్చియుండిరి. వీరిలో 30 వేలు ఖయిదీలుగ శరణుజొచ్చిరి. 35 వేల సైనికులు (Ulm) అమ్ కోటలో చిక్కిపోయిరి. ఈవిధముగ కేవలముట్టడితో, నింతటిప్రబలసైన్యము నోడింపఁగలిగి యుండెను.

ఒకనాడు, నెపోలియన్ తడిసి బురదతోనిండిన యుడుపులఁ ధరించి, ధమము తప్పెటవానికంటె హీనుడుగ, సైన్యమధ్యమునఁ బోవుచుండఁగ, నొక యాసైనికు డేమో యనెను. అది విని "మీ యజమాని, న న్నీసైనికవృత్తిని న బలవంతపరచియున్నాడు. నారాజపద వేమాత్రమును నన్నీవృత్తిని మఱి

పింప సమర్థముగా లేదని, యింతటనైన వారు నమ్ముదురుగాక'' అని జెప్పి వె
పోయెను ఈసమయమందు ప్రవాహమువలె, అహర్నిశ లెనిమిదిరోజులు వర్ష
గురియుచున్నపుడు, మోజాలనుంగాని, యుడుపులంగాని దీయక, కొద్ది విశ్రాంతి
కైనను బరుండినవాడు గాడు.

ఈసమయములో, నెపోలియన్ గుఱ్ఱముమీఁద బోవుచుండఁగ నొకబం
యెదురయ్యెను. అందులో నొకస్త్రీ యేడ్చుచుండినది నిలిచి, యామెను విచారి
చెను. ఆమెను దొంగలు గొట్టిరనియు, వెంటనుండిన రక్షకభటునింజంపి, సొత్తం
తయుం దీసికొనిపోయిరనియుం జెప్పినది మఱియుం దాను, నెపోలియన్ జన్మదే
మగు కార్సికాను బాలించుచుండినవానికూతురనియు, తమకుటుంబముతో చక్ర
వర్తికి పరిచయమున్నందున, వారిని దర్శించి దారి తోడడిగి తీసికొని, వెళ్లదలఁ
వారివద్దకుఁ బోవుచున్నాననియుఁ జెప్పినది. నెపోలియన్ యూమెపే రడుఁగ
'మార్బోఫ్' కుమార్తెనని జెప్పినది వెంటనే యామెను గుర్తించి, 'అమ్మా! మీ
కొంతసహాయపడగల శక్తిగలిగియున్నందునకు సంతోషించుచున్నాడను నేనే య
చక్రవర్తిని. మార్బోఫ్‌గారి కుటుంబస్థులందరు నాకృతజ్ఞత కర్హులు.' అని చె
మర్యాదగ నాదరించి, చోరు లపహరించినద్రవ్యమునకు సరిపోవుద్రవ్యమంతయు
రిప్పించి, తనరక్షకభటులను వెంటనిచ్చి పంపియుండెను.

Ulm 'అమ్' కోటలోనివారు తక్షణము ఆయుధవిసర్జన జేసి శరణు పొం
వలసినదిగ, జనరల్ శేగర్ (General Segur) అను సేనానిచేత జెప్పిపుచ్చె
ఆరాత్రి కుంభవర్షము, గాలి యేర్పడి, ఫ్రెంచిశిబిరమునుండి బోవుటకు మార్గ
గూడ గనుపడకుండెను ఆరాత్రిలోనే, యూరాయబారి పోయియుండెను. 36 వే
మంది, కోటగోడలలో మలమల మాడుచుండిరి నెపోలియన్ ఫిరంగులు, పట్ట
మును, కోటను, బాడుచేయగల యున్నతప్రదేశమం దెక్కింపఁబడియుండినవి
అప్పుడప్పుడును గాల్చుచుండిరి గనుక, కోటలోనివారికి శరణుతప్ప వేఱుగత్యంతర
లేకుండినది. నెపోలియన్ సముఖమునకు ప్రిన్సు మారిస్ (Prince Maurice
అను ఆయన వచ్చియుండెను కండ్లకు గుడ్డకట్టి, నెపోలియన్‌వద్దికిం గొని రాబడె
శరణుగోరివచ్చు వారిపద్ధతి నవలంబించు టాచారమట. ఆయన, తనసైన్యము
కిబ్బందిలేక, ఆస్ట్రియాకువెళ్లుట కనుజ్ఞ నివ్వవేడెను. అందునకు నెపోలియన్‌గా రి
జెప్పెరి.

''ఈమీప్రార్థన నంగీకరింపందగుకారణ మగుప
డదు, ఒకవారములో, నేపరత్తులు లేకనే, నాచేతులం

జిస్కాదురు. మీస్థితిగతులు నాకు దెలుసును. రష్యాసేనలు త్వరలో నావైబడునని తలంచితిరి గాబోలు! అవి, యిప్పటికి బొహీమియా జేరియుండవు. మిమ్మున విడచితినేని, మీరు రష్యావారినిం గలియరని, నాకెట్లు నమ్మకము? మీనాయకులు, పలుమారు నన్ను మోసగించిరి మెరొంగోయుద్ధమందు 'మేలాస్' నిట్లనే బోనిచ్చితిని ఆయనే నామీఁదికి తిఱుగ వచ్చెను. మీఆస్ట్రియారాజుగా రప్పటి సంధిపత్రముల నొప్పడయ్యెను. ఆసైన్యములను తిఱుగ, నేను జయింప వలసి వచ్చినది. మీరాజుగారి నమ్మక మిట్లున్నందున, మిమ్మున బోనివ్వజాలను. యుద్ధము, నే గోరియుండునది గాదు. నీవు నీ సేనానాయకునివద్దకు వెళ్లి, ఆయన గోరున ట్లనుజ్ఞ యివ్వబడదని జెప్పుము. అధికార్లు మాత్ర మాస్ట్రియాకు వెళ్ల సమ్మతించెదను. సైన్యములు, ఖయిదీలుగ నుండవలసినదే ఏదోనొకమాట జెప్పుమనుము కాలము వృథాపుచ్చజాలను ఎంతయాలస్యముం గావించునో, అంతనష్టము తనకును, తన సేనలకును, గలుగగలదనియుం జెప్పుము. వెళ్లు." అని జెప్పిపంపెను.

మఱునాడు సేనానాయకుఁడు 'మేక్' గారే వచ్చిరి. నెపోలియన్ తో రాట్లాడిరి. నెపోలియన్ యొప్పకుండెను. గనుక శరణుఁజొచ్చిరి. ఆమఱురోజు, ప్రస్తుత యుద్ధములందు కనివిని ఎఱుగని, యద్భుత ప్రదర్శనమొకటి గావింపఁబడినది.

వేల సైనికులు, అమ్ (Ulm) కోటద్వారములనుండి బయటవచ్చి, తమ ఆయుధములను నెపోలియన్ ముందుసమర్పించిరి. నెపోలియన్, తన రక్షకభటసమూహముతో, నెత్తైన యొక ప్రదేశమందు గూర్చొనియుండెను. ఈ ఆయుధసమర్పణ అయిదుగంటలకాలము పట్టినది. నెపోలియన్ ముఖమున, సంతోషచిహ్న మేమియు గంభీరముగ నుండి వారి కి ట్లుపన్యసించెను.

"పెద్దమనుష్యులారా, యుద్ధము, జయాపజయములతోడం గూడినది. పలుమాఱు జయప్రదముగ నుండినను, యొకప్పు డపజయము రాగలదు. మీ

రాజు, నామీఁద యక్రమయుద్ధమునకుం గడంగెను. నేను ఎందున కీయుద్ధ మాడుచున్నాడనో, నాకే దెలియకున్నయది. నావలన ఆయనకేమి గావలసియున్నదో నాకు దెలియదు. ఒకకాలమందలి నా సైనికవృత్తి, నే మఱచిపోకుండ, మీ ప్రభువు నన్ను హెచ్చరించు నట్లుగ నున్నది. పూర్వపు నాకర్తవ్యమును, నేను మఱచియుండలేదని యింకటనైన గనుగొని నమ్మును గాక! భూమిమీద నాకు గావలసిన దెద్దియు లేదు నాకు గావలసినదంతయు, ఓడలుఁ, ఖండాంతరముల లో భూవసతులు (Colonies), వాణిజ్యమునుమాత్రమే. "అవి నావలె మీకును యావశ్యము." అని చెప్పి సైన్యాధికార్లం జూచి యి ట్లుపన్యసించెను

"గౌరవముగల మీబోటి ధైర్యసాహసులను, నిష్ప్రయోజకముగ, వృథాయుద్ధములలో మీ పిచ్చిమంత్రులు మిమ్మున దింపినందునకు, నాకు చాలచింత గలుగుచున్నయది. యుద్ధప్రకటన లేకనే, నామీఁద దండువెడలుట గొప్ప నేరము గదా? అంతకంటే విశేషమేమన్న, మన తగువులలో, ఆసియాఖండరాక్షసులగు రష్యన్లతో గలియుటకంటె, మించిన తప్పొకటియుం గానరాదు. వారితో జేరుట, కుక్కలు తోడేళ్లంగలసి, గొఱ్ఱెలమీద బడుటవంటిదే తప్పు, వేఱు గాజాలదు ఫ్రాంసు, యుద్ధములో నోడిపోయి యుండెనేని, మీరొనర్చిన తప్పిదమునకు, మీరు జింతించి యుందురు." అని చెప్పెను.

తన సైనికులం జూచి, తనకుగలిగిన యీజయమునకు తన సైన్యములే కారకులని బహూకరించి, రష్యాసేనలు రా నున్నవనియు, వీరిగతియే వారికినొనర్చ బూనుద్యుక్తు లగుడని ప్రోత్సాహపఱచి యుండెను.

శత్రువులవద్దినుండి దీసికొనిన జండాలను, పారిసునకంపుచూ, బవేరియారాజును దిఱుగ సింహాసన మెక్కించితిననియు, ఈశ్వరకటాక్షముచే, త్వరలో శ

నాశన మొనర్చివచ్చెదనవియు వ్రాసియుండెను. ఆకాలమందే, జయమునుగూర్చి దేవాలయముల భగవంతునికి వందనములు, ప్రార్థనలుం గావింపుడని గురువులకును వ్రాయించియుండెను.

వియన్నానగరమునకు మార్గముంగనిపెట్టి రావలయునని యొకపసివాడగు (Captain Bernard) కెప్టన్ బర్నార్డు అను యంత్రజ్ఞున కాజ్ఞాపించెను. ఆయన వెళ్లి మార్గములం గనిపెట్టివచ్చి, కొన్నిసలహాల నిచ్చుటకు సాహసించెను. అందునకు కోపగించి

"నీవు నాకు సలహానిచ్చుటకు సాహసించుట గర్వపోతుదనమే గాని వేఱుగాజాలదు. వెళ్లు. నా యుత్తరవుల నిరీక్షింపుచుండుము" అని చెప్పి పంపి వేసెను ఆకుఱ్ఱవాడు వెళ్లగనే, ప్రక్కనయుండిన 'జనరల్ రాఫ్' గారినిం జూచి "యీకుఱ్ఱవాడు బుద్ధిశాలి నే ననుకొనినట్లు జెప్పియున్నాడు. ఇత నిని గుండుదెబ్బలు తగులగల అపాయస్థళముల నుంచ రాదు గనుక 'ఇల్లీరియాకు' వెళ్లిపో నుత్తరువు జేసితి నని జెప్పుము"

అని చెప్పి పంపెను. ఆవల యాయన నెపోలియన్ రక్షకోద్యోగియై, ప్రపంచఖ్యాతి వడసిన ఇంజనీర్లలో నొకఁడయ్యెను తన ప్రభువుగారి యంత్యావస్థలో, అనేకరా ష్ట్రములవారు ఉద్యోగమునకై బిలిచినను వలదని, అమెరికాకు వెళ్లిపోయెను

నెపోలియన్ జేసిన యుత్తరవుల మేరకు, ఎట్టి యిబ్బందులుంగలిగినను వర్షము పిడుగులు బడుచున్ననుం గూడ, నిర్ణయగంటకు నిర్ణయస్థళమునకు నాయకులును సైన్యములును రావలసి యుండెను. తననాయకులలో త్రాగుట కలవాటుపడినవారిని హాస్యాత్గ్గించి బుద్ధివచ్చునట్లు జేయుచుండెను వారిలో (General Vandamme) జనరల్ వండెమి యొకడు.

ఈకాలములో నొకదినమందు యొకసైన్యనాయకుఁడు ప్రవాహమునంబడి కొట్టుక పోబడుచుండెను ఒకసైనికుఁ డదిచూచి దూకి, వానిప్రాణముల రక్షించెను. వీడు యింతకుపూర్వ మానాయకునిచేతనే పనినిలుపుదల గాబడియుండెను ఈసంగతి నెపోలియన్ విని పిలుపించి, "నీధైర్యమునకు మెచ్చుకుంటెని. నీవు నవుకరిని వదలి యుంటివి గాని, నేను నిన్ను వదలకున్నాఁడను. క్వార్టర్ మెస్టర్ యుద్యోగము

నిచ్చితిని. మరియును గౌరవబిరుదును నొసంగితిని. ఈయభివృద్ధి నీ నాయకునివల్లనే గలిగినది గనుక వెళ్లి వారికి నమస్కరింపుము" అని చెప్పి పంపెను.

అక్టోబరునెల తే 17-ది యొకనిమిషమునుగూడ విరామము లేక, గుఱ్ఱము మీఁద 42 మయిళ్లు ప్రయాణముజేసి, మోజాలుగాని గుడ్డలను గాని, దీయక, బురదతోఁగూడిన యా యుడుపులతోనే, యారాత్రి యొకని యావులదొడ్డిలో గడ్డి మీఁద నొకగంటమాత్రము నిద్రించియుండెను. ఈయన పరుండినచోటికి మయిలు దూరమందు ఆగ్స్‌బర్గు (Oxburg) మతగురువు తననగరు నలంకరించి, తల్పమును వేయించి, చక్రవర్తికొఱకు గాచియుండెనుగాని, తనసైన్యములు బురదలో చలిలోనుండఁగా తాను సుఖపడుట కలవాటుపడిన స్వభావముగలవాఁడు గాఁడు.——

ముప్పదియొకటవ అధ్యాయము.

(31)

నెపోలియన్ అపాయస్థితి. ప్రష్యారాణి రష్యాప్రష్యా ప్రభువులప్రమాణము ఆస్టర్లిడ్జ్ యుద్ధము. ఆస్ట్రియా రష్యాచక్రవర్తులతో సంభాషణ. సఖ్యము

1805 సం. అక్టోబరు తే 20 ది (Ulm) అధీనమయినది ఈదండయాత్ర యింతజయవంతముగ నుండినను, నెపోలియన్‌కు మఱియొక యపాయ మెదురు జూచుచుండినది ఒకలక్ష పదియాఱువేల సైన్యములతో, రష్యాచక్రవర్తి పోలండు మీదుగ వచ్చుచుండెను. ఇంతేగాక, వీరిం గలియుటకై, ఆస్ట్రియాసేనలు నలు దిక్కుల వచ్చుచుండెను. రష్యాచక్రవర్తి స్వయముగ బర్లిన్ నగరమునకే తెంచి, రెండులక్షలసైన్యములు తనలో గలియున ట్లేర్పాటు జేసికొనెను.

ఆ ప్రష్యారాణిగారు బుద్ధిశాలియు, గర్వబోతును, దురాశాగ్రస్తురాలును, గనుక, యీ యిద్దరుచక్రవర్తుల స్నేహ మెప్పటికిని, భంగము గాకుండుటకై, యీ చక్రవర్తులిరువురు, ఫ్రెడరిక్ ది గ్రేట్ (Frederik the great) గారిసమాధి సన్నిధిలో యొకరాత్రికాలమందు గలిసి, ఉభయులు ప్రమాణముజేసికొనున ట్లొడం బఱచి, ఆ ప్రకారము జేయించినది. ఇదియునుంగాక, వీరలసైన్యముల గలియుటకు హానోవరువద్ద యింగ్లీషువారి 30 వేల సైన్యము లుండినవి.

ఇట్టి విషమస్థితిలో, వెనుకకు మఱలుటో లేక రక్షణగలచోట నాగుటో, విధిగ నెపోలియన్ జేయవలసి యుండును. అట్లు జేయక, అడవులు, కొండలు, నదులు, అని యెంచక, యొకగంటగూడ విరామమివ్వక, తనసైన్యముల శత్రుమధ్య మునకే నడపించుచుండెను ఇది జూచి, యూరపుఖండమంతయు నాశ్చర్యపడిరి. మూడవరోజున, బవేరియారాష్ట్రము ప్రవేసించి, అక్కడ యొకగంటకూడ నిలు వక, సర్వసేనాసమేతుడై, ఆస్ట్రియా రాజధానియగు వియన్నామీదికే సైన్యముల నడపి చుచుండెను. పిడుగుబడినట్లు అకస్మాత్తుగ దటస్థించిన యీ సంకటమునకు,

యాదేశమంతయు తత్తరిల్లినది. రాజు పాఱిపోయెను. నగరమంతయు క్షోభిం-యల్లకల్లోల మయినది ఫ్రెంచిసేనలు నగరప్రవేశమగుటం జూచి, అక్కడనుండిన ఆస్ట్రియా రష్యాసేనలు పాఱిపోయి, సహాయమొచ్చుచుండిన రష్యన్ల గలియ బోయిరి మార్చి తే 13 ది యుదయమున, వియన్నానగర బహిఃప్రదేశమందుండు, యున్నతప్రదేశమునీద, ఫ్రెంచిసేనలు తళతళమని మెఱయు నాయుధములతో దృష్టి గోచరమయిరి. పురజనులు వెంటనే నెపోలియన్ను దర్శించి, ప్రాణదాన మొసంగుడని బ్రార్థించిరి. నెపోలియన్ సమ్మతించి, వారి ప్రాణధనముల కేమాత్రము తొంపర గలుగనివ్వ దయ్యెను.

అంతట వియన్నానుండి బయలుదేఱి, ఉత్తరమున వచ్చుచుండిన శత్రుసేనలను ఆస్టర్‌లిడ్జ్ (Auster lidz) వద్ద దాకెను ఇక్కడికి పారిసునగరము పదియై-వందల మయిళ్లదూరమున యున్నది ఇద్దరుచక్రవర్తులు లక్షసైన్యముల నడపించుకొను వచ్చుచుండిరి నెపోలియన్ వద్ద 70 వేలుమాత్రమే గలరు. డిసంబరు తే 1 ది ఉ-యమగుసరికి ఉభయులకుమధ్య, కనుచూపుమేరలో నుండిరి వారిసైన్యములు గద-టలు బరీక్షించి జూచి, వారు ఏభాగమం దేదిక్కున, తనను దాకదల చినదియు గమనించి, తనకే జయమగుననియు, రేపు సూర్యాస్తమయ మగు లోపల, యా శత్రుసైన్యములు తనస్వాధీనమగుననియు. జెప్పెను. పహారయం నశ్వారూఢుడై, యుత్తరువులిచ్చుటలు, అవిజరిగించబడెనా లేదా యని జూచు టలతోడనే, గడచినది. వ్యూహములుబన్ని సేనల నడపుచుండెను. ఆరోజు నెపో-లియన్ చక్రవర్తిగారి పట్టాభిషేకసంవత్సరజయంతి ఆరాత్రి యొకసైనికుడు త-పడకకై యిచ్చియుండినగడ్డిచుట్టి, కాల్చి, పైకియెత్తెను వెంటనే సైన్యమంతయు నావిధముననే జేసి, తమసంతోషమును వెలిబుచ్చిరి. అప్పటికి నిశీధిరాత్రి అయి-యుండినది. అపుడు తాను తిరుగ డేరాలోనికి వెళ్లి యీక్రిందిప్రకటన జెప్పి ప్ర-యించి సైన్యముల కంపించియుండెను.

'సైనికులారా, అమ్ (Ulm) నందు మీ రాస్ట్రియన్లకు గలిగించిన పరాభవమునకై, మీమీద బగతీర్చుకొనుటకై, రష్యాసేనలు మిమ్మెదురింప వచ్చి యున్నవి మీరు (Hollabrum) హాల్లాబ్రన్‌లో జయించినవీ సైన్యములే మనము మంచిరక్షణగలిగి యున్నారము. నేను మీసైన్యభాగముల నడపుచుం

> దును. శత్రువులు నాకుడి భాగమున దిరుగునప్పుడు
> వారిపార్శ్వసైన్యములు మీసూటికి గుఱియగును. మీ
> సహజధైర్యములతోఁ, వారిని చీకాకుపరచి, మొదటి
> దెబ్బలోనే జయమొందకపోతిరేని, మీచక్ర
> వర్తినే, వారు తొలిముద్దగా దెబ్బగొట్టుదురు. ఈసమ
> యములో జయము సందేహములో నుండరాదు." అని
> వ్రాసిపంపెను.

ఉదయము నాలుగుగంటలకు శత్రుసైన్య భాగములు, బారులుదీరుట కారంభమ యినవి. నెపోలియన్ కుడిభాగమందుండు సైన్యములను, శత్రువులు దాక నిశ్చయించి . ఇట్లు జేయుటచే తమ మధ్యభాగము బలహీనమగు నని వారెఱుగకుండిరి. ఫ్రెంచి సైన్యములును వ్యూహములు బన్నికొని బారులుదీరినవి. అప్పటికింకను నక్షత్రము ండినవి తెల్లవారకుండినది శత్రుసేనలు తప్పువ్యూహముల బన్నికొనుటంజూచి నసేనల నిరువది నిమిషము లాగమనెను. వారిని తొందరం జేయగూడ నెను. రష్యాసేనల గుండ్లధ్వని విని, "యిప్పుడు గదలు"డని యాజ్ఞనిచ్చెను ాను గుఱ్ఱముమీద పఱుగెత్తుచుండెను. సేనలు వెంబడించినవి "శత్రువులు తెలివి గానులై మనబారిఁ దప్పించుకొనలేరైరి. కాల్చుడు" అని యఱచుచు, పఱుగెత్తి పురి ల్పుచుండెను. రక్షణలేని యా శత్రుమధ్యమందు, ఫ్రెంచిసేనలు జొఱబడి, సవ్యాప వ్యముల దిరిగి నరికి చెండాడి నాశనమొనర్చినవి. శత్రుసేనలు, గుఱ్ఱములు, నాశన యిరి. మఱియొక యనర్థముంగూడ దటస్థించినది.

ఆ యుద్ధరంగ సమీపమున, అగాధలోతుగల యొక చెరువుండినది. మంచుచే గ్గ పేఱి, గడ్డకట్టియుండినవి. దిక్కుదోచక దానిమీదుగ శత్రుసైన్యములు,గుఱ్ఱములు న్నియో వేలు దాటి ప్రాణములు దక్కించుకొన దలచి, యాపేఱుడుమీద బాఱిపో చుండినవి. ఈసైన్యముల బరువునకు, అద్దము వలె పేఱియుండిన యామంచు, పగు టకారంభించినది. ఇంతలో, ఫ్రెంచివారు గుండ్లవర్షము గురిపింప నారంభించిరి ఈ ండుకారణములచే, పేఱియుండిన మంచుపగిలి, మీదనుండినవేలకొలది సైనికులు, ుఱ్ఱములు, సామానులు నొక్కసారిగా నాయగాధములో మునిగి పోయిరి. వెంటనే ారిపయిన, యథాప్రకారము మంచు పేఱిపోయినది. ఈఘోరమగు దుర్మరణములు ష్యా ప్రష్యాచక్రవర్తులు దూరముననుండి జూచుచుండిరి. కొందరి భటులను వెంట నుకొని, వీరును యాపాఱిపోవువారిని గలిసి, యుద్ధరంగము విడచి పఱుగెత్తిపో ఆరాత్రి చీకటిలోనే మొరేవియా (Moravia) మైదానమునం బడిరి, ఈవిధ

ముగ, ఆస్టర్లిడ్జి యుద్ధసమాప్తమయినది శత్రువులలో 15 వేలజనులు చచ్చి యు, 20 వేలుఖయిదీలుగను చిక్కియుండిరి. 180 ఫిరంగులును జిక్కినవి. ఫ్రెంచిసేన 45 వేలమందినిమాత్రమే యుద్ధరంగమున కంపినది. ఈవిధమున శత్రువుల 90 వే సైన్యములను నెపోలియన్ యోడించి యుండెను. ఆస్ట్రియాచక్రవర్తి సర్వనాశనమగు నీయపజయమునకు, ఖిన్నుడై, (Prince John) ప్రిన్సు జాన్ అనువారిని సం నిమిత్తము నెపోలియన్ వద్ద కంపి యుండెను యుద్ధమాపుడని గోరెను ఆయనవచు నప్పటికి, నెపోలియన్ స్వయముగ, గాయపడిన సైనికుల కుపచారాదులు గావింగా చుండెను. వణకుచుండినవారికి, తన చేతులతో గుడ్డలు గప్పుచుండెను. ఆస్ట్రియా రాయబారివచ్చెనని మనవి జేసిరి. సంధికి తనకు సమ్మతమనియు, రేపటి యుదయ న ఆస్ట్రియాచక్రవర్తిని చూడగలుగుదు నని జెప్పుమనియు జెప్పి పుచ్చెను

ఈలోపల పాఱిపోవు శత్రువుల వెంబడించుట కుత్తరవుచేసి యుండెను. నెపో లియన్ సంకటము లింకను విముక్తిగాకుండినవి. ఉత్తరమున నుండి, రష్యాచక్రవ గారి గొప్పసైన్య మొకటి వచ్చుచుండినది నెపోలియన్ వెనుక భాగమందు ఫర్డినాం ప్రభువు (Prince Ferdinand) 80 వేల సైన్యముతో వియన్నా సమీపించుచుం ను. యయునుగాక, 2 లక్షలసైన్యము సిద్ధపరచి తనవెనుక, ప్రష్యా సమయముకొఱకు గాచియుండెను. ఇట్టిసంకటములతో గూడియుండెను.

మఱుసటియుదయమున, ఆస్ట్రియాచక్రవర్తి ఆఱుగుఱ్ఱముల గట్టిన బండిసెకి, నెపోలియన్ శిబిరమున కఱుదెంచెను. ఆకాలమందు నెపోలియన్ సైనికుల చ మంటలవద్ద నిలచియుండెను. చక్రవర్తి బండి దిగుటతోడనే, నెపోలియన్ గౌరం పూర్వముగ నాహ్వానించి, రెండుమాసములుగ తానే నగరునందు నివసించు ట్లేర్పడినదో, యానగరునందే చక్రవర్తిగారి నాహ్వానింపవలసిన ట్లేర్పడినదని వినో సంభాషణ గావించి యుండెను. చక్రవర్తిగారును, దానికి మీరట్టి యోగ్యతగల్పిం సౌకర్యయోగ్యముగ జేసికొంటిరి గదా! యనిసమయానుకూలమగు జవా బిచ్చె ఉభయులును, రెండుగంటలకాలము సంభాషణలో నుండిరి. ఇంగ్లీషువారు వర్తకజా గనుక, లోకవాణిజ్యమంతయు దా మాక్రమింపదలచి, ప్రపంచమును యుద్ధములో ముంచివేయుచున్నారని చెప్పెను ఇట్లు సంభాషణ జరిగి, తన కనుకూలమగు షరు త్తుల నేర్పరచికొని తనమిత్రమగు రష్యాచక్రవర్తిని గురించి ప్రసంగించెను. అందున రష్యాసైన్యములు ముట్టడింపబడి యున్నవనియును, మరలిపోవుట కొకడును గూడ లేకుండునట్లు జేయబడుననియు చెప్పి, అయినను, యాచక్రవర్తి కుదురుగ రష్యా వెళ్లిన ట్లొడంబడునని, మీరు వాగ్దాన మొనర్చితిరేని నాసైన్యములు, వారిని దాఁ

కుండున ట్లొప్పెద ననెను. అట్లే జేయుదునని, ఆస్ట్రియాచక్రవర్తి ప్రమాణము గావించెను.

నెపోలియన్ వెంటనే జనరల్ సావెరి (General Savary) అనువానిని రష్యాచక్రవర్తికడ కంపగ, ఆయన వీనిని సన్మానించి తాను రష్యాకు వెళ్ళిపోదునని యును, ఫ్రెంచిసేనలు తనమీద బడకుండ జేయమని ప్రార్థించితిననియు, జెప్పి పంపెను. ఎప్పుడైన సెంట్ పీటర్సుబర్గునకు రమ్మని యీజనరల్‌ను యాహ్వానించి యుండెను.

ఇపుడు, శత్రుత్వమున కొకయంత మేర్పడినది. పరాజితులగు శత్రుసేనలు, యితరబాధల నొందక తమదేశములకు బోగలిగినవి. నెపోలియన్ వియన్నాకు వచ్చుచుండగ, మార్గమందు గాయపడిన శత్రుసైనికులు ఔషధాలయములకుం గొని రాబడుచు నెదురైరి, వారినిజూచి. బండి దిగి, టోపినిదీసి, "యాపదలోనున్న ధైర్యవంతులగు మీకు వందనములు" అని చెప్పి గౌరవించెను.

ఇప్పటి యుద్ధఖర్చులన్నియు ఆస్ట్రియాచక్రవర్తి భరించున ట్లొప్పికొనెను. -రియా, వర్టంబర్గు ప్రభువులకు రాజబిరుదు లిచ్చి శత్రుదేశములగు రష్యా, ప్రష్యా -్రియాలమధ్య స్వతంత్రరాజులుగ జేసియుంచెను. ఆస్ట్రియాఫ్రాంసునకు చాల -ారమం దుంచదలచి (Venice) వీనిసు ను ఇటలిలో గలిపికొని, యందునకు బదులుగ -tratsburg) స్ట్రాట్స్‌బర్గు నిచ్చివేసెను. ఇదిఅంతయు ఫ్రాంసును శత్రుదాడులనుండి -ప్పించి, భద్రముగ నుంచుట తప్ప వేఱుగాదు. సంధిపత్రములు సంతకము లయినవి. తన -ల దేశసేవాదుల గూర్చి ప్రస్తుతించి, నెమ్మదిగా కొద్దిమజిలీలుగ బ్రయాణములు సాగించి పారిసునకు రండని యాజ్ఞాపించి, తాను ఏకాయకీన, పారిసునకు బ్రయాణ -య్యెను. వీరి నాహ్వానించుటకు పారిసులో విశేషప్రయత్నములు జరిగించి గాచి యుండిరి గాని, ఏరికిని దెలియకుండ, యొక రాత్రికాలమందు రక్షకభటులునుంగూడ -నే పారిసునకుం జేఱియుండెను.

ఈ శత్రుపరంపరత్వము సర్వము, ఇంగ్లండుమంత్రియగు 'విల్లియంపిట్టు'గారిచే రేపింపబడి, నెపోలియన్‌చే హతమగు చుండెను. ఆస్టర్‌లిడ్జి యుద్ధానంతర -ావార్త, పిట్టుగారు విని, నిర్విణ్ణుడై, యూరపుఖండ పటమట్టె నెగాదిగ జూచి, -న్నుడై, యేబదిసంవత్సరములపర్యంతర మాపటమట్లనే యుండగలదని యనెనట. -పల గంటగంటకు యా'పిట్టుదొర' దేహారోగ్యము క్షీణమగుచు, 1806 సం॥ జనవరి 23 దిన నలువదియేడుసంవత్సరములువయస్సున లోకాంతరు డయ్యెను.

సైన్యములలో ధైర్యవంతులకు నెపోలియన్ బహుమానముల నిప్పించెను. చనిపోయిన సైనికుల బిడ్డలందరు తనబిడ్డలనియు, వారికందరికి 'నెపోలియన్' అని పేరు పెట్టించి, వారి విద్యాపోషణలు తానే భరించుచుండెను. చనిపోయిన సైన్యోద్యోగుల భార్యలకొక్కరికి, సం 1-కి,6000, 2500,1250,750, ప్రాంకులువంతున సంవత్సరి విరాళములను వారివారి హోదాలనుబట్టియు, సైనికులభార్యలకు 200 ప్రాంకులవంతును, విరాళ మిప్పించుచుండెను.

ఇట్టి యుద్ధసమయములందు గూడ, జోసఫయిన్ కు త్తరములు వ్రాయుచుండెను. సహజముగ తప్పెటపలకలమీదను, గుఱ్ఱపుజీనులమీదను, కాగితములనుంచి నిలిచి ఫిరంగిగుండ్లు చుట్టును బడుచుండగ, వ్రాయుచుండును. వాటిలో కొన్ని నీక్రింద నుదాహరింపబడినవి.

2 అక్టోబరు. 1805.
10 గంటలు. ఉదయము

నేను క్షేమము స్ట్రట్ గార్డునకు బయలుదేరుచున్నాడను రాత్రికి జేరుదును పెద్దయుద్ధ మారంభము. బాడన్ వర్టంబర్గు సేనలు నన్ను గలిసినవి. నేను రక్షణగా మంచిస్థానమం దున్నాడను. నిన్ను ప్రేమించితిని.

నెపోలియన్

12 అక్టోబరు 11 గంట-
మధ్యరాత్రి.

నాసేనలు మ్యూనిక్ చేరినవి. శత్రువునుగొట్టితిని. ఇంతత్వరలో జయప్రదమైన యుద్ధమేదియు నే నాడలేదు. గాలి తీవ్రముగ నున్నది. రెండురోజుల కొకసారే, యుడుపులు విడుచుట నిన్ను ప్రేమించి గవుగలించితిని.

నెపోలియన్

మఱియు, అక్టోబరు 19, నవంబరు తే 3 ది రాత్రి 10 గంటలకును, 15 నవబరున 9 గంటలకును 16 నవంబరు, డిసంబరు తే 3 దిన తే 5 దిననుగూడ నామె గారికి వ్రాసియుండెను.

10 డిసంబరు 1805.

నీవద్దనుండి సమాచారమెుచ్చి చాలకాలమయినది బేడన్, స్టట్ గార్డ్ మ్యూనిక్ లోని విందులు తమాషాలును, వానకుతడిసి నెత్తురు బురదలలో సిండుకొను యీసైనికులను మరపింప జేసియుండును. నేను వియన్నాకిప్పుడె బోవుచున్నాడ-

రష్యనులు వెళ్లిపోయిరి. చావుదప్పి కన్ను లొట్టబోయి దేశముంబడ, పాఱిపోయిరి. నిన్ను జూచుట కాతురపడుచున్నాడను శుభము ప్రియా

నెపోలియన్.

జాబు వ్రాసియుండలేదను కోపముతో నీ క్రిందివిధమున వ్రాసియుండెను.

ఓ సార్వభౌమిని, 19 డిసంబరు.

స్ట్రాస్‌బర్గునుండి తమరు వెళ్లినతరువాత యుత్తరమే గానను. బాడన్, మ్యూనిక్ స్ట్రీట్‌గార్డులగుండ తాము వెళ్లునపు డొకమాటయిన వ్రాయరై తిరి. అది ప్రేమాంతఃకరుణాసూచనగా నేరదు. నేను బ్రన్‌లోనే యున్నాడను. రష్యన్‌లు వెళ్లిపోయిరి. యుద్ధ మాపుకొంటిమి. మీ సార్వభౌమోన్నత పదవిలో, కొద్దికాల మీబానిస లకై యుపయోగించ సమ్మతింపబ్రార్థించు,

నెపోలియన్.

ముప్పది రెండవ అధ్యాయము.

(32)

ఆస్టర్ లిడ్జినుండి వచ్చుట. యూరపు రాజుల దౌష్ట్యము. టాల్ఫల్గార్ యుద్ధము. ఫాక్సుద్వార సంధి ప్రయత్నములు. విఫలము.

నెపోలియన్ జోసఫయిన్‌తో గలసి పారిసు జేరునప్పటికి నిశీథిరాత్రి అయి చీకటిగ నుండినది వచ్చి యొకనిమిషమయిన విశ్రాంతినొందక, బొక్కసమంత్రినిబిలు పించి, యా రాత్రియంతయు లెక్కల బరీక్షించుచుండెను. గందరగోళముగ నుంచ బడిన యా లెక్కలలోనితప్పులు గనిపెట్టి యుండెను. మఱుదినమున 11 గంటలకు, రాచబొక్కస యధికారులందరు సభ జేర నాజ్ఞాపించి, 9 గంటలకాలము వారితో యాలెక్కలం బరీక్షించుచుండెను. యుద్ధరంగమం దెంతబుద్ధికుశలత గనుపఱచెడునో, రాచకార్యములందును, యంత నిపుణత్వము గలిగియుండెను

ఇంగ్లండుతప్ప సర్వరాష్ట్రములతో నిప్పుడు సంధి కుదిరినది. ఇగ్లండు, ప్రాన్సెంత జెప్పినను మొండివహించిసంధినొల్లకుండెను. నెపోలియన్ మొదటికాన్సలన్నను చక్రవర్తియన్నను, రాష్ట్రపాలనాసూత్రములన్నియు స్వరాజ్యాదర్శములు. నెపోలియన్ జనపక్షపాతి. ప్రభువులపదవిఁ దగ్గించి. ప్రజలసమానహక్కు స్వాతంత్ర్యముఁ నెలగొల్పుటే, యాయన యాశయము.

ఇట్టిసమయములందుగూడ, పూర్వరాజుల సమాధులు, దేవాలయములు బాగు జేయించుచుండెను. శత్రువులనుండి లాగికొని యుండిన ఫిరంగులతో నొకకట్టడమును గట్టించి, ఆందుమీద నొకశాంతి దేవతావిగ్రహప్రతిష్ఠ జేయనెంచి యుండెను ఫ్రెంచిజను లా స్తంభముమీద, నెపోలియన్ విగ్రహప్రతిష్ఠ జేయనెంచిరి. అట్లే జేయు బడినది గాని, పాతికశతాబ్దములు ఘోరరణములతో దేశముచు నెత్తుటముంచి నెపోలియన్‌ను పదభ్రష్ఠుని జేసినయనంతర మావిగ్రహమునుఁ దీసివేసిరి. గాని నెపోలియన్ యనంతరము సింహాసనారూఢులయిన యా ఫ్రెంచిరాజులు, పున పదభ్రష్ఠత నొందగనే మఱల నావిగ్రహ మక్కడ ప్రతిష్ఠింపబడినది.

ఆకాలమందు లవరీ టులరీస్ (Louvre and Tuileries) రాజభవనములు రెండునుగలిపి ప్రపంచమం దద్వితీయముగ జేయనెంచెను. పారిసునగరమందలి విజయద్వారము లగురెండును, యిపుడే యారంభింప బడినవి. ఆస్టర్‌లిడ్జి వంతెనయును, పారిసునగర నీటివసతికై గొప్పయంత్రములను, స్థాపింపజేసెను. రాష్ట్రమందంతయు కాలువలు త్రవ్వించి యుండెను. క్రొత్తబాటలు వేయించుటలు, ఆరంభించి యుండినవి, పూర్తిజేయించుటలు, 'రాయన్ని'నుండి లయిన్సు'న కొక రాజబాటయు, రైన్‌నదీప్రాంతముననే, ఆల్ప్స్ పర్వతములమీదను, యెన్నియోబాటలు వేయించెను. ఇంతేల, జనోపయోగమగు నెన్నియోజేయుచు, దేవాలయములు మతములు, పునరోద్ధారణ గావించుచుండెను. విద్య నభివృద్ధిజేసి సర్వకళాశాల నొకటి నిర్మించి, ప్రతిపాఠశాలయందును మతవిద్య బోధింపజేసెను. 1806 సం జనవరి మొదలు జులైలోపల నీవిధమున, జనోపయోగకరము లగుకార్యముల పాటుబడు చుండగనే, ఫ్రాంసుమీద దాడి వెడలుచుండిన ఇంగ్లండుబాధనుండి, దేశరక్షణగూడ జేసికొనవలసి యుండెను.

జినోయా (Genoa) యనునది, యొక చిన్నరాష్ట్రము. ఈరాష్ట్రజనులు ప్రజాస్వాతంత్ర్యాభిలాషులై, బలవంతులగు, నొకగొప్ప రాష్ట్రమువారి సహాయసంపత్తిని గోరియుండిరి. ఇయ్యది, ఫ్రాంసున కనతిదూరమందుండుటచే ఫ్రాంసుతో జేరబలంచి యుండినది. గనుక, కొందరిని నెపోలియన్ వద్దకంపిరి. నెపోలియన్ వారి యాశయమునకును, వారి యభీష్టమునకును యానందించి, జినోయా వచ్చునట్లు జెప్పి పుచ్చి వెళ్లియుండెను ఆపుర సమీపవర్తియగుటతోడనే, పట్టణాధికారులు యెదురువచ్చి, కోటతాళముల సమర్పించిరి. పట్టణమంతయు దీపములతో నలంకరించిరి. ఆరాష్ట్రమును ఫ్రాంసులో నొకభాగముగ నంగీకరింపబడెను. నేపిల్సు 80 లక్షల ప్రజలు గలరాష్ట్రము. ఇక్కడ ఫ్రెంచిరాజవంశస్థులు నిరంకుశాధికారము గలిగియుండిరి. వీరు, పలుమారు శత్రువులం జేరి నెపోలియన్‌కు బెదర గలిగించుచుండిరి. అక్కడికి వెయ్యిమయిళ్లదూరమున ఆస్టర్‌లిడ్జి యుద్ధము నుండగ, యీదుర్మార్గు డగుప్రభువు వెనుకభాగమందు, ఫ్రెంచిసేనలం దాకవలసినశక్తియి యుండెను. నిర్నిమిత్తముగ ఇంగ్లీషువారిని తనరేవులను రప్పించి, 50 వేల సైన్యములతో శత్రుసహాయ మొనర్చియుండెను. ఈసంగతులన్నియు ఆస్టర్‌లిడ్జినుండి రాగనే తెలియవచ్చినవి

యూరపురాజులందరు, నెపోలియన్‌ను చట్టవిరోధి (Outlaw) యని దీర్ఘావలచిరి. సంధి కనర్హుడనిరి. ఇప్పటివరకు జరిగియుండిన సంధిపత్రములన్నియు,

పనికిరాని కాగితములనిరి. ఆయన సింహాసనముపై, దిఱుగబడ బురికొల్పుచు, క్రోధాగి ప్రజ్వరిల్ల జేయుచుండిరి. యుద్ధమాడగనే యుద్ధరంగమందు పాదాక్రాంతులయి తమప్రాణములం గాపాడ బ్రార్థించుచుండిరి. ముఖము మఱలింపగనే, వెనుకనుండి పోటుఁబొడ్వ యత్నించుచుండిరి నాలుగుకోట్లజను లేకగ్రీవముగ నాయనను సింహాసన మధిష్ఠింప జేసియుండినను, 'చక్రవర్తి' అనిబిలువ నోర్చరయిరి. త్రాగుబోతనియు, వ్యభిచారియనియు, హంతకుడనియు, నెత్తురుదాహకుఁడనియు, యెన్నెన్నియో నేరముల నారోపించిరి యంత్రముల, బాంబులమూలమున హత్యగావించుటకు ద్రవ్య మిచ్చియుండిరి. విషములఁ బెట్టింప బ్రయత్నించిరి. ఆయుధములచే సాధ్యమయిన జంపుటకును ద్రవ్యము వెచ్చించిరి. ఇవిఅన్నియు, నెపోలియన్‌కుఁ దెలిసి లక్ష్యపెట్టక, తనమామునఁ దాను బనిజేయుచుండెను.

ఆకాలమునకు మూడుపర్యాయములు యీనేపిల్సురాజుయొక్క ద్రోహము దెలిసియు ప్రాణములం గాపాడియుండెను ఇక నూరకుంటఁబాడిగాదని, యీక్రింది యుత్తరువు సాదరు జేసియుండెను.

సైనికులారా,

"గడచిన దశాబ్దములుగ నేపిల్సురాజునకు నా చేతనయినపంతయుఁజేసి ప్రాణదానం బొసంగియున్నాడను. తన నాశనమునకెంత జేసికొనవలయునో నంతయుం జేసికొనియున్నవాడు లోడి, డీగో, మాందొవి యుద్ధముల యనంతరము, యితను బలహీనుఁడుగ నుండెను. వీని మాటనునమ్మి, కరుణించియుంటిని. 'మెరెంగో' యుద్ధానంతరము, దానికి కారణభూతుఁడగు నీతడు, తన మిత్రపరాజయముఁ జూచి, నన్ను బ్రతిమాలికొనెను. రెండవమారును రక్షించితిని. కొద్దిరోజులక్రిందట, మీరు నేపిల్సునగర ద్వారముల నుంటిరి. అప్పుడు వీనిదుర్మార్గముఁ దెలిసియు, నూరకుంటిని. తటస్థముగ నుండమంటిని. మిమ్మున నేపిల్సు వదలి రమ్మంటిని. ఈవిధముగ మూడుమారులు రక్షించితిని కారణ గౌరములనఁగ నెట్టివో యెరుఁగని నమ్మకద్రోహియగు నీరాజును, నాలుగవమారును విడిచి వేయ వలసినదేనా? లేదు. లేదు. ఇక నేపిల్సురాజ్య

మంతరింపకుండినచో ఫ్రాన్సునకు నెమ్మదిగలుగ బోదు.
గనుక యంతరింపబడినది."

అని ప్రకటించెను. తక్షణమే తన సోదరుడగు జోసప్నకీ క్రిందియుత్తరము వ్రాసియుండెను.

"ఫిబ్రవరి యారంభమందు నేపిల్స్ ప్రవేశించి, ఆనెలాఖరులోపల, ఫ్రెంచిజండా లారాజధాని యందెగురుచున్నదని నాకు వర్తమాన మంపవలయును. సంధిసమాధానము లేవియు మీరు జేయరాదు. ఆ రాజు లారాష్ట్రపాలనలో నుండగూడదని నాయభీష్టము. నావంశస్థునొకని యారాజ్యపాలకునిగ, నియమింపవలసియున్నది. మీకిష్టమగునేని మీరు లేనిచో, మరియొకరు."

అని వ్రాయించెను. వెంటనే జోసఫ్ సైన్యములం దీసికొని, నేపిల్సు ప్రవేశించెను. ఆయన సమీపింపగనే, రాజకుటుంబము వెంటదీసికొని, ఇంగ్లీషువారు పాఱిపోయిరి. ఈవిధముగ నేపెల్సు నాక్రమించికొనిరని, యూరపురాజుల క్రోధ మతిశయించినది అయితే, యారాజులనే యుండనిచ్చినచో, యూరపుశత్రువు లేనాడులేచిన, యానాడే వీరును వారింజేరగలరు. గనుక యిట్లుజేయుటే, మంచిదిగ దలంచెను. రాజవర్గమంతయు, అసూయాగ్రస్తులయి యుండుటంజేసి, సింహాసనములమీద స్నేహితులనెక్కించి, తన బలము నూర్జితపఱచికొనుట యుచితమని దలంచెను.

హాలెండుదేశ మొకపల్లపు బురదనేల చుట్టును సముద్రము బొర్లిరాకుండ, కట్టలచే నాపుకోబడియున్నది. ఈప్రజలు ఫ్రాన్సుజనులవలె తామును, స్వరాజ్యాభిలాషులై యుండి నందుకు, ఇంగ్లీషువారు ద్వేషించి, వారి మిత్రమండలితో గూడి, యాదేశము నాక్రమించి, ఖండాంతరములనుండు వీరిభూముల నాక్రమించి, సముద్రముమీద వాణిజ్యనాశనమొనర్చి, ఆదేశరేవులనన్నిటి నాక్రమించి యుండిరి. స్వల్పరాష్ట్రమయి, యితర సహాయహీనులయి యుండుటచే, శత్రువుల నెదిరింప శక్తి లేకుండిరి. గనుక ఫ్రాన్సును సహాయము గోరియుండిరి. నెపోలియన్ సహాయపడి శత్రువుల వెళ్లదరిమెను. గనుక బలవంతుల సహాయమావశ్యకమయి, ఫ్రాన్సువలెనే తమకొక రాజు నేర్పాటుజేసికొనదలచి, నెపోలియన్ తమ్ముడగు "లూయిబొనపార్టీ"ని (**Louis Bonaparte**) రాజుగనుండమని ప్రార్థించిరి. ఈయనబుద్ధిశాలియు, గౌరవస్తు

డును, మనస్సాక్షిని మించినడచు వాడును గాదు. ఆయనను జనులు ప్రేమించిరి. రా
జయ్యెను.

ఇటలీలోని జనప్రభుత్వమగు 'సిసల్ ఫయిన్'నకు, ఇటలీరాష్ట్రమని పేరుండిన
ఇది స్వల్పరాష్ట్రమగుటచే, నెపోలియన్ సహాయములేక నొకగంటగూడ నిలుపుకో
జాలని యసమర్థతలో నుండినది. పుండువంటి చలికాలమధ్యలో, ఆల్ప్స్ పర్వతము
లు దాటివచ్చి 400 మంది సభికులు ఏకగ్రీవముగ, నెపోలియన్ సహాయముగోరి
గనుక వారిమనవి నంగీకరించి,తానేరాజయి, తన తదనంతరము 'యూజిని' (Eugenie
ఆరాజ్యపీఠ మెక్కున ట్లేర్పాటుజేసి యుండెను. యూజిని యీరాజ్యమును చక్ర
బరిపాలించియుండెను.

పీడిమాంట్ రాష్ట్రమును, పైరాజ్యముల వలెనే ఫ్రెంచివారి సహాయముం గో
వశవర్తను లయినందున, ఫ్రాన్సులో గలిపికొనబడినది. పోపుగారి యాధిక్యతకు భం
ము గలుగకుండునట్లు గావించియుండెను.

పైమార్పులన్నియు 1802 మొదలు 1806 మధ్యలో జరిగింపబడినవి. రైన్ న
పాయు చరియలలో, పదియాఱు చిన్నచిన్నరాష్ట్రము లుండగ వాటినన్నిటిని అమెరికా
లోని యునైటెడ్ స్టేట్స్ మాదిరి, యొకప్రభుత్వముగ మార్చి, నెపోలియన్ యా
ప్రభుత్వరక్షణ కంగీకరించెను.

ఈపరిస్థితులకు ముందు పదిరెండువత్సరముల పూర్వమే, స్పెయిన్ దేశ
ఫ్రాన్సుతో నొకసంధిజేసికొని యుండినది. అందుచే నవసరమయినపుడు, సేనల స
య మంపవలసి యుండెను కొంతకాలమున కావల సైన్యసహాయమునకు బదులు 7½
కోట్లఫ్రాంకులను ప్రతిసంవత్సరమును ఫ్రాన్సునకిచ్చున ట్లొడంబడి యుండినది. తటస్థ
జ్యమగు నీస్పెయిన్ యింత మొత్తము శత్రుదేశమగుఫ్రాన్సున కిచ్చుచుండుట జూచి
ఇంగ్లండు యోర్వజాల కుండెను ఇపుడుస్పెయిన్ కొకసంకట మేర్పడినది. మామూలు
ఫ్రాన్సున కిచ్చుచుండిన మొత్తము నివ్వకుండెనా ఫ్రాన్సువారితో యుద్ధమగును యివ
బూనెనా? ఇంగ్లండుసేనలు తమతీరముల నాక్రమించును. ఇట్టి విషమావస్థలో స్పెయిన్
రాజప్రార్థనలు విజ్ఞప్తులు, యింగ్లండు బెడచెవినిపెట్టి, యుద్ధప్రకటన గావింపకనే
స్పెయిన్ యోడల నాలుగింటిని బట్టికొనినది. ఒకయోడను ఫిరంగులతో గాల్చి ముంచిరి.
అందులో 250 మంది జను లుండిరి. మిగత మూడింటిలో అయిదుకోట్ల ఫ్రాంకులుండ
బట్టికొని తీసికొనిరి.

ఈచర్యల నింగ్లండుజనులే యక్రమమని ఖండించిరి. ఫాక్సు మొదలగు ప్రముఖు
చర్యలు, యింగ్లీషుజాతికంతరాయు తలవంపులు గలిగించిన వనిరి.

గనుక స్పెయిన్, ఇంగ్లండుమీద విధిలేక యుద్ధప్రకటన గావించినది యుద్ధమారంభమయినది. ఫ్రాంసుస్పెయిన్ యుద్ధనావలు ముప్పది శత్రువులును అదేసంఖ్య గలిగియుండిరి. ట్రాఫిల్ గార్ (Battle of Trafalgar) అగ్రమువద్ద 1805 అక్టోబరు తే 21 ది పోఱుజరిగి ఫ్రెంచిస్పెయిన్ యోడలు హతముగావింపబడి ఇంగ్లీషువారు జయమొందిరి.

ఇట్లుండగ, మంత్రిగారగు విల్లియంపిట్టు మరణించి,ఫాక్సుగారు ఇంగ్లండుమంత్రిపదవికి వచ్చియుండెను. ఈయన నెపోలియన్ స్నేహితుడు. వీరు మంత్రిపదవిలోనుండగ, యొకదుర్మార్గుడు, తాను నెపోలియన్‌ను జంపెదనని వచ్చియుండెను. వానిని బట్టించి ఫ్రాంసునకు నెపోలియన్ వద్దకంపి, వారియిష్టప్రకారము శిక్షింపవచ్చునని వ్రాసియుండెను. ఈనడవడి, పూర్వమంత్రుల నడవడికి కేవల వ్యతిరిక్తము.

ఈకాలమందే, నెపోలియన్ ఫాక్సుగారి కొకయుత్తరమును, తనమంత్రియగు టెలిరాండుగారిచేత వ్రాయించి, అందులో మన యుభయదేశములు ఇంకను యుద్ధమాడుచుండవలసినదేనా ? సంధిగాకూడదా ? యని వ్రాయించగనే యాక్షణముననే, తానుసంధికి సమ్మతించినాడనని జవాబు వ్రాసియుండెను. సంధిషరత్తుల విషయమయి, కొంత కాలయాపన గావలసియుండెను. హానోవరు పూర్వ మింగ్లండువారిది. నెపోలియన్ దానిని తీసికొని, ప్రష్యా కిచ్చియుండెను దానిని తిరుగ తమ కివ్వమని, యింగ్లండు గోరుచుండెను. ప్రష్యా సమ్మతింపకుండినది. అదియెట్లనో తీర్మానముగాదగి యుండినది గాని, యింతలో ఫాక్సు దొరగారి కకస్మాత్తుగ రుగ్మతగలిగి స్వర్గస్థుడయ్యెను. ఇంతటితో సర్వ సంధిప్రయత్నములును విఫలమయి పూర్వ శత్రుత్వమే శేషించినది.

ముప్పదిమూడవ అధ్యాయము.



(33)

యూరపునందలి కక్ష్యలు వాటి న్యాయాన్యాయములు. ప్రష్యా రాజుగారికి వ్రాయబడిన యుత్తరము. స్పెయిన్ మోసము జీనా ఆర్‍స్టాట్ యుద్ధము. పీమార్ రాణి

ఇంగ్లండు, రష్యా, ప్రష్యారాజులందరు ఏకస్థులయి, నెపోలియన్‌ను అణచివేయ పునః ప్రారంభించిరి. నెపోలియన్ జయించిన యుద్ధములకును, యాయన యాక్రమించిన దేశములకునుఁజూడ, దేశ మతిస్వల్పము. ఇదియునుగూడ వారుసహింపకుండిరి. ఒకపుడు "మానిషయర్" యను పత్రికయం దీక్రిందివిధముగ వ్రాయబడినది. ఇది నెపోలియన్ స్వయముగవ్రాసి ప్రకటించినదై యుండుటచే, చదువరులే యుద్ధన్యాయాన్యాయములు, వాటికింగల కారణములును, దెలియగలరు.

"రష్యా ఫ్రాంసుదేశముల కేల యుద్ధము? రెండు రాష్ట్రములును స్వతంత్రములయినవి. ఒకరినొకరేమి జేయుటకును యసమర్థులు ఉభయులు నైకమత్యులగుదు రేని, యుభయులకును లాభకరము. ఫ్రెంచి చక్రవర్తి పలుకుబడి ఇటలీలో గలదనెదరా? రష్యా చక్రవర్తి పలుకుబడి, టర్కి, పర్షియాదేశముల నింతకంటె నెక్కువగ గలదు. ఫ్రాంసు అధికారపరిమితి నిర్ణయింప, రష్యాకు హక్కుగలదని వర్తించెనని యంటిరా? అట్టిహక్కు రష్యావారిమీద ఫ్రాంసునకునుఁ గలదు. రష్యాపోలండును పంచికొనియుండలేదా? గనుక బెల్జియం, రైన్ నదీతీరముల, ఫ్రాంసు గైకొనుట కెట్లాక్షేపింపగలదు? క్రిమియా, కాకసస్, పర్షియా వుత్తరభాగమును, రష్యాదీసికొని యుండ

లేదా! గనుక ఫ్రాన్సు తమదేశ రక్షణలకొరకు,యూరపులో నంతదేశమును గోరుటలో నేమితప్పు? గడచిన ఏబది సంవత్సరములుగ, ఏఏ దేశములవారు ఏఏ దేశముల నాక్రమించిరో, నాయాదేశములను పూర్వపు హక్కుదార్లకు నిచ్చివేయుటకు, ప్రథమమున యారంభింపుడు. పోలండును పంచికొనియున్న వారా యా భాగములవదలి, పూర్వమువలె నుంచుడు. వీనిస్‌ను వదలుడు ట్రెనిడాడ్, స్పెయిన్ వారికిని, జార్జియా, కాకసస్, పరిష్యాకును, మైసూరును టిప్పుసుల్తాన్ కుమారులకును, మహారాష్ట్రదేశమును, యా దేశ స్వంతదారులకును యిచ్చి, అపుడుఫ్రాన్సును నీ పూర్వ ఎల్లలలోనికి బొమ్మని జెప్పుట సమంజసమును, ధర్మమగునేగాని, వేఱువిధముగ గానేరదు. ఫ్రాన్సు దురాశాగ్రస్తురాలుగ నున్నదని మాట్లాడుట, యొక యాచారమయినది. ఫ్రాన్సుదేశము దమజయముల మూలమున, దేశమాక్రమింపదలచి యుండెనేని, ఆస్ట్రియాలో నర్థబాగమును, వీనిస్,నెపిల్స్ రాష్ట్రములును ఫ్రాన్సు స్వాధీనములోనుండి యుండును. వాస్తవములో ఫ్రాన్సుయెల్లలు రైన్ (Rhine) ఏడిజ్, (Adige) వరకు వ్యాపించియుండినవి ఇపుడా యెల్లల నేమయిన దాటివచ్చినదా? ఆయెల్లలు, సోల్జా (Solza) డ్రేవ్ (Drave) వరకు వచ్చిననుగూడ, యుద్ధజయాతిక్రమణదోషము గానేరదు. అని వ్రాయబడినది. ఇందునకు యూరపురాజు లెవ్వరును జవాబివ్వ సాహసింపజాలక యూరకుండిరి.

రష్యాచక్రవర్తి పసివాడును, దురాశాగ్రస్థుడును అయి లెక్కలేని సైన్యముల గలిగి యుండెను. ఆస్టర్‌లిడ్జియందు గలిగిన పరాజయమునకు సహింపలేకను, ప్రష్యా తన పూర్వ గౌరవాధిక్యతలకు లోపమేర్పడినదని యారాణిగారి ప్రోద్బలము వల్లను, ఇంగ్లండు, తాను రెండు మహాఖండములలో,మితిలేని దేశముల సంపాదించి యుండియు, నెపోలియన్ దురాశాగ్రస్తుడయి యున్నాడను నెపముతోడను, కడ కీముగ్గురును, తెలియగ నేకస్థులయి దండెత్తబూనిరి.

ప్రష్యా రెండులక్షలసైన్యములతో బయలువెడలి సాక్సనిప్రవేసించి సాక్స రాజును బలవంతపఱచి లోబఱచికొనినది. రష్యా పోలండుమార్గమున త్వరప్రయాణములతో వచ్చుచుండినది. ఇంగ్లండు తన నావికాదళమును బెట్టుకొని మధ్యధరాముద్రతీరమందు సమయముజూచి పైబడుటకు పొంచియుండినది.

ఈఘోరమగు తుపాను రేగుటఁజూచి, నెపోలియన్ యిట్లు చింతించెను. "కొద్ది కాలముక్రిందటనే, ప్రబల యుద్ధము జేసివచ్చి, కొంత నెమ్మదితో నుండదలచితిని. అయితే, ఒకటిపోయియు పోకనుయుండగనె, మఱియొకటి సిద్ధమగుచున్నది." అని యొకగంటకాలముమాత్రము చింతాపరవశుడై కడకా చింతఁ బాఱదోలి, తటాలున పేనాయెత్తికొని, హాలెండు నేపిల్సులలోనుండు తన సోదరుల కీ క్రిందివిధము వ్రాసిపంపెను.

"మీరు భయపడనక్కరలేదు ప్రష్యాయొక్క ప్రస్తుత వివాదము త్వరలోనే పరిష్కరించెదను. ప్రష్యాను, వారిమిత్రమండలిని, సర్వనాశన మొనర్తును. ఈ మాఱు,యూరోపుతో పూర్తిపరిష్కారము గావింతును. ఇక దశాబ్దములవరకు, నాశత్రువులు బయటకాలుబెట్టకుండ జేసెదను"

అని వ్రాసి, ఏకముఖముగ 48 గంటలకాలము గదిలోగూర్చొని యుద్ధవిధానములు, ఏర్పాటులు, మకాములు, మొదలగునవి సర్వము నిర్ణయించి, ఆవల మఱి రెండురోజులు, విశ్రామమనునది యెఱుగిక, రెండువందల యుత్తరముల జెప్పి వ్రాయించియుండెను. ఈజాబులు, సైన్యనాయకత్వముల గురించియు, రాష్ట్రపాలనావిషయములఁ గురించియు నయి, అద్భుతజ్ఞానవంత మయినవిగ నుండుటచే, యీయుత్తరము లన్నియు, పారిసునం దిప్పటికిని దాచియుంచబడియున్నవి. ఆఱువారములలోపల, సర్వసైన్యములు దినమునకు 60 మయిళ్లచొప్పున ప్రయాణము జేయునట్లొనర్చి, రైన్‌నదీతీరముల జేఱబంపి యుండెను.

1806 సం॥ సెప్టంబరు తే 24 ది, తానును భార్యయుఁ గలిసి, నగమురాత్రికాలమందు బయలువెడలి సైన్యములఁ జేఱబోయెను. మార్గమందు 'మెయెన్సు' (Mayence) వద్ద, భార్యనువదలి కొద్దిరోజులు ప్రయాణముసాగించి, తనసర్వసైన్యములతో ప్రష్యాసేనల వెనుకభాగమున జేఱి, వారుపఱుగెత్తి వెళ్లకుండునట్లును ఆహారములు రాకుండునట్లును, గావించి యుండెను. జయము నిశ్చయమముగ లభించునని చెప్పియుండెను.

ఆకాలమందును, ప్రష్యారాజుగారి కీ కింది యుత్తరమునువ్రాసి పంపియుండెను.

"నేనిపుడు సాక్సని రాష్ట్రగర్భమం దున్నా డను మీసేనలు, చాలకాలము జయవంతముగ నుండ జాలవు. అంతటిపనికి గావలయు సైన్యసమేతుడనై యున్నాడనని దెలియగోరితిని అయితే అంత నెత్తు రేల వృథా జేయవలెను? ఏలాభముకొరకు? మనప్రజ లొకరినొకరు గొంతులు గోసి కొనునట్లేల జేయవల యును? నాబిడ్డలగు సైనికులను, బోగొట్టికొని సంపా దించు జయము, నాకప్రియమయినసంగతి నేనిప్పుడే యుద్ధములోదిగుచుండు నూతనస్థుడుగ నున్నపుడును యుద్ధమంగలి జయాపజయములకు భయపడువాడనై నప్పుడును, యీవ్రాతకంత ప్రాముఖ్యత యుండదు గాని, ప్రభో, నిశ్చయముగ మీ కపజయమే గలుగ గలదు. ప్రస్తుతమందే, సంధిజేసికొంటిరేని మీకు మన శ్శాంతిగలిగి సైన్యముల ప్రాణవ్యయము గాకుండును. ఇపుడు మీగౌరవలోపము గాకుండ నాతో సంధిజేసి కొనవచ్చును. ఒకమాసముగడ చనులోపల, మీరే సంధి జేసికొనెదరుగాని, అది వేఱువిధముగ నుండ గలదు. ఈనాలేఖ రాజపదస్థులగు ప్రతివానిని ఆగ్ర హపఱుపగలదని నే నెఱుంగుదును అయితే, ప్రకృత స్థితులలో, దాపరికము లేక నిర్మొగమాటముగ వర్తింప వలసి యున్నది.

ఈనాలేఖ ప్రాణుల నెత్తురు వ్యయపడుట కిష్టములేక వ్రాయబడినదేకప్పు, వేఱు యుద్దేశముగాదని, యూహింపప్రార్థించితిని. ప్రభో, అన్నయ్యా, భగవంతుడు కాయురారోగ్యముల నిచ్చుగాక

ఏలినవారి ప్రియసోదరుడు.

నెపోలియన్.

ఈయుత్తరమునకు జవాబివ్వలేరి. అయితే యీయుత్తరము, ప్రష్యా యధికారి కొకరికివ్వబడినట్లును, జీనా (Jena) యుద్ధము జరుగనున్న యుందయమువరకు, నీ ర... తర మాచక్రవర్తిగారికి జేరనట్లును దెలిసినది.

గనుక, తనసైన్యములలో దీసికొని, జీనా ఆర్‌స్టాట్, పాళెము (Jena Auerstadt) దగియుండిన ప్రష్యాయొక్క ప్రబలసైన్యములఁ దాకియుండెను. అ అక్టోబరు తే 13 ది సాయంత్రము. అక్కడనుండు (Land Graphen berg) ల్యాం గ్రాఫన్‌బర్గు''అను చిన్నకొండమీద ప్రష్యావారి బహిస్సేనలుండినవి. ప్రథమమున వారి వెళ్లగొట్టి యాకొండ నాక్రమించెను. అయితే యాకొండమీదికి ఫిరంగులనెత్తించు బహుకష్టతరముగ నుండినది. ఆకొండ శిఖరమునుండి జూచిన శత్రుసేన లగుపడుచుంనవి. ఈ ఆర్‌స్టాట్ మయిదానము, 12 మయిళ్ల విశాలము గలది. కొండమీ ఫిరంగుల నెత్తించుటకై లాందరవెలుతురున, నెపోలియన్ స్వయముగ, తనచేతిగులితో బండల బగులగొట్టి ఇంజనీరువలె త్రోవసరాళముగజేసి, యొకఫిరంగి నాశిఖమునకు జేర్చి, మిగత, తనసైన్యములం జేర్చమనెను. ఆరాత్రి తెల్లవారులోపల ఫిగులన్నియు జేర్పబడినవి. ఆరాత్రి చీకటిలో, వారివారి నిర్ణయస్థలములలో, నానా సైన్యభాగములువచ్చి, కదలకుండ, నేలమీద బరుండవలసినట్లు జేసియుండెను ప్రష్యన్ సేనలు, వెనుక వెళ్ళిపాఱిపోకుండుటకై గాచియుండుటకు, "సౌల్ట్," "నే. అనునాయకులు, కొంతసైన్యముల దీసికొని వెళ్ళియుండవలసిన ట్లాజ్ఞాపించి, బంముండెను

ఈవిధముగ, సగమురాత్రి వఱకును యుత్తరువులఁ జేసి, సర్వము సమకూరి పంపి డేరాలోనికిపోయి, 'మెడెంకాంపెన్ గారు పారిసులో పెట్టదలచి యుం బాలికాపాఠశాలకు, పాఠములు, ఏమేమి, ఏఏవిధమున, బాలికలకు ఏఏతరగతులం జెప్పవలసినందుకు నొకవిధానము నేర్పఱచుచుండెను. చూచితిరా? ఈమానవునిమనోయింద్రియ మెంతవిచిత్రమయినదో! ఏకార్యములోనున్నను, ఏ ఆలోచనలోనున్న ఏసమయమున ఎంతటికష్టములోనున్నను,తనమనసు తటాలున మఱియొకవిషయమున త్రిప్పి,ఆవిషయమును నిశ్చింతతో,పూర్ణముగ నాలోచింప సామర్థ్యముగలది.ఇది అదుతము. అతివిచిత్రము. అమానుషము. యుద్ధము జఱుగుచుండుకాలములో కొన్నినిమిములు సందుజేసికొని, ఫ్రాంసు యభివృద్ధికరమగు విషయములకును రాజ్యాంగవిషయములకును, యుపయోగించుచుండెను.

అట్లు యాబాలికాపాఠశాలపని జూచి బయటవచ్చువరకు, ప్రష్యాసేన చలిగాచుకొనుటకు వేయుచుండిన మంటలనే, కనుచూపుకుమించిన దూరములో చుట్టును మండుచూ, ఆకాశ గుడారమువెంబడి చుట్టు నొక వడ్డాణమువలె, ఎఱ్ఱగ కనుబడినది. ఫ్రెంచిసేనలువచ్చి మధ్యనుండినవి. చలిగాలి వీచుచుండినది. అంత

నొకదుప్పటిఁ గప్పికొని, తనసైనికుల తోపాటు తానును యొకగంటకాలము నేల మీద బరుండిలేచెను.

ఇప్పటికి, స్వదేశమువదలి బహుదూర మఱుదెంచియుండెను. తెల్లవారిగలుగ గల జయాపజయములమీద, తన సామ్రాజ్య మాధారపడి యుండినది ప్రబలులగు ముగ్గురు శత్రువుల నెదుర్కొనవలసి యుండినది. అపజయమాయెనా, స్వల్పరాష్ట్రములు గూడఁ దిఱుగబడి నాశన మొనర్చును ఇట్టి సంకటసమయములోనే, శత్రువుల జాబులు త్రోవలో పట్టికొనబడి, నెపోలియన్ వద్దికి గొనిరాబడినవి శిబిరపుమంటల వెలుతురులో వాటెని జదివికొనెను అందులో ట్రాఫిల్ గార్ యుద్ధానంతరము స్పెయిన్ రాజు ఇంగ్లీషువారిని జేఱుటకు లోలోపల దీర్మానించికొని, వుత్తరప్రత్యుత్తరములు జఱపుచూ, పైకిమాత్రము ఫ్రాంసుతో సఖ్యముగ నటించుచున్నట్లు తేలినది. ఇంతే గాక, యీరాజు ఇంగ్లీషువారి సహాయముతో పిరనిస్ పర్వతములఁ దాటి నెపోలియన్ వెనుక వచ్చితాకుటకును, యేర్పాటుగా బడియున్నట్లుయుఁ దేలినది. ఈజాబులఁ జదివికొని, ఇక ఫ్రెంచి రాజసుమాట, యుండగూడదని నిశ్చయించికొనెను. స్పెయిన్ రాజు, ఫ్రెంచిరాజు వంశస్థుడు. ఈజాబులన్నియుఁ జదివికొని, తిఱుగ ఱుప్పటిబిగించికొని, పాదములు మంట వెంబడి వెచ్చగనుంచికొని, 'సెంట్ క్లవుడ్' రాజాంతఃపురసౌధమందలి హంసతూలికాతల్పమున నిద్రబోయినట్లు గుఱకబెట్టి ద్రపోవుచుండెను.

ఉదయము, నాలుగవగంట కొట్టుసరికి గుఱ్ఱముపై నుండెను. 6–వ గంటకు యుద్ధమారంభమయినది పోఱు ఘోరముగనుండినది మధ్యాహ్నమగుసరికి, ప్రష్యాసేనానాయకుడు తనకు జయమునిశ్చయమని దలంచెను. నెపోలియన్, ల్యాండుగ్రాఫన్ బరుకొండ మీదినుండి జూచుచు యుత్తరువుల నంపుచుండెను. అప్పటికి, సాయంత్రము నాలుగుగంటలయినది. ఆఖరుసమయ మాసన్నమయినదని, నెపోలియన్ గుర్తెఱిగి, తక్షణమందు 12 వేల గుఱ్ఱములదీసికొని, మూరట్ నువెళ్లి తాకి, చెండాడమని యుత్తరువుజేసెను. అట్లే దాకిరి. ప్రష్యన్ సేనలు నాశనమయినవి. నెపోలియన్ సంపూర్ణజయ మొందెను. శత్రుసైన్యములు చెల్లాచెదరై పాఱిపోవుచుండగ, ఫిరంగులొకప్రక్క- వారిని నాశన మొనర్చినవి. ఏప్రక్క-బోయినవారిని, యాప్రక్క నెపోలియన్ చే నుంచబడిన సైన్యములు నరికివేసినవి. జీనా మైదానములో నిట్లుండగ, అక్కడికి 12 మయిళ్లదూరముననుండు, ఆర్ స్టాట్ యుద్ధరంగమందును, యిదేవిధముగ నుండినది ఈరెండు రంగములందును, పరాజితులగు సేనలు, దారిడొంకలేక పఱుగెత్తుచుండగా, వారిని 'మూరట్' వెంబడించి, ఫిరంగిగుండ్లు తుపాకిగుండ్ల వర్షములఁ గురిపించుచుండెను. సమీపస్థులను నరికివేసిరి.

ఇంతలో చీకటిపడినది. అప్పటికిని వదలరైరి. ఏప్రక్కపోయినను, అక్కడ నెపోలియన్ సేనలుండి తుండించివేయుచుండినవి. ప్రష్యాచక్రవర్తి కంపలు,గని మెలు దాటి కొని, యొకగుట్టమెక్కి పట్టుగెత్తుచు,తెల్లవారువఱకు అపాయస్థానముల దప్పించికొని వెళ్లిపోయెను. ప్రష్యనులు 20 వేలమంది జచ్చియుండిరి 20 వేలు ఖయిదీలయి-నెపోలియన్ గాయపడినసైనికుల కుపచారముల జేయుచుండెను. పదునాలుగురోజులు, ప్రష్యాసేనల వెదకి వెదకి నాశనమొనర్చి, ప్రష్యాకోటలనన్నిటిని, స్వాధీనపరకొనియుండెను. ఇంతయు ఫారిసువదలిన మాసమురోజులలోపల పరిసమాప్తిజేసికొని ప్రష్యారాజధానియగు బర్లిన్ నగరమందలి రాజసౌధములో నారాత్రి నిద్రించియు-డెను. యీసమాచారముదెలిసి యూరపుకంప మొందసాగినది

ప్రష్యావారితో యుద్ధసమాప్తియయినను, రష్యాచక్రవర్తి, రెండులక్షల దిట్టయిన సైన్యములతో పోలండుమీదుగా వచ్చుచుండెను మధ్యలో 'హెస్సియలెక్ట (The elector of Hessey) అను దుర్మార్గుడుండి యుండెను వీనికి 32 వేలసైన్యముగలదు. రష్యావారు వచ్చుచుండు మార్గమందే వారినిదాక నెంచెనుగాని యొకంబంది రానుండినది. పైనచెప్పినదుర్మార్గుడు మధ్యలోనుండగా వీనిని వెనుకనుంచికొని వారిని దాకుటసరిగాదని, తక్షణమే హెస్సిరాష్ట్రమును, ఆయలెక్టరుపాలననుండి దొంగించితి మనియు, ఫ్రాంసునకు జేర్చికొనబడినట్లును శాసించి, ఆరాష్ట్రస్వాధీనమునొందుటకును, ఆయన సైన్యభాగముల బగులగొట్టి బంపివేయుటకును, 'మార్షల్ మార్టియన్ అను యుద్యోగుని బంపియుండెను.

వీమర్ రాష్ట్రప్రభ్వీణి (Grand Duke of Weimar) రష్యాచక్రవర్తియగు అలెగ్జాండరుగారి తోబుట్టువు. ఈయమ, నెపోలియన్ మీద యుద్ధమాడ పురికొనదైయుండెను. నెపోలియన్ పురప్రవేశము గావింపగనే, ఆయమ నెపోలియన్ గారి దర్శించి రక్షింప బ్రార్థించియుండెను ఆనగరమును ఫ్రెంచిసైనికు లప్పటికే, చాలభాగము నిర్మూలము గావించియుండిరి. ఆయమను, మర్యాదగ నావ్హానించి "యుద్ధమనసెట్టిదో చూచితివా యమ్మా" యనిమాత్రము వెలిబుచ్చి తనకోప మణంచికొనెను

అక్టోబరు నెల తే 28 ది, నెపోలియన్ బర్లిన్ పురప్రవేశము గావించి, రాజనగరునందే తాను బసజేసెను. గౌరవమర్యాదల లెస్సగ నెఱిగినవాడగుటచే, రాణిగారి యంతఃపురగదిమాత్ర మెవ్వరు నాక్రమింపగూడదని, కఠినయుత్తరువుచేయుండెను. పాపము! ఆరాణిగారు ఎక్కడివస్తువు లక్కడనే యుంచి తనజాబులు గూడ నట్లేవిడిచి, పాఱిపోయి యుండినది. ప్రష్యా నెపోలియన్ చే జయింపబడినదగుటచే, వారికి హక్కుగలదిగ నేర్పడిది.

నెపోలియన్ యీ బర్లిన్ నగరము సమీపించునప్పటికి, యూ పురరక్షకుడు (The Prince of Hatzfield) 'హట్జ్ ఫీల్డుప్రభువు' ఎదురువచ్చి కోటతాళము లొప్పగించి శరణుజొచ్చెను. కొన్ని యుత్తరములుఁ జిక్కినవి అందులో యీయన స్నేహితునివలె నటించుచు, యిక్కడిపరిస్థితులు, వలసపోయిన ప్రష్యారాజునకు దెలియ జేయుచున్నట్లు తేలినది. ప్రప్రథమమున, తాను నెమ్మదిగ నుండునట్లును, ఫ్రెంచి సైన్య విరోధముగ వర్తింపకుండునట్లును, ప్రమాణ మొనర్చియుండెను. గనుక వీనినిఁబట్టి కొని కోర్టుమార్షల్ విచారణఁ గావించిరి. రెండుగంటలలోపల నాతనిఁ గాల్చి వేయ నుండిరి. ఇంతలో నెపోలియన్ గుఱ్ఱముఁ దిగుచుండగ, నాదురదృష్టునిభార్య వచ్చి నెపోలియన్ పాదములంబడి, పతిబిక్షనొసఁగమని ఏడ్చి ప్రార్థించినది. నెపో లి_ _న్ మనసు కరఁగినది. పశ్చాత్తాపపడి, జేబులోనుండిన జాబునుఁదీసి యాయమ చేతికిచ్చి "ఇది నీభర్తగారి హస్తాక్షరములవునా, కాదా," యని యడిగెను కంపమొంది _ఁచుచు అవునని యొప్పుకొనెను. ఆప్రక్కనే యొకపొయిలో మంట మండుచుండి _ నెపోలియన్, ఆమెవంక జూచి, "నీచేతిలో నున్నదానిని ఆమంటలోఁ పడవే యుము" అనెను. పాప మామె యేమిచేయుటకునుఁ దోచక నిలువబడియుండగ, _మె చేతిలోనియుత్తరమును తాను దీసికొని యామంటలో వేసి, మండి మసి అయిన _ తరము "ఇపుడు నీభర్తమీద సాక్ష్యములేదు గనుక నీభర్త బ్రతుకగలిగెను." చెప్పి మన్నించి బంపియుండెను.

ఈకాలములోనే, పాట్స్డం (Potsdam) లోనికి వెళ్లి, అక్కడనుండు ్రడరిక్ దిగ్రేట్'గారి సమాధిని దర్శించియుండెను. ఇక్కడనే రష్యా ప్రష్యారాజులు _పోలియన్ మీద నెత్తినకత్తి వరలో బెట్టకుండునట్లు యన్యోన్యప్రమాణములు జేసి _యుండినది. ఇట్టి యుద్ధరంగములలో నుండియు, పారిసులోని సుందరమగు మెడి _ దేవళమును గట్టించుటకు, పటముల వ్రాయుచుండెను. 1806 డిసంబరు తే 6 దిన, _రాంసన్ గ్రామమందుండి, ఫ్రాంసుదేశమందు భాషాభివృద్ధి విషయమయి, తనమంత్రు వ్రాసియుండెను భార్యయగు జోసఫయిన్ గారికి, చాంబర్గు, జీరా (Gera) _నా (Gena) వీమార్ మొదలగు రణశిబిరములనుండి యుత్తరముల వ్రాసియుండెను. చూచితిరా! ఆయన మనోవ్యాప్తి.

ముప్పదినాలుగవ అధ్యాయము.

(34)

ఇంగ్లీషువారు ఫ్రాంసువ్యాపారము నడుగంటజేయ ప్రయత్నము. బర్లిన్‌డిక్రి విస్టూలా నదీప్రాంతమున 'అయిలా' ఘోరయుద్ధము. కల్లోలము.

దురదృష్టుడగు ప్రష్యారాజు, రాజధానికి 500 మయిళ్ల దూరమందుండు ఒండు యడవులలోనుండి, చెదరిపోయిన యిరువైయైదువేల తన సైన్యములం గూర్చుకొనుచుండెను ఆ కాలమందు, రష్యాచక్రవర్తి సేనలతో వచ్చుచుండగ, వారినిగూర్చి ప్రాప్తించిన దురవస్థబాపికొన దలచియుండెను. రష్యాచక్రవర్తి వీరికి గలిగిన దుఃఖమునకు చింతించి, యాదరించి, యుభయులును గలిసి నెపోలియన్ నెదిరింప దిరి. వారివారి శక్తిసామర్థ్యములకొలది సైన్యముల గూర్చుచుండిరి.

ఇంగ్లండు, వారి పాలునకు సైన్యములను, ద్రవ్యమును, మందుగుండును, డాంజిక్, కొనిగ్సుబర్గురేవులం జేర్చుచుండినది. ఇంతలో చలికాల మారంభమయి, ఫ్రాంసునుండి నెపోలియన్ 1000 మయిళ్లదూర మొచ్చియుండెను. శత్రువులం చాలదూరమం దుండిరి. చలికాలము వెళ్లులోపల చాలినంత సైన్యముల జేర్చికొని తీవ్రముగ పైబడగలరు.

ఇట్లుండగ, ఇంగ్లండు, నెపోలియన్ విజయసంపత్తిని జూచి యోర్వలేక, తమ దేశమువారును ఫ్రాంసుతో వ్యాపారము జేయగూడదనియును, శత్రువోడలు సముద్రము మీద బట్టికొనవలసినదనియు, వాటిలోనుండు జనులను ఖయిదీలుగ జేయవలసినదనియు, నొక సముద్రచట్టము నములులోనికిం దెచ్చిరి.

పారిసులోని విదేశమంత్రి, యీవర్తమానమంతయును నెపోలియన్‌కు వ్రాయుచుండెను. ఆ బర్లిన్ నగరమందుండి యీక్రింది డిక్రిని సాదరు చేయించెను. దీని 'బర్లిన్‌డిక్రి' అని యందురు.

బర్లిన్‌లోని మహారాజశిబిరము.
26. నవంబరు 1806.

ఫ్రాన్సుసామ్రాజ్యచక్రవర్తియు, ఇటాలీరాష్ట్రప్రభువును నగు నెపోలియన్ యీ క్రింది కారణములచే, యనగా —

(1) నాగరికతగల సర్వరాష్ట్రము లవలంబించు న్యాయచట్టము నింగ్లండు గౌరవింపకయుండుటచేతను,

(2) శత్రుదేశమునకుసంబంధించిన ప్రతిమానవుకును, శత్రువునిగ భావించియు, యుద్ధనావలలోని జనులేగాక వాణిజ్యపడవలలోని వారిని గూడ, శత్రువులుగభావించి నిర్బంధించుట, బేహారులనుగూడ నిర్బంధించుటవలనను,

(3) శత్రురాజసొత్తుల కన్వయింపజేయబడు చట్టమును,వ్యాపారసొత్తులకును జనులసొత్తులకును అన్వయింపజేసి స్వాధీనపఱచికొన్నందునను,

(4) నాగరికతగల సర్వదేశములును, మామూలుగ కోటలు గల రేవుస్థానములకుమాత్ర మన్వయించు ముట్టడినిధులను, నదీముఖద్వారములకును, సామాన్యరేవులకును గూడ అనువర్తింప జేయుటచేతను,

(5) యుద్ధనావ యొకటియు లేనిస్థళములకు గూడ, ముట్టడి విధులు గల్పించియుండుటవలనను,

(6) ఫ్రెంచితీరము లన్నియు ముట్టడిలోనున్నట్టు శాసించుటవలనను,

(7) ఇట్లు చేయుటకు, ఫ్రాన్సు వాణిజ్యనాశనను గావించు దురుద్దేశమేతప్ప, వేఱుయుద్దేశము లేకుండుటబట్టియు,

(8) ఫ్రెంచిసరుకులతో వ్యాపారము జేయు వారందరు శత్రువులని యేర్పఱచుటవల్లను,

(9) ఈకుతంత్రము లన్నియు ఇంగ్లండునకు లాభకరమును, ఫ్రాన్సునకు బాధకరముగ నుండుట వలనను,

(10) శత్రువు లేయేమార్గముల నేయే ఆయుధముల నుపయోగింతురో, అట్టి పరికరములతోనే వారిం దాకుట న్యాయసమ్మతముగ నున్నందున, ఇంగ్లండు జేసియుండు చట్టమునే యనుసరించి, ప్రతిచట్టము నొకటి ఇంగ్లండువారి కన్వయింపజేయఁ దీర్మానించికొని, యీ క్రింది ప్రకారము, డిక్రిని సాదరు జేయిడమయినది. యుద్ధచట్టము,భూమిమీదను సముద్రముమీదను నొకే విధమున యుండుననియు, ఆ చట్టము సామాన్యపుర జనులకుగాని వారియాస్తికిగాని అన్వయింపదనియు,కోటలుగల స్థానములకే సముద్రముట్టడి అన్వయింపవలసినదనియు, యీనియమమును ఇంగ్లండు యొప్పుకొనక యుండునంతకాలమును, మేముచేయు యీ క్రిందిడిక్రిఅములులో నుండవలసినట్లు యీ క్రిందివిధమున శాసించడమయినది.

గనుక మేము జేయుం డిక్రిఏమనగా.—

(1) బ్రిటిషు ద్వీపములన్నియు ముట్టడిలో నున్నట్లు ప్రకటించడమయినది.—

(2) బ్రిటిషుద్వీపములతో నెవ్వరుగాని వ్యాపారము జేయకూడదు—గనుక ఇంగ్లీషువారిచే పంపబడిన యుత్తరములును, వస్తువులును, అవి ఇంగ్లండులో కాపురముండుయెవ్వరికి వ్రాయబడి లేక పంపబడి యుండినను, లేక ఇంగ్లీషుభాషలో వ్రాయబడియున్నను, గూడ పంపబడక పట్టికొనబడవలెను.

(3) ఇంగ్లండు వాసస్థుడుగనుండి, [illegible] ఏ హోదా ఏస్థితివాడయినను మన దేశమందుగాని, లేక మనమిత్రదేశమందుగాని ఎక్కడనున్నను పట్టికొని, ఖయిదు జేయవలసినది.

(4) ఇంగ్లీషువారినిగిడ్డంగిలను, [illegible] తాలూకు సర్వవిధసరకులును, లేక ఇంగ్లండు[illegible], లేక ఇంగ్లండు ఖండాంతరము (Colonies) లలో తయారయిన

యేసరకులున్నను, పట్టుబలమి దికొని ఫ్రెంచివారిసొత్తుగా రాజ్యమున జేర్చికొనబడవలయును.

(5) పైపేరాల ననుసరించి రాజసొత్తుగా నేర్పడు వస్తువులలో సగము, ఫ్రాన్సువర్తకయోడల నింగ్లండు బట్టికొనుటచే, నష్టపడిన ఫ్రెంచివర్తకులకు, నష్టము క్రింద నివ్వవలసినది.

(6) ఇంగ్లండునుండిగాని, ఆదేశ కాలనీలనుండిగాని, వచ్చు యేయోడలను యేరేవునను రానివ్వకూడదు.

(7) ఏయోడగాని, తప్పుపేరు పెట్టికొని చట్టవ్యతిరిక్తముగ నడచునో, దానిని ఇంగ్లీషుయోడగనే భావించి, పడవలను అందులోనిసరకులను తీసికొనబడును.

(8) ఈవిషయములు గలుగగల హక్కు తకరర్లు ఫ్రాన్సుదేశమునకు సంబంధించినంతవరకు, పారిసులోని మా ప్రైజుకోర్టువారును, ఇటలికి సంబంధించినవి. మిలన్ ప్రైజుకోర్టువారును, ఆఖరు తీర్మానముచేయుటకు అధికారమివ్వడమయినది

(9) మావిదేశమంత్రి, యీమాడిక్రిని, స్పెయిన్ నేపిల్సు, హాలెండు, ఎటూరియా ప్రభువులకును, మా జనులవలెనే నష్టపడు యితరమిత్రరాజసభలకును బంపవలయును.

(10) మావిదేశమంత్రులు యుద్ధనావికామంత్రులు సైన్యాధికారులు, పోలీసువారు, పోస్టుమాస్టరు జనరలు, వారివారి శాఖలకు సంబంధించినంతవరకు యీఆజ్ఞాక్రమములు పాటించవలసినది.

(Signed) నెపోలియన్.

ఇందుచే, విదేశచక్కెర ఫ్రాన్సులో దిగుమతి లేకపోయినది. గనుక బీట్ (బీట్ వేరు) నుండి చక్కెరదీయ గనిపెట్టిరి. ఒకదినమందు నెపోలియన్ తన

క్రింది యుద్యోగులనుజేర్చి, వారిభార్యలు ఇంగ్లీషువస్తువులు, గుడ్డలు, కాపి, మొ గునవి, వాడకుండునట్లు చేయించమనిచెప్పి చేయించెను

బర్లిన్ డిక్రి అయిన కొన్నిమాసములకు, ఇంగ్లండు మఱియొక డిక్రినిచే ఫ్రెంచివారి మిత్రమండలి వారి, రేవులగూడ ముట్టడిచేసితిమని ప్రకటించిరి ఇం నకు ప్రతిడిక్రి నొకటి 1807 సం॥ డిసంబరు 17 దిన నెపోలియన్ మిలన్ నుండి జా జేసియుండెను.

ఇపుడు రష్యాచక్రవర్తిని, పోలండులో నెదుర్కొనవలసివచ్చినది. చలికాల ముగ నున్నందున సైన్యములు బద్ధగించినవి. ఇది తెలిసి, నెపోలియన్ ప్రోత్సహించ అతియుత్సాహవంతులై బయలుదేరిరి.

బర్లిన్ నుండి, పోలండులోని వార్సా(Warsaw) 400 మయిళ్లలోనున్న ముద్ద గట్టిపొయ్యెడి యాచలిలో నుత్తరదేశమగు పోలండు బోవుట గష్టతర ఆకాలమందు శత్రువులు విస్ట్యులా నదీతీరములనుండిరి. పోలండు నిదివరకు రష్యా ప్రష్యాప్రభువులు బంచికొనియుండిరి.

ఆదేశజనులాప్రభువుల క్రిందనుండ నిష్టపడక నెపోలియన్ వద్ది కఱుదెం వారిపాలన క్రింద నుంచుకొమ్మనియును, నెపోలియన్ కు టుంబీకులనెవ్వరినైన యాదేశప్రభువుగ జేయమనియును బ్రార్థించిరి. అయితే ప్రకృతపరిస్థితులలో, సరిగాదని, వారిప్రార్థన నంగీకరింపడయ్యెను

కష్టప్రయాణముల జేసి, సైన్యములనడపించికొని, జనవరిమాసారంభమం విస్ట్యులానదీతీరమందలి, యడవుల బ్రవేశించి, అడవులునరకించి, శిబిరముల నేర్ప యుండెను సర్వవస్తుసామాగ్రియు పుష్కలముగ నుంచబడినది ఎన్నియో సారాయి సీసాలును, గుడ్డలు, ఉడుపులు సర్వవస్తువులు సేకరించి యుంచిరి రోగు పరుండుటకు 6000 వేలు పడకలుండినవి ఎన్నియో కంబళ్లు తెప్పించుటేగాక, ప్రష లవద్ద లాగికొనియుండిన, డేరాగుడ్డల జింపించి, గాయపుకట్లకను పడకలకును యు యోగింపజేసెను. జనిపోవువారికి మంత్రోపదేశమునకై గురువుల నుంచియుండె పిరోగి నేదికోరిన నది తెచ్చియిచ్చుటకు ద్రవ్యము సిద్ధముగ నుంచియుండెను.

నెపోలియన్ యొక వామిదొడ్డిలోని కొరాములో నొకగదిలో బస యుండెను. అయ్యదే భోజనశాల శయనమందిరము సభామందిరముగ దానినే యుప యోగించికొనుచుండెను.

ఇప్పుడు యుద్ధ మారంభమయినది. శత్రువులు గుండ్లవర్షము గురిపించిరి. ఫ్రెం సేనలు లక్ష్యపెట్టక నెదిరించిరి. ప్రబలయుద్ధము జరుగుచుండినది శత్రువులు విడువ


పోఋచుండిరి. ఈవిధముగ శత్రువుల నాతీరమునుండి, 245 మయిళ్లు తఱిమిరి. అప్పటికి రాత్రి అయినది. చీకటి. శత్రువులు అప్పటికి అయిలామైదానముజేరి, సేనలగూర్చికొనిరి. ఆరాత్రి, యాకాశము మేఘములతోగూడి, గాలివాన రానుండినది. రష్యనులు బారులుదీరుచుండిరి. 500 ఫిరంగుల నెత్తించియుండిరి. ఆరాత్రి నిశీధిసమయమునకు, నెపోలియన్, సేనలతో నచ్చట జేఱవచ్చెను.

ఆచీకటిలోనే ఉదయమున రాగల యుద్ధమునకై తగుఏర్పాట్లగావించి తగుమయినచోట్ల 200 ఫిరంగుల నెత్తించియుంచెను. ఈఫ్రెంచి సైన్యములకు ఎగువభాగమందు 80 వేల రష్యనులు పరుండి యుండిరి. వారియెదుటి మయిదానమందు 60 వేలమంది ఫ్రెంచివా రుండిరి. ఈవుభయులలో నెవరు గుండుగాల్చినను,గుండు పోగలయర్ధరములో, నీయుభయులు నుండియుండిరి. ఒకరిని మోసపుచ్చి యొకరు దాకనిశ్చయించికొని యుండిరి. భూమిమీద మంచు నిండియుండినది. ఆకాశమందలి మేఘగర్జనలు, చలిగాలి, గుఱ్ఱముల గిట్టలధ్వనులు, సైన్యకోలాహలములు గలసి, సముద్రఘోషముగ నుండినది.

ఆరాత్రి నెపోలియన్ కుర్చీమీద నొకగంటమాత్రము పరుండిలేచి, గుఱ్ఱమెక్కి - వ్యూహములబారులు దీర్చుచుండెను. తెల్లవారకముందె యుద్ధ మారంభమయినది. ఉఱుములవలె ఫిరంగులు గాల్పబడుచుండెను. తుపాకుల గాల్చుచుండిరి. గోళములు గుండ్లు ఢమీాలుమని ప్రేలుచుండినవి. సైన్యభాగము లుఱ్ఱూతలూగుచుండినవి. గాలి గంధకపొగచే నిండిపోయినది. ఒకరినొకరు గుర్తింపజాలనంతటి పొగ, మంచు, గుఱ్ఱములొకప్రక్క, సైనికులొకప్రక్క, ఫిరంగు లొకప్రక్క ఒకరినొకరు గాల్చికొనుచు, కత్తులతో నఱకుకొనుచుండగ తెల్లవారినది. మధ్యాహ్నమయినది. అస్తమానమయినది. చీకటిపడినది. పోఋ నిలచినదికాదు. నెపోలియన్ గుఱ్ఱము మీద నిక్కడికక్కడికి బఱుగిడుచుండెను. ఈవిధముగ, 18 గంటలకాలము విడువని పోఋ జరిగినది మంచు సర్వము నెత్తురుమయమయినది. గాయపడి పడిపోయినవారు అఱచుచుండగ, గుఱ్ఱములు త్రొక్కి పఱుగెత్తుచుండినవి హాహాకారవములు, ఏడ్పులు, కేకలు, పురిగొల్పులు, ఫిరంగిధ్వనులు, వీటికి తోడు అయి లాగ్రామము యొకప్రక్క దహనజ్వాలలతో నగ్నిహోత్రున కాహుతి యగుచుండినది. పురజనులు, బిడ్డలు, ముసలివాండ్రు, ఆడవాండ్రు ఏడ్చుచు, రొమ్ముల బాదుకొనుచు, పాఱిపోవుచుండగ, గుండ్లుదగిలి పొలములలో జచ్చుచుండిరి. యుద్ధమాపబడక జరుగుచుండినది. నెపోలియన్ గుఱ్ఱముమీద గూర్చొని సర్వము జూచుచుండెను. చుట్టును గుండ్లుపడి ప్రేలుచుండినవి. ఉద్యోగస్తులయనను దూరము వెళ్లుమనిరిగాని, నెపోలియన్ గదలకుండెను. 30 వేల రష్యనులు

యుద్ధరంగమున బడియుండిరి. 10 వేలు ఫ్రెంచివారు నశించిరి. పదివేల గుఱ్ఱపు ములు బడియుండినవి. అప్పటికి రాత్రి 10 గంటలయినది. ఆకాలమందు క్రొత్త సైన్య భాగమొకటి వచ్చి గలిసికొనినది. యీ భాగ మాదినమంతయు ప్రయాణముం జేసి చీకటిలో ఫిరంగి ధ్వనులే మార్గమును జూపుచుండగ, వచ్చి గలిసికొనినది.

రష్యనులు నిలువలేక, యింతకాలము నిలచి యుద్ధమాడి యుండుటచే, జయ యఱచుచు వెళ్లుచుండిరి. నెపోలియన్, యుద్ధరంగముననే యుండియుండెను. నెపో లియన్ గూడ, అంతకుపూర్వ మిట్టిఘోరయుద్ధము జూచి యెఱుగడట. అంతట వారి వెళ్లి గాయపడినవారిని జూచి, మాట్లాడి, యుపచారాదుల గావించి, సంతోషప యుండెను. చనిపోవు సైనికులు, "చక్రవర్తి చిరంజీవి యగుగాక" యని ఆశీ చుచు ప్రాణముల విడచుచుండిరి. ఇట్టియుద్ధములలోగూడ, సందు దొరకినపుడు భార్య కుత్తరముల వ్రాయుచుండెను.



ముప్పదిఅయిదవ అధ్యాయము.



(35)

ప్రష్యాచక్రవర్తితో సంధిప్రయత్నములు. స్పెయిన్ ద్రోహము. నెపోలియన్ అన్నగారియుత్తరము. అందులకు జవాబు. స్త్రీపాఠశాల కిచ్చిన సలహా. తమ్మునికొమారుడు గతించుట. ఫ్రిడ్‌ల్యాండు యుద్ధము.

నెపోలియన్ అయిలా (Eylau) లో వారమురోజులుండి, గాయపడినవారికి చికిత్సలు, సైన్యముల కాపరపదార్థములు, సేకరించుటలలో గడపుచుండెను. రష్యా ప్రష్యా చక్రవర్తులు సంధిప్రయత్నము లేమయిన గావించెదరో యని దలంచుచుండెను గాని, ప్రయోజనము లేదాయెను. కడకు తానే ప్రష్యా చక్రవర్తికొక యుత్తరమును వ్రాసి, సంధి జేసికొనుట యుక్తమును, లాభకరమని, సూచించెను. ఈవ్రాతను జూచి, నెపోలియన్ దుర్బలత్వమే, దీనికి కారణమని యనుకొనిరి. శత్రువులు మఱి గొన్ని సేనల జేర్చుచుండిరి. స్వీడన్ రాజునకు సంధి యుక్తమని వ్రాయించినందునకు దానిని శత్రువులు విఫలముగావించిరి. ఇట్టి స్థితులలో సంధి సూచన లగుపడనందునను, శత్రువులు 'సీమెన్'నదీ ప్రాంతములకు తఱుమబడియుండుటవలనను, విస్టులాశిబిరమున నుండెంచినుండెను. ఆ కాలములో సైన్యములు గదలుపఱకును, అయిలాలోనే యుండి సేగులకు జోలీల నేర్పాటుగావించి సర్వము గదలువరకును యుండి గదలించి, మూవల తాను బ్రయాణమయి యుండెను.

ఆస్ట్రియా, ఫ్రాన్సుతో జేసికొనియుండిన సంధి ననుసరించి, కత్తి దూయక నుండవలసినవిధియయ్యును, ద్రోహిలై, శత్రువులం జేరియుండెను. ఇపుడు, తా కారణములవలన వారిని జేరవలసివచ్చినదియు, సమాధానముల జెప్పుచూ, నొక యుత్తరము వ్రాసికొనియుండెనుగాని, నెపోలియన్ యామోసపు వ్రాతల నమ్మకుండెను.

అదేకాలమందు, ఫ్రాన్సులోని 'కాంబెసిర్సు' (Cambeceres) మంత్రికి 80 వేలసైన్యములం దయారు జేసియుంచుడని వ్రాయించెను. వీరిని యుద్ధరంగమునకు బంపు గాదనియును, పసివాండ్రనుంచికొని యుద్ధమాడువాడను గాననియు, అయితే

ఆస్ట్రియా చక్రవర్తి కత్తి, క్రిందబడవేయున ట్లొనర్చుట కిది యావశ్యమని యా యావృత్తరువును పారిసులోని యేసభవారును నాక్షేపింపగూడదనియు ఖండితముగ వ్రాయించెను.

ఈ డిక్రిని ఆస్ట్రియా చక్రవర్తికి బంపునట్లు టెలిరాండుమంత్రితో చె దానిం జూచి, ఆస్ట్రియా చక్రవర్తి శత్రువులం జేర భయపడి, యూరకుండెను.

స్పెయిన్ రాజును, నెపోలియన్ మీదc బురికొల్పిరి. నెపోలియన్, డులోనుండి ప్రాణములతో తిఱుగ రాజాలడని, నచ్చజెప్పిరి. గనుక యారా యుండెను. నెపోలియన్ 1000 మయిళ్ల దూరమందుండుటచే, ఆయనను వెను మందు దాకవలసినదిగ, నింగ్లండు బురికొల్పినది. యారాజందుల కంగీకరించి, తించెను. సైన్యములు తయారయినవి. ఈ సన్నాహసమాప్తి అయిన రెండవదినమున 'జీనా' యుద్ధమందలి నెపోలియన్ విజయవార్త వచ్చినది. దానిని వినగనే వణకి, ఈనీచుడు, ఒకవేళ తమకు సహాయమేమయిన గావలసివచ్చునేమో సైన్యముల సిద్ధపఱచియున్నానని నెపోలియన్‌కు జెప్పిపంపెను. ఆయన, యందలి ప్రేమాగౌరవములకు వందనము లర్పించితిననియు, 15 వేల సైన్యమును సహాయార్థము బంపమని వ్రాయించి, ఈసైన్యముల ఫ్రాంసు కోటలలో నుంచమనియు, వారికి ఆహార మొసగుచుండమనియు, పారిసులో కుత్తర్వు జేసియుండెను.

ఆకాలమందు, నెపోలియన్ సోదరుడగు జోసఫ్, నెపిల్సు నగరము వ్రాసిన యొక యుత్తరమొచ్చినది. అందులో, తాను కష్టపడుచున్నానని వ్రా డెను. అందునకు జవాబుగా, తాను 15 రోజులుగ మోజాలు విడిచియుండలేదనియు మంచు, బురదలలో తినుటకు రొట్టెగూడను లేక, ఉర్లగడ్డలు, పచ్చిమాంసము యాహారమయి, రాత్రింబగళ్లు నడచుచు, సుఖమెట్టిదో, నెఱుగక, సర్వదా దెబ్బలు, కత్తులు తుపాకులతోనే సహవాసము జేయుచున్నాననియు, తన సై సైనికోద్యోగులు, కొందరు రెండుమాసములుగ, కొందరు నాలుగు మాసములుగ, పులు విడిచియుండలేదనియు వ్రాయించి యుండెను.

ఈకాలమందు, నెపోలియన్ బస అక్కడనుండు నొకపాములదొడ్డి పారిసునుండి, తనమంత్రులంపెడి రాచవ్యవహార కాగితముల నెప్పుడు చూచి, ఉత్తరువుల జేసి బంపుచుండెను. ఈకాలమందే ఫ్రాంసు దేశ గమనించి యిట్లు వ్రాసిపంపెను.

"యకోవెక్ (Ecoven)నగరమందు స్త్రీపారశాల నేర్పాటుజేయునట్లున్నది. ఆ పారశాలలో భార్యలు, తల్లులు, ఎట్లు వర్తింపవలసినదియు, బోధింపనుద్దేశింపదలచినట్లున్నయది. ఆవిషయములు వారు పూర్ణముగ నమ్మునట్లుజేయుట కర్తవ్యము. సహజముగ వారి జ్ఞానహీనత, వారి చపలయుక్తమగు తలంపులు, నాగరికతగల సభలయందు వారిహీనస్థితి, దొలగించుట ముఖ్యావశ్యకము. వారిని, దానదయాపరులుగ జేయుట ముఖ్యము. ఇందునకు దైవబోధ యావశ్యము. పారశాలలు, వారిని సొగసుగత్తెలఁ జేసి లోకమునకు బంపబడునవిగా నుండకూడదు. సుగుణవంతులఁ సంసారులు జేయునవిగ నుండవలయును. వారి వేషభాషలు, జనుల నాకర్షించునవిగా నుండక, వారి మనోసుగుణములు మాత్రమే జనుల నాకర్షించునట్లుండవలయును. వారికి చరిత్ర, భాష, ప్రపంచతత్వము, వైద్యము, వృక్షశాస్త్రము, ఆట, (నాటకములందలి యాటలు గాదుసుమా) ఇంటిపనియు నేర్పవలెను. వారి యిండ్లను వారే సింగారించికొనుటకును, తమ చొక్కాయిలు, తమబిడ్డల యుడుపులఁ దామే తయారుజేసికొనుటకును సమర్థులుగ నుండవలెను."

అని నలవది సంగతులు వ్రాసిపంపెను. ఈసమయములోనే ఫ్రాంసు దేశమందలి యొక రసాయనశాస్త్రజ్ఞుడు "యాం బర్తలోట్" యను పండితుడు ద్రవ్యహీనతచే చాల చిక్కులలో నున్నాడని పత్రికాద్వారా తెలియవచ్చి తత్క్షణమే క్రిందివిధమున వ్రాసిపంపెను.

"మీకు ఒంటరిగ ఏబదివేల ఫ్రాంకులు గావలసియున్నవని తెలిసినది. ఆమొత్తమును మీ కివ్వవలసినదిగ, నాకార్యదర్శి కిపుడే వ్రాసినాడను. ఇది మీకు సహాయకారి యగునని తలంచెదను. మీయందు నాకుండు గౌరవమున కిదే సాక్ష్యమునుడీ."

అని వ్రాసెను.

నెపోలియన్ తమ్ముండగు 'లూయిస్' నకు (Louis) హార్టెంసీవలన కుమారుడు గలిగియుండెను. ఆబిడ్డడు 5 సంవత్సరముల వయసుగలిగి సుందరముగ ను నందున, యీకుఱ్ఱవాడే తనయనంతరము, సింహాసన మధిష్ఠింపగలడని దలంచియుండెను. ఈకాలమందే, యాబిడ్డ యకస్మాత్తుగ మరణించెనను వార్తవచ్చినది. ఇది విని మగ్నుడై యెన్నియో గంటలకాలము విచారసాగరమున మునిగియుండెను. రును, ఆయనతో బలకరింప సాహసింపలేకుండిరి. ఇక వారసు లెవ్వరు గలరా యను చింత యేర్పడినది. జోసఫయిన్‌ను విడనాడి, మఱియొక పెండ్లి జేసికొనవలసివ నేమో యని దుఃఖసముద్రములో నుండెను. ఈవర్తమానమునుగురించి దుఃఖప దని 'జోసఫయిన్ హార్టెంసీ'ల కుత్తరములు వ్రాసి పంపెను

ఇట్టి మనస్సంకటములో నుండియు, శత్రువుల మార్గములు, తనసైన్య యేర్పా టులు, పారిసునందలి రాచకార్యములు, వీటి కేలోటును లేకుండ పని చేయుచుండెను.

ఈసమయములోనే, అకస్మాత్తుగ, ఇంగ్లండు నావికాదళము టర్కీలోని నోపిలు జేరినది. వారిఫిరంగుల నగరముమీదికి బారుపెట్టించి, మీరు ఫ్రెం మంత్రిని వెళ్లదఱిమి మాతో జేఱికొని ఫ్రాన్సుమీద తిఱుగ బడితిరా, సరి, లేని నగరనాశన మెనర్తుమని తురుష్కులం బెదిరింపసాగిరి. అక్కడనుండిన ఫ్రెంచి రాయ బారి బుద్ధిశాలి గనుక, ఆపురరక్షకస్థానముల బలపఱచి, 917 పెద్ద ఫిరంగులను చిన్నఫిరంగులను కోటగోడల నెక్కింపగనే, ఇంగ్లీషువారు విధిలేక పలాయనులై ఇందుచే ఫ్రెంచివారికిని తురుష్కులకును మిత్రత్వము బలపడినది.

డాంజిక్ (Dantzic) లో 25 వేల శత్రుసైన్యములు జేఱియుండినవి. పట్టణము జయంచుట యావశ్యకముగ నేర్పడినది. గనుక ముట్టడి యారంభి యేబదియొకరోజు ముట్టడి సాగింపగ, శత్రువులు శరణుజొచ్చిరి. నెపోలియన్ 1 మయిళ్లదూరముననుండియు సేనలకు గావలయు నాహారపదార్థములు ముందుగనే రించి, కొదువలేకుండ జేసియుంచెను.

నెపోలియన్ సైన్యములను, 150 మయిళ్లపొడుగున అక్కడక్కడ నుంచి యుండెను. శత్రువులసైన్యము, ఒకలక్ష నలుబదివేలు. నెపోలియన్ సైన్యపరిమితి బదివేలు మాత్రమే. జూన్ నెలారంభమందు యుద్ధమారంభమయినది. ప్రతిచో పోటు జరుగుచుండినది. రష్యన్ సేనలు ప్రతిగ్రామమందుండుటచే ప్రతిచో త్రింబగళ్లు యుద్ధమాడుచుండిరి తే 10 దిన 'హిల్స్‌బర్గు' మైదానమందు, శ వులు తొంబదివేల సైన్యముల నుంచికొని, నెపోలియన్ సేనలం దాకిరి. శత్రువుల ంగు లుండెను.

ప్రాణములు దెగించి 30 వేల ఫ్రెంచిసైనికులు ఫిరంగి నోళ్లయెదుటికే బయలుదేరిరి 'మూరట్ నే' (Murat Ney) అను నాయకులు వీరిని నడపించిరి. శత్రువులు ఫిరంగులం గాల్చిరి. ఫ్రెంచిసేనలు, వూచకోతగ కోయబడుచున్నను వదలక, పోటు సల్పిరి. ఇట్లుండగ, శత్రువుల 10 వేల గుఱ్ఱపుదళమొచ్చి పైబడినది. ఆదినమంతయు జయాపజయములు, పాటు, పోటుగ నుండినవి. రాత్రి అయినది. చీకటిబడినది గంధకపుపొగలచే కండ్లు గానరాకుండెను. ఫిరంగి ప్రేలునప్పటి వెలుతురే తప్ప, వేఱు వెలుతురు గానరాదు. అర్ధరాత్రమయినది. క్రమేణ ధ్వనులు నశించినవి. సైనికులు అలసి ఆ శవమధ్యమందే తుపాకులు నేలవైచి పరుండిరి. కొంతసేపగువరకు, నెపోలియన్ గుఱ్ఱమెక్కి పయలుదేరివచ్చి, రంగస్థలము జూచి, యీఘోరజన నాశనమగునట్లు సైన్యముల నడపించిన నాయకుల జ్ఞానహీనతనుగురించి జింతింపసాగెను.

ఉదయమయినది ఇరుప్రక్కలనుండు సేనామధ్యమందు పదునెనిమిదివేల శవములు భూమిమీద బడియుండినవి. కొన్ని అంగమొలలతోడను, కొందరు, కాళ్లు చేతులు తలలు పోయి, రంగస్థలమందు భయంకరముగ బడియుండిరి.

తిరుగ యుద్ధ మారంభమయినది. శత్రువులకు రక్షకస్థానము లుండియుండెను. ఫ్రెంచివారన్నో మైదానమం దుండిరి. నెపోలియన్ యుద్ధపద్ధతి, నెత్తురు ఖర్చుగాకుండ యుద్ధమాడుట, గనుక, తక్షణమే తనసేనలు, శత్రువుల వెనుకభాగము జేరగలుగున ట్లొకవ్యూహము పన్నెను. దీనింజూచి, శత్రువులు వారిస్థానముల వదలి, ఫ్రెంచివారు వెనుక జేరకుండుటకై, వీరును వెనుకకు నడువసాగిరి. ఇట్లుభయసేనలు నడచి నడచి, రష్యావారు (Fried land) ఫ్రీడ్ల్యాండు మయిదానముం జేరిరి. తే 14 ది ఉదయమున, తిరుగ యుద్ధ మారంభమయినది. అపుడు నెపోలియన్, అక్కడికి 10 మయిళ్లదూరమందుండి, ఫిరంగి ధ్వని వినుటతోడనే గుఱ్ఱమెక్కి పయలుదేరివచ్చి, ఒక సంవత్సరము క్రిందట యీరోజుననే మనము మారెంగో యుద్ధమాడినదినము గనుక మనకు జయమగునని జెప్పెను.

నెపోలియన్ వచ్చునప్పటికి, 80 వేల శత్రువులతో, "లాన్నెసు" 26 వేల సైన్యము మాత్రమే గలిగి, బోరుచుండుట జూచెను. ఒక ఎత్తైనచోట నెపోలియన్ యుండగా నొకసేనాని పయలుదేరివచ్చి "అయ్యా నాసేనలు అలసియున్నవి. కొంత సహాయ మిప్పించితిరేని, శత్రువుల నానదిలోపడున ట్లొనర్చెదను" అని యనగనే "లేదు. లేదు. శత్రువులు రెండుమారులుగ జిక్కబోరు. యూరకుండుము" అనిచెప్పి సేనానుల కొందరిని బిలిచి, యీవిధ మీవిధముగ శత్రువుల దాకుడని యాజ్ఞాపించి, తనప్రక్కనుండిన (నే) (Ney) అనునాయకుని రెట్టబట్టి యీడ్చికొనిపోయి, దూరమునసుండు ఫ్రీడ్ల్యాండు (Friedland) నగరముం జూపి యిట్లు జెప్పెను.

"అదియేమన గమ్యస్థానము. ఇటునటుజూడక సయిన్యములతో నక్కడికి బయిలుగెత్తుము. దాని ప్రక్కనయుండు సైన్యగుంపులలో జొఱబడుము. నగరములో దూకుము. వంతెనల స్వాధీనపఱచికొనుము. నీ వఱుగునప్పుడు, నీ కుడి ఎడమవైపులగాని, నీవెనుకగాని యేమి తటస్థించుచున్నను లక్ష్యపెట్టకుము. అది యంతయు నేను జూచికొనెదను."

అని చెప్పగనే, యాతడు సేనలతో బయిలుగెత్తుచుండెను. అట్లు బయిలుగెత్తువా జూచి "ఆమనిషి పురుషసింహము." అనెను. వెంటనే 'ప్రీడుల్యాండు' దహనజ్వాలాహుతి యగుచుండినది. యుద్ధరంగము ఫిరంగిధ్వనులతో గజగజ వణకినది. కొన్ని సైన్యభాగముల మాత్రము నెపోలియన్ వెంటనుంచికొని, సర్వము గమనించి జూచుచుండెను. అపుడొక ఫిరంగిగుండు బుఱ్ఱని నెపోలియన్ శిరోపరిభాగమందు బోవుచుండగ, ప్రక్కనయుండు సైనికుడు దానిం దప్పించికొనురీతిన వంగియుండ వానింజూచి నెపోలియన్ నవ్వుచు, "అది నిన్ను జంపవలసినవిధి యుండెనేని, 100 అడుగులలోతున యున్ననుంగూడ, అక్కడికివచ్చి నిన్నుదగిలి జంపును" చెప్పెను. ఇంతలో రాత్రి అయినది. యుద్ధము భయంకరముగ నుండినది. రష్యనుల వేలమందిని పోగొట్టికొని, పాఱిపో మొదలిడిరి. వారివెనుక నదియుండెను. నెపోలియన్ బుద్ధికుశలతచే, వంతెనలు ముందుగనే నాశనమయి యుండినవి. నదిలోదుముకి దూకినవారిని ఫ్రెంచిసేనలు గాల్చుచుండిరి. నదీప్రవాహము నెత్తురులతో బారుచుండినది. పాఱివచ్చుసైన్యములకు, నదిలో దూకుటతప్ప వేరుగత్యంతరము లేకుండినది. వేలకొలది యాప్రవాహములో గొట్టికొని పోబడుచుండిరి. అనేక మయిళ్ళ పొడుగున శవములు తేలుచుండినవి.

ఈవిధముగ శత్రుసేనలు పూర్ణనాశన మయినవి. హతశేషులు, రష్యాయెల్లలకు బయిలుగెత్తి తలదాచికొనిరి. రష్యాసైనికులును, నాయకులును సంధిజేయమని వేడిరి. యుద్ధమాపుడని రష్యాచక్రవర్తి యొకరాయబారి నంపించెను. నెపోలియన్ మన్నించి, యుద్ధమాపుదలకు సమ్మతించెను ఈవిధముగ పదిదివసములలో యుద్ధము మాప్తమాయెను.

ముప్పదియాఱవ అధ్యాయము.

(36)

రష్యాచక్రవర్తిసంధిగోరుట. టిల్‌సిట్‌సంధి. పరత్తులు. ప్రష్యా రాణి నెపోలియనును దర్శించుట. పారిసునకు నెపోలియన్ వచ్చిచేరుట.

ఇప్పుడు, నీమెన్ నదీ తీరమందు, చెఱియొకప్రక్క నుండియుండిరి. రష్యా, ప్రష్యా, చక్రవర్తి ద్వయ ముత్తరపుయొడ్డున, పరాజితులయి శేషించిన సైన్యములతో నుండియుండిరి. నెపోలియన్, దక్షిణపుటొడ్డున, విజయవంతమగు సైన్యసమేతుడైయుండి యుండెను. ఈనది కెడమవైపున, టిల్‌సిట్ (Tilsit) అను చిన్నపట్టణమొకటిగలదు. ఆనగరమందు, పదివేలజనులు మాత్రమేగలరు. నెపోలియన్ అపుడే వచ్చి యుండెను. రష్యాచక్రవర్తి వ్రాసినజాబు నొకదానిని ఆయనచేతికిచ్చిరి. అది ంధివిషయమయి యుండినది. ఉభయులును జూన్ తే 25 దిన సమావేశమగున ట్లను కొనిరి.

అప్పటికి ఒక సంవత్సరముగ, ఒకరినొకరు చంప జూచికొనుచుండిన యిద్దరు చక్రవర్తులిపుడు, సమావేశమయి సమాధాన వర్తులగుటకు, సమ్మతించిరి. నదీ మధ్యభాగమందు, చెఱిసగము దూరమం దొకపడవనుంచి, అందులో తివాసులు రత్నకంబళ్లం బరిపించిరి. నది కిఱుప్రక్కల, వారివారిసైన్యములు,బారులుదీరి యుండినవి. పురజనులు వేలకొలది, యీ వింతజూచుట కొచ్చియుండిరి. మధ్యాహ్నము 1 గంటకు, చక్రవర్తుల రాక దెలుపు చిహ్నమగు ఫిరంగులు గాల్చుటతోడనే, ఆయాతీరముల నుంచబడిన పడవలనెక్కి నదీమధ్యభాగమం దమర్చబడి యుండు పడవం జేఱిరి. ముందు నెపోలియన్ పడవంజేఱి, రష్యాచక్రవర్తి నాహ్వానించెను. ఇద్దరును గాఢాలింగనము గావించికొనిరి. సేన లిరువంకల జయధ్వనులగావించిరి. అలెగ్జాండరు మొదట ప్రసంగమారంభించి, "మీ రింగ్లీషువారి నెంత యసహ్యించుకొనెదరో, నాకును వారియం దట్టి అసహ్యము. వారిమీద దాడికి నేను మీకు సహాయపడెదను" అని యనుటతోడనే, "అట్లయిన అన్నియు సులభముగ తీర్మానమగును" అని యనెను. తమ యుంభయులకును మధ్య, సందేశరాయబారి యొకడక్కరలే

దనియు, యిద్దరు సమక్షములో ప్రత్యక్షముగ సర్వము దీర్మానించికోవచ్చునని నెపో లియన్ జెప్పగ, నందుకు సమ్మతించెను.

అలెగ్జాండరు 30 సం॥ ప్రాయము గలిగియుండెను. లోకప్రఖ్యాతిగాం యొకరు, తనను బహూకరించి మాట్లాడినందులకు, రష్యాచక్రవర్తి యానందించె అంతట నీ రుభయులు, టిల్ సిట్, నగరమందుండి సంధి షరత్తుల పూర్తిజేసికొ నట్లనుకొనిరి. ఆగ్రామములో నొకభాగమందు రష్యాచక్రవర్తియు, మఱియొకభా మందు నెపోలియన్ యును, బసగావించికొనున ట్లనుకొనిరి. రష్యాచక్రవర్తిగా గావలయువసతులన్నియు, నెపోలియన్ గావించియుండెను.

ప్రష్యాచక్రవర్తి, రష్యాచక్రవర్తితోగూడ, నెపోలియన్ దర్శనార్థమై వచ్చి దర్శించి, తాను శత్రువులఁగలియుటకు యేమేమోకారణములు జెప్పికొనసాగెను. నె లియన్ సర్వము విని, అంతయుఁ దెలిసియున్నందున, వృధాగా వారిమాటల విని పోతిరని మాత్రము హెచ్చరించి యూరకుండెను

మఱురోజు సాయంత్రము అయిదుగంటలకు, టిల్ సిట్ లో బస జేయుటకు ష్యాచక్రవర్తి యావలితీరమునుండి,బయలుదేఱగనే నెపోలియన్ ఎదురేగి యాహ్వా ంచి పిలిచికొని వచ్చెను. సైన్యములు గౌరవించిరి. చక్రవర్తి నెపోలియన్ బసలో భోజనము చేయునట్లును తీర్మానించికొనిరి

ప్రతిదినమును, వుభయులును అశ్వారూఢులై, స్వారిబోవుచుండిరి. చక్రవ లీవిధమున నుండగ, సైన్యాధికార్లును, సైనికులును యిఱుకక్షులవారును అత్యంతమైత్రి గలిగి యుండిరి చక్రవర్తు లిద్దరు, గంటలకొలది, ప్రపంచపటముల ముందునుంచు కొని జూచుచుండిరి. రష్యాచక్రవర్తిని, ఇంగ్లండు మిత్రత్వమునుండి దొలగింపవలయు నని. నెపోలియన్ యుద్దేశము ప్రసంగవశాత్తు నెపోలియన్ రష్యాచక్రవర్తితో నిట్లు చెప్పియుండెను. "ఇంగ్లండు అభీష్టమేమంటిరా,అందరికిని సమానస్వాతంత్ర్యతా హక్కులుగల సముద్రములమీద వారికే హక్కు గలిగియుండవలెననియు, వాణిజ్యమం తయు తమ చేతులనుంచికొని, యిష్టమొచ్చినధరలకు తమదేశసరకుల నమ్మవలెననియ తమ కిష్టమయినచోట, తాము కా లిడుట కెవ్వరి యభ్యంతరముండగూడదనియు -డ్ హోప్, జిబ్రాల్టర్ జలసంధి, మాల్టాద్వీపము యివిఅన్నియు తమస్వాధీనమం దుండ వలయుననియు, దురాశాపీడితమై యున్నది" అని నచ్చజెప్పెను

కా తనకును ఇంగ్లండునకును మధ్యమధ్యస్థిగ నుండుమని గోరెను. నెపో

లియన్ బుద్ధికుశలత వాక్చాతుర్యముల కాశ్చర్యపడి, రష్యాచక్రవర్తి నెపోలియన్ చెప్పినదానికంతయు సమ్మతించెను

ప్రష్యాచక్రవర్తిస్థితి కడుదీనమై నీచముగ నుండినది. సైన్యమా లేదు. రాజ్యమా సున్న. నెపోలియన్ దయదలచి యిచ్చెడు బిచ్చముమీద నాధారపడి యుండవలసినగతి యేర్పడినది. ప్రతిదినమును, యీముగ్గురు నశ్వారూఢులై స్వారి వెళ్లుచుండిరి. ప్రష్యారాజు తెలివితేటలు లేనిపూర్ఖుడు. సహజముగ నెపోలియన్ కిరుప్రక్కల రష్యా ప్రష్యాచక్రవర్తులగుఱ్ఱములు పోవుచుండెడివి. ప్రష్యాచక్రవర్తి వారిద్దరితోపాటు గుఱ్ఱమును బోనివ్వలేక వెనుక పడుచుండువాడు.

ఈదినములలో, నొకసమయమందు, రష్యాచక్రవర్తి, తాను టర్కీజయించ నుద్దేశమున్నట్లును, అందునకు నెపోలియన్ సహాయపడవలయునని గోరగా, "లేదు, లేదు, టర్కీని యితర్లు జయించున ట్లుండగూడదు. అందునకు నేను సమ్మతింపను" అని చెప్పెను.

ప్రష్యాచక్రవర్తి భార్య వీ రిక్కడనుండగనే వచ్చి, నెపోలియన్‌ను దర్శించి, భర్తగారియందు దయాపూర్ణుడవగుమని ప్రార్థించెను గాని, అంతకుపూర్వమే నాసంధి తీర్మానమయి, సంతకము లయియుండుటచే, యేమియుం జేయలే ననెను. ఆమె యావల కొద్దిదివసములలోనే యీదుఃఖముతో, నీలోకవియోగము నొందినది.

ఈసంధినే, చరిత్రలో "టిల్‌సిట్‌సంధి" యని పిలిచెదరు. ఈ సంధివలన ప్రష్యాచక్రవర్తికి సగమురాష్ట్ర మివ్వబడినది. ఇదివరలో పోలండును ప్రష్యా పంచుకొనినప్పుడు, రాబడినభాగమును ప్రత్యేకరాష్ట్రముగ జేసి, దానికి 'వార్సా,' యని పెట్టి, సాక్సని ప్రభువున కిచ్చివేయబడెను. ఖయిదులో నుండినవారినందరిని నెపోలియన్ విడుదలగావించి, బానిసత్వము రద్దుచేసెను. ఎవ్వరైనను, తమయిష్టమొచ్చిన మతస్వీకరణమున కనుజ్ఞయివ్వబడెను. యూదులను బాధపెట్టకూడదని తీర్మానించుకొనిరి. రష్యాచక్రవర్తి,ఫ్రాన్సు ప్రభుత్వమునుఅంగీకరించిరైన్‌నదీతీరపర్యంత మారాష్ట్ర యెల్లగనుండున ట్లంగీకరించెను. నేపిల్సు, హాలెండు, వెస్టుఫేలియా (Naples, Holland, Westphalia) దేశప్రభువులు రాజులుగ నంగీకరింపబడిరి. ఫ్రెంచివారిపక్షమున, ఇంగ్లండుతో రాయబారము జరుపుటకు, రష్యాచక్రవర్తి మధ్యస్థుగ నుండునట్లును, రష్యాపక్షమున, టర్కీ సుల్తాన్‌తో రాయబారము వహించుటకు, నెపోలియన్ మధ్యస్థుగ నుండుటకును, రష్యా, ఫ్రాన్సు, చక్రవర్తులు స్నేహితులై యొకరి కష్టనష్ట ములందొకరు తోడ్పడుచు, రెండవవా రాదుకొనునట్లును యొడంబడిరి.

ఇట్లు సర్వముఁ దీర్మానించికొని, జూలై 27 దిన, యెరికిని దెలియకుండ పెయన్ పారిసునకువచ్చియుండెను. తెల్లవారగనే, చక్రవర్తి పురప్రవేశముండె ఫిరంగులు గాల్చుటచే, నగరమందు నెపోలియన్ రాక దెలియనాయెను. వెంటనే యొకగంట అయిన యాలస్యముం జేయక, సెంట్ క్లవుడ్ నగరునకువెళ్లి మంచ చుట్టును గూర్చికొని, స్వారి వెళ్లివచ్చినవానిరీతిగ రాచవ్యవహారముల మగ్నుఁడగుచుండెను.



ముప్పదియేడవ అధ్యాయము

(37)

నెపోలియన్ తమ్మునికి వ్రాసినజాబు. ఆయనవివాహము. సభలయందలి మార్పులు పాలనాభివృద్ధులు

ఒకదివసమయిన యలసట దీర్చికొనకయు, తాను గెలుపొందిన యుద్ధవిజయములకు తా ననుభవింపదగినసుఖ మనుభవింపకయు అట్టితలంపునుగూడలేక, ఫ్రాంసు శాభివృద్ధికై నెపోలియన్ పాటుపడుచుండెను. యూరపుఖండమందలి రాజసభలకు, బుదిమంతులు ప్రజ్ఞావంతులు నగు రాయబారుల నంపియుండెను తటస్థరాష్ట్రములు ..., ఇంగ్లండుసరకుల కొనగూడదని ప్రకటించెను హాలెండు దేశమందు, దొంగతనముగ ఇంగ్లండు సరకులు దిగుమతి యగుచుండునట్లు వర్తమాన మొచ్చినందున, దానాపవలసినదిగ, తనసోదరుడగు హాలెండురాజునకు కఠినముగ వ్రాయించెను.

యటూరియా రాజ్యమునకొకరాజును, నెపోలియన్ సింహాసన మెక్కించియుండెనని చదువరు లెఱిగియున్నారు. ఆరాజు గతించినందున, పశిబిడ్డడగు కుమారునిపక్షమున యారాణి రాజ్యము జేయుచుండెను ఆమె దుర్బలత్వము సాధారము జేసికొని, ఆదేశపు రేవుపట్టణమగు 'లెగ్ హారన్' (Leghorn) గుండ, ఇంగ్లీషువారు ... సరకులదింపి, యితరదేశములతో వ్యాపారము జేయుచుండిరి. తక్షణమే, 4000 సైన్యములతో అప్పెనయిన్సు (Appenines) ను దాటి, లెగ్ హారన్ మీదబడి, ఇంగ్లీషుసొత్తుల బట్టికొనవలెననియు, శత్రువుల నెదిరించుటకు తగుబందోబస్తుతో నుండమనియుం, 'యూజిని' కాజ్ఞాపించి పంపెను.

నెపోలియన్ కట్టకడపటితమ్ముడు 'జిరోమి'. ఇతని కిపుడు యిరువదియొక్క సంవత్సరములప్రాయము. ఇతను దయార్ద్రహృదయుడేగాని తెలివిహీనుడును, దూబరతిండికాడును. ఇతనింజూచి నెపోలియన్ అసహ్యపడుచుండెను. ఈయనను (... miscreant) "దుర్మార్గపు కుఱ్ఱవాడు" అని పిల్చెడివాడు. ఒకదినమందు తనకు ...మంపుమని వ్రాసికొనిన యుత్తరమున కీక్రిందివిధమున జవాబిచ్చియుండెను.

"నావికోద్యోగియగు దొరగారు" తమజాబు జూచితిని. తమరు వుత్తరకాలమందు ప్రసిద్ధినొందగల నావికాశిక్షణపొంది యుద్ధనావమీద యున్నారని వినుటకు కుతూహలపడుచున్నాడను. బాల్యమందే నీవు జచ్చియుంటివేని నాకు కొంత మనశ్శాంతి గలిగి యుండును. నీవొకవేళ భూమిమీద అఱువది (60) సంవత్సరములు బ్రదికియున్ననుగూడ, నీ జీవదశ దేశ సేవజేయకను, నీకీర్తిప్రతిష్ఠలు దేశమందే లేక, నీవు చసిపోవునట్లాయెనేని, నీవు జన్మమెత్తకనే యుండిన చాల శ్రేయస్కరముగ నుండియుండగలదు."

అని వ్రాసిపంపెను. ఇట్లాకుఱ్ఱవాడు దేశయాత్రం జేయుచు న్యూయార్ (New York) నగరముం జేతి అక్కడ (Baltimore) బాల్టిమోరులోని యొక వర్తకుని కుమార్తెయగు సుందరమగు నొక పడుచును వివాహమాడెను ఫ్రాంసు దేశచట్టము ననుసరించి, రాజకుటుంబములకు, రాష్ట్రప్రభువులతో సంబంధ బాంధవ్యము లుండవలెనేగాని, యిచ్చవచ్చినచోట వివాహమాడరాదు. గనుక యీ వివాహమును, లియన్ అంగీకరింపడయ్యెను. పాప మాచిన్నది. తన చిన్నికుమారునితో తిఱు పుట్టినింటి కేగవలసినదయ్యెను ఆవల నాచిన్నవానికి, వర్టంబర్గు రాజు కొమార్తె వివాహము గావించిరి. ఈ దంపతులకు యొకకొమారుడు జన్మించి, లూయి (Lo కొమారుడు చనిపోయినందున,యీబిడ్డడు ప్రిన్స్ నెపోలియన్ (Prince Napol- యయ్యెను.

ఫ్రెంచి రాజ్యాంగములు, సెనేట్, ట్రిబ్యునేట్, లెజిస్లేటివ్, అను మూ భలవారిచే, పాలింపబడుచుండెను. వీటిని సవరింపదలచి కడపటి రెండును నొక జేసెను. ఈ సభను శాఖలుగ విభజించి, ఒక్కొకశాఖ భాష, కళలు, శిల్పలు, ఏ విద్య, చర్చి, చట్టములు వీటినిగురించిన విషయములు, సభాతీర్మానమున కంపునట్లు నియమించెను. ఫ్రాంసురాష్ట్రమునకు లోబడిన దేశములందు, ఆరితేరిన అనుభవ రగు వారిని సభికులుగ నియమించెను. సభలో, సహజముగ తానే యధ్యక్షుడుగ యుండెను. సభలు టులరీస్ భవనమందే జరుగుచుండెను. ఎపుడయిన, చక్రవర్తి సెంట్ క్లౌడ్ నగరునందుండ తటస్థించెనేని, అక్కడ సభ జరుగుచుండును. ఒక అడుగు యెత్తు గల కుర్చీమీద, నెపోలియన్ గూర్చుండి, తనయెదుట సభ్యులందరు నాసీనులగుచుండిరి. నెపోలియన్ లేని సమయములలో, వైస్ చాన్సెలర్, నాయకత్వ మంగీ

పనులు జరుపుచుండెను. ఉదయము 9 గంటలు ప్రభృతి, సాయంత్ర మయిదుగంటల పర్యంతము, సభాకార్యములు చర్చింపబడుచుండెను ఏదేని యొకచట్టనిర్మాణమునకై శాసనము జేయవలసినపుడు, నెపోలియన్ అతిత్వరగ జెప్పుచుండగ, వ్రాయబడుచుండెను. కొన్నిసమయములందు, రాత్రి 10 గంటలమొదలు ఉదయము 5 గంటలవరకు, సభలు జరుగుచుండెడివి. తిఱుగ సవరింప నవసరములేని వాక్యపద్ధతితో, నెపోలియన్ జెప్పి వ్రాయించుచుండెడివాడు. గంభీరోపన్యాసము సభయందు దాకాలములో బనికి రాకుండెను కాలువలు, వంతెనలు, కోటలు, సమాధులు, స్తంభము లెన్నియో గట్టించెను. దూది మొదలగు పైర్లు వృద్ధిజేయుటకు యోగ్యమయినభూముల వెదకించి, ఆపైర్లు వృద్ధిగావింప జేసెను అనేకపారశాలలు, సర్వకళాశాలలు, దేశమందేర్పరిచెను.ఎన్నియో యిటువంటి జనోపయోగకార్యములందు శ్రద్ధతో పాటుబడుచుండెను.

న్యాయశాస్త్ర మభ్యసించుటకును, ఉచితముగ దేశమంతట వైద్యము నేర్పించుటకును, పారశాలల నేర్పరిచెను. ఈవిధముగ రాష్ట్రాదాయ, జనోపయోగకరములగు పెక్కుకార్యములఁ జేయుచుండెను.

ముప్పదియెనిమిదవ అధ్యాయము.

---

(38)

నెపోలియన్ వ్రాతలు. మధ్యదేశమంత్రికి వ్రాసియుండిన జాబు. పాలనాశక్తియోగ్యతలు.

నెపోలియన్ బుద్ధికుశలతయు దాని నుపయోగించువిధమునుఁ జూడ, నది మాన్యమానవసహజము గాజాలదు. ఇప్పటికిని, ఫ్రాంసుపుస్తక భాండాగారమందు, —— యుత్తరములు మొదలగు వ్రాతలెన్నియో సంపుటములు, దాచియుంచబడి యు— ప్రతివిషయమందును, ఆయనబుద్ధి ప్రకాశమాన మగుచుండెను మానవస్వభావ గ్రహించుటలో నాయన, అద్వితీయుడు. యుద్ధకుశలత, ప్రభుత్వము, విద్యా— త్యము, రాష్ట్రాదాయము, ఆర్థికస్థితి, చట్టము, తత్వము, యంత్రకౌశలము, మొ ప్రతివిషయమందును, సమానపాండిత్య ముండెను తాను ప్రభుత్వపదవిలోనుం— రువది సంవత్సరములలో, స్పెయిన్, ఫ్రాంసు ఇంగ్లండురాష్ట్రములలో ప్రసిద్ధివడ— వీగా, వాల్టేరు, సర్‌వాల్టరు యీముగ్గురు గ్రంథకర్తలు వ్రాసినగ్రంథములకు మి— నెపోలియన్ స్వయముగ వ్రాసినదేమి, చెప్పి వ్రాయించిన వ్రాతలేమి, యెన్ని సంపుటములు గలవు

1796 సం॥ మొదలు 1798 సం॥ ల మధ్యకాలములో, డైరెక్టరి ప్రభుత— వారికి వ్రాసినయుత్తరములు ఏడు పెద్దసంపుటములయి యున్నవి. వాటిని 1819 సం॥ నచ్చువేయించి, రాష్ట్రపుస్తకభాండాగారమం దుంచియున్నారు. నెపోలియన్ మంత్రులకు వ్రాసియుండిన యుత్తరములలో నొకటిమాత్రము మాదిరికొఱకు క్రి— గనుపర్చబడినది. దీనివల్ల నెపోలియన్ ఆశయములు, బుద్ధికుశలత, గంభీరత, దే— మానశ్రద్ధాసక్తులు చదువరులకు బోధపడగలవు.

"మధ్యదేశమంత్రియగు మార్‌షియర్ క్రిటేట్ గారికి, ఋణవిముక్తికొఱకు సేకరింపబడియుండుద్రవ్య ములోనుండి, 80లక్షలఫ్రాంకులను పారిసునగరమునకు, ఋణమివ్వవలసినదిగ చేసిన నాయుత్తర్వు మీకం —డును.ఆపనులు త్వరలో బూర్తిజేయుటకు,

మీరు శ్రద్ధవహించి యున్నారనియు, అవి, నగరము
వలన రాబడుయాదాయ మభివృద్ధిజేయగలవనియు,
తలచుచున్నాడను పణ్యవీథులయందును, పశుఛేద
నాస్థలములందును, తాళ్వారములు నిర్మించుటలుగూడ
వీటిలో జేరినవే. అవియును నగరాదాయమును కొంత
నమకూర్పగలవు. అట్లుచేయుటకు మీరు త్వరపడ
వలెను. విక్రయశాలల నిర్మించుటకు ద్రవ్యమిచ్చియుం
టిని. ఇంతవఱ కారంభించి యుండగానను. నీటిబుగ్గల
(Fountains) కివ్వబడియుండు ద్రవ్యమును దీసికొని
యుందువనితలచెదను. సర్వము త్వరలో పూర్తిజేయు
ము నగరాదాయాభివృద్ధికొఱకు జేయబడిన యీ
పనులు, నగరాలంకారములుగగూడ నుండవలెనని గమ
నింపుము. నేను కాలువలు త్రొవ్వింపవలసి యున్నది.
అనగా డైజన్ నుండి పారిసునకును, రైన్ నుండి సోని
కిని,(Rhine to Soni) రైన్ నుండి షెల్ట్ కును,త్రొవ్వ
వలసి యున్నది ఇవి సాధ్యమగు నంత పట్టుదలతో
గావలసియున్నది. రాష్ట్రాదాయములోఁ వీటికినివ్వబడు
ద్రవ్యమేగాక, వేఱువిధమునగూడ ద్రవ్యోత్పత్తిగావ
లసియున్నది ఇందునకై సెంట్ క్వెంటిన్ కాలువ నమ్మి,
ఆద్రవ్యమును బర్గండికాలువ కుపయోగింపదలచితిని.
లంగ్ డాక్ కాలువనుగూడ నమ్మివేసి, రైన్ సోని కాలు
వల కుపయోగించెదను. సెంట్ క్వెంటిన్ 80 లక్షల
ప్రాంకులకును, 'లాయింగ్' అంతే మొత్తమునకును,
లంగ్ డాక్ జాస్తిమొత్తమునకును వెల బోవచ్చును.
అపుడు యీమూడుకోట్లప్రాంకులతో, మూడు కాలువ
లు త్రొవ్వవచ్చును. X X X రాష్ట్రాదాయమువల్ల
మాత్రమే, మన మనుకొనినంత త్వరలో, నివి పూర్తి
కాజాలవు ప్రతిసంవత్సరము, మన మెంతెంతఖర్చు
జేయగలుగుదుమో చెల్పుము ఇతరపనులకు భంగము
గాకుండ, ఒకటిన్నర, లేక, రెండులక్షల ప్రాంకులు,

మనము ఖర్చుపెట్టవచ్చునని దోచుచున్నది. ఈ మూడుకాలవల క్రింద, మనకు ప్రస్తుతము దిగుమతుల మీద నెంత వచ్చుచున్నది, తెలియపఱుపవలెను. పూర్తి అయియుండుకాలువ లెంత మొత్తమునకు అమ్ముడు బోగలవో, దెలుపవలెను. మీ రిపోర్టులో, పుజ్జాయింపున యెంతఖర్చు గావలసియుండునో తెలుపుము. అదిజూచి మన మెంతఖర్చు పెట్టియున్నారమో జూచెదను. × × × ఈపనులన్నియు, జనోపయోగముకొరకును, నాతృప్తికొరకును, త్వరలో ముగియవలయును. ద్రవ్యము లేకపోలేదు. పను లాలస్యముగ జఱుగుచున్నవి. సంవత్సరములు గడచిపోవుచున్నవి. మనమీ ప్రపంచము వదలి పోవులోపల, మన శాశ్వత కార్యములు భూమిమీదనుండి తీఱవలయును. నేనొక మాసముపర్యంతము బైట వెళ్లుచున్నాడను. ౨౨-బరు తే 15 దికి అన్నిహంశములకును జవాబుతో సిద్ధముగ నుండవలసినది. దేశమునుండి భిక్షాటనము తఱిమివేయవలయును. డిసంబరు తే 15 దిలోపల 60 లేక నూఱు (100) భిక్షుకుల శరణాలయములు కట్టబడవలయును. స్థళములు నిర్దేశింపవలయును మూడునాలుగు నెలల కాలముపొడుగున నన్ను సలహా లడుగుటలో వృథా పుచ్చకుము. నీయొద్ద బుద్ధిశాలురగు యంత్రజ్ఞులు, లేఖర్లు మొదలగువా రుండియున్నారు. అందరి శక్తి సామర్థ్యములుపయోగించునట్లు జేయుము. పని వేళలో నిద్రబోకుము. × × × రానున్న చలికాలమందలి సాయంత్రులు దీర్ఘములు మీశాఖకు సంబంధించిన విషయములలో సిద్ధముగ నుంటివేని, ఆ సాయంత్రముల — యీమూడుమాసములు మనము జర్పించికొనగలుగుదుము."

యం.డారు(M Daru) అను ఆయనరాష్ట్రకార్యదర్శిగ(Secretary of State, ఁడెను. అతను ఎద్దువలె కష్టపడి పనిచేయువాడు. ఒకదినమం దర్ధరాత్రికాలమం దయనను బిలుపించి, తాను జెప్పుచుండు నొకయుత్తరువును వ్రాయమనెను. అట్లా న వ్రాయునపుడు, అలసటచే వ్రాయుచుండిన పేనా క్రిందపడిపోగా, యీ కాగి -మువిూదనే తలనుంచి నిద్రబోయెను. తిఱుగ తాను మేలుకొనునప్పటికి, చక్రవర్తి ఁనప్రక్కనగూర్చొని వ్రాయుచుండెను. చూచి దిగులుపడియుండగ, నెపోలియన్ వ్వుచు, "దీనిని నీవు జేయనందున యీపని నే జేయుచున్నాడను. బహుశః రాత్రి ంచిభోజనమై సాయంత్రము తమాషగ గడచినది గాబోలు! అయినను వారివారి త్యములుమాత్ర మలక్ష్యము జేయరాదు" అని యనెను. అందునకు "అయ్యా చాలరోజులుగ నిద్రలేక పనిజేయుచుంటిని. దానిఫలితము ఏలినవారు జూచితిరిగదా - చింతించుచున్నాడను." అని చెప్పికొనెను. అది విని "ఈసంగతి నాకెం డునకు జెప్పవైతివి.నిన్ను జంపవలయునని నాకోరికెగాదు.' గుడ్ నైట్"(Goodnight) పంపించెను.

ఛేదనశాలలు పారిసునగరమధ్యమం దుండుటచే దుర్గంధములు వెదజల్లుచుండి —టిని పురబహిర్ద్వారములకు దూరమున నిర్మించునట్లు గావించెను. ఈకాలమందు ాణిగారగు జోసఫయిన్ పాలకతల్లి 'మార్టినీకో'.నగరమందు జనిపోయినది.ఆమె -నుండిన బానిసలనందరిని విడిపించున ట్లాజ్ఞాపించెను. తన సైన్యములవెంబడి, పాపండితులు, సర్వకళల నారితేరిన పండితులుగూడ, వచ్చున ట్లేర్పాటుజేసినది, పంచములో మొట్టమొదట నెపోలియన్. ఇంతేల, యీకాలమందు, నెపోలియన్ కు ుఁచినవక్త. సేనానాయకుడు, రాజ్యపాలనా దురంధరుడు, న్యాయవేత్త, లేఖరి, వఁ ఱెయొకరు ప్రపంచములోలేరని విదేశీయులే పొగడియుండిరి.



ముప్పదితొమ్మిదవ అధ్యాయము.

(39)

టులరిస్‌నందు సర్వసభాసమావేశము. నెపోలియన్ యుపన్యాసము. బాలికాపాఠశాల బరీక్షించుట.

1807 సం॥ ఆగస్టునెల తే 15 ది నెపోలియన్ యొక్క 38-వ జన్మదివసము ఆదినమందు టులరిన్‌నగరునకు, నగరమందలి మహామహులందరు రఱుదెంచి యుండగా పారిసుపురజనులు పరమానందవశులై నగరోద్యానమం దెల్లెడల నిండియుండిరి. దర్శనార్థమై, పలుమాఱు కేకలువేయుచుండిరి. అపుడపుడు సౌధోపరిభాగమున దెంచి దర్శన మొసగుచుండెను. రాణిగారు వెంటనంటి వచ్చుచుండెను. వారిదర్శ మగుటతోడనే, లక్షలకొలదిజనులు జయధ్వానములు గావించుచుండిరి.

ఆదినమందు, తన స్నేహితునొకనిని రెట్టబట్టి యీడ్చికొని సౌధముం మాఱువేషముతో నెపోలియన్, యీ జనసమూహములో దూరెను. యొకప చక్రవర్తికి జయమని యఱచుచుండెను. వానినెత్తికొని, యెందున కట్లు చ గొట్టెదవని బుజ్జగించి యడిగెను అందునకు "మా తల్లిదండ్రులు, చక్రవర్తి నాశంస్ దించుమని జెప్పిరి" అని యనెను వానితల్లిదండ్రు లగుపడిరి వారు, ఇంగ్లండు క కాలములో బాఱివచ్చి, యీ పారిసుపట్టణమందు నవుకరి సంపాదించుకొని, జీవనము జేయువారమని జెప్పిరి. మఱుపటిరోజున, చక్రవర్తిగారివద్దనుండి యొ బహుమాన మంపబడగా, నిన్నటిదినమందు సంభాషించినవారు చక్రవర్తి యని అప వారికి దెలిసినది.

ఆ మఱుదినమందు, తనశిబ్బందితో బయలువెడలి, రాజసభ, మహామహు శాసనసభ యీ మూటియొక్క సభ్యులు సమావేశమయి యుండుచోటికి కఱుదెం యిట్లు ప్రసంగించెను.

"మహాశయులారా, కడపటి మీసమావేశమున కీవల, నూతనయుద్ధములు, నూతనజయప్రాప్తి, నూతనస మాధానములును,యేర్పడి, యూరఖండ రాజపరిస్థితు

లనే మార్పు జేయగలిగినవి. దేశాంతరములలో, ఇంగ్లండు రాష్ట్రపలుకుబడి తలయెత్తకుండ నాశనమగుటకు సర్వరాష్ట్రములవారును కుతూహలురై గాచియున్న వారు నేజేసినదంతయు, నా కీర్తిప్రతిష్ఠలకంటె, నా దేశజనుల క్షేమలాభములనే మనస్సుననుంచికొని జేసినాడను. సముద్రవిషయమయి సంధిగావలయునని నా యభీష్టము. అది పూర్తియగుటకు ఎయ్యదియును నన్ను నిలుపజాలదు అయితే యీసముద్రవిషయమయి, ప్రాప్తమెటు పరిణమించినను, నాజనులయందు నా ప్రేమ, అట్లనే యుండగలదు వారును, నాయం దట్లే యుండగలరు. మీచక్రవర్తి 1500 మయిళ్లదూరములో నున్నపుడు, మీనడవడి నాయాధిక్యత నౌన్నత్యము నకుఁ దేగలిగినది. మీరు నాయందుజూపిన ప్రేమాగౌరవములు, నాకు సంతోషమును, గగుర్పాటును గలిగించినవి. మనరాచస్థానములను, తగినమార్పులతో నభివృద్ధి జేయదలచినాడను ప్రసిద్ధినొందినవారికిని, దేశసేవయందు ప్రఖ్యాతివడసినవారికిని పూర్వకాలమందలి రాజబిరుదులవలె గాక, మనచట్టములననుసరించి గౌరవించుటకు, విధుల నేర్పరచినాడను. నా మధ్యరాష్ట్రవిషయముల మంత్రి, రాష్ట్రమం దారంభించినట్టియు, పూర్తి అయినట్టియు, దేశోపయోగమయిన పనులను గురించి మీకు జెప్పగలడు. చేయవలసిన మహత్కార్యమింకొకటి గలదు. నా సామ్రాజ్యములోని అన్నిభాగములయందును, ఆఖరునకు పల్లెటూళ్లలోను రైతులకునభివృద్ధి గలుగునట్లును, భూములకు ధరలుగలిగియుండునట్లును, జేయదలచితిని. ఇందునకు పెద్దమనుష్యులారా! మీసహాయ మావశ్యకము మీమీఁద నాధారపడుటకును నాకు హక్కుగలదు.”

అని ప్రసంగించగనే జనులు కరతాళధ్వనులు జేసిరి. శాసనసభాధ్యక్షుఁడు జనుల --- సర్వజనామోదమును గంభీరముగ వెలిబుచ్చెను.

(Ecoven) ఎకోవెన్‌లో నేర్పఱచిన స్త్రీ పాఠశాలవిషయమయి, నెపోలియన్ అతిశ్రద్ధవహించి, యొకదినమున దానిం బరీక్షించుటకు వెళ్లినప్పటికి, బాలిక లందరు కుట్టుపని జేయుచుండిరి. ప్రతితరగతిని జూచునపుడు, యొకచోట నొక చిన్నది కుట్టుచుండెను ఆ చిన్నదానింజూచి "యొకచొక్కాయిని గుట్టుట కెన్ని సూదుల దారము గావలసియుండు"నని ప్రశ్నించెను అయ్యా! "ఆదారము చాలనిదుపుగ నుండెనేని యొకటేచాలునని వెంటనే జవాబు చెప్పెను" అందులకు సంతోషించి, ఆచిన్నదాని కొక బంగారుగొలుసును బహుమాన మిచ్చివెళ్లెను.

ఆవల కొంతకాలమునకు, ఫ్రెంచిరాజులు పునః సింహాసన మధిష్టించినపుడు, నెపోలియన్ దినములలో నుండునదంతయుఁ దీసివేయ వలసినదిగ నుత్తరువుఁ జేసిరి. బిడ్డల కివ్వబడియుండు బహుమానములుం గూడ లాగికొనిరి. ఈచిన్నది తనగొలుసును మాత్ర మివ్వకుండెను. అందున కామెను ఖయిదులో నుంచిరిగాని, అపుడును, చక్రవర్తిగా రిచ్చినది తనప్రాణాంతమువఱకు నివ్వజాలనని జెప్పెనట.

రష్యాలోనుండిన ఫ్రెంచిరాయబారి సెంట్ పీటర్సుబర్గు, (St Peters burg) నుండి అక్కడిపరిస్థితు లపుడపుడుఁ దెలియజేయుచుండెను. రష్యాచక్రవర్తి యొక స్త్రీవలలోబడి, కాలమంతయు నామెతో గడపుచున్నాడని వ్రాసియుండగ అతనికి, యితరరాచవిషయములగురించి నొకయుత్తరమును వ్రాయుచు, అందులో కడపట నిట్లు వ్రాసియుండెను.

> "చక్రవర్తిగపుట్టిన వారిగుణాగుణములు గమనించక, నే నలక్ష్యముగనుండరాదు. ఒకస్త్రీ మాత్రాలు, రష్యాచక్రవర్తి బుద్ధిని మరలింపగలిగె గదా? ప్రపంచములోని స్త్రీలందరుఁ గూడ, న న్నొక గంటకాలమైనను, తమవంకకు ద్రిప్పికొనజాలరు. అక్కడి ప్రతిసంగతినాకు వ్రాయుచుండుము ఒక్కని (Private life) రహస్యనడవడి అద్దమువంటిదై అందులో ననేకసంగతులు ప్రతిఫలింపగ మనము కనుగొనవచ్చును" అని వ్రాసియుండెను.

వర్టంబర్గు రాచకొమార్తెను నెపోలియన్ సోదరుడగు జిరోమి పెండ్లియాడె తమరాష్ట్రమగు వెస్టుఫేలియా (West phalia) కు బోవుసమయమందు అక్కడ ఎట్లు వర్తింపవలసినది మొదలగు నీతి సంగతులం బోధించి పంపివేసెను.

నలుబదియవ అధ్యాయము.

---

(40)

ఇంగ్లండు. సంధినిరాకరించుట ఇంగ్లీషువారు కోప్పన్ హేగన్‌ను నిర్మూలించుట. తురుష్కుల దుర్మార్గములు ఘోరము.

టిల్‌సిట్ (Tilsit) సంధికాలమందు రష్యాచక్రవర్తి జేయుమధ్యస్థమునకు ఇంగ్లండు అనుకూలింపనిచో ఫ్రాన్సు రష్యాచక్రవర్తు లిద్దరు, ఇంగ్లండుమీద కత్తిగట్టుటకును, టర్కీసుల్తాన్ నెపోలియన్ మధ్యస్థమున కొప్పనియెడల వీ రుభయులుం గలసి ఎర్కీమీద బోవుటకును, యొడంబడి యుండిరి. ఇంగ్లండుతో బోఅవలసిన ట్లేర్పడినచో, స్వీడన్ డెన్‌మార్కు పోర్చుగల్ ఆస్ట్రియాలసహాయముతో వారిసరకుల ఏదేశరేవుల రానివ్వకుండునట్లును రహస్యముగ నొడంబడియుండిరి.

రష్యామధ్యస్థముయొక్క పర్యవసానము నిరీక్షింపుచూ టర్కీకి నెపోలియన్ తన రాయబారి న్నంపియుండెను టర్కీ యీమధ్యస్థమున కొప్పికొని యుద్ధప్రసక్తి విరమించికొని యూరకుండెను

ఇపుడింగ్లండు తన పూర్వస్నేహితులు తనను విడనాడిరని దెలిసికొని టర్కీతో నైకమత్యమునకు జొచ్చి, రష్యా, టర్కీదేశ మాక్రమింపదలచినదని బోధించి, చీలదీసినది. ఇందుచే, తిఱుగ యుద్ధ ముపక్రమించుటవలన నెపోలియన్ మధ్యస్థము విఫలమగున ట్లేర్పడినది. రష్యాచక్రవర్తి ఇంగ్లండుతో జేసిన మధ్యస్థమును యిట్లనే విఫలమయినది.

ప్రథమమునుండియు, డెన్‌మార్కు తటస్థముగ నుండినను, ఫ్రాన్సు ప్రాబల్యమునకు భయపడి తనకుండు కొద్దిసైన్యమును తనదేశయెల్లల నుంచికొని, భయరహితముగ నుండుటచే తీరములలో కాపుంచినది గాదు

ఇంగ్లండుతో యుద్ధప్రాప్తి యగునేని, యూరపుఖండమందలి పలురాష్ట్రములు ఏదోనొకప్రక్క జేఅవలసివచ్చునని మాత్రము దెలియబరచియుండెను ఆకాలమప్పటికి ఇంగ్లండు, డెన్‌మార్కులు మైత్రిగలిగి యుండిరి. ఫ్రాన్సు, యీ డెన్‌మార్కును

తమపక్షమున జేర్చికొందురను భీతితో, డెన్‌మార్కు దేశపు యుద్ధనావలను దొంగతనముగ నింగ్లండు స్వాధీనపరచికొనినది ఇవి (Coppenhagen) కొప్పెన్ హేగన్ రక్షకస్థానమందు లంగరువేయబడి యుండినవి. డెన్‌మార్కునకుగల 5000 సైన్యములు మాత్రమే కోటలో నుండినవి.

రహస్యముగ నీదేశముపై, ఇంగ్లండు దండయాత్రఁజేయబూనినది 25 యుద్ధ నావలు, 50 ఫిరంగులు, 377 సామానుయోడలును బయలువెడలినవి. ముప్పదివేల సైన్యము నావలలో నుండెను డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్ [అప్పటికి (Sir Arthur Wellesley) సర్ ఆర్థర్ వెల్లస్లి] యాధిపత్యము క్రింద సముద్రముననుండియు మెట్టమీదనుండియు యాపట్టణమును ముట్టడిగావించి, కోటను, నావలను స్వాధీన పర్చవలసినదిగ ఇంగ్లండువారు రాయబారి నంపిరి. ఈరాయబారి జాక్‌సన్ అనువాడు ఈయనవెళ్లి ఫ్రెంచివారిచేతికి జిక్కకుండుటకై తీరమును, నావలను దీసికొనవలసి యావశ్యకత గలిగినదనియు వీటిని స్వాధీనపఱచుడనియుఁ గోరెను. అపాయాంతము సర్వము తిఱుగ స్వాధీనపర్చెదమనియుఁ జెప్పెను ఈ యగౌరవమునకు డెన్‌మార్కు ప్రభువు కోపావేశుఁడయ్యెనే గాని. ప్రయోజన మేమున్నది? బలవంతులకు స్వల్పులు లొంగవలసిన విధియని రాయబారి జెప్పెను త్వరలో మాట లంతమయినవి. యెవరిత్రోవన వారు లేచివెళ్లిరి. ఇంగ్లీషురాయబారి, శిబిరముం జేఱగనే సేనల కుత్తరువు లివ్వబడినవి.

జనాకీర్ణమగు నగరనాశనముకంటె, భయంకరమగునది వేఱొకటి గానరాదు గుండ్లు, రవలు దయాదాక్షిణ్యా మెఱుగవు. రోగి మంచమనిగాని పసిబిడ్డడి యుయ్యాలయనిగాని, గుండు వెనుక తిఱుగబోదుగదా? కొప్పన్ హేగన్ నగరమందు యొకలక్ష పురజను లుండిరి సెప్టంబరునెల తే 2 ది, అందరు రాత్రికాలమందు సుఖముగ నిద్రబోవుచుండగ, నీఘోర మారంభమయినది గుండ్లు, రవలు, వివిధము లగు గోళములను, యానగరముమీద గురిపెంచిరి ఆ ఫిరంగిధ్వానములకు, నగరమంతయు నుఱ్ఱూలూగినది. ఆరాత్రియంతయు, మఱునాడు మధ్యాహ్నమువఱకును, నగరనాశన మ చుండెను. పలుచోట్ల యిండ్లుగాలుచుండినవి. వందలకొలది గృహములు తునకలయి నేల గూలుచుండినవి స్త్రీలయొక్కయు శిశువులయొక్కయు శోణితప్రవాహము వీధులబ్రవహించి, వీధులు యెఱ్ఱగనుండినవి. మండెడు యిండ్లనుండివెడలు ధూమజాలములచే, నాకాశములో నల్లగ గూడుగట్టుచుండినది ఇంతయు జరిగినతర్వా యాఘోర మాపుదల జేసిరి. ఈదుర్మార్గమునకు భయపడి శరణుజొచ్చెద

యొంచిరి. ఆ పురరక్షకుడు జనరల్ పేమాన్ (General Peymann) యీఘోర ముచే కడుపుమండి, కోపావేశుడైయుండెను. పురః సాయంత్రమగుటతోడనే, ఘోర మారంభించిరి. యారాత్రియు, మరునా డహోరాత్రములును యీ దుర్మార్గమును నిలుపరైరి. రెండువేల పురజనులు మృతులైరి. దివ్యభవనము లెన్నియో నేలగూలినవి. ప్రతిచోటను పీనుగుపెంటలుగ నుండినవి. గోళము లిండ్లమీదబడి,యిండ్లు గూలుటచే, అందులోని జనులెందరో నొక్కుమ్మడిగ జనిపోవుచుండిరి. ఇండ్లలో గాయపడి తప్పించుకొని బయటవచ్చి, యింతలో దహనజ్వాలలు చుట్టుకొనగనే తప్పించుకొనలేక జనిపోవుచుండిరి. కుమారుని దేహము చీలికలగుచుండగ! జూచి తల్లి యేడ్చుచుండెను. తండ్రి కౌగిలిలోవున్న కుమార్తె ఎగిరిపడి తునకలగుచుండెను. ఆకాలమందు ఫిరంగి ధ్వానములు గోళములు ప్రేలుటలు ఇండ్లు కూలునప్పటిధ్వని అగ్నికాహుతియగు చుండిన గృహములు యీపిరి ద్రిప్పికోజాలని ధూమజాలములు పిల్లవాండ్ర యొక్కయు స్త్రీలయొక్కయు రోదనధ్వనులు నెత్తురుమడుగులు తెగిపోయి పడి యుండెడిదేహఖండములు యివి అన్నియు నెప్పుడు కనివినని మహాభయంకర ప్రళయ ముగ నుండినవి. ఈఘోరమును జూడజాలక జనరల్ పేమాన్ గత్యంతరము లేక రష్యాధీనమున కొప్పికొనెను.

అంతట సైన్యములు నగరములో దూకిరి. ప్రతియిల్లును నాశనమయి యుండెను. నగరములో నెనిమిదవపాలు బూడిదెయయి యుండినది. కాలుచుండిన మంటలఁ జల్లార్చిరి. సర్వముఁ దోచికొనిరి. అపుడు దోచికొనిపోయినధన మొకకోటిరూపాయ లుండునట. ఇట్లు నాశనపూర్తిగావించి ఇంగ్లండు జేఱ నరిగిరి. నెపోలియన్ గోరియుండిన దేశప్రజాసౌఖ్యనెమ్మదులకు ఇంగ్లండువారిచ్చిన ప్రత్యుత్తర మీవిధముగ నుండినది.

డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్, ఇండియానుండి వచ్చినతరువాత, యూరపు ఖండమందలి ప్రథమ యుద్ధమిద్దియే పీ రింగ్లండు జేరినతరువాత యింత సులభముగను యింతనేర్పుగను జయించిన యీ మహానాశనమునకు పార్లమెంటువారు వందనములు గావించిరట! ఆ ఇంగ్లండుదేశమందే, లార్డుగ్రినవెల్లి 'అడ్డింగ్టన్' 'షెరిడాన్' మొదలగు మహామహులు యీ దుర్మార్గముచుగురించి యతి తీవ్రముగ ఖండించిరి.

ఇక సంధిమాటే తలపెట్టగూడదయ్యెను. ఇంగ్లండువా రొకప్రక్కను, నెపోలియన్ యొకవంకను తగు సన్నాహములలో నుండిరి.

డాన్యూబ్ నదిమీదనుండు మొల్దేవియా, వల్లాచియా, యను రాష్ట్రములను టర్కివద్దనుండి లాగికొనవలయునని రష్యాచక్రవర్తి సమయముగాచి యుండెను. టర్కికి యితరసహాయసంపత్తి లేకుండుటచే, యీదుండగము మాన్పజాలదయ్యెను. రష్యావిహిత

ముసు యాలోచించి నెపోలియన్ యిందునకు సమ్మతించి సమ్మతింపన ట్లుండసాగెను తత్క్షణమే, యీసందిగ్ధము నాలోచించి, యీరాష్ట్రములను రష్యా యాక్రమించుటకు, సహాయమొనర్చెదమని ఇంగ్లండు రష్యా కొకరాయబార మంపినది. ఆస్ట్రియాయను, యొకరాయబారినంపి రష్యాకు, అడ్డము రావద్దని జెప్పిపంపిరి తాము డెన్మా ర్కునకు గలిగించిన నష్టమునకు రష్యా జెప్పినప్రకారము పరిహారమిచ్చెదమని గూడా జెప్పిపంపిరిగాని రష్యా చక్రవర్తి యీ యింగ్లండు దుర్మార్గమును సహింపలేక యీరాయ బారమునకు సరి అయిన సమాధాన మివ్వనయ్యెను. అంతటితో నా రాయ రము లంతమయినవి.

రష్యా చక్రవర్తి ఫ్రెంచిరాయబారి యగు జనరల్ సావేరి యనువానిని పిలు పించి, టిల్‌సిట్ సంధి ననుసరించి సర్వదా నెపోలియన్‌కు సహాయమొనర్తునని చెప్పి నెపోలియన్ యొక్క గుణాతిశయములు పొగడియుంచుటేగాక ఫ్రెంచి ఆయుధా మునుండి కొన్ని ఆయుధముల విలువకు గొనుటకు సెలవివ్వమని గోరి వెంట్రుకల నేయబడిన కొన్ని వస్తువులను గూడ నెపోలియన్‌కు బహుమానముగ నంపెయుండె.

ఇప్పుడొక విషమస్థితి యేర్పడినది. రష్యా చక్రవర్తి యభీష్టపూర్తి యగునేని కాన్‌స్టాంటినోపిలు రాజధానిగ నొకసామ్రాజ్య మేర్పడగలదు. రష్యారాజ్యప్రాబ ల్యము యూరపునాశన హేతువుగ బరిణమింపగలదు. నార్తుపోలునుండి, కుడిచేత వాల్టిక సముద్రమును, ఎడమచేత డార్డనెల్సును బట్టికొనియుండెనేని ప్రపంచమంతయు రష్యాకు లొంగిపోవలసివచ్చునంతటిదుస్థితి ప్రాప్తింపగలదు అయితే రష్యాస్నేహమా అత్యావశ్య కముగనున్నది అయిననుయిట్లు రష్యా ప్రబలించుటకు నెపోలియన్ సమ్మతింపడయ్యెను. అంతట నెపోలియన్ కలెన్‌కోర్టు అనురాయబారిని, కొన్ని బహుమానములతో రష్యాకు బంపి టర్కీమీద యుద్ధప్రయత్నప్రస్తాపము లేకుండ స్నేహము గుదుర్చికొని రష్యని చక్రవర్తి కొకజాబును వ్రాసి యిచ్చిపంపెను.

డెన్‌మార్కు ఇంగ్లండుజరిగించిన దుండగములకై నెపోలియన్ రక్షణగోరి ఫ్రాన్సులో గలిసికొనెను ఆ దేశరక్షణకై నెపోలియన్ సేనల నంపియుండెను.

టిల్‌సిట్ సంధికాలమునుండి నెపోలియన్‌యందు రష్యా చక్రవర్తి అతిప్రేమా గౌరవములు గలిగియుండుటంబట్టి యాదేశమందలి ప్రభువులు రమపవపులు నేల గలసి జనపాలనాప్రభుత్వ మగునేమోయని శంకితులై యొకకోటీ గట్టియుండిరి. గనుక యాదేశమందు రెండుకక్ష్య లేర్పడియుండినవి.

రష్యా పరిస్థితు లీవిధముగ నున్నవనియును, రష్యాచక్రవర్తి ప్రకృతమందు మనపక్ష మవలంబించియున్నను, స్థితుల నాలోచించగ యంతగ నమ్మగూడకున్న దనియు,

మొల్ దేవియా, వల్లాచియా, రాష్ట్రములు తనకొచ్చినగాని వీలుపడదను పట్టుదలతో యున్నాడనియు కలెన్‌కోర్టు రష్యానుండి నెపోలియన్‌కు వర్తమాన మంపియుండెను. రష్యాస్నేహమా, యత్యావశ్యకము. రష్యా ప్రబలించుటనుగురించి భయపడవలసి యున్నది. నెపోలియన్ కేమిచేయుటకును దోచకుండెను.

ఇట్లుండగ నెపోలియన్ మిత్రుడగు 'సలీంసుల్తాన్' ను తురుష్కులు ఖయిదుచేసి చంపి, ఫ్రాంసుస్నేహితులను శిరచ్ఛేదన గావించుచుండిరి ఈ దుండగములను ఇంగ్లీషువారు జేరి బురికొల్పుచుండిరి. అక్కడ జరుగుచుండుసంగతులకు తమజవాబుదారి లేదనిరి.

వితర్కించి వితర్కించి, టర్కిరాష్ట్రములు రష్యా దీసికొనుటకు తనలో సమ్మతించెను. ఏలననగ, ప్రదమములో, వీటిని టర్కివారు ఆయుధాగ్నులతో సంపాదించిరి. ఇట్టి అక్రమ దుర్మార్గములమూలమున సంపాదింపబడినందున, వాటినుంచికొనుటకు టర్కి కర్తతలేదని తీర్మానించికొనెను "అయితే రష్యా రాష్ట్రప్రాబల్యము సహింపరాదు టర్కి యింతకంటె దుష్టురాలు. ఇదియునుగాక, ప్రకృతమందు టర్కి మనశత్రువులగు ఇంగ్లండుతో జేరి, మనమీద కత్తిగట్టుచున్నదిగనుక, టర్కికి రక్షణ నొసగజాలము. నా మధ్యస్థమును, పెడచెవినిబెట్టి రష్యామీద యుద్ధమాడ బ్రయత్నించినది టిల్‌సిట్‌సంధి ననుసరించి నేను రష్యాకు సహాయపడవలసి యున్నది," గనుక యిట్టి సంవర్భములలో రష్యాచక్రవర్తితో స్వయముగ మాట్లాడుటకు సమావేశము గావలసియున్నదని తనరాయబారికి వ్రాసిపంపెను.

ఆజ్ఞను రష్యాచక్రవర్తి జూచి యతిసంతోషపడి, యీపరిస్థితులు తాముభయయుంలుగలిసి తీర్మానించికోవలసినదే ననియు, వారెక్కడ గలియమనియెదరో అక్కడికివచ్చెదమనియు, పారిసునకుగూడ రావలయునని కోరికగద్దనియు, అయితే రాజాలకున్నదనియు, వెమార్ (Weimar) నగరముగాని యెర్‌ఫర్‌ట్ (Erfurt) గాని, యీరెంటిలో నొకటి బాగుండుననియుఁ జెప్పుమని, చెప్పిపంపెను.

రష్యామంత్రియు, ఫ్రాంసురాయబారియునుఁ గలిసి, నెపోలియన్ చిత్తగింపుకొరకు, రెండువిధానముల వ్రాసిపంపిరి.

(1) టర్కిలోని కొంతభాగమును బంచికొనుట డార్డనెల్సు బాస్‌పరస్‌ను ఆశియాలోని వారి భూభాగములుమాత్రము టర్కికి వదిలివేయుట, మాల్దెవియా, వల్లాచియా, లను బల్గేరియారాష్ట్రమును రష్యా కిచ్చునట్లును, ఆస్ట్రియావారు సర్వియా బోస్ని

యాలను దీసికొనునట్లును, గ్రీసును టర్కీలోనుండి దొలగించి, ఫ్రాంసు అధికారముక్రింద నుంచునట్లును యొకవిధానము.

(2) యూరపులోని టర్కీయావత్తును, ఆశియామైనరును పూర్తిగ తురుష్కులనుండి లాగికొనుట అనగా రష్యా, కాన్‌స్టాంటినోపిల్సును, బాస్‌పరస్ కిరుప్రక్కల నుండుదేశముల నాక్రమించునట్లును, గ్రీసు, అర్కిపిలగోద్వీపములను, డార్డనెల్సు, సైప్రస్ సిరియా, ఈజిప్టు వీటిని ఫ్రాంసు దీసికొనునట్లును. ఇది రెండవవిధానము.

ఈ రెండువిధానములక్రింద సంతకములుజేయక రాయబారిచేత నెపోలియ కడ కంపించిరి.



నలుబదియొకటవ అధ్యాయము.



(41)

ఇటలిగుండ ప్రయాణము. మిలన్‌లో నెపోలియన్ యుప
న్యాసము. స్పెయిన్ రాజు రాణి వ్యభిచారము.
స్పెయిన్‌రాజు కుటుంబసహితము పారిసునకు
వచ్చుట రాజ్యతీర్మానము.

1807 సం॥ నవంబరునెల తే 16 ది, నెపోలియన్ పారిసు నగరమువదలి, ఇటలి రాష్ట్రపర్యటనార్థమై బయలువెడలెను అంతకు ముందురాత్రి, తే 15 ది, యర్ధరాత్రము వఱకును టులరిస్ భవనమందు గొప్పసభ జరుగుచుండెను. సభనుండిలేచి వెళ్లునపుడు సమీపవర్తియగు నొకసేవకుని జూచి (Carriages at six for Italy) 'ఇటలీకి బండ్లు ఆరుగంటలకు' అని మాత్రము జెప్పుచు వెళ్లిపోవుచుండెను ప్రయాణమును గురించి తెలియుటకదే ప్రథమ వర్తమానము. జోసపయిన్‌నకుగూడ అంతకుముందు ప్రయాణముసంగతి దెలియకుండెను.

బయలుదేరి యొక పట్టణమునుండి మఱియొకపట్టణ మరుగుచుండెను. తే 21 ది, ఉదయమగుసరికి నెపోలియన్ బండిచక్రములు మిలన్ నగరవీధుల దబదబ బోవుచుండెను. ఆరోజు మధ్యాహ్నమప్పుడు యూజిని భార్యను సందర్శించి ఆసాయంత్ర మొక నాటకము జూడ నరిగెను. ఆ రాత్రికాలమందే శాసనసభ్యుల నాహ్వానించి యీ క్రిందివిధమున యుపన్యసించియుండెను.

"పెద్దమనుష్యులారా, మిమ్మున నాసింహాసనముచుట్టును జూచుటకు నాకు సంతోషము గలుగుచున్నయది. గతమూడువత్సరములుగ జనులలోగలిగియుండు యభివృద్ధినిజూచి సంతసించినాడను. మన పూర్వులు జేసియుండినపొరబాట్లు మాసిపోవుటకును, రానున్న మహోన్నతపదవి కర్హత గలిగి యుండుటకును యెంతయో జేయవలసియున్నది. ఆత్మ

స్తుతిపరాయణత్వమువలనను, వారివారి జన్మాభిమాన
ములవలనను, వారువారు నివసించు స్థలాభిమానముల
వలనను, మనపూర్వులలో శాఖోపశాఖలు యేర్పడి మన
హక్కులు క్రమేణ నశించుటకు కారణభూతములయి
నవి. పూర్వకాలమందలి మనపూర్వులు ఆయుధ
ధైర్యసాహసాదిసంపత్తిచే గడించి మనకొప్పగించి
యుండిన గౌరవమర్యాదలను బోగొట్టికొని యున్నా
రము. అట్లు బోగొట్టికొనియుండు కీర్తి సుగుణముల పును
బొందునట్లు జేయుటే, నా ప్రభుత్వోద్దేశ్యము ”
అని ప్రసంగించెను.—

ఆ నగరమందుండిన మిగత మూడురోజులు రాచవ్యవహారములలోను గడ. లెక్కలేని యుత్తరువుల సాదరు చేయుచుండెను. ఆల్ప్సు పర్వతములలో తాను వేయించియుండు బాటలలో, తగుసౌకర్యముల జేయుట కుత్తరువులిచ్చి, యితరులు నెలలకొలది జేయగలపనులన్నియు కొద్దిరోజులలో ముగించికొని, డిసెంబరు 10 గిని వినిస్కు ప్రయాణమయ్యెను

బ్రిషియా, విరోనా, పాడ్యుయా (Brescia, Verona, Padna) లగుండ ప్రయాణము గావించి మార్గమందు బవేరియారాజును రాణిగారిని దర్శించెను. వినిస్ పురజనులు, నెపోలియన్‌ను గౌరవించి యాహ్వానించిరి. ఈ దినములలోనే, వినిస్ వాణిజ్యయోగ్య మగుకాలువలు, డెబ్బదినాలుగు యుద్ధనావలు నిలుపగల రేవుకోశే వును యేర్పరచి, ఆనగరమునకు భూషణప్రాయమయి నుండినసుందరమైన మార్కును బాగుచేయించెను వైద్యశాలల నిర్మించెను ఈవిధముగ నెన్నియో యుత్తమపనులను గావించెను. ఎన్నియోసంవత్సరములు అస్త్రియా ప్రభుత్వములోనుండి బాధపడుచుండిన వీనిసును, కేవల యౌన్నత్యదశకు తేగలిగెను.

వీనిసువదలి, యిటలిలోని కోటలన్నియు జూచివచ్చి, ఫాంటెన్యుబ్లో చే, అక్కడినుండి మిలన్‌కు వచ్చిచేరెను అక్కడికి వచ్చువఱకు, అక్కడి వ్యాపార వర్తకము నశించియుండినది. వారిసరకు లమ్మబడకుండెను. లండన్‌లోనివర్తకులు దివాలా లగుచుండిరి. యంత్రకర్మాగారశాలలు మూయబడినవి. కూలివాండ్రకు పని లేదయ్యెను ఇదిఅంతయు బర్లిన్ డిక్రీ ఫలితము. ఇదిచూచి యింగ్లండువారు కొంచెపట్టు బట్టి సాధింపనెంచి, విదేశసరకులమీద నూటికి యిరువైయయిదువంతున పన్ను విధించిరి. ఏదేశపువారైనను ఫ్రాన్సునకు సరకులంపినచో పట్టికొనబడు ననిరి. ఈవా..

నెపోలియన్ విని మిలన్ నగరమందుండి మఱియొక డిక్రీని సాదరు జేసెను. దీనినే మిలన్ డిక్రీయని పిలిచెదరు ఇందువలన, భూమిమీఁద నెక్కడనయినను సరే, ఇంగ్లీషుసరకుల బట్టికొనవలసినదిగ డిక్రీ చేసెను.

మఱియు, కోపన్ హేగన్ నుండివచ్చిన ఇంగ్లండు సైన్యములు పోర్చుగలు మీఁదికి బంపబడినట్లును, జిబ్రాల్టరులో సైన్యములు గూడుచున్నట్లును, యిక్కడ యుండగనే తెలియవచ్చినది వెంటనే, స్పెయిన్ రాజునకు సహాయమంపి తాను పీడ్ మాంట్, ట్యూరిన్ నగరమార్గముల 1808 సం॥ జనవరి తే 1 ది, పారిసునకు వచ్చిచేరెను పోర్చుగలు చిన్నరాజ్యమగుటచే, ఇంగ్లండు రక్షణల మీఁద నాధారపడి యుండినది గనుక వారిసరకులు, యోడలు, ఇంగ్లీషువర్తకుల గిడ్డంగులు, యాదేశమం దుండినవి. గనుక అందరితోపాటు ఫ్రాంసుపక్షమున జేరి, యింగ్లీషువారిపడవల రానివ్వక, వారిసరకుల బట్టికొని, ఫ్రాంసునకు మిత్రుడుగ వర్తించుటో, లేక, వ్యతిరిక్తుడుగ చరించుటో, యేదో యొకమార్గము, స్పష్టముగ దెలుపవలసినదిగ వ్రాసెను ఈరాజు యీసంగతులు, యెప్పటికపుడే, ఇంగ్లీషు మంత్రివర్గమున కంపజేయుచుండెను. వారు జెప్పినట్లెల్ల కాలయాపనజవాబుల నివ్వబూనినందున, పోర్చుగలుమీఁద నెపోలియన్ సైన్య మంపించెను ఒక నెత్తురుబొట్టుగూడ క్రిందబడక పోర్చుగలు స్వాధీనమయినది. ఎట్లన్న రాజధానియగు లిజ్ బన్ (Lisbon) లోని సభవారు, కొంద రింగ్లండుసహాయముతో నెపోలియ న్నెదిరించుట యుక్తమనిరి. కొందఱది, మహోపద్రవ మనిరి గనుక, తమకుండు ద్రవ్యముం దీసికొని దక్షిణ ఆఫ్రికాలోని సమభూభాగమగు (Brazil) బ్రెజీలునకు బోవుటయుక్తమని సభవారు తీర్మానించిరి. ఇంతలో, నెపోలియన్ సైన్యములు, జూనట్ నాయకత్వముక్రింద, రెండురోజులలో పట్టణములో చొఱబడునని దెలిసినది గనుక 1807 నవంబరు తే 27 ది, ఆపోర్చుగలు రాచకుటుంబముసమర్తులు, కుమారులు, గొప్పవారు, ఆడవారు, స్త్రీలు, పసిబిడ్డలతో తమతమసొత్తులుగీసికొని నవుకర్లుసహా యెనిమిదివేలజనులు పడవల నెక్కి వెడలిపోయిరి. ఈపడవలు దాటిపోవుసమయ మప్పటికి, 'జూనట్' తన సైన్యములతో నగరము బ్రవేసించెను. మూడులక్షలజనులు యానగరమం దుండిరి. ఒక్కరైనను యెదిరింపకుండిరి. ఆరాజధాని, కలలో యెట్టిపడ్డట్లు ఫ్రెంచివారి స్వాధీనమయినది.

స్పెయిన్ రాజు, పూర్వపు ఫ్రెంచిరాజవంశస్థుడైనందున, సమయ మొదవినప్పుడు, నెపోలియన్ మీఁద పగ సాధింప నుద్యుక్తుడై యుండెనని, చదువరు లెఱిఁగియున్నారు. ఈరాజు నాలుగవ చార్లెసు (Charles IV) తిండిబోతుతనము, వృద్ధత్వము, మనో

వైకల్యము, అసమర్థత, వీరి నావహించియుండినవి. వీరిభార్య 'లూసియా, మేరియా' యనునామె మానావమానములు విడిచినదై యుండినది. ఆరాజునకు, యొకపోడు గాటి యందగాడగు యొకసైనికుడు 'గోడాయి' అనువాడు రక్షకభటుడుగ నుండెను. వీడును మానావమానము లెఱుగనివాడు. పాటకుడు. ఆరాణి వీనిని మోహించి, కట్టకడ కారాజ్యమును, రాజును, తనదేహమును, వానిస్వాధీనము జేసియుండెను. ఈరాజునకు మువ్వురుపుత్రు లుండిరి. ప్రథముడు ఫెర్డినాండు (Ferdinand) 25 సం॥ ప్రాయముగలిగి యుండెను వీడును తండ్రివలె పిచ్చివాడును, తల్లివలె వ్యభిచారియునై యుండెను. ఈపురుషుడు, సింహాసన మధిష్ఠింపదలచెను. జను లీయనే యందు ప్రేమగలిగి యుండిరి. రాజాంతఃపురమందలి దురాచారవ్యభిచారములకు జనులసహ్యపడి, యితరులెవ్వరు రాజ్యమునకొచ్చినను మేలేయని దలంచియుండిరి. ఈ నీచప్రముఖుడయిన 'గోడాయి'ని, అణగద్రొక్క దలంచియుండిరి. నగరులో, కుట్రలు ప్రతికుట్రలారంభమయినవి. స్పెయిన్, సర్వయూరపుఖండమునకుఁ దలవంపులుగ నుండినది. ఇట్లుండగ, కుమారుడగు ఫెర్డినాండు, తండ్రిని, తల్లిని, మంత్రిని విషముబెట్ట యత్నించినట్లు, 'గోడాయి'చే నేరము మోపబడి, వానిని ఖయిదున నుంచిరి. గోడాయియందుండు అసహ్యతచే, జనులు ఫెర్డినాండుపక్ష మవలంబించి, వేల గలదిజనులు గుంపులుగూడి, కత్తులుకటార్లం దీసికొని, గోడాయియుండిన నగరును ముట్టడివేసిరి రాజుగారిసైన్యము లా జనులనెదిరింప సమర్థతలేక యూరకుండిరి. ఈదురాత్మా స్తుడు దప్పించికొని, యొకనగరి కాపుపలరాణా (Garret)లో, సాలెపురుగుల గూళ్లుగల వొకమూలన, పైన పాతచాపలవేసికొని, గనుపడకుండ పడియుండెను. జనులు నగరంతయు శోధించిరి. వీ దగుపడ డాయెను ఈమ్మూకలు, వానినగరు ప్రవేశించి, తలుపులఁ బగులగొట్టి, అందులోని కుర్చీలు, సోఫాలు, పటములు సర్వము కిటికీలగుండ బాఱవేసిరి. వాటిని క్రిందనెత్తివేసి తునకలుగ బగులగొట్టిరి. ఆశబ్దమును గోడాయి వినుచుండెను. తనచావు సిద్ధమనుకొనెను గాని, ఆచింపిచాపలు వాని నాకాలమునకు రక్షించినవి. రాత్రి వచ్చినది. తెల్లవారినది. చింపిచాపలలో ఆకలిదప్పితో నల్లాడుచుండెనుగాని, బయట రాగూడకుండెను. 36 గంటలకాల మీవిధమున కదలమెదలక యుండి, మూడవనాటి యుదయమున, దాహమునకు తాళజాలక తిన్నగ బయటకు, మెట్లు దిగుచుండగ, నొకరుగనిపెట్టి యఱచుటతోడనే, గుంపులు తిఱుగ నగరిమీదఁబడి వానిం బట్టికొనిరి వీనిగుడ్డలు చినిగి, మట్టితోమాసి, జుట్టు విరియబోసికొని, గడగడ వణకుచుండగ వానిని వీధిలోనికి నెట్టికొని వచ్చిరి. అంతట వానికొంత్రాడు బిగించికట్టి,యాత్రాటిని, గుఱ్ఱపుగౌతులు తమజీనులకు దగిలించి, గుఱ్ఱములబఱు

గెత్తించుచు, యీదుర్మార్గుని యీ రాజమార్గముల, నేలమీద నొరిగించుచు నీడ్చికొనిపోయిరి. జనసమూహములు వానివెంబడి అఱచుచు చప్పట్లుగొట్టుచు వెంబడించి పోవుచుండిరి ఈగాయములతో, సగముచావగా, వానిని సమీపములోనుండిన యొకగదిలో వేసి, జనులకు జిక్కకుండ జేసిరి. అంతః, జనులు 'రాజనగరు' రాజనగరని కేకలు వేయుటతోడనే. రాజకుటుంబముండిన నగరుమీదికి దూకిరి ఫ్రెంచి కల్లోలమువలెనే యిక్కడను ప్రారంభమయినది రాజును రాణియు భయపడిరి శిరచ్ఛేదనాయంత్రము. తిమ్మాహ్వానించుచున్నదని దలచిరి జనులప్రాణ్ని శమింపజేయుటకై, తక్షణమే, గోడాయిని తగ్గెరు జేసితినని-యు. కుమారుని రాజుగ జేసి, తాను రాజ్యపాలన విరమించుకొన్నాననియు, ప్రకటించెను. ఇది లత్యాకాంతనము బల్గిన మోసమే గాని వేఱుగాదు.

తాను, కుమారునికి రాజ్యమిచ్చితినని నెపోలియన్‌కు వ్రాసికొని, ఆయనసఖ్య సహాయములమీద, లనజీవ మాధారపడియున్నదని విధేయముగ వ్రాసికొనెను.

లాగడ (Land graphenburg) లాండు గ్రఫన్‌బర్గు మీద నుండగ, యీ స్పెయిన్‌రాజువిషయమయి, నెపోలియన్‌కు వచ్చియుండిన యుత్తరమును, -ందులో నీతడు చేయబూనికొనియుండిన దుర్మార్గమును, చదువరు లెఱిగియున్నారు. గనుక, యిప్పుడు నెపోలియన్ యేమిచేయుటకును దోచక, త్రొక్కట పడసాగెను. తండ్రికుమారులలో నెవరికి సహాయపడినను, ప్రమాదహేతువుగ నుండినది ఏలననగ, ఉత్తరశత్రువులు పైకివచ్చినపుడు, యీస్పెయిన్ వెనుకనుండి పోటుపొడువ సమర్థముగ నుండెను. గనుక, తండ్రి కుమారులనిద్దరిని దొలగించి, తన యిష్టమొచ్చిన మఱియొకనిని, స్పెయిన్ సింహాసనమెక్కించుట క్షేమకరమని భావించెను అయితే, దీనిని వెలిబుచ్చక, ఫెర్డినాండుమీద రాబడిన విషప్రయోగనేరము విచారింపబడుననియు, అంతవఱకును, అట్టివారితో సఖ్యసంబంధము జేసికొనుట క్షేమములేదనియు వ్రాయించెను. ఈ ఫెర్డినాండునకు, తగుకన్యకను వెదకి వివాహమొనర్చి, యీవిధముగ, స్పెయిన్ ఫ్రాన్సునకు లోబడియుండునట్లు జేసికొనదలంచెను. తనతమ్మునికి, ప్రథమ భార్యసంతుయగు నొకచిన్నది యుండియుండెను! నెపోలియన్, త్వరపడి సంబంధ బాంధవ్యముల జేయువాడు గాదు. గనుక, యీ మెగునుముల గనిపెట్టుటకై పోస్టులో నీమెకు వచ్చుయుత్తరముల గనిపెట్టవలసినదని, పోస్టుఉద్యోగుల కుత్తర్వు జేసియుండెను. ఆమె తల్లిని, తమ్ములను, ఏదో కార్యసందర్భముల బిలిపించినట్లు లేవనెత్తి, యీచిన్నదానిని జూచెను. ఈమెయందు, స్పెయిన్ పట్టపురాణియగుటకు దగిన సుగుణసంపత్తిలేదని గనుగొని, వారిని బంపివేసెను. గనుక, ప్రస్తుత సమయమందు

ములబట్టి స్పెయిన్ రాజ్యా మంతరింపజేయుటకన్న, వేఱుమార్గ మగుపడదాయెను. ఇట్లుచేయుట, అలౌక్యమనియు, యధర్మమనియుఁ దలంచుచుండెను. 'మూరట్' సేనానాయకత్వముక్రింద, కొంతసైన్య మదివరకే స్పెయిన్‌లో ప్రవేశించియుండెను. ఇపుడు మాడ్రిడ్ (Madrid) నగరమును, ఫ్రెంచిసైన్యము లాక్రమించికొనినవి ఆదేశప్రభుత్వము నెపోలియన్‌మీద నాధారపడి యుండినది. ఏమిజేయుటకును ఆయనకుఁ దోచకుండెను. అంతట, మాడ్రిడ్‌లోనుండిన 'మూరట్' న కొకయుత్తరమును వ్రాసి, అక్కడి స్థితిగతులం దెలియజేయుమని వ్రాయుచు, నీ క్రిందిసంగతులుఁగూడ వ్రాసియుండెను.

'ఫెర్డినాండు ఫ్రాన్సునకు విరోధి. ఆకారణముననే యతడు రాజగుటకు ప్రయత్నించుటలు వీనిని సింహాసన మెక్కించితిమేని, పూర్వపుకక్ష్యలే, పునః రాగలవు సంబంధముతో, సఖ్యము జేయుదమంటిమా, అదియును నామకార్థముగ నుండగలదు అయితే, ముందుమిగిలి మనమేమియుం జేయరాదు. గనుక సైన్యములమాత్రము, ఎల్లల జాగరూకతతో నుంచుము. పరిస్థితు లెట్లు దారిజూపునో యట్లు నడువవలసియుండును. మీరు తొందరపడి 'మాడ్రిడు' నాక్రమించుట, నాకంత రుచించినది గాదు. 15 మయిళ్లదూరములో సైన్యముల నుంచియుండుము ఏమి చేయవలసినందులకును, నా యాఖరుతీర్మానమును వెనుకనుండి తెలిపెదను రాజును, రాణిని, గోడాయిని, గౌరవముగ జూడుము. నే నెవరిపక్షము జేఱునదియు, జనులకు దెలియరాకుండునట్లు వర్తింపుము. స్పెయిన్ దేశాభివృద్ధే, నెపోలియన్ ఆశయమని నచ్చజెప్పుము ఫ్రాన్సుదేశ మిపుడెట్టి భాగ్యసుఖసంపదల ననుభవించుచున్నదో జూడుడని, జనులకును, యధికార్లకును నొక్కి జూపజెప్పుము ఇత్యాదివిధముగ నీసంభాషణ లుండవలెను. త్వరపడి యేదియును జేయరాదు. మన సైన్యములు, నగరమం దేమాత్రమును, యల్లరుల జేయగూడదు. ఆదేశసైన్యములఁ గౌరవముగ జూడ

వలయును. ఆసైన్యములకు చాలదూరములో విడి యుంచుము. ఏ ప్రమాదము చేలసేని, యుద్ధము రానే రా. దాని సార్వజాలము. జాగ్రత్త”

అని వ్రాసియుండెను.

ఇట్లు వ్రాసిన నాలుగవరోజున నెపోలియన్ బయలుదేరి, [illegible] పిరనిస్ కొండల పాదభాగమందలి ‘బాయన్ని’ గ్రామమందు మకాము జేసి మరునటిరోజు స్పెయిన్ రాచకొమారుడగు ఫెర్డినాండున కీవిధమున వ్రాసియుండెను.

“ప్రస్తుతపరిస్థితులలో, నేను నిష్కాపట్యము గను, సత్యముగను, మీతో మాట్లాడ నెంచవలసి యును. రాజులుగనుండువారు, తన ప్రజలకు నెత్తురు గార్పింపజేయుట, కలవాటుపడుచుట, ప్రమాదకరము. మీ తల్లిదండ్రుల జోక్యములేక, గోడాయి మీద నెట్లు చర్యబుచ్చుకొన వీలగును? సింహాసనాధ్యక్షత మీతల్లి ద్వారా మీకు లభించినది. ఈ విచారణలో మీతల్లి పరాభవము బయటవచ్చెనేని, మీహక్కునకు విఘాతంగ కరము. ‘గోడాయి’ వ్యభిచారము రుజువగునేని మీ హక్కు నాశనమగును. మీతండ్రిగారి సింహాసనవిసర్జన మనఃపూర్వకమయిన దగునేని, నే దానినంగీకరించి మిమ్మున స్పెయిన్ రాజునుగ జేయుదును.”

అని వ్రాసెను.

ఇంతవిపులముగ నెపోలియన్ వ్రాసియున్నను, రాజతల్లి వ్యభిచారిణియయి, విచారణగావించి గోడాయిని శిక్షించుడనియు గోరియుండెను. కట్టకడకు, కుమారుని సముఖముననే, ఆయన రాజుగారికి బుట్టియుండలేదని, అనేకుల సమక్షమునందు తల్లి నిర్భయముగ జెప్పినది.

అంతట, ఫెర్డినాండు రాచకొమారుడు తక్షణమే బయలుదేరి కొందరు స్నేహితులతోగూడ, నెపోలియన్ దర్శనార్థమై వెళ్లెను. ఇది విని, రాజును, రాణియు, తమ యిద్దరికుమారులను వెంటదీసికొని వారును నెపోలియన్‌ను దర్శింప బోయిరి. ఈ యుభయులను అతిసన్మానగౌరవములతో నాహ్వానించి గొప్పవిందులు జేయించెను.

(Charles IV) చార్లెసుప్రభువు నెపోలియన్‌ను దర్శించి మాట్లాడె.. తాను దుర్మార్గుడగు కుమారునికి రాజ్య మొప్పగించుటకన్న, నెపోలియన్ కొప్పగిందలచియున్నానని జెప్పెను గనుక నెపోలియన్ ఎవరి నేర్పాటుజేసిన వారికొప్పగించెదనని స్పష్టముగ జెప్పికొనెను. అంతట నెపోలియన్, ఫెర్డినాండుగారితో వచ్చిన యుపాధ్యాయుడును, మంత్రియునగు, యస్కాయిక్విజ్ (Escoiquiz) అనువానిం బిలుపించి యిట్లు జెప్పించెను.

"నాశగణుజొచ్చిన యాదురదృష్టుడగు రాజు గారి ప్రార్థన, వృథాపుచ్చలేక యున్నాడను. ఆరాజు, నిర్బంధముచే రాజ్యవిసర్జన గావించెనేగాని, వేఱుగాదు. నా సేనలప్పుడు స్పెయిన్‌లో నుండినవి ఇందునకు నే గారణభూతుడనని జను లనుకొనగలరు. అటువంటి నిందె నా కాపాదింపకుండ, గాపాడికొనవలసిన విధి యేర్పడినది మఱియును, ప్రస్తుత మాదేశయావశ్యతను బట్టి, ఫ్రెంచిరాజవంశస్థు లాదేశమును వదలిపోవలసినది యావశ్యకముగ నేర్పడినది. మీ దేశప్రజలును, అదే గోరుచున్నవారు. ప్రస్తుతస్థితులలో తనపుత్రులు, రాజ్యముజేయ నసమర్థులుగ నుండుటచే, యారాజ్యమును నాకు దత్తముజేయుటకు సిద్ధపడియున్నవాడు. నాకు ఫెర్డినాండుగారియందు గౌరవ మున్నయది ఆయనకు, యింపుమూలమున గలుగగలనష్టమునకు ప్రతిఫలమొసగ్చెదను. గనుక యారాజ్యమును తనకు గాని తనవారసులకుగాని లేకుండ, వదలుకొనుట యుక్తమని జెప్పుము ఇందునకు ప్రత్యామ్నాయముగ, యెట్రూరియారాష్ట్రమును, రాజబిరుదుతో నొసంగెదను ఇందున కాయన యొప్పడయ్యెనా, ఆయన, యొక్కయు ఆయన తమ్ములయొక్కయు ప్రస్తాపనలేకనే, రాజులో నొడంబడికె జేసికొందును అపుడు వీరికేమియు ప్రతిఫల మివ్వబడదు నేనుగోరిన ట్లాయన యొడంబడు నేని, స్పెయిన్‌కు స్వాతంత్రత, చట్టములు, మతము

నొసంగబడును. స్పెయిన్ దేశములో నొక్క గ్రామ
మయినను నా కక్కరలేదు ” అని చెప్పెను

రాజును, రాణియు, గోడాయియు సంతోషముతో యొకనగరును, వేటాడు చోట్లు, యిష్టమొచ్చినట్లు చరించుటకు గావలయునంతటి ద్రవ్యమును, నెపోలియన్ వద్ద దీసికొని, సుఖహీన మగు యీ స్పెయిన్ రాజ్యకిరీటమును, నెపోలియన్ కొప్ప జెప్పిరి. ఫెర్డినాండును, యాతనితమ్ములును, కొంతసేపు సమ్మతింపకుండిరి. ఒకదినమందు తల్లియు, తండ్రియు, కుమారుడును, యేకస్థలమందు సమావేశమయి తగువులాడు చుండిరి. నెపోలియన్ కొంతసేపుమాత్రము విని, బయటవెళ్లుచు, యీ సాయంత్రము లోపల, మీసింహాసనమునకు నీకుండుహక్కును, మీతండ్రివశపఱచి హక్కు విడదల గావింపవైతివేని. అల్లరికుమారుడవై తండ్రియగు రాజుప్రాణములఁ దీయ బ్రయత్నించితివను, రాజద్రోహ నెరముక్రింద పట్టుబఱచికొనబడి, విచారింపబడుదువని, తిన్నగ జెప్పుచు నా గదివిడచి వెళ్లిపోయెను.

ఫెర్డినాండు నేరస్థుడగుట సత్యము గనుక, న్యాయస్థుడగు నెపోలియన్ విచారణలో, తనకేమి ప్రాప్తించునో యని భయపడి, ఫ్రాంసుదేశమందలి, నవారి (Navary) యను గ్రామమం దొకరాజసౌధమును సం॥ 1-కి పదిలక్షలఫ్రాంకులు తనకును 4 లక్షలఫ్రాంకులు తమ్ముల కిద్దరికిని గీసికొనుచు నెమ్మదిగ నుండున ట్లొడంబడెను.

అంపట నీముగ్గురిని ఫ్రాంసున కంపి, వీరిని తగుమర్యాద గౌరవాడంబరముతో సాహ్వానింపుమని వ్రాయించి, మఱియొకయుత్తరములో, వీరిని జాగ్రతగ గనిపెట్టి, తగుబందోబస్తుతో కాపుదల దెలియరాకుండున ట్లుంచవలసినదనియు, ఫెర్డినాండును ఆటపాట లాదిగాగలవినోదముల వాని యిష్టమొచ్చినట్లు వర్తించుట కనువగు అన్ని సౌకర్యముల నేర్పఱుపవలసినదనియు, యిట్లు మే, జూన్, వఱకుంచినచో, అప్పటి పరిస్థితు లెట్లుండునో యట్లు చేసెదమనియు, తనమంత్రి యగు 'టెలిరాండు'గారికి వ్రాయించెను.

ఇట్లతిసులభముగ, స్పెయిన్ రాజ్యమును సంపాదించి, తనసోదరుడగు జోసఫు నారాజ్యపీఠ మెక్కించియుండెను.

నలుబదిరెండవ అధ్యాయము

(42)

లంగ్‌డాక్ కాలువ యంత్రజ్ఞుని బుద్ధికుశలత. ఆస్ట్రియా యుద్ధసన్నాహము. స్పెయిన్ పోర్చుగలు. దేశయల్లరులు

ఇంతయు సమగ్రముగ దీర్మానించుకొని, నెపోలియన్ పారిసు జేరవచ్చెను. ఒకరోజు తనసామ్రాజ్యములోని దక్షిణభాగమును జూడనరిగి, యాసమయమందు లంగ్‌డాక్ (Languedoc) కాలువ వంతెనమీద తా నాజ్ఞాపించిన మేరకు పని జరిగింపబడినదా, లేదా, యని తనఖీ జేయబోయెను. ఆపని కార్యకర్తుడగు యధికారి నక్కడికి వచ్చియుండవలసినదిగ నాజ్ఞాపించెను. ఆపని జరిగించియుండు యంత్రజ్ఞుడును (Engineer) అక్కడ వచ్చియుండెను. వారితో నీవిషయమగుసంభాషణల జేయుచు, ఆపని నెరవేర్చుటలో తటస్థమగుకష్టముల నెత్తిచెప్పి, అవు డెట్లు జేసితిరని యడిగెను. వీరిద్దరును, యా యోలుపొందెఱుగనివారైనందున, తమక్రిందనుండు మఱి యొకయుద్యోగి, యాపని జేయించెనని యొప్పికొనిరి. అంతట వానిని బిలిపించిరి. చక్రవర్తి యడిగినవాటికంతయు, నాతడు సమాధానముఁ జెప్పగలిగెను. నెపోలియన్ దానిని మెచ్చుకొని యి ట్లనెను.

> " నేనే స్వయముగ నీపని జూచుటకు వచ్చినందునకు, నాకు సంతోష మగుచున్నయది. లేనిచో, యీపని నెరవేర్చినది నీవని, నాకు తెలియకుండుటే గాక, నీబుద్ధికుశలత కర్హ మగుబహుమతి నీ కందకుండెడిది."

అని చెప్పి ఆయనను ప్రధానయంత్రజ్ఞునిగ నభివృద్ధి జేసి (Chief Engineer) పారిసునకు దీసికొనివెళ్లెను.

1808 సం॥ ఆగస్టునెలలో, నెపోలియన్ పారిసునకు వచ్చియుండెను. బహుకాల అంతశ్శత్రువగు ఆస్ట్రియా, అపజయములచే పరాభవమొంది, యీ జనపక్షపా

తియు, రాజశత్రువునయగు నెపోలియన్ మీద, పునః పైబడుటకు సమయము వేచియుండెను. స్పెయిన్ తిరుగబడనున్నదని దెలిసికొని, నెపోలియన్ బుద్ధి యావంక ప్రసరింపగలదని నమ్మి, నెపోలియన్ యందు కొంత యనూయాభావము గనుపరుపసాగెను. ఆస్ట్రియా, స్పెయిన్‌ను తార్కాణముగ గొని, పురాతనముగనుండు రాజుల కెల్లరకు నెపోలియన్ వలన గలుగబోవు దుర్గతి యిట్లుండుననిచెప్పి, అట్లే అయినచో ఆస్ట్రియా, కత్తి చేతిలో నుండగా ప్రాణములు విడుచునేగాని స్పెయిన్ వలె తెగతేఱకు లొంగిపోవునది గాదనిగూడ జెప్పసాగెను ఆస్ట్రియా తక్షణమే దేశమందంతట యుద్ధసన్నాహములు గావించుచుండెను. 14 వేల గుఱ్ఱములను 10 లక్షల తుపాకులను క్రయమునకు దీసియుండెను కొంత సైన్యముల ఫ్రాన్సుయెల్లల నుండబంచెను జాతీయోత్సాహము ముం బురికొల్పసాగెను ఫ్రెంచివా రగుపడిన యవమానింపసాగిరి.

నెపోలియన్, తిరుగ నొకయుద్ధము రానున్నదని భయపడెను. ఇందుచే, తన సామ్రాజ్యమందు, తా జేయదలచిన కార్యముల కెన్నటికో భాధకరముగ నుండెను. ఆస్ట్రియామంత్రియగు 'యం మెట్టర్‌నిక్' (M Matternich) గారిని, యనేకదేశ రాయబారుల సమక్షమం దడుగగ, యీ ప్రయత్నములు నెపోలియన్‌ను బెదిరించుటకు గాని, యుద్ధము జేయుటకుగాని గావనియు, కేవల తమదేశరక్షణకొరకేనని ఆయన జెప్పియుండిరి.

మఱునాడు, యీ ప్రయత్నముల మానవలసినదిగ, నాస్ట్రియారాజునకు వ్రాయించమని మంత్రుల కాజ్ఞాపించి, రైన్ నదీతీరమందలి రాజులు తగుజాగ్రతగ నుండవలసినదిగగూడ వ్రాయించెను

ఇంతలో స్పెయిన్ పరిస్థితులు చీకాకుగ నుండినవి దేశమందంతట కలహాగ్ని ప్రజ్వరిల్లినవి. స్పెయిన్ జాతికే గౌరవహాని గలిగిన ట్లెంచసాగిరి ఫ్రెంచివారిని వారి స్నేహితులను నరికివేయసాగిరి. ఫ్రెంచికల్లోల మప్పటిచక్కరే, యిక్కడ నారంభమయినవి. అయితే నక్కడ రాజపేరము నూడబెరుకుట, నిక్కడ యాజ్ఞితపరుప ప్రయత్నించుటేగని, కార్యక్రమమొక్కటే. ఇట్లిక్కడ జరుగుచున్నను, నెపోలియన్ రైన్ నదీతీరమందలి సైన్యభాగముల బిలువక, నూతనముగ సైన్యముల జేరినవారిని, స్పెయిన్‌నకు బంపియుండెను నూతనప్రభువగు జోసపు క్రింది యుద్యోగు లీనూతనసేనల నమ్మజాలకుండిరి.

స్పెయిన్ తీరమందలి సముద్రములోనుండిన ఇంగ్లీషువారు, వారిప్రభుత్వపు వారియుత్తరువునుగూడ బొందకనే, స్పెయిన్ అల్లరిమూకల గలసికొని, అల్లరి బురికొల్పసాగిరి. ఇంగ్లండు ప్రభుత్వమువా రన్ననో, యీకల్లోలముల కానందించుటేగాక,

తను కార్యోత్సాహములను స్పానియర్డులందరిని వదలి, యామూకల గలియమనిరి. వారికి దుస్తులనాయుధముల నిచ్చిపంపిరి. కాపలయు ద్రవ్యసహాయమును జేయుటే గాక, ముప్పదివేల సైన్యముల నంపిరి. వీరికి డ్యూక్ ఆవ్ వెల్లింగ్టన్ నాయకుడు

నెపోలియన్ సోదరుడగు జోసపు, యీస్థితులనుజూచి భయపడి, తాను సహాయముకుగానున్నానని యు, 50 వేల సైన్యములను, అయిదుకోట్ల ఫ్రాంకుల నంపవలసినదిగ వ్రాసికొని యుండెను ఆలస్యమగునేని, లక్షసైన్యమును 1250 లక్షల ఫ్రాంకులును, గావలసియుండునని వ్రాసికొనెను. ఇతనకు జవాబుగ ధైర్యము విడవాడవద్దనియు, మన సైన్యముల దూషింపవద్దనియు, కావలసిన ద్రవ్య మంపెదనను మొదలగుసంగతులతో వ్రాసియుండెను.

ఉత్తరమున ఆస్ట్రియా సన్నాహపడుచున్నపుడు, ఆదిశనుండి సేనలరక్షించుట యవజ్ఞతయని వలంచి రక్షింపడయ్యెను గనుక నూతనస్తుల పంపవలసివచ్చినది. ఇక్కడ దుర్వార్తలు దినదినాభివృద్ధి యగుచుండినవి స్పెయిన్ పోర్చుగలులిద్దరు గలిసికొనిరి. స్పెయిన్‌లో ఫ్రెంచిజనరలు డ్యూపంట్ (Dupont) క్రిందనుండిన ఇరువదివేల సైనికులను ముట్టడి గావించిరి. ఆహారములు లేవయ్యెను ఆఖరునకు ఫ్రెంచిసేనలు శరణుజొచ్చిరి ఇట్లగుట కిదే ప్రథమము ఈవర్తమానము విని, నెపోలియన్ పడిన పరితాపదుఃఖములు వ్రాయ నలవిగాదు.

జోసపుగారిస్థితి అపాయకరముగ నుండుటచే, మాడ్రిడువదలి, ఈబ్రో (Ebro) తీరమున తనబందోబస్తుతో నుండుట యుచితమని, జనరలుసావేరి సలహా యిచ్చెను. అయితే, అన్నగారి పట్టినడవడికి కోపగించుననగా, వారికి సాధ్యమగునది, అందరికిని సాధ్యముగాదు గనుక వెళ్లుమని చెప్పినే, మాడ్రిడువదలి (Ebro) ఈబ్రోతీరము జేరి, అన్నగారి కీక్రిందివిధమున వ్రాసికొనెను.

> "నాపక్ష మవలంబించు స్పానియార్డొకడయినను లేడు. నేనొక సేనానాయకుడుగ నుంటినేని, మీక్రింద యనుభవజ్ఞు లగుసైనికులతో, శత్రువులమీదబోయియుండుదును. ఈరాజపదవి సహింపగూడకున్నయది. కొందరి జనులతో, నాజనులనే నేను జంపుకొనవలసి యున్నది నేను రాజుగనుంట యిష్టములేనిజనులను నేబాధించుటకు నా కిష్టములేదు. ఓడిపోయి, రాజ్యము జేయుచుండుటయు, నా కసమ్మతము. మీక్రింద యనుభవశాలురగుసైన్యముల నంపితిరా, మాడ్రిడునకుబోయ్యి

స్పాని యర్డులపని బట్టెదను. లేదా, సెమ్మదియగు నే పిల్సునకు న న్నంపుడు, సుఖపడియెదను" అని వ్రాసి కొనెను.

ఇందునకు జవాబుగ (Be worthy of your brother) "నెపోలియన్ తమ్మునివలె వర్తింపుము" అను మొదలగుసంగతులలో జవాబు వ్రాసియుండెను.

వెంటనే యొకలక్షసైన్యమును రైన్ నదీతీరములనుండి బిలుపించి, వారు పిరనిస్ పర్వతముల దాటి, తనయుత్తరువులకును దాను వచ్చువరకును, గాచియుండవలసినదిగ నాజ్ఞాపించెను. వారాప్రకారము వచ్చి స్పెయిన్ యెల్లల గాచియుండిరి. నెపోలియన్ తనస్వంతఖర్చుల మట్టసముగ వెచ్చించునే గాని, రాజాడంబరములలోను ఫ్రాన్సు జౌన్నత్యభాగ్యసంపదలకును, లోటుపడియున్నట్లగుపడనివ్వక, తగిన యాడంబరములతో నుండవలసినదిగ, రష్యాలోని తనరాయబారికి వ్రాయుచుండువాడు.

నలుబదిమూడవ అధ్యాయము.

(43)

రష్యాచక్రవర్తి నెపోలియన్ను గలియుట యర్ఫర్త్ నందుసంధి జోసఫయిన్కు వ్రాసినయుత్తరము నెపోలియన్ పునర్వివాహప్రశంస లెక్కల బరీక్షించుట. ఇంగ్లండు ప్రభువునకు వ్రాసినయుత్తరము.

రష్యా ఫ్రాంసుచక్రవర్తు లిఱువురును, 1808 సం॥ సెప్టంబరు తే 27 దిన, యర్ఫర్త్ (Erfurth) నగరమందు సమావేశమగుటకు దీర్మానించికొని యుండిరి. యూరపుఖండరాజులందరు, నీసమావేశపర్యవసానము లెట్లు పరిణమించునదియు, కనుగొనునాశతో, నెదురు జూచుచుండిరి. ఈయసమాన సమావేశమును దిలకింప, దేశమందలిప్రభువులు, రాజులు, సభికులు, రాయబారు లనేకు లరుదెంచియుండిరి. ఫ్రాంసుచక్రవర్తి వీరినందరి నాహ్వానించెను.

మానవమాత్రుడగు నేరాజును వెడలి యెఱుగనంతటిపరిధవభటసమూహములతో, నెపోలియన్ పారిసునుండి ప్రయాణమయ్యెను అక్కడ జేఱగల యతిథుల యానందగౌరవసౌఖ్యములకు, లోటులేకుండ కావలయు నన్నిపరికరముల నొడ గూర్పించి యుండెను.

ఉదయము 10 గంటలకాల మప్పటికి, ఆగ్రామము జేరియుండెను. పురవీథు లప్పటికే వివిధదేశపురాజులు, రాచకుమారులు, రాయబారులు, మతగురువులు, సైనికోద్యోగులు, రాష్ట్రమంత్రులు లోనగువారితో గ్రిక్కిరిసియుండినవి. నెపోలియన్ యశ్వారూఢుడై, భటసమూహములును, సాక్సనిప్రభువును వెంటవచ్చుచుండగ, చక్రవర్తిని గలియ నెదురేగెను రష్యాచక్రవర్తి చాందినియాచ్ఛాదనలేని (Ppen carriage) యొకబండిలో వచ్చుచుండెను. రథదప్పన మగుటతోడనే, నెపోలియన్ తనగుఱ్ఱమును బఱుగెత్తించి యుభయులుం గలిసికొనిరి. వెంటనే వారు వారు తమవాహనముల దిగి ఆలింగన మొనర్చికొనిరి. రష్యాచక్రవర్తి, వారికొరకు తేబడిన యశ్వమునెక్కగ, యిద్దరుచక్రవర్తులును క్షేమలాభముల బ్రసంగించుచు,

యర్ఫర్త్ జేరిరి. వెంటనే, జేరియుండిన గొప్పవారిని సందర్శింపజేసి వారివిడిదికిం దీసికొని వెళ్లి దించివచ్చిరి ప్రతిదినము నెపోలియన్ తోగూడ విందారగింపవలసిన ట్లనుకొనిరి, పట్టణమంతయు దీపములతో నలంకరించిరి ఆరాత్రి, ఫ్రెంచినాటకులచే, శోకరసపూరితమగు (Trajedy) యొకనాటక మాడబడగ, యుభయులును దానిం జూచుటకు వెళ్లియుండిరి వీరిద్దరు వెంబడివెంబడి నాసీనులయిరి. ఆ కథాసందర్భమున (The friendship of a great man is a gift from the Gods) ఒక గొప్ప వానిస్నేహితము దేవదత్తము. అని యొకనాటకు డనుటతోడనే, రష్యాచక్రవర్తి లేచి, నెపోలియన్ హస్తమునుబట్టికొని తలవంచి నమస్కరించి, ఆ వాక్యయదార్థ మును నేను ప్రత్యహము స్మరించికొనుచున్నా ననియెను. అక్కడ నున్నజనులు, రాజులు, ప్రభువులు, జయజయధ్వానచప్పట్లఁ గొట్టిరి

రష్యాచక్రవర్తి టర్కిలోని కాన్స్టాంటినోపిలు నేవిధముగనైన హరింపవలెనను కోరికగలిగి యుండెను. ఇదివరకే ప్రాబల్యముగనుండు రష్యా, దానిం దీసికొనుటకు, నెపోలియన్ యెంతమాత్రమును సమ్మతింపకుండెను.

అయితే, రష్యాచక్రవర్తిని సంతోషపరుపవలయునన్న కోరికెగలదు. ఇరువది రోజు లీసమావేశము జరిగినది. ఆస్ట్రియాచక్రవర్తి నాహ్వానము జేయకుండిరి. అయినను, యిద్దరుచక్రవర్తుల సమావేశసమయమందు తన యభివందనము లర్పింపదలచితినని మిషజెప్పి ఆస్ట్రియాచక్రవర్తి యొకరాయబారి నంపియుండెను. వాస్తవములో నిక్కడ జరుగుసంగతుల గనిపెట్టుటకేగాని వేఱుగాదు. నెపోలియన్ యారాయబారి నాహ్వానించి గౌరవించి, మీరాజు మామీద యుద్ధసన్నాహముల గూర్చుచుండుటచే, ఆయనను బిలువనైతిమి. మాసఖ్యముఁ గోరెనేని, సఖ్యుడుగ నుండవలయునే గాని, సన్నాహ మేల? ఇంగ్లండుపక్షము బో దలచెనేని, అట్లే బోవచ్చునని మాత్రము మందలించెను ఆ సమావేశమప్పుడు వారిద్దరు చక్రవర్తులును వారిమంత్రులిద్దరుతప్ప యితరుల రానివ్వకుండిరి.

ఈసమయమందు, జర్మనిలోని భాగ్యభోగసంపన్నులందరు యీచిన్ననగరమున గ్రిక్కిరిసి యుండిరి. అందరికిని భోజనాదివసతులు నెపోలియన్ జేయించియుండెను. ఆటలు, పాటలు, నాటకములతో రాత్రింబగళ్లు యీజనులు ప్రొద్దు బుచ్చికొనుచుండగ, ప్రకృత రాజ్యాంగవిషయముల నాలోచించుటలో నెపోలియన్ గడపుచుండెను. అపుడా చిన్ననగరమునకు, ప్రష్యారాణిగారి చెల్లెలును అతిసౌందర్యవతియునగు 'టూర్' (Princess of Tour) రాచకన్యకయు, భాష, కళాపండితులును, రసవాదజ్ఞులు, గ్రంథకర్తలును, పండితోత్తములునగు వీలాండు, గెటి (Wieladn,

Goethe) గార్లను, స్విస్ చరిత్రాపండితులగు ముల్లర్ (Muller) గారును, యీమొదలగు నెందరో వచ్చియుండిరి. నెపోలియన్ యీపండితుల గౌరవించి సంభాషింపుచుండెను.

అలెగ్జాండరు, యాటపాటలయం దభిరుచి గలవాడు. ఒకనాటి సాయంకాలమపుడు ఆయన వెస్టుఫేలియా (West phalia) రాణిగారితో నాట్యమాడుచుండెను. వీ రిట్లుండగ, నప్పుడు నెపోలియన్ వర్టర్ గ్రంథకర్తయగు గెటి (Goethe) గారితో బ్రసంగించుచుండెను. ఆసాయంత్రము జోసఫయన్‌కు వ్రాసియుండినయుత్తరములో నిట్లు వ్రాసియున్నాడు

"వేమారులో నొకనాట్యమునకు పోతిమి అలెగ్జాండరుచక్రవర్తి నాట్యమాడినాడు. అయితే నేను ?
లేదు ! నలభయిసంవత్సరములు నలభయిసంవత్సరములు
I have attended a ball in Weimar The Emperor Alexander danced. But I; No!
Forty years are forty years.")

(బహుశాః, 39 సంవత్సరములు నాట్యాదుల వృథాకాలయాపనలతో కాలముపుచ్చక యెట్లుంటినో అట్లనే యీ నలుబదవసంవత్సరమందును వున్నాడనని వారి అర్థముగాబోలు)

ఈ (Erfwrth) యర్ఫర్త్ నగరమందు, అతిసౌందర్యవతియును సుశాగ్రబుద్ధియునగు నాటకురాలు, యీ రష్యాచక్రవర్తిమనసు నాకర్షించినది. ఆమె సహవాసములో నేమయిన యిబ్బందిగలుగునా యని నెపోలియన్‌ను అడిగెను. "లేదుగాని యీవిధముగ నిన్ను పారిసునగరజను లెఱుగునట్లు దటస్థించును. అని నెమ్మదిగ యనెను. నీవామెను సందర్శించునప్పటి వివరములతోగూడ రేపటిపత్రికలలో బహిరంగ మగును" అని చెప్పెను. వెంటనే రష్యాచక్రవర్తి తనయుద్దేశమును విరమించికొని యూరకుండెను.

జీనా యుద్ధరంగమగు మైదానమం దొకవిందు నేర్పాటుజేయించెను. రెండు సంవత్సరముల క్రిందట అక్టోబరు తే 19 ది, తాను పరుండియుండిన (Land Graphen burg) ల్యాండు గ్రాఫన్ బర్గు శిఖరముమీద నొక డేరావేయించి ఆమైదానమంతయు గట్టిమెక్కి తిరిగివచ్చెను. ఆభయంకరదినమం దీ చిన్ననగర మతికష్టనష్టములకు పాల్పడినందున, పరిహారముగ 3 లక్షలఫ్రాంకుల నా నగరవాసుల కిప్పించెను.

కడపట నీయిద్దరుచక్రవర్తులును, సంధివిషయములు దీర్మానించికొని సంధిపత్రమున సంతకములు బెట్టిరి. సంధిషరత్తులీక్రిందివిధముగ నుండెను. రష్యా ఫ్రాన్సుల మిత్రత్వము, పునః స్థిరపరచికొనబడినది. స్పెయిన్, నెపోలియన్ సోదరుడగు జోసపున కుండునట్లును, ఇంగ్లండు సంధిజేసికొనవలసినదిగ యుభయుల సంతకములతో వారికి వ్రాయుటయును, ఫిన్లాండు, మోల్డేవియా, వల్లాచియా, (Finland, Moldavia and Wallachia) రాష్ట్రముల రష్యా దీసికొనునట్లును, అయియుండెను, ఇంగ్లండురాజుగారికి బంపదలచిన యుత్తరము నెపోలియన్ హస్తాక్షరములతో వ్రాసి, యిద్దరుచక్రవర్తులు సంతకములు జేసిరి.

ఆస్ట్రియాచక్రవర్తి, యీసందర్భమున లా నాహ్వానింపబడనందునకు గోపించియుండెను. నెపోలియన్, వారి రాయబారిని పంపి, యొకజాబును వ్రాసియిచ్చెను. అందులో కుట్రలతో ప్రయోజన ముండదనియు, 15 సం॥ క్రిందటనే యుద్ధములు తీర్మానించియుండవలసినవనియు, పునః ప్రశంసార్హములనియు, అనుకూలురుగ వర్తించితిరేని తమసహాయము గలిగియుండునయనియు, ఆస్ట్రియాను ఛిన్నాభిన్నముగ జేయగలవీలుండియు జేయనైతిననియు, నిష్కాపట్యముగను సత్యముగను వర్తించుట ధర్మమనియు, మొదలగుసంగతులు వ్రాసి యీరాయబారి చేతికిచ్చి పంపెను

ఈసమయమందు, నెపోలియన్ జోసఫయిన్‌ను విడనాడి రష్యాచక్రవర్తి తోబుట్టువును వివాహమాడదలచియుండిన వదంతు లుద్భవమయినవి. నెపోలియన్ తాను నిస్సంతుగ గతించెనేని, ఫ్రాన్సు రాజ్యాధికారమునకై, పునః కలత లారంభమయి, ఫ్రాన్సు సకల కష్టనష్టములకు పాలయి, జననాశన మగునను భీతితో, యొక రాజకుటుంబములో సంబంధముగలిగి, యొక వారసు గలిగెనేని, యీరాజశత్రుత్వ మంతరించునని నెపోలియన్ దలచియుండెను. రష్యాచక్రవర్తి తోబుట్టువును నెపోలియన్‌కిచ్చి వివాహముగావించిన యుక్తమని, టెలిరాండనుమంత్రి రష్యాచక్రవర్తితో ప్రస్తాపించియుండెను. అందునకు తనకిష్టమేననియు అయితే, తన తల్లిగారియొక్కయు మఱికొందరియొక్కయు ఆటంకము లేమయిన గలుగునోయని సూచించెను ఈవిషయములు లిన్నతిన్నగ జోసఫయిన్ చెవుల బడియుండినవి

నెపోలియన్ సర్వజ్ఞుడని జెప్పదగును. సర్వశాస్త్రములు, ధర్మములు, గ్రంథములు, భాష, సముద్రయానము, యుద్ధకుశలత, గణితము, చరిత్రలు, రాజ్యాంగ విధానములు, పాలనాశక్తి, మేధాశక్తి, సుగుణసంపద యీమొదలగునవి యన్నియును, ఆయనయందు మూర్తీభవించి యుండినవి. ఆయన జ్ఞాపకశక్తి యద్భుతము. ఒకఒందుసమయమున, ప్రస్తాపవశమున, పాపలురాష్ట్రడిక్రి (Golden bull)

యొకరు 1409 సంవత్సరమున గాబడినదని యనగనే, కాదు, తప్పు. అది 1330 సంవత్సరములో నాల్గవచార్లెసుగారు ప్రకటించిరని చెప్పెను.

ఫ్రాంసురాష్ట్రమందలి నామకులగు ప్రతివానియొక్క రహస్యనడవడి ఆయనకు దెలియనిదే లేదు. వారివారిగుణములు, రహస్యనడవడి, యోగ్యతలు సర్వము తాను విచారించినదియు మంత్రులచే దెప్పించికొనియు, సర్వము వ్రాయించియుంచియుండెను దీనికి (Moral Statics of the Empire) 'రాష్ట్రజనుల యోగ్యతపట్టి' యని పేరు. దీనిని అనూకాలములలో దెలియవచ్చుసంగతుల ననుసరించి సవరింపజేయుచుండెను.

ఆయనకువచ్చెడి యుత్తరములనన్నిటిని స్వయముగ జదివికొని, సంగతులు జ్ఞాపక ముంచికొనుచాడు నిద్ర బహుస్వల్పము. యెంతబాహుళ్య మగులెఖ్ఖలయినను, అంకెల నొకసారి పైనుండి క్రిందికిజూచినచో, ఆమొత్తముల నిక నెన్నటికిని మఱచిపోవుట య్తెఱుగడు. తాను రాజ్యము జేసియుండునంతకాలమును, ఏఏసంవత్సమెంతెంతవరుంబడి, యేయేవిధముగ, రాష్ట్రమున కొచ్చియుండునది జ్ఞాపక ముంనట. లెక్కల బరీక్షించునప్పుడు పొరబాటు తక్షణమే కనుగొనుచుండెను ఒకనాడు యుద్ధఖర్చువిషయమయిన లెక్క బరీక్షించుట దటస్థించినది కొంతకాలముక్రింద నెప్పుడో యొక సైన్యభాగము, యొకప్రదేశమందుండగ నింతఖర్చు అని వ్రాయబడియుండెను వెంటనే "ఆనా డాసైన్యభాగ మక్కడలేదు అది తప్పు" అనెను. ఆయుద్ధమంత్రి, నెపోలియన్ ఆదినములలో నక్కడలేరని దెలిసికొని, లెఖ్ఖ యదార్థమని వాదించెను ఆఖరున నెపోలియన్ చెప్పినది నిజమయి, లెక్క మోసమని తేలినది. దానిని తయారుజేసియుండువానిని వెంటనే నిల్పుదల జేసియుండెను.

అక్టోబరు తే 14 ది యుదయకాలమందు చక్రవర్తులగు నెపోలియన్, అలెగ్జాండరులు గుఱ్ఱములనెక్కి యర్ఫర్ట్ వదలి ప్రయాణ మయిరి. సైన్యములు బారులు దీఱియుండినవి. ఇద్దరును కొన్నిమయిళ్లు బోయి, గుఱ్ఱముల దిగి, వాటిని గుఱ్ఱపురౌతులు బట్టికొనివచ్చుచుండగ, కొంతదూరము రహస్యసంభాషణ జేయుచు నడచి, యుంభయులు నాలింగనము గావించికొనిరి అంతట రష్యాచక్రవర్తి బండినెక్కగ, నెపోలియన్ గుఱ్ఱమెక్కి యిద్దరును చప్పట్లుగొట్టికొని విడిపోయి యెవరిత్రోవన వారు వెళ్లియుండిరి. నెపోలియన్ యర్ఫర్ట్ తిఱుగవచ్చెను. వీ రుభయులు మరల గలియరైరిగాని, కొద్దిదినములలోనే యుభయులసేనలు మాస్కోదహనజ్వాలలో నొకరితో నొకరు బోరాడవలసి వచ్చినది.

ఆనాడుమధ్యాహ్నమే బండినెక్కి పారిసునకు బ్రయాణము సాగించి, తే 18 ది యుదయమునకు సెంట్క్లవుడ్నగరుం జేఱియుండెను. లోగడ ఇంగ్లండ

రాజున కంపదలచిన యీ క్రిందిసందేశమును, రష్యా ఫ్రాంసుమంత్రు లిరువురుదీసికొని వారికి సమర్పించుటకై ఇంగ్లండునకు బ్రయాణమైరి.

"ప్రభో, యూరపుఖండమందలి ప్రకృత స్థితులు యర్ఫర్త్ నందు మమ్ముల సమావేశ మొనర్చినవి. సర్వదేశీయుల యభీష్టము ననుసరించి, తమతో సమాధానపడి, యూరపు కష్టముల నివారింప దగుమార్గముల వెదకికొనుటే, మా ప్రథమోద్దేశమయి యున్నది. దేశమును తల్లడింప గలిగినయుద్ధము అంతమయినది. దిఱుగ రాజాలదు. యూరపుఖండమం దనేకమార్పులు గలిగి, యనేకప్రభుత్వములు నాశనమయినవి. ఇందులకు, సముద్రవాణిజ్యము నిలిచిపోవుటచే గలిగిన యసూయాకష్టములే గారణములు. విశేషగొప్పమార్పు లింకను గలుగగలవు. అవియన్నియు ఇంగ్లండురాచరికమునకు ప్రతిభాధకముగ నుండును. కాబట్టి సమాధానమనునది సర్వదేశములకువలె మీకును సామాన్యావశ్యకము. ప్రజాప్రార్థనల చెవియొడ్డి వినుటకును, కోపము శమించుకొనుటకును, వివాదాంశముల హక్కు-భాధ్యతుల సరిజేసికొనుటకును, యూరపుక్షేమమును, ఈశ్వరాజ్ఞచే మాక్రిందనుండు దేశక్షేమమును ప్రజాక్షేమమును గాపాడుటకును, మే ముభయులుంగలిసి తమరిని బ్రార్థించుచున్నారము"

నెపోలియన్.

అలెగ్జాండరు.

ఈసందేశము నొకకాగితపుసంచిలో నుంచి (cover) ముఖ్యమంత్రియగు (canning) 'క్యానింగ్' గారిపేరిట పైవిలాసమును వ్రాసిపంపిరి. చక్రవర్తులిద్దరువ్రాసినట్లు పైనసే వ్రాయబడియుండెను దీనిం గిసికొని యీదేశమంత్రు లిరువురు నొక ఫ్రెంచియోడమీద బయలుదేరిరి గాని, తోవలో సంధిజండాగల పడవలగూడ రానివ్వగూడదని యింగ్లండు యుత్తరువు జేసియుండెను. ఫ్రెంచియోడయధికారి యెట్లనో దప్పించికొని, ఇంగ్లండు చేఱగలిగెను. వీరి నింగ్లండుదేశమున దిగనివ్వరైరి. కష్టముమీద రష్యా రాయబారినిమాత్రమే లండన్కు బోనిచ్చిరి ఫ్రెంచిరాయబారి

పడవలో నుండెను. ఆవల యెట్లనో ఫ్రెంచిరాయబారినిగూడ రప్పనిరి. ఉభయులను మర్యాదగ జూచిరేగాని, ఒక బ్రిటిష్‌యుద్యోగిని కాపుదల యుంచియుండిరి. 48 గంటలకాలము ఇంగ్లండుమంత్రివర్గము, యీసందేశము జేసినదనియు, దేశమందలి సర్వరాష్ట్రములును, ఇంగ్లండు మిత్రకోటియు, ఆఖరుకు స్పెయిన్ అల్లరిగాండ్రును గూడ జేసినగాని, సమాధానమునకు వలనుపడదని తప్పించుకొని తొలగద్రోసికొను జవాబొకటి వ్రాసిపంపుచు, అదుగున, ఇద్దరుచక్రవర్తులలో నొకరు ఇంగ్లండువారిచే నొప్పికొనబడి యుండనందున, ఇద్దరికి నిజవాబిచ్చిన ట్లన్వయింపగూడదని యొకషరా వ్రాసిరి.

ఇట్టి నిరాదరణతోగూడిన యగౌరవమునకు సహా నెపోలియన్ యోర్చికొని, ఎట్లయిన సంధి క్షేమకరమని భావించి, ప్రయత్నించెను గాని ప్రయోజనము లేదయ్యెను. స్పెయిన్ దుర్మార్గులుతప్ప మీమిత్రమండలినంతయు జేర్చికొనుట కాక్షేపణలేదని నెపోలియన్ వ్రాయించెను ఈమాఱు వ్రాసిన జవాబులో మీలోనొకరు యొకరాజును పదభ్రష్టత గావింపగ రెండవవారు దానిని హర్షించియుండుటం బట్టి, మీ యిద్దరితోడను సంధిపొసగదని ఖండితముగ వ్రాసిపంపెరి ఈవిధముగ, సంధి ప్రయత్నములు విఫలమయి, యూరపుయుద్ధాగ్ని మఱియొకమాఱు ప్రజ్వరిల్లినది. ఇంగ్లండు ద్రవ్యసహాయములు, యింకొకసారి ఆస్ట్రియాను బురికొల్ప సమర్థమయి చెలరేగిన యుద్ధతుపాను లీయూరపుఖండమును నిర్మూలము గావించినవి.)



నలుబదినాలుగవ అధ్యాయము.

(44)

నెపోలియన్ రాజసందేశము. స్పెయిన్ మీద దాడి. రాయబారి సందర్శించుట చీవాట్లతో బంపుట. విపరీత మగు వర్తమానములు.

స్పెయిన్ దేశమందలి యల్లరులు, ఆస్ట్రియాచక్రవర్తి కోపము, ఇంగ్లండునకు త్సాహజనకమయి, వారిని ప్రోత్సాహపఱుపసమర్థమయినవి. వారిచేత నయినంతచెఱును జేయదలచిరి. నెపోలియన్ తనచేత నయినంతమట్టుకు సంధికి బ్రయత్నించియు, ఫలమయినందున విధిలేక, మఱల కత్తిబట్టవలసిన ట్లేర్పడినది.

స్పానిషుదండయాత్రాపూర్వము, పారిసులోని శాసనసభనాహ్వానించి యీ క్రిందివిధమున జెప్పెను.

> “నే నీసంవత్సరమందు 3000 వేల మయిళ్లకు పైన నాసామ్రాజ్యమధ్యలో బ్రయాణము జేసియున్నాడను. శాఖోపశాఖలుగనుండిన యీ ఫ్రెంచికుటుంబములు, నే నైకమత్యులయి యుండుట జూచి సంతోషించితిని. ఫ్రాన్సు సుఖముగా నుండనిచో, నాకుసుఖముండదు. నాసైన్యములు, స్పెయిన్ లోనుండు ఇంగ్లీషువారిమీద దాడి బోవుచున్నయవి. ఇప్పటివఱకును, మనలరక్షించిన యాభగవంతుని కృపాకటాక్షమే, ఇంగ్లీషువారిని సముద్రమువదలి, మెట్టమీదవచ్చునట్లు జేసినది. సేనాధిపత్యము వహించి, అక్కడికి బోయి, స్పెయిన్ రాజును, పీఠమెక్కించి, మనపతాకలను లిస్‌బన్ (Lisbon) కోటమీద నెగిరింపవలసియున్నది. రష్యాచక్రవర్తియు, నేనును గలిసి, సమా

ధానపడినారము. ఆపత్సంపదల నొకరికొకరు సహాయ
కారులగునట్లు దీర్ఘానించికొన్నారము."

అని చెప్పి, సైన్యముల కుత్సాహపూరితములగు మాటల జెప్పి, అక్టోబరు తే 29 దిన బాయన్ని (Bayonne) కి బ్రయాణమై వెళ్లెను. మాడ్రిడు (Madrid) పారిసునకు 700 మయిళ్ల దూరము విశేషవర్షములు కురిసి, నెపోలియన్ బండిచక్రములు కుండలవఱకు దిగబడుచుండు నాత్రోవలలో బోవుచుండెను ఈప్రయాణ మాలస్యముగ నున్నందున, బండివదలి గుఱ్ఱముమీద బ్రయాణము సాగించి నవంబరు తే 3 ది పగలు రెండుగంటలకు, బాయన్ని గ్రామము జేఱియుండెను

గుఱ్ఱమును దిగి, సేనానాయకుని బిలిచి, పరిస్థితులం దెలిసికొని, జొఱబడి వచ్చుచున్న యాశత్రువుల, బ్రస్తుతమే యాటంకము లేక రానివ్వమనెను. సైన్యములకు గావలయు యాహారాదులు దెప్పించి యిప్పించెను. ఆపగలంతయు అన్ని యేర్పాట్లంగావించి, అస్తమానమగుటతోడనే, గుఱ్ఱమెక్కి కొండలలో 60 మయిళ్లు గుఱ్ఱముమీద బోయి, 'టోలాసా'యనుగ్రామము జేఱి, యిక్కడ తే 4 ది రాత్రియగు వరకుండి శత్రువుల నెదిరింపగావలసియుండు తగుయేర్పాట్ల గావించి, మఱునాడు 30 మయిళ్లలోనుండు విట్టోరియా జేఱియుండెను. ఈ స్పెయిన్ దేశమందు తానొక సైనికోద్యోగిగ నే యుండదలచెను.

'విట్టోరియా' జేఱుసరికి, రాత్రి ప్రొద్దుబోయినది. గుఱ్ఱమునుండి దూకి, డేరాల దూరి, పటముల దెప్పించి, ముందుబఱచికొని, తానేప్రదేశమం దెపుడు శత్రువుల దాకుటకును, నిశ్చయించెను. తగుయుత్తరువుల నంపియుండెను. తనపార్శ్వములందు గాచియుండుటకు కొంతసైన్యముండున ట్లేర్పరచి, నవంబరు తే 11 ది 50 వేలసైన్యము వెంటనిడికొని, శత్రుమధ్యమున జొఱబడెను. పోరు బలమయినది. శత్రువులు పలాయనులయిరి. పఱుగెత్తుకొలదిని వెంబడించి, వారు బాఱవేసియుండు మందుగుండు, ఫిరంగుల సేకరించుచు, యస్క్వినోగ్రామమువఱకును దఱిమియుండెను. మఱునాడు తిఱుగ యుద్ధమయినది. శత్రువు లోడిపోయి, ఆగ్రామమందలి కుసందులలో బఱుగెత్తుచుండగ వెంబడించి చీల్చి చెండాడిరి ఆయూరి వెంబడి 'టూర్బా'నది బాఱుచుండినది. దానినిదాటుట కొకచిన్నవంతెన గలదు. ఈదురదృష్ట లావంతెనమీా బోవుచుండగ, గాల్చి చంపిరి. అనేకు లానదిలో దూకిచచ్చిరి. శత్రునాశన మయినది. స్పానియర్డులు మఱియొకమాఱు దలపడిరిగాని, అపుడును యోడిపోయి, ఆయుధముల బాఱవేసి, పలుత్రోవల కొండలలోనికి బోయిరి.

స్పానియర్డు సేనలస్థితి యిట్లుండగ, ఇంగ్లీషు సేనానాయకుడు (Sir John Moore) సర్ జాన్ మూర్ యాధిపత్యము క్రింద సైన్యములు పీరిసహాయార్థమై పోర్చుగల్ యుత్తరదిశనుండి వచ్చుచుండెను. ముందు, స్పానియర్డుల నాశన మొనర్చి, ఆవల వారిమీద తిఱుగదలచెను గనుక విరామమెఱుగని యోచికతో, సైన్యములను, రాజధానియగు మాడ్రిడుమీదికే నడపించి, డిసంబరు తే 2 దిన ఆ పురగోడలయెదుట వచ్చి జేరెను. కోటలో 60 వేలసైన్య ముండిరి. ఆనగరమందు ఒకలక్ష 80 వేల జనులు గలరు. నగరనాశనమగునేని, యింతమంది నిరపరాధులు హతులగుదురని, యీఘోరమునకు మనసొప్పక, గుఱ్ఱముమీద నిశ్చేష్టితుడుగ గూర్చొని, యాలోచించి, గుఱ్ఱముమీద నగరమంతయు వెలుపల ప్రదక్షిణముగ జుట్టివచ్చెను. నెపోలియన్ యిట్లు బోవునపుడు, కోటలోనుండి కాల్చెడుగుండ్లు, గుఱ్ఱములకాళ్లమధ్య బడుచుండినవి. అట్లుబోయి, పురజనుల కపాయములేక శత్రువుల భయపరుపగల ప్రదేశ మొకటి గనిపెట్టి యక్కడ ఫిరంగుల నెక్కించెను. ఆరాత్రి సగము గడచినతరువాత, శరణుజొచ్చి కోట స్వాధీనపరుపవలసినదిగ సందేశ మంపెను. వారు దిరస్కరించిరి. వెంటనే ఫిరంగులు గాల్చబడెను ఇట్లుండగ, నగరవాసులు తిఱుగబడి, ఫ్రెంచివారన్న నఱికివేయసాగిరి. ఈ మతగురువులు, వీరిని వెంటఁదీసికొని, ప్రతిమూలను ఫ్రెంచివారిని హత్యగావించిరి ఇంతలో తూర్పు దెల్లవారినది. నగరనాశన మొనర్చెదనని నెపోలియన్ యుత్తరువు లిచ్చెను. నాశన మగుచుండినది అపుడైనను శరణుజొచ్చి సంధి జేయమనెను. పురజనులు సంధికై యల్లాడిరి. అంతట స్పెయిన్ సభవారు నెపోలియన్ శిబిరమునకు యిద్దరు రాయబారుల నంపిరి. అందులో నొకరు 'తామస్ డి మొర్లా' (Thomas de Moıla) యను అండలూశియాపాలకుడు (Andalusia). ఈత డిదివరలో బేలన్ (Beylon) సంధిషరత్తుల దిరస్కరించి, ఫ్రెంచిఖయిదీల నతిక్రూరముగ జూచియుండెను. నెపోలియన్, రాయబారులను కోపముగ వీక్షించగనే యాతడు వణక నారంభించి, జనులు శరణుజొచ్చునున్నారనియు, ఫ్రెంచిసేనల విరమింపజేసినగాని, జనులకోపాగ్ని శమింపజేయ సాధ్యముగా దున్నదను మొదలగు ప్రసంగము జేయగనే, వానికీవిధముగ జెప్పెను

"వృథాగ జనులపేరు బ్రస్తాపించెదవు. వారిని శాంతిబఱచుటకు నీచేత గానందులకు కారణము, మొదట నీవే వారిని బురికొల్పియుండియుండవలెను. మీమతగురువు లాదిగాగలవారిని జేర్చికొని, యీగంట మొదలు ఉదయ మాఱుగంటలుకొట్టులోపల నగర

మును స్వాధీనపరచకుంటివేని, యీమాడ్రిడ్, నగర మీభూమిమీద నుండబోదు. నాసైన్యములను, నగర నాశనకృత్యమునుండి మఱలింపంగూడదు మఱలింపను. నీచేతుల జిక్కిన ఫ్రెంచివారిని క్రూరముగ జంపి యుంటివిగదా! రష్యా రాయబారులతో నుండిన ఫ్రెంచిసేవకుల నిద్దరిని ఫ్రెంచివారుగ నున్నదోషము నకై, వీధులలో వేటాడినట్లు హత్య జేసినది మొన్న మొన్ననేగదా! బేలన్ (Beylon) యుద్ధరంగ మందు శరణుజొచ్చి, అవ్యక్తుడగు జనరల్, సంధిజేసి సైన్యముల నీచేతి కొప్పగింపగ, షరత్తులదప్పి ఆజన రల్ కు, "దొరగారు" తామువ్రాసినయుత్తర మెటువం టిది? నీవు 1795 సం॥ లో రోశిలన్ (Roussillon) నగరము బ్రవేశించి, స్త్రీల బలత్కారముగ గొంపో యి, మీసైనికులకు బంచిపెట్టిన తమరు నగరనాశన మునుగూర్చి మాట్లాడదగునా? ఇపుడు సంధిమాటలు మాట్లాడ నో రెట్లువచ్చెను? బేలన్ (Beylon) సంధి నేటగలిపిన నీవు యిపుడు సంధిమాట లెట్లు మాట్లాడ గలవు? స్నేహితుని రక్షణ గోరివచ్చినమాదిరి వచ్చి (Cadiz) కేడిజులోనుండిన నా నావికాదళమును నాశన మొనర్చితివిగదా? నాచేతజిక్కిన స్పానియ ర్డుల నే నట్లుజేయలేదు వారిని వెళ్లిపోనిచ్చితిని. ఇంగ్లీషువారునుగూడ యిట్టియక్రమమునకు వెఱతురు. దుర్మార్గములంజేసిన యపరాధులకు, అవి తిఱిగి, తమకే యెట్లు జుట్టికొనునో జూడుము. నమ్మకగౌరవముల దప్పిపోవుటకంటె తొమ్మిదివేలశత్రువులతో సైనయుద్ధ మాడెదనేగాని మాటతప్పువాడను గాను. మాడ్రిడునకు వెళ్లిపో! రేపుసాయంత్ర మాఱుగంటలవఱకుం గడు విచ్చితిని. తిఱుగ వచ్చి జనులుగినులు అనుమాటల జెప్పక, నగరముస్వాధీనము జేసికొనవచ్చుననుమాటే జెప్పుము సుమా! లేనట్టయిన, నిన్నును, నీసైన్యమును, నాకత్తి కాహుతియిచ్చెదను."

ఆతను తిఱుగవచ్చి స్వాధీనపరచికొనవచ్చునని జెప్పెను. ఫ్రెంచిసేనలు పట్టణము జొచ్చి స్వాధీనపఱచుకొనినవి. సర్వజనులకు నెపోలియన్ క్షమాపణ నొసగి, అభయమిచ్చి, యీవిధముగ నైదువారములలో స్పెయిన్ తిఱుగ స్వాధీనపఱచికొనెను.

పోర్చుగలునుండి వచ్చుచుండిన ఇంగ్లీషుసేనాని యిదివిని వెనుకకుదిరిగి వెళ్లిపోయెను. ఈసమయములో ఇద్దరు, ఫ్రెంచిసైనికు లొకయాడమనిషిపై, దుర్మార్గము జరిగించిరని బట్టికొనబడి నెపోలియన్ యెద్దకి గొనిరాబడిరి. విచారించియుద్ధ సభజేర్చి గాల్చివేయించెను.

ఫ్రెంచిప్రభువర్గమునకు జేరిన సెంట్ సైమన్ (The Marquis of St. Simon) స్పానిషు దుర్మార్గులం జేర్చికొని, యుద్ధమాడుచుండగ బట్టికొనబడి, మిలిటరి కమిషన్ విచారించి, మరణదండన విధించియుండిరి ఆయనకుమార్తె యగుచిన్నది నెపోలియన్ సముఖ మెట్లనో జేఱగలిగి, గుఱ్ఱముముందు నేలబడి యేడ్వసాగినది. గుఱ్ఱమును నిలిపియడిగెను. ఆచిన్నది తనదురదృష్ట దగుతండ్రి మరణదండనలో నున్నాడనియు, ప్రాణదానమివ్వమని యతిదీనత్వముతో బ్రార్థించినది. మనసుకరిగి, ఆయనశిక్ష నాపవలసినదిగ నుత్తరువుజేసి వెళ్లిపోయెను ఇంగ్లీషుసేనానియగు జనరల్ మూర్, తనసైన్యములతో స్పానియర్డుల గలియబోవుచున్నందున, నెపోలియన్ డిసంబరు తే 22 ది, 40 వేలసైన్యములం దీసికొని వెన్నంటెను స్పానియర్డులు పాఱిపోయిరి ఇంగ్లీషువారు, స్పానియర్డుల పిఱికితనమునకు దీనులై, వీరును వారిమార్గమే యవలంబించిరి. నెపోలియన్ వెంబడించి వారిని కొండలకు దఱిమియుండెను. ఆకొండలనెక్కి ఇంగ్లీషువారిని వెంబడించుటలో నెపోలియన్ బడినకష్టములు, మంచు, వానలు, సైన్యములకష్టములు, ఆల్ప్స్ పర్వతముల దాటునప్పటివిగ చదుపరులు తెలియగోరితిని

ఇట్లు బోవునపుడు, పారిసునుండి వచ్చినయుత్తరములను వారికి దెచ్చియిచ్చిరి. వాటిలో, నెపోలియన్ స్పెయిన్‌లోనుండుటయు రైన్ తీరమందలి లక్షసైన్యముల బిలిపించియుండుట నాధారముగ గొనియు, ధైర్యముగలిగి, ఇంగ్లీషువారిసహాయముతో, ఉత్తరముననుండి దాడి రానున్నదనియు, రష్యా ప్రాంసుమీద దండెత్తనున్నదనియు టర్కి యాగ్రహించి యున్నదనియు, రష్యా రాజమాతయు, దేశమందలి ప్రభువులును, నొకకోటీ గట్టియున్నారనియు, అలెగ్జాండరుమాత్రము స్నేహవైకల్యము గాకుండ వర్తించుచున్నాడనియు వ్రాయబడియుండెను ఇదిచూచి, పునఃరానున్న యుద్ధసంప్రాప్తికి జింతించి, తనశక్తిని రైన్ తీరములవైపునకు మరలింప నిశ్చయించికొని, స్పెయిన్‌లో దగువారిని నియమించి పారిసునకు బ్రయాణమయ్యెను.



నలుబదిఐదవ అధ్యాయము.



(45)

ఇంగ్లీషువారు యోడిపోవుట. సర్ జాన్ మూర్ పలాయనము. స్పెయిన్ భయంకరస్థితి పునః ఆస్ట్రియా ప్రబల సన్నాహము రష్యావారి విముఖత యుద్ధవార్తలు. ప్రయాణము.

నెపోలియన్ యాజ్ఞమేరకు మార్షల్ సౌట్ (Marshal Soult) గత అధ్యాయములోని 'మూర్' సేనలవెంబడించి కొండలలోనికి దఱుమునపుడు, వారివద్దనుండిన బంగారునాణెములు త్రోవలో కొల్లలుగ బడియుండినవి ఈ ఫ్రెంచిసైన్యములు వాటిని నేరికొనుచు దఱుముచుండిరి. మార్గమధ్యమందుండు 'కొరన్నా' గ్రామమునకు కొంతదూరములో నాలుగువేలపీపాయిల తుపాకిమందు జేర్చియుండిరి దీనిని శత్రుజేతుల బడకుండుటకై తగులపెట్టగ నది యొకయగ్నిపర్వతమువలె ధమీాలున ప్రేలి, కొన్నిమయిళ్లవఱకు భూమివణకించి పర్వతములలోనిరాళ్లు పునాదినుంచి లేచి, యెంతయోదూరమున బడునట్లు జేసినది ఇక్కడనే ఇంగ్లీషువారికిని, ఫ్రెంచివారికిని, యుద్ధమయి, దీనిలో 'సర్ జాన్ మూర్' ఫిరంగీ దెబ్బచే తునకలయి జనిపోయియుండెను ఇంగ్లీషువారిలో 6 వేలుజచ్చియు గాయపడియు హతులైరి. 3 వేల గుఱ్ఱములను వారే జంపివేసిరి. హతశేషులతో నెవ్వరికి దెలియకుండ పడవలెక్కి స్వస్థానమునకు వెళ్లియుండిరి. స్పెయిన్ అల్లకల్లోలముగ నుండినది ఫ్రెంచిశిబిరములలో తప్ప, అల్లరులు జరుగుచుండినవి. నెపోలియన్ (Valladolid) వల్ల 'విడోలిడు' నుండి బయలుదేరి మొందటి అయిదుగంటలు, గంటకు 17 మయిళ్లుచొప్పున 85 మయిళ్లు గుఱ్ఱముమీాద సవారియుండెను త్రోవలో నక్కడక్కడ అంచెగుఱ్ఱము లుండినవి. ఇట్లొచ్చి బాయన్నిగ్రామమందు గుఱ్ఱమువదలి బండినెక్కి రక్షకసైన్యమును రోన్ నదీతీరముల కంపి, జనవరి తే 22 ది రాత్రి పారిసునకు వచ్చిచేఱెను.

ప్రతిమూలనుండియు, ఆస్ట్రియన్ల ప్రబలసన్నాహములు దెలియవచ్చుచుండినవి, గనుక, రాగల యపాయావశ్యతల గూర్చి, సందేహామే లేదయ్యెను. ఇంగ్లాండు

యుద్ధనావలు, తీరములనింకను గాచియుండినవి. ఎన్నియోమాఱులు ఆస్ట్రియాను మన్నించియు ప్రయోజనము గానరా దయ్యెను అప్పటికిని, వారిమంత్రి పారిసులోనే యుండెను. తిఱుగ నాస్ట్రియాకు వ్రాయించుట యుక్తము గాకుండెను.

యుద్ధమిప్పుడు విధిలేక జేయవలసిన ట్లేర్పడినది. గనుక ఫ్రాంసులో తగుయేర్పాట్లు జేయనియమించి, బవేరియా, సాక్సని, వర్టంబర్గు, వెస్ట్ ఫేలియారాష్ట్రములు తగుజాగ్రతతో నుండవలసినదిగ వ్రాయించెను. ప్రష్యారాజును నమ్మలేక సంధి ననుసరించి, 42 వేలకుమించిన సైన్యముంచరాదని వ్రాయించెను. ఫ్రాంసు దేశమంతయు, రానున్న యుద్ధమునుగురించి సంకట పడసాగినది విశ్రామ మెరుగక, అహర్నిశలు, మంత్రులకు, సామంతులకు, యంత్రజ్ఞులకు, సేనానులకు, రాయబారులకు, వారివారి పనులనుగురించివ్రాయించుచు, సైన్యములను, మందుగుండుసామానులను సేకరించుటయందుండెను ఫిరంగిబండ్లు బోవునపుడు, త్రోవల సవరించుటకై 50 వేల గడ్డపారలు, పారచిప్పల సిద్ధపఱచెను యుద్ధఖర్చులకు గావలసిన 89 కోట్లఫ్రాంకుల సమకూర్చియుంచెను.

ఆస్ట్రియాచక్రవర్తి సమాధానమునకు రాదయ్యెను. రష్యాచక్రవర్తి, తల్లిగారి ప్రోద్బలముచే, తటస్థుడుగనుండు సూచన లగుపడుచుండెను ఇట్లుండగ, టర్కి, ఆస్ట్రియా ఇంగ్లండులతో జేఱికొనినది. ఈకారణములచే, రష్యా జయింపదలచియుండిన స్థళములు తనకు లభ్యపడుట సందేహముగ నేర్పడినందున, ఫ్రెంచివారిస్నేహము తనకు లాభకారిగాదని దలప నారంభించెను

రష్యాచక్రవర్తిని తనలో జేఱవలసినదిగ, నాస్ట్రియా, రాయబారుల నంపియుండెను. ఆరష్యాచక్రవర్తి యొకడుతప్ప, రాజ్యమందలి సర్వజనులు ఫ్రాంసునకు విముఖత్వము నవలంబించిరి. చక్రవర్తిమాత్రము ఆస్ట్రియాయుద్యమ మంగీకరింపనని యారాయబారికి జెప్పి, అక్కడనుండిన ఫ్రెంచిరాయబారితో, ఆస్టర్ లిడ్జిలో తోడుగయుద్ధమాడిన పూర్వస్నేహితునితో యుద్ధ మాడననియు, యెట్లయినను, ఆస్ట్రియాయుద్ధ మాపుకొనునట్లు బ్రయత్నించెదననియు జెప్పెను.

నెపోలియన్ లక్షకుమించిన సైన్యములను రాటిజన్ బర్గ్ సమీపమందుంచి, బవేరియా (Bavaria) రాష్ట్రమెల్లలనుండి తన టులరిస్ భవనమువఱకును తంతెమార్గ మేర్పఱచి, ప్రయాణము తటస్థించిన సిద్ధముగ నంచె గుఱ్ఱముల నేర్పరచి యుంచి, ఆస్ట్రియా ప్రతిదినచర్యయు కనుగొనుచు, పారిసు వదలవలసివచ్చుసమయ మాసన్నమగువఱకు, రాష్ట్రవిషయ మగుకార్యములఁ జూచికొనుచు, పారిసునందే గాచియుండెను.

ఆస్ట్రియా బవేరియాలమధ్య "ఇన్" అను నదిగలదు. ఈతీరమందు రెండులక్షలసైన్యముతో ఆస్ట్రియాచక్రవర్తి పాళెము దిగియుండెను. 1809 యేప్రెల్ తే 10 దిన ఆస్ట్రియాసేనలు నదిదాటి బవేరియా ప్రవేశించినవి. ఈనదికి 600మయిళ్ల దూరమందుండిన పారిసునకు ఆరాత్రి 10 గంటల కీవర్తమాన మందినది. మమ్ము తిఱుగ వియన్నాలో జూడగలుగుదురనిజెప్పి ఆ మధ్యరాత్రికాలమందే జోసఫయిన్‌తో గూడ పారిసునుండి బ్రయాణమై స్ట్రాస్‌బర్గు (Strasburg) త్రోవబట్టి బోవుచుండెను.

నలుబదియాఱవ అధ్యాయము

(46)

యక్మల్ యుద్ధము. రాటిస్‌బర్గ స్వాధీనపరచికొనుట. ఆస్ట్రియనులు పలాయనమగుట. నెపోలియన్ యుద్ధమందు గాయపడుట

ఆస్ట్రియా సైన్యములు బవేరియా ప్రవేశించిరన్న వర్తమానమందిన యొకగంట లోపల, నెపోలియన్ బండి గదలిపోవుచుండెను. జోసఫయిన్ గూడ వెళ్లియుండెను. మార్గమం దొకచిన్న యుద్యోగియింటిలో బసజేయుట దటస్థించినది. ఎక్కడ బస చేసినను ఆయింటివారి యోగక్షేమముల విచారించువాడు. ఆయుద్యోగి తనకొక కుమార్తె గలదనియు, అరణమిచ్చినగాని వివాహము గాకున్నదనియు, తనకాశక్తి లేదనియు, తనసంసారకష్టములం జెప్పికొనెను. తనసహజమగు యుదారముతో, గావలయునంత ద్రవ్యమిచ్చి వెళ్లియుండెను.

తనవెంట నొకభటుడైనను లేక, రాత్రి విశేషప్రొద్దు బోవునప్పటికి, డిల్లింజన్ (Dillengen) గ్రామము జేరియుండెను బవేరియారాజు తన రాజధానియగు (Munich) మ్యూనిక్ నుండి పాఱివచ్చి యీకుగ్రామమందుండిన తననగరులోదాగి యుండెను. చక్రవర్తి వచ్చుననువార్త తెలియక నిద్రించుచుండగ, తెలిసి, వచ్చి యొకగంటకాలము మాట్లాడుచుండెను అంతట తిఱుగ నెపోలియన్, గుఱ్ఱమెక్కి-అక్కడికి 40 మయిళ్లలో నుండు (Donauworth) 'డోనావర్తు'యను గ్రామము జేరి, యాకాలమపుడు సేనానుల సభగూర్చి, సైన్యముల స్థితిగతులం దెలిసికొనెను. సైన్యాధికార్ల తెలివిహీనతచే నక్కడక్కడనుంచిన సైన్యముల గుమిగూర్చి, యుద్ధ మారంభించెను యుద్ధము జరిగియుండిన మూడురోజులలో, షుమారు 20 వేల ఆస్ట్రియనులు హతమయిరి. ఇంతలో (Davoust) డేవవుస్ట్, సేనాని కొంతసైన్యములతో వచ్చి నెపోలియన్‌ను గలిసికొనెను వెంటనే సకలసైన్యముల బయలువెడలించి, (Eckmuhl) యక్మల్ మైదానమందు నిశ్చయముగ నిద్రబోవుచుండిన శత్రుసేనల దాకెను. యుద్ధమతితీవ్రముగ జరిగినది. (యుద్ధఘోరము లిదివరకే చదువరు లెఱిగియున్నందున వ్రాయక విరమించితిని. ఫ్రెంచివారు జయమందిరి. ఆస్ట్రియనులు పలాయనమయిరి.

యుద్ధము, నాలు గహోరాత్రములు విరామమనునది లేక జఱిగినది. ఈతరుణమందు నెపోలియన్ కొన్నిగంటలేమయిన నిద్రబోయియుండును. ఫ్రెంచివారు రాటిస్‌బన్ నగరమును స్వాధీనపఱచికొనిరి. ఈ యపజయమయినవెంటనే, ఆయాస్ట్రియాసేనలు డాన్యూబ్‌నదిం దాటి, అక్కడనుండిన తమసేనలగలియ బ్రయత్నించినవిగాని ఫ్రెంచి సేనలు బోనియ్యక వారి నడ్డగించెను.

ఈ రాటిస్‌బన్ యుద్ధమందే, యొకతుపాకిగుండు నెపోలియన్ ఎడమపాదము దాకి గాయపఱచినది. అయితే ఎముకదగలక పుండుమాత్రము జేసినది. ఇట్లు నెపోలియన్ గాయపడినవార్త విని పదియైదువేల ఫ్రెంచిసైనికులు, తమయపాయము నెంచక, నెపోలియన్ క్షేమమఱయుటకై బఱుగెత్తి వచ్చియుండిరి. ఇంతకు ముందే గాయమునకు కట్టుగట్టికొని, తిఱుగ గుఱ్ఱమునెక్కి సైన్యబారులవెంబడి బఱుగెత్తుచుండెను. గాని, త్రోవలో శోషపోయి పడిపోయెను. కొంతసేపటికి తిఱుగ స్మారకమొచ్చి, యశ్వమెక్కి సేనల నడపుచుండెను.



నలుబదిఏడవ అధ్యాయము

(47)

నెపోలియన్ శకటవర్ణన. నెపోలియన్ అవధానశక్తి. సిరియా సైనికుని గుర్తించుట వియన్నాకోటపాలకునికి వ్రాయబడిన యుత్తరము. వియన్నాదహనజ్వాలలు. రాజకుటుంబము నగరువిడచి పాఱిపోవుట శత్రుజ్ఞుని దుర్నడవడి. విచారణ శిక్ష.

వాటర్లూ (Waterloo) యుద్ధమందు దీసికొనబడిన నెపోలియన్ యొక్క శకటరాజము నేటికిని లండన్ వస్తుప్రదర్శనాలయమందుంచబడియున్నది ఆబండి యేర్పాట్లన్నియు ఆయన చక్రవర్తిత్వమునకు దగినట్లున్నయవి విస్తారాడంబరములేక, సామాన్యమయినదిగ నుండి, యందులో గావలయు సౌకర్యములన్నియు నమర్చబడి యున్నవి. ఆబండిలో నొకప్రక్కలాగినచో, వ్రాయుట కొకబల్లయేర్పడును. ఒకమూల కాగితములు మొదలగుపరికరము లుండుపెట్టె యొకటిగలదు బండిలో, వలయాకారముగ పుస్తకములుంచుటకును, పటములకును, వుత్తరములకును ప్రత్యేక ఆరలున్నయవి. రాత్రిగాని పగలుగాని జదివికొనుటకు వెలుతురిచ్చు దీపమొకటి వెనుకభాగమందమర్చబడి యున్నది. ఆనుదుకుర్చివలె పరుపులుంగలిగి మధ్యనొకయాసన మమర్చబడి యున్నది. బండి పోవుచుండగ, సేనానులు, మంత్రులు, రాయబారులు, సామంతులు బంపికొనియుండు యుత్తరముల జదివి కిటికీలగుండ జింపి బాఱవేయుచుండును. ఆసంగతులన్నియుమాత్రము జ్ఞాపకముంచికొనును. నెపోలియన్ బోవుమార్గమందంతట, కాగితముల తునకలు గానవచ్చుచుండును. భాషయందుగాని కళలయందుగాని, పారిసునగరమందు ప్రచురింపబడు ప్రతిపుస్తకమును, నెపోలియన్ తనకంపవలసినదిగ యుత్తర్వు జేసియుండెను. అట్లురాగనే చదివి, యది పనికిమాలినదిగ నుండెనా, బండిగవాక్షముల గుండ, రస్తాన బాఱవేయుచు బోవుచుండును. తాను ఏమండలముగుండ బ్రయాణము జేయుచుండునో యాజిల్లాపటము తనయెదుట బండిలో వ్రేలాడుచుండును.

తాను యెక్కడ మకాము జేయ దటస్థించినను, అక్కడ యొకరాజసభ కను వగుచిహ్నము లేర్పరుపబడియుండును. సౌకర్యమగు గదియొకటి ఆయనరాజసభజరుపు టకు, యేర్పడియుండును. సభామధ్యమందు యొకబల్లయు దానిమీద తనసైన్యములు నడచుచుండు దేశముల పటములుంచబడి, సైన్యము లెక్కడెక్కడయుండునది గనుప ర్చబడి యుండును. ఆపటములో, రహదారులు, నదులు వంతెనలు గుర్తులుంచబడి యుండును. శత్రుస్థానములు వారిశిబిరములు మొదలగునవి, ఎరుపు, నలుపు, నీలపురం గులుగల గుండుసూదులు గ్రుచ్చబడియుండును. ఇవియంతయు నెపోలియన్ యెపుడు ఏగంటకువచ్చినను సిద్ధపరచబడియుండున ట్లాజ్ఞాపించియుండుటచే, నట్లు సిద్ధపరుపబడి యుండును. తనగదిలోని నాలుగుమూలలయందు తనసెక్రటరీలు వ్రాయుటకుబల్ల లేర్ప ర్చబడి యుండును. వీరినలుగురిలో నొకనితో, సైన్యముల నడపించుమార్గములు మొద లగుసంగతులు తన సేనానులకును, యొకనితో రాష్ట్రాదాయవిషయములనుగురించి తన మంత్రికిని, యింకొకనితో విదేశములనుండు తనరాయబారులకును, మఱియొకనితో తన స్వంతసంగతులనుగురించియు, యీవిధముగ నలుగురికి నొకేమాఱు జెప్పి వ్రాయించు చుండును. ఈకాలమందు చేతులు వెనుకనుంచికొని యిటునటు పాదచ్ఛాయలు వేయుచు, తిరుగుచు జెప్పుచుండును. ఇట్లు జెప్పి, వెంబడే నొక పేనాదీసికొని, గొన్నిపంక్తులు తనబార్యకు వ్రాసి, తటాలునలేచి సదా ద్వారమందుంచబడియుండు బండినోగుఱ్ఱమునో యెక్కి వెళ్లిపోవుచుండును.

రాటిస్‌బన్ యుద్ధమయిన మఱుదినమందు, తనసేనల వీక్షించుటకు వెళ్లి జయ మొందిన యీసేనలకు బహుమానము లిచ్చియుండెను ఈరాటిస్‌బన్ నెపోలియన్ మిత్రుడగు బవేరియా రాజుగారిది. ఇట్లు బహుమానములిచ్చు యీకాలమందు, యొక సైనికుడు, "నన్ను గుర్తించితిరా" అని యడిగెను. నిన్నెట్లు గుర్తింపగలనని తిఱుగ నెపోలియన్ ప్రశ్నించెను. సిరియాఎడారిలో యొకనాటిరాత్రి, నారొట్టెచు మనము భయులము బంచికొనియున్నారముగదా యని యనగనే, జ్ఞాపకమువచ్చి తక్షణ మత నికి సం. 1-కి వెయ్యిఫ్రాంకులవేతనముతో నైట్‌పదవి కభివృద్ధి జేసెను. ఈయుద్ధములో తే 19 ది మొదలు తే 22 ది రాత్రివఱకును, గుఱ్ఱముమీదనో లేక యుత్తరములు వ్రాయించుచునో, దినమునకు 18 గంటలవంతున పాటుబడుచుండెను.

శత్రువులకును, నెపోలియన్‌కును మధ్య డాన్యూబ్‌నది గలదు. రాటిస్‌బన్ నగరము దక్షిణమున నున్నయది. ఇందుండి 'వియన్నా'కు 200 మయిళ్లదూరముగలదు. త్రోవలో శత్రువులు నదులుత్తరించి, వంతెనల నిర్మూలముగావించి ఆయాతీరముల రక్ష ణల నేర్పరచికొని, ఫ్రెంచివారి రాకనడ్డగింప సిద్ధపడియుండిరి. ఇఁక నిట్టిసంకటము

లతో 200 మయిళ్లలోనుండు వియన్నామీద బోవుటెట్లు? అట్లున్నను, శత్రువులు స్థిరంగులు గాల్చుచున్నను, పాడుబడినవంతెనల గట్టికొనుచు, సైన్యముల దీసికొని, నదులు దాటికొని బోవుచుండెను. త్రోవలో నొకనిమిషమయిన గాలహరణము జేయక, పోయిపోయి, 'యబర్స్బర్గు' (Ebersberg)వద్ద శత్రువుల జయించి మేనెల తే 10 ది తనసైన్యములతో, వియన్నా కోటగోడలముందు వచ్చినిలచెను. ఈపట్టణము డాన్యూబ్ నదికి రెండుమయిళ్లలో దానియొక్క చిన్నశాఖాతీరమున గట్టబడియున్నది. వలయాకారముగనుండు ముఖ్యనగరములో నొకలక్షజనులు వాసము జేయుచుండిరి. దీని చుట్టును ఇటుకతోగట్టబడిన కోటబురుజులుగలిగి రక్షింపబడుచున్నది ఒకసుందరమగు పూదోటవలె నగరముచుట్టును రెండుపర్లాంగుల వెడల్పాన చెట్లగుంపులు రమ్యముగ నుండి యుండెను. ఈపట్టణమునకు సంబంధించియుండు పేటలలో రెండులక్షలజను లుండిరి. ఈపేటలును బురుజులచే రక్షింపబడి యున్నవి వీటి చుట్టుకొలత 10 మైళ్లు

ఈ నగరనిర్మూలమునకు నెపోలియన్ మనసిచ్చగింప దయ్యెను అపుడును సంధిజండా నంపియుండెను. ఈపోయిన రాయబారినిచుట్టికొని హత్యగావించిరి. ఈహంతకు డొక కసాయివానికొడుకు. ఈమహాత్కార్యము గావించినందులకు వీనిని యాయుద్ధోద్యోగిని గుఱ్ఱమెక్కించి యూరేగించిరి నెపోలియన్ యీదుర్మార్గమునకు కోపావేశుడై, తక్షణమే సైన్యముల బురుజులనెక్కించి, పురాతన నగరగోడలకును, బురుజులకును మధ్యనుండు మైదానము జేర్పించునపుడు, శత్రువులు కోటబురుజులనుండి గాల్చుచుండిరి. తక్షణము శరణాగతులై, కోట స్వాధీనపరచవలసినదిగ జెప్పిపంపెను. ప్రతిపేటలోనుండు కొందరిజనులనుగూర్చి వారిమూలముగ కోటలో నుండువారివద్ద కీవర్తమాన మంపియుండెను. ఆపుర రక్షణోద్యోగియగు ఆర్చిడ్యూక్ మేక్సుమిలన్ (Archduke Maximilian) నకు ఫ్రెంచిసేనాని, యీక్రిందివిధముగ వ్రాసి ఆ పురజనులచేతనే బంపియుండెను

> "మహాశయా" మాంటిబెల్లో ప్రభువుగా రీయుదయమున సంధిజండా నిచ్చి, తప్పెటవానితోగూడ నొకసైన్యాధికారిని మీయొద్దకు బంపియుండెను. ఆయధికారి యిప్పటివఱకును తిఱుగ రాగానము. ఆయనను మీరెప్పుడు బంపదలచితిరో వినగోరుచున్నాడను. ఇట్టి మీయసాధారణ నడవడిచే, మీ పురజనులచేతనే సంధిసందేశములు జఱుపగల యావశ్యకత యేర్పడినది.

మాచక్రవర్తిగారును, నాప్రభువును యుద్ధావసరము లచే, నీవియన్నాకు రావలసిన ట్లేర్పడినది. ఈ పుర వాసులనాశనమునకు మనసొప్పక సంకటపడుచున్న వారు. మీరింకను కోట నొప్పగింపక మొండి వహించితిరేని, యూరపుఖండమందలి నగరరాజములలో నొకటియగు యీనగరరాజనాశనమునకును,అందులోని రక్షణార్హులగు యీబాలవృద్ధనాశనమునకును, మీరే కారణభూతు లగుదురు. ఎక్కడపోయినను, ప్రథమమున నిరాయుధులుగ నుండువారి ప్రాణరక్షణజేయుటే మా ఏలినవారియభీష్టము. ఇదివరలో, వారు దయదలచి గాపాడియుండిన యీనగరమునకు రానున్నదుర్గతిని దలచికొని, దుఃఖించుచున్నవారు మీ కోటబురుజులనుండి గాల్చబడుగుండ్లు నిరపరాధు లగు మీపుర జనులనే నాశనమొనర్చునే గాని, మీశత్రువులఁ దాకజాలవు ఈదివసమంతయు మాసేనలను పేటలలో జొఱనివ్వక, ద్వారములమాత్రము గాచి యుండవలసినదిగను, దుర్మార్గములు లేకుండ బందోబస్తుచేసియు గాపాడియున్నారము ఇంకను. మీరు కోటగాపాడ బ్రయత్నింతురేని మాఫిరంగులతో పట్టణమంతయు 36 గంటలలో నాశనమగును పేటలలోనివారిని మీ కోటబురుజులనుండి కాల్పబడుగుండ్లే నాశన మొనర్చును. ఈసంగతులు మీ యాలోచనార్హమయి మీయత్నములు మానుకొందురని మాచక్రవర్తిగా రభిప్రాయపడి యున్నవారు మీయాఖరు తీర్మానఫలితమును త్వరలో దెలియపర్చ ప్రార్థించుచున్నాడను.

బర్తియర్

ఈ సందేశవాహకులగు తమజనులమీదనే కోటగోడలనుండి ఫిరంగులగా జంపికొనుచుండిరి ఇక వేఱుమార్గము లేదయ్యెను. పేటలనయిన గాపాడదలచి, నెపోలియన్ గుఱ్ఱమెక్కి కొద్దిజనులుమాత్రము నివసించు ప్రదేశమొకటి గనిపెట్టి, అక్కడ కోటనాశనమునకు యత్నింపదలచి, తగుకట్టడముల గట్టించి, ఫిరంగులనెక్కించి

అపుడునుగూడ సంధికై వర్తమాన మంపెనుగాని, యావర్తమానమునకు వారి ఫిరంగి గుండ్లే ప్రత్యుత్తరమయినవి.

ఇపుడు యుద్ధ మారంభమయినది. పదిగంటలకాలము విరామములేక నాశన మగుచుండెను. మూడువేలగోళము లానగరమున తాండవమాడగ, కలిగిన ఘోరమింత యని జెప్ప నలవిగాదు నగరమంతయు దహనజ్వాలలు, గోళములతో నిండి ఇండ్లు కాలి కూలుచుండినవి ఎగయుచుండిన నల్లటిపొగ లాకాశమున గూడుకట్టి, యొక యగ్నిపర్వతమునుండి వెలువడునట్టి వేగముతో, నాకాశమున బోవుచుండెను. ఫిరంగుల గాల్చునప్పటిధ్వనులు,ఇండ్లుకాలి కూలుచుండెడుధ్వనులు,యీకల్లోలములో గాయపడినవారి హాహారవములు, రెండులక్షలసైనికుల యుద్ధకేకలు, యివియొకప్రక్క నాకాశములో ప్రతిధ్వనించుచు, యీమహాదహనజ్వాలలచే నాకాశము యెఱ్ఱగమాఱిపోయి, యుండు నాసమయందు, కోటద్వారములు తెఱువబడి, సంధిజండాయొకటి బయటవచ్చినది. ఆరాయబారులు చక్రవర్తిసన్నిధికి గొనిరాబడిరి. ఫ్రెంచిశిబిరముల కెదురుగరాజునగ రుండినది అందులోని రాజకుటుంబము నగరువిడిచి వెళ్లియున్నా యు, అందులో వ్యాధిగ్రస్తురాలగు నొక రాచకన్నియమాత్రము రుగ్మతతో నున్నదనియు, యారాయబారులు నెపోలియన్‌తో జెప్పిరి నెపోలియన్‌వచ్చుచున్నాడని తెలిసి, రాజకుటుంబము నగరువెడలి పోయియుండిరి. వ్యాధిగ్రస్తురాలగు డ్డనుగూడవదలి పాఱిపోవలసినంత దుస్థితి దటస్థించినది.

నెపోలియన్ యామాట విని, రాజనగరుమీదగాల్చుట తక్షణ మాపివేయిం - ను. ఈ రాచకన్యయే, కొంతకాలమునకావల నెపోలియన్‌గారి పట్టపురాణి అయిన చిన్నది. పురరక్షకుడు ఖయిదీగా జిక్కవలసియుండుననుభీతితో పాఱిపోయి, డాన్యూబ్ నది వంతెనమీద నావలితీరము జేఱి, వంతెన నాశనము గావించియుండెను ఒక చిన్నయుద్యోగిమాత్రము నగరమందుండి, యుద్ధ మాపవలసినదిగ బ్రార్థించుటచే, నెపో యన్ సమ్మతించెను. నెపోలియన్ రాజనగ రాక్రమించి అందులో బసజేసియుం ను. సైనికు లల్లరి చేయకుండునట్లును,పురవాసుల ధనప్రాణములగాపాడి రక్షణ చేయ వలసినదిగను నాజ్ఞాపించెను. 'జనరల్ ఆండ్రియోసి' (General Andriossı) యను వారిని పురపాలకత్వమునకు నియమించి సర్వవిధముల పురజనుల సౌకర్యములకు తగు యేర్పాట్ల గావించియుండెను.

ఇక్కడ నిట్లుండగ, ఇంగ్లండు, ఆస్ట్రియా స్పెయిన్ రాష్ట్రములు గుమిగూడు ండినవి. ఇదిగాక మఱియొకకష్టము బయల్పడినది. రష్యా, ఫ్రాంసుతో సైకమత్యము

గనున్న ట్లభినయించి, కొంతసైన్యమును నెపోలియన్ సహాయార్థమని బంపినది. ఆసేనలు సాక్సనిలోనుండగ నాస్ట్రియన్లు వారి నోడించియుండిరి.

ఖయిదిగచిక్కిన యొకయాస్ట్రియన్ చారునివద్ద నొకజాబుండినది. అది నెపోలియన్ సహాయ మఱుదెంచినట్లు నటించిన రష్యన్ సేనాని, ఆస్ట్రియాసేనాని వ్రాసినది. అందులో పైజయమున కభినందించితిననియు, త్వరలో రష్యన్ సేనలు ఆస్ట్రియాను జేరగలుగునని తాను దలచుచున్నాననియు, వ్రాయబడియుండినది. ఈ యుత్తరమునుగురించి యేమియు వ్రాయక, దానిని రష్యాచక్రవర్తిగారికిమాత్రము బంపియుండెను. ఆయన యాపుద్యోగుని రష్యాకు రప్పించికొనియుండెను.

ప్రష్యారాజు టిల్ సిట్ సంధిననుసరించి ఫ్రాంసుమీద కత్తిగట్టకుండునటు యొడంబడియుండియు, కుట్ర జేయుచుండెను. పోలండురాష్ట్రమును ఆస్ట్రియా ప్రష్యా, రష్యాలు బంచికొనియుండగ, వాటిని నెపోలియన్ ప్రత్యేకస్వతంత్రరాష్ట్రములుగ జేసియుండుటచే యీముగ్గురికిని, నెపోలియన్ సామాన్యశత్రువుగ నేడియుండెను. టైరల్ రాష్ట్రము పూర్వ మాస్ట్రియాకు జేరినదై, ప్రిస్బర్గుసంధి బవేరియా కిప్పింపబడియుండెను మతసమత్వమును నెపోలియన్ హర్షించి యాదరించుటచే, రోమన్ మతగురువుల కది రుచింపక, యసూయాగ్రస్తులయి యుండిరి. యొక ప్రక్క మిత్రదేశమగు హాలెండుమీద నింగ్లండు దాడివెడల సిద్ధమగుచుండినది. ఆ లకు విల్లియంపిట్టు తమ్ముడగు 'చాతాం' నాయకుడుగ నుండెను. ఇది యిట్లుండ, ఇటలీలో నెపోలియన్ రాజప్రతినిధియగు యూజినియొక్క 50 వేల సైన్యములు 'అర్చిడ్యూక్ జాన్' 80 వేల ఆస్ట్రియాసైన్యములతో నోడించియుండెను ఈసంగతి యూజిని స్వయముగ వ్రాసియుండెను ఈవిధముగ నెపోలియన్ చుట్టును యాపదలు పరంపర లభివృద్ధి యగుచుండినవి.

నెపోలియన్ వియన్నాలోనుండగ నొకచిన్నసంగతి నడచినది. సైన్యములోని శస్త్రజ్ఞుడొకడు (Surgeon) యొకఫిరంగి గాల్చువానియింటిలో బసజేసియుండి, త్రాగి కైపెక్కి, ఆ యింటివానిభార్యకు యమర్యాదసంగతులు గలయుత్తరమొకటి వ్రాసియుండెను ఆమె దాని నాపురపాలకునకంపగ, ఆయన నెపోలియన్ కంపెను. అదిజూచి మరుసటియుదయమున, శస్త్రజ్ఞులందరు హాజరగుట కాజ్ఞాపించి, వారట్లు జేసియుండగ, గుఱ్ఱమెక్కివచ్చి వారియెదుట నిలిచి, యీ జాబువ్రాసియుండు ......ముందునకు రమ్మనెను. అత డట్లురాగనే కోపముతో "ఈ యవమానకరమగు జాబును నీవేనా వ్రాసినది" అని యనెను.

"ప్రభో! క్షమింపుడు. నేనపుడు త్రాగియుండుటచే వివశుడనై యేమివ్రాసితినో తెలియదు." అని యనెను. "దుర్మార్గుడా! యుద్ధములో భర్తనుబోగొట్టికొని దురదృష్టురాలయి, మానవతిగ నుండుయామెపై నిట్టిదుర్మార్గమునకు బూనితివిగా! నీసంజాయిషి నొప్పను. నీపదవినుండి తగ్గించితిని, ఆ బహుమానగౌరవపదవికీ వనర్హుడవు. "జనరల్ డొసన్ని" యీ నాయుత్తరువ్రనములుజరుపుము. వయసురాలగు నామె కట్టిపరాభవము చేయబూనితివా? వయసువచ్చిన స్త్రీలందరు నాతల్లులవలెనే భావించువాడను" అనిచెప్పి వెళ్లిపోయెను.

ఆస్ట్రియాచక్రవర్తి సోదరుడగు ఆర్చిడ్యూక్ జాన్ ఇటలిలోని యూజిని సైన్యముల నోడించినానను గర్వముతోనుండగ, రాజధానే నాశనమయినదని, అన్నగారివద్దినుంచి వర్తమానమొచ్చి పఱుగెత్తిపోయెను. పోలండులోనుండిన ఆర్చిడ్యూక్ నాండును, వియన్నా నాశనవర్తమానముం దెలిసి, పఱుగెత్తుచుండెను.

నెపోలియన్, ఆస్ట్రియామధ్యలో వియన్నా నగరమందుండి యుండెను. చుట్టును యీాయనస్థితి యపాయసహితముగ నుండినది.



నలుబదిఎనిమిదవ అధ్యాయము.

(48)

డాన్యూబ్ నది. ప్రవాహముమీఁద వంతెనగట్టుట. దాటించుట. తెగిపోవుట. సేనానాయకుడు లాన్నెసు మరణము దుఃఖము

నెపోలియన్ వద్ద 90 వేల సైన్య ముండినదిగాని, వియన్నానగరమున కభిముఖముగ, డాన్యూబ్నది యావలిగట్టున, ఆర్చిడ్యూక్ చార్లెసు యొకలక్షసైన్యముతో విడిసియుండెను. ఆస్ట్రియాకు అన్నిదిశలనుండి శత్రుసైన్యములు రాసాగినవి. యన్నాకెదుట, డాన్యూబ్నది మంచుకొండలు కరగివచ్చెడు ప్రవాహవేగముచే ప్రవహించు చుండెను. ఎదుట నట్టిశత్రుబలముండగ, నది దాటు టెట్లు? వారితో ఁఋటెట్లు? అను గొప్పఅంశములు నెపోలియన్ జర్చించి దీర్మానింపవలసినదిగ నుండెను.

ఈవియన్నా దిగుభాగమందు కొంతదూరములో, డాన్యూబ్నది రెండుపాయలయి, తిరుగ కొంతదూరము పోయి, రెండును గలియుచుండును ఈ రెండుయలమధ్య 'లోబా' (Lobaw) యను భూభాగ మొకద్వీపముగనున్నయది. ఇది వియన్నాకు ఆఱుమైళ్లదూరమం దుండెను

నెపోలియన్ సైన్యముండినప్రక్కనుండి మొదటపాయ 960 గజము దాటిన, యాద్వీపము జేఱగలుగుదురు. ఆవలిప్రక్క రెండవపాయ 180 అడుగులు మాత్రమే గలదు అది దాటినట్లయిన మార్షఫీల్డుమయిదాన మున్నయది. దానిచివరని ఆస్ఫరన్, ఏస్లింగ్ అను (Aspern and Essling) రెండుగ్రామములు టొకటికి మయిలుదూరములో నున్నయవి

మొదటిపాయదాటుటకు పడవలు లేవు కొయ్యలు చాలినన్ని దొరకనుగాని వీటిని తెప్పలుగగట్టుటకు మోకులుగాని తాళ్లుగాని లేవయ్యెను ఆనదిమీఁద సమీ

మున నుండినవియు, దూరముననుండి దెప్పించినవియు గలిసి షుమారు 90 పడవల సంపాదించిరి. నది ప్రవహించుచుండినది. వీటిని నీటిమీదనిలిపి సైన్యముల దాటించు టెట్లు? లంగర్లకు ఫిరంగుల నుపయోగించిరి. ఇవిఅన్నియు సుట్టుగజతగించి మే నెల తే 19 ది రాత్రి పదిగంటలకు, ఆద్వీపమునకు సైన్యములు ప్రయాణమయినవి. విశేష కష్టము లనుభవించి సైన్యము లాద్వీపమును జేరి, తే 21 ది యుదయమునకు ఆద్వీప మున కావలనుండు పాయదాటి యిరువదివేలమంది జేరియుండిరి. శత్రువులకు లక్షసైన్య ముండినది. ప్రవాహ మధికమగుచుండెను. ఇంతలో వా రేర్పరచికొనియుండిన వంతెన తెగిపోయినది. ఆకాల మప్పుడుదాటుచుండిన కొన్ని గుఱ్ఱములుమాత్రమే యీవలియొ డ్డునకు వచ్చినవి. మిగతవి తిఱుగ నాద్వీపమునకే బోయినవి ఆరాత్రి వంతెన కష్టపడి బాగుజేసిరి. మరునా డుదయమునకు 60 వేలమంది జేఱగలిగిరి. యుద్ధ మారంభమయినది. ఆస్పరన్ బట్టికొని అక్కడనుండి, 'మెస్సినా' శత్రువుల నెదిరించు చుండెను.

ఇస్లింగుబట్టికొని 'జనరల్ బాడెడు' శత్రువులఁ దాకుచుండగ, లాన్నెసు,) వేల సైన్యములు ఆఱువేలగుఱ్ఱములతో శత్రువుల మధ్యభాగమును దాకుచుం డెను. ఆస్ట్రియన్ సేనలు చిందరవందరైనవి ఆర్చిడ్యూక్‌చార్లెసు, జండా తానే బట్టికొని, ముందునడచుచు, సైన్యముల బురికొల్పుచుండెనే గాని ప్రయోజనము లేదయ్యెను.

ఇట్లుండగ గుండెలవియు వర్తమానమొకటి వచ్చినది.ఏమన,కట్టియుండినవంతెన ప్రవాహములో గొట్టుకొనిపోయినది మందుగుండు యాద్వీపమునుండి రావలసియుం డినది. ప్రవాహము ఘోరముగ నుండినది. ఈవలియొడ్డున మందుగుండు సమాప్తమయి నది. ఇట్టిస్థితిలో సగముసైన్యముతో శత్రువుల లక్షసైన్యముతో పోరాడవలసి యుం డెను. నెపోలియన్ ధైర్యమొందువాడు గాడు గనుక యేమియుఁ దటస్థించనట్లే సహజ ధైర్యముతో, తనయొద్దనుండిన రక్షకభటునొకనిని లాన్నెసువద్దకుఁ బంపి, యుద్ధమాపి, సైన్యములతో వచ్చిగలియమని చెప్పిపంపెను తిన్నగ నేర్పుతోసైన్యముల మరలించి కొని వచ్చుచుండగ, యొకఫిరంగిగుండు దెబ్బదగిలి, లాన్నెసుగారి రెండుకాళ్లను విరిపోయి, నెత్తురువారలగుచుండు నామొండెములతో నెపోలియన్ పద్దికిఁ గొనిరా డెను.

ఈ దురదృష్టమునకు నెపోలియన్ మిక్కిలి చింతించి, చనిపోవుచుండు లాన్నె సువద్దకు వెళ్లి, ఆయనచేతిని దనరొమ్మున యుంచికొని, "నేనెవ్వరో దెలుసునా? నేను

బోనపార్టిని. నీ స్నేహితుఁడను” అని గట్టిగ నఱచిచెప్పెను. ఆమాటవిని కంగా చూచి, “నీయొక్కయు, దేశముయొక్కయు సేవజేయుటకై జీవింపఁదలఁచితి అయితే, యొకగంటకు నీప్రాణమిత్రుఁడు మరణించును. నీవయినను జీవించి, సైన్యములఁ గాపాడుదువుగాక” యని చెప్పి జీవములువిడచివెళ్లెను. ఈమాటలు విని నెపోలియన్ ఏడ్వసాగెను.

లాన్నెసు రెండుకాళ్లను గాయపడినమట్టునకు గోసిరేగాని మరణించెను. ఈ యుద్ధమందు 26 వేల ఆస్ట్రియన్‌లు 15 వేల ఫ్రెంచివారును హతులయిరి. అప్పటికి నెపోలియన్ సైన్యము లాద్వీపములోనే యుండినవి.



నలుబదితొమ్మిదవ అధ్యాయము.



(49)

డాన్యూబ్ వంతెన. వాలెండుమీద ఇంగ్లండుదాడి ఆ దేశజ్వరమే నెపోలియన్‌మిత్రమై ఇంగ్లీషువారి నోడించుట. ఆస్ట్రియారాయబారితో సంభాషణ నెపోలియన్ హత్యకై వచ్చినకుఱ్ఱవాడు పోపుపదభ్రష్టత.

డాన్యూబ్ ప్రవాహము ఒకమాసమునకుగాని తగ్గుజాడ అగుపడదయ్యెను. గనుక వంతెనగట్టి దాటవలసియుండినది. గనుక సర్వశక్తుల నుపయోగించి మూడువారముల లోపల 12 వందల యడుగులపొడుగును, మూడుబండ్లు యొకేతడవన పోగలిగినంత వెడల్పును గలవంతెననొకటి గట్టింపగలిగెను. దీనికి 100 అడుగులదూరమందు పదాతి సైన్యములు పోవుటకై మఱియొకటియు గట్టించెను. ఈరెండును ప్రవాహవేగముచే గొట్టికొని పోకుండుటకై పెద్దకట్టడములు వాటిమీద గట్టించియుండెను.

ఊపిరిసలుపని "వాగ్రాం" (Wagram) వద్ద ప్రబలయుద్ధము జఱిగి ఆస్ట్రియన్లు పరాజితులయిరి. ఇట్లు వారోడిపోయి సంధిప్రయత్నములు జరుపునట్లభినయించుచు కాలయాపన జేయుచుండిరి. వీరియుద్దేశమేమన, ఇంగ్లండుసేనలు వాలెండు మీద నడపింపబడుచుండెనని చదువరు లెరిగియున్నారు. వారు వాలెండుప్రవేశించి, తొందరగలుగజేయగ, నానిమిత్తమై నెపోలియన్ వెళ్లగలడనియు ఆసమయమందు వీరిమీద విజయింబడవచ్చుననియు. వీరి యాశయము నెపోలియన్ బుద్ధికుశలత యంత సులభముగ మోసపడునది గాదు. వాలెండుమీద నింగ్లండు జూలై 31 ది దండెత్తి నాదన్న వార్త వచ్చినది. తక్షణమే, వారినేమాత్రము నెదిరింపవలదనియు పోవచ్చి రానివ్వవలసిన దనియు, వారికి యీదేశ జ్వరబాధలే శత్రువులుగాగలరనియు, అట్లావచ్చి వచ్చి మూడునాలుగునెలల జేఱగనే, సైన్యములు జ్వరపడితులై, వారంతటవారే నశించు ననియు నెపోలియన్ నిర్ధారించికొనెను.

అట్లువచ్చిన యా ఇంగ్లండుసేనల,సాధ్యమగునంత బహుకాలము, జ్వరదేశములో నుండునట్లుమాత్రము జేయవలసినదే మనకర్తవ్యమని వ్రాయించెను.

పదిదినములలోనే 15 వేలమంది సైనికులకు జ్వరము లారంభమయి వేనవేలు జావసాగిరి. మిగత శేషించిన 12 వేలతో తిరుగ నింగ్లండును బేరిబట్టగ, తోవలో యనేకులు జచ్చియుండిరి ఇట్టి దుస్థితిలో యుద్ధసభ నాహ్వానించికొని, హాలెండు మీద దండయాత్రే మానుకొనిరి. ఈవిధమున జ్వరమొకమిత్రునివలె నెపోలియనుకు సహాయపడినందునకు నెపోలియన్ సంతసించెను.

ఇపుడు, ఆస్ట్రియన్లు సంధిచేయక తప్పినదిగాదు ఈమోసగాడిప్పుడు నెపోలియన్ చేతిలో జిక్కియుండెను. అట్లున్నను గౌరవించి, ఆయునరాయబారిని సన్మానించి, వానితో నిట్లు జెప్పెను.

"మీ ఆస్ట్రియాసామ్రాజ్యమును నాశనముగావించి, ఖండించి, ఆస్ట్రియా, బొహిమియా, హంగేరి, యను మూడుతునకల జేసి, ప్రత్యేకరాజుల నేర్పరచుటో, లేక, ఆస్ట్రియాను నాకు మిత్రముగనుండునట్లొనర్చుటో, నాకు విధిలేని కృత్యముగ నేర్పడినది. మూడుతునకలుగజేయుట నా కిష్టపడకున్నది రెండవమార్గ మవలంబించెదనన్న, మీ ప్రభువును నమ్మి సంధి జేసికొను టెట్లు? ఆయనయోగ్యుడే! చుట్టునుండెడి దుర్మార్గులవలలో బడియున్నవాడు. మీరాజు, కిరీటభారముచే విసికి దానిని సన్యసింపనున్నట్లు వినియున్నవాడను. ఆయనతమ్మున కిచ్చివేయనున్నాడు. అట్లొనర్చునేని, తక్షణమే యీదేశమును విడిపోయెదను. అపుడొక యంగుళముభూమిగాని యొకరాగి డబ్బుగాని నే గోరను ఇప్పటివరకు నాయుద్ధ ఖర్చులుగూడ నే నడుగను. ఇందువలన దేశసన్మానమిగిలినదని సంతోషించెదను. బహుశ మీరాజు పరిపాలింప సమర్థతలేని యా 'బైరన్' గూడ నిచ్చెదను. అయితే రాజులకుండు మర్యాదల ననుసరించి, నే నిట్లుచేయుమని చెప్పరాదు. అని చెప్పి, యుద్ధపూర్వము

బొహీమియా, [illegible] ఆస్ట్రియా, [illegible] లీదేశములందు
తా [illegible] నా [illegible] సిద్ధపడుదుము."

అని జెప్పెను.

ఇంతయు జెప్పిన [illegible] ఎచ్చి, పైనజెప్పిన దత్తములేగాక [illegible] నెపోలియన్ సర్వమునాలోచించి సంధికియొప్పుకొనెను. [illegible] తే 14 [illegible] సంధిపత్రము [illegible] వ్రాసికొని దస్కతులు జేసికొనిరి. [illegible]

ఈసంధి [illegible] నే, [illegible] గంటలు మ్రోగినవి. 24 గంటలలో సర్వము [illegible]

ఈసంధి [illegible] నడచినది. 19 సంవత్సరముల [illegible] చక్రవర్తిగారి [illegible] పెట్టుకొనదలచియున్నానని [illegible] భటులు [illegible] పోనివ్వరైరి. [illegible] నను [illegible] పలుమారు [illegible] బట్టికొని [illegible] వేసిరి. వాని [illegible] లలో [illegible] ఈ సంగతి నెపోలియన్ [illegible] తెచ్చిరి. [illegible] తో నిట్లు సంభాషించెను. [illegible] (Staps)

నె:—నన్ను [illegible] జేసితివా?

స్టా.—లేదు. [illegible] దాని నాశనమునర్చితిని.

నె:—అందు [illegible] విశేష యత్నము [illegible]

స్టా:—అవును. [illegible] ఫా)ంసినను [illegible]
ఆయన [illegible] మిమ్ము [illegible]
[illegible]

నె.—నిన్ను [illegible] ?

స్టా.—[illegible]


ఇట్లు సంభా [illegible] లదో యని [illegible] జెప్పెను. [illegible] ఖయి [illegible] గాని, [illegible] ప్రస్తావము [illegible] యుద్ధ [illegible] గాపించెను.

ఈసమయమందు, స్పెయిన్ దేశములో యుద్ధమతితీవ్రముగ వర్తించియుండినది. ఇంగ్లీషువారు, స్పెయిన్ యల్లరిగాండ్రు, వీరందరు, నెపోలియన్, దూరదేశమందు యుద్ధములోలుండుగ నుండుటచే, యిక్కడి సైన్యములనుగూడ దూరాన్య సముద్రతీరములకు దీసికొనిపోవునను ధైర్యముగలిగి, నిరంతరముగ ప్రబలుచుండెను. ఆ కాలమందు స్పెయిన్ బాలించుచుండు జోసపు బోనపార్టి (నెపోలియన్ సోదరుడు) గొప్పవాడును యోగ్యుడేగాని. సైనికుడు గాడు, గనుక సైన్యాధికారులు యుద్ధోత్సాహములతో బెనుగులాడసాగిరి వారినణచుటకు వీరికి శక్తిచాలకుండెను. ఇంగ్లీషువారియును 'సర్ ఆర్తర్ వెల్స్లి' 30 వేలసైన్యముతో పోర్చుగల్ దేశమునకు దిగియుండెను. వీరికి యూ దేశస్థులు డెబ్బదివేలమంది సహాయులైరి. ఈసైన్యములు దేశ బాలస్త్రీవృద్ధులను జరిగించిన మహాఘోరములు జెప్ప నలవిగాదు. వారినాపుటకు వారినాయకులే సాధ్యపడదాయెను.

నెపోలియన్ ఆస్ట్రియాదేశమందు విజయప్రయాణములు నుండగ, ఇటలీలో నుండు పోపుగురువుగారి కుమ్మకు ప్రోత్సాహములతో, ఇంగ్లీషు యుద్ధనావలు ఇటలీ తీరమందలి సముద్రములో తిర్గాడుచుండినవి. ఈసంగతి నెపోలియన్ విని యెరిగియువచ్చి, పోపుగారికొకయుత్తరమును వ్రాయించి యందులో "మీరు నన్ను వట్టి మనిషి చక్రవర్తితో యుద్ధ ముపక్రమించినట్లు భావింపవలసివచ్చుననియు, అప్పుడు నేను వెడల, రోమ్ పదభ్రష్టత్వము తప్పదనియు, అప్పుడు, మీరు మోక్షాధికారులు నేను ధర్మాబద్ధములుగ నార్జించియుండిన పురోహిత్వము నప్పుడు మీకు నశించుననియు, ఖండితముగ వ్రాయించెను.

పోపు, పైకి మిత్రత్వస్థ చూపుచుండు, లోలోపల శత్రువులకు సహాయ మొనర్చుచు, ఆయనకు చిక్కుల బెట్టుచుండెను. గనుక పోపుగారి నిర్మూలనము జేయుట ముఖ్యావశ్యకమయినది. గనుక ఫ్రెంచిసైన్యము పోపుగారి దేశములను ప్రవేశించి, అక్కడ కుట్రలుబన్నుచుండు ఇంగ్లీషు, ఆస్ట్రియా మొదలగువారిని వెడలనడిపె. నేపిల్సుప్రభువగు 'మూరట్' పోపుగారిని బట్టి ఖైదు చేసి, ఫ్రాన్సు దాటించెను. విధిప్రకారము జరుగునను నమ్మకముగల నెపోలియన్, పోపుగారు ఆస్ట్రియా లోనుండగ విని, ఆయనను జనోవా జలసంధి యొద్దనుండు 'సవోనా' (Savona) నగరమాయనకు నివాస మేర్పరచి, ఆయనయందుగల గౌరవముచే నెలకు 1 లక్షయిరువైల క్షలప్రాంకుల వేతన మేర్పరచి, సామానులు, సేవకులు, యితర సౌకర్యములు నిచ్చి, యెవరైనను వారిదర్శనార్థ మేగుటకే యత్యంత కట్టుదిట్టములు గావించెను.

అంతట, రోమునగర పునరోద్ధారణ గావింపనెంచి, యానగరమందలి కట్టడములు, నగళ్లు, దేవళములు మొదలగు నెన్నియో బాగుచేయించి, శోభావంతముగ జేయుచుండెను ఇట్లీరోగము నిముక్తత గావించినందులకు జనులు సంతోషించి వారిని దర్శించి యభివందనము లర్పించిరి యూరపురాజవర్గమువారు నెపోలియన్ను యదుగంటద్రొక్క బ్రయత్నించు యాసమయమందు నెపోలియన్ యీవిధమున దేశాభివృద్ధికార్యములం జేయుచుండెను.



ఏబదియవ అధ్యాయము.



(50)

నెపోలియన్ జోసఫయిన్ల వివాహబంధవిసర్జన. కారణము.
దంపతుల మనోదుఃఖములు. విసర్జనాపత్రప్రదర్శనము.
దంపతుల కట్టకడపటి సమావేశము.

నెపోలియన్, పూర్వాచారపద్ధతులు, పాలనావిధానములు, మతవైషమ్యాము-దుర్మార్గదురాచారములందొలగించి, యొకకట్టుబాటునకు లోబడిన ప్రభుత్వస్థాపన జేయగలిగెనని చదువరులెఱిఁగియున్నారు! అట్టిపాలన పారిసునందు నెలగొల్పియుండెను. అయితే, తనయనంతర మీపాలనాపద్ధతులు మార్పుజెందునని దలంచియుండలేదు గాని, తనతదనంతర మీసింహాసన మెవరధిష్ఠింపవలసియుండు ననువిషయము మాత్రము, నిర్వివాదముగ నుండితీఱవలయునని గోరుచుండెను. అట్టివివాదము, తనంతరమను దురదృష్టసమయమున, యుద్భవించెనేని, శత్రువులకది యొక మంచి కాశమేర్పడి, రాజ్యమే తాఱుమాఱుగాగలదని యూహించి, అట్టిది ప్రాప్తింపకుండ జేయదలచెను.

నెపోలియన్ చక్రవర్తి నిస్సంతుగ నుండెను. జోసఫయిన్‌నకు యిద్దరు సంతానముండిరి. వీరు యామెకు ప్రథమ భర్తసంతు గాని, వీరిని హక్కుదార్లుగ జేయుట సాధ్యముగాకుండెను. మఱియు నీయనకు కేవల సన్నిహితులును, ఏకగర్భజనితులు సోదరు లుండిరి. కుటుంబములోనివారినివిడచి, జోసఫయిన్ కుమారునికి తనయనంతరము కిరీటాధిపత్య మొసంగుట, కుటుంబకలహములకు మూలమగునని అట్టివి లేకుండ జేయుట ఆయన ముఖ్యోద్దేశము. గనుక, బలవంతులతో సంబంధబాంధవ్యమును జేసినట్లయిన, ఉత్తరకాలమందు, వారు అండగనుండఁగలరని దలంచియుండెను. ఇంతేగాక, యిట్టివైవాహికబాంధవ్యములు, యుద్ధపరంపరల కొకయంతముగ నేర్పడుననిగూడ యూహించియుండెను.

నెపోలియన్ మనోదుఃఖము లీవిధమున యుండినవి, గాని, వీటిని ప్రియసతి జోసఫయిన్‌నకు దెలియజేయు టెట్లు! ఫ్రెంచిజను లొకప్రక్క, మఱియొక

వివాహము జేసికొని, ఆయనయనంతరము సింహాసన మధిష్ఠింపగలసంతాన [illegible] లసినదిగ బ్రార్థించుచుండిరి. ఇట్టిస్థితినంతయు నాలోచించి పున [illegible] నిశ్చయించికొనెను.

అంతట 'కాంబెసిరెస్' మంత్రినిబిలిచి తనమనోద్దేశము [illegible] యుంట విధిలేనికృత్యమయినదనియు, జోసఫయిన్ కును తనకును [illegible] ను బహిరంగముగ దొలగించికొనుటే గాని ఆమెయందుండు ప్రేమ [illegible] మియు లోటుండదనియు, ఆమెనివసించుట కొకనగరు [illegible] ందు మరియొకటియు నేర్పరచునట్లును, సాలు 1 కి 30 లక్షలఫ్రాంకుల [illegible] గుదుననియు, భవిష్యద్రాణిగా బోవుయామెకువెనుక, రాణి, [illegible] యుండగలదనియు, ఆయమయందు స్నేహవాత్సల్యతలు [illegible] ననియు జెప్పిపంపెను

ఈదుర్వార్త బహిరంగపఱుపనెంచిన 1809 సం॥నవంబరు తే 30 ది వచ్చెను. ఈవిషయమయి జోసఫయిన్ యిదివరకే, కర్ణాకర్ణికగా విని దుఃఖమగ్నురాల [illegible] ది. ఆకాలమందు, యీ దంపతులిరువురు 'ఫాంటెన్‌బ్లో' నగరున నుండిరి. జోసఫయిన్ కన్నీటిధారలతో నాయుదయమంతయు తనగదిలోనే [illegible] యన్ ఆయనగదిలో నుండెను. భోజనసమయ మేతెంచినది. ఇద్దరుచు [illegible] యొకరితోనొకరు మాటాడరైరి. బల్ల కిరువంకలచెంటె యొక్క ప్రక్కన [illegible] తెచ్చియుంచిన పదార్థములేవియు, వేలువేసి ముట్టరైరి. జోసఫయిన్ [illegible] మారూపముగ నిశ్చేష్టితురాలుగ నుండెను. నెపోలియన్ [illegible] బల్లమీదనుండిన చిన్నకత్తిని దీసికొని, ఖంగుఖంగుమని గాజుగిన్నె [illegible] త్రము తిన్నగ గొట్టుచుండెను. ఈవిధముగ భోజన మాకరించిరి. [illegible] నెపోలియన్ తిన్నగలేచి గదితలుపు మూసెను పాలిపోయినముఖముతో, [illegible] జోసఫయిన్ ను సమీపించి, ఆమె జేయినిదీసి తనరొమ్మున [illegible]

"జోసఫయిన్, నీయందు నాకుండుప్రేమ నెఱుంగుదువుగదా ! ఈప్రపంచములో, నే సౌఖ్యపడిన నిమిషములేమయినయున్నచో, అవి నీవలన గలిగిన సౌఖ్యమే ! నా మనోభీష్టమునకంటె, విధి బలవత్తరముగ నున్నయది. ఫ్రాన్సుదేశక్షేమముకొరకు నా ప్రేమాంతఃకరణలు నే వదలవలసిన ట్లేర్పడినది"

అనియనుటతోడనే, జోసఫయిన్ మూర్ఛబోయి క్రిందబడినది నెపోలియన్ తటాలున వాకిలివద్దకుబోయి సహాయముకొఱకు యఱచుటతోడనే, వచ్చినవా రామె నుతిన్నగ నామెగదికి జేర్చిరి నెపోలియన్ కొంతసేపు యామెవద్దనుండి, చుట్టునుం నవారినిఁగూడ గమనించక, దుఃఖసాగరమున మునిఁగియుండెను. ఆరాత్రి ప్రతిగం టకు నామెస్థితిని విచారించుచుండెను.

ఇటలీలో నుండుకుమారుడు 'యూజిని' అప్పుడే యరుదెంచెను. చెల్లెలుగవుఁ లించి తల్లిగారికి ప్రాప్తింపగలదుస్థితిని జెప్పెను. చక్రవర్తిగారి గదికివెళ్లి తండ్రిగారి నడిగెను. అయన జవాబివ్వలేక, వానిహస్తములఁ బట్టికొని, దగ్గుత్తికతో విధిలేనికృత్య ముగ నేర్పడినదని జెప్పి, యాయుభయులును ప్రక్కననుండు తోటలోనికిఁబోయి విస్తారకాల మక్కడ మాటలాడుచుండిరి.

ఈ దుఃఖకరమయిన దంపత్బంధవియోగముఁ బహిరంగపఱచుటకు, 1809 సం॥ డిసంబరు తే 15 ది నిశ్చయింపబడినది. ఆరోజున, టులరిన్‌భవనమందు రాజకు టుంబీకులు, మంత్రులు మొదలగు ప్రసిద్ధపురుషులందరు జేఱిరి. అందరు నిశ్శబ్దముగ దుఃఖమగ్నులయియుండు నాతరుణమందు నెపోలియన్ లేచి, యిట్లుజెప్పెను.

> "భగవంతునిచే ప్రకృతమున నాకొసగబడి యుండు యీ సింహాసనమును, నాయనంతరము నాస్వంతవారసున కొప్పగింపబడవలయునని, రాజ్యా వసరములును, జనాభీష్టములును గలసి గోరుచున్నయవి. నాప్రియమయిన జోసఫయిన్‌వలన నాకు సంతాన ప్రాప్తి యిన్నిసంవత్సరములుగ గలిగియుండలేదు. ఈస్థి తియే, నాపూర్ణాంతఃకరుణలను విసర్జించునట్లును, జనుల క్షేమమునే యాలోచింపవలసినట్లును, యీ మావివాహ బంధవిసర్జన గావించుటకును, కారణభూత మయినది. ఇపుడు నేను నలుబదిసంవత్సరములవయసునం దుండు టచే, యింకను కొంతకాలము జీవించి సంతానప్రాప్తి బడయగలుగుదుననుయాస గలిగించినది. ఇట్టి నాసాహ సము నామనస్సున కెంతసంకటము గలిగించియున్నదో, దేవునికెఱుక. అయితే, యిట్లొనర్చుట ఫ్రాన్సునకు క్షేమకరమగునేని యిది బలమయినతెగువ గాజాలదు.

> నా ప్రియపత్ని నాకనుకూలవతియై ప్రేమాస్పదురాలయి యుండెనేగాని, మఱియేలోపము లామెయందు లేవు.పదియైదుసంవత్సరములనాజీవితము నలంకరించినది అది నేనెన్నటికిని మఱువకుండునట్లు నాహృదయఫలకలో జెక్కబడియున్నది నాహస్తముతో నామెశిరస్సున కిరీటధారణ గావించితిని సర్వదా రాణియను బిరుదు యామెకుండును. అన్నిటికినిమించి ఆమె నా పరిపూర్ణ ప్రేమాపాత్రురాలయి నన్నామె తన ప్రియ స్నేహితునిగ భావింపగోరవను ”

అని చెప్పగనే, జోసపయిన్ లేచి, తనచేతిలోనుండు నొకకాగితమును చదువ జూచెను గాని దుఃఖముతో చదువజాల దయ్యెను దుఃఖముతో యాకాగితమును రేనాడ్ (M Reynod) గారి జేతికిచ్చి, చేరుమాలతో దుఃఖము నణగించుకొనుచు కుర్చీలో గూలబడెను. ఆయనగా రిట్లుజదివిరి అందులో తనకు సంతానప్రాప్తిగలుగు దని తోచనందున, తన ప్రియభర్తగారియందు తనకుండు ప్రేమాగౌరవములఁ బట్టియు, దేశక్షేమముకొరకును, ఆమహామహుని సంతతివారే యీఫ్రెంచిజనుల బాలింపవలయు నని తనకును యభీష్టమైనందునను, యీవిసర్జనచే వారియందు దనకుండుప్రేమకు లోపమేమియు గలుగలేదనియు, భర్తగారియభీష్టమే తనకును యభీష్టముగ నుండుటచే, యీ వివాహబంధవిసర్జనకు తా నొప్పికొంటినని వ్రాయబడియుండెను.

ఆమఱుదినమందు మహామహులసభ నాహ్వానింపబడినది. సభావేదికలో నొక బల్లనుంచిరి ఎదుట నొకకుర్చీనుంచిరి. అక్కడ బంగారుసిరాబుడ్లును పేనాలనుంచిరి. నెపోలియన్ పాలిపోయినముఖముతో, రాచదుస్తుల దొడిగి, యొకగుంజ నానుకొని రెండుచేతుల రొమ్మున యానించికొని,మౌనముతో నుండెను ఈసభలో జోసఫయిన్ కొమారుడు యూజని, అధ్యక్షతవహించి, తనతల్లియు, చక్రవర్తియు, తమవివాహబంధవిసర్జన కంగీకరించియున్నారని సభవారికి దెలియజేసెను.

అంతట ప్రక్కననుండు గదితలుపుదెఱచికొని జోసఫయిన్ ప్రవేశించినది. అందరు గొల్లున నేడ్వసాగిరి హర్టెంసిసహాయముతో కుర్చీవద్దకొచ్చి, విసర్జనాపత్రమును జదువగ విని, ప్రవాహమువలెగారుచుండు కన్నీళ్లు చేరుమాలతో దుడిచికొనుచు, కూర్చొని, యా క్రూరకాగితముమీద దస్కతు పెట్టినది తెఱుగ, హర్టెంసి సహాయముతో తనగదికి గొనిపోబడెను. మాటాడజాలనిదుఃఖముతో నాగదిలో నుండెను.

రాత్రి అయినది. ఈదుఃఖకరమయిన సమాచారముచే నగరమంతయు చింతాసాగరమున మునిగియుండినది. నెపోలియన్ సహజముగ నిద్రించువేళ అయినది. మనోకల్లోలముతో యాపడకమీద, యిటునటు బొర్లాడుచుండెను ఇంతలో చప్పుడులేకుండ తలుపు తెఱువబడినది. జోసఫయిన్ ప్రవేశించినది. ఏడ్చిఏడ్చి, కంఠ్హుబ్బి, వెండ్రుకలు చెదరి, పిచ్చిదానివలె తిన్నగ, గది ప్రవేశించి, తనపూర్వభర్తగారి పర్యంకసమీపమున కఱుదెంచినది. అట్లువచ్చి, నిలిచి, చేతులచే ముఖమునుగప్పి, భోరున నేడ్వసాగినది. కొంతసేపు నెపోలియన్ పడకసమీపింప తనకర్హతలేదని, దూరముననుండి, శోకావేశపరవశురాలై, కొంతనిలిచి, సాహసించి, తటాలునబోయి, భర్తగారి నాలింగనముగావించి, ప్రాణనాథా యని యెక్కియెక్కి యేడువనారంభించినది. ఈ దీనాలాపములు వినుటతోడనే, నెపోలియన్ గర్వగాంభీర్యము లెక్కడికో పఱుగెత్తినవి. ఆయనయును బిగ్గరగ నేడువసాగెను. ఆమెను సమాధానపఱచుటకు బ్రయత్నించెను గాని ప్రయోజనము లేదయ్యెను. అంతఃపురసేవకునివెళ్లిపోవనాజ్ఞయిచ్చి వారిద్దరు నొకగంట కాలము ఏకాంతమున నుండిరి ఇదియే వారిద్దరి కట్టకడపటి సమావేశము. ఆపల జోసఫయిన్, తనభర్తగారి నిక ముందెన్నడుగాని సమీపించుభాగ్యమునకు దూరస్థురాలై, సెలవుదీసికొని వెళ్లిపోయినది. అంతఃపురమందలి దీపము లార్పుసేవకు డొచ్చునప్పటికి, నెపోలియన్ పడకమీద గుడ్డగప్పికొని, దుఃఖముతో బడియుండెను. ఈవిధముగ నాదంపతుల ప్రేమలత లానాటితో యంతరించినవి.

ఆమఱునాడే నెపోలియన్ 'ట్రయినన్'కు (Trianon) బ్రయాణమునియుక్తర్వు జేసియుండెను. గనుక నాయుదయముననే బండ్లు సిద్ధముగనున్నపని మనవిజేయగనే లేచి, టోపి చేతఁబట్టికొని, వెంబడియుండు కార్యదర్శిని, కూడరమ్మని, మెట్లు దిగివచ్చుచు, జోసఫయిన్ గదిలోనికి వెళ్లెను. ఆమె దుఃఖములో నుండినది. చప్పుడువిని లేచి, నెపోలియన్‌ను గౌగలించికొని భోరున యేడువసాగి యామెమూర్ఛబోయినది. వెంటనే యామెను ప్రక్కనయుండు కార్యదర్శిచేతుల నొప్పగించి తానుబోవువఱకును యామెను వదలవద్దని జెప్పి, వాకిటగాచియుండిన బండినెక్కుటకు త్వరగవెళ్లిపోయి బండినెక్కగనే యాబండి గదలిబోవుచుండెను. ఆయన బోవుచుండుట జూచి, వెంటబఱుగెత్త ప్రయత్నించినది గాని చెలికత్తె లామెను కుర్చీలో గూలవేసిరి.

ఆదినము 11 గంటలకు జోసఫయిన్ ఆపాదమస్తకపర్యంతము గుడ్డగప్పికొని, టులరిస్‌భవనసౌధముల దిగి, నూతనముగ తనకు నేర్పరుపబడిననగరునకు ప్రయా

ణమయి, యాఱుగుఱ్ఱములుగట్ట బడి వాకిటఁ గాచియుండినబండిలోఁ దుఃఖముతోఁ ఎక్కి,యీ వియోగదుఃఖమునుజూచి బరితాపబడుచుండిన పూర్వపరిచయులందరితోఁ వందనాపూర్వకమగు దీనత్వముతోఁ యాఖరుసెలవుదీసికొని వెడలిపోయెను.

ఈవిధముగ కార్యావసరములచే విడనాడినను ఆమెయం దత్యంతప్రేమగలిగి నుత్తరప్రత్యుత్తరముల జఱుపుచుండెను.

ఏబదియొకటవ అధ్యాయము.

(51)

నెపోలియన్ నూతన వివాహప్రయత్నము. ఆలోచనలో నుండిన సంబంధములు ఆస్ట్రియా చక్రవర్తికుమార్తెను పెండ్లి యాడుట దంపతుల సమావేశము. ఇంగ్లండు దౌర్జన్యము. సోదరుని విషయమగుచింత. నెపోలియన్ హత్యాప్రయత్నము. హంతకుని విషయమయి వ్రాయబడిన యుత్తరము. రాణిగారి కష్టప్రసవము వైద్యులకలవరము. పుత్రజననము.

నెపోలియన్ భవిష్యత్పట్టమహిషి యెవరు? అనువంశము ముఖ్యమయి అందరి మనముల నాకర్షించియుండెను. 1810 సం॥ జనవరి నెల తే 21 ది టులరిస్ భవనమున గొప్పసభ జరిగి యీవిషయ మాలోచింపబడినది. అప్పటికి మూడుసంబంధము లాలోచనలో నుండినవి ఆస్ట్రియాచక్రవర్తి కొమార్తెయొకరు. రష్యాచక్రవర్తిగారి తోబుట్టువొకరు సాక్సనిరాజుగారి పుత్రికయొకరు-ఈముగ్గురిలో నెవరో యొకరు రాణియగుదురని ప్రస్తావనలో నుండినది.

పోలండురాష్ట్రము తిఱుగ రష్యాకు జేరుటకు, నెపోలియన్ సమ్మతించెనే ఆయనతో సంబంధము జేయునట్లు రష్యావా రభిప్రాయ మిచ్చియుండిరి. ఇందున నెపోలియన్ సమ్మతింపకుండెను.

మఱియు, నొకకాపువాని కూతురిసంబంధము గుదురునంతత్వరగా రష్యాచక్రవర్తి కుమార్తెసంబంధము కుదరజాలదనియు, ఆలోచించి జెప్పెదమనియు రష్యాచక్రవర్తి తల్లిగారనిరి. ఈనిరాకరణ సహింపలేక, నెపోలియన్ తత్షణమే పేనా దీసికొని, మీస్నేహితుడనగు నేను, మీతోబుట్టువుసంబంధము ప్రప్రథమమున యాలోచింప

న నా సామాన్యబాధ్యతను,యింతటితో నామీదనుండి మీరే దొలగించియున్నారని
లియగోరితినని రష్యాచక్రవర్తికివ్రాసెను. అదేదినమున, ఆస్ట్రియాచక్రవర్తితో పెండ్లి
ాయబారము లారంభమయినవి. తత్క్షణమాచక్రవర్తి యీసంబంధమునకు సంతోషించి
ంగీకరించెను. వివాహప్రయత్నములన్నియు జరిగినవి. నెపోలియన్ రాయబారి 'బర్తి
ర్' వీరితరఫున పెండ్లిపెద్దగ నాస్ట్రియాకుబోయి సంబంధముం దీర్మానించికొని వచ్చి
ుండెను.

1810 సం॥ మెనెల తే 11 ది అతివైభవముతో ఆస్ట్రియా రాజధానియగు
యన్నా' నగరమందు వివాహమహోత్సవము జరిగి, పెండ్లికుమార్తెను ఆమె పినతం
్రిగారే, నెపోలియన్ పక్షమున అంగీకరించి, అతివైభవముతో ఫ్రాంసునకు దీసికొని
ాబడెను. 'కాంపెయిన్'(Compiegne) నగరమందలి రాజనగరులో నెపోలియన్
ననూతనపట్టమహిషి నాహ్వానించున ట్లేర్పరచికొని, భవన మలంకరింప జేసెను.
ండ్లికూతురు ఆస్ట్రియానుండి వచ్చుచున్నదని దెలిసి, నెపోలియన్ వారి నెదుర్కొ
టకై, మూరట్‌ను వెంటదీసికొని, ఎదురుగ బోయియుండెను. దంపతు లన్యోన్య
క్షణ లానాటికెఱుగరు. వియన్నాలో జఱిగినవివాహము, ఆరాజవంశాచారము నను
ించి, పెండ్లికుమారుని యసమక్షములో జఱిగినది.

పెండ్లికూమార్తెబండి సమీపింపగనే, నెపోలియన్ తనబండి దిగి, యాబండి
్కి యామె నాలింగనముగావించి వెంబడిగూర్చొని దంపతులిరువురు గలిసివచ్చిరి.
ిభయులు సందర్శించుకొని, రూపలావణ్యయోగ్యతలకు వారువారు ఆనందమగ్న
యిరి.

వియన్నా వివాహవిషయమయి, పునః యీఫ్రాంసుదేశమర్యాద ననుసరించి,
ాహము జరుగవలెనా యనుహంశము న్యాయసభవారితో నాలోచించిరి ఈదేశ
- సామకార్థ మొకవివాహకర్మ గావించిరి. తన పునస్సంధానదినమందు ఆఱువేల
డుచులను ఆరువేలసైనికులు పెండ్లియాడున ట్లేర్పరచి, ఒక్కొకపడుచునకు బొక్కస
ునుండి యేఁడువందలఫ్రాంకులు యరణమిచ్చునట్లు గావించెను.

కాంపెయిన్ రాజనగరునందు మూడునిద్రలయినవెంటనే యేప్రెలు తే 1 ది
సింట్‌క్లవుడ్‌నగరునందు వివాహకర్మ జరుపబడి, యామఱుదినమందు, సామ్రాజ్యమం
లి ప్రభువులు, రాజకుటుంబములు, విహితులు మొదలగువారితో నూరుబండ్లతో
ప్రయాణమయి వచ్చి, యుత్సవముతో పారిసు పురప్రవేశమయిరి. మార్గమందు జయ
యధ్వానములు జేయుచుండగ, చక్రవర్తినియొక్క హస్తమునుబట్టికొని టులరిస్
- ప్రవేశ మాయెను. ఆ సాయంత్రమపుడు దేవాలయములో నాశీర్వాదముల

బొందియుండెను. ఫిరంగుల గాల్చిరి. గంటలు వాయించిరి. నగరమంతయు సం సాగరమున మునిగియుండినది.

ఆవల కొంతకాలమునకు, నూతనరాణిగారితో గలసి, నెపోలియన్ తన రాజ్యములోని యుత్తరభూభాగముల జూడబోయెను. ఇంగ్లండువారిపై కోపమనంతముగా నుండెను. రాష్ట్రమందు సవరణదిద్దుబాట్లు జేసికొనుటగాక, ప్రపంచములో కెల్ల బలవంతులగు వీరితో, పోరుసల్పవలసినదిగ నుండెను. ఇపుడు ఆస్ట్రియావారితో సంబంధమేర్పడినందున, బహుశా ఇంగ్లండువారు సంధికివత్తురని తలచి మఱియొకమాఱు ప్రయత్నింపదలచెను.

హాలెండులోని ఆంస్టర్డాం (Amsterdam) నగరమందు హోప్, కంపెనీ గిడ్డంగు లుండినవి. ఆకంపెని ఇంగ్లండుతో వ్యాపారము జేయుచున్నందున, వారిమూలముగ నింగ్లండుయుద్దేశముం గనుగొనుట కేర్పాట్లు గావింపబడినవి. ఇదేకాలమందు పోలీసుమంత్రియగు ఫూచి, నెపోలియన్ యుత్తరువులేనిదే తానుస్వతంత్రించి ఆవ్వర్డ్ (Ouvuard) అనువానిని, ఇంగ్లండున కంపి అక్కడ యభిప్రాయము గనుగొనమని జెప్పెను. ఒకేవిషయమయి యిద్దరురాయబారులు ఆలోచ్చుటయు, ఒకరిగతి యొకరికి తెలియకుండుటయుం జూచి, యిదిమోసమని వారుదలచి, యెవ్వరికి జవాబివ్వరైరి. ఫూచిగారి యధికప్రసంగమునకు విచారించి, "యిట్టి యధికప్రసంగమునకు నిన్నురిదీయించియుందునుగాని మన్నించి నిన్ను పనిలోనుండి దొలగించితిని" అని చెప్పి వీనిని మర్యాదగ దేశము దాటబంపదలచి, రోముపాలకునిగ నియమించి పంపెను.

ఇక్కడిస్థితు లిట్లుండగ, ఇంగ్లీషువారు చెన్నపట్టణములోనుండి కొన్ని పడవల మీద సైన్యములనంపి, ఖండాంతరములలో ఫ్రెంచివారికి శేషించియుండు యొక్కటేద్వీపమగు జావాను గూడ దీసికొనిరి. దీనితో ఖండాంతరములలో ఫ్రెంచిసామ్రాజ్యమంతమాయెను.

ఇట్లింగ్లీషువారు దొరకినట్టెల్ల నాక్రమించియు, ఫ్రెంచివారు దురాశాపరు లున్నారని జెప్పుచుండిరి. హాలెండు రాష్ట్రాదాయము, విశేషించి ఇంగ్లండు వ్యాపారముమీద నాధారపడియున్నది. గనుక నెపోలియన్ డిక్రీ హాలెండున కనర్థముగ నేర్పడుచున్నందున, ఆప్రభువు దాని నామోదించి యమలు జరుపకుండెను.

తనమీద నాధారపడియుండురాష్ట్రములే తనయాజ్ఞ మీరినచో, ఫ్రాన్సుకు ముప్పువారాగలదనియు, ఫ్రాన్సునాశనమే వారి దేశనాశనమనియు దెలియజెప్ప తమ్మునికి కఠినముగ వ్రాయించెను. అందులో నసహాయురాలగు హాలెండు, ఫ్రాన్సువా

గాధారపడియున్నదనియు, తనకుటుంబీకులలో నొకరే హాలెండు ప్రభువుగనుండియు, యిట్లొనర్చుట యక్రమమనియు, యికముందు మీరొక ఫ్రెంచిమనుష్యుడుగ వర్తిం చిననే,తానొకసోదరుడుగనుండుననియు, మాతృదేశాభిమానమునువదలితిరేని, తాను సోదరాభిమానమును వదులుటలో విపరీతమేమియు నుండబోదనియు, నిష్ఠూరముగ వ్రాసియుండెను.

ఇందున కాయనగిసిసి, సింహాసనమును త్యజించి, హాలెండువదలి వెళ్లిపోయెను. ఈయనకు దేహస్వస్థత జెడియుండుటేగాక, అనుకూలదాంపత్యముగూడ లేక, జబ్బు చేనములు సంప్రాప్తించియుండెను. లూయి (Louis) బోనపార్టి గోష్పిష్టి. ఈయన భార్య యోర్పులేనిది. గనుక యుభయులకును సరిపడక యొకవ్యాజ్యమున కవకాశ మేర్పడినది. ఆయన కిద్దఱుబిడ్డలుండిరి వీరిని నెపోలియన్ పోషణలో నుంచికొనెను. నతమ్ముడగు హాలెండు ప్రభువు నడవడి విని యిట్లు జింతించెను.

> "నావలన వృద్ధికిలేబడిన నాతమ్ముని గుణయో
> గ్యత లిట్లుండునని నే దలంచనైతిని. పదాతిసైన్య
> ములో నొకలెఫ్టనెంటుగ నుండి, నాకువచ్చెడు స్వల్ప
> జీతములోనే, వీనినిబెంచి పోషించితిని. నారొట్టెలోనే
> బంచియిచ్చితిని. అందునకు బ్రతిగా నాకు వీడుజూపి
> నకృతజ్ఞత యిట్టిది".

అని జెప్పి చింతించియుండెను.

ఇట్టిస్థితిలో హాలెండును ఫ్రాన్సునకు జేర్పక విధిలేదయ్యెను గనుక జేర్పించియుం డెను. నెపోలియన్ చుట్టును చిక్కులభివృద్ధి గాంచుచుండినవి. స్పెయిన్ లో యుద్ధ చుండినది. రష్యా విరోధము, దినదిన ప్రవర్ధమాన మగుచుండినది. గనుక రక్షణచేసి గానకతప్పినది గాదయ్యెను.

ఈసమయమందు, 20 సం॥ ప్రాయముగల (Vonder Sulhn) వాండర్ సలన్ యనుసాక్సనివాస్తవ్యుడొకడుపట్టుబడెను. ఆతనుచక్రవర్తిని హత్యచేయనుద్దేసించినట్లు నేర మొప్పుకొనెను. ఈసంగతి నెపోలియన్ కు వ్రాసిరి. ఆకాగితముమీద నీక్రింది విధమున వ్రాసిపంపెను.

> "ఈమాదిరిగనే, యితరు లవలంబింపకుండుట
> కై యీసంగతి చాలగోప్యముగ నుంచుడు. వాని
> స్వల్పవయస్సు వానిని క్షమింపజేయ సహకారియ

యినది. అయితే చిన్నప్పటినుండియు నేరములు జేయ నలవాటుపర్చబడియుండిననే తప్ప, యింతస్వల్పవయసుగలిగి, యీనేరముల కుద్యుక్తుడగు యొకడుండుట యరుదు. కొన్ని సంవత్సరములలో వీనిమనోగతి మార్పు జెందగలదు. అపు డీపిచ్చిపసివానిని జంపితి మనియు,వీనిమూలముగ, వీని గౌరవకుటుంబమును దుఃఖములపాలు జేయుటేగాక, యాకుటుంబ మట్టిదుర్మార్గులను యపనిందెకుగూడ పాత్రులను జేసితిమని, మనము జింతించియు ప్రయోజనముండబోదు వీనిని (Vincennes) విన్సిన్నెసునగరునందు ఖయిదున నుంచుడు. వీనికి యోగ్యతాబుద్ధిగలుగునట్లు శ్రద్ధదీసికొనుడు. జదివికొనుటకు పుస్తకముల నిండు. వానికుటుంబికుల కీసంగతి దెలుపుడు. మిగతది సర్వము కాలచక్రమే,జేయగలదు. దీనివిషయమయి, ముఖ్యమంత్రితోనాలోచింపుడు. తగుసలహా నివ్వగలడు"

అని వ్రాసి ఆకాగితమును తిరుగ నంపియుండెను. ఈకుఱ్ఱవాడు నెపోలియన్ సామ్రాజ్య అంత్యదశవరకును ఖయిదున నుండియుండెను.

1811 సం॥ మార్చి తే 19 ది ఐశ్వర్యసంపదలనిగాని రాచపుట్టుకలనిగాని,చక్రవర్తిత్వమనిగాని, మినహాయింపులెఱుగని యాప్రసవవేదనలు మేరియా లూయిసా (Maria Louisa) చక్రవర్తిని నిదర్శించి,ఘోరముగ జుట్టికొని, మంచమునం బడవేసినవి.పదిరెండుగంటలకాల మీవిధమున ప్రసవవేదనచే బాధపడుచుండినది. ప్రక్కనునుండు వైద్యులు. మంత్రసానులు భయపడసాగిరి. అందులో నొకవైద్యుడు కష్టప్రసవమనియు తల్లిగాని బిడ్డగాని బ్రదుకుట దుస్తరమనియుం జెప్పెను.ఈకాలమందంతయు వెంబడియుండిన నెపోలియన్, తల్లిని గాపాడు డని జెప్పెను. అంతట నిది, యిదివఱకెన్నడు వినియుండనంతటి కష్టప్రసవమా? యని ప్రశ్నించెను.

"ఇట్టివి గొన్ని చూచితినిగాని బహుయరుదు" అని వైద్యుడనెను. 'మంచిది' ఒకసామాన్య బీదరాలి ప్రసవమందుంచు ధైర్యసాహసములే యుపయోగించి, రాణిగారను సంగతిమఱచి, పనిజేయుమని జెప్పెను. ఈయోచనగల సలహా సహాకారి అయి, సుఖప్రసవమయి యొక మొగశిశువు గలిగెను.

ఆడపిల్లయినచో 21 ఫిరంగులును, మొగబిడ్డడయినచో 200 ఫిరంగులును గాల్చు రాజాచారము ననుసరించి, యీశుభవార్త ఫిరంగుల ధ్వనిమూలకముగ నగరమందు దెలియజేయఁబడినది. ఫిరంగిధ్వని యగుటతోడనే సర్వజనులు నాలకించి లెక్కబెట్టసాగిరి. 21 అయిన తరువాత నేదో యొకకారణముచే, కొంచ మాలస్యమయినది. పట్నమంతయు నాతురతతో నిశ్చేష్టితముగ నుండిరి ఇంతలో 22-వ ఫిరంగి గాల్చబడినది. సంతోషించిరి 200 ఫిరంగులు గాల్చబడెను. ఆనాటి పురజనులసంతోషమునకు మేఱలేదయ్యెను.

ఈవర్తమానము సగమురాత్రికి జోసఫయిన్‌కు దెలిసి వెంటనే యొకయుత్తరమును వ్రాసిపంపెను. ఆవెంబడే యీవర్తమాన మెత్తికొని నెపోలియన్ వద్దినుండి భటుఁడరుదెంచెను. నెపోలియన్‌కు తనమీఁదిప్రేమ కానందభరితురాలయ్యెను ఈసంతోషవార్త దెచ్చినభటునకు, మొరాకోచర్మనిర్మితమగు నొకపెట్టెను, వజ్రములు చెక్కిన సూదియును, అయిదువేలప్రాంకులను బహుమాన మిచ్చిపంపెను

ఈకుఱ్ఱవాడు జన్మించి కొంతకాలమయినతర్వాత తానునుభార్యయు వానినిముందిడుకొని, ముద్దులాడుచుండువారు. ఆబిడ్డ చేతులఁబట్టికొనినడపించుచు, నేలబడిన నవ్వుచూ, కేకలువేయుచు, చప్పట్లుగొట్టుచు, నాపుత్రరత్నముతో నానందించుచుండిరి.

చిన్నవయస్సుననున్నపుడు, ఆ రాజపుత్రునికి విద్యాబుద్ధులు జెప్ప, మేడెండి మాన్‌టెసిక్యూ అనుయామెను, పాలకురాలుగ నియమించిరి ఆమె మహాపవిత్రనడవడిగల యోగ్యురాలు ఇట్టివారు అరడజన్‌మంది దేశమం దుండిరేని, యెంతయో దేశాభివృద్ధి గలిగియుండెడిదని నెపోలియన్ జెప్పుచుండెను. ఈ కుమారచక్రవర్తిని జూచుటకు వేనవేలుజనులువచ్చి దర్శించుచుండిరి. ఒకనాటిదినమం దీకుఱ్ఱవాఁడు పోఱుబెట్టి, పాలకురాలి మాటవినక ఆమెమీఁదికే తిఱుగఁబడెనట. అపుడు ఆమె గదికిటికీలన్నియు మూయించివేసెను. అకస్మాత్తుగ నంధకారమయినది. చూచి, ఏమిటిది యమ్మా, అని యనెనట. అందునకామె యిట్లాకుఱ్ఱవానికి జెప్పినది. "నిన్ను జూచుటకై అనేకులు కిటికీలవెంబడి వచ్చియున్నారుగదా! నీవింత కోపదారివని వారెఱుగకుండుటకై యిట్లొనర్చితిని. నీవొకప్పుడు వీరిని బాలించునవసర మేర్పడును నీవింత కోపదారివని వారెఱిగిరేని నిన్నేమనుకొందురు, నీవింత దుర్మార్గుడవని వారికి దెలిసినట్లయిన, రేపు వారు నీకు లోబడియుందురా?" అందుకొఱకిట్లు కిటికీలు మూయించితి ననెనట. అంతట నాపిల్లవాఁడు క్షమింపవేడికొని, యికముం దెన్నటికిని కోపపడనని వాగ్దానము జేసెనట. (చూచితిరా బిడ్డల నెట్లు బెంచవలయునో యెట్టి నీతిగఱపవలయునో.)

ఈ కుమారచక్రవర్తి (King of Rome) బుట్టినతరువాత, వీనికొఱకొక రాజభవనమును సీన్ నదీతీరమందు జీనావంతెన కెదురుగ గట్టింప దీర్మానించికొనెను. ఆ చుట్టుప్రక్కల నుండువాసస్థుల నివేశనములన్నియు విక్రయమునకు దీసికొనిరి గాని, యొకచోటు, పడవలలోనివారికిసముద్రముమీదబోయిసారాయినమ్మి జీవించువానిగుడిసె యొకటిమాత్రము, మిగిలియుండినది. వీని స్థళము 12 వందలఫ్రాంకుల విలువజేయునట్లు ఖరీదువేసిరి. నెపోలియన్ యేర్పఱచికొనియుండిన వైశాల్యవసతులకు, తన స్థళము ముఖ్యమని యీదుర్మార్గుడు దెలిసికొని, తన స్థళము 10 వేల ఫ్రాంకుల విలువజెప్పెను ఈసంగతి నెపోలియన్‌నకు జెప్పిరి. "విలువ జాస్తిఅయినను ఆబీదవాడు వానియిల్లువదలి పోవలసివచ్చును" గనుక యట్లే యివ్వమనెను ఈసంగతిదెలిసి ముప్పదివేలఫ్రాంకులఁ జెప్పెను. ఇదియుఁను వారితో మనవిజేసిరి. మనతో వాడు వేళాకోళము లాడుచున్నట్లున్నయది. అయినను విధిలేదు. అట్లనే యివ్వమనెను అంతట వాడు అయిదు లక్షలఫ్రాంకు లివ్వమనెను. ఈవర్తమానము నెపోలియన్‌కు జెప్పిరి. ఆయన కోపగించికొని, వానియిల్లు నా కక్కఱలేదు. అదియున్నచోటుననే యుండుగాక ! న్యాయచట్టములయందు నాకుండు గౌరవమునకు సాక్షీభూతమగు నొకశిలాస్తంభముగ నుండుగాక! అనిచెప్పి అక్కడనే దాని నుంచికొమ్మనెను. ప్లానుమార్చి ఆ స్థళమును విడచిపెట్టి, చుట్టును కట్టడము నారంభించిరి. సామానులు, పెంటలఁ మధ్య వీని స్థళముండినది. అపుడు వాడు తనదుర్మార్గమునకు జింతింపసాగెను.

నెపోలియన్ పదచ్యుతుడగుకాలమున కీపనులు జరుగుచుండినవి గాని శత్రువులు బడగొట్టి నాశనమొనర్చిరి

సిసిలి (Sicily) రాణిగారు, సిసిలిద్వీపములోని ఇంగ్లీషువారిని హత్యజేయ సిద్ధముగనున్నారనియు తనప్రయత్నము విఫలమయినచో, తలదాచికొనుటకు, నెపోలియన్, దేశమందు చోటిచ్చెనేని, వెంటనే యాపని కుపక్రమింతుననియు నొక సందేశ మంపినది. నెపోలియన్ యిట్టి నీచపుకృత్యములహర్షించువాడు గాడు. గనుక యీరాయబారినిబట్టి విన్‌సెన్నిస్‌నగరునందు ఖయిదులోనుండునట్లాజ్ఞాపించెను. అతను కారాగృహమందే చనిపోయి యుండెను.

నెపోలియన్ గృహస్థసౌఖ్యముల యిడించి, తిఱుగ కత్తిబట్టవలసివచ్చిన మహాఘోరరణమొకటి త్వరలో చదువరులు జదువగలరు.

ఏబది రెండవ అధ్యాయము.

(52)

ఫ్రాంసు రష్యాలకు విరోధకారణములు. రాణిగారితోగూడి దాడివెడలుట. నెపోలియన్ ప్రాణభయవిషయమయిన నిశ్చితాభిప్రాయము. పోలిసుమంత్రి కిచ్చిన సలహా.

స్వీడన్ దేశమం దొకపిచ్చి ప్రభువు రాజ్యము జేయుచుండగ, జనులు వానిని పదచ్యుతినిగ జేసి, బర్నదొట్టి (Bernadotte) యనువారిని సింహాసన మెక్కించిరి. ఈయన, పూర్వము నెపోలియన్ క్రింది సేనానాయకులలో ప్రముఖుడు. జోసఫ్ బోనపార్టి (నెపోలియన్ సోదరుడు) భార్యసోదరి, వీరిభార్య. ఈయనయందు, నెపోలియన్‌కు మంచియభిప్రాయము లేదుగాని, కరుణతో జూచుచుండెను. రష్యా చక్రవర్తి తాను టర్కిరాష్ట్ర మాక్రమించుటకు నెపోలియన్ సమ్మతింపని కారణముచే, విరోధాంకురము లేర్పడియుండినవి యెనిమిదిరోజులలో పారిసు విడిచివెళ్లే నని రష్యారాయబారి జెప్పెను.

గనుక సముద్రముమీద నింగ్లీషువారితోడను, ఉత్తరమున రష్యాసామ్రాజ్యముతోడను, దక్షిణమున ఇంగ్లీషువారిసేనలు ద్రవ్యము వీటిసహాయము లందుచుండిన స్పెయిన్ పోర్చుగలువారితోడను, పోరువలసివచ్చినది.

ఇప్పుడు ప్రతిరాష్ట్రమందును రెండుకక్ష్య లేర్పడియుండెను. రాజవర్గమొకటి. ప్రజావర్గమొకటి. ఈకడపటివర్గమునకు నెపోలియన్ ప్రబలుడయినందున యూరపు ఖండమంతయు వణకుచుండెను. ఇంగ్లండునందుమాత్రము ప్రజావర్గ మణగద్రొక్కబడి యుండినది.

నెపోలియన్ తన మిత్రమండలి సహాయముగోరగ, నందఱు సంతోషముతో సహాయపడ నుండిరి. అయిదులక్షలసైన్యములు సిద్ధముగ నుండినవి. ప్రష్యామాత్రము విధిలేకవచ్చి నెపోలియన్ పక్షము జేరినది. పోలండు నెపోలియన్‌ను గలిసినది.

అక్కడ రష్యాచక్రవర్తి బలముగా సేనను జేర్చి ఏప్రియల్ మాసమధ్యమునకే 'నీమెన్' నదీతీరములకు వచ్చి దండు విడిసియుండెను.

అంతట నెపోలియన్ పారిసునగరమున రాజప్రతినిధివర్గమును నిలుపించి, ఎవరెవరేయేవిధముగ వర్తింపవలసినయంశములను, యుక్తరీతుల సావధానముజేసి, మేనెల తే 9దీని నూతనరాణీగారితో ప్రయాణమాయెను. మార్గమునందు సాక్సని రాజధానియగు డ్రెస్డన్ నగరమందు, సేనలకు గావలసిన సామగ్రి, గుఱ్ఱములు, యుద్ధోపయోగపదార్థములు సంగ్రహించి యుంచిన యుద్ధసామగ్రి స్థలమగుటచేతను, ఆమార్గమున ప్రయాణము గావించెను. అక్కడ మామగారగు ఆస్ట్రియాచక్రవర్తియును, సాక్సని, బవేరియా, నేపుల్సు, వర్టెంబర్గు, వెస్ట్‌ఫాలియా, రాజులును, మఱికొందఱు ప్రభువులును, యీ నూతనగృహస్థుల నాహ్వానించి స్వాగతమొసగి విందులు చేసిరి. పదునాలుగుదివసములందుండి, సర్వసన్నాహముల సమకూర్చుకొని, మేనెల తే 29దీని డ్రెస్డన్ ప్రయాణమాయెను. డ్రెస్డన్ నుండి, యీవఱకె స్పెయిను సముద్రమునకు పంపియుండని మంచి మార్షలములను, సామాన్యులను, సిమెన్ నదీతీరమునకు పంపియు, స్పెయిన్ లోని యుద్ధక్రమమునుగుఱించి యుత్తరువు లంపుచుండెను.

ఒకనాటికాలమందు తన స్నేహితులతో ప్రసంగవశమున యుద్ధభయమును గుఱించి మాట్లాడినపుడీ క్రిందివిధముగ జెప్పుచుండెను.

> "యుద్ధమా నా ప్రాణభయకారణముగా గలదేదవా యేమి? శత్రుల బన్నుచుండిన కాలమందును యిట్లే నాప్రాణములెప్పుడో బలిగొనఁబడవలసినవి, హంతకులు నన్ను వెంబడించి పొంచియున్నారనియును వార్త లుండెడివి. ఒకవేళ వారు గాల్చియుండినను, నావెంబడియుండుభటుని కిగాని యుండు నేగాని నన్ను దాకియుండదు. ఆకాలమునాటికి బ్రహ్మ నాకు నిర్ణయించి వ్రాసియుండినవిధి వ్రాతనంతయు నేను పరిసమాప్తి గావించియుండను. నా అంత్యమెపుడో, యేమరణమునగనో, యంతవఱకును, నే నుండి తీరవలయును. ఆయంతము సమీపించిన యుత్తరక్షణమందు, యొక పరమాణువే, నన్ను జంపగలదు. అంతవఱకును, నేనీ భూమిమీదనుండి తీఱవలయునుగాని నానప్రయత్న

ములు నన్ను జంపజాలవు గనుక, నేను యుద్ధరంగమం
దున్నను పారిసులోనున్నను నాకంత ముఖ్యముగాదు
నాకంట సమీపించినపుడు, యొకజ్వరమో, గుఱ్ఱము
నుండి పడుటో, ఫిరంగిగుండు జేయగలపని జేసితీఱును.
మన కాలము సమీపించుచున్నది'' అని చెప్పెను.

పారిసు వదలివచ్చునపుడు, పోలీసుశాఖామంత్రిని పిలిచి, అందరియందును
మాదాక్షిణ్యములతో వర్తింపుమనియు, నిర్దయాక్రూరములవల్ల, ఏమేలును యెప్పు
ను గలిగియుండలేదనియు, అందులో పోలీసుశాఖవారు ముఖ్యముగ మర్యాదతో
ర్తింపవలయుననియు, విచక్షణరహితమగు పట్టుదలలం జేయవలదనియు, నీవు చలా
ంచుపనులయందు న్యాయమును, ధర్మమును నీవైపున నుంచికొని బనిజేయవలసి
యుండుననియు సలహానిచ్చి వెళ్లియుండెను

1812 సం॥ మేనెల తే 29 ది డ్రెస్డన్ నగరమువదలి ప్రేగ్ వఱకును రాణి
రితో వచ్చి, ఆమె నక్కడ దిగవిడచి, మందుగుండుసామానులు సేకరించియుంచిన
గ్జిక్ జేఱబోయెను.

ఏబదిమూడవ అధ్యాయము.

(5 3)

రష్యామీద దాడి విల్నానగరము వైటెప్స్, స్మోలన్‌నగరములగు ప్రయాణము. ఎడారికష్టములు. రష్యన్‌లు బాఱిపోవుట. మాస్కో జేరుట. నెపోలియన్ జ్వరబాధ. మాస్కో దహనజ్వాలలు ప్రాణములు దప్పించికొని బయటవచ్చుట. ఆహారలేమిడి పోలాండునకు తిఱిగి ప్రయాణము.

జూన్ తే 11 ది డాన్‌జిక్‌నుండి ప్రయాణమయి తే 12 దికి కానిగ్స్ (Konigsberg) జేఱగలిగెను. ఇక్కడ సామగ్రి సమకూర్చియుండిరి. ఆ రేయుంగలు సామానుల వినియోగించువిధమును, సైనికుల మజిలీలు, యేర్పాటుజేసి యుం వులిచ్చుచు తాముపోవు దేశములందు ఆహారపదార్థములు దొరుకుట దుర్లభమనియు దొరుకగలవేవియు చాలవనియు, గనుక సర్వము వెంటనుండవలయుననియు హెచ్చరించెను. నాలుగులక్షల ఇరువై వేల సైన్యముండినవి. దీనిని 13 భాగములుగ విభజించి ఒక్కొకభాగము నొక్కొకనాయకుని క్రింద నుంచియుండెను ఈ అయిదులక్షలం 80 వేల గుఱ్ఱపుదళమువారు. ఇదిగాక ఆఱువంతెనల గట్టజాలిన సామానులు, ముకుపయుక్తమగుసామానులు, వేలకొలది సామానుబండ్లు, లెక్కలేని యెద్దులమందలు వెయ్యన్ని మున్నూట ఆఱువైరెండుఫిరంగులు యుండినవి అన్నివిధములగు బండ్లు ఇరువైవేలబండ్లును, సామానుబండ్లను లాగునవిగూడ జేరి యెనభైయేడువేల గుఱ్ఱములుండినవి. ఈ మహాసన్నాహమంతయు గదలిపో నారంభించినది. అపుడు వేసవికాలము. ఆకాశము నిర్మలముగనుండి మంచిగాలి వీచుచుండినది. ఇట్టిమహాసైన్యములొక్కసారి గదలిపోవుట ప్రపంచమెన్నడును జూచియుండదు.

ఈసైన్యములు మూడుభాగములయి ఒక్కొకభాగమునకుమధ్య నూరుమైళ్లుండునట్లు ప్రయాణముజేయుచు, నది దాటవలసియుండుననియు, 'ఆ నీమెన్ —

రావల 100 మయిళ్లలోనుండు విల్నానగరమందు అందరుఁ జేఱవలసినదనియు హాజ్ఞాపించి పంపెను. రెండులక్షలజనులు చక్రవర్తి వెంటనుండిరి.

ఇట్లు ప్రయాణోన్ముఖులై పోయి, 1812 సం॥ జూన్ తే 23 ది సాయంత్రము న, సర్వసైన్యము లాగమ్యస్థానముఁ జేఱినవి. మఱునా డుదయమున, నెపోలియన్ మిత్తైన యొకప్రదేశమెక్కి, దుర్భిణితో నలుదిక్కులఁ జూచెనుగాని, ఆవలితీరమందు త్రువులపోబడి గానరాకుండెను. శత్రుసేనలుండుచోట్లు దెలియగల యొకమంటయుం గాడ, గానరాదయ్యెను.

నెపోలియన్ యిట్టి మహాసైన్యసమేతుఁడై వచ్చుటఁజూచి, వీరినెదిరింప సాధ్య ముఁగాదని సైన్యములు వెనుకమఱలున ట్లాజ్ఞాపించి, అట్లు తిఱుగుముఖమయి వచ్చు పుడు, తా వదలివచ్చు గ్రామములన్నియు గాల్చి, నెపోలియన్ కే యాహారపదార్థ ములుఁ దొరకకుండునట్లు, నిర్జనుష్యమగు యెడారిగఁ జేసిరావలసినదిగ, రష్యాచక్ర ర్తి యాజ్ఞాపించి యుండెను.

గనుక నెపోలియన్ తక్షణమే, మూడువంతెనల గట్టించి, తెల్లవారునప్పటికి న్యముల యీ 'నీమెన్' నదినిఁ దాటించియుండెను సైన్యములు సామానులన్నియు టుటకు రెండురోజు లహర్నిశలు సరిపోయినవి. పాఱిపోయెడు రష్యన్ సేనల వెంబ చి బోవుచుండిరి.

ఈ విల్నానగరము, పూర్వపు పోలండురాష్ట్రమునకుఁ జేరినదై, రష్యాచక్రవర్తి చికొనియుండినభాగమునకు రాజధానిగ నుండెను ఆపురజనులు నెపోలియన్ను రవించి, యాహ్వానించి, రష్యావారిచే తాము చెప్పరానిబాధల నొందుచుండిన ను, విన్యాయముగాని, ధర్మముగాని, యనుమతిగాని లేనిదే, తమదేశము రష్యాలో కొబడినదనియు, రక్షింపుమనియు బ్రార్థించిరి.

నెపోలియన్, యీ విల్నానగరమందు 18 రోజులుండి, సర్వము సమకూర్చికొ జూలైనెల సగపడునప్పటికి, మేతలేక, పదివేలగుఱ్ఱములు నశించినవి. అప్పటి యుద్ధమయినను యాడనప్పటికిని, 25 వేల సైనికులు చికిత్సాలయముల నుండిరి.

కాలయాపన జరిగించి, తనసేనల పూర్తిగ మరలించుకొనుతలంపున, సంధి గోర చియున్నట్టు, రష్యాచక్రవర్తి రాయబారి నంపియుండెనుకాని నెపోలియన్ సమ్మ ంపకుండెను. రష్యాచక్రవర్తి యిక్కడికి 150 మయిళ్లదూరమున దేశమధ్యలోనుండు స్సా' (Drissa) యందు తనసేనల గూర్చుచుండెను. నెపోలియన్ సేనలు, మఱి పోవు రష్యన్ సేనల దఱుముచుండినవి. ఈ పోవుటలలో ఒకటిరెండుమారులు చిన్న ులు జరిగించుచు వెళ్లుచుండిరి. ముందు సాగిపోవుచు వెనుకనుండు గ్రామములను,పట్ట

ణములను పరిపాలములను, గాల్చివేయుచు బోవుచుండిరి. ఫ్రెంచిసేనలు డ్రిస్సా స
పించుచున్నవని దెలసి, ఆ స్థళమువదలి, రష్యాసేనలు వెడలిపోయి అక్కడికి నూ
ఱుమైళ్లదూరమున నుండు 'వైటెపు' (Witepsk) లో శిబిర మేర్పరచికొనెను. ఈ
రమును, ఎత్తైనప్రదేశమునుండి దుర్భిణితో నెపోలియన్ జూడగ, నిదియొక సుం
మయిననగరముగ నుండి, దీనికిసమీపమున డ్వైనా (Dwina)నదీతీరమందు ర
సేనలున్నట్టు గానబడినవి. ఇక్కడ, నది విశాలముచు లోతుగనుండుటచే రక్షణ
ముగనున్నట్లు రష్యాచక్రవర్తి భావించియుండెను.

ఫ్రెంచిసేనలు బయలుదేరినవి. నెపోలియన్ తన సైన్యభాగములు పలు త్రో
రావలసినదిగ జేసియుండిన యుత్తరువుమేరకు సరిగ నిర్ణయదినమున నిర్ణయగం
సర్వసైన్యములు వైటెప్‌నగర గోడలక్రింద, వేఱువేఱుమార్గముల వచ్చి గలిసికొనిన
సర్వసైన్యములు నిశ్శబ్దముగ, వారివారి నిర్ణయస్థానముల, ఏర్పాట్లప్రకారము
విడిసియుండిరి.

రష్యావారును ఎదుట నదీతీరమందు సన్నాహముల జేయుచుండిరి. రేపు
యముగ ఘోరయుద్ధము జఱుగునని దలచి, యారాత్రి యెవరుగాని నిద్రాహార
లేక, సర్వ మాయత్తపఱచుచుండిరి. తెల్లవారినది నెపోలియన్ గుఱ్ఱమెక్కెను. జూ
నప్పటికి పూర్వదినమందు శిబిరమునందు నొకపురుషైన యగుపడదయ్యెను.
వా రేమార్గమున బోయినది గూడ దెలియకుండునట్టి నేర్పుతో, నిశ్శబ్దముగ
సేనలు వెళ్లి పోయియుండినవి.

గనుక నెపోలియన్ సేనలు నిరాటంకముగ నాపురప్రవేశము జేసిరిగాని
ణము పాడుబడియుండినది. ఆహారయోగ్యమగు నొకవస్తువు గూడ గానరాదయ్యె
ఆపురజనులు పఱుగెత్తిపోయిరో లేక రష్యావారు దఱిమివేసిరో తెలియదు
నిర్మానుష్యముగ నుండినది. నెపోలియన్ కలవరపడసాగెను. అంతమెఱుగ
మహోద్యోగాదిదేశములో, నెపోలియన్ యుండునట్లు దటస్థించినది. జను లగుపడు
పదార్థములులేవు. మేతజిక్కక గుఱ్ఱములు చనిపోవుచుండినవి. టిల్‌సిట్ దాటక
టికే 500 మయిళ్లప్రయాణముఁ జేయుటేగాని, శత్రువు లగుపడకుండిరి. వారిని గ
నుట కెంతదూర మేగవలసియున్నదో తెలియదయ్యెను. వేసవికాలము సగముఁ
పోయినది ఇప్పటికేమియు జరిగినదిగాదు. ఈ పరిస్థితులలో, యుద్ధసభ నాహ్వానిం
యాలోచించిరి. ఆహరాలుకాల మెచ్చుపఱుకును, యక్కడనిలచుట యుక్త
ఇందునకు, నెపోలియన్ యంగీకరింపక, మనసేనల గౌరవప్రతిష్ఠల నిలిపికొనుట
ఖింతదూర మేగుచెంచినందునకును, నేదోనొకటి జేయవలయునని జెప్పెను.

రష్యాచక్రవర్తి అక్కడికింకను, 100 మయిళ్లదూరములో కోటగోడలచే సురక్షితమగు (Smolensk) స్మోలెన్ పట్టణమందు, దండువిడిసియున్నాడను వర్తమానమొచ్చినది. గనుక ఆగష్టు తే 13 ది తిఱుగ సేనలనడిపింప బ్రారంభించెను. ఈదఫా, తనసేనలు పలుమార్గములవెళ్లి రష్యావారు పాఱిపోకుండ యడ్డుపడున ట్లేర్పాటుగావించి పంపెను తే 16 ది ఉదయమునకా నగరగోడల సమీపమందుండెను. ఒకదిబ్బనెక్కి శత్రుసేనలజూచి సంతోషించెను. యుద్ధ మారంభ మయినది కోటగోడలెత్తును బలిష్టమును గలవి. యుద్ధ మగుచుండగ, రాత్రి అయినది చీకట్లు గ్రమ్మినవి. పోటు మాత్ర మొక్కరీతిన జరుగుచుండినది. సగము రాత్రి యగుసరికి, దట్టమయినపొగ నగరమం దెల్లెడల లేచి, భగ్గున మండసాగినది నెపోలియన్ తనడేరావాకిట కూర్చొని, ఆభయంకరజ్వాలలం జూచి, విసూవియస్ అగ్నిపర్వతము నేపెల్సుపురవాసుల గాల్చిన మంటలా యున్నట్లున్నవని జెప్పెను.

తే 18 ది రాత్రి రెండుగంటలకు ఫ్రెంచిసేనలు కోటగోడల త్రోవలేర్పరచికొని, ప్రవేశించిరిగాని నగరము వదలబడియుండినది. చచ్చిన చావనున్నవారితో మాత్రము నిండియుండినది. ఆ నగరస్థితివర్ణింప నసాధ్యముగ నుండినది.

ఉదయమున నెపోలియన్ ప్రవేశించి, యొకపురాతన గోపురమెక్కి, దుర్భిణితో జూడగ దూరములో నొక రష్యన్ సేనాభాగము సెంట్ పీటర్స్ బర్గుమార్గముననూ, మఱియొకభాగము మాస్కో నగరమార్గముననూ, బోవుచుండుట జూచెను. మాస్కో నగరమార్గమున బోవుసేనల దాకుటకు 'నే' గారిని నియమించి సైన్యములతో పం యుండెను. ఈస్మోలెన్ నగరమందు ఒక రష్యా పౌరోహితుడుమాత్రము. చనిపోవువా యుపదేశమంత్రములు జెప్పుట కుండియుండెను ఈయనకు, నెపోలియన్ ఏక రాక్ష సావతారమనియు, ప్రపంచమును నెత్తురు, దుఃఖములపాలుజేయ వచ్చినాడనియు బోధించిరట ఆయన నెపోలియన్ వద్దికి గొనిరాబడెను ఆఁను నిర్భయముగ నెపోలియన్ను' నిందించియుండెను. అంతయు విని, కరుణారసముప్పొంగి యాయననాదరించి, ఆ రష్యన్ దుర్మార్గు లిట్లు పవిత్రదేవాలయములు, మందిరములు నాశన మొనర్పకుండినట్లయిన, అన్నియును తనసేనలు రక్షించియుండెడివనియు, అందరమును క్రిశ్చియన్ మతస్థులమనియు, వారిదేవుడే తనకును రక్షకుడనియు, జెప్పి వీరివెంట రక్షకభటుల నిచ్చి గుడికంపియుండెను. అక్కడవెళ్లి, నెపోలియన్ను తానుజూచి మాట్లాడితిననియు, తమకు మోసముజేసి, ఆయన క్రూరుడని జెప్పిరేగాని, నిజముగాదనియు, వారికి తమమీద విరోధ మేమియు లేదనియు రాచవిషయ మగువిరోధము, రష్యా సైనికులమీద నేగాని

పురజనులమీదగాని, యాడువారిమీదగాని, బిడ్డలమీదగాని, వారు చేయెత్తెడువారు గారనియు, నచ్చజెప్పి నెపోలియన్‌కు వందనముల లర్పించెను.

ఈవిధముగ పాఱిపోయెడువారిని వెంబడించుటలో కాలముగడచి, అంతటను జయప్రదముగ నుండినను, అపజయముకన్న ఘోరమగుబాధ లేర్పడినవి. పాడుఁబడిన విశాలదేశముమాత్రము శేషించి, యాహారములు లేకుండుటచే, సైన్యములు నానాటికి క్షీణించుచుండినవి స్మోలన్ పట్టణమందు గాలినవిపోను, 15 యిండ్లుమాత్రము నిలిచి యుండినవి. అందులో రోగులు, సైనికులు తలఁ దాచికొనుచుండిరి. అనేకులను విల్నా, వైటెప్‌నగరములలో విడిచి రావలసినవారైరి గాయపడినవారికి కట్టుగుడ్డలు లేక, డాక్టరులు తమగుడ్డలఁ జింపియు, ఇవియునుఁ జాలక, కాగితములఁ జుట్టియు, అవియునుఁ జాలక చెట్లపట్టలు బెట్టియు, కట్లుఁ గట్టుచుండిరి ఉన్నచోటనుండుటా, నాశనహేతువుగ నుండెను. ముందునకు సాగుటా, సాధ్యముగా దయ్యెను. అలెగ్జాండరు అక్కడికి 500 మయిళ్లదూరముననుండు మాస్కోనగరమునకుఁ బోవుచుండెను. గనుక నెపోలియన్ మాస్కో చేఱదలఁచెను. పురాతననగరమై మూడులక్షలప్రజలుగల రాజధానిని గాల్చి నాశన మొనర్పవెఱతురనియు, అక్కడకిఁ జేఱితిమేని యాహారపదార్థములు పుష్కలముగ దొరుకగలవనియు, అక్కడ శ్రమదీర్చికొనవచ్చునని దలచి, సైన్యముల నడపింపసాగెను.

అలెగ్జాండరు కొద్దిరోజులా మాస్కోనగరమందుండి, నెపోలియన్ యిక్కడికి ఱుదెంచి నగరము దీసికొనునట్లాయెనా, నగరమును గాల్చిరండని చెప్పి, యేర్పాట్లుఁ జేసి, సెంట్‌పీటర్సుబర్గునకు వెళ్లిపోయి యుండెను.

నెపోలియన్, ఆగస్టు తే 28 ది బయలుదేరి, ప్రతిదినమును మార్గమున శత్రువులతో బోరాడుచు, సెప్టంబరు తే 4 ది వఱకు ప్రయాణముజేయగా, 'బోరాడినో' యనుగ్రామము జేఱగలిగెను ఇక్కడ లక్ష యిరువైవేల సైన్యము రక్షణస్థానము లేర్పఱచికొని, శత్రువులనెదిరింప సిద్ధపడియుండినవి ఫిరంగుల ఎత్తైనప్రదేశముల నుంచి యుండిరి. పార్శ్వములనుగూడ నట్లే ఫిరంగుల నమర్చియుండిరి.

ఒకలక్ష ఇరువైవేల ఫ్రెంచిసైనికులు, పలుత్రోవలవచ్చి యీచోటుననే గలిసిరి. నెపోలియన్ ముందుగ గుట్టమెక్కిపోయి శిబిర స్థలనిర్దేశముం జేసి, రేపు యుద్ధమగునని సైనికుల బురికొల్పి, ఆరాత్రిలోఁగడవలె, శత్రువులు బాఱిపోకుండుటకై తగు యేర్పాట్లు గావించి ఆ చలిరాత్రి చీకటిలో సకలసేనాముఖములకు, దగు యుత్తరవుల వ్రాయించుచుండు నా సమయమందు హఠాత్తుగ స్పెయిన్‌లోని సలమాన్కావద్ద

యుద్ధముజరిగి, ఫ్రెంచివా రోడిపోయి రనియు, రాజధానియగు మాడ్రిడును, ఇంగ్లీషు సేనాని 'లార్డువెల్లింగ్టన్' యాక్రమించినా డనియు, వర్తమాన మొచ్చినది.

ఆవల మఱికొన్ని నిమిషములకు వచ్చియుండిన జాబులలో, రష్యాకును టర్కీకిని సంధి జరిగినదనియు, అక్కడనుండిన రష్యన్ సేనలు స్వదేశాభిముఖులయి వచ్చుచున్నా రనియు, మఱియొకవర్తమాన మొచ్చినది ఈసేనలు డాన్యూబ్ నదిమీదుగ వచ్చి ఎదురుదాక నున్నవనియుగూడ దెలిసినది.

ఇంతేగాక నీమధ్య స్వీడన్ పాలకుడుగ నెన్నుకొనబడిన 'బర్నదొట్టి' ద్రోహుడై, తన సైన్యములతో నెపోలియన్ శత్రువగు రష్యాకు సహాయపడి యున్నాడనియు దెలిసినది.

ఇట్లు పలుచోట్లనుండి వర్తమానములు వచ్చి చింతాలోలుడయి యుండగ మెరియాలూయిసారాణిగారు కుమారచక్రవర్తిగారి విగ్రహ మచ్చుబోయించి, పెట్టెలో భద్రపఱచి పంపిన పెట్టెనొక భటుడు దెచ్చి సమర్పించెను. ఈస్థితులలో నా పెట్టెను దెఱపించడనుకొనిరిగాని, వెంటనే దెఱపించెను బిడ్డ యుయ్యాలలో గూర్చొని యొక గంటయు గిన్నెయు ముందిడుకొని ఆడుకొనుచున్నట్లు యావిగ్రహ ముండినది దానిని కుర్చీమీదనుంచి, అందరు జూచునట్లు గావించి, కొన్నినిమిషములుంచి "దీనిని దీసివేయుండు. జాగ్రతగనుంచుడు. వీ డప్పుడే యుద్ధభూమిని జూచుచున్నవాడు" అం జెప్పెను.

ఆరాత్రి నెపోలియన్ నకు శిరోభారమును జ్వరముు గలిగి, రాత్రి అంతయు దాహముగ నుండినది. ఉదయమున జఱుగనున్న యుద్ధములో, బడలియుండిన తన సైన్యము లెట్లుపోరాడగల వని జింతించు చుండెను. ఇట్లుండియు, సైన్యములకాహారము లందినవో లేవో యని బయటవచ్చి విచారించి, తిఱుగ పోయి బరుండెను. న్నినిమిషముల కొక రక్షకోద్యోగి బోవునప్పటికి, లేచికూర్చొని, ముఖమును చేతులతోగప్పి విచారములో నుండెను.

తూర్పు రేఖలు తెల్లవారకముందే గుఱ్ఱ మెక్కియుండెను. శత్రువులు దగునన్నాహములో నుండిరి. యుద్ధ మారంభమయినది. ఉదయము అయిదుగంటలమొదలు మధ్యాహ్నమువఱకును, యుద్ధము పోటుఁబాటులుగ నుండినది. ఒకసైన్యభాగమునకు నాయకుడగు 'డావవుస్ట్ (Dawoust) ఎక్కిన గుఱ్ఱము గుండుదెబ్బచే తునకలయి, యాయన క్రిందపడి చనిపోయినట్లు వర్తమాన మొచ్చినది. ఇంతలో తిఱుగ యనలేచి సజీవుడుగ నున్నాడని వర్తమాన మొచ్చినది విని సంతోషించెను.

మఱియొకసేనాని (Rapp) రాప్ గారు నాలుగు దెబ్బలు దిని నెత్తురుగారు చుండగ గొనిరాబడెను నెపోలియన్ ఇరువదివేల యుద్ధాగే)సరుల వెంటనిడికొని యుండెను ఒక సేనానివచ్చి వీరిని పంపవలసినదిగ గోరెను. "అట్లుగాదు యుద్ధకాల మింకను రాలేదు. అది యిక రెండుగంటలకు రాగలదు. అపుడే వీరిసంపుదును. ఆసేన లిప్పటికి జాలును." అనెను

పోటు ఘోరముగ నుండినది. ఆదినమాతయిం యుద్ధము జఱుగుచుండినది సూర్యాస్తమయమగుసమయమందు, రష్యాసేనలు క్రమేణ వెనుకకు మఱలు టారంభించి వెళ్లిపోయిరి.

ఆసాయంత్రము జయమే లభించియుండినను సంతోషమనుమాట లేదయ్యెను. చుట్టునుండిన వారి తమ్ముడో, అన్నయో, కుమారుడో, స్నేహితుడో యెవరోనొకరు జనిపోయి అందరు దుఃఖములో నుండిరి నలుబదిముప్వ రుద్యోగులును, ముప్పదివేల సైనికులును జనిపోయియుండిరి. ఈ 'బోరోడినా' యుద్ధములో జయమే గలిగినను, యిది పారిసునకు మరణవార్తలు మాత్రమే గొనిపోగలిగినది

యేబదివేల రష్యాసైనికులు యుద్ధరంగమందు నెత్తురులో మునిగి జనిపోయి యుండిరి రాత్రి అయినది. హతశేషులగు సైనికులు గంధకపుపొగలతో ముఖములు నల్లనై నెత్తురు మరకలతో, చచ్చినవారి సంచులలోని యాహారముల వెదకుచుండిరి. గాయపడి ప్రాణములుబోనివారు తిన్నగ జరిగి, పల్లముగ నుండుచోట్లకు దొర్లిపడి యుండిరి. అనేక మయిళ్లపొడుగున, కొండలు, యడవులు, మైదానములు, పీనుగ పెంటలుగ నుండెను. తమనెవరైన వెనకి దీసికొనిపోవువఱకు, అనేకులు కాళ్లుదెగియు, చేతులుదెగియు, అల్లాడుచు పడియుండిరి. కొందరు కాళ్లురెండును, చేతులును దెగి, ప్రాణములతో నల్లాడుచుండిరి ఒక రష్యన్ సైనికుడు గాయపడి, చనిపోయియుండిన గుఱ్ఱపుకళేబరములో దాగి, దానిమాంసమునే యాహారముగ దినుచుండెను (జూచితిరా యుద్ధమన నెట్టిదో! యుద్ధమెటువంటిదో ప్రత్యక్షముగ జూచినట్లు చదువరులకు బోధపడుటకై యీయుద్ధవిం తవిపులముగ వ్రాయబడినది)

నెపోలియన్ యేడురోజు లీవిధమున శత్రువుల వెంబడించి నడిమి తఱిమి, ప్రయాణములు జేయగ, సెప్టంబరు తే 14 ది మాస్కోను సమీపింపగలిగెను ఆ పుర సమీపమునకు వచ్చుసరికి, నగరము విడిచిపెట్టబడి నిర్మానుష్యముగ నున్నదనువార్త ... ంచివారు నగరప్రవేశ మగుటతోడనే, పట్టణము పరశురామున కాహుతి జేయవలసిన ... రుదుర్మార్గులగు ఖయిదీల కాజ్ఞాపించి వెళ్లియుండిరి. వీరుమాత్రమె

నగరవీధుల యగుపడుచుండిరి. ఆ విశాలనగరమంతయు విడిచివెళ్లుదురని నెపోలియన్ దలచియుండలేదు. ఇట్టికార్యము మఱియొకరు జేయజాలరు. నూఱువేల నిర్భాగ్యులగు పురజనులు,రష్యాసైన్యములు బయట వెడలగొట్టగ, యాడవారు, పిల్లలు, ఆకలిచే చలిచే నడవులలో జనిపోయిరి.

ఇట్టి నిర్మానుష్యమగు పాడుపట్టణము ప్రవేశింపనొల్లక, పురమువెలుపల నొక యింటిలో నెపోలియన్ బసజేసెను సైన్యముల బిలుపించి, దోపిడులు జఱుగగూడదని యుత్తరువు జేసెను. నివసించుటకు యిండ్లకొరకును, ఆహారపదార్థములకొరకును సైనికులు నగరమున ప్రవేశించిరి. అనేకమంది స్త్రీలు వారివారినగలను, వ్యాపారస్థులు వారివారి బంగారు వెండినాణెములను, బల్లలమీద నెక్కడివక్కడనే యుంచి వెళ్లియుండిరిగాని, యాహారపదార్థము లొక్కటియుం గానరాకుండెను. ఆరాత్రి నెపోలియన్‌కు నిద్ర బట్టకుండినది. పారిసునుండి 2000 మయిళ్లు వచ్చియుండెను. ఏదో నొకగొప్పయనర్థము రాగలదని మనసు కలవరపడుచుండెను. రాత్రి పలుమారు లేచి ప్రమాదమేమయిన పట్టించెనా యని యడుగుచుండెను ఉదయమున లేచి, ప్రయాణమయి, రష్యాచక్రవర్తులు నివసించియుండిన 'క్రెంలిన్' భవనము జేఱియుండెను. దానినే తన ముఖ్యశిబిరముగ నుంచికొనెను సైన్యములు నగరమందలి పెద్ద కట్టడముల నుండిరి. ఆకాలమందును సంధిగోరి రష్యాచక్రవర్తిగారి కొకజాబు వ్రాసియుండెను.

ఇట్లుండగ, పాఱిపోయినజనులు షుమారు ఇరువదివేలమంది హీనకులస్థులగు మొగవారు, స్త్రీలు, తిన్నతిన్నగ నగరములోనికి వచ్చుచుండిరి. అపుడు విడుదల చేయబడిన ఖయిదీలు పదివేలమంది, వీధుల సంచరించుచుండిరి.

ఈజనులు దొంగతనముగ, భవనముల క్రింద గోతులు త్రవ్వి వాటిలో మందు గుండుసామానుల నుంచుచుండిరి. నెపోలియన్ తన సిబ్బందితోగూడ నివసించియుండు నగరు క్రింద గొయ్యిత్రవ్వి తుపాకిమందు బోసి యాభవన మెగురగొట్టి పాడుజేయ ప్రయత్నములు జేయబడియుండెను. గోళములు, మందు, అక్కడక్కడ పూడ్చియుంచిరి. నీటిసోనలు గొట్టములు నాశనము జేసియుండిరి అగ్నిజల్లార్చు యంత్రములు విఱుగగొట్టబడియో, లేక దూరమునకు గొంపోబడియో యుండినవి. ఈ దుర్మార్గము లన్నియు, దొంగతనముగ నేరవేర్పబడియుండుటచే, ఫ్రెంచిసేనలు గందరగోళముగ పట్టణమున ప్రవేసించుకాలమందు, వీటినంతగ గమనింపరైరి అయినను పట్టణము తగులబడునను పుకారాలుమాత్ర ముండినవి. ఆదినము యేతొందరయును లేక నెమ్మదిగ గడచిపోయినది. రాత్రి అయినది. ఆకాశము మేఘాచ్ఛాదమయి

చీకటిగ నుండినది. ఆనగరమందలి యిండ్లన్నియు, కొయ్యసామానులతో గట్టబడి నవి. ఆరోజు 1812 సం॥ సెప్టంబరు తే 16 ది సగమురాత్రి యగుసరికి, నెపోలియన్ మనోదేహము లలసటచెంది విశ్రాంతిగోరి పరుండెను. ఆనగరి బురుజులనుండి భోరున గాలి గొట్టుచుండినది. అకస్మాత్తుగ, "మంటలు, మంటలని" కేకలు వినబడినవి. తూర్పు దిశయందు పెద్దమంటలు, పొగ, రవలు, యాకాశమున కెగబ్రాకుచుండినవి. ధమిా లున గోళములు ప్రేలుటతోడనే, యిండ్లు గూలుచుండినవి. కొన్నియిండ్ల పైకప్పు సామానులు, గోడలు, రాళ్లు, ఆకాశములో యెంతయో।యెత్తునకెగిరి క్రిందబడుచుండి నవి. ఇండ్లు గాలుచుండగ వాటిక్రిందనుంచబడిన గోళములు ప్రేలి, కాలెడుమంట లతో నాదూలములు, వాసములు, యెంతయోదూర మాకాశమునకెగిరి, ఆకాశ మందలి దివిటీలవలె పోయి మఱియొకచోట బడి అక్కడనుండుయిండ్ల గాల్చుచుం డెను ఈవిధమున యన్నివీథులలోను, అన్నికట్టడములును గాలుచుండెను. కొన్నినిమిష ములలోపల నగరమంతయు నొక యగ్నిసముద్రముగ నుండినది. తే 17 ది పగలును యారాత్రియు,గాలి భోరునగొట్టుచుండుట చే మంటలు ప్రబలించుచుండినవి. ఆరాత్రి యాకాశమందు వివిధరంగులతో మంటలు ప్రజ్వరిల్లుచుండినవి. ఫ్రెంచిసైనికులు కొందరి దుర్మార్గులనుబట్టి యామంటలలోబడవేసిరి అనేకులుచుట్టునుదహనజ్వాలలచేజుట్టి కొనబడి త్రోవలేక చనిపోవుచుండిరి. అనేకమంది స్త్రీలు ఇద్దరు ముగ్గురు బిడ్డలనెత్తికొని పాఱిపోవుచుండగ, త్రోవలో మంటలలోజిక్కి జనిపోవుచుండిరి. ముసలివాండ్రు గా ములుగాలి యూగులాడుచు నడచునపుడు, మంటలు పైనగ్రమ్మికొని జనిపోవుచుండిరి. ఈసమయమందు నెపోలియన్ యును సైనికులును, యితరజనులను గాపాడుచుండిరి.

అంతట నెపోలియన్ బసజేసియుండిన నగరుగాల నారంభించినది. నగరి సింహద్వారములు మండసాగినవి. మంటలు జుట్టికొనినవి మార్గము లేదయ్యెను. వెదు కగ నొకదిడ్డికంత యుండినది దానిగుండ నెపోలియన్ యును శిబ్బందియు తిన్నగ బయట రాగలిగిరి అట్లొచ్చుసరికి, పొగగ్రమ్మికొని మార్గము గానరా దయ్యెను. యీాపిరి దిప్పికొనజాల కుండిరి. నెపోలియన్ కును సిబ్బందికిని త్రోవజూపుచు బోవువాడు మార్గముదప్పి, తోచక నిలువబడెను. అందరును కాల మాసన్నమయిన దను కొనిరి. అపుడునుగూడ నెపోలియన్ తన సహజధైర్యముతో నెమ్మదితో నుండెనేగాని కలవరము జెందడయ్యెను వీరిట్లు త్రోవదెలియక జిక్కియుండు యీాసమయమందు, ఫ్రెంచిసేనాని (Marshal Davoust) మార్షల్ డావవున్ట్, కొందరిసైనికుల వెంట దీసికొని, యామంటలలో నెపోలియన్ ను వెదకుచు వచ్చుచుండెను. ఆయనమ ఖము నా వెలుతురులో నెపోలియన్ జూచి యుభయులును గలిసికొనిరి. నెపోలియన్

గ్నాలింగన మొనర్చి, తిన్నగ దప్పించికొని పురబహిః ప్రదేశమునకుం జేరియుండిరి. ఈ నగరమునకు మూడుమయిళ్ల దూరమున, 'పిటోస్కాయి' యను రాజభవన ముండగ, నెపోలియన్ అక్కడకుపోయి బస జేసెను.

తే 19 ది మాస్కో దహనజ్వాలలు క్రమేణ నశించినవి. పురాతనమంది రములు, రాజభవనములు, పెద్దమనుష్యుల గృహములు, బీదవారిగుడిశెలు, దేవళములు, యారాధన మందిరములు, పూర్వులసమాధులు, భవిష్యత్ పురజనులుగానున్న బిడ్డలు, రియుయ్యాలలు, యింతేల యిది యదియను భేదములేకుండ, సర్వ మాయగ్నిహో త్రున కాహుతియై, యొకానొక కాలమందు మాస్కో ఔన్నత్యస్థితియం దుండెనను ప్రఖ్యాతిమాత్రమే శేషించి, ప్రత్యక్షస్థితి సర్వము నశించినది.

ఫ్రెంచి సేనలు నగరము వెలుపల నుండిరి. వారు, యీ కాలిపోయిన 'మహాగని' మొదలగు విలువగలకఱ్ఱలలో చలిమంటలు వేసికొనుచుండిరి.

రాజాంతఃపురమందలి పరజాలు, తివాసులు, కుర్చీలు, సోఫాలు, సైన్యములు బరుండుటకును, కూర్చొనుటకును, యుపయోగించుకొను చుండిరి. కాశ్మీరదేశపుశాలు వలు, సైభీరియాకంబళ్లు, పరిషియా, హిందూదేశమందలి ముత్యములు, రత్నములు, సర్వము నేలమీద పాఱవేసియుండిరి గాని, తినుట కాహారము లేదయ్యెను. వెండిప ళ్లెములలో, గుఱ్ఱపుమాంసమును, బూడిదె నిప్పులలోగాల్చి పెట్టికొని దినుచుండిరి ఇక్కడికి నీమెన్ వేయిమయిళ్లును, అక్కడినుండి ఫ్రాంసుయెల్లలు వేయిమయిళ్లును కల్ల రెండు వేలమయిళ్లలో నుండిరి.

నెపోలియన్, యీ పాడుబడినపట్టణముఁ బాలించుటకును, సైన్యములసౌక ర్యము లొడగూర్చుటకును తగుయేర్పాటులయందును గడపుచు, రష్యాచక్రవర్తికడ కొక యుబారి నంపించెను. అందునకు జవాబురానందున, అక్టోబరు తే 4 దిన కవుంట్ లారిస్టన్ అనువారిని బంపించెను. వీరు చక్రవర్తిని సందర్శించుటకు సెలవుచీటి నివ్వ రి. ఆయధికారి యీప్రుత్తరమును తా నంపెదననిమాత్రముఁ జెప్పిపంపెను.

ఈపరిస్థితుల నాలోచించి, నెపోలియన్ మాస్కోనువదలి, పోలండునకు మఱలివచ్చునట్లు దీర్మానించికొనెను.

ఏబదినాలుగవ అధ్యాయము.

(54)

మాస్కోనుండి మఱలుట. మార్గకష్టములు. తీవ్రమగు మంచు గురియుట. సైన్యనాశనము, పారిసు వర్తమానములు కుట్రలు. పారిసు జేఱుట.

మాస్కోపట్టణమందుండిన నాలుగువారములును, సేనలకాహారములు సేకరించుటలోను, రోగులచికిత్స జేయించుటయందును గడచిపోయినవి. రష్యాచక్రవర్తి సంధి ప్రయత్న మేమయిన జేసెడునోయని దలచియుండెను. ఇంతలో అక్టోబరు తే 13 ది బలమయిన మంచుగురిసి, భూమియంతయు తెల్లగ నుండియుండినది. ఇది జూచి, త్వరగ ఈదేశమువదలి వెళ్లవలెను గాని, యీప్రయత్నము శత్రువులకు దెలియకుండ జరుగవలసియుండెను. స్మోలెన్ నగరమునకు దిరుగ వచ్చుటకు, వేఱుమార్గమున బయలుదేర నిశ్చయించి, అక్టోబరు తే 18 ది సేనల గదలించెను తే 19 ది ఉదయమున మాస్కోవదలి, సైన్యములముందు తానుపోవుచు, అక్కడికి 100 మయిళ్లలో నుండు కలాగా నగరము జేఱవలయునని చెప్పెను. 'మార్టియర్' (Mortier) అను సేనానితో సైన్యములు పూర్తిగ పట్టణము విడచువఱకును అక్కడవుండ నియమించి వా క్రిందివిధమున యాజ్ఞాపించెను.

"రోగులను, గాయపడినవారిని ముఖ్యముగ గమనింపవలయును సామానులబారవేశి యా బండ్లమీద వారి నెక్కింపుము. ఆవశ్యకమయినయెడల మాగుఱ్ఱములను వారికి వదలుడు. మొట్టమొదట నధికారులు వారివారి గుఱ్ఱములవదలి పాదచారులు గావలెను. అవి చాలకుండెనేని, గుఱ్ఱపురౌతులును, గుఱ్ఱముల వదలి, వాటిమీద రోగులను గాయపడిన వారి నెక్కింపవలయును. సైన్యనాయకుల నందరిని

గురించి యిట్టి దాక్షిణ్యావశ్యతను, నాయుత్తరువును
వారికి దెల్పుము"

అనిచెప్పి వెళ్లిపోయెను. సైన్యములవెంబడి వచ్చువారే పలభయుడేలమంది యుండిరి.

ఈసైన్యములును, సామానులును, వస్త్రములును మాస్కోయందు దొరికిన సర్వవిధములగు చిత్రవస్తువులతో నిండినబండ్లును యీనగరమువదలి వచ్చుటకు కొన్నిదినములు పట్టినది.

మార్టియర్ వద్ద 8 వేల సైన్యముమాత్రమే యుండినది. ఆయన వెనుకనుండే యుండెను. ఇంతలో రష్యాగుఱ్ఱపువారు వానిమీద బడిరి. వారితో నాలుగురోజులు పోరుజరుపుచు, సైన్యములను సామానులనన్నియు బయటవెడల నంపెను.

ఇట్లు బంపుచు, క్రెంలిన్ నగరులో 183 వేలపౌండ్లమందును గోళములును కొట్లలోనుంచి, నగరమువదలి తానుబోవుసమయమందు, శత్రువు లాక్రెంలిన్ సమీపింపగనే ప్రేలునట్లొనర్చి, తాను సమయము జూచి నిప్పు అంటించుటకు నిశ్చయించికొని యుండెను. ఆమందు అంటుకొనుటకుగా నేర్పంచియుండు వొత్తి తిన్నగ గాలునట్లును, తాము అపాయములేనంతదూర మేగినతరువాత, యొత్తిలో నిప్పుమందును సమీపించి ప్రేలునట్లును, యేర్పాటుజేసి, సైన్యములను, సామానులను సర్వము దాటించి, యొత్తినంటించి, తానును సైన్యములు నతివేగముతో పట్టణము వదలి బయిలుదేరుచుండిరి

వీరిట్లు బయిలుదేరుటజూచి, నెపోలియన్ సైన్యములు పారవేసిన సామానుల నేకరించికొనుటకై రష్యాగుఱ్ఱపురౌతులు విడిచివచ్చిన యీనగరులో బ్రవేశించిరి. వెంటనే ఢమీలుమని యీరాజభవనమంతయు నాకాశములోని కెగురగొట్టబడినది. ఆకాశమునుండి చీలినదేహములు, శవకళేబరములు. రాళ్లు, ఫిరంగితునకలు, ఆయుధపుతునకలు వీటివర్షము గురియసాగినది

ఈశబ్దము అక్కడికి ముప్పదిమయిళ్లలో నుండి నిద్రించుచుండిన నెపోలియన్ వీని తటాలునలేచి, క్రెంలిన్ కూలిపోయినదనియు, వెనుకనుండిన మన సైన్యములు గదలి వచ్చుచున్నవనియు జెప్పెను.

తే 23 ది సాయంత్రమునకు, నెపోలియన్ మాస్కోకు 60 మయిళ్లలోనుండిన (**Borowsk**) బోరాక్ జేరి యుండెను. అక్కడికి 12 మయిళ్లదూరమున ముందుగ 'యూజిని' సైన్యములు సాగిపోవుచుండెను. ఆరోజు రాత్రి 4 గంటల సమయ

మందు 'యూజిని' సైన్యములుయలసి నిద్రించుచుండగ నకస్మాత్తుగ యేబది వేలరష్యనులొచ్చి పైబడిరి. ఆ చీకాకు జెప్ప సాధ్యముగాదు. కొన్ని గంటలీవిధముగ పోటుజరుగగ, రష్యన్ సేనల నడవిలోనికి వెళ్లదరిమిరి. మఱునా డుయమున నెపోలియన్ వచ్చి గలిసి, యుద్ధరంగము జూచి యూజినిసైన్యసాహసములకు సంతోషించెను.

ఇక్కడనుండగ, రష్యాసైన్యములు, దారిగాచి ప్రక్కప్రక్కలనుండు కొండలలో యొకలక్ష ముప్పయివేలు దాగియున్నా రని నెపోలియన్ కు జెప్పిరి. ఏమియుటకును తోచకుండెను. తాను పోదలచియుండు మార్గమందు, రష్యన్లు ఫిరంగుల నెత్తించి, గాచియున్నందున వారిని సాహసించుట నాశనహేతువేగాక వేఱుగానందున, వచ్చిన త్రోవనే వెనుక బోవుటకే నిశ్చయించికొనెను అంతట యుద్ధసభజేర్చి, స్థితిగతుల నాలోచించి, మఱలిబోవుటకే, దీర్మానించికొనిరి తే 28 దిన తిఱుగ బోరానోకు వచ్చిరి. తే 31 ది వియాస్మా (Viasma) కొచ్చిరి. నవంబరు తె 2 ది అఱువైవేలరష్యన్లు ఫ్రెంచిసేనలపై బడిరి. యుద్ధమయినది. ఫ్రెంచిసేనలలో నిదివరకు గాయపడియుండు వారు కట్లుగట్టికొని యుండియు, యుద్ధమాడి శత్రువులం ద..మిరి. వెనుకకు సాగిపోవుచుండిరి నెపోలియన్ యిట్లు 10 రోజులలో 300 మయిళ్లు వెనుకకు రాగలిగెను. వెనుక రక్షణనిమిత్తము 'మార్షల్ నె' గా రుండియుండిరి. ముందు సైన్యములు ఫ్రాంసుముఖులై బోవుచుండిరి. ఈప్రకారము వచ్చుచుండగ నవంబరు తే 5 ది రాత్రి ఘోరమగు చలిగాలి, వాన, మంచు, యారంభమయినది. త్రోవగను పడదయ్యెను. తెల్లవారినదిగాని సూర్యోదయ మగుపడదు. మంచుచే కండ్లు గానరావయ్యెను. సైన్యములకు శ్వాసనిశ్వాసములు బయటరాగనే యవి మంచునకు గడ్డకట్టి గడ్డములమీద పేఱికొనుచుండినవి. చేతులు కాళ్లును తిమ్మిర్లుబట్టి సైన్యములు గదలలేకైరి. ఆయుధములు చేతుల బట్టజాలకుండిరి. తట్టుకొని పడినవారు తిఱుగ లేచుటకి శక్తిలేకుండిరి. ఇంతలో మంచు వారిచుట్టును పేఱికొని వారిని కప్పి బూడ్చివేయుచుండెను. వీ రిట్లు మంచులో బూడిపోయి, అక్కడక్కడ చిన్నచిన్న మంచుకొండ లేర్పడుచుండినవి. వీతట్టుజూచిన నిర్మానుష్యము. మంచుతప్ప వేఱు గానరాదయ్యెను. అనేకగుఱ్ఱములు, మనుష్యులు,నిలువజాలకపడి చనిపోయిరి. చేతులలోనుండు తుపాకుల వాటంతటయవి జాఱిపడిపోవుచుండెను. కొందరి హస్తములందుండు నాయుధముల యాచేతులుం గలిసి మంచుతో గట్టిగ పేఱికొని పోయియుండెను. పడిపోయిన సైకుల కింకను ప్రాణము లుండగనే బోరువలు మందలుమందలుగ వచ్చి ముక్కులతో బొడిచికొని తినుచుండెను.

ఈవిధముగనుండగ, రష్యన్ గుఱ్ఱపువారు పలుమారు గుంపులుగుంపులుగ వచ్చి వీరిమీదపడి తొందరలు గలిగించుచుండిరి. ఇంతలో రాత్రి యేతెంచినది. తలదాచుకొనుటెక్కడ? మంటవేసికొనుట కొరకు యొంటుకొయ్యయు జిక్కదు. ఏ ప్రక్క జూచినను సముద్రమువలె మంచు తెల్లగ పేరికొనియుండెను. మంచు తుపానులు విరామము లేక వీచుచుండినవి. దురదృష్టులగు సైనికు లనేకులు పడి మృతిజెందిరి. కొందరు చనిపోయిన గుఱ్ఱముల చర్మముల నొలిచికొని, మీద గప్పికొనిరి. కొంచెము వేడినెత్తురయిన త్రాగి చచ్చెద మని, యనేకులు గుఱ్ఱముల జంపి, యానెత్తురు త్రాగుచుండిరి. ఇట్లు, ఘోరమగు 16 ఘంటలుగల రాత్రి గడచిపోయినది. ఈవిధముగ చెప్పరలవిగాని కష్టములతో 'మార్షల్ నే' వెనుకజిక్కి రక్షణజేయుచు సైన్యముల నడిపించుచుండెను.

నవంబరు నెల తే 9 దిన, యిట్టికష్టము లనుభవించి స్మోలెన్‌స్కు జేరగలిగిరి. ఇక్కడ సైన్యములకు యుడుపులును, కుడుపులును. సంపూర్ణముగ నుండుననుకొనెను గాని యావత్తును నాశనమయి, కఱవుతప్ప వేఱు లేదయ్యెను. అయితే, వేనవేలు సారాయిసీసా లుండినవి. సైనికులు యొడలెరుంగక త్రాగి, తెల్లవారువరకు యక్కడివా రక్కడనేపడి జనిపోయియుండిరి. ఈ స్థలమం ఎంతకుబూర్వము, గాపలయువస్తుబారము లాడగూర్పబడి యున్నందుకు, అన్నియు వ్రయపడియు గ్రాణములు ఖాళీగనుండెను ఇంతలో సామానులబండ్లు వచ్చినవి యుద్ధమాడుసైనికులు ముందుగ నాహారములు తినవలయుననియు, యా తదనంతరము మిగతవారు భుజింపవలయు ననియు నెపోలియన్ యాజ్ఞాపించెను. సైన్యములవెనుక రక్షణజేయుచు వచ్చుచుండిన నే గారికి రష్యన్‌లు పైబడిరాకుండునట్లు కొన్నిరోజు లడ్డుగలిగింపవలసినదని జెప్పెను గాని, 24 గంటలకు మించి తఱిమికొనివచ్చు నారష్యన్ సేనల నిలుప సాధ్యమయ్యెను

ఈ స్మోలెన్ పట్టణము సమీపించుకాలమందు, పారిసునుండి యొక విశేషవర్తనము (Express) వచ్చినది. అదివినుటకు, సేనానాయకులు మొదలగువారు పుగూడిరి. ఆ కాగితపుసంచి (cover) ని విప్పి జదువగ, రష్యాలోని యపజయముచే, ధైర్యమువచ్చి, పారిసులో నొకకుట్ర యారంభమయి, ప్రభుత్వమును పదభ్రష్టజేయు దురాలోచన గలిగియున్నదని వ్రాయబడి యుండెను. ఇదియునుగాక, మొలెట్ (Molet) అను యుద్యోగి, నెపోలియన్ చనిపోయినాడని వార్తబుట్టించి, తీయసైన్య మనుపేరుతో కొందరిని జేర్చికొని, ప్రభుత్వమునే, తా నాక్రమింప నుద్యుక్తుం డయినట్లును, వానినిబట్టి గాల్చివేయబడెననియు, వ్రాయబడి యుండినది.

దీనిచే, ఫ్రాన్సుప్రభుత్వమంతయు నెపోలియన్ జీవితముమీద నాధారపడి యున్నదని స్పష్టమగుచుండెను.

వీటిని జదివికొని, నెపోలియన్ విచారమగ్నుడయి, యింతకాలముగ శ్ర కోర్చి కష్టము లనుభవించి, యేర్పఱచియుండు ఫ్రాన్సుప్రభుత్వము, తనయనంతరమందు పూర్వ యరాజకత్వమేగా నున్నదనియు, యీదేశ సుఖసౌఖ్యములకొరకై ప్రియపత్నియగు జోసఫయిన్నుగూడ విడనాడియుండుటయు, అన్నిటినిమించి తన గర్భవాసమందు జన్మించిన రాచకొమరు డున్నాడనియు, తనవెనుక రాజ్యార్హత గల వాడనియుంగూడ నాలోచింపక, జనులు కలిగింపనున్న చిక్కులనుగూర్చి చింతింపసాగెను.

గనుక, తక్షణము పారిసునకుం బోవుట ముఖ్యావసరమని దీర్మానించికొని, 'జనరల్ రాప్' గారిని బిలిచి తన తీర్మానమును జెప్పి గోప్యముగ నుంచమనెను.

స్మోలన్‌లో నెపోలియన్ అయిదురోజు లుండెను. యూజిని, 'డావవుస్'ట 'నే' 'మూరట్'నాయకులు వారివారిసేనల వెనుకకు మఱలించికొని నడపించుచు త్రోవలో బడరానిబాధ లనుభవించుచు వచ్చుచుండిరి.

నవంబరు తే 14 ది యుదయమున, స్మోలన్ వదలి నెపోలియన్ ప్రయాణమయ్యెను. గుఱ్ఱములకు గిట్ట లరిగిపోయియు, కొన్నిటికి కాళ్లనుండి బొత్తుగ వీడిపోయియు, త్రోవలో బడిపోవుచుండినవి. ఫిరంగిబండ్లను, మనుష్యులే లాగుచుండిరి. పలుమారు బండ్లు, గుఱ్ఱములు. మనుష్యులు జారి దొర్లుచుండిరి శత్రువుల గుండ్లుదగిలి కొందరు హతమగుచుండిరి ఈ సంకటములచే 24 గంటలు ప్రయాణము జేసినను, మయిళ్లకు మించి రాజాలకుండిరి ఇట్లు వచ్చుచుండగ, రష్యన్ సేనాని 'కుయిసావ్' అనుఆయన, 90 వేల సైన్యములతో దారి నడ్డగించెను. ఫ్రెంచిసేనలు జాఱబడి పోవుచుండిరి ఇట్లు ముందునడచుచుండిన సేనాభాగములు దాటిపోవగనే, వెనుకవచ్చు యూజినిసేనల కడ్డుపడిరి యూజినిసేనలు విశేషించి హతమయి,కొద్దిమంది హతశేషులతో వచ్చి, ముందుబోవు సేనలతో గలిసెను. అందరు జనిపోయి 4000 సైన్యములు మాత్ర ముండగ, అస్తమానమయినది ఆచీకటి రాత్రిని, వీచుచుండిన చలిగాలి యాధారముగ జేసికొని, తప్పించికొని సైన్యములు వచ్చుచుండెను. ఇంతలో చంద్రోదయ మయినది. దూరములో నీఫ్రెంచిసేనలు బోవుట, నొక రష్యాసైనికభటుడు జూచి, "యెవరక్కడ నిలువు"మని యనెను. వెంటనే యూజినిసైనికులలో, నొక పోలండుసైనికుడు పఱుగెత్తి వానివద్దకు బోయి, రష్యాబాషతో, "అఱవకుము, మే

రహస్యముగ శత్రువులమీద బోవుచున్నారము” అని యనెను. ఆభటుడు మోసపోయి పలకకుండెను. యూజినిసైన్యములు దాటుకొని ముందునడచుచుండిన సైన్యముల గలిసి కొనినవి.

ఇట్లు వచ్చుచుండగ, తెల్లవారువరకు, మఱియొకచోట, శమముందు, యుభయపార్శ్వముల శత్రువులు ఫిరంగులు బార్లుదీర్చి యడ్డగించిరి. అక్కడను, ధైర్యముతో బోరాడి, కట్టకడకు ఆర్చా (Archa) పట్టణము జేరగలిగిరి నెపోలియన్‌ను వెంబడించిన 35 వేల రక్షకభటులకుగాను, ఆఱువేలుమాత్రము శేషించిరి. యూజిని వద్దనుండిన 42 వేలకుగా, 1800 సైనికులు నిలిచిరి. డావవుస్ట్ క్రిందనుండిన 70 వేలకుగా, 4 వేలు నిలిచిరి. ‘నే’ గారి సర్వసైన్యములు నసించినవి. ఆయన యాహారములేక కృశించి, యుడుపులు జినిగి, కడకొక చొక్కాయియుగూడ లేకయుండగ, నెవరోయొకరు చేరుమాల నొకటియివ్వగ ముఖము దుడిచికొనెను. నెపోలియన్, ‘నే’ నాయకుడు పడినకష్టములు జెప్పగ విని, (Bravest of the brave) ధైర్యవంతులలో ధైర్యవంతుడని బహూకరించెను. సైన్యములువచ్చు యీమార్గమందు ప్రతిచోటను, శత్రువులు గాచియుండిరి గనుక తప్పించికొనిబోవుటకు దేశపటముల దెప్పించి చూచిరి బోరిసాఫ్ (Borisoff) యనుగ్రామము, ముందున్నయది. అక్కడ ఫ్రెంచివారు, పూర్వము సామానులనుంచి కొని యుండిరి. ఈసామానుల (శత్రువులు బట్టికొనిరని వార్త వచ్చియుండెను. ఈగ్రామముఁ జేరవలయుననని వీరికోరిక. ఆ బోరిసాఫ్ వెంబడి ‘బెరిసినా’ (Beresina) అను నదియున్నది. ఆనదిని దాటుటెట్లు? ఆనదియొడ్డున శత్రువులు రక్షణ లేర్పరచికొని అడ్డగింప సిద్ధముగ నుండిరి.

ఈ బోరిసాఫ్‌నకు దక్షిణభాగమందు, బెరిసినానది 300 గజములుమాత్రము వెడల్పుగలిగి, ఆరుఅడ్డుల లోతుగలిగి యుండుటచే, నారేవున సైన్యముల దాటించికొనిపోవుటకు తీర్మానించి, సైన్యముల నడపించెను. వారు యానది సమీపింపగనె, కొద్దిదూరములో శబ్దము వినవచ్చెను. ఇది శత్రువులధ్వని యనుకొనిరిగాని, విక్టర్ ఔడినాట్ (Victor, Oudinot) అను ఫ్రెంచినాయకుల క్రిందనుండినసేనలు. వీరు, బోరిసాఫ్‌ను శత్రువు లాక్రమింపగ, వెళ్లగొట్టి, దానిని స్వాధీనపఱచికొని, అక్కడ నుండి యుండిరి వీరినిజూచి సైనికులకుగలిగిన సంతోషమునకు మేఱలేదయ్యెను. యుభయులుఁగలిసి యిపుడు 27 వేల సైన్యములును, 40 వేల శిబిరము వెంబడించు వారును యుండిరి. ఎట్టికష్టములు వచ్చినను, ఎంత శ్రమపడినను, నెపోలియన్ యందు సైనికులకుండు ప్రేమాగౌరవములు ప్రపంచాతీతమయినవిగనుండెను.

బెరిసినానది, యతివేగముగ బాఱుచుండినది. నదిమీఁదివంతెన శత్రువులు నాశనమొనర్చి యుండిరి. బారిసావ్‌లో, నెపోలియన్ రెండురోజులుం శత్రువుల మోసపుచ్చి తామెక్కడ నది దాటునది దెలియకుండులాగున వర్తించు చుండెను.

ఒకరాత్రిసమయమందు, చీకటిలో, చుట్టును యడవిచెట్లు గలిగి, నది బహిరంగముగాకుండు నొకచోట, కంఠములోతునీళ్లలో సైనికులు దిగి, ప్రవాహముల మంచు పెళ్లికలుగ ఘనీభవించి, పాఱుచుండెడు ప్రవాహమధ్యలో బండిచక్రముల నుండిదీసిన యినుపపట్టాలు, గుడిశెలకొయ్యలు, మొదలగుసాధనములతో వంతెన యొకటి గట్టిరి.

నెపోలియన్, అంతకుముందు నదిదాట బ్రయత్నించిన ట్లభినయించిన స్థళ మిచ్చటికి, 18 మయిళ్లలో నుండెను. రష్యన్ సేన లదిజూచి, ఆక్కడదాట బ్రయత్నించుచున్నాడని దలచి, వీరి కభిముఖముగనుండిన సేనలనన్నిటిని, 18 మయిళ్లదూరమునకు గొనిపోవుచుండిరి. దీనిని గనిపెట్టి తనసేనల నిచ్చట దాటించికొని యావలితీరము జేరెను. రష్యన్ సేనలు నెపోలియన్ జేసిన మోసమునకు జేలుపోయిరి.

ఇట్లు వంతెనమీద దాటి, యావంతెన గాల్చివేసిరి. అక్టోబరు తె 29 ప్రయాణము సాగించి, నవంబరు తే 3 ది 'మొలడెక్నో' (Molodeczno) యను గ్రామము జేరిరి ఆక్కడ యాహారపదార్థములు కొల్లలుగ వచ్చియుండినవి. అంతట వ్యాధిగ్రస్తులను, గాయపడినవారిని, విల్నాకు బంపివేసెను. అనేకగుఱ్ఱముల దెప్పించి సైన్యముల కిప్పించెను. ఇక్కడ సైన్యములకు గావలసినదంతయు సమకూర్చికొని బయలుదేరెను.

ఇక్కడ, ప్రష్యారాజు, రష్యాలోగలిగిన పరాభవమున కానందించియున్నాడనియుం, ఆస్ట్రియాచక్రవర్తియు గూడ, జనపాలనప్రభుత్వ మంతమొందింప సమయమొచ్చినదని యున్నాడనియుం దెలిసినది సైన్యనాయకులందరు, త్వరగ నెపోలియన్ పారిసుం జేరు టావశ్యమని జెప్పిరి. అయినను రెండురోజులు సైన్యములతో గూడనే యుండెను.

ఇపుడు, పోలండుయెల్లలకుం రాగలిగిరి. సైన్యముల తిఱుగుముఖముగ నడకపునివచ్చుటలో నుండుకష్టము లంతమయినవి. ఈ ఫ్రెంచిసేన లుండుచోటు, రష్యావా

రికిఁ జేరినదైనను, ఆక్కడి సర్వజనులును స్నేహితులుగ నుండిరి. ఆరాత్రి నాయకుల దరిని, తనతోడ భోజనమునకు బిలిచి, భోజనమయినతరువాత, తాను యీరాత్రి ప్రాంసునకు బయలుదేరుదునని జెప్పెను తాను తిఱుగ మూడులక్షలసైన్యముల జేర్చి కొని, మంచుచే నడ్డగింపబడిన యీ దండయాత్రను, పునః నారంభించుదునని జెప్పెను. అఖిల సేనానాయకత్వము, నేపిల్సుప్రభువున కిచ్చితిని, గనుక, నాయందెట్టి గౌరవమర్యాదల నుంచితిరో, యట్లె, ఆయనయాజ్ఞానువర్తులయి యుండుడని జెప్పి, అందరిని గవుగలించికొని, శలవుదీసికొని బయలుదేరెను. రెండు స్లెడ్‌జ్ (Sledge బండ్ల నేర్పాటుజేసిరి అందులో నొకదానియందు తానును, కలెన్‌కోర్టు Calain court) ను, గూర్చుండిరి. 'డ్యూరక్,' 'లొబో,' గార్లు రెండవదాని యం దాసీనలయిరి కొందరు పోలండుభటులను మాత్రము, వెంబడిఁదీసికొని బయలు వెడలెను.

త్రోవలో శత్రువులచే దైవికముగఁ దప్పించికొని, విల్నామార్గమునఁ డిసంబరు తే 10 దికి వార్సాపట్టణము జేఱఁగలిగెను. రాత్రింబగళ్లు ప్రయాణములుజేసి డిసంబరు తే 14 ది యుదయ మగునప్పటికి డ్రెస్‌డన్‌వీధులలో నెపోలియన్ బండి బోవుచుండినది. అక్కడ తనమిత్రుడగు సాక్సనిప్రభువుతో కొంతకాలము సంప్రతించి, తిఱుగఁ బండినెక్కి డిసంబరు తే 18 ది నగమురాత్రికి పారిసుఁ జేఱియుండెను. రాణిగారు దుర్గముతలోనుండి, దైన్యముతో భర్తక్షేమ మెట్లుండు నో యను మనోసంకటముతో నప్పటివఱకును మేలుకొనియుండి, యపుడే రెప్పవాల్చి యుండెను.

ప్రక్కనుండుగదిలో మనుష్యులు మాట్లాడుసందడి, చెలికత్తెయొకరు విని, యే మోగందరగోళముఁ జరుగుచున్నదని యనెను. అది వినినతోడనే, రాణిగారు మంచముమీదినుండి దూకెను. అనిమిషమందు తలుపుఁ తెఱువఁబడి, బూర్నిసు గప్పికొనియుండు యొకమనిషి కవుఁగలించెను. ఆయనే చక్రవర్తి.


చక్రవర్తిరాక, మఱునాడు నగరమంతయుఁ దెలిసినది. ఆరోజుయుదయము 9 గంటలకు, సభ నాహ్వానించి, రష్యావర్తమానములన్నియు నొక్కటియునుఁ దాచక సర్వము వినిపించెను.

చక్రవర్తి బయలుదేరివచ్చినతరువాత, చలి, యీప్రాంతములందు బలమయినది. బెరిసీనానదిదాటియుండిన 60 వేలతో 20 వేలువచ్చి జేరియుండిరి. ఈ సైన్య

బదివేలమందికిగా, 40 వేలుమాత్రమే విల్నా జేరఁగలిగిరి. మిగతవారందరు చలిచే హతులయిరి.

డిసంబరు తే 12 దిన, నీమెన్ నది జేరి, తే 13 ది వంతెనమీద యావల దాటిరి. ఇక్కడికిఁ జేరుటకు 37 దినములు పట్టినది సర్వముఁ దాటినతరువాత జనరల్ 'నే' (General Ney) రష్యాయెల్లలఁ దాటి యీవల వచ్చెను. ఈకాలమందంతయు 'నే' వెన్నివ్వక శత్రువులతోఁ బోరుచు, సైన్యముల వెనుకను నడపించుచు వచ్చి చేరెను.

(Grand Army) గ్రాండు ఆర్మిఅను సైన్యభాగములో శేషించినది యీ మార్షల్ 'నే' గారొకరే.



ఏబదియైదవ అధ్యాయము.



(55)

రాష్ట్రమంత్రి దేశాభివృద్ధినిగూర్చి నివేదించినపట్టి శత్రురాజులందరు ఏకమగుట లైప్జిగ్ యుద్ధము. డ్రెస్డన్ నగరప్రవేశము చాట్జన్ యుద్ధము మ్యాక్డొనాల్డు పరాజయము. మిత్రద్రోహములు కుట్రలారంభము మనోవేదన.

నెపోలియన్ బుద్ధికుశలత యుద్ధములయందెట్లో ప్రభుత్వవిషయములందును యట్లే గనుపడుచుండెను. ఆకాలమందు, రాష్ట్రమంత్రి శాసనసభయెదుట నివేదించియుండిన ప్రభుత్వస్థితి దెలియగలపట్టిక యీక్రిందివిధముగ నున్నది. దీనిచే దేశమెట్టి యభ్యుదయమును బొందినదియు దేటపడగలదు.

"పెద్దమనుష్యులారా, సముద్రభూరంగముల జరిగియుండిన యుద్ధములచే జననాశన మయ్యును, ఫ్రాన్సుజనసంఖ్య యభివృద్ధినొంది యున్నది. ఫ్రాన్సు వ్యవసాయకవృత్తు లభివృద్ధిజెంది యున్నవి. ఇంతవిశాలముగా భూసాగుబడిగాని, జీతపనుల యభివృద్ధిగాని, సర్వజన ధనసమృద్ధిగాని, మనచరిత్రలో నేకాలమందును యుండినది లేదు. కృషీవలు లెన్నడు యెరిగియుండని లాభముల ననుభవించుచున్నవారు. వారికి తినుటకు తగినంత ఆహారమును, కట్టుకొన్నన్ని గుడ్డలును పూర్వమునకంటే విశేషించి గలవు. పూర్వము గుడిశెలలో నుండు పేదలు మట్టియిండ్లను గట్టికొనగలిగిరి. కృషివా

ణిజ్యము లభివృద్ధి జెందినవి. ఉపయోగకర మగువృత్తుల బరీక్షించి, సర్వభూము లెక్కువఫలవంతము లగునట్లు ప్రభుత్వమువారిచే జేయబడినవి దేశమందలి పశువు లును, వాటిసంతతియు, నభివృద్ధి గాంచినవి. మిరాసులని, కట్టుబళ్లని, జమీన్లని, రైతులకు దానవిక్రయ వినిమయాదుల కర్తృతలేని, నిర్బంధముల దొలగించి, సాగుబడిదారులకే, హక్కులు గలిగింపబడినవి. దేశమందలిజనులు భాగ్యసంపన్నులయిరి న్యాయపాలనయందు వివాదములుశీఘ్రముగ బరిశీలింపబడుచున్నయవి కట్టడములు, రేవులు, రక్షకస్థానములు, రహదారులు, వంతెనలు, కాలువలు, పొర్లుకట్టలు, పారిసునందలి కట్టడములు, వీటికై యాకాలమందు 100 కోట్ల ఫ్రాంకులు వెచ్చింపబడినవి," అను మొదలగుసంగతులుండియున్నవి.

ఇంత యభివృద్ధియగుటకు యెన్నియోసంవత్సరముల నెమ్మదియగు రాజ్యపాలన యుండినగాని, యిట్టియభివృద్ధి గాజాలనప్పటికిని. నెపోలియన్ ద్వాదశాబ్దము కెడతెగనియుద్ధములతో మునిగియుండియు, ఏకమానవుడా ఫ్రాంసుదేశము నింత మహోన్నతదశకుఁ దేగలిగియుండెను మిలిటరి, శివిలు వ్యవహారములన్నియు స్వయముగ విచారించుచుండెను. రాత్రికాలములందు, రాష్ట్రవరుంబడిలెక్కలు తానే స్వయముగ జూచుచుండెను. ఈయనపాలనకు సంతోషించి మిలన్ పురజను లభిమానపత్రము నొసంగియుండిరి.

ఆస్ట్రియా, ప్రష్యారాజు లిదివఱకు ఫ్రెంచిపక్షమున అయిష్టముతోనుండి, ప్రస్తుతమందు విముఖత్వము వహింపసాగిరి. ప్రష్యా, ఇంగ్లండు రష్యాలం జేఱినది. ఆస్ట్రియా సేనాధ్యక్షుడు ఫ్రెంచిసేనలు రష్యానుండి వచ్చునపుడు, సహాయము జేయకుండుటే గాక, పోలండు సహాయపడినందునకు చీవాట్లు బెట్టియుండెను.

నెపోలియన్ బావమఱదియు నేపిల్సుప్రభువును యగు 'మూరట్' సైన్యముల విడిచి ఇటలి జేఱవచ్చెను. ప్రష్యా, రష్యావారింగూడి ఫ్రాంసుమీద యుద్ధప్రకటన గావించినది. 'బ్రెస్‌లా' (Bresslaw) నగరమందు, ప్రష్యారాజులందరు గలిసి, నెపోలియన్ మీద తిఱుగబడున ట్లొడంబడిరి. సాక్సని ప్రభువుమాత్రము వారిం జేరడయ్యె

ను. అందునకే మిత్రమండలి, గినిసి, వారిసైన్యములతో నా రాజధానియగు 'డ్రెసడన్' ప్రవేసించి ప్రభువును పదభ్రష్టత గావించిరి ఇంగ్లీషువారు కోప్పెన్ హేగన్ రాజును, 24 గంటలలో తమలో గలియుటో లేక తగుసమాధాన మిచ్చుటో జరుపవలెననిరి. లేనిచో పట్టణము గాల్చివేయుదు మనిరి. ఇదియునుంగాక, 2500 లక్షల ద్రవ్యమును ఆస్ట్రియా కింగ్లీషువా రిచ్చి, వారిని లో జేసికొనదలచియున్నట్టును, దెలియవచ్చినది. నెపోలియన్ మీద దిఱుగబడుటకై జర్మనులకు కరపత్రములఁ బంచిపెట్టిరి సర్వసమత్వమునకై ఇంగ్లండు బోఱుచున్నట్టును, యోగ్యతమాత్రమే గౌరవింపబడుననియు, రాచబిడ్డడనిగాని, బీదవాని కుమారుడనిగాని భేద ముండదనియు, మోసపుమాటలఁ బీదలకుఁ బోధించి, తిఱుగబడుటకు బురికొల్పిరి

ఈ స్థితినంతయు నెపోలియన్ గమనించుచుండెను సంధికుదురుట దుర్ఘటముగ నుండినది. సర్వరాష్ట్రము లొక్కటి యగుచుండినవి. యుద్ధమాడక విధిలేకవచ్చినది. గనుక దేశమందు యుద్ధప్రకటన గావించి, సన్నాహములు సమగూర్ప నెంచెను. ఏప్రిలునెల సగపడువఱకు మూడులక్షలజనులు సంతోషముతో సైన్యముల వచ్చిచేరిరి. యుద్ధాగ్రేసరులగు పూర్వనాయకు లాపాడు చలిదేశమగు రష్యాయందుచనిపోయియుండిరి. ఫ్రెంచిసైన్యములు కొన్ని స్పెయిన్ లో బోరాడుచుండినవి.

యేప్రిలునెల తే 15 ది ఉదయము 4 గంటలకు సైన్యశిబిరమునకు బ్రయాణమయి బండినెక్కుచు, ప్రక్కనయుండు మంత్రియగు 'కలెన్ కోట్' (Calain Court) తో నిట్లనెను

"నా రాష్ట్రమందుండు యధముడగు కాపు
వానికుండు సుఖసౌమ్మదులు నాకు లేవయ్యెనుగా! వాడు
సుఖముగ వాని పుత్రకళత్రాదులం గూడి గలిగియున్న
మట్టుకుఁ దిని, సుఖపడుచున్నవాడు. నావిధి శిబిరము
నకు బఱుగెత్తి యుద్ధమున జోఱబడుమని వ్రాసియున్నది"

అని జెప్పెను. ఏప్రియల్ తే 25 దికి సైన్యములన్నియు 'యర్ఫర్త్' చేఱవలసినట్లు యాజ్ఞాపించియున్నందున, జేఱియుండినవి. శత్రువులు, తమకుండు యుద్ధసామాగ్రికిని యూరపుఖండమందలి రాజవర్గమంతయు జెలరేగియుండుటకును సంతసించి, తమకు జయప్రాప్తి స్వతఃసిద్ధమని దలచి సంతోషముతో నుండిరి.

ఇపుడు యుద్ధ మారంభమయి, ఉభయసైన్యములకు జయాపజయములు నిశ్చయింపరాని పోఱులుజరుగ నారంభించినవి. ఈ యుద్ధములో నెపోలియన్ కత్యంత

ప్రేమాస్పదు డగుమార్షల్ బెస్సియర్సు (Bessieres) మరణించెను. ఆఖరున మేనెల తే 2 ది యుభయసైన్యములు లట్జన్ మయిదానమందు గూడినవి. నెపోలియన్ సేనలు ముప్పదిమయిళ్లపొడుగున బోవుచుండినవి. శత్రువులు దాకుదురని దలచడ య్యెను. శత్రుసేన లక్కడ కొండలలో దాగియుండి, అకస్మాతుగ యెనుబదివేలసైన్యములు వచ్చి ఫ్రెంచిసేనలం దలపడిరి. ఫ్రెంచిసేనలలోనివారు నూతనముగ జేఱిన వారు. శత్రువులు ఫిరంగుల గాల్చిరి. నెపోలియన్ వద్ద నాలుగువేలుమాత్రమే గుఱ్ఱములవా రుండిరి. శత్రువులకు 25 వేలు గలరు. ఇంతలో నొకసేనానాయకుడు బఱుగెత్తి వచ్చి, సహాయమురానిచో, సర్వము నాశనమగునని నెపోలియన్‌తో జెప్పెను. "మంచిది. మనకు గుఱ్ఱములు లేవు. పర్వాలేదు. ఇది యీజిప్టు యుద్ధమువంటిది." అని జెప్పియుద్ధము తీవ్రముగనుండుచోటికి, గుఱ్ఱముమీద బఱుగెత్తెను. సేనలు నెపోలియన్‌జూచి పరవశులై సాహసముతో బోరాడిరి. 8 గంటలకాలము యుద్ధము జఱిగినది గుండ్లవర్షము గురియుచుండినది. గుఱ్ఱములు లేనందున, నిలిచి యుద్ధమాడవలసినదిగ యాజ్ఞాపించి, సైనికులం జూచి,

> "ఫ్రెంచిమహాజనులారా, దేశాభిమానుడగు
> ప్రతివాడును యుద్ధమందు జయమొందుటో లేక చని
> పోవుటో, యేదోనొకటి పరిష్కరింపగలకాల మాసన్న
> మయినది"

అని యనుటతోడనే, ధైర్యోత్సాహులై యుద్ధమాడిరి తుపానువలె గొట్టుచుండు యా గుండ్లవర్షములో నెపోలియన్ గుఱ్ఱమెక్కి బఱుగెత్తుచుండెను. నెపోలియన్ జయమొందెను. శత్రువులు బాఱిపోయిరి. వెంటనే యీ విజయవార్త పారిసున కంపబడినది. శత్రువులు యిరువదివేలమందిని బోగొట్టికొని, తాఱుమాఱయి పఱుగెత్తుచుండగ, నెపోలియన్ సేనలు వారిని వెంబడించి, బాధించుచుండినవి. మేనెల తే7 దిన శత్రువులు డ్రెస్డన్ జేరి, ఆక్కడను నిలువక, పఱుగెత్తుచుండిరి. డ్రెస్డన్ నగరముచుట్టును కొండలుగలిగి, మధ్య యీనగరమును, యుద్యానవనములును, తోటలును, సెలయేళ్లనుం గలిగి, వలయాకారమగు నొక నాటకరంగమువలె సుందరముగ నున్నయది. చుట్టునుండు కొండలమీద శత్రువు లెక్కి బోవుచుండిరి. నెపోలియన్ తనసేనలతో పురప్రవేశము జేయగనే, ఆపురోద్యోగు లెదురైరి. జనులు వెడలగొట్టబడిన తమప్రభువు తిఱుగ రాగలిగినందులకు సంతోషించిరి. ఎదురుగవచ్చిన యుద్యోగులం జూచి కోపముతో, 'మీ రెవరని' యడిగెను. పురోద్యోగులమని

మనవి జేసిరి. "మాసైన్యములకు రొట్టెలుగలవా" యని యడిగెను. రష్యా ప్రష్యాసేనలు సర్వమును హరించినవి. దొరకుట దుస్సాధ్య మనిరి.

"(Impossible) దుస్సాధ్య మనుమాట నే నెఱిగియుండినది గాదు. మీరువెళ్లి రొట్టెలు సారాయి మాంసముల సిద్ధపఱచుడు. జయింపబడిన జనులను జూచినట్లు మీరు జూడబడ నర్హులయినను, మీ ప్రభువునుజూచి మిమ్మున క్షమించితిని. మీప్రాణముల నేడు గాపాడినది. మీ ప్రభువునందు మాకుండు గౌరతయేనని నమ్ముడు. మీకీ శిక్షజాలును." అని యనెను.

అంతట గుఱ్ఱమును దిగి, సాక్సనిరాజుగారిం గలిసి, యిద్దరును నదిసమీపమునకు వెళ్లి పడగొట్టియుండు వంతెనను బాగుజేయించి, ఫిరంగుల నాతీరమం దెత్తించి, పాఱిపోవుసైన్యముల గాల్పించెను. అంతట శత్రువులు ఫిరంగులుగాల్చుట మానిరి. ఇట్లుండుసమయమందు, శత్రువులగుండు, ప్రక్కనయుండు చెట్టునకు దగిలి, చీలిన పేడు, నెపోలియన్ శిరస్సునబడి గాయపఱచినది. అది జూచి, "నావక్షమం దది దాకియుండినట్లయిన, నంతయు బరిసమాప్తమయి యుండెడి"దనెను. ఆవంతెన బాగుజేయుసమయమందు, నెపోలియన్ నదీతీరమం దొకరాతిమీద గూర్చొని, సేనల నుత్సాహపఱచుచు బాగుజేయించి యుండెను. ఈవిధముగ తే 11 ది నంతయుఁ గడపి, తే 12 దిన తానును సాక్సనిప్రభువును వైభవముతో 'డ్రెస్డన్'రాజమార్గములఁ జని, రాజభవనముఁ బ్రవేశించిరి. త్రోవలలో పుష్పములఁ జల్లిరి. స్త్రీపురుషులు మార్గమువెంబడి బారులుఁ దీరియుండిరి. మంగళవాద్యములతో సాక్సనిరాజును, వెడలగొట్టఁబడిన నగరములోనికి పునః ప్రవేశబెట్టెను.

ఒకవారమురోజు లీనగరమందుండి, తిఱుగఁ బ్రయాణమయి, పాఱిపోయిన శత్రువులు శిబిరముఁజేఱియుండిన 'బాట్జన్' (Bautzen) సమీపింప నరిగెను. తే 21 ది యుదయమున కక్కడఁ జేఱియుండెడు శత్రువులు తగురక్షణ నేర్పరచిగాని, నగరమున కావలివైపున నుండిరి వారికి నాపుదలగ, కుడిభాగమం దొక యడవి యుండినది. గనుక నాయడవికి, యింకాదూరమున, 'నే' గారిసైన్యము లొచ్చునట్లును, ఎడమవైపున ఔడినాట్ (Oudinot) తన సైన్యభాగముతో దాకునట్లును, తానును సౌల్ట్ (Soult) శత్రుమధ్యమం దెదురుగ దాకునట్లును యేర్పాటు గావించి, దాకగనే, శత్రువులు చిందరవందరై, బోహీమియా యడవులబడి పాఱిపోయిరి. ఈయుద్ధ ... లొకప్రక్క జఱుగుచుండగ నెపోలియన్ యలసటచే, నొక ఫిరంగిదిబ్బ

వెంబడి బరుండి కొంతసేపు నిద్రబోయెను. శత్రువులు 15 వేల మందిని బోగొట్టికొనిరి. ఫ్రెంచిసేనలలో 5 వేలు హతులయి యిఱువై వేలు గాయపడి చికిత్సాలయముల నుండిరి.

ఈయుద్ధము జఱిగియుండిన మవుంట్ సినిస్ (Mount Cenis) దిబ్బమీద నొకజయస్తంభము నాటించి,దానిమీద ఫ్రెంచి యిటలీజనుల కృతజ్ఞత నభినందించుచు, మూడుమాసములలో 12 లక్షలజనులు, తమదేశరక్షణకై నడుముగట్టి వచ్చియుండిరని వ్రాయించవలసిన ట్టుత్తరువు జేసియుండెను. అయితే తదనంతరమందు బ్రాప్తించియుండు విపరీతములచే నాయుద్యమము నెరవేరదయ్యెను

ఆరాత్రి అంతయు వుత్తరువులజెప్పి వ్రాయించుచుండి, మఱునాడుదయముననే గుఱ్ఱమెక్కి సైన్యముల నడపింపసాగెను ఆమధ్యాహ్నమం దతివేగముగ సైన్యమధ్యమున బోవుచుండగ, గంధకపొగచే చీకట్లు గ్రమ్మికొనియుండు యుద్ధరంగమందు, జనరలు 'కిర్గినిరు' (Kirgenir) గారికి గుండుదెబ్బదగిలి జనిపోయెను. డ్యూరక్ (Duroc) గారికి గాయమయినది. ఈసంగతి యొకభటుడువచ్చి చెప్పగనే, వెనుకకు తిఱిగిపోయి, యీదుఃఖకరమగు యుద్ధమున కంతమెపుడోయని జంతించుచు, పడియుండిన డ్యూరక్ను గౌగలించికొని ప్రక్కనయుండు వైద్యునితో 'ఆశలేదా' యని యడిగెను. లేదని వైద్యుడు జెప్పుచుండగ, చనిపోవు డ్యూరక్ నెపోలియన్ హస్తమును దీసికొని, ముద్దుపెట్టికొని "ప్రభో నాజీవదశాంతమువఱకు మీసేవజేయదలచితిని ఇకముందు మీకు నిప్ప్రయోజకుడనైతిని." అనిదుఃఖించెను నెపోలియన్ "మఱి యొకలోకమున్నది. అక్కడ నాకొఱకు గాచియుండుము. ఒకప్పుడు మన ముభయులమక్కడ గలియుదుము." అనెను అందునకా చనిపోవు సేనాని "అయ్యో! అట్టిదింకను చాలకాలమునకుగాని సంభవింపదు నేను గౌరవముగ జీవించితిని. నాకొక కుమార్తెగలదు ఇకమీద నాచిన్నదానికి మీరే తండ్రిగ నుండవలసియుండును." అని దీనుడై జెప్పుచుండగ, నెపోలియన్ దుఃఖమును బట్టలేక, ఆయనచేతిని తనరొమ్మున కదిమికొనెను. కన్నీటిధారలు నెపోలియన్ నేత్రకమలములనుండి బ్రవహించుచుండినవి. ఆతను నెపోలియన్నుజూచి, "ప్రభో" నన్ను విడచివెళ్లుడు. దుఃఖము నాపికొనుడు."అనెను. అంతట లేచి దుఃఖముతో బయటవచ్చి, తన డేరాలోనికివెళ్లి కుర్చీలోగూర్చొని, "ప్రియమిత్రమా ప్రియమిత్రమా" యని బిగ్గరగ రోదించసాగెను.

ఇంతలో, చక్రవర్తిగారిదుఃఖమును జూచి ప్రియభటులందరు బఱుగెత్తివచ్చి, డేరాజుట్టికొని, వారును దుఃఖమగ్నులై యుండిరి. రేపటివఱకును తన నేసంగతి [illegible] యడుగ [illegible]నిమాత్రము జెప్పి చింతతో నుండెను.

తెల్లవారువఱకు డ్యూరక్ లోకాంతరము నొందెను. ఇది విని "కష్టముల నుండి విముక్తుడై వెళ్లియున్నాడు. నాకంటె యదృష్టవంతుడు" అని యనెను.

తక్షణమే, డ్యూరక్ గారిభార్యకును బిడ్డకును సుఖజీవనము జఱుగగల నేర్పాట్లతో నొకడిక్రీని ఫర్మాయించి దాని నకులు జఱుప పారిసున కంపించెను. ఏస్థళమందు డ్యూరక్ మరణించెనో, యా భూఖామందును బిలుపించి, యిరువై వేల ఫ్రాంకుల నిచ్చి, అందులో నాలుగువేలు ఖర్చుబెట్టి సమాధిని గట్టింపుమనియు, మిగత 16 వేలును భూవిలువక్రింద తీసికొమ్మనియు నుత్తరువు జేసెను.

నెపోలియన్ తన ప్రియమిత్రునియందు జూపినకృతజ్ఞతఁ జఱుగనివ్వక, వారి వెనుక రాజ్యమునకుపచ్చియుండు ప్రభువు లీద్రవ్యమును వానివద్దినుండి లాగికొని, బొక్కసమునకు జేర్పించిరి.

నెపోలియన్ శత్రువుల వెంటనంటిబోవుచు మార్గమందు బ్రంట్‌లా యను గ్రామము జేఱియుండెను. అక్కడ కొద్దిరోజులుముందు రష్యా సేనాధ్యక్షుడగు కుయిసాప్ (Typhoid) విషజ్వరముచే జనిపోయి యుండెను. ఆతను శత్రువయినను ధైర్యసాహసంపన్నుఁడగుటచే, ఆయన కొకసమాధిగట్ట నుత్తరువు జేసివెళ్లెను. చూచితిరా! యీయన గొప్పబుద్ధి. నెపోలియన్ తమరి సిట్లు వెంబడించుట జూచి, ప్రష్యా రాజు భయపడి, ఆస్ట్రియా రష్యన్ సేనలు సహాయార్థ మఱుదెంచుట డెలిసి, యవి తమ్ముఁ జేఱువఱకును కాలయాపన గావింపనెంచి, సంధి కుద్యుక్తులయినట్లు, నెపోలియన్ కడకొక రాయబారి నంపిరి. ఇందునకు, రష్యాచక్రవర్తితో తాను స్వయముగ మాట్లాడినఁగాని, వీలుపడదని జెప్పిపంపెను అందునకు వారు చక్రవర్తిగారింతదూరము రాజాలరనియు రాయబారి నంపుదురనియుఁ జెప్పిరి. ఈవిధముగ కాల విడంబనఁ గావించి, ఆఖరున దుర్మార్గభూయిష్టమగు నీ దుష్టసందేశమంప సాహసించిరి. ఎట్లన్న, ఇల్లిరియారాష్ట్రములు, వీనిసురాష్ట్రమును ఆస్ట్రియా కివ్వవలసినదనియును, హాలెండును, పోలాండును, ఓడర్, యల్బ్‌నదులమీదనుండు యన్నికోటలను స్వాధీనపరుపవలసినదనియు, స్పెయిన్ పోర్చుగలుదేశములనుండు ఫ్రెంచిసేనలు వదలివెళ్లవలెననియు, "రైన్ ప్రాంత భూరక్షకుడు" "హెల్విషియన్ జనపాలనా ప్రభుత్వ మధ్యవర్తి" యనుబిరుదులను నెపోలియన్ త్యజింపవలసినదనియు, యివి సంధిషరతులని డెలిపిరి.

ఈ సందేశవాహకుడును, నెపోలియన్‌యును, విశేషకాల మొకగదిలోగూర్చొని సంప్రతించికొనుచుండిరి. ఈషరత్తుల నొప్పికొనుటచే ఫ్రాన్సు గౌరవనాశనమగుటయేతప్ప వేఱులాభము లేదయ్యెను. మంత్రులగు 'టెల్లిరాండు' కాంబెసీర్సు,

గార్లను యొప్పుకొనజాల మనిరి. ఆఖరున కొద్దిమార్పులతో సంధి కుదిరినది. వ్రాత ముగిసి సంతకములుమాత్రము కావలసియుండినది.

ఈకాలమందు స్పెయిన్‌లోని విట్టోరియావద్ద యుద్ధము జరిగి, ఫ్రెంచిసేన యోడింపబడెననియు, డ్యూక్ ఆవ్ వెల్లింగ్‌టన్ లక్షసైన్యములతో ఫ్రాన్సులో జొఱబడియున్నాడనియు సమాచార మొచ్చినది.

వెంటనే శత్రువులు సంతోషపూరితులై, సంధిమాని యుద్ధమాడుటకే బ్రయత్నించిరి. వారికి జయసూచన లగుపడసాగెను.

రష్యాచక్రవర్తిగారికి 30 వేల సైన్యసహాయ మొచ్చినది. స్వీడన్ పాలకుడుగ నుండిన 'బర్నదొట్టి' క్రూరుడై పూర్వ సహచరులమీదను తన స్వదేశముమీదను దండెత్తి శత్రువులం గలిసికొనెను. పూర్వమొకప్పుడు నెపోలియన్ గరుణించి దేశమునకు వెళ్లిపోనిచ్చిన 'జనరల్ మోరో' అమెరికానుండి వచ్చి, శత్రుశిబిరముం జేఱి, ఫ్రాన్సమీదికే కత్తిగట్టెను. ఫ్రెంచిసేనలలో ప్రధాన స్టాఫ్ఆఫీసరు (Staff Officer)గ నుండిన 'జనరల్ బోమిని' యనువాడు, బెనిడిక్టు ఆర్నోల్డ్‌వలె, మిత్రద్రోహియై, శత్రుశిబిరము జేఱి యిక్కడ ప్రయత్నములు, వ్యూహములు, సైనికస్థితిగతులు మొదలగునవి సర్వము శత్రువుల కెఱుకజేయుచుండెను.

గనుక, యిట్టియనుకూలములు శత్రువుల కేర్పడుటచే సంధి నిరాకరించిరి. ఆగష్టు లే 10 ది రాత్రి ఆకాశమున చిత్రమగు యాకాశసువ్వలు గాల నారంభించినవి. ఇవివలన యుద్ధ మారంభమయినదని సూచనయై యుండెను.

ఆమఱుదినమందే నెపోలియన్ మామగారగు ఆస్ట్రియాచక్రవర్తి నెపోలియన్‌పైని యుద్ధప్రకటన గావించియుండెను

గనుక ఇంచుమించు నీ పరిస్థితులన్నియు సహజనెమ్మది స్థైర్యములతో నాలోచించి నెపోలియన్ గంభీరవాక్కుల నిట్లనెను.

> నాకు ప్రాప్తింపజేయదలచిన పరాభవ మను
> భవించుటకంటె, ధైర్యముతో, శత్రుజయకాలమందు,
> యుద్ధరంగమున జచ్చుటే వేయిమడుంగులు గౌరవము.
> ఓపిక పోరాడి, యొకవేళ పరాజయ మొందినను,
> శత్రువులైనను నన్ను గౌరవింపక పోజాలరు. గనుక
> యుద్ధమాడుటకే నిశ్చయించితిని. ఒకవేళ, నే జయిం
> పబడినను, నా యుపమానమే, నాశత్రువుల రాచకా

> ర్యములం గలసి, వారి నికముందు విశేషయత్నము
> లకు సాహసింపకుండ జేయగలదు. నేను జయమొంది
> తినా, అందరిని రక్షింతును. నా జయసూచకము లగు
> కారణము లింకను గొన్ని గలవు నే నధైర్యపడరాదు."

అని గంభీరముగ జెప్పెను.

ఈ బాట్జన్ యుద్ధమునుగురించి, మంత్రియగు కలెన్‌కోర్టు, యీవిధమున జెప్పియుండెను.

> "చక్రవర్తి, దేహమనోశ్రమల కెట్లోర్చియుండిరో
> నా కగ్రాహ్యముగ నున్నయది. పగలంతయు, యుద్ధ
> ములు, యొకచోటినుండి మఱియొకచోటునకు బఱుగె
> త్తుటలు, గుఱ్ఱముమీద నుండుటలు, రాత్రికాలములం
> దుత్తరువులుజెప్పి వ్రాయించుటలు, అయియుండినవి.
> ఈ బాట్జన్ యుద్ధము జఱిగియుండు 34 గంటకాల
> మును విశ్రాంతియనుమాట నెరుగడు రెండవదినమున
> గుఱ్ఱమును దిగి, ఫిరంగు లొకప్రక్క ప్రేలుచుండగ,
> నొక చిన్నఏటిగట్టున, ఏటవాలుగ (Slope) నున్న
> యొక చోటబరుండి యొకగంటమాత్రము నిద్రించెను.
> ఒక గంట అయినతరువాత, యుద్ధము జయమయినదని
> నేను లేపితిని లేచి "నిద్రబోవునప్పుడునుగూడ నొక
> సమయమందు మంచి గలుగగలదు"

అని చెప్పి తక్షణమే యశ్వారూఢు డయ్యెను.

ఏబదియాఱవ అధ్యాయము.

(56)

నెపోలియన్ ప్రభుత్వ పూర్వస్థితి వర్తమానస్థితినిగురించి విదేశీయులగు విరోధులు వ్రాసియుండు సంగతులు.

చదువరు లికముందు నెపోలియన్ అంత్యదశ సమీపింపగలరు. గనుక యిక్కడ కొంచమాగి, నెపోలియన్ ప్రభుత్వకాలమునకు పూర్వ ముండినస్థితులును, ప్రభుత్వకాలములో నేర్పడినస్థితులును, నెపోలియన్ బుద్ధికుశలత, యోగ్యతలను గురించియు వారివిరోధులే యెట్లు జెప్పియుండినది గమనించుట యుక్తమగును.

యూరపు చరిత్రకారులగు సర్ ఆర్చిబాల్డు అలిసన్‌గారు (**Sir Archbald Alison**) నెపోలియన్‌నుగురించి చెప్పుటలో, అత్యద్భుతమగు బుద్ధికుశలత, ధారణాశక్తి, గంభీరము, సకలశాస్త్రపరిజ్ఞానము, వాగ్ధోరణి, దూరదృష్టి, ఇతరులు తనను ప్రేమించునట్లు జేయగలనడవడి, మర్యాద, సరసమయి కారణయుక్తమ వాక్చాతురి, లోకానుభవము, రాజ్యాంగ పరిజ్ఞానము, రాక్షసయోర్పు, దేహదార్ఢ్యము మొదలగు సుగుణసంపదలు ఆయనయందు మూర్తీభవించి యుండెననియు, యుద్ధకౌశలమందు అలెగ్జాండర్ ది గ్రేట్ తోడను, రాచపరిజ్ఞానమందు బేకన్‌కు వెనుకవాడుగను, రాజ్యపాలనయందు సీజరుతోడను, సరిదూగువాడనియు, ఎట్టి కష్ట శ్రమలయినను యనుభవించి యీజిప్టు యెండలుకును రష్యామంచులకును చలింపని ధైర్యసాహసము లాయనయందుగలవనియు, కొంచమయిన విరామ మెఱుగడనియు అథవా యెప్పుడైన విరామముగనుండెనేని, యాకాలమందు రాయబారములలోనో దేశాభివృద్ధికరమగు విషయములలోనో, సభాచర్చలలోనో కాలము వినియోగించెడి వాడనియు, ఉదయమున లేచి సెక్రటరితో ఉదయ భోజనవేళవఱకు పని జూచుచుండెడివాడనియు, ఆయనభోజనము, అరగంటకు మించనిచ్చుటలేదనియు, అంత సైన్యముల జూడనరిగి, వచ్చి, విదేశరాయబారులతో సంభాషించుచుండుననియు

అంతట రాష్ట్రవిషయ మగుపనులన్నియు జూచువాఁడనియు, అప్పటికి సాయంత్రము మూఁడుగంటలగుననియు, అప్పుడు రాజసభకు వెళ్లి 6 గంటలకు తిఱుగ వచ్చుచుండు ననియు, అపుడు భోజనమునకు లేచి, నలుబదినిమిషములలో తిఱుగవచ్చుచుండె -నియు, రాత్రి 11 గంటలవఱకు రాచకార్యముల జూచుకొని, ఆవల నిద్రించెడు వాఁడనియు వ్రాసియున్నాఁడు. ఈయన భాషాపండితులతోఁడను, శిల్పజ్ఞులతోఁడను ప్రసంగించుచుండెను. మఱియు నాకాలమందు, దుర్మార్గులు చెలరేగి, కట్టుబాట్ల నతిక్రమించి, అప్పటి డైరెక్టరిప్రభుత్వమును దలక్రిందుజేయుచున్నందున సమర్థుఁడగు మిలిటరినాయకుఁ డొకండు బయలుదేరి, అప్పటిప్రభుత్వమును గాపాడవలసిన యావశ్యకత యేర్పడినదనియు జెప్పిరి.

యం. తియర్సు (M. thiers) గారు నెపోలియన్ ప్రభుత్వారంభమునకు ముందు, యోగ్యతకు గౌరవములేక, బాధింపబడుచుండెననియు, రాష్ట్రపదవులనుండు గౌరవస్థులను దొలగించియుండిరనియు, చోరులు జెలరేగియుండిరనియు, దుర్మార్గులు పదవుల నధిష్ఠించియుండిరనియు, మతగురువులు వణకుచుండిరనియు, ఋణమని పేరు బెట్టి బలవంతముగ సొమ్ము ప్రభుత్వమువారు లాగుచుండిరనియు, హత్యల గావించు ప్రయత్నము లుండెననియు, లొకట్టుగ ననేకుల కారాగృహముల నుంచుచుండి రనియు "దేశ మపాయమం దున్నది" అను మాటనొకటి యాధారము జేసికొని, కొందరుదురాత్ములు లూటీలు, హత్యలు, దగులపెట్టుటలు జరిగింప సంసిద్ధులై యుండి రనియు, జనుల మానప్రాణములకుగాని, ఆస్తికిగాని భద్రము లేకుండెననియు, రాష్ట్ర పన్నులు వసూలగుట లేదనియు, సర్వదేశములు ఫ్రాన్సుపై దండెత్తియుండెననియు, ఫ్రెంచిసేనలు నశించి, రిపబ్లికు నాశనమగు స్థితియందుండెననియును వ్రాసియున్నారు.

గనుక యిట్టిపరిస్థితులుంగల యాకాలమందు, ప్రభుత్వము మార్పుజెందవలయు నని ఫ్రాన్సుదేశీయులు గోరుట, ధర్మమేగాని విపరీత మేమియు లేదు.


నెపోలియన్ యక్రమముగ, ఫ్రెంచి సింహాసన మాక్రమించెననుమాటయందు సత్య మేమాత్రమును లేదు నెపోలియన్ అరాజకత్వమును పదభ్రష్టత గావించెనని జెప్పుట సమంజసము, సత్యము. గాని, రాజుల పదభ్రష్టత జేసి, తా నాక్రమించెనను మాటయం దెంతమాత్రమును సత్యము లేదు గనుక, కాన్సులర్ (Consular) ప్రభుత్వము, సర్వజనసమ్మతిమీఁద నేర్పాటుగాబడెనని, అలిసన్ చెప్పియుండిరి. ముప్పదిలక్షల జనులు నేకగ్రీవముగ, నెపోలియన్ సింహాసన మధిష్టించుటకు తమపూర్ణసమ్మతి నిచ్చి యుండిరనియు, వేయిన్ని అయిదునూర్ల అరువైయిద్దరుమాత్రమే, తమ యసమ్మతి గను

పరచిరనియు, యిట్టి ఏకగ్రీవముగ ప్రభువునెన్నుకొనుట ప్రపంచచరిత్రలో మరియె టను గానరాదనియు జెప్పియుండిరి.

> "ఇదియునుం గాక, సైనికులు, పట్టణస్థులు, వాణిజ్యసంఘములు, అందరును సింహాసన మెక్కుడని నెపోలియన్‌ను బ్రార్థించిరి. మహామహులసభ ఏకగ్రీవముగ, నెపోలియన్ బోనపార్టిచక్రవర్తి యనుబిరుదుతో జనపాలనాప్రభుత్వమునకు చక్రవర్తియై రాజ్యపాలన జేయ బ్రార్థించిరి"

అని ఇంగ్లండుదేశీయుడగు అలిసన్ గారే వ్రాసియున్నారు

నెపోలియన్ తన ప్రభుత్వకాలములో జేసినదంతయు ఫ్రాంసుదేశ యభ్యుదయమునకేగాని స్వలాభమునకు గాదనుమాట నిర్వివాదాంశము. నెపోలియన్ ప్రభుత్వకాలమందు ఫ్రాంసుదేశ మనుభవించిన, ధనభాగ్యసమృద్ధియు, ఔన్నత్యదశయును, ఏకాలమందును యేదేశమును అంతటిపదవి ననుభవించినట్లు గన్పట్టదు.



ఏబదియేడవ అధ్యాయము

(57)

సైన్యనాయకుల ద్రోహము నెపోలియన్ డ్రెస్డన్ నగరరక్షణ. శత్రునాయకుడగు మోరో మరణకాలమందు భార్యకు వ్రాసియుండు యుత్తరము నెపోలియన్ వద్గత అకస్మాత్తుగ సంభవించిన యనర్థములు. విధిలేకనాయకత్వము వహించుట.

1813 సం॥ ఆగస్టు తే 12 దిన, నెపోలియన్ను అణగద్రొక్కుటకు గుమిగూడు చుండు యా మిత్రమండలిలో ఆస్ట్రియాకూడ జేరినది. ఈ వర్తమానపరిస్థితికి శత్రువులు సంతోషించిరి. ఇపుడు శత్రువులకు అయిదులక్షల సైన్యములు గలవు నెపోలియన్ వద్ద రెండులక్షల అఱువదివేలుమాత్రము గలవు.

జనరలు జోమిని (Jomini) సైన్యములతో శత్రువులు గలిసియుండెనని చదువరు లెఱుగుదురు మోరో (Moreau) బర్నడొట్టి (Bernadotte) వీరిద్దరు దేశద్రోహులై శత్రుకోటికి జేఱి, నాయకత్వము వహించియుండిరి. వీరు అందరు నొక్కుమ్మాఱుగ పైబడక, కొన్నిసైన్యములుమాత్రము మొదట నెదిరించునట్లును, వాటిమీద నెపోలియన్ రాగనే, వెనుకకు మఱలునట్లును, యీవిధముగ మఱలిపోవు సైన్యముల వెంబడి నెపోలియన్ వెంటనంటియుండు నాసమయమందు, నెపోలియన్ సహాయమునకు దూరస్థులైయుండు యనాథులగు సైన్యములమీద బడునట్లును, యూహాలు బన్నికొనిరి.

నెపోలియన్, మార్షల్ నే, మాక్డొనల్డు (Ney Macdonald) అను నాయకులక్రిందనుండిన సైన్యభాగముల వెంటదీసికొని, బ్లుచర్ (Blucher) క్రిందనుండిన 80 వేల శత్రువులమీద దూకియుండెను. అంతట వారు బొహీమియాకొండలకు బాఱిపోయిరి. అక్కడనుండి 'డ్రెస్డన్' నగరముమీదబడుట కుద్యుక్తులయి యుండిరి. నగరమందు ఫ్రెంచివారి యాహారవస్తువులు మందుగుండుసామాను లుంచియుండిరి.

దీనినొక ఫ్రెంచినాయకుడు 30 వేల సైన్యములతో రక్షించుచుండెను. ఇక్కడ మె డొనల్డుగారిని వుంచి, తాను డ్రెస్డన్ గాపాడికొనుట కతివేగముగ వెళ్లుచుండె

తే 25 ది సాయంత్రమునకు శత్రుసేనలు డ్రెస్డన్ ముట్టడించినవి. నగ తయు గందరగోళముగ నుండినది. ఎదిరించుటకు కొద్ది ఫ్రెంచిసైన్యము త్రమే గలవు. అవి జాలకుండెను. నగరమును శత్రువులపాలుజేసి తమ్ము నెత్తు ముంచకుండ గాపాడుదని జనులు ప్రార్థించుచుండిరి. తెల్లవారగనే యుద్ధ ప్రా భమయినది. మందుగోళములు పట్టణమునంబడ నారంభించినవి. నెపోలి సేనలనుండు రెండుభాగములు ద్రోహులై శత్రువుల జేరిరి. ఈరీతిగనుండగ మధ్యా హ్నమగునప్పటికి. నెపోలియన్ యాపట్టణము సమీపించెను. నగరములోనికి బోవు చుండు, శత్రువులగుండ్లు వడగండ్లవలె బడుచు, దారియంతయు దుక్కి రేగియుం నది. అంతట దూరముననే బండిదిగి, పాదచారియై గుండ్లు, ముందు, వెనుక, పా ములం బడుచుండగ, నగరములోనికి నడచివచ్చెను. జనులు చక్రవర్తికి జయ ధ్వని జేసిరి. నేరుగ యారాజుగారింటికిం జని భయపడ నక్కరలేదనియు, తన సైన్యములు మరియొక 60 వేలసైన్యమును రాగలవనియు జెప్పెను. ఇంతలో నె యన్ సైన్యములువచ్చి గలసినవి. ఆపురజనులు ఫలాహారములు దెచ్చియివ్వగ వాటి దినుటకుం గూడ కాలమును వృథాజేయక, సైన్యములు బారులుగీరి యుద్ధము మించిరి. పోరు గాఢమయినది. సమయముజూచి నెపోలియన్ సేనానులలో, మూ సైన్యములు కుడివైపునను, మార్టియర్ (Mortier) సైన్యము నెడమవైపునను గారిసైన్యములు మధ్యను, శత్రువుల దాకున ట్లేర్పాటుజేసెను. యుద్ధము రేగుచుండ ఒకచోట ఫ్రెంచిఫిరంగుల శత్రువులు గీసికొనిరని తెలిసి, నెపోలియన్ గుఱ్ఱ కొందరిభటులతో బయిగెత్తెను. కూడావచ్చువారందరు గుండ్లదెబ్బలచే మృతినొ గాని, నెపోలియన్ కొకదెబ్బగూడ దగిలినది గాదు. నెపోలియన్ సైన్యములము శత్రువులు నిలువజాలక పలాయనులైరి. దూరముననుండిన శత్రురాజు లిం నెపోలియన్ వచ్చి పట్టణమున నుండియుండునని నిశ్చయించికొనిరట.

రాత్రి అయినది. చీకటి, గాఢమయిన మేఘాచ్ఛాదన, కుంభవర్షము. టిలో, ఆ యుదయమున పటుమబడినచోటనే, తిరుగ [illegible] జేర చుండిరి యెత్తుప్రదేశము. ఆరాత్రియంతయు విరామములేక తనసైన్యముల [illegible] ఆయానాయకుల కందజేయుచుండెను. సగమురాత్రి అయినది. సైన్యము లాయా మం దలసి పడియుండిరి. అప్పుడు తాను ఒంటరిగ బయటవచ్చి, తనసైన్యములు మెట్లుగాచుచుండినది గనుగొనుటకై, యాచీకటివానలో వచ్చి జూచి వెళ్లెను.

శత్రువులు వేయుచుండిన చలిమంటలచే, శత్రుస్థానముల గమనించి, మఱునాటియుదయమున, ఎక్కడ సైన్యము, వారిని దాకుటకును సలో నూహాలుబన్నికొనుచుండెను తత్క్షణమే వచ్చి, మఱికొన్నియుత్తరువుల వ్రాయించిపంపెను. తెల్లవారువఱకు నెపోలియన్ సైన్యములు మఱికొన్ని వచ్చి గలసినవి అంతయు జేరి యిప్పటికి ఒకలక్ష ముప్పది వేలసైన్యము ఫ్రెంచివారికి జేరియుండినది తెల్లవారినది. యుద్ధ మారంభమయినది.

ఇంతలో నెదురుగనుండు యొక యెత్తైనప్రదేశమందు షుమారు 2000 గజములదూరములో, కొందరు గుఱ్ఱములనెక్కి, యిటునటు దిరుగుచు, నెపోలియన్ సేనలను, వారిస్థానములను బరీక్షించుచుండిరి. ఇది జూచి, వారిలో కొందరునాయకులేమయిననుందురేమో గాల్చుడని యుత్తరువు జేసెను. ఫిరంగి గాల్చిరి. వారిలో పూర్వ మొకపుడు ఫ్రెంచిసేనలోనుండి ద్రోహియై శత్రువుల జేరియుండిన "జనరల్ మోరో" యుండెను. గుండుదెబ్బతో ఆయన కాళ్లురెండును యెగిరిపోయినవి. అంతట ఆయన నొకడోలిలో వేసికొని వెళ్లిరి త్రోవలో వర్షమునదడిసి తీసుకపోబడి యొకగుడిసెలోని బల్లమీద నుంచిరి మొదట నొకకాలు దీసివేసిరిగాని రెండవదియు నట్లనే జేయవలసి యుండెనట ఈ 'మోరో' చుట్టద్రాగుచు ధైర్యముతో రెండుకాళ్లను తెగగోయించికొనెనట ఈయన నుంచియుండుగుడిసె, నెపోలియన్ సైన్యభాగిములనుండి రాగలగుండ్లకాహుతియగు నట్లున్నందున, మఱియొకచోటికి గొనిపోబడెను గాని ఆవల రెండురోజులకు చనిపోయెను. ఈయన, తనచావునకు ముందు రెండురోజులక్రింద తనభార్యకొక యుత్తరమును వ్రాసియుండెను అందులో

"నాప్రియురాలా, మూడురోజులక్రిందట
నొక ఫిరంగిదెబ్బచే నారెండుకాళ్లును యెగిరిపోయినవి
ఆ బోనపార్టిగాడిదె ఎల్లపుడును, యదృష్టవంతుడే
సుమా"(That Raskal Bonaparte is always
Fortunate!) సాధ్యమయినమట్టుకు చక్కగనే
తెగగోసియున్నారు . . "

అని వ్రాసియుండెను. ఈ 'మోరో' కళేబరమును రష్యాకు గొంపోబడి శత్రుదేశమగు (సెంట్ పెటర్సుబర్గు) నందు సమాధిగాబడియున్నది.

ఆదినమును, యీయుద్ధము సాయంత్రము మూడుగంటలవఱకును జఱిగి, శత్రువులు పాఱిపోయిరి. 20, 30 వేల ఖయిదిలును, 40 జండాలును, 60 ఫిరంగులును, నెపోలియన్‌కు జిక్కియుండెను. 10 వేలమంది జనిపోయిరి.

ఈవిధముగ శత్రువుల జయించి, ఆసాయంత్రము వర్షమున దడిసి, ముద్దఅ తిరుగ డ్రెస్డన్ ప్రవేసించియుండెను. పురజనులును, అక్కడి రాజకుటుంబము ఆనందబాష్పములతో నెపోలియన్‌ను యాదరించి యాహ్వానించిరి. తన కత ప్రియమిత్రమగు సాక్సనిరాజుగారిరాజధాని యీవిధముగ శత్రువులఫిరంగులచే పడినందులకు జింతించి, యా నగరవాస్తవ్యులకందరికిని పరిహారద్రవ్య మిప్పించి రోగులకు తగుయేర్పాట్లు గావించి వచ్చునప్పటికి, నగమురాత్రి అయినది. అప్ప 36 గంటలుగా విశ్రాంతియన నెట్టిదో యెరుగడయ్యె ఆరాత్రి వానలోదడిసియుం నిద్ర లేకుండుటచే నెపోలియన్‌కు తీవ్రమగుజ్వరమును, వాంతులును గలిగి సం- పడుచుండెను.

పాటిపొయ్యెడు శత్రుసేనల, మూరట్, మార్మంట్, సెంట్‌సిర్ – డించి దటిమిరిగాని, శత్రువులు ప్రబలులై సైన్యముల జుట్టికొని, ఫ్రెంచిసేనాని– జనరల్‌వండమి (Vandamme) గారిని, ఆయనవద్దనుండిన యేడువేలసైనికుల గూడ, ఖయిదీలుగ దీసికొనిరి. జనరల్ ఔడినట్, (Oudinot) శత్రువులచే పోయెను ఔడినట్ సహాయమునకై బోవుచుండిన, మఱియొక సేనానియు, 1- సైనికులును, సామానులును, శత్రువులచే బడిరి.

శత్రుసేనానియగు 'బ్లుచర్' ను ఎఱుముచుండగ 'జనరల్ మెక్‌డొ–' (Macdonald) యొక్క యిఱుకైనచరియలో జిక్కికొని, వేయిమందితోగూడ చేతుల జిక్కిపోయిరి.

నెపోలియన్ రుగ్మతతో, డ్రెస్డన్‌నగరమందు మంచములో నుండ– సీపరాజయవార్తలు దెలియవచ్చినవి ఈవిధముగ, ముప్పదివేలసైన్యము తగ్గి– ట్లేర్పడినది.

ఇది యిట్లుండగ, 'నే' గారి క్రిందనుండిన సాక్సనిసైన్యము లకస్మాత్తుగ వుల గలిసిపోయిరి. వారిస్థానములలో శత్రుసేనలు [illegible]బడి వారిసేనల రెండుగ– జించి నుఱుమాడసాగిరి. ఈయనవద్దనుండిన మిగత 10 వేల సైన్యమును 40 ఫిరంగుల శత్రువులకు జిక్కినవి.

ఈవిధముగ నన్నిమార్గముల చిక్కులు సంప్రాప్తమగుచుండినవి. నెపో[illegible] రుగ్మతయూ బలముగ నుండినది, సంప్రాప్తమగుచుండు యాపత్పరంపరలూ, సహి– డనివిగ నుండెను. కనుక పడకవదలి, యాస్థితిలోనె, సైన్యముల గలసి, నాయక– వహించుట విధిలేనికృత్యమయ్యెను.

ఏబదియెనిమిదవ అధ్యాయము

(58)

శత్రువుల పరాజయములు నెపోలియన్ వ్యూహము నాయకుల అధైర్యము. నెపోలియన్ దుఃఖము. లయిప్సిక్ నకు మఱలుట. యుద్ధము చక్రవర్తి రుగ్ణత బలమగుట రెండవదిన యుద్ధము సాక్సనిసైన్యములు శత్రువుల గలియుట దురదృష్టము లారంభము. పారిసునకు వచ్చుట

సెప్టంబరు తే 4 దిన బాట్జన్ గ్రామమందు నెపోలియన్ 'మాక్‌డోనల్డు' Macdonald) గారిని గలిసికొనెను. అక్కడ శత్రువులు బ్లుచర్ నాయకత్వముక్రింద నొకయెత్తగుప్రదేశ మాక్రమించి యుండిరి ఒకగంటలో సైన్యముల గదలించికొని పోయి, వారినిదాకి అక్కడనుండి వెళ్లదరిమి, మఱునాడంతయు వారిని వెంబడించి నఱుముచుండగ, డ్రెస్‌డన్ అపాయస్థితియం దున్నదనియు, లెక్కలేని శత్రుసేనలు బోహిమియా కొండలనుండి వచ్చి, నగరముమీద బడనున్నారనియుఁ దెలిసినది. వెంటనే వీరినివిడచి, అక్కడికిఁ బఱుగెత్తవలసి వచ్చినది. గనుక, పోయి వారిని కొండలకు తిఱుగఁ దఱుముసప్పటికి, మఱియొకమార్గమున శత్రుసైన్యము లానగరము మీదికి వచ్చుచుండినవి. నెపోలియన్ వారిమీదసేనల నడపింపగనే, యీయనను జూచివారు పఱుగెత్తిపోయిరి ఈలాగు పోవునపుడు మార్గమందు ఆస్ట్రియన్ సేనల కొన్నిటిని దాకగ వారును పాఱిపోవుచుండిరి.

ఇట్లు, అంతయు జయప్రదముగ జేసికొని, 'డ్రెసెడన్' బ్రవేసించెను గాని నిష్ఫలముగ నేర్పడినది. ఏలననగ, బార్నదొట్టి, నెపోలియన్ సేనల మించినసేనలతో, పారిసునుండి యాహారపదార్థములుగాని, సమాచారములుగాని, యందకుండ ఎల్బ్ (Elbe) నదీతీరమం దడ్డగించియున్నాడని తెలిసినది. నెపోలియన్ ఆచోటికి బోవు వఱకు, ఆయన డ్రెస్‌డన్ వైపునకు మఱలిపోయెను. ఈవిధమున నొకమాసపర్యంతము

శత్రువులు డ్రెస్‌డన్ బట్టికొన ప్రయత్నించుటలు, నెపోలియన్ విఫలము గావించుటల తోడనే, గడచిపోయినది, గాని, యిదమిద్ధమని తేల్పగల సంపూర్ణ జయవంతమయిన దొక్కటియుఁ జఱుగకుండెను.

నెపోలియన్ సేనలు బలహీన మగుచుండినవి. శత్రుసేన లభివృద్ధి గాంచుచుండినవి. రైన్ నదీతీరమందలి ప్రభువులంపియుండు సహాయ సైన్యములు, కట్టలుకట్టలుగ సైన్యములలోనుండి విడిచి వెళ్లసాగిరి. యూరప్ఖండములోని రాజులందఱు కట్టగట్టి, దూకుచుండుటచే, నెపోలియన్ అంత్యదశ సమీపించుచున్నాడని యెంచి నెపోలియన్ సైన్యముల వీడివచ్చువారికి, బంగారు కొల్లలుకొల్లలుగ నింగ్లండు బంచిపెట్టసాగినది. 'లార్డుకాత్‌కార్టు, సర్ రాబర్టువిల్సన్' (Sir Robert Wilson) మొదలగువారు యిందుకొఱకై శత్రుశిబిరములలో నుండియే నెపోలియను చెన్నియో దోషారోపణలు జేసి కరపత్రముల నచ్చొత్తించి, బంచిపెట్టిరి. వాటిని కొందఱు నమ్ముచుండిరి. నెపోలియన్ నాశనమయిననే తప్ప, దేశమునకు క్షేమసమ్మదములులేవని ఘోషించిరి.

ఇట్లుండగ, సెప్టెంబరు ఆఖరున బవేరియా రాజుగారివద్దనుండి నెపోలియన్‌కొకయుత్తర మొచ్చినది. వీరిపుత్రికనే యూజీన్‌బోహార్ను నెపోలియను పెండ్లి చేసియుండెను. ఆయుత్తరములో, ఆఱువారములకు మించి, ఫ్రెంచిసఖ్యము నిలుపుకొనజాలననియును, శత్రువులు జర్మనినంతయు నాక్రమించుకొనుచున్నారనియు, తటస్థముగనుండుమాట వారొప్పకున్నారనియు, ఫ్రెంచి సఖ్యమువదలి వారితో జేరుటయో, లేక జయింపబడిన దేశములకు బొందవలసిన దుఃఖములనొందుటయో, యేర్పరుచుకొనవలసి యున్నదని దుఃఖముతో వ్రాసియుండెను. ఈదేశము 40 లక్షల జనులుగలది. నెపోలియన్ సఖ్యవిసర్జన గావించినచో, యీరాజ్యమును, ప్రభుత్వమును నిలువబెట్టెదమని శత్రువులునచ్చజెప్పిరి. కనుక తప్పు డీరాజు గూడ్చిన నటి బహిష్కరించికొనవలసి యుండెను.

వెస్ట్‌ఫెలియాకు, జెరోమ్ (నెపోలియన్ సోదరుడు) రాజుగ నుండెను. ఆరాష్ట్రజనులు శత్రుసన్నాహముల జూచి భయపడి, రాజమీద తిరుగబడిరి. రాజు నగరము వదలి రైన్‌నదీతీరముల కీయన బలుగ వెడలియుండెను.

సాక్సనిరాజు నెపోలియన్‌కు ప్రాణస్నేహితుడయినను, 40 లక్షల మంది యా రాష్ట్రజనులు, పిరికివారును, ప్రబలులును యగు శత్రువులకు లొంగిపోవలెనని సిద్ధముగ యుండిరి.

వర్టంబర్గురాష్ట్రమందు 13 లక్షల జనులుండిరి. సుడిగాలివలె సీరాష్ట్రము నెగుర గొట్టెదమని శత్రువులు బెదిరించిరి. జనులు భయపడి శత్రువులతో సంధిజేయమని ప్రార్థించిరి. అనగా, నెపోలియన్ మీద కత్తిగట్టవలెనన్నమాట. తటస్థముగ నుండెద మనగ, శత్రువులు ఆ స్థపురుమాటే తా మెఱుగమని నా రొప్పకుండిరి.

పరిస్థితు లీవిధముగ బరిణమించినవి నెపోలియన్ అధైర్యము జెందక, దుఃఖ పడక, నెమ్మదిగ నాలోచించి, యిట్లు దీర్ఘాలోచన జేసెను.

ఇప్పుడు రైన్ నదీప్రాంతములకు బోయి, శత్రువులదాకి పోఱుటకంటె, శత్రు సేలమన్యబడి, ఉత్తరమున ప్రష్యనిదేశములకు బోయి వారి ముఖ్యపట్టణములమీద బడవలసినపనియు, అప్పుడు తమదేశరక్షణార్థమై వారు వెనుకకు దిఱిగిరావలసి యుండు ననియు, నిశ్చయించుకొని తెలిసి, సైన్యములు బర్లిన్ మీదికి బోవలసిన ట్లుత్తరువు జేసెను కొన్ని సైన్యభాగము లట్లు ప్రయాణ మగుచుండినవి.

ఇంతలో, బవేరియారాజు తాను వ్రాసియుండు ప్రకారము ఆఱువారములయి నను, నిదానించక, తన సైన్యములతో శత్రువులంగలసియుండెను. వర్టంబర్గురాజుగూడ బవేరియారాజు ననుసరించెను. ఈవిధముగ, నిన్నటిమిత్రు లీనాడు శత్రువులై, పారిసు నుండి యూరపుఖండాగ్రమువరకు రానివ్వకుండజేయ సమర్థులయి, తోవ నడ్డ గింపగలవారైరి. ఇందుకుతోడు ప్రష్యానుండి శత్రువులకు 80 వేల సైన్యములు వచ్చుచుండినవి. శత్రువులు 70 వేల సైన్యముతో డ్రెస్డన్ మీదబోవ సిద్ధపడు చుండిరి.

ఈ పరిస్థితులలో, యితరులైన నధైర్యపడియుందురు గాని, నెపోలియన్ అధైర్యపడక, ఫ్రాన్సునుండి సైన్యముల బంపవలసినదని వ్రాసెను. ఈయుత్తరమును రాణిగారు స్వయముగ చదివి రాజసభ్యుల కంపజేసెను సభవారు లక్ష యిరువది వేలసైన్యము వెంటనే పంపవలసినదిగ శాసించి, యీప్రకారము హుకుం ప్రాంతముల కంపించిరి.

నెపోలియన్, యీ యుద్దేశమును తన సేనానాయకులనందరిని జేర్చి తెలియ జెప్పెను. మిత్రులందరు శత్రుపక్షం జేరుటయు, చుట్టును శత్రువులచే నావరింపబడి యుండుటయు, ఇప్పటికి జఱిగియుండుయుద్ధములచే నలసట నొందియుండుటం బట్టియు, నాయకులు నెపోలియన్ యుద్దేశముల కనుకూలింపజాలమని ఖండితముగ జెప్పి, రైన్ నదీప్రాంతమునకు తమ్ము నడపింపుడని కోరిరి. నెపోలియన్ యాజ్ఞాతిర స్కారమున కిదియే ప్రథమము.

నెపోలియన్ వీరి యాక్షేపణల విని, చాలఖిన్నుడై, మఱుమాటఁ బలుకక, కొంతసేపూరకుండి, నెమ్మదిగ నిట్లనెను.

"నేను చక్కఁగ నాలోచించినాడను. బవేరియా శత్రుపక్షమునం జేరినసంగతిని పూర్ణముగ నాలోచించితిని బర్లిన్ మీద దండయాత్రవలని లాభము గమనించితిని ఇందునకు వ్యతిరిక్తముగ నడచితిమేని, అది మన నాశనహేతువేగాని, వేఱుగాజాలదు. నాయుద్దేశమున కనుకూలింపనివారు, గొప్పజవాబుదారిని తా మావహించుకొనుచున్నారని దలచెదను మీరుజెప్పునది యాలోచించెదను."

అని జెప్పుచు తనగదిలోనికి వెళ్లిపోయెను.

ఎంతకాలమునకును ఆయన బయట రాకుండెను. గంటలు గంటలు గడచిపోవుచుండెను. రాత్రి అయినది ఆయన బయట రాకుండెను. అంతట కలెన్ కోర్టు యొకచీటిని దీసికొని దానిమీద "నే నిచ్చటనే గాచియున్నాడను. ఏలినవారు నన్ను జూడగలుగుదురా," యని వ్రాసి భటునిచేతి కిచ్చిపంపెను అప్పటికిని జవాబు రాదాయెను అంతట ఆయనే గది సమీపించెను. నెపోలియన్ దుఃఖముతో నొకసోఫామీద బడియుండెను. వస్తువులన్నియు క్రింద బాఱవేయబడి యుండినవి. "ప్రభో! యిట్టిదుఃఖము తమరిని బాధింపగలదు" అని యనెను. నెపోలియన్ పలుకక, కండ్లు మూసికొని, "ఫరవాలేదు" అనిమాత్ర మనెను.

మఱునాడు సూర్యోదయమయినది. నెపోలియన్ మితిలేనిదుఃఖముతో నుండెను. ఆవల కొంతసేపటికి, ధైర్య మవలంబించి, "మంచిది సైన్యముల వెనుకకు ద్రిప్పుడు" అని నాయకులుగోరినట్లే యుత్తరువు లిచ్చెను అక్టోబరు తే 15 ది తన చిన్నసైన్యమును (Leipsic) 'లైప్‌సిక్' చుట్టునురక్షణకుంచున ట్లేర్పాటు జేసెను. ఆదినమే శత్రువులు మూడులక్షల ఏబదివేలసైన్యములు పట్టణముచుట్టును దండు విడిసినవి ఈ యుభయసైన్యముల రక్షకభటులు యొకరికొకరు, తుపాకిగుండు బాఱునంత దూరములో నుండిరి. ఆ రాత్రియంతయు నెపోలియన్ తనసైన్యముల కుత్తరువులిచ్చుచు తగుచోట్ల నియమించుచుండెను. తే 16 ది ఉదయమున 9 గంటలకు లైప్‌సిక్, యుద్ధ మారంభమయినది ఎవ్వరుగాని జయమొందుట దుస్సాధ్యముగ నుండినది. సాయంత్ర మగువఱకు శత్రువులు యిఱువదివేలు హతులయిరి. ఫ్రెంచిసేనలకు రక్షణ ముండుటచే వీరిసేనలంతగ హతము గాలేరి.

ఖయిదీలుగ జిక్కిన శత్రువులలో కపుంట్ మర్ ఫీల్డు (Merfield) గా రుండిరి. ఈయనయొకప్పుడు ఆస్ట్రియారాయబారిగ సంధికొఱకు నెపోలియన్ కడ కంపబడి నవాడు. ఈయనను ఖయిదునుండి తొలగించి ఆస్ట్రియా రష్యా ప్రభువులకడకు, రాయబారిగ నెపోలియన్ చే నంపబడెను, గాని వారు, అందునకు జవాబునుగూడ నివ్వరైరి. తే 17 దిన యుద్ధ ముపక్రమింపబడలేదు. శత్రువులు 60 వేలసైన్యముల దీసికొని వచ్చుచుండెడి 'బర్నదొట్టి'కొఱ కెదురుజూచుచుండిరి. ఆరాత్రి నెపోలియన్ జ్వరపీడితుడై బాధపడుచుండెను కలెన్ కోర్టు, ఆయన దేహస్థితి జూచి వైద్యుని బిలుపించెదనని జెప్పెనుగాని, నెపోలియన్ అక్కరలేదనెను సామాన్యసైనికునికి, వైద్యాలయమునకుం బోవుటకు రహదారిచీటి యివ్వబడునె గాని తనకెక్కడిపని యనెను. ఆ రాత్రియంతయుం జ్వరముచే బాధపడుచుండెను. కలెన్ కోర్టు గారి భుజముపై చేయివేసి యిటు నటుతిరుగుచు, ఉత్తరువుల జెప్పి వ్రాయించుచుండెను తే 18 ది ఉదయమయినది. కనుదృష్టి బాఱునంతదూరము శత్రుసేనలు నలుదిక్కులనుండి పట్టణముమీద వచ్చుచుండెను. యుద్ధ మారంభమయినది అయిదులక్షల శత్రుసేనలనుండివచ్చు గుండ్లధ్వనులతో యుద్ధము భయంకరముగ రేగుచుండగ, మధ్యాహ్నము మూడుగంటలకు (బార్నదొట్టి) వచ్చి గలిసికొనెను. అకస్మాత్తుగ సాక్సని పదాతిసైన్యములును, వర్టంబర్గు గుఱ్ఱపుదళమును శత్రువుల గలిసికొనిరి శత్రువులు సంతోషముతో చప్పట్లుగొట్టిరి. ఈవర్తమానము భటుడొకడు పఱుగెత్తికొనివచ్చి నెపోలియన్ కు జెప్పెను. గుఱ్ఱముమీద నిర్విణ్ణుడై కూర్చొని ఆకాశమువంక జేతులెత్తి (Infamous) 'ద్రోహము' అనిమాత్రమనెనే గాని మాఱుమాట యనకుండెను. ఈ దుర్మార్గమునకు ఫ్రెంచిసేనలు సహింపక కోపావేశులై బర్నదొట్టిసైన్యములఁ దాకిరి. పోరు తీవ్రముగ నయ్యెను. ఇట్లాదినమంతయుం, యుద్ధము జఱిగినది. ఉభయకక్ష్యలవారును యలసి, యానాటికి యుద్ధము మానికొనిరి. తే 16 దినను తే 18 దినను జఱిగియుండు యుద్ధములలో రెండు లక్షల యిరువై వేల ఫిరంగిగుండ్లు ఖర్చుపడియుండెను. శత్రువులు ప్రబలులుగ నుండిరి. ఫ్రెంచిసైన్యములు వెనుకకు తిఱుగకుండుటకు సాధ్యము గాదయ్యెను. మందుసామాగ్రి లేదయ్యెను. సైన్యములు డస్సియుండిరి. తక్షణమే యుద్ధసభ నాహ్వానించిరి. అందరు నాయకులునుఁ జేఱిరి. బర్లిన్ మీదబోవుటకు సమ్మతింపని అవ్యక్తమునకుఁ గలిగిన ఫలమిట్టిదిగనుండియు, ఒక్కమాటయిన వారి నన్నవాడు గాడు. అందరు చింతాగ్రస్తులై సమావేశమయిరి. కర్తవ్యము నాలోచించిరి ఈమధ్యలో నెపోలియన్ యలసటచే కుర్చిలో నిద్రబోయెను. 15 నిమిషములలో మేల్కొనెను. వెనుక దిఱుగుటకే దీర్మానించికొనిరి.

ఈ 'లయిప్ సిక్' నగరమందు 40 వేల జనులుండిరి నగరము వెంబడియుండు (Elster) యల్ స్టర్ నది దాటి వెనుక బోవలసి యుండెను ఆనదికి ఒక్కటేవంతెన

గలదు. అదియును, కుసందుగనున్నది. ఒకగంటలోపల సైన్యములు వెనుకకుతిరుగు టారంభించెను. వెనుక రక్షణనిమిత్తమై 'మేక్‌డోనల్డు' గారినియుంచి, సైన్యము మరలించెను. శత్రువులకు తెలియరాకుండునట్లు మామూలువిధమున చలిమంటలు వేయబడుచు, ఆరాత్రి సైన్యములు దాటిపోవ నారంభించినవి. అన్నివీధులయందును, గుఱ్ఱములు, బండ్లు, మనుష్యులు క్రిక్కిరిసి యుండిరి. ఇవియంతయు ఆయొక్కవంతెనమీద బోవలసినవిగ నుండెను

తెల్లవారునప్పటికి ఫ్రెంచిసేనలు వెనుకకు దిఱిగిపోవుచున్నవనుసంగతి శత్రువులకు తెలిసినది. ఆనగరమును పాడుజేయవలదని నెపోలియన్ సంధిజండా నంపెనుగాని, జయవంతులగు సైనికులకు దాక్షిణ్యమెక్కడిది? శత్రువులు మీద రాకుండజేయుటకై నగరమునకు నిప్పునంటించెద మని నెపోలియన్ సైనికులుజెప్పిరి. నెపోలియన్ సమ్మతింపడయ్యెను. శత్రువుల మందుగోళములవర్షము గురియుచుండగ, నెపోలియన్ సాక్సనిప్రభువుగారిని జూచుటకు వెళ్లెను ఈయన డ్రెస్‌డన్‌నుండి నెపోలియన్‌తోగూడ వచ్చియుండెను. తనసైన్యములు శత్రువుల జేతినందునకు జింతించెను. వీరిట్లు మాట్లాడుచుండగ, ఫిరంగిధ్వనులు సమీపమున వినబడుచుండినవి నెపోలియన్‌ను త్వరగవెళ్లుడని, రాజును రాణియు కన్నీళ్లు ధారలుగనేడ్చుచు బ్రార్థించిరి. మీకు 'శుభమగుగాక'యని జెప్పి నెపోలియన్ గుఱ్ఱమెక్కెను. ఏత్రోవన'యానను జేయుదమన్నను, మార్గములలో గ్రిక్కిరిసి జనులును, బండ్లును యుండుటచే, సందులేకుండెను. ఆవల నొకకాపువాడు కొన్నిచేలసందున నెపోలియన్‌గుఱ్ఱముముందుదారిజూపి నడపించికొని తిన్నగ నా వంతెనసమీపమునకు జేర్చెను.అంతట వంతెన మీద దాటిపోగలిగెను ఇంకను 20-30 వేల సైనికులు, సామానులు దాటవలసి యుండినవి.

ఇక్కడ మఱియొకదురదృష్టము తటస్థించినది ఆ వంతెనమీదనే సర్వఫ్రెంచి సైన్యములు సామానులు దాటిరావలసి యుండినవి. అట్లుదాటినయనంతరము, ఆ 'యల్‌స్టర్' వంతెన కమానుక్రింద, కొన్నిపీపాయిల తుపాకిమందును బోయించి సర్వముదాటివచ్చినతర్వాత, నిప్పు యంటించవలసినదని 'కర్నల్ మార్‌టన్‌పోర్డు' అనుఆయనకు త్తరువు జేసియుండెను.

నెపోలియన్ యీ వంతెనదాటిన యుత్తరక్షణమందు శత్రువులు పట్టణముబ్రవేశించిరి. వెనుకనుండు రక్షకసైన్యములు ప్రతియంగుళస్థలమున బోరుచు వెనుకవెనుకగ నది సమీపించుచుండిరి. ఈవిధముగ శత్రువులు వెనుకభాగమందు తరుముచుండుట! వెనుకవెనుకగ ముఖముత్రిప్పి సైన్యములు పోరుచూ సాగిపోవుచుండుట, అంతయు నొకేవంతెనమీద బోవలసియుండుట, అదియును యిరుకుగనుండుటచే సైన

ములును, గుఱ్ఱములును, బండ్లును గ్రిక్కిరిసి వంతెనబట్టకుండ వచ్చుచుండగ, శత్రువు లచే గాల్పబడుగుండ్లు యీ దాటివచ్చు సైన్యములమీదబడి చీకాకుబరచు చుండెను.

'కర్నల్ మాంట్ఫోర్డు' లనకు నియమింపబడిన యీవంతెన నెగురగొట్టుపనిని తాను స్వయముగజేయక, యొకకార్పొరల్ నలుగురు మందుగాల్చువారికిని యొప్ప జెప్పి, తాను ముందువచ్చి యుండెను. శత్రువులు గాల్చుగుండ్లు దాటుచుండిన సైన్యములలోబడుటచే గలుగుచుండిన గలభాలవలన గలవరపడి, ధైర్యము నిల్పుకొనజాలక, యీ పాపాత్ముడు తటాలున నిప్పు నంటించెను తత్క్షణముననే, ధమీలున యీవంతెన యీకాశములోని కెగిరిపోయినది. 25 వేల ఫ్రెంచిసైనికులును, 200 ఫిరంగులును, ఆహారసామానులబండ్లును నిరాధారమయి, ముందుసాగుటకుగాని, వెనుకనిలిచి రక్షించుకొనుటకుగాని శక్తిచాలనిదుస్థితి సంప్రాప్తమయి, యీవలియొడ్డుననే నిలిచిపోవున ట్లేర్పడినది. తఱుమబడి త్వరతో వచ్చుచుండెడిగుఱ్ఱములు, సైనికులు, బండ్లు తటాలున నెట్లు నిలువగలవు? అందరు నదిలో దూకిరి. ఇవ్విధముగ నా యగాధనదిలోం గొందరు ప్రాణము లర్పించిరి

మేక్డోనల్డు గుఱ్ఱముతోగూడ నదిలోదూకి యీదికొని యీవలిగట్టునకి వచ్చిచేరెను. నది అవ్వలితీరమందు, పోలండుదేశస్థుడగు 'పోనియటొస్కి' అనునా యకు డుండియుండెను. వంతెన యిట్లాయినదని కత్తిదీసి "పెద్దమనుష్యులారా! మనవ గౌరవముగ జనిపోవలయును" అని చెప్పి తనవద్దనుండిన కొద్దిసైన్యమును దీసికొని శత్రుమధ్యమున దూరి వచ్చుచుండగ, శత్రు దెబ్బదగిలి ఒకచేయి యెగిరిపోయినది. ఒక్కచేయితో మఱియొకమార్గమునుండి వచ్చి, యీయల్స్టర్ నది దాటదలచెను. మధ్యలో నొకయేరు దాటవలసియుండినది. శత్రువులు దఱుముచుండిరి. కనుక గుఱ్ఱముతోగూడ నానదిలో దూకెను గుఱ్ఱము వెల్లువలో గొట్టుకొనిపోయినది. ఈయ యొకచేతితోనే యీచిన్నయేరు నీదికొని, గట్టెక్కి, అక్కడ రాతుక్రింద బడినంద నిలిచియుండిన యొకగుఱ్ఱముండగ దానినెక్కి పఱుగెత్తివచ్చి, యల్స్టరునదిలో దూకెను. ఆగుఱ్ఱ మానది నీది, గట్టునకుజేఱి గట్టెక్కుచుండగ జాఱి తలక్రిందుగంబడుటచే, పోనియటొస్కిపైన యీగుఱ్ఱము బడుటచే మృతినొందెను. ఆయనబడినచోట నొకసమాధి గట్టింపబడియున్నది. ఈతని ధైర్యసాహసములను గురించి, నెపోలియన్ సెంట్ హెలీనా లోనుండగ

"ఆయన గొప్పగుణవంతుడును గౌరవనీయుం

డును ధైర్యసాహసములు గలవాడు. నేను రష్యాయుద్ధ

ములో జయించియుండినట్లయిన ఆయనను పోలండు రా
జుగ జేసియుండెడివాడను"

అని జెప్పెను. ఇపుడు శత్రువులు జయవంతులగుటచే, సంతోషముతో, లయిప్జిక్ పట్టణ మధ్యనుండు చతురశ్రమ మయిదానమందు సభగూడిరి. అప్పుడు ఆ నగరమందుండిన దుస్థితి వర్ణింప సాధ్యము గాకుండినది వీథులంతయు పీనుగులతో నిండి, యెక్కడజూచినను పడిపోయిన యిండ్లు, విరిగిపోయిన యుద్ధసామానుబండ్లు తుపాకులు, ఫిరంగులు, వివిధ యుద్ధపరికరములు, సైనికులేగాక నగరమందలి యాడువారు, మొగవాండ్రు, చిన్నబిడ్డల కళేబరములు, గుఱ్ఱములు యీ మొదలుగునవి అన్నియు చెదరి పడియుండెను. మార్గమందు నెత్తురుపాటి పేఱుకొనియుండినది. ఇంతలో రష్యా ప్రష్యా, ఆస్ట్రియారాజు లాడంబరముతో దక్షిణద్వారమున వచ్చుచుండిరి. తూర్పు ద్వారమున బర్నడొట్టి ప్రవేశించుచుండెను నగరమందుండు ప్రభువర్గము త్వరకాలమందు, యీ ప్రభుత్వము తమకు లభించునని సంతోషపూరితులై యీ నూతన రాజుల నాహ్వానించి గౌరవించుచుండిరి. జనప్రభుత్వావమోదకులు వారివారిండ్లలో దాగికొనియో లేక ఫ్రెంచిసేనలలో గలసియో పోయియుండిరి.

నెపోలియన్ తనవద్దనుండు స్వల్పసైన్యమును దీసికొని, అక్కడికి 100 మయిళ్లలో నుండు (Erfurth) యర్ఫర్త్ జేరు నడుగుచుండెను.

నెపోలియన్ శత్రుకోటి, ఆయనగౌరవప్రతిష్ఠలనణచవలెనను నీచోద్దేశమునకులోనయి, వచ్చేడు తనసైనికులనయిన జంపి తనప్రాణముల గాపాడికొనదలచి, నెపోలియన్ వంతెన నెగురగొట్టించెనని యూరపుదేశమందు ప్రకటించిరి. అయితే సత్యమునెంత అణచిపెట్టినను, అన్నిటి నడుగునకుద్రొక్కి, యేకాలమునకైన బయటరాగలదు. కనుక యీదుర్వాదుక యడుగంటి సత్యమే తుదకు బయల్పడినది.

అట్లు నెపోలియన్ బయలుదేరి, మఱుదినమునకు లట్జన్ మైదానమునకు వచ్చిజేరెను. ఈస్థలమందే అయిదునెలలక్రిందట నెపోలియన్ విజయమొందినది. శత్రువులు 'యెల్స్టర్" దాటి వెంబడించుచుండిరి. నెపోలియన్ అయిదవరోజునకు యర్ఫర్త్ జేరగలిగెను. ఇక్కడ మూరట్ (నెపోలియన్ బావమఱిది) ఫ్రెంచిసేనలతోనుండి, నెపోలియన్ స్థితి క్షీణించుచున్నదనియు, దానితో తనప్రభుత్వముగూడ నంతమొందుననియు, నీచాలోచనజేసి రహస్యముగ శత్రువులతో లోలోపల నుత్తరప్రత్యుత్తరముల జరిగించి, తాను నెపోలియన్‌ను విడనాడి వారింజేరునట్లును, తనప్రభుత్వమును వారు స్థిరపఱచులాగునను, యేర్పాట్లు జేసికొని,

కొత్తసైన్యముల తనదేశమందు జేర్చికొనివచ్చెదనని నెపోలియన్‌తో బొంకి, నెపోలియన్‌ను విడచి నేపిల్సునకు వెళ్లిపోయెను వీనిసేచ్ఛ్వముఁ దెలిసియు, యొక్కమాటయిన నెపోలియన్ అనడయ్యెను. జనకష్టముల నితరు లనుభవింపుదని నిర్బంధించుటగాని, ఆట్టి కోరికెగాని, ఆయనకు లేదు 'మూరట్' సెలవుఁదీసికొని వెళ్లు సమయమందు నెపోలియన్‌ను దర్శించెను ఇఁక ముందెన్నటికిని గెలియుట దుర్ఘటమని యన్నట్లు గవుగలించి బంపియుండెను.

1814 సం॥ జనవరి తే 11 దిన, శత్రురాజులును మూరట్ యును జేసికొనియుండిన యొడంబడికె ననుసరించి, మూరట్ ముప్పదివేలసైన్యములఁ దీసికొని ఆస్ట్రియాయిచ్చిన 60 వేలసైన్యముల గలిపికొని 90 వేల సైన్యముతో బయలువెడలి, మిలన్‌నగరమందుండిన నెపోలియన్ రాజప్రతినిధియగు యూజినిని, నెపోలియన్‌కు సహాయపడకుండున ట్లాటంకపఱచెను.

ఈ మిత్రద్రోహమే శేషించినదిగాని, యొడంబడికప్రకారము మూరట్‌నకు రాజ్యమునుమాత్రము నిలువనిచ్చిన వారు గారు.

ఇట్టి కష్టసమయములందుగూడ, నెపోలియన్ యొక్క అసమానగంభీరగౌరవ గుణముల కీక్రిందివర్తన యొకతార్కాణముగా గలదు.

నెపోలియన్ వద్ద 80 వేల సైన్యములుమాత్రమే గలవు ఆఱులక్షల సైన్యములతో ప్రవాహమువలె శత్రువులు పైబడనుండిరి తన మిత్రరాజులకు సహాయ మంపుటకా, ఆయనకు సాధ్యము గాకుండెను. వారు యీాయనను విడువకుండిరేని, వారికి నాశనమే తప్ప వేఱులాభము లేదయ్యెను. గనుక తనవద్ద సహాయార్థమై వచ్చియుండిన జర్మన్ సేనల బిలుపించి, వారికిం గావలయు యాహారపదార్థములును, ద్రవ్యమును యిచ్చి, వారివారిదేశములకు వెళ్లిపోవ సెలవిచ్చెను వీరువెళ్లి తిఱుగ తనమీాదికే రాగలరని దెలిసియు యిట్లు చేయుటచే, ఆయనయోగ్యత యెట్టి ఘనమయినదో చూడుడు.

బవేరియా శత్రుపక్షముం జేఱినదని చదువరు లెఱుగుదురు. ఇప్పుడు ఫ్రెంచి సేనలు తిఱిగిపోకుండ నారాజు యడ్డుజేయుచుండెను. ఈ బవేరియాసైన్యములు, తనకడనుండినవి గొన్ని, నెపోలియన్ యందలి యభిమానముచే, వీరిని వదలకుండినవి. అంతట వారిని పిలుపించి వారు తనయందు జూపినప్రేమకు సంతోషించితిననియు, ఆయితే మీారు మీారాజుగారి యాజ్ఞానువర్తులగుట ధర్మము గనుక, వెళ్లిపొండని సెలవిచ్చి, యీా క్రిందియుత్తరమునుమాత్ర మారాజునకు వ్రాసి, యిచ్చిపంపెను.

> "బవేరియా, యేలాటి హెచ్చరికలేనిదే ఫ్రాంసుమీద యుద్ధ ముపక్రమించిన కారణముచే, యీసైన్యములను ఖయిదీలుగనుంచుట నాకు యుద్ధధర్మమై యున్నను, సైనికులకు నాయం దుండునమ్మకమునకు భంగకారణమగునని, అట్టి ప్రత్యపకారమును నీకుఁ జేయజాలనైతిని"

అని వ్రాసియుండెను ఆసైన్యములు విశేషదుఃఖముతో నెపోలియన్‌ను వదలి వెళ్లిరి.

పోలండుసేనలనుగూడ అట్లే వెళ్లిపొమ్మనెను గాని, వారు నెపోలియన్‌నువదలి వెళ్లమనియును, తమప్రాణసమర్పణకు సిద్ధముగ నున్నారమనియుఁ జెప్పి వెళ్లిపోరైరి. స్పెయిన్, పోర్చుగలు దేశములందు, యింగ్లీషువారు 250 కోట్లఫ్రాంకులను ఖర్చుపెట్టియు, ఆదేశములకు విశేష ధనమిచ్చియు, వారిసేనలకు గావలయుయాహారములు, వస్త్రములు, ఆయుధములు, సర్వము వారే భరించుచుండిరి. వారి నావికాదళము, ఫ్రాంసుతీరములం బడుచుండిరి. ఈసైన్యములను డ్యూక్ ఆఫ్ వెల్లింగ్‌టన్ నడపించుచుండెను. వీనిని ఫ్రెంచినాయకుడగు జనరల్ సౌల్ట్ (General Soult) చేతనయినంతమట్టుకు నెదిరించుచుండెను.

యర్‌ఫర్‌త్‌లో నెపోలియన్ రెండురోజులుండి తిరుగ బ్రయాణము సాగెను. త్రోవలో శత్రువుల గుఱ్ఱపురౌతు లాటంకములఁ గలిగించుచుండిరి. ఇటు అయిదురోజులు 200 మయిళ్లు బ్రయాణము జేసి, అక్టోబరు తే 30 దికి 'హేనా' యనుగ్రామము జేఱగలిగెను. ఇక్కడ బవేరియారాజు 60 వేల సైన్యములం జేర్చికొని, నెపోలియన్ బోకుండ నడ్డగించుటకు సిద్ధముగనుండెను. అయితే, ఫ్రెంచిసేనలు కోపోద్రిక్తులై, శత్రువుల నుఱుమాడి దారిజేసికొని ముందునకునడచి రెండురోజులకు ఫ్రాంకుఫోర్టునకు జేఱిరి. నవంబరు తే 2 ది యుదయమునకు 'మేయన్సు' గ్రామముజేఱి నవంబరు తే 4 ది రాత్రి పారిసునకు బ్రయాణమయి, మఱుసటిదినము సాయంత్రము 5 గంటలకు పారిసులోని సెంట్‌క్లవుడ్ భవనము జేఱియుండెను.

'మేరిలూయిసా.' రాణి చింతాక్రాంతురాలయి భర్తను గవుగలించికొని యేడువసాగినది. ఆమెతండ్రిగారే సైన్యములతో ఫ్రాంసుమీదికి దాడివచ్చుచుండెను.


శత్రువులు జర్మనిరాష్ట్రములనన్నిటిని యాక్రమించి వారిజండాల నెత్తింగా[illegible]కుందు 30 వేలసైనికులతో 'సెంట్‌సిర్' (St Cyr) యను ఫ్రెంచ[illegible]. ఆయనను సైన్యములతోగూడ వెడలిపోనిచ్చుటకును, అ

శత్రువులమీఁద యీయనచేయెత్తఁగూడదనియు శత్రువు లోడంబడిరిగాని, ఆయన నగరము వెలువడినవెంటనే, అట్టి గౌరవషరత్తుల తా మంగీకరింపజాలమని, ఫ్రెంచి వారిని ఖయిదీలుగజేసి వారి నాస్త్రియా కంపివేసిరి. ఈవిధముగ 36 వేలు ఖయిదీలుగ జిక్కిపోయిరి 1796 సం మాంట్యుయామట్టడిలో, నెపోలియన్ శత్రుసేనానాయకుడగు 'వంజర్' న కెట్టిగౌరవము జూపెంచియుండెనో, యిపుడు వీ రెట్లువర్తించిరో చదువరులు గమనింపగలరు.

నవంబరు తే 29 దిన, 'జనరల్ రాప్' (Rapp) 15 వేల సైనికులతో డాంజిక్ లో నుండగ, వారిని ఫ్రాంసునకు తిఱిగిపోనిచ్చునట్లు ప్రథమమున యొడంబడియు, వారు లోబడినయనంతరము, వెంటనే ఖయిదీలుగ జేసిరి.

నెపోలియన్ వెనుకభాగమందుండిన 80 వేలుగల సైన్యభాగములు, వొకటొకటిగ శత్రుజేతులఁ జిక్కియుండెను. ఇప్పుడు సర్వము సమాప్తమయినది. 10 లక్షల శత్రుసైన్యములు ఫ్రాంసులో జొఱబడి, జనపాలనా ప్రభుత్వమును హతమొనరించి, పూర్వపుబోర్బన్ లనే తిఱుగ సింహాసన మధిష్ఠింప జేయుటమాత్రమే, కొఱవడి యున్నది.

ఏబదితొమ్మిదవ అధ్యాయము.



(59)

ఫ్రాంసులో కుట్రలు సెనటుసభ నాహ్వానించి స్థితిగతులు దెలుపుట. శత్రువుల తీర్మానము టెలిరాండు మంత్రిద్రోహము జోసఫ్ గుణవర్ణన

ఇప్పుడు నెపోలియన్‌ను పదభ్రష్టతగావించి, జనప్రభుత్వ మనుమాట నిర్మూల మొనరించుటే, శేషించిన వివాదాంశముగ నేర్పడినది. ప్రతిరాష్ట్రమందును ప్రభువర్గ సానుభూతు లనేకులు శత్రువులం జేఱ సిద్ధముగ నుండిరి. శత్రుసేనలు రైన్‌నదీప్రాంతములకు త్వరితముగ వచ్చుచుండినవి. వలసబోయి, సకలకష్టము లనుభవించుచుండిన ప్రభుకుటుంబీకుల నెందరినో తిఱుగ రానిచ్చి, యభయ మొసంగి, నెపోలియన్ చే సంరక్షింపబడినవారు, దుర్మార్గులై, యీ కష్టసమయమందు నెపోలియన్ మీదికే దిఱుగబడుట కుద్యుక్తులయిరి. వీరు శత్రువులతో నుత్తరప్రత్యుత్తరముల జరుపుచును, తిరుగుబాటుల బంచిపెట్టియు, నెపోలియన్‌ను అనేకవిధముల దూషింపసాగిరి. మతగురువులు, తమ పదవిప్రతిష్టలు నాశనమయి, జింకలవలె వేటాడబడుచుండిన కాలములో, సంరక్షించియుండు నెపోలియన్ నే బాధింప నుద్యుక్తులయిరి. ఆదుర్మార్గుడగు 'టెలిరాండు,' తా నేదయిన, గొప్పపదవిని సంపాదించికొనదలచి, శత్రుపక్షముం జేఱియుండి, సమయమొచ్చినపుడెల్ల శరణుజొచ్చుట మంచిదని సలహా నివ్వసాగెను.

అంతట డిసంబరు తే 20 ది నెపోలియన్ సెనట్‌సభవారి నాహ్వానించి యిట్లు జెప్పెను.

> "ఈదండయాత్రలో ఫ్రెంచిసేనలు జయమొందినవి. అయితే, సాటిలేని మిత్రద్రోహములచే, నివి ఫలవంతములు గాకున్నవి. ఆద్రోహులే, యిపుడు మనమీద తిఱుగబడుచున్నవారు. అయితే, ఫ్రాన్సు ఐకమత్యముగ నుండక పోయినట్లయిన, యిప్పటికి

ఫ్రాంసు అపాయస్థితియం దుండియుండెడిది. ఈస్థితు లలో మిమ్మనందరిని జేర్చి, మీతో నాలోచింపదల చితిని. మీ ప్రేమాసముఖము లనునవి, నామనస్సు నాకర్షించినవి. ఐశ్వర్య మెపుడును నన్ను మోసపుచ్చ జాలినది గాదు. కష్టములనన్నిటిని జయింపగల సామ ర్థ్య మున్నది. నెమ్మది నెఱుగనిదేశములకు నెమ్మది నిచ్చితిని. నేనుజయించిన కొన్నిరాష్ట్రములకు, కొంద రిని ప్రభువులుగ జేసితిని. వారు ద్రోహులై నన్ను విడ నాడిరి. ప్రపంచము సుఖవంతముగనుండుటకై గొప్ప గొప్పయాలోచనలఁ జేసియుంటిని. నేనొక ప్రభువును, తండ్రిని యగుటచే, నెమ్మదేరాజులకును, సంసారు లకును, సుఖదాయకమని యెంచితిని. నే నెన్నడును, నెమ్మది కడ్డుపడియుండినవాడఁ గాను. మీరందరు సింహాసనాంగములవంటివారు. మన వెనుకటివారు మనల శ్లాఘించున ట్లొకతీర్మానమునకొచ్చుట ముఖ్యము. దేశాభివృద్ధిని నాశనపఱచి, నాలుగుశతాబ్దములుగ ఫ్రాంసు నోడంబడ ప్రయత్నించిన, ఇంగ్లండువారిచట్ట ములకు, లొంగిపోయిరని, మనసంతతివారు మనల నన కుండునట్టి గౌరవతీర్మానమునకొచ్చుట యావశ్యకము" అని చెప్పెను.

ఆవెంటనే, తనకును శత్రువులకును జరిగియుండు యుత్తరప్రత్యుత్తరములను, సెనటు, శాసనసభలవారి కంపియుండెను వాటివలన సాధ్యమయినంతవరకు తాను సంధినే గోరుచుండెనని స్పష్టమగుచుండెను.

ఫ్రాంసుదేశ మిపు డధైర్యపడసాగినది. గొప్పసైన్యమొకటి రష్యాలో నాశన మయి యుండెను. మఱియొకటి సాక్సనిమయిదానమందు హతమయి యుండెను. పన్నులవలనను, బలవంతముగ సైన్యముల జేఱవలసివచ్చుటలచే, జను లసంతుష్టులయి యుండిరి. సర్వ యూరపుఖండమంతయు చెలరేగి ఫ్రాంసుమీఁద రానుండినది. ఈకా రణములచే, నిక యుద్ధమాడ సాధ్యపడదని యాసభలు దీర్మానించినవి. ఈతీర్మానమును నెపోలియన్కు దెలియజేసిరి. నెపోలియన్ యిట్టియధైర్యమునకు జింతించెను.

ఇట్లుండగ, నెపోలియన్‌కును, జనులకునుయుండు నైకమత్యభంగమునకై, ఇంగ్లీషువారు సర్వప్రయత్నములఁ జేయుచుండిరి. యూరపుఖండమందంతట నెపోలియన్ మీద దూషణలువ్రాసి ప్రకటించిరి. నెపోలియన్ మీద దిఱుగబడువాని కెవ్వరికైనను, యపార ధనమిచ్చుటకు, యింగ్లీషువారును వారి మిత్రకోటియు సిద్ధముగనుండిరి తాము దేశనెమ్మదిం గోరగ, నెపోలియన్ భంగపఱచి నెత్తురువారలు గావింపనున్నాడనియు, ఫ్రాంసుదేశముమీద, తమకు యుద్ధమే లేదనియు, అక్రమముగ రాజ్యమాక్రమించి, తనస్వలాభమునకై దేశమంతయు నెత్తురులోముంచి తేల్చుచుండు యీ నెపోలియన్ మీదనే తమ యుద్ధమనియు, కరపత్రములం బంచిపెట్టిరి. ఈ పరిస్థితులన్నియు నెపోలియన్ గమనించియుండెను

అంతట నెపోలియన్ 'కలెన్‌కోర్టు'ను బిలిచి, శత్రురాజసముఖమునకుం బోయి, సంధిప్రయత్నము జేయుడనియును, అయితే ఫ్రాంసు గౌరవమునకు భంగములేకుండునట్టి షరత్తులతో సంధి గుదిర్చికొనిరమ్మనియుఁ బంపించెను అక్కడనే గంటలో, యేమిజరుగునది, వర్తమాన మంపునట్టియేర్పాట్లుఁ జేసిపంపెను ఆ యాజ్ఞానుసారమే బయలుదేరి వెళ్లియుండెను.

రాష్ట్రోద్యోగముల నుండువారు, తమకాయుధముల నిప్పించినచో, యుద్ధమాడెదమని నెపోలియన్‌కు వ్రాసికొనిరి.

ఫ్రాంసులోని యల్లరిమూకలు, తమ్ము నెపోలియన్, తమపక్షమునం జేర్చికొని తమపాటలకును, తమచేష్టలకును, చట్టము లన్వయింపకుండ జేసిరేని, నెపోలియన్ పక్షమున జేఱి, యుద్ధమాడెదమని చెప్పిరిగాని, యీ దుర్మార్గులసహాయ మక్కరలేదని నిరాకరించెను.

పదభ్రష్టుడయిన స్వీడన్ రాజు, యీవిధముగ తనరాజ్యమును,'బర్నదొట్టి' వద్దనుండి లాగికొన వీలగునని, నెపోలియన్‌కు సహాయ మొచ్చెదననెను గాని, అంగీకరింపడయ్యెను. బంధువర్గములోని కొందరు విదేశములకుబోవ యత్నించుచుండిరి. అన్నియు విపరీతముగ బరిణమింపసాగినవి.

అరువదియవ అధ్యాయము.

(60)

రాణిగారిని కుమారచక్రవర్తి సంరక్షకురాలుగ నియమించుట. పారిసునుండి ప్రయాణము. బ్రియన్నియుద్ధము. కరెక్ కోస్టుమూలమున సందేశము శత్రువుల దుర్మార్గదాడులు. అక్రమపరత్వులతో సంధి నుపపాదించుట. శత్రువులు పారిసుమీఁదఁ బడుట. నెపోలియన్ పాంటెక్బ్లో జేరుట.

1814 సం॥ జనవరి తే 24 ది ఉదయమున, రాష్ట్రమందలి గొప్పపదవుల నుండు పదస్థులనందరిని టులరిస్ భవనమునకు బిలుపించి సభ జేర్చెను. రాణిగారును కుమారచక్రవర్తినిఁ దీసికొని సభాభవనమున కేతెంచినది. వారివెంబడి నెపోలియన్ గూడ యరుదెంచెను. అందరు నాసీనులయిరి. ఆబిడ్డ మూఁడువత్సరములవయసు నుండెను. సభామందిరమంతయు నిశ్శబ్దముగ నుండి, అందరుఁ దుఃఖముతో నుండిరి. ఆ పిల్లవానిరక్షణకు రాణిగారే సంరక్షకర్తగ నియమించిరి. అంతట నెపోలియన్ కుమారుని చేతిని బట్టికొని ముందునకు నడిపించి, తానును వానివెంబడి, సభవారి యెదుట నిలిచి, యిట్లు చెప్పెను.

"పెద్దమనుష్యులారా, నా సేనల నాయకత్వము వహించుటకై, నే నీరాత్రి వెడలిపోవుచున్నాడను. నాభార్యను, యీ చిన్నబిడ్డను యిక్కడ మీవద్ద విడిచి వెళ్లుచున్నాడను. మీరు మీయత్యంత ప్రేమాసంరక్షణముక్రింద నున్నారని నిశ్చింతతో వెళ్లుచున్నాడను. ఫ్రాన్సునకు గండపడిగ నా కత్యంతప్రియమగున దెద్దిగనో, అట్టి యీ పుత్రరత్నమును మీచేతులం బెట్టి పోవుచున్నాడను. రాచవిషయమగు యభిప్రాయభేదములుండిన నుండుగాక. వాటిని మఱచిపోండు. మీ

విధికృత్యముల నెఱవేర్పకుండునట్లుఁ జేయఁగల శత్రు
ప్రయత్నము లుండఁగలవు. అట్టిప్రయత్నములకు మీరు
లోబడరని నే నమ్మెదను. ప్రతివాదును, జనులయాస్తికి
భంగము లేకుండునట్లును, అల్లరి లేకుండునట్లును, దేశా
భిమానముఁ గలిగియుండునట్లును, బ్రయత్నింతురుగాక"

అని చెప్పుచుండఁగ దుఃఖముతో నోరు తడబడుచుండెను. అందరునుఁ గన్నీట
బెట్టిరి. అంతట లేచి, సమీపమం దుండినవారితో "మీకు శుభమగుగాక, బహుశా
యొకవేళ పునర్దర్శనప్రాప్తమేమయిన గలదేమో అని యనుచూ గదిలోనికి వెళ్లి
పోయెను. తే 25 ది పుదయముననే తన స్వంతకాగితములను, జాబులను గాల్చివేసి,
భార్యను కుమారుని, కట్టకడపటి కౌగలింపుగ గౌగలించికొని, తనసేనలం గలియబోవు
టకై, టులరిస్ భవనము వెడలి వెళ్లిపోయెను. ఆయన తిరుగ తనరాణిగారినిగాని
బిడ్డనుగాని జూచెడుప్రాప్తమే లేకపోయినది.

శత్రువులు రైన్ నదిదాటి యడ్డులేకుండ వచ్చుచుండిరి. ఏ ఫ్రెంచిదేశస్థుడైనను
ఆయుధము చేతంబట్టెనేని, దొంగగ భావించి గాల్చివేయబడుననియును, ఆటంకమున
గాసిజేయ సాహసించెడు ఏనగరమునుగాని, గ్రామమునుగాని, నిర్మూల మొందింపబడు
ననియుఁ బ్రకటించిరి.

నెపోలియన్ బండి, పారిసునకు తూర్పుగ 100 మయిళ్లు బ్రయాణము జేసి,
'సెంట్ డిజియర్' (St. Dizier) జేరినది. ఇక్కడ శత్రువులగుంపుదళ
మెదిరించిరిగాని వీరిని హతమొనరించి, యిక్కడికి 50 మయిళ్లదూరమున 'బ్లుచర్'
(Blucher) బలమయిన సేనతోనున్నట్టు తెలియవచ్చుటచే, అక్కడికె అడవి
మార్గముగ బయలుదేరి వెళ్లెను. తే 29 ది మధ్యాహ్నమునకు 'బ్రియన్నె' జేరియుం
డెను. ఇక్కడ బ్లుచర్ 60 వేల ప్రష్యన్ సేనల గూర్చికొని యుండెను. నెపోలియన్
వద్ద 20 వేల సైన్యముమాత్రమే గలదు. ఇచ్చటనే నెపోలియన్ బాల్యనకలో విద్య
గఱచినది. పోటు యారంభమయినది. సాయంత్రమగుపఱకు శత్రువులు 10 వేల సైని
కులను బోగొట్టికొని, కొన్నిమయిళ్లదూరముననుండిన తమ సైన్యభాగములం గలియు
టకు పాఱిపోసాగిరి.

అట్లుపోయి మఱునాడు శత్రుసేనలు రెండునుగలిసికొని లక్ష యాభయి
సైన్యములు బ్రియన్నికి 9 మయిళ్లదూరమందు, నెపోలియన్ నెదిరించుటకై వచు
చుండెను. ఇక్కడ నెపోలియన్ వద్ద 40 వేల సైన్యములుమాత్రమే గలవు. ఆ పగ...

తయుఁ గష్టపడి, తమస్థానముల నిలిపికొనగలిగిరి గాని, రాత్రియగువఱకు ఆఱువేల ఫ్రెంచిసైనికులు హతులయిరి. శత్రువులు జయమొందిరి. ఆరాత్రి శత్రుసేనానాయకు లందరుఁ గూడి, సంతోషముగ కాలము గడపుచుండిరి.

ఇప్పుడు, నెపోలియన్ స్థితి విషమావస్థ నొందినది. శత్రువులు నలుదిక్కుల నుండి మితిలేనిసైన్యములతో పారిసునగరముమీదికి నడచుచుండిరి. దుఃఖకరమగు అపజయవార్తలే రాసాగినవి. పారిసునకు బోవుట కొకయుత్తరదిశన తప్ప, వేఱుమార్గము గానరాకుండెను. సంధివిషయ మగుమాట లింకను జఱుగుచుండినవి. గనుక, యేవిధముగనైన సంధి గావించికొని రమ్మని కలెన్ కోర్టుగారికి వ్రాసెను గాని, శత్రువులు సంధి కిష్టములేకుండిరి నెపోలియన్ సంధి గుదరనివ్వక యుద్ధమాడెనను యపకీర్తి, ఆయనతల జుట్టవలెనని పట్టుబట్టి నెపోలియన్ గౌరవముగ నొప్పుకొనజాలనిషరత్తుల నుపపాదింప సాగిరి. అందులో నొక్కటేమన్న, నెపోలియన్ సింహాసన మెక్కినదాదిగ, సంపాదించియుండు దేశమంతయు విడువలెనని జెప్పిరి. దీనిచే, ఫ్రాంసు గౌరవనాశన మటుండగ, శత్రురాజులే నిమిషమందైన, ఫ్రాంసును తమనోట బడవేసికొన సమర్థులగుదురు. ఇట్టిసంధికి నెపోలియన్ యంతటి మానుషస్థు డెట్లు సమ్మతింపగలడు? దీనినిగురించి చింతాక్రాంతుడై, గదిలో గంటలకొలది యాలోచింపసాగెను. సేనానాయకు లిందుక కొప్పుకొమ్మనిరి. మిన్నువిఱిగి నేలబడినట్లు, ఆపదలమీద నాపదలు రా నుండినవి. దుఃఖపడి దుఃఖపడి, యీషరత్తులను పారిసులోని మంత్రులకడ కంపెను. ఒకరుతప్ప, మిగత సభికులందరు నంగీకరించి, యొప్పుకొమ్మనిరి వీరి అన్నగారును ఎవ్విధముగనైన సంధికొప్పుకొనుడని వ్రాసిరి. అంతట విధిలేక, పారిసును గాపాడికొనదలచి, యీ సంధిపత్రమున చేవ్రాలుజేయుమని, కలెన్ కోర్టునకు వ్రాసిచ్చెను.

ఇప్పుడు, నెపోలియన్ తాము విధించినషరత్తుల కొప్పుకొనియున్నందున, శత్రురాజులు తమ దుష్టబుద్ధితో, జనపాలనాప్రభుత్వముతో సంధి యనుమాట, తమ యుద్దేశ గౌరవములను గానికపెమనియును, ఆషరత్తుల రద్దుచేసికొనినట్లును, సింహాసన మెక్కినతరువాత సంపాదించినదే గాక, ఫ్రెంచికల్లోలమున కీవల, ఫ్రాంసునకు జేర్చబడియుండు భూభాగముల నన్నిటినిం గూడ విడువవలెనని తెలుపగ జెప్పిపంపిరి. ఈ దుర్భరషరత్తులకు నెపోలియన్ సమ్మతింప డయ్యెను. తాను సింహాసన మధిష్ఠించునప్పటికి, యుండినరాష్ట్రముల గూడ వదులుకొనుటకన్న యుద్ధమాడుటే చాల గౌరవమనియు, యోడిపోయినను జింతింపననియుఁ దీర్మానించికొని, సంధి నిరాకరింపబడినదని కలెన్ కోర్టునకు వ్రాయించి, శత్రువులకు దెలియజేయ మనెను.

శత్రువులు నెపోలియన్ నాశనము నిశ్చయమని నమ్మి, తమసేనల ముందునకు నడపించిరి. నెపోలియన్ 40 వేల సైన్యములతో, సీన్ నది పల్లపుభూములనుండు 'నోజంటు' (Nogent) జేరి యుండెను. అక్కడికి 75 మయిళ్లదూరమున నుండు ట్రాయిసు(Troyes) నగరమందు రెండులక్షల ఆస్ట్రియాసైన్యము లుండినవి. (ఈనగరము పారిసునకు తూర్పున సీన్ నదిమీద యున్నది.) శత్రువు లీసైన్యముతో నెపోలియన్ వెంటబడి, తఱుముకొని పారిసు జేరుటకు సిద్ధపడి యుండిరి.

సీన్ నదికి వుత్తరమున 'మార్న్' అను దీని యుపనది గలదు. ఇవిరెండును వరుసగ దక్షిణ తూర్పు దిశలలో బుట్టి ఒకటొకటికి 50 మయిళ్లదూరమందు ప్రవహించుచు వచ్చి పారిసుకద్ద రెండును గలియును. మార్న్ నది వెంబడే 70 వేల సైన్యములతో బ్లుచర్ పారిసుమీదికి వచ్చుచుండెను. మార్న్ వుత్తరమునను, సీన్ దక్షిణమునను యున్నది మార్న్ నదిమీద వచ్చెడుసేనల కడ్డము లేకుండెను.

దక్షిణమునుండి వెల్లింగ్టన్ ప్రబలసైన్యముతో వచ్చుచుండెను. ఈయనకు బక్క దొట్టిసైన్యములతో ముందుదారి జూపుచుండెను. బ్లుచర్ సేనలు తూర్పున వచ్చుచుండెను. ఇవిగాక, యింగ్లండు నావికాపటాలము తీరములనుండే ఫ్రాన్సునగరముల మీద బడుచుండెను. ఇట్టి పరిస్థితులలో గుండ నెపోలియన్ సైన్యము విడనాడ డయ్యెను. చక్రవర్తిసభికులు వెలవెల బోయి, యెట్లయిన వారు కోరినరీతిన నొప్పుకొమ్మనిరి నెపోలియన్ సమ్మతింపకుండెను.

తక్షణమే 10 వేలమందిని శిబిరమున విడిచి, మిగిలిన 30 వేలమందితో మార్న్ మాగాణములగుండ బోయి, 2 లక్షల ఆస్ట్రియన్ల దాటెను. అప్పుడు వారు నెమ్మదిగగూర్చొని వంట జేసికొనుచుండిరి. ఫ్రెంచిసేనలు బోయి పడి, వారిని నుఱుమాడి, వెళ్లదరిమిరే గాని, నెపోలియన్కు సహాయసైన్యములు లేకుండెను. అందరు నలసియుండిరి. మఱుదినమందు యీ పాఱిపోయినవారు మరల గలిసికొని 60 వేల సైన్యములు నెపోలియన్మీద వచ్చిరి. ఈసమయమున [illegible] తీరమందు నెపోలియన్ యుద్ధమాడుచుండగ పారిసులోనుండు ప్రభుపక్షపాతియు, బోర్బన్లకు మిత్రుడునయగు మార్క్విస్ ఆఫ్ విట్రోలిస్ అనువాడు రహస్యముగ శత్రుశిబిరముం జేరవచ్చి సాధ్యమయినంతత్వరలో సైన్యముల పారిసుమీదికి నడపుదనియు, పారిసులోని ప్రభువర్గమంతయు సహాయులగుటకు సిద్ధముగనున్నారని సందేశముం జెప్పెను. ఈ మార్క్విస్ దారిద్ర్యదశలోనుండగ నెపోలియన్ పోషించి జీవన మేర్పరచియుండెను.

ప్రతిరోజు లీవిషమగ యుద్ధములు జరుగుచుండినవి. నెపోలియన్ జయ మొందుచుండెను. సర్వదా శత్రువులగుండ్లు బహుచోటులలో దిరుగుచుండెను. నాయకుడు లీ యనువాడు నిద్రపుచుచోటికి వచ్చి యనినపుడు "నన్ను జంపు గుండింకను వేయబడలేదు" అని పలువాడట.

'మాంటిరా' గ్రామమునందు ప్రబలయుద్ధము జరిగినది. అక్కడను జయ మొందెను. నెపోలియన్ 10 వేల సైన్యముతో లక్షసైనికుల నోడించెను. వారా యుద్ధరంగమునుండి పారిపోయి 100 మైళ్లదూరములో దాగికొనిరి. గాని, రానున్న గొప్పయవర్ధమింకను నాలుగు కాలములయ్యెడునప్పటికే వేఱువిధమగు ప్రయోజనము గానరాకుండెను. శత్రువులకు పాలుపడు సైనికులు లుండిరి. ఒకవేళ వారిలో కొందరు హతమయిన నేమి? తానును సైనికులు శత్రువులకు కొంతనష్టము గలిగించునవే గాని, సైన్యహీనుడగు నెపోలియన్ కిది లాభకరము కాదని గానుండెను.

ఈ నడుమ నెపోలియన్ యుద్ధమాడుచు జోసఫయిన్ నివసించుచుండు మెల్ మెయిసన్ నగరమునకు వచ్చి యక్కడికవెళ్లి యామెతో కొన్ని నిమిషములమాత్రము గడిపి యీ ప్రకారముగ జెప్పియుండెను

"గడచిన యీ ప్రపంచములో నే
మానవుడును పొందియుండని యదృష్టవంతుడుగ నుం
టిని. అయితే నా నిరోభాగము నేటి కాలము గుఱిగూడు
నన్ను కష్టకాలమునందు ఈ విశాల ప్రపంచము
లోకముల నా కొక్కసహాయముగ ప్రాణి నీ వొక్కతెవే
యని."

అని జెప్పి యల్లకల్లోలముగ వెడలెను. ఇదియె కట్టకడపటి గనుమాపులు. నెపోలియన్ సైన్యము సామర్థ్యము గలిగియు పోరాడుచుండెను గాని తన యసహాయతవలన ఓటములు కలుగుచుండెను.

పారిసునగరమునకు కొన్ని మైళ్లదూరములో యుద్ధము జరుగుచుండినది. గాయపడిన ఫ్రెంచి సైనికులు వేనవేలుగ వైద్యశాలలకు వచ్చుచుండిరి. మెల్ మెయిసన్ లోనుండి జోసఫయిన్ యామె సహచరులును రోగుల కుపయుక్తమగు గుడ్డలు మొదలగునవి పంపుచుండిరి. పదవ, మానవంతు లగుస్త్రీలు దుర్మార్గులగుసైనికులు వలనగలుగు మానభంగము లనుండి తప్పించుకొనుట ప్రమాదకరముగ నుండెను. ఒకదినమంతయు వర్షము గురియుచుండగ, బండినెక్కి జోసఫయిన్ నగరమును వదలి

'నవారి' నగరునకు బాఱిపోవుచుండినది. ముప్పదిమయిళ్ల ప్రయాణానంతరము గుఱ్ఱపు రౌతులు కొందరికేకలు వినబడి తటాలున బండినుండి దూకి, పొలములలో దాగి కొనెను. ఇంతలో వారు ఫ్రెంచిసేనలని దెలిసి తిఱుగవచ్చి బండినెక్కి వెళ్లియుండెను.

యుద్ధసమయములందు సైనికులు జేయుదుర్మార్గములు మితిమేర లెఱుగవు. ఒకపు డీయుద్ధములో నొక ఫ్రెంచినాయకునిభార్యను, దుర్మార్గులగు ముగ్గురు రష్యన్ సైనికులు బట్టికొని, యఱచుచుండగ నామెను యడవిలోనికిం గొంపోవుచుండిరి. అప్పుడు 'లార్డు లాండన్‌బెర్రి' (Londonberry) గారు కొందరిసైనికుల వెంటదీసి కొనిపోయి, ఆమెను విడిపించెను. అప్పుడింకను యుద్ధము జఱుగుచుండుటచే, నామె తనడేరాలో నుంచి, రక్షకభటుల నిచ్చిపంపువఱకు నుండుడని చెప్పెను. ఆమె భయాక్రాంతురాలై వణకుచుండినందున, యామెను తనముందు గుఱ్ఱముమీద నెక్కించికొని యామె భర్తవద్దకుం గొంపోవుచుండగ, మఱియొక దుర్మార్గగుంపువచ్చి ఆయననుపొడిచి క్రిందదొర్లించి, యామెను లాగికొని వెళ్లియుండిరి. ఆమెగతి యెట్లయ్యెనో చదువరు లూహింపగలరు. యుద్ధసమయములందు జఱుగు దుర్మార్గములలో నిదియొక దృష్టాంతముమాత్రమే.

ఇపుడు శత్రువులందరును సభజేసిరి. ఆస్ట్రియానాయకులు, తమసైన్యములలో సగముచచ్చియో గాయపడియో నశించిరనియును, యాహారములు దొరకుటలేదనియు, జర్మనిలో ప్రవేశించి, సహాయమొచ్చువఱకు నిలుచుట యుక్తమనిరి. ఇందునకు చాలభాగ మేకీభవించిరి గనుక సంధిజండానొకటి నెపోలియన్ కడ కంపెరి. ఆకాలమందు నెపోలియన్ యొక కాపువానిగుడిసెలో నుండియుండెను. రాయబారి వచ్చుట తోడనే గౌరవించి యాహ్వానించెను. మామగారివద్దినుంచి యొకరుకాగి తెచ్చియుండెను అందులో నెపోలియన్ శక్తియుక్తుల కభినందించినట్లు వ్రాసియుండెను. నెపోలియన్ రాయబారితో నిష్కాపట్యముగ సంప్రతించి యుద్ధమాపుదల కొప్పుకొనెను. ఆస్ట్రియా, రష్యా ప్రష్యా మూడురాష్ట్రములకు ముగ్గురురాయబారులు లూసిగ్ని (Lusigny) నగరమునం గూడున ట్లాడంబడిరి.

ఈ తంత్రమంతయు శత్రువులు తమబలములం జేర్చికొనుటకును, సైన్యములలసటదీర్చికొనుటకును బన్నినతంత్రములని చెప్పినం జాలును.

యుద్ధము తిఱుగ నారంభింపబడినది. శత్రువులు తమసైన్యముల రెండుభాగములుగ విభజించి, యీరెండును సీన్, మార్న్, నదుల గట్లవెంబడినే వచ్చి, పారిస్సులో జొఱబడున ట్లేర్పాటు జేసికొనిరి, ఈ రెండునదులకును సారిసు సంగమస్థా

మని జదువరు లెఱుఁగుదురు. (ఇప్పటికే యుద్ధములు జూచిజూచి చదువరులు విసుగు జెందియుందురని, భయంకరవివరములు మాని, యుద్ధస్థలములు జయాపజయముల మాత్రమే వ్రాయఁబడినవి.)

నెపోలియన్ ట్రాయస్‌లో పదివేలమందిని విడిచి 20 వేలమందిని కూడఁదీసికోని బ్లుచర్‌ను వెంబడించెను. యుద్ధమయ్యెను. నెపోలియన్ జయమొందెను గాని, యింతలో రష్యన్ సేనానియగు బర్నదోట్టి వచ్చి గలియుటచే నెపోలియన్ సైన్యము లోడిపోయినవి. నెపోలియన్ 'రీంస్' నగరమునకు వెళ్లిపోయెను.

నెపోలియన్ బ్లుచర్‌తో బోరాడుచున్నందున తన కాటంకముండదని ధైర్యమవలంబించి, మఱియొక సైన్యభాగమున కాధిపత్యమువహించి నడపించుచుండిన రష్యన్ సేనానియగు ష్వాట్‌జన్‌బర్గు సీన్‌నదిమీదనే రెండులక్షలసైన్యములతో పారిసుమీదఁ బోవుచుండెను. డ్యూక్ ఆవ్ వెల్లింగ్‌టన్, ఇంగ్లీషు పోర్చుగలు స్పెయిన్ సైన్యములతో పారిసుమీదికే, వచ్చుచుండెను. మఱియొక శత్రుసైన్యము, ఆల్‌ప్స్‌పర్వతములఁ దాటి 'లయన్సు'వఱకును వచ్చియుండెను.

గనుక యేప్రక్కజూచినను కష్టములే గన్పట్టుచుండినవి. కడకు, వర్తమానములందుటగూడ దుర్ఘటముగ నుండినది. ఈ విషమస్థితిలో, రాణిగారగు మేరియా లూయిసాచేత యామె తండ్రిగారగు ఆస్ట్రియాచక్రవర్తికి వ్రాయించి, నెపోలియన్ విషయమై జోక్యము గలిగించుకొని సాయపడునట్లు జేయించుడని జెప్పిరిగాని, యీయగౌరవవర్తన కాయన సమ్మతింపక, కఠినముగ నిరాకరించెను.

శత్రుసేనలకును ఫ్రెంచివారికిని (Arcis) ఆర్సిస్‌నందు గొప్పయుద్ధము జఱిగినది. ఇక్కడను నెపోలియన్ జయమొందెను. ఇదిజూచి నెపోలియన్ జర్మనిలో జొఱబడునేమోనని శత్రువులు భయపడసాగిరి.

నెపోలియన్ యిపుడు పారిసునకు 200 మయిళ్లదూరమందుండెను గనుక పారిసును గాపాడ యతిత్వరగ పారిసు జేఱదలచి, తఱిమినడచుచు మార్గమందు శత్రువుల దప్పించికొనుచు, యుద్ధమాడుచు, మార్చి తే 29 ది సగమురాత్రికి 'సీన్' మీదనుండు ట్రాయసు (Troyes) తిఱుగి జేఱగలిగెను. మరుసటిదినమందు 15 మయిళ్లు వచ్చి, గుఱ్ఱముమీద సవారిజేయజాలక త్రోవలో నకస్మాత్తుగలభించిన యొకబండినెక్కి సెన్సు (Sens) నగరము జేఱియుండెను. ఆరాత్రి చీకటి గాలి వీటితో నగరము భయంకరముగ నుండినది. అపుడా పురదండనాయకులు మొదలగు నుద్యోగుల బిలుపించి, వెనుకవచ్చుచుండు తనసైన్యముల కాహారముల నేర్పాటుజేయ నియమించి, యాచీకటిలోనే ఫాంటెన్‌బ్లో నగరిమార్గమున గుఱ్ఱమును బఱుగెత్తించెను,

ఇది యిట్లుండగ, అక్కడ పారిసునగరమందు భయంకరస్థితు లేర్పడియుండినవి. ఫిరంగిగుండు పారగలదూరములో, పారిసుచుట్టును, శత్రుసైన్యములు జేరియుండిరి. ఆ పురరక్షకులగు 'మార్టియర్' మార్మంట్ నాయకులు యెదిరించిరే గాని ప్రయోజనము లేదయ్యెను. వారివద్దనుండిన మందుగుండు క్షీణించియుండెను సైన్యములు హతమయి యుండినవి. గనుక విధిలేక పురవీథులలోకి తిరుగ పోచ్చపాటిరి 'మార్మంట్' సేనాని కత్తివిరిగియును గుండ్లదెబ్బలచే రంధ్రములుపడిన టోపీయుండుపుల తోడను, గంధకపుపొగచే ముఖము నల్లనై, యుధునగడునకు శత్రువులతో బోరుచు పట్టణములో జొరనివ్వ కుండెను. తనవద్దనుండిన 8 వేల పదాతులు 800 గుఱ్ఱపుదళములతో, 55 వేల శత్రుసైన్యములను 12 గంటలకాల మాటంకపరచి యుండెను ఈ భయంకరపోరులో గాయపడి, చచ్చి, యుండు శత్రుసైన్యములు సంఖ్య 14 వేలు. నగరులోనుండిన రాణియు, ముఖ్యోద్యోగులు, తనవద్దనుండిన చెరిక త్తెలు నవుకర్లతో, ప్రాణరక్షణకొరకు 'బ్లాయన్' (Blois) నకు పారిపోయిరి.

చక్రవర్తికొమారుడగు యా సుందరమగు బిడ్డకుమాత్రము, వాని తండ్రిగుణములే వానియందావిర్భవించియుండుటచే, గదులలోని పరదాలను బట్టికొని యెంత జెప్పినను నగరువదలి రాడయ్యెను. "నాతండ్రిని వా రనాయ్యము జేయుచున్నారు, నేను రాను. ఈ నగరువదులుట నా కిష్టములేదు. ఇక్కడనుంచి నేను పోను. మానాన్న యూరలేనపుడు నేనుగదా యీ యింటియజమానిని" అని యనుచు నగరువదలి రాడయ్యెను. అక్కడనుండు వా రెవ్వరును యాబిడ్డను నగరులోనుండి బయటకు దీసికొనిరా సమర్థులు గారైరి. అంతట యారాచబిడ్డను పెంచెడుదాది 'మెడంమార్ టెస్క్యూ' అనుయామె బుజ్జగించి "నిన్ను తిరుగ దీసికొనివచ్చెద" నని, నచ్చజెప్పగ, కష్టముమీద వచ్చియుండెను. ఆ రాజపుత్రునికండ్లు యేడ్చియేడ్చి ఎఱ్ఱగ నుబ్బియుండెను. మెరియా లూయిసా చింతతో మునిగి నిర్వణ్ణురాలయి తన కష్టగళను గూర్చి మవునముతోనుండగ వారెక్కియుండుబండి గదలిపోయినది

శత్రుఫిరంగులు మాంట్ మార్టిర్ మొదలగు దిబ్బలమీ దెక్కించి, పారిసుమీద గురిపెట్టి గాల్చుచుండగ యాగుండ్లు పారిసువీథుల బడుచుండెను. నెపోలియన్ అన్న జోసపు, యిక నెదిరించి ప్రయోజనములేదని, నగరము నొప్పజెప్పమనెను. అంతట 'మార్టియర్' నాయకుడు కాగితమును ... బె కొన్ని పంక్తులు వ్రాసి, శత్రుసేనానాయకున కంపించెను అందులో 24 గంటలు మీయుద్ధము నాపవలెననియు, యీలోపల సంధి జేసికొందుమనియు, అట్లు గాకపోతే చచ్చెదువఱకు నీ పురగోడలక్రిందనే, యుద్ధ మాడుదుమనియు వ్రాసిపంపెను. మఱి

యొక్క సైన్యాధికారియగు మార్షల్ మార్మంట్ గారును అదేవిధముగా వ్రాసిపంపెరి. ఈవర్తమానములఁ దీసికొని సంధిజండాతో శత్రుశిబిరములకుఁ బోవఁ బ్రయత్నించిరి. గాని గుండ్లతాకుడు తీవ్రముగనుండి యీజాబులఁ గొనిపోవుచుండిన యుద్యోగస్థులు గుండ్లదెబ్బలచే జనిపోయిరి. వారికి యేడుగుండ్లు వారిదేహములఁ దగిలినవి. గనుక వర్తమానము వారికిఁ జేఱకుండెను. సేనానాయకుఁడగు మార్మంట్ గారికి యొకచేయి బొత్తిగ సెగిరిపోయియు, నొకటిచీలియుండెను. ఆ దినసవారిలో నయిదుగుఱ్ఱములు గుండ్లదెబ్బలతో జనిపోయి యుండెను అలసి తిన్నగ వెనుకకు రావలసిన ట్లేర్పడినది.

ఆరాత్రి పీకటిలో నెపోలియన్ పారిసు జేఱుటకై త్రోవలోనుండు ఫాంటెన్ బ్లోకు గుఱ్ఱముమీఁదఁ బఱుగెత్తివచ్చుచుండగ, రాత్రి 12 గంటలకు 'లాకోరు' గ్రామమందు త్రోవలో కొన్ని ఫ్రెంచిసైన్యము లగుపడినవి. వెంటనే వాటిమధ్యకుఁ బఱుగెత్తించి, యిల్లొచ్చుటకుఁ గారణ మేమని యాతురముతో నడిగెను. అప్పుడు, సేనానియగు 'జనరల్ బిల్లియర్డ్' అనుఆయన యొక్క గుడిసెలోనుండి, యీకంఠధ్వని విని బయట వచ్చి, "పారిసు లొంగిపోయినది. ఈసైన్యములు హతశేషములు. తమ రక్షణకై ఫాంటెన్ బ్లోకు వచ్చుచున్నవి రేపు యుదయమయిన రెండుగంటలకు శత్రువులు నగరమునఁ బ్రవేశింతురు" అని చెప్పెను. అంతట నెపోలియన్ పట్టరాని దుఃఖముతో మాటాడలేక నిర్విణ్ణుఁ డయ్యెను. అంతట ముందుకు నాలుగడుగులు పెట్టెను. నిలుచుండెను. వెనుకకు తిరిగెను. మఱి కొన్నియడుగులు పెట్టెను నాభార్య యెక్కడ ! చిన్నబిడ్డ ! సైన్య మేమయిరి. రక్షణసైన్య మేమయినది ! అందరు నక్కడ జనిపోయియుండగూడదా ! అను చింతాపరవశమగు మాటలాడుచు యిటునటు తిరుగుచుండెను.


ఇట్లు కొన్నినిమిషము లుండి, 'మంచిది. ఇంకను రాత్రి యున్నదిగదా! రేపు యుదయమునకుఁదాఁ వారు బ్రవేశించునది. "నాబండి" "నాబండి." ఈనిమిషమునసే బోవలెను. 'బిల్లియర్డ్' నావెంట రమ్ము. మనము ముందుబోవుచుండగ సైన్యములు రాగలవు' అని యనుచుండగ, "ప్రభో, లోబడునప్పుడు పారిసుననుండు ఫ్రెంచిసైన్యములు ఫాంటెన్ బ్లోకు వెళ్లిపోవలసిన ట్లొకషరత్తు" అని మనవిజేసిరి. ఇది విని 'ఆహా! పట్టణము శత్రుజేతుల కొప్పగించుటా! ఎంత పిఱికిమూకలు! జోసఫ్ బాడ పాఱిపోయెనుగా, నాపోరిరును. కడకు తోడ బుట్టినవానిని, నగరమును, ప్రభువును, యూరపుఖండమంతయు నాచుచుండగ, యపకీర్తి పాల్పడి, శత్రువుల వశపఱచెనుగా; అని చెప్పుచు ఖిన్నుడై మవునముగ నుండెను. అంతట 'కలెన్ కోర్టు'ను పిలిచి, నీవు తక్షణము పారిసునకు వెళ్లుము. యీ సంధిపత్ర మింకను చేవ్రాలు అయియుండదు.

అయియుండెనేని, "నా యసమత్నమమున నేనులేనిదే జేయబడినసంధి గనుక దాని నాక్షేపించుహక్కు నాకు గలదు. గనుక నిలుపుడని జెప్పుము. పఱుగెత్తుము." అని చెప్పగనే ఆయన గుఱ్ఱమెక్కి పఱుగిడెను గాని శత్రువులు త్రోవలో బోనివ్వరైరి. తనపేరు చెప్పికొని, రహదారినివ్వుడని బ్రార్థించెను. వారు వినరైరి. గనుక వృథాగ తిఱుగ రావలసినవా డయ్యెను.

అంతట తిఱుగ బిలుపించి, ఎట్లయిన సందుజేసికొని పారిసులోనికిఁ బోయి రిష్యాచక్రవర్తినిం గలియుము ఈకాలమందు నీవుతప్ప నాకు మిత్రులెవ్వరు లేరు. పొమ్ము అని చెప్పి ప్రార్థించెను. అంతట "చిత్తము. ఆలాగె పొయ్యెదను. చచ్చెదనో! లేక ప్రాణములతో వచ్చెదనో! ఎట్లయినను పోయి అలెగ్జాండరుతో మాట్లాడెదను" అని కృతనిశ్చయుడై తిఱుగ బయలుదేరి వెళ్లెను. అప్పటికింకను సగమురాత్రి యయ్యుండినది. గుఱ్ఱముమీద మఱియొకమార్గమున పారిసునకు బోయెను. నెపోలియనయును గుఱ్ఱమెక్కి ఫాంటెన్‌బ్లోమార్గమున బోయి తెల్లవారుఝామున నాలుగుగంటలకు చేరి, యొకగదిలోనికిఁ బోయి మంచముమీద బడియుండెను. ఇప్పుడే పారిసునందోడిపోయిన సైన్యశేషము లొచ్చి చేరినవి. అవి షుమారు 50 వే లుండును. ఈసైన్యములు తమ్మున శత్రువుల మూడులక్షలసైన్యములమీద నడపింపుడని యాతురపడుచుండిరి.



అరువదియొకటవ అధ్యాయము.



(61)

పూర్వరాజులు నగరప్రవేశము. కలెక్కోర్టు సందేశప్రయత్నములు కష్టముమీద పారిసు జేరుట. అలెగ్జాండరుతో సంభాషణ మిత్రద్రోహములు. సింహాసన విసర్జనాపత్రము శత్రుతీర్మానములు. ఎల్బాకు బంపుట.

ఏప్రిలు నెల తే I ది సాయంకాలమునకు కలెక్కోర్టు పారిసు సమీపించుచుండెను. ఇంకను చీకటిపడి యుండలేదు. పారిసునుండి తిరిగివచ్చుచున్న ఫ్రెంచిసేనలు త్రోవలో నగుపడి, చక్రవర్తి యెక్కడనని యాతురముగ నడుగుచుండిరి "ఆయన జీవించియుండెనా వచ్చి మమ్ముల శత్రువులమీదికి నడిపింపుమనుము. మాశవముల ద్రొక్కికొని శత్రువులు పారిసు ప్రవేశింపవలసినదే గాని అంతవఱకును రానివ్వజాలము. ఆయన మరణించియుండెనా, ఆయనసంతతిని జెప్పి మమ్ము నడిపింపుము. మాచక్రవర్తి మరణమునకు ప్రతీకారముగ శత్రువులమీద మాపగ దీర్చుకొందుము" అని నెపోలియనునందు తమకుగల విశ్వాసమును నాతురముతో వెల్లడించుచుండిరి. చూచితిరా; సైనికుల యభిమానము. ఇదియు ప్రతియుద్ధమందును పట్టణములందును ప్రబలి, భాగ్యవంతులు, బీదలు కూడ దేశమెల్లెడల అంపరిసినట్లు సైన్యములం జేరునట్లు చేసినది. సైన్యముచే నిట్టి విశ్వాసగౌరవము లనుభవించినరాజు, నెపోలియన్ తప్ప మరియెవ్వరు నుండజాలరు.

కలెక్కోర్టు పారిసునకు వచ్చునప్పటికి శత్రుసేనలు చుట్టును విడిసియుండినవి. ఏమార్గమున రాబోయినను, నగరములోనికి రానివ్వరైరి. నెపోలియన్ వద్దినుంచివచ్చు నెవ్వరిని రానివ్వవలదని యుత్తరువు జేసియుండిరట. ఇంతలో తెల్లవారినది. శత్రుసేన లుత్సాహముతో పారిసువీధుల జొఱబడుచుండిరి. బోర్బన్ రాజులు శత్రురక్షణలతో వారును నగరప్రవేశ మగుచుండిరి. పూర్వపురాజులు, రాచకన్యలు, స్నేహితులు బండ్లలోగూర్చొని వీధుల వచ్చుచుండిరి. ఇట్లుండియు నగరము దుఃఖమయమయి

యుండినది. ఇంతలో రాత్రి అగుచుండినది. సైనికులు వివిధదేశస్థులగుటచే పలువిధ ములగు యుడుపులు ధరించి నగరమంతయు నిండియుండిరి. వారు సంతోషసాగర మున దేలుచుండిరి.

అక్కడజేరియుండు శత్రురాజు లందరిలో నొక్కరష్యాచక్రవర్తి 'యలె గ్జాండరు' మాత్రమే నెపోలియన్ యందు గౌరవాభిప్రాయము గలవాడు. మిగత రాజులందరు, నెపోలియన్‌ను యణగద్రొక్కి బోర్బన్ల సింహాసన మెక్కింపవలెనని యున్నను, యీయనమాత్ర మందునకు సందేహించుచుండెను. ఏలననగ, బలవంత మున జనులనెత్తిమీద నొకరాజునుంచుటచే, జనులాతని యాజ్ఞానువర్తు లగుదురా యని సందేహించుచుండెను

ఆనగరమందు నెపోలియన్ విగ్రహమొకటి ప్రతిష్ఠింపబడి యుండిన ప్రభువర్గ పక్షపాతులు దానిం దీసివేయ బ్రయత్నింపగ, జనులు దానిం దీసివేయ నివ్వకుండిరి.

ఆదినమంతయు సైన్యములు నగరము స్వాధీనపరచికొనుచుండగ, కలెన్ కోర్ట యానగర బహిః ప్రదేశమందొక కాపువానియింటిలో నుండియుండెను. చీకటి పడిన తరువాత తిన్నగ బయటవచ్చి, నగరము బ్రవేశింప బ్రయత్నించెను ప్రతిచోటను లోపల జొరనివ్వకుండిరి విధిలేక వెనుకకు బోవలసిన స్థిరపడినది. ఇంతలో నకస్మా త్తుగ రష్యాచక్రవర్తి సోదరునిబండి యగుపడినది ఆయన గ్రాండుడ్యూక్ కాన్‌స్టాం టెయిన్ (Grand duke of Consantadıne) ఈయన ఫ్రెంచిరాయబారిగ రష్యా లోనుండగ పరిచయస్థుడు గనుక కలెన్ కోర్టును బండిలో నెక్కించికొని, 'టెలిరాం నెపోలియన్‌ను వదలివచ్చి బోర్బన్ల జేరికొని, శత్రురాజుల యాలోచనలు, నెపోలియన్ పక్షమువారి నెవ్వరిని, రాకుండ జేయుచున్నాడని నిష్కపటముగ జెప్పెను. కలెన్ కోర్టు ప్రార్థన నిరసించలేక తన పట్టుదుప్పటి నాతనికి గప్పి, రష్యా వారు ధరించు నొకటోపీని బెట్టి, తన వెంబడి నెక్కించికొని మారువేషముల తిన్నగా సైన్యముల దాటించికొని, తమ అన్నగారు బసజేసియుండు (Elysse 'యెలైసి' నగరునకు దీసికొని వెళ్లి, బండిని బయటనుంచి దానిలో భద్రముగ గూర్చొనియుండుడని జెప్పి, బండినెవ్వరు సమీపింపకుండదని యుక్తి జేసి, తాను మాత్రము దిగి నగరులోనికి వెళ్లియుండెను. ఆకాలమందు ఆ నగరు వాకిట బయలుప్రదేశమందు వచ్చెడు పొయ్యెడుబండ్లకు మేరలేకుండెను. లోపల నగరు ఆస్ట్రియా, ప్రష్యా, రష్యా ప్రభువులుజేరి మాటలాడుచుండిరి.

నేపటికిని పోయియుండిన కాన్స్టెంటాయిన్ గారు తిరిగి రాలేరి. గుర్కోమిర్కో యనకుండ బండిలో కలెక్టర్ గారొచ్చియుండెను. గంటలుపోలది కాలము గతించి పోవుచుండినది. తెల్లవారుజామునను వచ్చి, వినోద ఫ్రపూమికి, దమ్యాచప్రవర్తిని రహస్యము దర్శనమిచ్చునట్లు [illegible] చెప్పి, తనను గాపాడ సత్తోనే నగరిలోనికిం గొంపోయి, ఎవ్వరేగాని [illegible] ప్రవేశింప [illegible] యొకగదిలో నుంచెను. అక్కడికి, దమ్యాచప్రవర్తి 'తెగ్జాండెరు' అను పిరిని [illegible] సంబోధించి, కలెక్టర్ రెండుహస్తములను రెండుహస్తములం బట్టికొని, "మీకొరకు నామనస్సు జనుసంకట పడుచున్నది. మీ [illegible] నన్ను నమ్ముము అంతే నే నేమి చేయనగును" అని [illegible]

క.—నా [illegible] నక్కరలేదు ప్రభో! [illegible] ప్రవర్తిగారు [illegible].

అ.—అందుచే [illegible] వృథా జేయవలసియున్నది. నెపోలి యన్ నే నేమి [illegible] మిత్రములవారు నన్నట్లు బట్టి [illegible].

క.—[illegible] వ్రాయు [illegible] ఆస్ట్రియా [illegible] మీతో [illegible] చుట విలనగా [illegible] పత్రిక, [illegible], క్షేమములైన [illegible].

అ.—ఆస్ట్రియా [illegible]! 'అయ్యో!' నెపోలియన్ ఫ్రాంసురాజుగ [illegible] యాత్రము యొప్పుకొన [illegible]ది. [illegible] నెపోలియన్ [illegible] బద్ధులు [illegible] [illegible] ప్రయత్నించుట నిష్ప్రయోజనము.

[illegible] అవి యట్లుండనిండు. రాణి గారిని [illegible]? [illegible] మిత్రులు గారు [illegible], అని యడిగెను.

[illegible]—[illegible] నెపోలియన్ [illegible]? ఇప్పుడు [illegible] బట్టి [illegible]! [illegible] యూ [illegible] గారి [illegible].

[illegible]—[illegible] నెపోలియన్ [illegible] తీర్మాన [illegible] దేనా?

[illegible]—[illegible] ప్రయత్నించిరి [illegible]? [illegible] గోరినపుడు [illegible] ప్రకటించి. [illegible] గారిం [illegible]. ([illegible] కాన్స్టాంటినోపిల్ [illegible] నెపోలియన్ సమ్మతింపబడయ్యెను.)

క:—రాజులలోనెల్ల మాన్యులగు మీరు కష్టదశలోనుండు యూరోప్పువానికి సహాయ
పడగోరితిని. యాకీర్తి మీరు పొందవలసియున్నది.

ఆ—నే నట్లనే యుండదలచితిని. ప్రమాణముగ నా కట్టియభిప్రాయ మున్న
అయితే నామాట గడ్డకట్టదు. ఇక్కడ ప్రతివాదును బోర్బన్ లనే తిఱు
పదస్థులుగ జేయదలచియున్నవారు. వారివలన మాకు యుద్ధభయమే లే
ఫ్రెంచివారు వారి యిష్టమగు ప్రభువు నెన్నుకొనవలయునని మాయిష్టము.

క:—ప్రభో! బోర్బన్ల తిఱుగ రాజ్య మెక్కింపవలయునని జనాభీష్ట మెంత
త్రమును గాదు. పదవులకాంక్షించు కొందరిమాటలే యివి. అట్లయిన, ప్రతి
చోటను ఎవరు రాజుగ నుండగోరెదరో తెలియగల అనుమతిలెక్కల నుంచ
వచుడు. (Record of Votes) అప్పుడు తెలియగలదు.

అనుటతోడనే, యలెగ్జాండరు యామాటల నాదరించి.

"అవును మీరు జెప్పెడిదే యుక్తమని దోచు
చున్నది ఐయితే యట్లుగావించుట యాలస్యమగును.
పరిస్థితులు శీఘ్రములో తీర్మానముగా నున్నవి. అది
యును గాక ఆస్ట్రియాచక్రవర్తి యిచ్చుట లేడు. నేనీ
సంగతుల నుపపాదింతునేని, ఆఖరున నామాట బల
పర్చగలవాడునుగూడ లేడు. మిమ్మున జూచినప్పటినుం
డియు నామనస్సు త్రొక్కట పడుచున్నయది. ఇందు
లకే నన్ను మిమ్మున జూడవద్దనిరి. నే నేమిజేయుదును!
అయినను బ్రయత్నించెదను. జేపు మయినరు పిల్లవానిని
రాజుగ జేయువిషయమై నే నుపపాదింతును. అయితే
యది సఫలమగునని నమ్మకము. ప్రయత్నించెద."

అని చెప్పి వెళ్లియుండెను

ఈ సంభాషణాంతయు జరిగినది. నెపోలియన్ యుండుకాలమున వారి శ
నమందిరము. అలెగ్జాండరు వెళ్లగనే, ఈయన యొకసోఫామీద నలసి పడియుండగా
గదితలుపు వేయబడియుండినది. ద్వారముముందు యనేకులు వచ్చుచు బోవుచు
నెపోలియన్ బోవుసమయమం దెట్లుండినగది, యట్లనే యుండినది. బల్లమీద రష్యా
పటములు, సగమువ్రాసియుండెడి వ్రాతకాకితములు, పడియుండినవి. ఆ కాగితము
లన్నియు కలెక్ కోర్టు యేరి, చింపి, వెంబడియుండిన నిప్పుపొయిలో గాల్చివే

ఆవల కొంతసేపటికి కాన్ స్టెంటెయిన్ వచ్చెను. ఇద్దరును గలిసి ఆగది మూ
కొని భోజనము జేసిరి. సాయంత్రము 6 గంటలకు రష్యాచక్రవర్తి తిఱుగ వచ్చి

[illegible]కై నేనొక రాయబారిగ [illegible] [illegible]యి, ఆయన సింహా సనము కుమారునికి యొప్పగించి [illegible] యుండుకొని [illegible]”

అని చెప్పెను.

క:—ప్రభో! నెపో[illegible]యన్ [illegible] [illegible],

అ:—“కలెన్ [illegible]ర్టు! మీరు [illegible] [illegible] ఆయన క గౌ రవప్రాప్తిగలుగు[illegible] [illegible]ము [illegible] [illegible]ను [illegible] నిర్ణాయించి కొనె[illegible] [illegible] [illegible], త్వరగ [illegible]ంలెన్ బ్లోకు వెళ్లుము [illegible] [illegible].”

అని యనెను. అప్పటి [illegible] [illegible]. ఆ [illegible]ప్పటి[illegible] [illegible], [illegible] స్టెంటెన్ గూడ రా[illegible], యిద్దరు[illegible] [illegible] ప్రదే[illegible] తోట[illegible]ని చెట్ల నీడల నెవ్వరును [illegible] [illegible]. [illegible] ప్రకారము [illegible] యుండెను బండి [illegible] [illegible] [illegible] “మిత్రమా! నీవు జేసిన మహో[illegible] [illegible] సర్వావస్థలయందును మఱచి[illegible].” [illegible] [illegible]మార్గముం బట్టి పో[illegible] చుండెను.

యూరా[illegible] [illegible] [illegible] జేరవచ్చెను. సైన్యములు చలిమంటల వేసి[illegible]. [illegible] [illegible] యేమో వ్రాయుచుం డెను. కలెన్[illegible] [illegible] 10 [illegible]యున్నట్లు తోచినది' యని చెప్పెను. ఇద్దరును [illegible] [illegible] సుఖముగా కొంతసేపు మాట్లాడ జాల [illegible] [illegible] దేహము ఎట్టిప్రాప్తికిని సిద్ధపడి యున్నాడను” [illegible]. [illegible] [illegible] జేబుపర్యంతము జరిగియుండ[illegible] [illegible] [illegible]. ఈమాటలు చెప్పునపుడు పోలియన్ [illegible] [illegible] [illegible] యు[illegible] [illegible], [illegible] రెండు చేతులతో తనముఖము [illegible] [illegible]. అక్కడిస్థితులు త్రురాజుల [illegible] [illegible] [illegible]చుటలు, సర్వము [illegible]నుపించి, కట్టకడ[illegible] నెపో[illegible] [illegible] వ్రాసియుయ్యవలయునను [illegible]ండెలవియు వర్తమానము[illegible] [illegible] [illegible], నెపో[illegible] పరితాపము[illegible] [illegible]లేక, తాను [illegible] [illegible] నలసి[illegible]ట్లును, [illegible] [illegible] చ్చి పునర్దర్శనము జేసెదనని మన[illegible] జేసి వెళ్లి[illegible]ండెను.

పదిగంటలకాలమందు తిరుగ కలెన్‌కోర్టు వచ్చి దర్శించెను. ఈవిషయమయి వా రుభయులును చాలసేపు సంప్రతించుచుండిరి. కట్టకడపట "రాజ్యవిసర్జన చేయవలసినట్టె వారి యభిప్రాయము. ఆవల తమయిష్టము" అనిచెప్పి కలెన్‌కోర్టు విరమించెను.

సైన్యములలోని పసివాండ్రగు నాయకులుమాత్రము శత్రువులమీదబోవుటకు సంతోషముతో సిద్ధపడియుండిరి గాని, వయోవృద్ధు లగునాయకులు మౌనముగ నుండిరి.

అక్కడ పారిసులో సెనెట్‌సభాధ్యక్షుడగు 'టెలిరాండు' యీసమయమందు నూతనప్రభుసన్మానములం బడయనెంచి, యొకహంగామా (Temporary) ప్రభుత్వము స్థాపింపవలసినట్లును, యా ప్రభుత్వనాయకుడుగ తా నుండునట్లును యొకతీర్మానమును సభవారిచే తీర్మానింప జేసెను.

నెపోలియన్ ఆదినము 12 గంటలపుడు యాసేనల జూడనరిగి నాయకులతో నాలోచించినపుడు, యుద్ధము చేయ తమకిష్టములేనట్టి యభిప్రాయములనే సూచించిరి.

నెపోలియన్ ఒంటరిగ గదిలోనికి వెళ్లి, జరుగుచుండిన పరిస్థితులను గూర్చి దుఃఖించి, శత్రు యభిష్టానుసారము జరిగింపక విధిలేదని, రాజ్యపీఠమును విసర్జించిన ట్లొకకాగితమును వ్రాసి, కన్నీళ్లు పటపటగార్చుచు, సంతకముంజేసి, యాకాగితమును కలెన్‌కోర్టువద్ద నిచ్చెను. అందులో నిట్లు వ్రాయబడియుండినది.

> "మిత్రమండలియగు ప్రభువులు, నెపోలియన్ దేశనెమ్మది నెలకొల్ప యనుకూలించి రాక యడ్డ పడుచున్నాడని ప్రకటించికొనుచుండుటచే, నెపోలియన్‌చక్రవర్తి యిందుమూలముగ, దేశక్షేమార్థమయి, తనసింహాసనమును ఫ్రాంసురాజ్యమును, ఆవశ్యకమగునేని తనప్రాణములను వదలుటకు సిద్ధముగనున్నాడని తెలియజేయుచున్నారు. అయితే, యా రాజ్యపీఠము తనరాణిగారి యాజమాన్యముక్రింద తనకుమారునికి సంక్రమించిచట్టములు గౌరవింపబడు షరత్తునకు లోబడే యీవిసర్జన గావింపబడినదని తెలియవలయును,

1814 సం॥ యేప్రిలునెల తే 4 ది మా ఫాం
టెన్ బ్లో రాజశిబిరమునుండిసాదరు చేయబడినది.

ఈసందేశమును కలేన్‌కోర్టు గైకొని మేక్‌డోనల్డు, 'నే' గార్లతోగూడ పారిసునకుఁ బోయి శత్రురాజసభలో నివ్వవలసిన యేర్పాటు జేసెను. అంతట వీరందరును బయలుదేరి పారిసుమార్గముం బట్టి బోవుచుండిరి

ఇంతలో నిక్కడ నెపోలియన్ యొక్క భటుని బిలిచి, "నీవుపోయి 'యుస్సొన్ని' (Essonne) గ్రామమందు 12 వేల సైన్యములతో ఫాంటెన్ బ్లో రక్షణార్థమయి పాళెము దిగియుండు మార్షల్ మార్మంటు (Marshal Marmont) గారిని రావలసినట్లు కబురుజేయుము" అని పంపియుండెను. ఆభటు డారాత్రికి తిరిగివచ్చి ఆయన సైన్యసమేతముగ శత్రుకోటింజేరి పారిసునకు బోయియున్నవాడని వర్తమానముఁ దెచ్చెను.

ఇపుడు ఫాంటెన్‌బ్లోను రక్షించుటకు సైన్యముగూడ లేకుండెను. ఈద్రోహి యిట్లొనర్చునని నెపోలియన్ యెంచియుండలేదు.

ఈ 'మార్మంట్' తన క్రింది సైన్యముల మోసపుచ్చి పారిసునకు ముందుసేనల నడిపింపుమని చక్రవర్తిగారి సెలవయినదని జెప్పి, నడిపించియుండెను. కొంతదూర మేగగ, యీమోసముఁ దెలిసికొని సైన్యములు వెనుకకు రాఁగడఁగినవి. అంతట నీద్రోహి యడ్డపడి ఒట్లుపెట్టికొని, వారిని మోసగించి నడిపించికొని పోయి, శత్రువుల కప్పగించెను. చూచితిరా స్వామిద్రోహము!

కలేన్‌కోర్టును యిద్దరుసేనానులును సాయంకాలమునకు పారిసుజేరిరి. వారికి మార్మంట్ జేసియుండినద్రోహము తెలియకయుండెను. శత్రురాజసభవారు రష్యా చక్రవర్తిని జూచుటతోడనే. ఆయన యీకాగితములను జూచి, ఘన్ముడై తాను కలేన్‌కోర్టుతో మాట్లాడిన యితరులు అవస్థితులు మారిరి, నెపోలియన్ అసహాయుడై శత్రువులచేత జిక్కబడినస్థితి యేర్పడినందున యీగొప్పవర్తమానము వారలకు వారు కాలింపక సమ్మతింపరైరని స్పష్టముగఁ జెప్పెను. ఇది వినగనే గుండెలు బగిలిపోయినవి. అంతట కలేన్‌కోర్టు "మహాప్రభో ఎంత మాటచెప్పితిరి! ఇప్పటికిని 80 వేల సైన్యము లున్నవి" అని యనగనే, "ఆ వ్యవహారము, నెపోలియన్ క్రింద నుండు నాయకులందరు తమసేనలతో దప్పుకొని గడిచికొనుటకు సిద్ధముగ నున్నారని

వ్రాసికొని యుండు సంగతులును, ఫ్రెంచినాయకుడు 'మార్మంట్' సైన్యసమేతముగా వచ్చి గలిసి యుండుటలు, తేటదెల్లముగ తెలియజెప్పెను.

ఇట్లు వీరు మాటలాడుచుండగనే, అచ్చటకే మార్మంట్ వచ్చి శత్రువులతో గలిసి యుండెను. ఇంకేటి సందేహము! టేలిరాండు తీర్మానముం గూడ తెలియ జెప్పెను

ఇప్పుడు నెపోలియన్ స్థితి చాల విషమావస్థనొందినది. రక్షణసైన్యము గూడ లేదయ్యెను. కొందరు రష్యాసైనికులు నెపోలియన్‌ను గనిపెట్టియుండుటకై 'సీన్' నదిమీదనే బోవుచుండిరి.

ఇట్టి విషమస్థితిలో నెపోలియన్ యేషరత్తులను గోరకనే, రాజ్యము వదలుకొనవలసినట్లు వారు గోరిరి. అట్లు జేయడయ్యెనేని, ఆయన ప్రాణములకే ముప్పువచ్చునంతటిస్థితి యేర్పడియుండినది.

ఈప్రకారము యొప్పుకొనవలసినదిగ శత్రురాజులు జేసియుండు యూ కఠిన తీర్మానమును, నెపోలియన్‌కు అందజేయవలసినదిగ ఫ్రెంచి రాయబారుల చేతికే యిచ్చిరి. ఈసందేశముం గొంపోవ నెవ్వరికిని ధైర్యము లేదయ్యెను. విధిలేక కలెన్‌కోర్టుగారే యీవర్తమానము దీసికొని పోయి నెపోలియన్ కెఱుకపరచిరి. అప్పటి నెపోలియన్ దుఃఖమునువర్ణింప నసాధ్యము కలెన్‌కోర్టుతో, నెపోలియన్ ధైర్యమును విడనాడక, తాను దేశమధ్యమున బోయి, జనులం జేర్చికొని, యుద్ధమాడెదనని జెప్పెనుగాని, కలెన్‌కోర్టువినిి, యయ్యది దుస్సాధ్యమని, బహువిధముల ప్రార్థనయొనర్చి, మనవి జేసెను. అంతట తనవద్దనుండు సేనానాయకులం జేర్చి ఈవిధముగ జెప్పెను.


"నేను వారు గోరినప్రకారము నాసింహాసనమును సన్యసించితిని. ఇపుడు శత్రువులు నాకుటుంబమునకుండు హక్కునుగూడ వదలుకొమ్మనిరి. నా భార్యకుంగాని, నా బిడ్డకుంగాని, అన్యసంబంధులగు మఱియెవ్వరికే గాని, హక్కులేదని వ్రాసి ఇవ్వమనిరి. ఇందులకు మీ రొప్పుకొందురా? నాచుట్టును గాచియుండు శత్రుసేనలమధ్యనే దారిజేసికొని పోగలను. అట్లుంబోయి ఫ్రాన్సుదేశమంతయును నుద్రేకింపగలను. నేను 'ఆల్ప్స్‌ను' దాటి ఇటలీలోనికిం బోయి, 'యూజినిని' గలసి మీ సహాయసంపత్తితో

నూతనసామ్రాజ్య ప్రతిష్ఠాపనఁ జేయఁగలను. మనలఁ
దెలిసి ఫ్రాంస ప్రార్థించుకాల మాసన్నమగుపర్యంత
ము, నా సహచరులకు ఏగినపదవుల నివ్వగలుగుదును.
నాతోఁ గూడ వచ్చెదరా?"

అని యడిగెను. ఈమాటల కొక్కఁడైనను హర్షించి జవా బివ్వలేక మౌనముగ నుండిరి. నెపోలియన్ సర్వము గమనించి, పేనాను గీసికొని సర్వము సన్యసించితినని యుత్తరం బొకటివ్రాసి లెక్‌హార్డునకిచ్చి గంభీరముగ నెమ్మదితో, తా నొంటిగ నుండఁ దలఁచితినని చెప్పి, లేచి, శయనగృహానికి వెడలిపోయెను.



అరువదిరెండవ అధ్యాయము.



(62)

కలెక్టోర్టు విసర్జనాపత్రము దీసికొని పారిసుబోవుట ఎల్బాకు బోవలసినట్లు తీర్మానము ప్రయాణ సన్నాహము. దుఃఖముతో సహ చరుల సెలవుదీసికొని బయలుదేఱుట

కడపటిఅధ్యాయమునందు జెప్పబడియుండు సంగతులు, య్యేప్రిలు నెల తే 6 ది సాయంత్రమున జఱిగినవి. మఱునా డుదయముననే, కలెక్టోర్టు యూకాగిత ముం దీసికొని ప్రయాణమయి పోయి, ఆదివసముననే మిత్రమండలివారి కందజేసెను. అంతట ఫాంటెన్ బ్లోమీద దండువెడలుట లాపబడినవి. ఇక నెపోలియన్ విషయ మేమిజేయవలయు ననుహంశము చర్చనీయమయినందున అందరును సభ జేరిరి.

బోర్బన్ లు, వీరిని ఫ్రాంసునకుదూరముగ సెంట్ హెలీనాకుఁ బంపుట యుక్త మనిరి. కొందరు కార్ఫ్యూ, కార్సికా ద్వీపాంతరవాసములు యుక్త మనిరి. ొందరు 'ఎల్బా' కు బంపుదమనిరి. కలెక్టోర్టు ఎల్బాద్వీపమే దీర్మానించుడని ప్రార్థించెను. ఇందునకు బోర్బన్ లు భయపడిరి గాని, రష్యాచక్రవర్తిగారు లేచి ఎల్బాయే యుక్తమని పట్టుబట్టుటచే, తీవ్రమగు చర్చజఱిగి, కట్టకడకు రష్యా చక్రవర్తిమాటే గెలిచి, నెపోలియన్ జీవించియుండువఱకును చక్రవర్తి యను బిరుదుతో, ఆ యల్బాద్వీపమును వారికి సర్వహక్కులతో సంక్రమింపవలసినట్లు తీర్మానమయినది.

ఇంతలో, నెపోలియన్ తాను కలెక్టోర్టుపరముగ నిచ్చియుండిన హక్కు విడదలకాగితమును వారికివ్వ బనిలేదనియు, వారు తనకు చక్రవర్తిగ భావించి సంధి జేయనొల్లక, వారియిష్టానుసారము తనదేశదేహముల బరిష్కరింప బూని యుండువా రితో సంధియేలేదనియు భటునిమీద భటుని బంపుచుండెను. ఈవిధముగ నేడ్గురుభ

టులు వచ్చియుండిరి. వీరు వచ్చులోపలనే, కలెక్ట్ కోర్టుచే నాకాగితము వారి కివ్వ బడి, వారు దానిని పత్రికలలో గూడ బ్రకటించికొని యుండిరి.

కొన్ని దినము లీవిధముగ రాయబారపుచర్చలు జఱిగి జఱిగి, కడకు ఏప్రి యలు తే 11 ది సంధిపత్రము సిద్ధమయినది. అందులో నెపోలియన్ యును ఆయనరాణి గారును, వారివారి జీవదశాంతమువఱకు, చక్రవర్తి, చక్రవర్తిని యనుబిరుదు లుంచి కొనునట్లును, తల్లి, తమ్ములు, తోబుట్టువులు, వీరిసంతు, రాజపుత్రులు, రాజపుత్రిక లను బిరుదు లుంచికొనునట్లును, ఎల్బాద్వీపప్రభుత్వము నెపోలియన్ కుండునట్లును, సాలు 1-కి 25 లక్షల ఫ్రాంకులు ఫ్రాంసు రాష్ట్రాదాయమునుండి నెపోలియన్ కివ్వవలసి నట్లును, పర్మా, ప్లసెంటియా, గాస్థలా, యను మూడురాష్ట్రములు జక్రవర్తినిగారి ప్రభుత్వముక్రింద నుండి, ఆమెయనంతరము యామెకుమారునికి జెందవలసినట్లును, సం॥ 1-కి యీక్రిందివిధమున మనవర్తి రాజకుటుంబీకుల కివ్వబడవలసినట్లును, యెవ రెవరి స్వంతవస్తువులు వారువారు అనుభవించికొనునట్లును దీర్మానించిరి.

నెపోలియన్ తల్లిగారికి	300,000	ఫ్రాంకులు
జోసప్ ఆయన భార్యగార్లకు	500,000	,,
లూయి (Louis) గారికి	200,000	,,
హార్టెంసీ, యామెకుమారునికి	400,000	,,
జిరోమి, ఆయనరాణిగారికి	500,000	,,
ప్రిన్సెస్ యలైజా	300,000	,,
,, పాలయన్	300,000	,,
జోసపయిన్ గారికి	1000,000	,,

నెపోలియన్ నిర్ణయుంచియుండు 3000,000 లలోనుండి యీమొత్తము నకు తగ్గించబడినది.

ఫ్రాంసులోని కొన్నిరాష్ట్రము లీమనవర్తులకై ప్రత్యేకింపబడి వాటి వరుంబళ్లు జవాబుదారి జేయబడినవి. నెపోలియన్ గారి స్వంతవస్తువులన్నియు రాజ్యమునకు జేర్చికొనబడినవి.

మఱియు, 12 వందల సైనికులు నెపోలియన్ వెంటజని పడవ నెక్కింపవల యుననియు, ఆయనతోగూడ బో నిష్టపడు 400 మందిని వారు దీసికొని వెళ్లవచ్చు ననియుం దీర్మానించిరి.

తే 11 ది సాయంత్రమున నీ తీర్మానకాగితమునుం దీసికొని, నెపోలియన్ సంతకనిమిత్తమై కలెన్‌కోర్టు ఫాంటెన్‌బ్లోకు ప్రయాణమై వచ్చెను. తన హక్కు విడదల కాగితమునుం దిఱుగ దీసికొనిరానందులకు, నెపోలియన్ కోపగించెను గాని, అప్పటిపరిస్థితులలో నదియడుగుట యుక్తముగాదని కలెన్‌కోర్టు విరమించికొని యుండెను.

ఈవిషయమయి నెపోలియన్ చాల దైన్యముతోడను, కోపముతోడను, విసుగుతోడను సంభాషింప జొచ్చినందున, తాను పారిసునుండి గొనివచ్చియుండు సంధిపత్రము నాయన బల్లమీదనుంచి, శ్రమదీర్చికొని పునర్దర్శనము జేసెదనని చెప్పి, కలెన్‌కోర్టు వెళ్లిపోయెను. ఈయన యిందులకు సమ్మతింపకుండెనేని, చెడుసంకటము లాయనకు ప్రాప్తించునని కలెన్‌కోర్టు బహు దుఃఖపడసాగెను.

ఆసాయంత్రమునకు తిఱుగ కలెన్‌కోర్టు వచ్చి దర్శింపగ, చక్రవర్తి బహు దైన్యముతో నుండియుండెను. ఆయనదుఃఖమునువర్ణింప సాధ్యముగాకుండెను. ఈయన యీషరత్తుల నొప్పకుండినచో గొప్పయనర్థక మేర్పడున ట్లుండినది. ఎంతయో కష్టపడి పదభ్రష్టుడగు రాజునకు యీమాత్రపుసౌకర్యములతో సంధి నేర్పాటుజేసికొని వచ్చియు, విఫలమగునేమో యని కలెన్‌కోర్టు చింతించుచుండెను. కొన్నిగంటల కాలముమాత్రమే గడువు శేషించియుండెను. గడువుమీరినచో. శత్రువు లిష్టమొచ్చినరీతి వర్తించుట కడ్డులేకుండెను. అంతట కలెన్‌కోర్టు

> “ప్రభో’! అని గట్టిగ నేడ్చి, తమ ప్రతిష్ఠ కొఱకే యింత ప్రాకులాడుచున్నాడను. పరిస్థితులు విపరీతమయినవి ప్రభో! నామనోవేదన నన్ను గాల్చుచున్నది. మీ ప్రాణమిత్రుడు, మీ కలెన్‌కోర్టు, మీ పాదములంబడి ప్రార్థించుచున్నవాడు. మీకు ప్రాప్తింపగల చిక్కుల నాలోచించిమిమ్మున నింతబలవంతము జేయుచున్నాడను.”

అని యనగ, నెపోలియన్ మొగమెత్తి ఆయనవంకఁ జూచి,

“నన్నేమి జేయమనెదవు !”

అని యడిగెను. అంతట నెపోలియన్ కొంతసేపు యిటునటుదిరుగుచు,

“మంచిది. తీర్మానించికొంటిని. చెప్పు. కలెన్‌కోర్టు.”

అనుమాటల ననియుండెను. అప్పుడు [illegible] మయినది. నెపోలియన్ కరస్పర్శ జేసి ఆయన [illegible]. నెపోలియన్ [illegible] స్తము వేడిగ నుండుచుండెను. ఆనాడు సగమురాత్రికాలమందు చక్రవర్తి [illegible] కౌంట్ [illegible] ట్టువద్ద కొకభటుడు వచ్చెను.

ఆయన పోవునప్పటికి నెపోలియన్ పడకమీదఁ బడియుండి, కండ్లవెంబడి బొట్టుపడుచుండగ, దుఃఖముఁ బట్టలేక [illegible] పండ్లసందున నోటిలోఁ దుకి మిపెట్టికొని [illegible] యుచుండెను. [illegible] నున్నట్లు భావించియుండెను. కలెక్ [illegible] ట్టి [illegible] సే ఆ [illegible] ట్టు [illegible]

"నేఁ [illegible] గాభాగ్యుని బిడ్డను
నీ [illegible] నొప్పగించు [illegible] గాపాడుము,
ప్రాణములు [illegible] ను."

అని యనెను.

అంతట [illegible] [illegible] నీటి నిచ్చుటతోడనే, యా కడుపు [illegible] నిర్బద్ధముగ నుండిరి. కొన్నినిమిషములు [illegible]. [illegible] నటులాగి, పడకమీదఁ గూర్చొని, [illegible] చుచు కొంతసేపుండి, తటాలున [illegible]

" [illegible] బ్రదికియుండ
[illegible] మనుచున్నయిది" అని
[illegible] ప్రాణముల [illegible] లేనందు
[illegible] మీ! మాన
[illegible] బ్ర [illegible] సిగించినది."

అని [illegible], [illegible] "యీదినము సంధిపత్రము [illegible]" [illegible] "నే," [illegible] ముచ్చి, కుర్చీనుండి లేచి, [illegible]

" [illegible] గుర్తి [illegible] నా [illegible] ష్ట
[illegible] [illegible] నీ

ప్రత్యుపకారము జేయ నేనిప్పుడు ధనహీనుడ నయి
యున్నాడను అయినను, నాజ్ఞాపకార్థము నీకొక
కత్తినిచ్చెదనని, వెంటనుండిన సేవకునితట్టు జూచి,
ఈజిప్టుయుద్ధమందు 'మురాట్‌చే' నాకొసగియుండు
కత్తి నిటు గెమ్మని, యాజ్ఞాపించి, దానిం దెచ్చుట
తోడనే, అందుకొని, మేక్డొనల్డువారి కిచ్చి, "నీకు
నేనివ్వగల దిదియొక్కటే నావద్దనుండునది. నీవు
నామిత్రమవు"

అని యనెను.

ఆయన దానినందుకొని, రొమ్మున కానించికొని,

"ప్రభో! నా ప్రాణావసాన పర్యంతముఁ
గాపాడికొని, అనంతరము నాకొకకుమారుం డుండె
నేని, వాని కిచ్చిపోగల పిత్రార్జిత ధనమిద్దియే."

అని యనెను. అంతట నెపోలియన్ యాతని నాలింగనమొనర్చి దుఃఖించెను.

ఈరాయబారు లీకాగితమునుం గైకొని పారిసునకుం జేరిరి అక్కడ దానిని
సమర్పించిరి పారిసులోనుండు కొందరికి గొప్పబహుమతుల నిచ్చెదమని మిత్రమండలి
యాశలుగల్పించి యుండిరి కొందరికి పదవుల నిచ్చుచుండిరి. కొంద రాయక్రమ
గాథముల కాసింపరైరి ఈస్థితిగ నుండినది.

నెపోలియన్ త్వరగ నీదేశమునువిడచి తనవిధి నిర్ణయించుచోటికేగ నాతుర
పడుచుండెను. నెపోలియన్‌ను వెంబడించుటకు, రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలు,
ఒక్కొక కమిషనరుచొప్పున ముగ్గురుకమిషనర్ల నంపునట్లుఁ దీర్మానించికొని యుండిరి.
ద్వీపాంతరమున కంపబడు నెపోలియన్‌ను జూచి జనులు కోపావేశులగుదు రనుభయ
ముచే, బాహుళ్యమగు సేనల వెంట నంపవలె ననుకొనిరి.

ఫ్రెంచురాజ్యపీఠము దనకు లభించునను యాశాపరుఁడగు బార్నదొట్టి యాస
నిరాశయయినది పారిసువీధులలో నీత దగుపడినపుడెల్ల "ఆబండాఖోరు దేశద్రో
హునిఁ జంపుడు" అనుకేకలు వేయబడుచుండెను. కట్టకడ కాతనియింటినే ముట్టడించిరి.
గనుక, పారిసునుండి తప్పించికొని స్వీడన్ దేశమునకు వెళ్లిపోయెను.

కరెక్టుగా, తే 16 ది ఉదయమునకు పాంటెన్‌బ్లోకు వచ్చిచేరెను. దుఃఖ
ములో మునిగియుండు కొందరు భటులుమాత్రమే చక్రవర్తియందలి ప్రేమచే వదల

కుండిరి ఆనగరులోని రాజమందిరములు, సభామంటపములు, శయనమందిరములు పాడుబడిన ట్లుండినవి కొద్దిరోజుల క్రిందటివఱకు, జనులతో గ్రిక్కిరిసియుండిన యా రాజభవనము, నేడు నిర్జనమయి భయంకరముగ నుండినది అన్నిటికిని మించి, మఱియొకసంగతి నెపోలియన్ మనసును కలవర పెట్టసాగినది. ఏమన్న 'బెర్తియర్ అనుఆయన నెపోలియన్ తోడ సకలదండయాత్రలలో నుండి, అత్యంతస్నేహితుఁడయి' సర్వదా నెపోలియన్ పంక్తిభోక్తగనుండి, ఆయనడేరాలోనే నిద్రించుచు, యింత కాలముగ జీవికాజీవముగ నుండియు, యారాత్రి గుట్టుగ దొంగతనముగ, కడకు వెళ్లుచున్నాడనని గూడఁ జెప్పక నే, ద్రోహియై వెళ్లియుండెను. ఈసంగతి నెపోలియన్ను మఱింత సంకటపెట్టసాగినది.

నెపోలియన్ ప్రయాణసన్నాహమంతయు సిద్ధమయినది. ఇట్లుండగ, నొక సైనికుడు ముందునకు వచ్చి చక్రవర్తియెదుట నిలిచి,

"ప్రభో! నాకు న్యాయముగ లిగింపవలెను. నాకిప్పుడు 36 సం॥ వయస్సు. 22 సంవత్సరములు తమ సేవఁ జేసినాడను. నాకు గౌరవపట్టానుగూడ నిచ్చి యున్నవారు ఇట్లుండియు, దేవరవారితో బోవు శిబ్బందిలో నాపేరు జేర్పఁబడలేదు. నన్ను వెనుకకు బంపితిరేని, తమసేవకులలో నొకనిం జంపి, యాస్థానము, నే నాక్రమింతును"

అని యనెను.

అంతట నెపోలియన్

"అయితే నీవు నావెంట రావలయుననియా నీ యభీష్టము. ఈవిషయమై బాగుగ నాలోచించితివా? ఫ్రాన్సును మీకుటుంబమును, నీ యుద్యోగాభివృద్ధిని వదలుకొనవలసి వచ్చునుసుమా! నీవు క్వార్టరుమాస్టరువుగదా?"

అని యనెను. అందున కాసైనికుడు

"ప్రభో! అది నాయభీష్టమే గాదు. అయ్యది నాహక్కు. నా గౌరవము. గనుక నాకొసగుడని

నే నడిగెదను. నా కభివృద్ధి యనవసరము. నా కుటుం
బమంటిరా, యిరువై రెండువత్సరములుగ ఏలినవారే
నా కుటుంబము''

అని యనెను.

''మంచిది. నిన్ను అట్లనే వచ్చులాగున నేర్పా
టుజేసెద''

అని యనగ, నెపోలియన్ చక్రవర్తికి వందనములర్పించి యాభటుడు దొలఁగియుండెను.

ఇక్కడిపరిస్థితు లివ్విధముగనుండగ, రాణియు, కుమారచక్రవర్తియు పారిసునకు 100 మయిళ్లదూరమున 'బ్లాయసు' (Blois) నందు దుఃఖసముద్రమున మునిగియుండిరి. భర్తగారిట్లు పదభ్రష్టులయినట్టు విని నమ్మజాలకుండినది. తనతండ్రిగారిట్టియన్యాయమున కొడిగట్టి యుండజాలడని దలచియుండెను ఆమె అసహాయురాలయ్యెను. గనుక రష్యన్ సేనల నంపి ఆమెను పారిసునకు 30 మయిళ్లలోనుండు రాంబలట్ (Rambouillet) నగరునకు రప్పించిరి. అక్కడ తండ్రిగారిని గలిసికొనెను. ఆమె నచ్చటినుండి ఖయిదిగ 'వియన్నా' కు దీసికొనిపోయిరి. ఆమెగతి ఏమయినది, యిపుడు నిర్ణయించుటకు సాధ్యముగాదు.

నెపోలియన్ విదేశావాసమునకు బయలుదేరుటకు ఏప్రిలు తే 20 ది నిర్ణయింపబడినది. ఈ మధ్యకాలములో నెపోలియన్ శాంతుఁడై చింతాసాగరమగ్నుఁడై దారాపుత్రాదులఁ గూర్చి పరితాపపడుచుండెను.

తే 19 ది ప్రయాణమునకు సర్వము సిద్ధమయినది. సర్వము త్యజించి పోవలసి వచ్చు యాగంట సమీపించుకొలది, నెపోలియన్ శాంతుడైయున్న ట్లగుపడుచుండినను, మనస్సులో కుంది కుములుచుండెను. పూర్వము తనసహచరులై యుద్ధకష్టముల ననుభవించిన స్నేహితులనందర నొకమాఱు జూడదలచెను గాని, వా రెక్కడయున్నారు? శత్రుశిబిరముల యాటపాటల వినోదించుచుండిరి. వారిలో కొందరైనను, యీసమయమున వచ్చెదరనుకొనెను గాని, ఒక్కరును రారైరి. వారిని గురించిగాని, వారి నడతనుగురించిగాని, యొక్కమాటఁగూడ యనినవాడు గాడు. ఆదినము 12 గంటలకు, కలెన్ కోర్టు వచ్చియుండెను ఆయనను జూచి ''రేపు 12 గంటలకు నేను బండినెక్కుదును గదా! అని యనెను. కొంతసేపు యూరకుండి, ఆయనముఖ మట్టె చూచి, చెయిబట్టుకొని, 'కలెన్ కోర్టు' నాగుండె బగిలిపోవుచున్నది. మనమిద్దర

మెన్నడు నెడబాయకూడదు." అని యనుటతోడనే, నేను మీతోడ వచ్చెదను. ఫ్రాంసు నా కసహ్యమయినది" అని కలెక్ కోర్టుగా రనిరి. నెపోలియన్ కొంతవడి యూరకుండి,

"అట్లుకాదు నీవు ఫ్రాంసును వదలగూడదు. నీవు యిక్కడనుండి నాకుపకరింతువు. నా కుటుంబము యొక్కయు నా సేవకులయొక్కయు క్షేమమఱయు వారింకెవ్వరు గలరు. పోలండుయొక్క నా ప్రియ సైన్యములహక్కులు గౌరవింపజేయువా రెవరు? బాగుగ నాలోచించుము. వారిహక్కుల గౌరవింప మేని, నాకును, నీకును, ఫ్రాంసుదేశమంతకును, యప కీర్తి రాగలదు నా రక్షకభటులకును, నా గృహపరి చారకులకును, కొంతద్రవ్య మివ్వవలసిన ట్లేర్పాటు జేసినాడను అయితే వారునాయందుజూపిన యప్రతి హతమగు భక్తివిశ్వాసబుణములు, భూములతో, ద్రవ్యములతోఁ,గీర్పంబడునవి గావు. అయితే ప్రస్తుత స్థితిలో నేనింతమాత్రమే వారి కివ్వగలిగితిని. వారు జేసిన సేవకు ప్రతివానిని జ్ఞాపకముంచుకొందునని జెప్పు ము. ఇవిసర్వను క్రమముగజరుగనట్లు గనిపెట్టి యుండుము."

మఱియొకనిమిషము నిదానించి

"కొద్దిరోజులకు ఎల్బాద్వీపమందు నా సామ్రా జ్యములో నుందునుగదా! త్వరగబోపుట శ్రేయము. నేను ఫ్రాంసున కేమేమియో జేయదలచితిని. కాలము మోసపుచ్చినది. ఫ్రెంచిజాతికి కష్టమనుభవింపగలసామ ర్థ్యత లేదు. ధైర్యవంతులును, బుద్ధిశాలురును యగు నీజాతి పట్టుదల యనునదెట్టిదో యెఱుగరు. అపజయ మనుటతోడనే, దిగులుపడి కూర్చుందురు. షోడశా బ్దములపర్యంతము జయవంతులుగ నాతోడుసీడల నుం

డిరి. ఒక్కసంవత్సర యపజయము వారిని, అంతయు మఱచిపో జేసినది గదా!

మఱికొంతసే పూరకుండి

'వారు నాకుc జూపియుండుమర్యాద నిందార్హమయినది. నా భార్యబిడ్డలనుండిగూడ నన్నెడబాపిరి. పదభ్రష్టుడయిన ప్రభువును, ఆయన దారాపుత్రాదులనుండిగూడ, పదభ్రష్ఠత జేయవలయునని, వారిదుర్మార్గ రాక్షసధర్మశాసనములో నేమయిన నున్నదా? భగవంతుడు గూర్చియుండువారిం దొలగించు హక్కు వీరి కెక్కడినుండి వచ్చినది!? చరిత్ర నాపగ దీర్చికోగలదు. సైనికుడుగానుండి నెపోలియన్ జయమొందియు, పరాజితుల దయాగౌరవములతో నాదరించియుండెననియు, ఆయన జయింపబడిన సమయమందు, యూరపురాజు లాయనన మర్యాదగజూచిరనియు, చరిత్రే వ్రాసిపెట్టగలదు.

మఱికొంతసే పూరకుండి

"ఇదియంతయు ముందుఏర్పాటు గదా? మీ కట్లు తోచదా! నన్ను తుపాకితో గాల్చివేయు ధైర్యములేక, కొద్దికొద్దిగ నన్ను హత్యగావింప నెంచిరి.నన్ను జంపవలెనన్న యెన్నిమార్గములు లేవు?

ఈ మాట లనుచుండగ నెపోలియన్ కండ్లనుండి కన్నీళ్లు ధారలుగ పడసాగినవి. కలెన్ కోర్టు దుఃఖశాంతి యగుమాటలం జెప్పుచుండెను. (ఈదుఃఖకరమగు ఆయన మనోతాపములు చదువరుల బాధించగల వనుభీతితో విశేషించి వ్రాయజాలనైతిని)

కడపట కలెన్ కోర్టు హస్తముం బట్టికొని,

"మిత్రమా! మనమిక విడిపోయి దూరస్థుల మగుదుము. రేపటిదివసమున నా సైనికులచే, సెలవు దీసికొనుసమయమందు, నేను ధైర్యమునుc బూనవలసి

యున్నది. వారెట్టి ధీమంతులు! నా యాపత్సంపదల
యందు, యెంత భక్తివిశ్వాసములం జూపిరి! రేపు
వారిని కడచూపులుగ దర్శించవలెను గదా! ఇది నామ
నస్సును బహుసంకట పెట్టుచున్నయది. అని దగ్గుత్తి
కతో జెప్పుచు, పెదవులు తడబడుచుండగ, మిత్రమా!
కలెక్కోర్టు, మనమిద్దర మొకప్పుడు మఱల గలియ
గలము.”

అని జెప్పి యేడ్చుచు గదిలోనికి వెళ్లిపోయెను.

కలెక్కోర్టు ఆదుఃఖముతో బండిలోకి వచ్చి పడియుండగ బండి గదలి పోవుచుండెను. పాంటెక్బ్లోవదలి మూడుమయిళ్లువచ్చువఱకు కలెక్కోర్టు స్మృతి లేక పడియుండెను. నెపోలియన్ ఆవల కొంతసేపటికి, సైనికులను, తనవెంట నింకను గాచియుండు విశ్వాసవంతులగు నుద్యోగులను, గదిలోనికి రప్పించి, వారితో నిట్లు జెప్పెను.

“ పెద్దమనుష్యులారా! నేను మిమ్ము వదలి
పోయి, మీదగ్గిర నేనుండ వీలులేక, మఱియొకప్రభు
త్వముక్రింద మీ రుండవలసి వచ్చుతరుణమందు,
మీరు నాయందెట్టి భక్తివిశ్వాసములతో సేవజేసి
యుంటిరో, అట్టి భక్తివిశ్వాసములనే, మీ నూతన
ప్రభువులయందును నిష్కాపట్యముగ నుంచవలయును.
అట్లు జేయుండని మిమ్ము బ్రార్థించుటే గాక, నే నుత్త
రువు జేసినాడనని యెంచుడు గనుక పారిసునకుం
బో నిచ్ఛగలవారందరును, బోవచ్చును. నేను సెల
విచ్చుచున్నాడను. నావద్ద నెవ్వరైన నుండదలచినచో,
అట్టివారుమాత్రము మీయభిమతమును, యా నూతన
ప్రభువులకుం దెలియపఱచుడు.”

అని చెప్పెను.

తే 20 ది ఉదయమయినది. ఆ పగటిపూట నెపోలియన్ యొంటరిగ గదిలో నుండెను. బయలుదేరు గంటయగునప్పటికి, నగరిముందు విశాలప్రదేశములో, రక్షక సైన్యములు బారులుదీరి తమ కడపటిసందర్శనమునకై వేచియుండిరి. చుట్టుప్రక్కల

నుండి యనేకులు జూడవచ్చిరి. శత్రురాజులచే నియమింపబడిన కమిషనర్లు, ఆయ రక్షణోద్యోగులు, మొదలగుపరిజనులు, వీరందరు ఆయనగదిముందు దుఃఖముతో నిలిచియుండిరి. భవన, ముఖ్యరక్షణోద్యోగి (Grand marshal of the palace) యు, సెంట్ హెలీనాలో జనిపోవువరకును వెంబడి గాచియుండిన ప్రాణమిత్రుండును యగు జనరల్ బర్ట్రాన్డుగారు, సిద్ధమయినదని చక్రవర్తితో మనవిజేసెను. నెపో లియన్ శాంతిగంభీరములతో బయట యడుగిడెంచెను. అందరును దుఃఖమగ్నులయిరి. నిశ్శబ్దముగ నుండినది. మెట్లు దిగివచ్చి, యుభయపార్శ్వముల బారులుదీరియుండు సైనికులం జూచి, కుడిఎడమవైపులకు తలవంచి నమస్కరించుచు వచ్చుచుండగ, సైనికు లాయనహస్తములం బట్టికొని, కన్నీటిధారలతో ముంచివేయుచుండిరి. ఇట్లు వచ్చి, సోపానాంతముననుండు బహిఃప్రదేశమున, కొంతవడి నిలిచి, చతుర్దిశల నుండు సైన్యములను జనసమూహమును, అట్టె చూచి, కండ్ల నీరుపెట్టెను అప్పుడు స్మశానవాటికయందలి నిశ్శబ్దముం బోలి అందరు నిర్విణ్ణులయి నిశ్శబ్దముగ నుండిరి.సైనికు లేమవసాగిరి. వారినాయకులు దుఃఖముతో తలలువంచి వందనముల నర్పించిరి వారివెంట జనియెడు యాస్వల్పసైనికుల యదృష్టమునుఁ గూర్చి శ్లాఘించిరి.

నెపోలియన్, మఱియొకమాఱు సైన్యముల నందరినిం జూచి, వారిని సమీపింపగనే, తప్పెటలు వాయించిరి. వెంటనే నెపోలియన్దృష్టి యావంక ప్రసరింపగనే, వాయించుటలు మానిరి. నిశ్శబ్దమయినది. అంతట సర్వజనులకు వినబడున ట్లీవిధమున జెప్పెను.

"నాయకులు, ఉద్యోగులు, సైనికులును యగు మీయందఱకును శుభమగుగాక. 25 వత్సరములుగ మీరు గౌరవప్రతిష్ఠాసహిత మగుమార్గముల నడచి యుండుట నేనెఱుగుదును మంచిదినములలోవలె, నీ కష్టదినములయందును, మీరు భక్తివిశ్వాసముల కుదాహరణలుగ నుండగలిగితిరి. ఇట్టి మీరుండగ, మన ప్రయత్నములు సఫలముగాకుండెడివి గావు. అనేక సంవత్సరములు, యంతఃకలహముల గలిగించి యుండ గలుగుదుము. అయితే మనదేశము దుఃఖపాటునకు బాల్పడి, సుఖహీనముగ నుండును. గనుక దేశక్షేమా

ర్థమయి నాక్షేమమును త్యజించినాడను. మిమ్మున విడిచి వెళ్లుచున్నాడను. మీరు, ఫ్రాంసు అంగీకరించియుండు యీ నూతన ప్రభుత్వమును విశ్వాసముతో సేవింతురా? ఫ్రాంసు దేశక్షేమమే నా యభీష్టము దానికే సదా భగవంతుని ప్రార్థించుచున్నాడను. నా దురదృష్టమునకై మీరు చింతింపకుడు. మీరు క్షేమముగనున్నారని వినునంతకాలము నాకును క్షేమమే. నేనింకను జీవింపఁదలచుట, మీ గౌరవాభివృద్ధి గలుగగలదనియే. మనము గలసి జేసియుండు ఘనకార్యములఁగురించి యొకచరిత్ర వ్రాయఁగలుగుదునని నమ్మెదను. నాబిడ్డలారా! మీకు శుభమగుఁ గాక! మిమ్మునందరిని, గౌఁగలించికొనవలయునని యున్నది. కడకు మీనాయకునిని, మీజండాను, మీ యందరిమాఱుగ గౌఁగలించికొనియెద"

అని గౌఁగలించికొనియెను.

అందరును దుఃఖమగ్నులయిరి. కొందరు యెక్కియెక్కి యేడ్చుచుండిరి. "నాస్నేహితులగు మీకందరికిని శుభమగుగాక! అని చెప్పి యేడ్చుచు బండి నెక్కెను. అందరును ఏడ్చిరి. బండిలోనం గూర్చొని, దుఃఖపడుచు, ముఖమును రెండుహస్తములతో మూసికొని దుఃఖించుచుండగ యా ఫ్రాంసుదేశ పుత్రరత్నమును ద్వీపాంతరముల దించుటకు నెక్కించికొనియుండిన యాబండి, పాఱిపోవుచుండెను.

అరువదిమూడవ అధ్యాయము.

(63)

నెపోలియన్ ధైర్యము జోసఫయిన్ మరణించుట. ద్వీపాభివృద్ధి యేర్పాట్లు పారిసునుండి గూఢచారులువచ్చి పారిసు రమ్మని ప్రార్థించుటలు. ఎల్బా విడుచునట్లు నిశ్చయించికొనుట

నెపోలియన్ పారిసునకు 700 మయిళ్ళదూరముననుండు 'ప్రీజిస్' అను రేవు స్థలమున పడవ నెక్కవలసియుండినందున, యా రేవుజేరుటకు 8 రోజులు ప్రయాణము జేయవలసియుండినది ప్రయాణమందలి ప్రథమ మజిలీలలో, జనులు గుంపులుగూడి చక్రవర్తికి జయమని కేకలు వేయుచుండిరి. ఎక్కడ నంచెగుఱ్ఱముల మార్చెదరో, నాచోట్లలో నంతయు సీవిధమున జయధ్వనులం జేయుచుండిరి. కడపటి మజిలీలలోమాత్రము నెపోలియన్ పేరు విశేష మగుపడక, పూర్వరాజుల పలుకుబడి మఱువకుండుటచే, రాజుగారికి జయమనుచుండిరి.

నెపోలియన్ యిప్పుడు ధైర్యమునుబూని సంతోషముగ నుండసాగెను. తన రక్షకభటులముందు, తాను గుఱ్ఱమెక్కి జనులతో సంభాషింపుచు, నవ్వుచు, బోవుచుండెను. తే 27 దిన ప్రిజిస్, రేవుజేరి, తే 28 దిన ఇరువదియొకటి ఫిరంగిగుండ్లు గాల్పబడుచుండగ, "అండాన్ టెడ్" అను ఇంగ్లీషుపడవ నెక్కెను. ఫ్రెంచిరాజుగారి పడవయు సిద్ధముగ నుండినదిగాని దాని నెక్కడయ్యెను. వారితోగూడ, ఇంగ్లీషు, ఆస్ట్రియాకమిషనర్లు వెంబడించిరి

ఇట్టి కష్టసమయములందుఁగూడ, నెపోలియన్ జోసఫయిన్‌ను మఱువక, పలుమారు యుత్తరముల వ్రాయుచుండెను. ప్రీజిసునకు బయలుదేరుటకు నాలుగు రోజులుముందు యీ క్రిందియుత్తరమును వ్రాసియుండెను.

"ప్రియా, జోసఫయిన్, ఈనెల తే 8 దిన
నీకు వ్రాసియుంటిని. బహుశాః యది నీ కందియుండ

దు ఇంకను విరోధములుగ నుండుటచే, యాజాబును శత్రువులు బట్టికొనియుందురు. ప్రస్తుతమందు వర్త మానరాకపోక లేర్పడవలసియున్నది. నేను తీర్మానించి కొన్నాడను. ఈరుకాక నీకు జేరగలదు. నీకు జెప్పి యుండునదే తెలుగవ్రాయజాలను. అప్పుడు నా స్థితిని గూర్చి దుఃఖించితిని. ఇప్పుడు నాతలనుండి గొప్ప బరువు వదలిపోయినది. నాపదచ్యుతి గొప్ప దుర దృష్టమేగాని, అదియును, కొందరు జెప్పు ప్రకా రము, లాభకరమే గావచ్చును. నావిశ్రామకాలమందు, కత్తికిబదులు నా పేనా నుపయోగింతును నా ప్ర భుత్వచరిత్ర యద్భుతముగ నుండగలదు. ప్రపంచము నన్ను కొద్దిగ పైపైనమాత్రమే జూడఁగలిగినది. నా పూర్ణత్వమునుఁ జూపదలచితిని. నే నెన్నిసంగతులు బహిరంగపరచవలసియున్నది ! పొరబాటున గొప్ప వా రనుకొనబడువా రెందరోగలరు. అనేకమంది నిరాధారులకు నే నభయమిచ్చితిని. అందరు నన్ను ద్రో హముఁ జేసిరి. వీరిలో, నీకు మారుఁడనఁదగు యూజినిని మాత్రము జేర్పఁగాలను. నీకు శుభమగుఁ గాక ! జోసఫయిన్ నే నుండినట్లే నీవును ధైర్యముతో నుం డుము. నిన్ను మఱచిపోనట్టియు, పోజాలనట్టియు, వానిని నీవు మఱచిపోకుము."

' నెపోలియన్. '

తాజాకులం నీవద్దనుండి నేను యెల్బాలో వినగోఱుచున్నాడను. నేను మిక్కిలి ఖులాసాగా లేను.

ఈజాబుఁ జదివికొని జోసఫయిన్ యేడ్చి, యేడ్చి, యెవ్విధముగనయిన వారిం గలియవలయునని చింతించుచుండెను గాని, ఆయన రాణిగారగు 'మేరియ లూయిసా' (Maria Louisa's) చిత్తవృత్తి యెట్లుండునో నని సంకోచించి, నెపోలియన్ కొక యుత్తరమును వ్రాసి యందులో వారు రమ్మనినతక్షణమే బయలుదేరివచ్చెదనని వ్రాసి కొనెను.

ఈ జాబు వ్రాసిన కొద్దిరోజులకే, యీ దుఃఖముతోనే మంచమెక్కి అవసాన కాలమందు యూజని, హార్టెన్సీలను బిలిచి, 'నేను ఫ్రాన్సు దేశక్షేమమునే యభిలషించియుంటిని. "నెపోలియన్ ప్రథమరాణి యగునేను ఒకరిని కండ్లనీరుబెట్టులాగు జేసియుండలేదని జెప్పగలను" అని చెప్పి, నెపోలియన్ పటమునుదీసికొని, మూచి, దాచి తనరొమ్మున యదుముకొని, 'భగవంతుడా' వారిని నాబిడ్డలను రక్షింపుమని ప్రార్థించుచు, నెపోలియన్ యెల్బాజేరి నాలుగువారములుగూడ గాకముందే, మే నెల తే 29 దిన స్వర్గస్థురాలయినది. ఆమెకళేబరము నాలుగురోజులు లానగరునందుండెను. రాజులు పెద్దమనుష్యులు రాష్ట్రోద్యోగులు మొదలగు 20 వేలజనులు ఆమె కళేబర దర్శనార్థమై వచ్చియుండిరి. ఈ మెల్ మెయిసన్ నగరునకు రెండుమయిళ్ల దూరమునందుండు రూయల్ (Ruel) గ్రామమందలి పురాతనగుడియందు ఆమె సమాధిగా బడియున్నది.

ఎల్బాద్వీపము, ఫ్రాన్సుతీరమునుండి రెండువందల మయిళ్లదూరమున నున్నది. (కార్సికాకుతూర్పున ఇటలీకి పడమర) గాలి చల్లగవీచుచుండగ పడవలోనివారితో సంతోషముగ మాటలాడుచు అయిదురోజులు ప్రయాణముం జేసి, మే నెల తే 3 ది సాయంత్రమున నాద్వీపముం జేరిరి. పడవ, దరిజేరిన యనంతరమందు, పడవనావికులకు, 200 నెపోలియన్ నాణెములు బసదనముగ నిచ్చియుండెను. ఆ యోడయజమాని, నావికులందరిమాఱుగ, టోపినిం జేతపుచ్చుకొని' నెపోలియన్ చిరాయువుగనుండి మఱియొక మంచియదృష్టము లభించుంగాక యని యాశీర్వదించెను.

మఱునాడుదయమున, ఫిరంగులు గాల్చుచుండగ, పడవదిగి, తన స్వల్పరాజ్యముం జేరెను. ఆదినము సూర్యుడు ప్రచండముగ బ్రకాశించుచుండెను. సామానులన్నియుం దిగువరకు రెండుగంటలు తీరమందుండి, గుఱ్ఱమెక్కి, 'యుషర్' (Usher) నాయకుడు వెంబడించగ, యాద్వీపముం జూడబోయెను. అక్కడి జనసంఖ్య పదమూడు వేలుమాత్రమే, జనులు వీరినింజూచి సంతోషించిరి. కాపులు మోకాళ్లమీదబడి వందనము లర్పించిరి. 2-3 రోజులలో సర్వస్థలములం జూచివచ్చెను. ఆ చిన్నరాజ్యములో నప్పుడే సర్వయభివృద్ధులు జేయింపసాగెను. రస్తాలు, వంతెనలు, ఔషధశాలలు, నీటి వేర్పాటు జేయించి, ఉప్పుజేయు నేర్పాట్లంగూడ గావించెను. ఈద్వీపమునకు కొద్దిదూరములో దొంగల కునికిపట్టుగ నిర్జనమ్మగు ద్వీప మొకటియుండినది. తక్షణమే తనరక్షకభటులు ముప్పదిమందికి అక్కడ నివాస మేర్పాటుజేయించెను.

జూన్ మాసారంభమున నెపోలియన్ తల్లియు, తోడబుట్టువు నగు, పాలయన్ యును జూడవచ్చిరి ఆసమయమందే నెపోలియన్ తో గూడనుండిన ఆస్ట్రియాకమిషనరు సెలవుదీసికొని 'వియన్నా'కు వెళ్లియుండెను. అక్కడనుండిన ఇంగ్లీషు కమిషనరుకుమాత్రము, తనస్థితి తనకే చిన్నతనముగ దోచుచుండెను గాని, ఈయన అక్కడనుండి వర్తమానములు తెలియజేయుచుండవలసినదిగ ఇంగ్లండువా రాజ్ఞాపించియుండిరి.

నెపోలియన్ యీ ద్వీపమందుండుటచే, నిదియొక యాత్రాస్థానముగ మారి, అనేకయాత్రికులు వీరినిదర్శింప వచ్చుచుండిరి. ఫ్రెంచి, ఇటలీ, పోలండు దేశములందలి యుద్యోగులు దర్శనార్థమై వచ్చుచుండిరి. ఆద్వీపజనులు వీరిని తండ్రిభావనతో జూచుచుండిరి. తననగరువెంబడి కొంతదూరములో నొకనాటుపురశాల నిర్మించి, యక్కడికి బండిమీగ తానును తల్లియు బోవుచుండిరి. అప్పటికి తల్లిగారికి 70 సం॥ వయస్సు. నెపోలియన్ స్వల్పముగ నిద్రించుచుండెను వేకువజామున నే లేచి చదువుటలో వ్రాయుటలో జేయుచుండెను 10-11 గంటల మధ్యకాలములో ప్రాతఃకాల భోజనము గావించి, కొద్దివిశ్రాంతిదీసికొనుచుండెను. ఆ వేసవికాలమంతయు త్వరలో సుఖముగ గడచిపోయినది.

నిరంకుశులగు శత్రురాజులు, యింకను 'వియన్నా' లో నుండి, కొల్లగొట్టిన వస్తువుల విభజించికొనుటలో తగవు లాడికొనుచుండిరి బోర్బన్ రాజులు, తమ పూర్వాచారమగు రాచరిక క్రూరమార్గముల నవలంబించుటచే, ఫ్రాన్సుదేశమందు జను లసూయాగ్రస్తులయి యుండిరి. అప్పటి ఫ్రాన్సుప్రభువగు 18 వ లూయికి (Louis XVIII) కొంత పశ్చాత్తాపహృదయముతో జనుల బాలించుమని రష్యాచక్రవర్తి సలహా నిచ్చియుండెను గాని, ఆ హితోపదేశము తలకెక్కక, తాను సర్వస్వతంత్రుడనియు, ఒకరిమూలమున నీరాజ్యము తనకు లభించినది గాదనియు, తన జ్యేష్ఠభ్రాతయు వానికుమారుడును గతించుటచే, వంశానుగతమగు సంప్రదాయము ననుసరించి తనకు లభించినదనియు, గర్వపోతుదనమున నుండసాగెను.

18 వ లూయి, 60 సం॥ వయస్సుగలిగి కీళ్లనొప్పులబాధతో నడువలేకుండెను. అట్లున్నను, వీరికి దుస్తుల ధరింపజేసి, వీరిని శత్రురాజులు పారిసువీధుల నూరేగించి, టులరిస్ భవనప్రవేశముం గావించునప్పుడు, జను లీయననుజూచి నవ్వి, కడ కసహ్యింప జొచ్చిరి కొంతకాలమున కీతనిని శుద్ధఅప్రయోజకుని క్రిందగట్టి, నెపోలియన్ రత్నమును

బోగొట్టికొని నందులకు జింతింపసాగిరి ఆఖరున, 18 లూయిని 'పంది' యనియు, బోర్బన్ రాజులా 'పందిపిల్లలనియు యాజనులు బిలువసాగిరి.

ఇంపీరియల్ గార్డు యనురక్షకసైన్యముల నిలిపివేసిరి. జనులవల్ల తనకు రాజ్యము లభించియుండలేదనియు. దైవికముగ లభించినదనియు. యీరాజు జెప్పికొనసాగెను. శత్రురాజులకు అపార ధనదేశముల నిచ్చినందునకు, జనులు గోపించిరి. ఈమూలముగ నూట యాభయిలక్షల మున్నూరువేల జనసంఖ్య గలదేశమును, ఫ్రాంసునుండి విడదీసి శత్రురాజు లపహరించిరి 12 వేల ఫిరంగులను, మందుగుండును, శత్రువులు దీసికొనిరి. కోటల నెత్తివేసిరి. సైన్యములు 30 వేలకు దగ్గించిరి ఈవిధముగ, ఫ్రాంసు రెక్కలు విఱచి అనాధగ జేసి, యీ బోర్బన్ రాజుల కొప్పగించియుండిరి ఈపరిస్థితులం జూచి, జనులు పలుచోట్ల దమయసూయత వెలిబుచ్చుచున్నందున ముద్రణాయంత్రము జనులయసూయత బ్రచురింపకూడదని, యాజ్ఞాపించికోవలసి వచ్చెను. బర్నదొట్టిని తమవంక కీడ్చికొనదలచి 'నార్వే' (Norway) నాతని కిచ్చెదమని జెప్పిరి గాని, నార్వేజను లందులకు సమ్మతింపరైరి ఇంగ్లండు, సైన్యములనంపి, వారిని చంపి, నార్వేను లోబఱచికొని, స్వీడన్ కు జేర్చిరి. సాక్సనిరాష్ట్రమును ప్రష్యాలో జేర్చికొనిరి. వార్సారాష్ట్రమును కాళ్లుజేతులంగట్టి రష్యా కొప్పజెప్పిరి. స్వతంత్ర మనుభవించిన మిలన్ రాష్ట్రమును ఆస్ట్రియాకు వశపఱచిరి

ఈ రాష్ట్రములన్నియు ఏకమానవుని బుద్ధికుశలతచే స్థాపింపబడి, ఆపురుషుడు బడిపోవుటతోడనే, అన్నియుం బడిపోవున ట్లేర్పడినది. సాక్సని ప్రభువగు అగస్టస్ ఫ్రెడరిక్ (Agustus Frederick) జనపాలనాప్రభుత్వాభిలాషియయిన నేరమునకై, ఆయనను, ఫ్రెడరిక్స్ ఫీల్డు (Frederick's field) నందు రాజఖయిదిగ నుంచి, ఆయన రాష్ట్రములోమూడింట నొకభాగముందీసి ప్రష్యాకిచ్చి, మిగతరాష్ట్ర మాతని కిచ్చియుండిరి.

ఈమూలమున యూరపుదేశమందంతట జనులలో నసంతుష్టి ప్రబలమయినది. జనులపలుకుబడి పూర్ణనాశనమయి, నిరంకుశత్వమే ప్రబలించి యుండినది

ఈ వర్తమానములన్నియు నెపోలియన్ వార్తాపత్రికలలో జదువుచుండెను. ఇంతలో తిఱుగ వేసవికాల మారంభమయినది నెపోలియన్ వద్ద ద్రవ్యము లేకుండెను. తెచ్చియుండు ద్రవ్యము ఖర్చుపడిపోయనది పాంటెన్ బ్లో సంధిననుసరించి యివ్వవలసియుండు పయికమును ఫ్రాంసురాజు లివ్వరైరి గనుక దానుజేయదలచిన ద్వీపాభివృద్ధులను నిలిపి, ఖర్చు మట్టసపరచెను. ఇంతలో చలికాల మారంభమయినది. చక్రవర్తి తన పుస్తకములతోడను, ఆద్వీపమందు తనను జూడవచ్చినవారితోడను ప్రసం

గించుటయందును కాలము గడపుచుండెను వీరిలో 'లార్డు యబ్రింగ్‌టన్' (Lord Ebrington) తోడ విశేషకాలము సంభాషింపుచు కాలము గడుపుచుండెను.

ఇప్పుడు ఫ్రాంసుజనుల కనుదృష్టి 'యెల్బా' మీద పలుమాఱు ప్రసరింపసాగినది. ఈబోర్బన్ సింహాసన మసహ్యించుచుండిరి. 18-వ లూయియును వారిస్నేహితులును భయపడసాగిరి. నెపోలియన్‌ను భూమిమీద లేకుండ జేసినంగాని, తమకు క్షేమము లేదనుకొనిరి గనుక ఆయనను హత్యగావించుట కెన్నియోకుట్రలఁ బన్నుచుండిరి. ఇవి సర్వము నెపోలియన్‌కు దెలియవచ్చుచుండినవి

ఇంగ్లీషుమంత్రివర్గము, నెపోలియన్‌ను యుంచియుండుద్వీపము, యూరపునకు చాలినంతదూరముగ నుండలేదని, యత్నింపసారంభించిరి. సెంట్ హెలీనా ద్వీపమునుఁ దమకిచ్చుడని, ఇంగ్లండుమంత్రివర్గము ఈస్టిండియా కంపెనివారిని గోరుచుండిరి. ఈద్వీపమును లార్డువెల్లింగ్‌టన్, ఇండియానుండి వచ్చుమార్గమున జూచియుండి ఈప్రాంతుద్వీపము బాగుండునని జెప్పియుండెనట గనుక నెపోలియన్‌ను యల్బానుండి సెంట్ హెలీనాకుఁ గొనిపోవుదు రనువార్తలుండెను.

ఇంగ్లండులోని 'లేడిహాలెండు' (Lady holland) దొరసాని, కొన్ని వార్తాపత్రికలను రెండుకట్టలగట్టి, ఆయనకు బంపించియుండెను ఆపత్రికలలో నొకదానిలో నీవార్తనున్నట్టు వ్రాయబడియుండినది.

చూచితిరా ! మధ్యధరాసముద్రములోని యొక ద్వీపాంతరమందు, ఆయుధహీనుడై, ద్రవ్యము(లేక) తనగదిలో గూర్చొని, పుస్తకములఁ జదివికొనుచు, ద్వీపకాపులతో కాలముగడపుకొనుచుండు నెపోలియన్ నామమహత్మ్యముచే, యూరపుఖండమందలి సర్వజనులాయనను ప్రేమించి రక్షింపగలుగుననియు, యొకసమయమున నాజనులు తమమీదికే దిఱుగబడి తమ్మున పదభ్రష్టులుగ జేయగలరని, యారాజులు భయపడసాగిరట ! ఇది ఏమియాశ్చర్యము. ఆహా ! జనులకు నెపోలియన్ యెడల నెట్టిభక్తివిశ్వాసము లుండునది. యీసంగతి జెప్పకయే జెప్పుచున్నది.

ఇప్పుడు పదిబ్రపరిమాసాంతరము గావచ్చినది. ఎల్బాలోనుండి యిప్పటికి పదిమాసము లయినది. కేవల మసాయస్థితిగఁ బరిణమించి, ఏనిమిషమందైనను హంతకుని ఖడ్గమున కాహుతియగుటకుగాని, లేదా కొందఱు దుర్మార్గులాయననెత్తికొని యేకారాగృహమునకైనఁ గిసికొనిపోవుటకుఁ గాని, సాధ్యమయి యుండినది. ఇట్టిసంగతుల నెన్నియో యాలోచించి, కట్టకడకు, తాను తిఱుగ ఫ్రాంసునకు బోవలసిన ట్లే నిశ్చయించికొని అట్లుంపోయి, జనులను జూచునట్లును, వారు తనను సింహాసన మెక్కించుటో, లేక,

జంపివేయుటో, అనుయంశము జనుల తీర్మానమునకే విడుచునట్లును, దీర్మానించి కొనెను.

నెపోలియన్ వద్దకు వచ్చినపుడు పాలయన్ ఫ్రాంసుదేశమునుండి వచ్చియుం డెను. ఆమె వచ్చి, పూర్వము నెపోలియన్ క్రిందనుండిననాయకు లగుపడిరనియు, ప్రస్తుతరాజపక్షమున జేరినందులకు దుఃఖించిరనియు, తిఱుగ నెపోలియన్‌ను ఫ్రాంసునకు రమ్మని, ప్రార్థించిరనియుం జనులందఱు నేకగ్రీవముగ వీరిని తిఱుగ సింహాసన మెక్కించ సిద్ధపడియున్నారనియుం జెప్పినది

ఇదియునుం గాక, పూర్వము నెపోలియన్ సభామంత్రులలో నొకడగుచిన్న వాడు మాఱువేషము వేసికొనివచ్చి నెపోలియన్‌ను రహస్యముగ దర్శించెను. ఉభయుల కీక్రిందిసంభాషణ జఱిగినది వానిపేరు "బేరన్ చాబోలన్" (Baron Chubolan)

నె:—నీవు ఫ్రాంసునుండిపుడే వచ్చినట్లు వినినాడను. ఫ్రాంసువర్తమానములు ఏమి; నా స్నేహితులవద్దనుంచి యుత్తరములేమయిన గొని తెచ్చితివా ?

చా:—లేదు ప్రభో !

నె.—అందరివలె వారును నన్ను మఱచిరిగాబోలు !

చా:—ప్రభో ! ఫ్రాంసు మిమ్మేలాగు మఱువనగును. నిజమయిన ఫ్రెంచిదేశస్థులెల్లరు తమయందు భక్తివిశ్వాసములతో నుండియున్నవారు.

నె:—నీవు పొరబాటు బడియున్నవాడవు. ఇప్పుడు వారి నూతనప్రభువు, వారి విధి కృత్యములు వారిసుఖమును, నన్ను మఱచిపో జేసియుండును. పారిసులో నామీద నెన్నియోకథలు గల్పించియున్నవారు. నన్ను మాల్టాకుగాని, సెంట్ హెలీనాకుగాని,బంపదలచిరట. మంచిది వారిని బాగుగ నాలోచించుకోనిమ్ము. నావద్ద ఆఱునెలలకువలయు వస్తుసంభారములును, మందు, గుండు, నన్నురక్షించగల ధైర్యవంతులు నాకు గలరు. ఈ దుష్టప్రయత్నముం జేసినందునకు విశేషప్రతిఫల మనుభవించుదురు. అయితే, యొకరిని బాధపెట్టవలెనను తలంపుగాని కోంకెగాని లేక, యొంటరివాడనగు నామీద దారివెడలిరను యశకీర్తి కీయఖిలయూరపుఖండము బొల్పడునని నే నమ్మజాలను. మనవెనుకవచ్చు వారు మనల ననుకొందు రనుభీతి రష్యాచక్రవర్తికి గలదు, గనుక యింతటి యన్యాయమున కాయన యొడిగట్టడు. ఒకసంధి ననుసరించి నాకీ యెల్బా రాజ్య మిచ్చియుండిరి. నేనిక్కడ నాయింటిలో నుంటెని. నే నొకరిమీది

బోనపుడు నాయింటిలోనుండు నన్ను నిర్బంధించుట కెవరికి హక్కుగలదు? బోర్బన్ రాజులసంగతి యేలాగున్నది.

చా:—మహాప్రభో, ఫ్రెంచిజాతి వారియందసూయాగ్రస్తులయి యున్నవారు. అతృప్తి దినదినాభివృద్ధి గాంచుచున్నది.

నె:—అయితె + + + నాకెందులకు వ్రాయడయ్యెను?

చా:—ఆజాబులు నావద్దనుండిన యెవరైనఁ బట్టుకొందు రనుభీతితో వ్రాయడయ్యెను. అయితే మీకును + + + కునుమాత్రమ దెలిసియుండు కొన్నిసంగతు లానవాలుగ నాకు జెప్పి, దీనివలననే నాంతర్యుడనని మీ నమ్మకమునకై జెప్పి యున్నవాడు.

ఇట్లు కొంతసంభాషణ జఱిగి,తఱువాత తాను బంపబడిన కారణమును + + గారు జెప్పిపంపినసందేశమును అక్షరప్రతియక్షరమును విని, తత్కాలసందర్భముల ఎట్టి తన మనోభీష్టములు, యుద్దేశములు తనకారోపించియుండు దోషములనుగురించి మనసువిప్పి చెప్పదొడగెను.

"నేను సింహాసనముద్యజించు యాకాలమందు యీ బోర్బన్ రాజులు దుర్మార్గదుస్సలహాలకు లోనయి 1789 వత్సరమున తమ నాశనహేతువులగు తప్పితములే, తిఱుగ జేసి, నాశనమగుదురని యనుకొంటిని. అయితేమిమ్మునందరిని జక్కగబెట్టికొని, రాజ్యము జేసియుండెనేని; పూర్వతప్పితముల మీరు మఱచియుందురు.వారు వచ్చినదాదిగ నాశనమే గలిగెను. యేప్రెలు తే 23 దినాటిసంధికంటె అన్యాయపుసంధి వేఱొకటి లేదు గదా? ఒకపేనాను దీసికొని, కల్లోలములకీవల ఫ్రాంసుదేశ మార్జించియుండు దేశములనన్నిటిని లాగికొనిరిగదా? బెల్జియమును లాగిరిగదా? రేవుపట్టణములు, కోటలు, ఆయుధాగారములు, నావికాదళము, ఆయుధములు, మందుగుండు, నే నేకరించినదంతయు లాగికొనిరిగదా? ఆ దుర్మార్గుడగు టెలిరాండు యెంత కొడిగట్టెను? వారివలె 'నేనును ఫ్రాంసు నాశనముజేసియుంటినేని, యీనాడీరాజులు సింహాసన మెట్లెక్క-

యుందురు? నాకీర్తియు, ఫ్రాంసుగౌరవమును, నాశన మగుకాల మొచ్చియున్నప్పుడీపాడుసింహాసన మెందు కని త్యజించితిని. నేను సంధి కనుకూలింపలేదని లోక మంతట జాటనారంభించిరిగదా! నేను నెత్తురుపీనుగ పెంటల సదా గోరునట్టి పాపాత్ముడగు పిచ్చివాడనని సాటించిరిగదా! నీచేతుల నొకకుక్క జిక్కి, దాని నుఱిదీయుచుండగ, నెవ్వరేని యాక్షేపించినచో, అది పిచ్చికుక్కయని జెప్పినట్లున్నది. అయితే యూర పుఖండమునకు నిజము దెలియకున్నదా? ఘోరలుగప్పి యుండు యా యింగ్లీషు, రష్యా, ఆస్ట్రియావారి కీ దృఢహస్తముతో నాపోరలు దీయించుదును. అప్పుడు యూరపుఖండము, యెవరు మోసగాండ్లయినదియు, నెవరు నెత్తురుపీనుగల దాహము గొనియుండినదియు, న్యాయముగ బరిశీలింపగలదు. నేనప్పుడే నేనలతో 'లోయర్' (Loire) వెనుకభాగమున తిఱిగి, సంతృప్తిగ యుద్ధమాడి యుండెడివాడను. అయితే, పీనుగ పెంటలం జూచి జూచి విసిగియుంటిని. నా పేరును, ధైర్యవంతులును విశ్వాసపాత్రులు నగు నా నాయకుల పేర్లును, శత్రురాజుల వణకించినది. నాకు ఇటలిరాజ్య మిచ్చెదననిరి. ఫ్రాంసురాజ్యము జేసినయనంతరము, మఱియొకరాజ్యముఁ జేయుట నా కిష్టములేకుండెను. ఈయల్బా నాకు సుఖముగ నున్నది. ఇక్కడనుండి, ఫ్రాంసును, యూరాజులను, గనిపెట్టియుండ వీలుగ లదు. నే జేసినదంతయు ఫ్రాంసు కొఱకే జేసితిని. ప్రపంచమందు ఫ్రాంసునుఁ బోలురాజ్యము మఱియొకటి లేదనుకొనునట్లు జేయదలచితిని. నాసుఖమే నే జూచికొనియుండువాడనైతినేని, ఏనగర మందో సుఖముగ నుండియుందును."

జెప్పి కొంతవడి యూరకుండి "వలసఁబోయి తిఱిగి వచ్చియుండినవారు

నే నిక్కడ నున్నవాడనని తెలిసి, నామీద ద్రోహులై, నాప్రాణములఁ దీయదలఁచిరి. నన్ను జంపుటకై యొకహంతకుని, కార్సికాద్వీపమునకుఁ బంపియున్నారట. ఒకవేళ వానిచేతిలోనే దప్పించికొనినను దప్పించుకోగలను గాని, నాచేతిలో వాడు దప్పించికొనజాలడు. ఇంకొకనికి బుద్ధిగలుగులాగున, నాభటులనంపి వానిని గాల్పింతునని వారిం దెలిసికొమ్మనుము."

ఇట్లు మఱికొంతసేపు సంభాషణ జరిగి, కడపట చాబోల్ తానుదెచ్చియుండు రహస్యసందేశము నీక్రిందివిధమున విన్నవింప తా నాజ్ఞాపింపబడినట్టు జెప్పెను.

> "ప్రభుత్వమందు జను లసూయపడియున్నవారు. సైన్యము లసూయపడి యున్నవి. ఇట్టి యసూయాగ్రస్త మగుస్థితిలో ప్రభుత్వ మిక నెంతమాత్రము నిలువజాలనిస్థితి యేర్పడియున్నది. నెపోలియన్ లేకపోయెనే యనుదుఃఖముతప్ప వేఱుమాట గానరాదు ఆయనమీద యాస నిలుపుకొనియున్నారు. ఆయన యాలోచించి ఏమి జేయగలందులకును ఆయనే తీర్మానించికోగలఁడు."

అని పిలినవారికి విన్నవింపవలసినదిగఁ జెప్పిరి, యని తనసందేశముం జెప్పిముగించెను.

ఈమాటల విని, నెపోలియన్ ఆలోచనాపూరితుడై, మాటాడక, యిటునటు దిరుగుచు, కొంతసేపటికి "నేదాని నాలోచించెద. రేపు 11 గంటల కిక్కడికి రమ్ము" అనిమాత్రము జెప్పి పంపియుండెను.

నిర్ణయగంట కాయనవచ్చియుండగ, ఆయననుఁజూచి తాను దీర్మానించికొన్నట్లును, ప్రయాణమై తగురక్షకులతో వచ్చునట్లును, ఏప్రియలు లే 1 దినగాని, అంతకుముందుగనేగాని ప్రయాణమై వచ్చెదనని + + + గారికి జెప్పుమనెను.

అరువదినాలుగవ అధ్యాయము.

(64)

ఎల్బానుండి వచ్చుట. త్రోవలో శత్రువులదప్పించికొని పారిసు జేరుట. శత్రుసైన్యముల అడ్డగింపు. నిరాయుధుడై ఎదురేగుట. బోర్బనులు భయభ్రాంతు లగుట. నెపోలియన్ ఔదార్యము.

ఫిబ్రవరి తే 26 ది ఉదయమున, అక్కడనుండు సేనానాయకులకును, యాద్వీపముం జూడవచ్చిన విదేశీయులకును, యాద్వీపకాపులుగనుండు గొప్పవారికిని, 'పాలయన్ రాచకన్య' యొకవిందు జేసినది. వినోదార్థ మాద్వీపమునకువచ్చియుండు యింగ్లీషువారితో చాలసేపు నెపోలియన్ సంభాషింపుచుండెను. తనయూహలన్నియు మనసులో నుంచుకొనెనే గాని, యెవ్వరికిని జెప్పకుండెను. ఆసాయంత్రము ప్రొద్దుబోయినతరువాత, జనరల్ బెర్ట్రాండు, జనరల్ డ్రూయట్ (General Bertrand, General Druet) గార్లను వెంటదీసికొని, వెళ్లి రహస్యముగ నిట్లు జెప్పెను.

"రేపు యీద్వీపమును విడచివేయుచున్నారము. లంగరులో నుండుపడవలను బట్టుపఱచికొని, రక్షకభటులను వాటిలో బ్రయాణముం గానిండు. మనము సముద్రములోనికిం బోవువఱకును, యీ తీరములనుంచి, యొకపడవనుఁగూడ బోనివ్వగూడదు. నాయుద్దేశముల నెవ్వరికిం దెలియనివ్వకుడు."

అని చెప్పెను. ఆనాయకు లిద్దరును, యారాత్రియంతయు నీయుత్తరువులనములుజరిగింపుచుండిరి. మఱునాడు సూర్యోదయ మగుసరికి, ఉద్యోగులు, సైనికులు అందరుంగలిసి వెయ్యిమందిజనులు "ఇంకంట్టాంట్ (Incom tant) అనునొక యోడమీదను, మూడు వర్తకయోడలలోను బ్రయాణ మయిరి. ఆసైన్యములు యుద్ధకట్టుబొట్లు యనుభవజ్ఞు లగుటచే, యాజ్ఞ శిరసావహించి, బయలుదేరిరే గాని, ఎక్కడికిందునిమిత్తముఁ బోవునది, యొక్కరికిం దెలియదయ్యెను.

ఆమధ్యాహ్నము, యొకపడవ తీరమునకు వచ్చి, ఫిరంగిగుండ్లు గాల్చి, నెపోలియన్‌గారి నెక్కించికొనెను. అంతట పడవలు లంగరులెత్తి, సఖురు సాగించినవి. గాలి రమ్యముగ వీచుచుండగ, సైనికులు పాటలు బాడుచుండగ, పడవలు బోవుచుండినవి.

నెపోలియన్, ముఖము సంతోషపూరితమై ధైర్యముగ నుండెను. నెపోలియన్ సాహస మతిచిత్రము. అద్వితీయము తనవద్దనుండు యీ స్వల్పసైన్యముతో, యూరఫుదేశమందలి రాజులందరు పట్టుబట్టి, ఎక్కించియుండు సింహాసనమునుండి, 'బోర్బన్'ల క్రిందికినెట్టి, తిరుగ నాసింహాసనము, తా నాక్రమింపబూనుట మహా సాహసకృత్యము. అయితే, యిట్టిసాహసమునకుం బూనుటయందును, విపరీత మగు పడదు. ఏలనన, విధిలేక యిట్టిసాహసమునుం బూనక వేఱుగత్యంతరము లేదయ్యెను. ఆద్వీపమందు నిర్భయముగ నుండుటకా, వీలు లేదయ్యెను. శత్రురాజులా, వారి యొడంబడికెలనువారు జఱుపరైరి మనవర్తి నివ్వరైరి. వారప్రమాణీకులై, నెపోలియన్ దేహమునే, దొంగలించికొనిపోవు బ్రయత్నములం జేయుచుండిరి. మాఱువేషము వేసికొని, దొంగవలె పాఱిపోవుటకు నెపోలియన్ సమ్మతించువాడు గాడయ్యెను. గనుక ధైర్యముగనే, ఫ్రాంసుజనుల ఎదుటికే బో దలంచెను. గనుక నెపోలియన్‌యొక్క తీర్మానము గౌరవగంభీరయుతమనుటకు సందేహ ముండజాలదు.

ఓడలు యీ ద్వీపమునుదాటి చాలదూర మేగినవుడు, యోడ పైభాగమున నాలుగువందలసైనికులు చుట్టునుండుసమయమందు, "స్నేహితులారా, మనము ఫ్రాంసు నకును పారిసునకును బోవుచున్నవారము" అని చెప్పెను ఈమాటవిని సైనికులు చక్రవర్తికి జయమని కేకలువేసిరి. అందరితోడను సంతోషముగ సంభాషింపుచు, బ్రయాణము జేయుచుండగ, చీకటి పడినది. అంతట నెపోలియన్ తనగదిలోనికిం బోయి, వ్రాయగలయందరిని గదిలోనికిం బిలిచి, దాను జెప్పబోవుదానిని, అందరు అన్నిప్రతుల వ్రాయుచుండవలసినదిగం జెప్పి, యిటునటుందిఱుగుచు, నీ క్రిందివిధమున, యొకటి సైనికులకును, మఱియొకటి పారిసువాస్తవ్యులకును, రెండు రాజసందేశముల వ్రాయించెను. సైనికులకువ్రాయించిన సందేశమందలి ముఖ్యవిషయము లీవిధముగ నుండినవి.

"సైనికులారా, మనము పరాజితులమయి
యుండలేదు. మనసైన్యములలో నిద్దరు, ద్రోహులై
వారిప్రభువును, వారి జీవనదాతను, వారిదేశమును,

మోసపుచ్చి, 25 సంవత్సరములుగ విదేశములనుండి శత్రువులను మనమీదికి పురిగొల్పి మనల సకలకష్టములపాలు గావించియుండు యీరాజులకే, మన దేశమును గట్టిపెట్టిరి. మనము కష్టపడి యార్జించియుండు మన దేశములను మనహక్కులను, మన ప్రతిష్టలను వారి కొప్పగించి యూరకుందుమా? వారి ప్రభుత్వమే స్థాపింపబడెనేని మనసర్వస్వము నాశనమగుటయేగాక, మన పేరు ప్రఖ్యాతములం గూడ మఱచిపోగలరు. నేను ద్వీపాంతరమున నుండగా, మీకంఠధ్వని విని, అపాయములను లెక్కింపక, మీ సముఖమున కఱుదెంచినాడను. మీ నాయకుడును, జనులవలనను, మీ ఆయుధబలముచేతను, సింహాసన మెక్కింపబడినవాడును, తిరుగ మీ కివ్వబడియున్నవాడు. 25 సంవత్సరములుగ, మీ రసహ్యించియుండిన యీగుర్తుంబికి పాఱవేసి, మీ విజయములయందు, మీరు ధరించియుండిన మూడురంగులుగుర్తులను ధరించుడు. అల్మ్, ఆస్టర్లిట్జి, మొదలగు యుద్ధములయందు, మీరుధరించిన యీగుర్తులను మీరు ధరింపుడు ఆరాజు లెక్కడనుండి వచ్చియుండిరో, అక్కడికి వెళ్లమనుడు. ఇష్టమయిన యెడల, యీ 19 సంవత్సరములు యేరాజ్య మేలియుండెరో, ఆరాజ్యమునే యేలుకొమ్మనుడు. వీరు మన శత్రువులు. వీరిని త్యజించుటకేగదా అన్నియుద్ధములాడితిమి. సైనికులారా మీనాయకుని జుట్టికొనుడు. మిమ్మునే విడచి ఆయన యుండజాలడు. మీయొక్కయు, జనులయొక్కయు కష్టసుఖములే ఆయన కష్టసుఖములు. ఆయన కీర్తి, గౌరవము, క్షేమము, అంతయు మీ యాధీనమైయున్నది. మనజండా, యొకచోటినుండి మఱియొకచోటికి యెగురుచు, నాటర్ డెం (Notre dame) మీద యెగురవలసి యున్నది. అపుడే మీరు స్వతంత్రులు, సాహసవంతులు, దేశభక్తులు, దేశోద్ధా

రకులు నగుదురు మీ వృద్ధాప్యదశయందు మీవిజయ వార్తలు జెప్పుచుండగ, మీవెనుక వచ్చువారు విని యానందింతురు అపుడు మీరు,వియన్నా,బర్లిన్, మాడ్రిడ్, నగరముల బట్టికొనిన గ్రాండు ఆర్మికి (Grand Army) జేరినవారమనియు, ఫ్రాంసును ద్రోహబలముచే, శత్రువు లాక్రమించిన దోషమునుండి విముక్తిజేసి, పవిత్రవంత మగుదేశముగ జేసితిమనియు, మీరు జెప్పికొన గలరు. మీదేశమునకును, మీకును కీర్తిగలిగి, మీ దేశద్రోహులకు శాశ్వతమగు అపయశస్సు గలుగునుగాక."

"నెపోలియన్."

అను మొదలగుసంగతుల వ్రాయించియుండెను. ఫ్రాంసుదేశస్థుల కీక్రిందివిధమున వ్రాయించెను.

"ఫ్రెంచిజనులారా, కాస్టిగ్లియోని (Castiglioni) పాలకుడు ద్రోహియై, లయన్సునగరమును శత్రువుల కొప్పగించియు, రాగూసా (Duke of Ragusa) పాలకుడు పట్టణ మొప్పగించియు, యీవిధముగ నీయిద్దరు సేనానులయొక్క ద్రోహము, యుద్ధమును తాఱుమాఱు జేయఁగలిగినది. అప్పుడు శత్రువుల కాహారపదార్థములుగాని, మందుగుండుగాని, లేక వారియుగ్రాణములు దూరములో నుండునట్లును దట స్థించియుండినది. ఈ యిద్దరు సేనానులు, యీవిధముగ వారిదేశమును, వారిప్రభువును, వదలివేయుటచే, యనర్థకము సంభవించినది. ఈసంగతులు నామనస్సును పీల్చి పిప్పి జేసినవి గాని నాయాత్మ స్థిరముగ నున్న యది. నా దేశక్షేమము నే, యాలోచించి, నేను సముద్రములోని యొక రాతిగుట్టమీద నాజీవదశఁ గడప నొప్పికొంటిని. నాజీవితము మీ కుపయోగకారి యగునని జీవముల భరించియున్నాడను. నాకష్ట

ములలో మీరును పాల్గొందుమని, యెల్బాకువచ్చెద
మని మీరు జెప్పితిరి గాని, మీరు ఫ్రాంసులోనే
యుండుట దేశోపయోగమని దలంచి, తగుపాటివారిని
మాత్రమే సారక్షణకై దీసికొని వెళ్లియుంటిని. మీ
అనుమతి యిష్టములమీద రాజ్యమెక్కియు, మీ
యనుమతిఁ బొందక జేసియుండునదంతయు, అశాస్త్రీ
యము. ఫ్రాంసు దేశము, క్రొత్తలాభములు, క్రొత్త
ప్రతిష్టలు, సంపాదింప గలిగినవి. ఆవియన్నియు,
మీ జాతీయ ప్రభుత్వముమీదనే నిలువఁగలవు.
మీమీద, యుద్ధముఁజేసిన శత్రుసైన్యము, లెక్కించి
యుండు యూపీరమును, ఆయన నిలుపుకోజాలడు.
మన జాతీయసమూహములు, నిరాకరించియుండు
మనశత్రువులగు కొందరికే, ఆయన ప్రభుత్వము లాభ
కర మగును. మీకు దేశనెమ్మది లేకపోవుట యట్లుం
డగ, లోకమందు మీ కీర్తియుఁగూడ నశించును. ఓ
ఫ్రెంచిజనులారా! నావిదేశావాసమందుండగ, మీ
కష్టములను, మీయభీష్టములను నేను వినినాడను.
ప్రజాయిష్ట మగు ప్రభుత్వమే ధర్మశాస్త్రసమ్మత
మయినది. నే నింతకాలము నిద్రబోతుండితిననియు,
మీ క్షేమములను మఱచిపోతిననియు, మీరు నిందిం
చితిరి. అపాయముల దప్పించికొని సముద్రములం
దాటి, మీ కడకఱుదెంచినాడను. మీ హక్కులన
దగు నాహక్కులను, నే బొందదలచితిని. వారు
పారిసును దీసికొనినది మొదలు, నావిషయమయి వ్రాసిన
వ్రాతలు, జెప్పినమాటలు,అన్నియు నేను మఱచి వారు
జేసిన కార్యములుమాత్రమే జ్ఞాపక ముంచికొన్నా
డను. ఫ్రెంచిజనులారా, ప్రపంచములో జనులెంత
స్వల్పులయినను, బలవంతముగ తమ కేర్పడిన ప్రభు
వులకు లోబడియుండు జాతి, యొక్కటియుఁ గాన

రాదు 7-వచార్లెసు, ప్రభుత్వమునకు వచ్చినపుడు తాను తనజనులచేతనే కిరీటధారణ జేయబడినట్లు, చెప్పికొనియుండుగీన, నేను మీకును మీసైన్యములకును ఋణపడియున్నాడను."

నెపోలియన్.

అని వ్రాయించి యీసందేశములవ్రాయగల నూరుమందిని పిలుపించి, వెయ్యి ప్రతులను వ్రాయించి, వీటిని తాను రేవుజేరగనే బంచిపెట్ట దలంచెను. మఱునాడు గాలి సరాళముగ వీచకపోవుటచే, తిన్నగ బోవుచుండగ, ఆసాయంత్రమునకు ఫ్రెంచి వారి యుద్ధనావయొకటి గనుపడినది. ఓడలోని మనుష్యులనందఱిని క్రిందదాగునట్లు జేసి, అనుమానరహితముగ నొనర్చిరి. పడవనాయకుడిద్దఱుమాత్రమే మాట్లాడుటకు సాధనములగుతప్పెట్లు జేతబట్టుకొని, ఓడపైభాగమందు నిలచియుండిరి. కొన్నిమాటలు యీరెండుపడవలవారికి జఱిగినతరువాత, యుద్ధనావనాయకుడు "చక్రవర్తి యెట్లాగున్నవాడు" అని యడిగెను. అపుడుగనే, నెపోలియన్ ఆతప్పెటను తన పడవనాయకుని జేతినుండి లాగికొని 'ఆయన మిక్కిలి ఖులాసాగానున్నాడు" అని వాయించి జెప్పెను. మఱునాడు తెల్లవారునప్పటికి, 74 ఫిరంగులు గలయుద్ధనావ మఱియొకటి యెదురయినది. దీనిని దప్పించుకొనుట దుర్లభమని భయపడుచుండిరి గాని, ఆనావ, యీ వ్యాపారమోడలోనుండు సులభసాధ్యమగు మహాధనమువిషయమై తెలియదై, దానిప్రోవన అది వెళ్లిపోయెను. ఆవల కొంతసేపటికి, 'బెర్ట్రాండ్' నాయకుని పిలిచి, సైన్యమునకు సందేశములు వ్రాయించెను.

"సైనికులారా, అంపెరును ఆయుధములు గానవలసిన రణభేరులు వాగుచున్నయవి. మేము యుద్ధయాత్రకు బయలుదేరినాము. చక్రవర్తిని వారి జండాలచే గలియరండు. ఇదివఱకు మన ఆయుధములను జూచి పాఱిపోయినవారు, మనల నద్దుపఱచి రేని, మన నెత్తురుపాఱించి జయమొందవలసిన దరుణము, మఱియొకటి మనకెక్కడ దొరకగలదు? పిరమిడ్సు, మొరెంగో, తొమ్మిదవ సైన్యభాగము లయుండని సైనికులారా,"

టులన్ మర్సాల్యలిన్ శిబిరములనుండి విముక్త
లగు యుద్యోగులారా" మీరందరు నాచే నాహ్వానింప
బడుచున్నవారు మనహక్కు అయినట్టి యాసింహాసన
మును తిఱుగ సంపాదింపఁ బయలుదేఱుడు. విదేశి
యులు స్వదేశద్రోహుల సహాయముతో దేశమాక్రమిం
చి, అవమానకరమగు నొక కాడిమానును, మాపూర్వుల
మూపురముల నిడినప్పుడు, ధైర్యవంతులగు మాపూర్వులు
లేవగనే, శత్రువులును వారిసైన్యములును నిర్మూలమయి
రని, రాబోవు మనవంశస్థులు చెప్పికొనునట్లుఁ జేయుడు.
బయలుదేరుఁడు!

అని వ్రాయించెను.

సాయంత్ర మగువఱకు, నీలమగు ఫ్రాన్సుదేశకొండలు గనుపించినవి. ఆ పడవ లోనివారు సంతోషించి, టోపీలు, కుళ్లాయిలఁనెత్తి యాకాశమం దాడించిరి. అపుడు మూడురంగులగుర్తులు ధరించుమని చక్రవర్తి జెప్పగనే, ఎల్బాదేశచిహ్నమును సముద్రములో బీకి పాఱవైచి, మూడురంగులు గలగుర్తు తమటోపీలం ధరించిరి. సంతోషముచే నారాత్రి యెవ్వరును నిద్రఁబోరైరి. మఱునాడు, కనికనని చీకటియుండగనే పూర్వమొకప్పు డీజిప్టునుండివచ్చి దిగియుండిన రేవుననే పడవలు దిగినవి. ఆదినము మార్చి తే 1 ది. ఉదయము 5 గంటలకే చక్రవర్తి పడవ దిగిపోయి, సమీపమున నుండు ఓలివ్ చెట్లుగల నొకతోపులో, తన యాచిన్నసైన్యముతో దిగియుండెను.

కొందఱుకాపులు, అకస్మాత్తుగ జనులు దిగియుండుటం జూచి, జాగ్రతగ వారిని సమీపించిరి. వారిలో నొకకాపు, పూర్వము నెపోలియన్ వద్ద నవుకరుగ నుండెనట. వాఁడు వీరిని గుర్తించి, తనను వారిభటులలో జేర్చికొమ్మని ప్రార్థించెను. అంతట నెపోలియన్ తనసేనానాయకునిం జూచి, "ఇదిగో, అప్పుడే మనకు సైన్యములు జేరుచున్నవని" నవ్వుచు జెప్పెను.

కొన్నిగంటలలో పడవలలోని యాఱునూర్లజనులు, 2-3 ఫిరంగులతో, దిగి యాతోపులో నలసటఁ దీర్చికొనుచుండిరి. ఇక నీ చిత్రమగుదండు, 700 మయిళ్ల దూరము, 300 లక్షల జనసంఖ్యగల దేశమధ్యమందు బోయి, యూరపుఖండమంతటికి కిని, ప్రసిద్ధమయిన యొకరాజధానిని, బట్టికొనవలసి యున్నది మార్గములో రెండు లక్షల శత్రుసైనికులుఁ బలమయిన దుర్గములలో నుండియుండిరి. ఇదియునుఁ గాక, యూరపునందలి నిరంకుశప్రభువుల సైన్యములు, రెండులక్షలుఁ చేతుల నాయుధముల

ధరించి మెఱపించుచుండిరి. వా రెట్లయిన, నా బోర్బన్ లగాపాడ బద్ధకంకణులయి యుండిరి. ఇట్టిపరిస్థితులలో, యీ చిన్నదండుతో దాడివెడలుట యనునది, లోకమం దిదివఱకును నెవ్వరుఁ గనివిని యెఱుఁగియుండరు. అయి నను యిది చక్కఁగ నాలోచించి, బూనినయత్నమే గాని వేఱుగాదు. జనులు, నెపోలియన్‌ను దైవముగ భావించుచుండిరి ఇది ఆయనకుఁ జక్కఁగ దెలిసియుండెను. సాధనసంపత్తి తనకనుకూలముగ నున్నదనియు దెలిసియుండెను ఆదినము 11 గంటలవఱకు, యీసైన్యము బయలు దేఱజాల దయ్యెను. నెపోలియన్ రక్షకభటులు, గుఱ్ఱములం దెచ్చుటకు సాధ్యపడనందున, గంతలుమాత్రమే దెచ్చియుండిరి. వాటిని భుజములమీద వేసికొని, పోవుచుండిరి. ఇందునకుదోడు, వారివారి సామాను లుండినవి. ఈబరువుతో ప్రయాణము సాగిపోవుచు, త్రోవలో, నెక్కడనైన గుఱ్ఱములు క్రయమునకు దొరికినపుడు, వాటిమీద నొక్కొకరుగ నెక్కిపోవుచుండిరి పట్టణములలో రాజసైన్యము లుండునని, కొండల ప్రక్కమార్గములంబడి నడచుచు, 50 మయిళ్లు ప్రయాణముం జేసి, మఱునాడు (Grassey) 'గ్రాసి,' యనుగ్రామముం జేఱియుండిరి. ఆరాత్రి యక్కడనుండిరి. చక్రవర్తి వచ్చుచున్నవాడనువార్త, యూరుయూరికి బ్రాకి, అనేకజనులు వచ్చి చూచి నెపోలియన్‌తోగూడ వచ్చెదమనిరి. అయితే, మనుష్యులు, ఆయుధములు వీటిసహాయ మాసించక, తనయందు ఫ్రాంసుజనులకుండు ప్రేమాసహాయముచేతనే, జయింప నిశ్చయించికొనెను. మూడు, నాలుగు, తేదులయందు 60 మయిళ్లను, యామఱుదినమందు 30 మయిళ్లను, ప్రయాణము జేసి గాప్ (Gap) అనుగ్రామముఁ జేఱియుండెను. జనులందరు, సంతోషముతో నెపోలియన్‌పక్షమున నున్నందున, మార్గమందు పోలీసువారివలన గలుగగల భయ మంతరించినది.

ఈ, గాప్‌నగరమందు జనులు, ఆడవాండ్రు ముసలివాండ్రు అందఱు జేరి, సంతోషముతో బాష్పముల గార్చుచు, చక్రవర్తి నభినందించిరి. ఇదిజూచి, ఆ నగరపాలకులగు రాజోద్యోగులు పలాయను లయిరి

జనులం జూచి, ''పౌరవ్యులారా, మీరు నాయందుజూపిన వాత్సల్యతచే నామనస్సు మిక్కిలి సంతోషించినది. నేను, ఫ్రాంసు గౌరవము కొఱకును, యాదేశఁ సౌఖ్యముకొఱకును, జీవించియుండుటచే, నన్ను మీరు 'తండ్రి' యని బిలుచుట సహజమేగాని, విపరీత మేమియు లేదు. నా ప్రస్తుతరాక, మీసంకటముల బాఱదోల సమర్థమగును సర్వసమానత్వమునకును, మీఆస్తి ప్రాణముల భద్రత కొఱకును, నారాక పూచిపడియున్నది. మీపూర్వులు, యొక పాతికెళతాబ్దములు

కష్టపడియార్జించిన హక్కు బాధ్యతలే, యిప్పుడుని మీ కుంచగలవు" అని చెప్పెను.

పడవలలో సముద్ర ప్రయాణసమయమున, ప్రయాణము [illegible] పదేశముల నిక్కడ, అచ్చువేయించెను. [illegible] నది [illegible] నల్లుకొని పోయినది దేశమంతట [illegible], [illegible] నెపోలియన్ పురో భాగమునం [illegible] సైన్యములు [illegible] నాక్రమించిరి.

ఆదినము [illegible] ప్రయాణము సాగించి. ఆ [illegible]త్సాహ మును చక్కగి ప్రాయుట [illegible] గ్రహింపను.

నెపోలియను [illegible] రాజసైన్యములేమయున [illegible], ప్రాణోప ద్రవము గలిగింతురని [illegible] సర్వాధులును రక్షించు బలముగొల్పునట్లు [illegible] బలమయిన సైన్య [illegible] ఆయన వాటిని గలియునవసర [illegible] వెంబడించె దనునియు ప్రార్థించిరి. నెపోలియన్ [illegible] తానెవరిని గలియవలసివచ్చునో, వార [illegible] చెప్పె [illegible].

నెపోలియన్ యిప్పుడు గ్రనోబిలు (Grenoble) [illegible] సమీపమున్నాడు. క్కడి శిబిరనాయకుడు జనరల్ మార్చాండ్ (General marchand) అను ఆయన [illegible] వేలసైన్యములతో, నెపోలియన్ [illegible] ప్రయాణము [illegible]. ఈ సైన్యములు [illegible] ప్ర [illegible] ప్ర [illegible] కమును [illegible], [illegible] మార్చి లే 7 వ తేదియందున, [illegible] నెపోలియన్ సమయస్ఫూర్తి [illegible] నిలువ దని [illegible], [illegible] గుఱ్ఱమును [illegible] ప్ర [illegible] యెదుట [illegible] మధ్యగా [illegible]. నెపోలియన్ [illegible] IIII [illegible] అనుచు [illegible] గ్రసైన్య ములు [illegible] [illegible]యుండిరి. [illegible]క్కడ [illegible] [illegible]నిచ్చి [illegible] సైన్యములు [illegible] 10 [illegible] మాటములోనికి వచ్చి [illegible] సామాన్య

యుద్ధములనే [illegible] సైన్యనాయకుడు, గాల్చుమని యుత్తరువు నిచ్చెను. వారు, ఆజ్ఞానుసార [illegible] ప్రతిసైనికుడును లక్షుపాకిని. భుజమున గానించికొని [illegible] అప్పుడా సైన్యములలో నెవ్వడైన నొకడు [illegible] నవహా బహుమానముల నందియుండును.

నెపోలియను [illegible] గుఱిపెట్టిన తుపాకుల నోటిముం[illegible] చొక్కాయిని తొలఁగ దీసి, యిట్లు చెప్పెను.

> "Soldiers if there is one among
> you who would kill his Emperor, let him
> do it. Here I am."

"[illegible] నెవ్వడేని, యిందుండెనేని వాడు [illegible] అని యనెను. ఒకనిమిషము [illegible] వాల్చబడినది. ఆవల యొకటి, మఱియొక [illegible] హస్తములనుండి తుపాకులను క్రింద వాల్చబడి [illegible] నొకసైనికుడు, చక్ర వర్తి [illegible] జయజయ ధ్వను లు [illegible] నాయకులు, [illegible] వచ్చిన, కాపులు సర్వజనులు [illegible] సేనానాయకుడు, [illegible] లగ్గనయనంతరము, [illegible] సమాపమగ మీసముబట్టికొని, "మా [illegible] (Little Corporal) [illegible] నీవు [illegible] బుట్టె కోయ్," [illegible] నీవు పెట్టి, తుపాకిలోనిమందు [illegible] ఇది బారుతలేనిది అని [illegible] చేయు [illegible] నెమో [illegible] నెను

[illegible] జేర్చి, యా క్రింద [illegible]

[illegible] లయమున, [illegible]

[illegible] పొందకలిమాత్రమే
[illegible] బోర్బన్ లకీరము

కష్టపడియార్జించిన హక్కు బాధ్యతలే, యిప్పటికిని మీ కుండగలవు" అని చెప్పెను.

పడవలలో సముద్ర ప్రయాణసమయమున, వ్రాయించియుండిన సందేశము నిక్కడ, అచ్చువేయించెను. మెఱుపుతీగలవలె నవి దేశమందంతట నల్లుకొని పోయినవి. దేశమందలి సర్వజనులును, యభిమానపూరితులై, నెపోలియన్ పురోభాగమునం బోవు రక్షకసైన్యములుగ మాఱి, ముందుగనడువ నారంభించిరి.

ఆదినము పగలు రెండుగంటలకు ప్రయాణము సాగించిరి. ఆ జనోత్సాహము చక్కగవ్రాయుట దుస్సాధ్యము. చదువరులే గ్రహింపగలరు.

నెపోలియన్ను త్రోవలో రాజసైన్యములేమయిన నెదిరించి, ప్రాణోపద్రవము గలిగింతురని భయపడి, అట్టి సన్నివేశ మగుపడినతక్షణమే సర్వజనులును రక్షణకు బయలుదేరునట్లు సూచనలుగా, గంటలు వాయించవలసిన ట్లనుకొనిరి. త్రోవలో బలమయిన సైన్యశిబిరము లుండియుండుటం జేసి, ప్వరిలో మార్గపశాత్తు ఆయన వాటిని గలియునవసర మేర్పడగలదనియు, గనుక జనులు వారిని వెంబడించెదమనియును బ్రార్థించిరి. నెపోలియన్ వారిని సుఖముగ నిండ్లయం దుండుడనియు, తానెవరిని గలియవలసివచ్చునో, వారే తనరక్షకులు గాగలరనియుం జెప్పి నిలిపివేసెను.

నెపోలియన్ యిప్పుడు గ్రినోబిలు (Grenoble) సమీపించుచున్నాడు. ఇక్కడి శిబిరనాయకుడు జనరల్ మార్చండ్ (General marchand) అనునాయన ఆఱువేలసైన్యములతో, నెపోలియన్ నెదిరించి, అడ్డగింప బ్రయాణమయ్యెను. ఈ సైన్యముల కిఱుపార్శ్వములందు, యొకప్రక్క కొండలును, యొకప్రక్క నొకతటాకమును యుండులాగున, మధ్యయడ్డముగ, బారులు దీర్చియుండెను. ఇది మార్చితే 7 ది ఉదయమున, సర్వముం దీర్మానింపగల విషమస్థితి సంస్థించినది. నెపోలియన్ సమయస్ఫూర్తి అద్వితీయముగదా! తక్షణమే వెంబడించి వచ్చెడుసైన్యముల నిలువుడని యాజ్ఞాపించి, యొంటరిగ, గుఱ్ఱమును వడిజేసి శత్రుసైన్యముల ఎదురు నడచెను. ఈవింతం జూడవచ్చియుండుకాపులు పేనవేలు విరిని... చక్రవర్తికి జయమని జయధ్వనులు జేసిరి. నెపోలియన్ తనగుఱ్ఱమును షుమారు 100 అడుగులదూరమును పఱుగుబోనిచ్చెను. తళతళమని మెఱయునాయుధములతో, కోటగోడలవలె శత్రుసైన్యములు బారులుదీరి, జొచ్చుటకు సాధ్యముగాకుండ త్రోవకడ్డముగ నిలచియుండిరి. అక్కడ గుఱ్ఱముం దిగి, కళ్లెమును తనను వెంబడించియుండు యొకభటునిచేతికందిచ్చి, చేతులంగట్టికొని, రొమ్మున కానించికొని, యొంటరిగ, సైన్యముఖమున 10 యడుగుల దూరములోనికి వచ్చి, అందరిఎదురుగ నిలచియుండెను. ఒకవైంచివాని సామాన్య

యుండుపులనే ధరించి యుండెను. సైన్యనాయకుడు, గాల్చుమని యుత్తరువు నిచ్చెను. వారు, ఆజ్ఞానువర్తులగుచున్న ట్లగుపడి, ప్రతిసైనికుడును తనతుపాకిని, భుజమున కానించికొని ఆయనరొమ్మునకు గుఱిపెట్టిరి అప్పు డాసైన్యములలో నెవ్వడైన నొకడు గాల్చియుండెనేని, బోర్బన్ రాజులచే నపారబహుమానముల నందియుండును.

నెపోలియన్ యొకనరమైనను చలింపక, తనరొమ్మునకు గుఱిపెట్టిన తుపాకుల నోటిముందరకే, నేగుచుండెను. అక్కడ నిలచి, రొమ్ముమీది చొక్కాయిని తొలగ దీసి, యిట్లు జెప్పెను.

"Soldiers if there is one among you who would kill his Emperor, let him do it. Here I am."

"సైనికులారా, మీచక్రవర్తిని జంపుకొనువా డెవ్వడేని, యిందుండెనేని వాడు జంపవచ్చును నేనిక్కడ సిద్ధముగ నున్నాడను. అని యనెను ఒకనిమిషము స్మశాననిశ్శబ్దముగ నుండి, యొకతుపాకి మట్టుక్రింద వాల్చబడినది. ఆవల యొకటి, మఱియొకటి, మఱియొకటి, యిట్లు సర్వసైనికుల హస్తములనుండు తుపాకులను క్రింద వాల్చబడినవి. సైనికులు కండ్ల నీరుపెట్టిరి గద్గదస్వరముతో నొకసైనికుడు, చక్రవర్తికి జయమనుటతోడనే, సైన్యములు, కాపులు,సర్వజనులు,ఘోరున జయజయ ధ్వనులు గావించిరి. అగ్రినోబిలుసైన్యములు, నాయకులు,చూడవచ్చిన, కాపులు సర్వజనులు బలుగెత్తి వచ్చి, చక్రవర్తిని కౌగలించిరి. ఈసందడిలో, బోర్బన్ సేనానాయకుడు, గుఱ్ఱమును బలుగెత్తించికొని పాఱిపోయెను. ఈసందడి కొంత తగ్గినయనంతరము, తనయెదుటనుండిన యొక ముసలిసైనికుని నవ్వుచు, తమాషాగ మీసముబట్టికొని, "మీ చిన్నకార్పొరల్ (Little Corporal) ను జంపుటకు నీకు మన సెట్లు బుట్టెనోయ్," అని యనగనే, యా ముసలివాడు కండ్ల నీరుబెట్టి, తుపాకిలోనిమందు కుట్టనజేయు యినుపకడ్డిని గొట్టములోనికిం బోనిచ్చి, గరగరత్రిప్పి, యిది బారులేనిది అని తెలియపఱచి, "దీనితో మీకేమయిన యపకారముం జేయగలుగుదునెమో జూడుడు. అన్నితుపాకులును యట్టివే." అని యనెను

నెపోలియన్. అంతట, నక్కడయుండు సైనికులను, కాపులను, అందఱిని జేర్చి, యీ క్రిందివిధమున జెప్పెను.

"మీయందును, జనులయందును, నా కుండు నమ్మకముచే, ధైర్యశాలురగు కొందఱినిమాత్రమే వెంటఁదీసికొని వచ్చియున్నాడను. బోర్బన్లపీరము

> చట్టసమ్మతమయినది గాదు. జనాభిప్రాయానుసారముగ లభించినదియును గాదు. [illegible] చినదియును గాదు. జనక్షేమపరమయినదియును గాదు. పెద్దలగు మీవారిని, యింకొందరును [illegible] కొనుడు. వారినోటనుండి ప్రస్తుత [illegible] స్థితి గతులు తెలియగలవు. [illegible] నిరంకుశాధికారములను, తమ కార్యములకు [illegible] సాధింప నున్నారట.''

అని సంప్రతించి, అక్కడనుండి ప్రయాణము సాగించెను. మార్గమందనే [illegible] కులువచ్చి కలియుచుండెను. ఈ గ్రనోబిలు సైన్యములు [illegible] పురోభాగరక్షక సైన్యములుగ మారి నడచుచుండినవి గ్రనోబిలు నగరము సమీపించునప్పటికి, అప్పుర జనుల సంతోషములకు మేరలేకపోయెను. పుర ప్రవేశము జేసిన యా రాత్రియంతయు వేడుకలు జరుగుచుండెను. ఇది జూచి నెపోలియన్, ''[illegible] పారిసులో నున్నట్లు'' అని యనెను. ఆగ్రనోబిలు పురజనులు, పురద్వారముల తలుపుల తాళముల నిచ్చుటకు తమవద్ద లేకుండుటచే, [illegible] ద్వారములనే [illegible] రి. నెపోలియన్‌తోగూడ వచ్చియుండిన జనులు, [illegible] నడచి యలసట జెందియుండుటచే, యిరువదినాలుగు గంటలకాలము [illegible] విశ్రాంతి నిచ్చి, మార్చి తే 9 దిన బయలుదేరి, లయన్ [illegible] వచ్చుచుండెను. [illegible] ప్రక్కల గ్రిక్కిరిసియుండు [illegible], పార్శ్వములనుండు [illegible] నెపోలియన్‌కును వారిసైన్యములకును, త్రోవ జేయుచుండిరి. ఈ ప్రకారముగ, లయన్ గ్రనోబిలు నగరముల మధ్యనుండు యొక చిన్ననగరమందా రాత్రి నిలచి, మరునాడు [illegible] లేచి ప్రయాణమయి వచ్చుచుండగ, నీవార్త పారిసునకు [illegible] బోర్బన్ లును వారిస్నేహితులును భయభ్రాంతులయిరి. [illegible] నణచిపెట్టిరి. చక్రవర్తి యభిమానులగు గొప్పవారినిబట్టి ఖయిదుజేయు ప్రయత్నములు తీవ్రముగసాగించిరి. 'బోరియన్ని' కి పోలీసు మంత్రి [illegible]. ఈత డెవరన్నగా పూర్వము నెపోలియన్ వద్ద అంతరంగ [illegible] గా నుండి, ప్రజా [illegible] నేరమునకై నిలుపుదల గాబడినవాడు.

లయన్సు నగరము పారిసునకు, 250 [illegible] దూరమునందుండి, [illegible] జనసంఖ్యగలదై యున్నది. 18 వ లూయికి, నెపోలియన్ [illegible]

తే 5 దిన [illegible], కవుంట్ ఆర్టాయిస్ (Count Artois) గారిని (ఆయనే పదియవ చార్లెసు) [illegible] సైన్యము [illegible], నెపోలియన్‌ను నాశన మొనర్చి [illegible], నెపోలియన్ లయన్‌సుపురద్వారములం జేయుటకు [illegible] నచ్చియుండెను అక్కడ నొకపదాతి సైన్యము. (Infantry) యొక్క [illegible] (Cavalry) మాత్రమే యుండినది. ఆనగరమందు, [illegible] సైన్యము 20 [illegible] యుండిరి. ఈ కవుంట్ గారిని, అక్కడి సైన్యములుగాని, [illegible] గాని, [illegible] త్సాహముగ నాదరింపకుండిరి. వారికి గావలసినంత [illegible] నుద్రేకింపగా, వారు తప్పుత్రాగి, "లిటిల్ [illegible]" యని కేకలువేసిరి. ఇదివిని నిర్విణ్ణు డయ్యెను. సైనికులు [illegible] తాము జంప [illegible]. చక్రవర్తికే జయమని కేకలువేసిరి [illegible] ఉండెను. [illegible] వద్దనుండిన రక్షకసైనికులుం గూడ [illegible] సైన్యములం గలసిపోయి. ఈయన, చావు దప్పించి కొని, [illegible] వెంటరాగా, పట్టుగెట్టి [illegible]. ఇచ్చట నెపోలియన్ [illegible] కవుంట్ గారిని, ఆపత్సమయ మందు [illegible] వెంట [illegible], నెపోలియన్ గౌరవబిరుదు నిచ్చెను. ఆ కవుంట్ గారి [illegible] సైన్యము, నెపోలియన్ కడ కేతెంచి, వారిసేవ జేసెదమని [illegible] క్రిందివిధమున జెప్పియుండెను

"[illegible] ఆర్టాయిస్ గారివిషయమయి [illegible]
[illegible], నా [illegible] కాలములో,
మీకు [illegible] ప్రత్యక్ష సాక్ష్య
[illegible] చ్చుచున్నారు, [illegible] సేనంగీకరింపజాలను.
[illegible] వందనములు.
[illegible] వెళ్లిపొండు."

అని చెప్పెను.

[illegible] ముల [illegible] నులయొక్క యభీష్టములకు విరోధముగ [illegible] పెట్టబడినవారగుటచేత, వారి [illegible] మొగాని, రాజద్రోహ [illegible], [illegible] స్వామి [illegible] తప్ప వేటుగా [illegible].

[illegible] నెపోలియన్ గారి [illegible], [illegible] నంగుండె, [illegible]

జేఱి యుండెను అపుడాయన రష్యా చక్రవర్తిని జూచినపుడు, "మేము పారిసునకు వచ్చినపుడు నీవు పురద్వారముల నుంటివిగదా? అని యనెనట. అందున కాయన "దురదృష్టవశాత్తు సమయమునకు మే మచ్చటికి రాజాల మైతిమి" అనెను. ఇందు నకు రష్యాచక్రవర్తి "ఏమి దురదృష్టమా" అయితే నన్నిక్కడజూచుటకు దుఃఖ పడుచున్నావన్న మాటగదా! అని అనెనట. అందులకు, 'పసివాడయ్యును, అనేక విజయములొందియుఁ, దురాశలకుఁ బాల్పడని యుద్ధనాయకునిఁ జూచిన యీకన్ను లతో, ఇపుడు నాదేశ మొకరిచే జయింపబడిన ట్లోకవిజయుఁడు, నా దేశములోను-డగా జూచుటకు బహుదుఃఖముగ నున్నదని నిర్భయముగ లేఫబరుగారు జెప్పిరి అందునకు రష్యాచక్రవర్తి, లేఫబర్ గారి దేశాభిమానముచుఁ గొనియాడి గౌరవించెను. ఇపుడు నెపోలియన్ రాగనే, పారిసుననుండిన లేఫబర్ గారు వచ్చి నెపోలి యన్ తో జేఱెను.

అరువదియైదవ అధ్యాయము.

(65)

జయధ్వనులతో పునః ఫ్రాన్సు ప్రవేసించుట. లయన్సు ప్రవేశము. నెపోలియన్ హత్యకై ప్రయత్నములు. పాంటెన్‌బ్లో జేరుట. పారిసుఁ జేరుట మూరట్ మరణము.

తే 10 ది మధ్యాహ్నము నాలుగుగంటలకు, జనులు, ఆడవాండ్రు, పిల్లవాండ్రు, సైన్యములతో నెపోలియన్ "రోన్" నది వంతెన సమీపించుచుండెను. 'జనరల్ మేక్‌డొనల్డు' అను ఆయన, చక్రవర్తిసింహాసనముఁ ద్యజించుపర్యంతము వారియొద్దనుండి, యనంతరమందు బోర్బన్లక్రింద నుద్యోగమునం జేఱియుండెను. ఈవంతెనం దాటి రానివ్వక గాచుటకై రెండుసైన్యభాగములతో వచ్చియుండెను. గాని, సైనికులు నెపోలియన్‌ను జూచినవెంటనే, చక్రవర్తికి జయమని కేకలువేసిరి. అందరు నెపోలియన్ సైన్యములం జేఱిరి. నాయకుడు గుఱ్ఱమును బఱుగెత్తించికొని పాఱిపోయెను. అంతట 'లయన్సు' (Lyons) నగరవీథులగుండ, జను లిరువంకల జోహారు లొనర్చుచుండగ, బ్రవేసించెను. ఆరాత్రి నగరమంతయుఁ దీపములతో నలంకరించిరి. ఆనగర మతగురువుగారి భవనమందు బసజేసిరి. పురజనులే, నెపోలియన్ దేహరక్షకులై యారాత్రి పహరాలిచ్చి గాపాడుచుండిరి. పాఱిపోయిన 'కవుంట్ ఆర్టాయిన్' గారి భవనమం దారాత్రి నిద్రించెను. ఆసాయంత్రము 9 గంటలకు పూర్వపు మంత్రివర్గమునకుం జేరిన బేరన్‌ఫ్లూరి (Baron Flury) గారిని పిలుపించి పారిసునందలి రాష్ట్రవర్తమానములగురించియు చనిపోయిన జోసఫయిన్‌ను గురించియు, రష్యాచక్రవర్తి యుదారగుణమును గురించియు 'మార్షల్ నే' గారిని గురించియు విశేషకాలము సంప్రతింపుచుండెను.

నెపోలియన్ నాలుగుదినములు లయన్సునగరమం దుండియుండెను. ఆకాలమందు, ఆపట్టణమందలి సంతోషవినోదములకు మేఱలేకుండెను. ఈదినములలో నల

నట దీర్చికొనుటయందు వృథాపుచ్చక, రాజ్యపీఠమును జనాభిప్రాయానుసారము పున రోద్ధారణ జేయుటయందు గడపుచు, వుత్తరువులమీద నుత్తరువుల జెప్పి వ్రాయి చుచుండెను. ఇవి జనుల నుద్రేకింపసాగినవి. రాష్ట్రమందలి దండనాధికార్ల తిఱు నియమించుచుండెను. మూడురంగులజండాలఁ దిఱుగ నేర్పాటు గావించెను. బోర్బన్ రాజుల రెండుసభలనుఁ దీసివైచెను.

లయన్సునగరమం దీవిధమున నుండగ, అక్కడ పారిసులో, నెపోలియన్ ద్రోహిఅనియు, అతనిం జంపువానికి గొప్పబహుమానము లివ్వఁబడుననియు, ఆయనను జేరినవారందరు ప్రత్యక్ష యల్లరిమూకలుగ బరిగణింపబడెననియు, నొకయుత్తరువు సాదరు గాబడినది. ఇదియునుం గాక, మహావైభవముతో నెపోలియన్ యొక ప్రక్క గ్రనోబిలు బ్రవేశించుచుండగ, బోర్బన్ రాజుల పలుకుబడే జయప్రదముగ నున్న దనియు నెపోలియన్ వెంటవచ్చినవారందరు ఆయనను విడనాడిపోయి రనియు, ఆయన యడవులలో దిఱుగుచున్నాడనియు, కొద్దిరోజులలో ఖయిదీగ బట్టికొనబ నినియు, బోర్బన్ రాజులకు జెప్పిరి.

'మార్షల్ నే' యొక పల్లెటూరినివాసమందు నెమ్మదిగ కాలముఁ గడపుచో చుండగ, ఆయనను బిలుపించి, సైన్యములగిసికొని నెపోలియన్ రాక నడ్డగింపవల నదిగ బ్రార్థించిరి. వారు సైన్యాధికారముం బూని, బెసన్కన్ (Basonoon గ్రామమునకు వెళ్లి సేనలఁ జూచెను. సైనికులను నెపోలియన్ మీద యుద్ధమాడజే దుస్సాధ్యమని సైన్యాధికారులు జెప్పిరి. సైన్యము లాయనను జూచి చక్రవర్తికి జయ మనిరి. ప్రతిగంటలో, నెపోలియన్ జయవంతముగవచ్చు వర్తమానములే, వినవచ్చు చుండెను. ఫ్రెంచిజాతివారందరు, ఆయన నాహ్వానించుచుండిరి. బోర్బన్లస్థితి ఆశా యములోనికి వచ్చినది పూర్వమొకప్పుడు రష్యాయుద్ధమం దొకజనరల్ "సముద్ర పొర్లివచ్చుచున్నపుడు, చేతులతోనెట్టిన వెనుకకు మఱలునా" అని యన్నట్లు, నెపోలియన్ మహాసముద్రములోని, సర్వజనాభిప్రాయమను మహాతరంగముల, వెనుకకు నెట్టి, నెపోలియన్ను దాకుబెట్టును? అను గొప్పవిషయ మేర్పడినందున, సైన్యాధి కారులు నెపోలియన్ నెదిరించుట దుస్సాధ్యమనిరి. అంతట, 'నే'గారు తనకర్తవ్య మును విడచి, తానును జనులతో నేకీభవించి తత్కాలసందర్భముల వ్యామోహములో నీతఁడు జిక్కికొని, యీ క్రిందియుత్తరువును సాదరు జేయించెను. ఇయ్యది, యా యన శాశ్వతయపకీర్తికిం గారణమయినది.

"సైనికులారా, బోర్బన్ రాజుల యధికార మంతమయినది. ఫ్రెంచిజాతివారు గోరికొనియుండు శాస్త్రసమ్మతమగు ప్రభుత్వమే తిఱుగ సింహాసన మధిష్ఠింప నున్నయది. రమ్యతరమగు మనదేశపాలనహక్కు మనప్రభువుగారగు నెపోలియన్ గారిదే. స్వతంత్రమే కడకు జయప్రద మయినది. నెపోలియన్ దానిని శాశ్వతముగ జేయనున్నారు. సైనికులారా! మిమ్మున సర్వదా జయమొందునట్లె నడపించుచుంటిని. ఇపుడు నెపోలియన్ పారిసుమీద నడపించుసైన్యములం గలియుటకే మిమ్ము నడపించుచున్నాడను. అది కొద్దిరోజులలో సంభవించి, మనకు శాశ్వతసుఖనెమ్మదులు గలుగం గలవు చక్రవర్తికి జయమగుఁగాక! అని వ్రాయఁబడి యుండెను దీనిని సైన్యములలో జదువునపుడు, సైనికుల సంతోషము జెప్ప తరముగాకుండెను.

ఈయుత్తరవు సాదరుగాబడిన మార్చితే 13 దినసే, నెపోలియన్ లయన్సునుండి బ్రయాణ మయ్యెను. బయలుదేరుటకు ముందు, సౌధోపరిభాగమున కఱుదెంచి, క్రిందనుండినజనుల కీసందేశము జెప్పియుండెను.

" లయన్సుపురజనులారా! నారాజధానికిం బోవుటకై మీనగరమును వదలనున్న యీసమయమందు, మీరు నాయందుజూపిన ప్రేమావాత్సల్యములచే, నా యభిప్రాయములను మీ కెఱుగింప నుచితమని, దలచినాడను. మీరు సర్వదా, నా కరుణాపాత్రులగుటకు, ప్రథమస్థానము నాక్రమించి యున్నవారు. నేను సింహాసమున నున్నప్పుడేమి, విదేశావాసమందున్నప్పుడేమి, అట్టిప్రేమనే నాయందు గలిగియుంటిరి. దేశము మఱికొంత నెమ్మది నొందియుండుసమయమున మీ వాణిజ్యము, మీ పట్టణస్థితులను, యాలోచించుటకు మఱియొకమాఱు వచ్చెదను. లయన్సు పురజనులారా! మీరనగ, నాకు ప్రేమ." అని చెప్పెను.

ఇది విని సర్వజను లానందభాష్పముల విడచిరి. జయధ్వనులం జేసిరి. ఆయ బయలుదేరి 25 మయిళ్లు ప్రయాణముసాగించి, యారాత్రి నిద్ర జేసి, మఱునాడు 60 మయిళ్లుబోయి చాలంసు (Chalons) జేఱియుండెను. ఇక్కడ నిది విశేషజనసంఖ్య గలదేశము. ఆనాడు విశేషవర్షముగ నున్నను జనులు గుంపులుగుంపులుగ వారి దర్శనార్థమై యఱుదెంచుచుండిరి. తే 15 దిన 30 మయిళ్లు సాగి, ఆటన్ జేరి, అక్కడనుంచి 60 మయిళ్లు బోయి, అవలన్ జేరి, తే 17 దిన ఆక్సరిగ్రామముం జేఱియుండెను ఈ ప్రయాణములందు ఆచ్ఛాదనారహితమగు నొకబండిలో ప్రయాణముఁ జేయుచుండెను.

ఆక్సరిఁజేరిన కొన్నిగంటలకు 'మార్షల్ నే'గారు వచ్చి గలసిరి. వా రుభయులు మాటలాడుచుండిరి. 'నే' నెపోలియన్‌ను విడచి వెళ్లినందునకు తనకుండు కారణములు, క్షమాపణలు యేమేమియో జెప్పికొనెను. ఆయనయందు తనకు పూర్తి నమ్మక మున్నదనియు తే 20 దికిగాని లేదా తే 25 దిన గాని, తాను పారిసుఁ జేర దలచియున్నట్టును నెపోలియన్ జెప్పెను.

ఆదిన ముదయమున పారిసునుండి కొన్నివర్తమానములు వచ్చియుండినవి. అందులో నెపోలియన్‌ను హత్యజేయుట కేర్పాట్లు జరిగియున్నవనియు, దేశాభిమానులందరు నాతురపడుచు నెపోలియన్ రాక కెదురుజూచుచున్నామనియు వ్రాయబడియుండినవి. 'నే' గారితో, తనరాక కొన్నికలహములకు కారణభూతమగుననియుం అయితే నొకఫ్రెంచివాని నెత్తురుబొట్టయినను చిందకూడదనియు, అ ట్లెంతమాత్రమును జరుగకుండునట్లు, మీస్నేహితుల కిపుడే వ్రాయమనియు నేగారికి జెప్పి వుయుండెను. ఆయనను జంపుట కిట్టిప్రయత్నములు జరుగబడియున్నట్లు దెలియవచ్చినను, నిర్భయముగ జనసమూహములలో నొంటరిగ దిఱుగుచుండెను.

ఈ బోర్బన్‌ల దుష్ప్రయత్నములం జూచి తన వద్ద నుండిన 'బేరన్ ఫ్లూరి' గారితో ని ట్లనెను.

"పలుమాఱు నాచేతులలో జిక్కియుండిన వారునన్ను హత్యగావింప బ్రయత్నించుట నే నూహింపజాలకున్నాడను. ఈవిధముగ వారిని ముగింపదలఁచియుంటినేని, యీబోర్బన్‌ల జంపిగాని, ప్రాణములతో కాళ్లుజేతులఁ గట్టిగాని నావద్దికి దెప్పించియుందును గదా! నే నట్లు జేయువాడను గాను. వారు నన్ను చట్టద్రోహియనియు, నను జేరినవారందరు అటువంటి

వారనియు, దీర్ఘానించినందునకు నాకు మందు
చున్నది. ఇది సైన్యములలో దెలియునా? అని యడి
గెను. అందున కాయన దెలిసియున్న దనియు,
యిందునకు ప్రతిగా, సైన్యములు వారిని వారిపక్షము
వారినిం జంపనున్నారనియు, ఆయన జెప్పెను. అది
విని, తత్క్షణమందు, పురోభాగమున బోవు సైన్యాధి
కారి కిట్లు వ్రాయించెను." పారిసుడిక్రీలను మీసైన్య
ములు విని వాటికి ప్రతిగ, యీరాజులను, వారిపక్ష
మునం జేరియుండువారిని, అగుపడినట్లే జంప బూని
కొనియున్నట్టు వినినాడను. మీ కగుపడబోవువారం
దరును ఫ్రెంచిదేశస్థులు. ఒకతుపాకియునుం గూడ
వారిమీద గాల్చగూడదు. మీసైన్యముల శాంతిఁబఱ
చుడు. సైన్యములు వినియుండినసంగతు లబద్ధములనిం
జెప్పుడు. వారిఆయుధములు ఫ్రెంచి సెత్తురుతో మరక
లేర్పడినచో, నేను పారిసునకు వారితోగూడ రానని
చెప్పుము."

అని వ్రాయించి యిదేరీతిన 'జనరల్ కాంబెన్ని'గారికిని వ్రాయించిపంపెను.

తే 19 దిన ఆక్సరికి 70 మయిళ్లలోనుండు ఫాంటెన్ బ్లోమార్గమునఁ బోవు చుండెను. నెపోలియన్ బండిముందు 'జనరల్ డ్రాట్'గారును, వెనుకభాగమందు 'బేరన్ ఫ్లూరి'గారును వచ్చుచుండిరి ఈబండ్ల కిరుపార్శ్వములయందు పోలీషు గుఱ్ఱపురౌతులు (Polish cavalry) బఱుగెత్తుచుండిరి. సైన్యములు దూరమున వెనుకభాగమందు వచ్చుచుండెను. త్రోవలో కొన్నిసైన్యములు వచ్చి మూడురంగులజండాలతో గలిసి కొనినవి. ఆరాత్రియంతయు ప్రయాణముజేసి మఱునటియుదయమున నాలుగుగంట లకు ఫాంటెన్ బ్లో వచ్చిచేరెను అప్పుడు రెండువేల రాజసైన్యములు అడవులలో దాగియున్నారని వర్తమాన మొచ్చినది.అదివిని ఆకాశమువంక జూచి,"మనవిధివ్రాత, అక్కడ వ్రాసిపెట్టబడియున్నది" అని యనెను.

ఆ ఫాంటెన్ బ్లోనగరు ముందరితోటలో మవునముగ దిఱుగుచు, తాను జోస ఫయిన్ తో గూడి గడపినదినములఁ జ్ఞప్తిఁదెచ్చికొని, సంవత్సరముక్రిందట తన కష్ట శయందు తా నుండినచోట్లు, అన్నియుం జూచుచుండెను.

నెపోలియన్, ఫాంటెన్‌బ్లో నుండునుండు యడవిఁ బ్రవేసించుచుండగ పారిసునగరమందు 18-వ లూయి. జనులయుత్సాహముం జూచి భయపడి, బండినెక్కి కొందరిని వెంటనిడికొని, పాఱిపోయెను. అట్లు బోయి, తమసైన్యముల నం. ఫ్రాన్సును మఱియొకమాఱు నాశనమొనర్చుడని ఆ యూరపుఖండరాజులగు రష్యా, ప్రష్యా, ఆస్ట్రియారాజులం బ్రతిమాలుచుండెను

ఆదినము మధ్యాహ్నము బండినెక్కి నెపోలియన్ పారిసునకు బ్రయాణమాయెను. పారిసు, ఫాంటెన్‌బ్లో మధ్యననుండు మేలన్, అనుగ్రామమందు నెపోలియన్ న్నెదిరింప రాజసైన్యములు జేఱియుండినవి. షుమారు ఒకలక్షజను లుండిరి. 'డ్యూక్ డి బెర్రి' అనుఆయన సేనాధిపత్యము వహించియుండెను. మధ్యలో నొక ఎత్తైన ప్రదేశముండు. దానినెక్కగ క్రిందిభాగమం దొకమైదానము గలదు. నెపోలియన్ సామాన్య పౌరవ్యునివలె బండినెక్కి, సైన్యములను వెనుకవదలి, బారులుదీరియుండు యా శత్రుసైన్యములయెదుటికే వచ్చుచుండెను. ఆ యెత్తుదిబ్బమీద చెట్లమధ్యనుండి కడకు యొకగూడులేనిబండి, కొద్దిమంది గుఱ్ఱపురౌతులు వెంటగలిగి యగుపడినది. బండి వడివడిగ వచ్చుచుండెను. నెపోలియన్ బండిలోనిలువబడి, తనబిడ్డల నాహ్వానించుచున్నట్లు, రెండుచేతులం జాపి వచ్చుచుండెను. సైన్యము లీయనను జూచి, చక్రవర్తికి జయమని కేకలువేసిరి. ఈసమయమందు నెపోలియన్ సేనలు దిబ్బనెక్కినవి వారు వారిజండాల నాడించిరి. చక్రవర్తి పురప్రవేశమగు పాటలఁబాడ నారంభించిరి. సైన్యకట్టుబాట్లం బోనాడి, సర్వసైనికులును వచ్చి, నెపోలియన్ దర్శనజేసి వందనాలింగనముల నొనర్చిరి. బోర్బన్ సైన్యనాయకులు, యీస్థితిం జూచి, కలవరమొంది, గుఱ్ఱముల బఱుగెత్తించికొని పాఱిపోయిరి.

నెపోలియన్, ఆవెంబడే ప్రయాణముసాగించి, సైన్యములు వెనుకవచ్చుచుండగ, ఉభయపార్శ్వముల దివిటీలవారు వెంట బరుగిడుచుండగ, సాయంత్రము 9 గంటలకు పారిసుఁ బ్రవేసించెను. నగరముఖస్థలముననుండు కాంకర్డి వంతెన దాటి పూర్తిపఱుగున గుఱ్ఱము బఱుగెత్తుచుండగ, టులరిస్‌నగర ముఖద్వారముననుండు యుద్యానవనములో నెపోలియన్ బండి బ్రవేసించినది. అక్కడ సంతోషపూరితు లగు స్నేహితులు, పురజనులు, గుంపుజేరి యుండిరి.

బండిఁ దిగుటతోడనే, ఆవెంబడియుండినజనులు, చెవులు దిమ్ముపట్టునట్లు జప్పట్లు గొట్టుచు, జయధ్వనులు జేసి, వారిని భుజములమీద నెక్కించికొని, భవనసోపానములమీద దీసికొనివెళ్లి, రాజసభామందిరమువద్ద దించిరి. అక్కడ ప్రముఖులగు అనేక

మంది దొరసానులు ఆయన నాహ్వానించిరి. ఆయన చేతులను, బుగ్గలను, ఆఖరున కాయనధరించియుండు యుడుపులను ముద్దు బెట్టికొనిరి.

ఈవిధముగ యిరువదిరోజులలో, యేడువందలమయిళ్లదూరము ఫ్రాంసు మధ్య దేశముగుండ బ్రయాణము జేసి, తిఱుగ టులరిన్ రాజభవనముఁ జేఱగలిగెను. మార్గమందు, ప్రతియూరు, పట్టణము, పల్లెయను భేదమెఱుగక, సర్వస్థలములయందును యింతింతని యనరానియుత్సాహములతో నాహ్వానించిరి. ఆయన యొకతుపాకి గాల్చవలసినయవసరముగాని, కత్తి చేతబట్ట నవసరముగాని లేక, ఏకాకియు నిరాయుధుడునునై, 300 లక్షలు జనసంఖ్యగల ఫ్రాంసుదేశమును జయించి, సింహాసన మధిష్ఠింపగలిగెను. ఆయన నెదిరించుటకు పంపబడిన సర్వసైన్యములను, ఆయనయందుండు ఫ్రాంసుదేశప్రేమ యనుసైన్యసహాయముతోనే జయించి, బోర్బన్ రాజులను సింహాసనమునుండి పాఱదోలెను. ఇట్టి హాశ్చర్యకరమగు దండయాత్రయు, విజయమును, యిదివఱకెన్నడును ప్రపంచము వినియుండినదిగాని, యికముం దెన్నడుగాని యుండబోవునదిగాని యుండదు. ఒకమానవుడు యింతమందిజనుల ప్రేమాపాత్రుడయి, వారి మనముల నాకర్షించియుండుట ప్రపంచమెన్నడును యెఱిగియుండదు.

బోర్బన్లు నెపోలియన్ ప్రాణముల దీయుటకు, బహుమతుల నేర్పాటు జేసియుండినను, వారి కేమాత్రమును బాధగలిగింపగూడదని కఠినయుత్తరువులఁ జేసియుండెను. వారిని సులభముగ జిక్కించికొని ఖయిదుననుంచి,వారి మిత్రకోటిని జెప్పిన రీతిన వినునట్లు జేయ సావకాశముండియుం జేయకుండెను.

18-వ లూయి స్మశానవాటికకు బోవువారివలె, కుటుంబస్థులను, మంత్రులను, బండ్లలో నెక్కించికొని, ఫ్రాంసు ఉత్తరభూములకుఁ పాఱిపోయెను. అక్కడనుండుసైన్యములు నెపోలియన్ రాక విని, వారినిఁజేఱుటకై యాతురపడి, మూడురంగుల జండాలఁధరించి, చక్రవర్తికే జయమనిరి. బోర్బన్లు, సైన్యములను బ్రతిమాలిరి. భంగపోయిరి. దుఃఖపడిరి ప్రార్థించిరి ప్రయోజనము లేకుండెను. అందరు నేకగ్రీవముగ నెపోలియన్కు జయమనుచుండిరి. సైన్యములు వారిని నిరాకరించిరి. గనుక, నెదర్ల్యాండునకు బోయి తల దాచికొనెను. హాలెండు ప్రభుత్వమువారు యీఫ్రెంచి రాజులకు, పాడుబడియుండు 'గెంట్' అనునగరముం జూపి అక్కడ నివసింపమనిరి

'బోర్డో' నగరమందు, మేరియా అంటియనొట్టిగారి కుమార్తెయగు డచస్ అవ్ అగలోమి అను ఫ్రెంచిరాచస్త్రీ 10 వేలసైన్యములతో నుండినది. ఈమె నెపోలియన్ రాక విని తనసైన్యములతో నెదిరింపవలసినదని యధికార్లకు త్తరువు జేసియుండెనుగాని, ఒక్కడునుఁ బోడాయెను. తనస్థితి దిక్కులేనిదిగ నేర్పడినందున, ఒకయిం

గ్లీషు యుద్ధనావనెక్కి, లండన్‌కు పాఱిపోయెను. ఆమె బయలుదేరి వెళ్లగనే, సైన్యములు చక్రవర్తికిఁ జయమని చప్పట్లఁ గొట్టిరి. ఆమెభర్తగారు 13 వేలమం సైనికులఁ దీసికొని, లయన్సు గ్రినోబిలును తెఱుగజయించి స్వాధీనపఱచికొనుటకై బయలుదేరెను. జనులు గంటలు వాయింపగనే, అందరును లేచి చక్రవర్తికి జయ మనిరి. ఆయననుబట్టి ఖయిదుజేసిరి

పారిసులో మార్చి తే 6 దిన జేసియుండుడిక్రిని చదువరు లెఱిగియున్నారు. అందుచే నెపోలియన్‌గాని, ఆయన సహచరులుగాని, ఎవరివలనైనను చంపబడ నర్హులు. ఇట్లు తనమీద జేసియుండుడిక్రి యట్లుండగ, ఖయిదులో నుంచబడియుం యా ప్రభువును సురక్షితముగ 'శెట్టి'యనురేవునకుం దీసికొనివెళ్లి పడవ నెక్కింపవలసిన దనియు, ఆయనదేహమున కేయపాయమును లేకుండ గాపాడవలసినదనియు ఫ్రెం జాతివారికి హక్కుగలిగి వారిస్వాధీనమందుండు వజ్రములనుమాత్రమే దీసికొనవల దనియు, నుత్తరువు సాదరు జేయించెను.

'హార్‌టెంసి' రాణియు, ఆమె యిద్దరుబిడ్డలును, టులరిన్‌నగరునం దుండిరి. వారితో కొన్నినిమిషము లానందించుచుండెను మఱునా డుదయమున 9 గంటలకు భవనపురోభాగమందలి యుద్యానవనమును బయలు ప్రదేశమును, సర్వముజనులతో గ్రిక్కిరిసి నెపోలియన్‌గారి దర్శనమునకై యాతురపడుచుండిరి. పలుమారు బయట వచ్చి దర్శన మొసగుచుండెను. ఎల్బానుండి వెంటవచ్చిన రక్షకసైన్యములు యా త్రికి టులరిన్‌భవనమునకు వచ్చి చేఱినవి.

మధ్యాహ్నము నెపోలియన్ సైన్యములఁ జూచివచ్చెను. జాతీయరక్షక సైన్య లను, లోగడజేసినద్రోహమునకై, పూర్వము నెపోలియన్ రక్షకులుగా నుండియుం వారు, యెత్తిపొడవ నారంభించిరి. ఇది నెపోలియన్‌కు దెలియవచ్చి, యుభయు విందునకు బిలిచి, సమాధానపఱచి పంపించెను.

మూరట్ (murat) తనరాజ్యమును నిలిపెదమని శత్రురాజులు జెప్పియు మాటలకు మోసపోయి, ఆపత్కాలమందు బావమఱదియగు నెపోలియన్‌ను నాడి శత్రువులం గలిసియుండుట జదువరు లెఱిగియున్నారు. అయితే తనయ ద్రోహములకై, తానే క్రమశః దుఃఖపడుచుండెను శత్రురాజు లీయనను మోసగిం వీరిని పదభ్రష్టునింజేసి, బోర్బన్‌వంశస్థులకే, నేపిల్సురాజ్యమివ్వవలయునని లోలో దీర్మానించికొనిరి. ఇందునకు సమాధాన మి ట్లేర్పరచికొనిరి. "మూరట్ తనస్వలాభా పేక్షకయి, తమతో గలియవచ్చెనేగాని, ఆయనవలన తమకేమియు లాభించియుం దనిరి.

వియన్నాలో నుండునపుడే, ఇంగ్లండు, ఫ్రాన్సు, ఆస్ట్రియా, రాజులందరుఁ గలిసి, నేపిల్సునుండి మూరట్‌ను వెళ్లఁ ద్రోయుమనట్లును, పిచ్చివాడగు ఫర్డినాండునును దుర్నడతగల ఆయనభార్యకును, సింహాసనము కట్టిపెట్టునట్లును, రహస్యముగ దీర్మానించికొని యుండిరట.

తనకు యీవిధముగ ప్రాప్తింపనున్న పదభ్రష్టతం దెలిసి, త్రొక్కటపడుచుండు సమయమందు, అనగా మార్చి తే 4 ది, రాణిగారిమందిరములో మంత్రివర్గముతోనుండు సమయమున, నెపోలియన్ 'కాన్నెసు' రేవున పడవ దిగెననియు, పారిసునకు వచ్చుచున్నాఁడనియు, భటుఁడు వర్తమానముం దెచ్చెను. ఇది విని మూరట్ అతిసంతోషపూరితుడై నెపోలియన్ సహాయమైనను బొందక, శత్రువులఁ దాక నిశ్చయించెను. ఇట్లుజేయుట, తనపూర్వదోషమునకు పరిహారక్షమాపణల నొసగగలదని దలంచుటేతప్ప వేఱుగాదు. శత్రువులు లక్షసైన్యములతో నున్నారనియు, వారింబోరుట గష్టంబనియు మంత్రివర్గ మెంతజెప్పినను వినక తొందరపడి యుద్ధముపక్రమించి పరాజితుఁ డయ్యెను. గుండ్లదెబ్బలచే జావవలయునని ప్రయత్నించెనుగాని యొక్కటయినను వానిం దగులదయ్యెను. అంతట నోడిపోయి నగరున కరుదెంచి భార్యం గవుఁగలించికొని, సర్వము నాశనమయినదని జెప్పగ, నామె మన గౌరవము పోజాలదని జెప్పెనదట.

నెపోలియన్ విజయముతో పారిసునకు వచ్చుచుండగ, మూరట్ మాఱువేషము ధరించి పల్లెవాండ్లపడవలో నెక్కి నేపిల్సునుండి పాఱిపోవుచుండెను. ఆయన తిన్నగ ఫ్రాన్సునకు జేరగలిగెను గాని, ఆవల కొలదికాలములోనే, నెపోలియన్ పదభ్రష్టుడగుట గటస్థించుటచే మూరట్ ప్రచ్ఛన్నవేషములో దిరుగుచుండగ బట్టికొనబడి కోర్టుమార్షల్ విచారణ అయి, మరణదండన విధింపఁబడినది. మూరట్ నకు శిక్షజెప్పుచుండగ, నెమ్మదిగ విని కూర్చొని, భార్య కీక్రిందియుత్తరమును వ్రాసి యుండెను.

"నాప్రియమగు కెరోలయిన్!" నా కడపటి గంట మ్రోగినది. కొన్నినిమిషములలో నాప్రాణములు బోఁగలవు. ఇక నీకు భర్తలేడు. నన్ను మఱచిపోకుము. నాజీవదశ న్యాయవ్యతిరిక్తమై కళంకమయినది గాదు. అకిలి, లెటీషియా, లూసియన్, లూయిసా మీకు శుభమగుఁగాక! మీరు నాప్రతిష్ఠను గాపాడుడు. మీకు

రాజ్యముఁగాని, ఆస్తిగాని, లేనిదుస్థితిలో శత్రుమధ్య మందు మిమ్మున విడచివెళ్లుచున్నాడను. మీ రైకమత్యులరై యుండుఁడు. దురదృష్టముల నతిక్రమింపగలిగి రనుఖ్యాతి నొందుఁడు. నన్ను నిందింపకుఁడు. ఈనా యంత్యదశయందు, నాకుండు చింతయంతయు నా బిడ్డలకు దూరస్థముగఁ జనిపోవుచున్నాననియే నని నమ్ముఁడు. మీతండ్రి, ఆశీర్వాదములు. నా కౌఁగలింపులను, మీదుస్థితికై వగచు నాకన్నీళ్లను నంగీకరింపుఁడు. దురదృష్టుఁడగు మీతండ్రిని జ్ఞాపకముంచికొనుఁడు.

ఫిజ్జో 13 అక్టోబరు 1815 (Joachim) జొయాచిమ్, అని వ్రాసి, మతగురువును పిలుపించికొని భగవత్కీర్తన గావించి, పీఠమెక్కి, యొకనిమిష మాలయుండిదీలా సాధనముం జూచి నవ్వి, తనభార్యా, బిడ్డల ఛాయాపటముల ముద్దుబెట్టికొని, రొమ్మున గాల్చుమని జెప్పెను. వెంటనే గాల్చిరి. 'జొయాచిమ్‌మూరట్' చచ్చిపడి యుండెను.



అరువదియాఱవ అధ్యాయము.

---

(66)

సైనికులకు సందేశము. సెనట్ సభ్యుల తీర్మానము శత్రురాజుల సభ. టెలిరాండు వాదము. శత్రురాజులకు నెపోలియన్ వ్రాసినయుత్తరము. ఎల్బానుండివచ్చుటకు కారణములు ప్రకటన.

బెట్రిప్రభువుగారివద్దనుండిన సైనికులు బోర్బన్ జండాలను కాళ్లక్రిందవేసి త్రొక్కి, యేకముఖముగ పారిసునకేతెంచి, చక్రవర్తిని దర్శించి వారికి వందనము నర్పించిరి. నెపోలియన్ గుఱ్ఱమెక్కి సైన్యమధ్యమునం బోయి సద్దుజేయకుడని చేసైగ జేసి, అందరినిం జుట్టునుజేర్చుకొని, వారలతో నీవిధమున జెప్పెను.

"సైనికులారా, ఫ్రాంసుజనులు నాయందునెలకొల్పియుండు ప్రేమాతిశయమును, నాపూర్వసైనికులు నన్ను మఱచియుండరనియును, నమ్మి (600) గురు మనుష్యులనుమాత్రమే వెంటదీసికొని యీ ఫ్రాంసుదేశగర్భమునం జొచ్చినాడను. నా యాశాభంగముగాకుండ మీరు వర్తించి నందులకు నావందనములు. మనము జేసియుండిన దంతయుంగలిగిన కీర్తిప్రతిష్ఠలు ఫ్రెంచిజనులకును మీకును జెందవలసియున్నవి. మీరు నాయందు ప్రేమావాత్సల్యత గలిగియుండిరను ప్రతిష్ఠమాత్రమే నాకు జెందియున్నది. బోర్బన్లు సింహాసనమధిష్ఠించుట చట్టసమ్మతమయినది గాదు. అది జనాభిప్రాయములకు విరుద్ధమై, మనహక్కుల భంగపరుపదలచియుండిన, కొద్దిమంది పొగరుబోతులగు ప్రభువర్గము వారికిమాత్రమే లాభకరమైనది. జనులహక్కుల గాపాడఁగలిగిన దీచక్రవర్తి సింహాసనమే. విదేశీయుల

కనువర్తులై యుండు యాప్రభువులఁ దఱిమివేయుటకు దాడి సాగింపనున్నారము. ఫ్రెంచిజాతివారంద రును మాతో నేకీభవించి మామార్గము నవలంబింప నున్నవారు. నేనును, వారును, మీసహాయముమీద నాధారపడి యున్నారము. విదేశీయుల దేశవ్యవ హారములతో మనకేలాటి జోక్యమునుఁ బనిలేదు. మన దేశవ్యవహారములలో లేనిపోని జోక్యముఁ గలి గించికొనువారికి తప్పక ముప్పుగలుగును.''

అని యుపన్యసించెను.

ఇది విని జయజయధ్వనులు జేయబడి పారిసు వీథులందంతట ప్రతిధ్వనించు చుండగ, నెపోలియన్ టులరిన్ భవన సోపానములెక్కి తన సభామందిరము జేరెను. అక్కడకొద్దినిమిషములక్రిందటివఱకునుండిన ప్రభువగు(Louis Stanislas Xavier) 'లూయిస్ యస్ క్సావియర్' గారు, పఱిగెత్తిపోవుటలో, ఆయన యాగదియందుండెనని జ్ఞాపకుర్తులుగ, నొకమూల ఆయన గూర్చునియుండు గొప్పకుర్చీయును, వారి స్వంత కాగితములును, రహస్యకాగితములుగల నొకసంచియు బల్లమీద నుండినవి. నెపోలియన్ గౌరవబుద్ధిచే నొకరి రహస్యకాగితములం జూడనొల్లక తక్షణమె వాటిని కట్టగట్టిం మొహరువేసి వాటి స్వంతదారుడగు యారాజుగారికి బంపించెను. ఒకదుర్మార్గుడు బోర్బన్ రాజువలె బొమ్మను జేసి, అవమానకర మగుస్థితి గనుపఱచుచు, నెపోలియన్ ద్దకుం దెచ్చుటతోడనే గోపించి, దానిని దీసివేయించెను.

అంతట ఫ్రాంసుదేశపటమునుముందుబఱచికొని, ప్రస్తుతమందు సంధిమూలముగ గ్గింపబడియుండు యా ఫ్రాంసుదేశముం జూచి దుఃఖించి, కొంతసేపు, కర్లెకోర్టుగారితో, ప్రస్తుతపరిస్థితులంబట్టి దేశమందు నెమ్మదినెలగొల్ప నావశ్యముగ నేర్పడినదనియు, ప్రస్తుతపరిస్థితులలో దీని నిట్లె యంగీకరింపక విధిలేదనియు, తనరాణి గారికి వ్రాసియున్నట్లును, ఆమె త్వరలో తనను గలియరాగలుగునను మొదలగు విషయములు ముచ్చటించుచుండెను.

నెపోలియన్ రాష్ట్రనెమ్మది గోరుచుండెను. ఇపుడయినను ఫ్రాంసుస్వాతంత్ర ఇతరరాష్ట్రము లంగీకరించునేమో యని యూహించుచుండెను. అయి ప్రభువులు ఏనిమిషమందైన, మిడుతలదండువలె తమసైన్యముల ఫ్రాంసుమీదనడపింప సమర్థులయి, యెల్లల గాచియుండిరి. ఫ్రాంసులోని సైన్యములు విడుదల గాబడియుం

నవి. ఆహారములా లేవు. ఒకవేళ సైన్యములం గూర్చుప్రయత్నము లేమయిన జేయుదమంటిమా దీనినే కారణముగా గొని, శత్రువులు దాడి సాగింతురు. గనుక యీప్రయత్నముల నిలిపి సంధికొరకే యితరరాష్ట్రములవారికి వ్రాయుటయుక్తమని వ్రాయించెను.

నూతనప్రభుత్వ మేర్పఱచి, యుద్యోగముల కనుభవశాలురై ప్రసిద్ధిజెందిన రాజకార్యధురంధరుల నియమించెను.

తాను తిఱుగ పదవి నధిష్ఠించుటకు ముందు జనుల యనుమతులు గనుగొన లయుననియు, బలవంతపఱచెను.

రాచకార్యసభవారు (Council of State) 1815 మార్చి తే 25 దిన తమ నూతనయధికారము నొంది యీవిధముగ నొకడిక్రీని సాదరుజేసిరి. అందులో యీ క్రింద వివరించినసంగతులు మొదలగునవి గలవు.

> "ప్రభుత్వపాలన జనుల జన్మహక్కనియు, సమంతట తాము పాలించుకొను స్వరాజ్యహక్కును, తాము 1789 సంవత్సరములో తిఱుగ రాబట్టికొనిరనియు, వంశపరంపరా యనుహక్కులను రద్దుజేసి, జనప్రతినిధులమూలమున పాలించుకొనుటకై, చట్టసమ్మతమైన ప్రభుత్వము స్థాపింపబడి, జనాభిప్రాయానుసారము, 1799 సం॥ లో నెపోలియన్ బోనపార్టికి యీప్రభుత్వనాయకత్వ మివ్వబడినదనియు, 1802 సం॥ ఆగస్టు తే 2 దిన ఆయనను వారి జీవితాంతము వఱకు, ఆపదవిలో నుండవలయునని దీర్మానింపబడెననియు, 1804 మార్చి తే 18 దిన మహామహులసభవారు చక్రవర్తియని బిరుదునిచ్చి, ఆపదవి వంశపరంపరా వారికుటుంబములోనుండ దీర్మానించిరనియు, యీ మూడువిధానములును 40 లక్షల జనసమ్మతిమీద జరుగఁబడియుండినవనియు, బోర్బనులు పదభ్రష్టులయిన 22 సం॥ లుగా వారిహక్కులు నశించిపోయినవనియు, వారు యీకాలమందు ఫ్రాన్సును బాధించియుండలేదనియు, వారు కొందరుసభ్యులను తమ

వంకకు ద్రిప్పికొని సింహాసనమును తలక్రిందుజేయ బ్రయత్నించిరనియు, నెపోలియన్ సింహాసనవిసర్జన, తత్కాలమం దుండినయుద్ధములు ద్రోహపుకుట్రలవల్ల విధిలేక జేయబడినదనియు, వా రట్లు గావించి, యుండుట అంతఃకలహములను, తద్వారా గలుగగల ప్రాణనష్టముల నాపుటకొఱకేననియు, నెపోలియన్ గారి రాజ్యవిసర్జన, జనుల యంగీకారమునను సరించి జేయబడియుండనందున అది జెల్లదగినది గాదనియు, ఆకారణముచే,యిదివఱకు జనులకును చక్రవర్తిగారికిని యీ యుభయులమధ్య జఱిగియుండిన పవిత్రమగు యొడంబడికె రద్దుగా బడలేదనియు, ఒకవేళ నేకారణమువల్లనైనను, నెపోలియన్ విసర్జన వారి స్వంతవిషయమున కన్వయింపగలిగినను, వారి తదనంతరము సింహాసన మధిష్ఠింప హక్కుగలుగ జేయబడిన వారికుమారుని హక్కులనుగూడ భంగపఱచుటకు నెపోలియన్ గారికి హక్కులేదనియు, (Louis Stanislas Xavier) లూయిస్ స్టానిస్లాస్ క్సావియర్ ఫ్రాన్సుదేశమునకు వచ్చి, సింహాసన మక్రమముగ నాక్రమించెననియు, విదేశీయు లాకాలమందు దేశమందు బ్రబలియుండుకారణముచే, జనులు వారి యభీష్టములంజెప్ప భయపడియుండిరనియు, శత్రుసేనల సహాయముతో తనను సింహాసన మెక్కించినందునకు వారికి వందనములు సమర్పించుచు, జనాభిప్రాయము ననుసరించి జఱుగబడియుండు పై చర్యలన్నియు కల్లోలమువల్ల నావిర్భవించినవని, పైనజెప్పిన వారు తనసింహాసన మధిష్ఠించుకాలమందు జేసియుండు రాజప్రకటన, అశాస్త్రీయమనియు, యిదియునుగాక, ఈయుత్తరువులు, శత్రుసేనలు దేశమంతటనుండి విదేశీయుల పలంకుబడి పూర్ణముగ నున్న కాలములో,

> నిర్బంధముమీఁద జఱుగఁబడియుండుటచే, అవి చెల్ల
> బోఁడనవనియు, అవి జనులమర్యాదకును, గౌరవమునకు,
> స్వాతంత్ర్యమునకు, జన్మహక్కులకును, విరోధమయినవి
> గనుక జెల్లనేరవనియు, శత్రువులచే నెక్కింపబడిన సింహా
> సనమును పునః నెపోలియన్ గా రెక్కుటలో, జనుల
> కుండినపవిత్రమగు పూర్వహక్కులను తిఱుగ స్థాపిం
> చుట తప్ప వేఱుగాదనియు, ఫ్రాంసుదేశ మంగీకరించి,
> గడచిన 25 సం॥ లుగ స్థాపించికొనియుండిన పాల
> నకే తిఱుగి నెపోలియన్ వచ్చియున్నాడనియు,
> అందునకు యీపన్నెండి యధికార్లును ప్రమాణపూ
> ర్వకముగ బద్ధులయి యున్నారనియును, అట్టిబాధ్యతను
> తొలగించు హక్కు జనులకుమాత్రమే గలిగియున్న
> దనియును"

నొగడి క్రొని సాహరు చేసిరి. ఇట్లు సభవారు తీర్మానించినను, తనసింహాసన మధిష్ఠించుటలో, జనాభిప్రాయమును కనుగొనవలయుననని నిర్బంధించినందున, యీవిషయము, సమ్మతుల కోరఁగబడినవి. (Votes) అప్పుడును 10 లక్షలజనులు వారిసమ్మత నిచ్చిరి. ఇట్లుండినను, నెపోలియన్ దోపిడిగాడని శత్రువు లనసాగిరి.

టులరీస్ నగరునకు, నగరమందలి గొప్పమనుష్యులు గుంపులుగుంపులుగ వచ్చియుండిరి. అందులో లోగడ నెపోలియన్‌ను పదచ్యుతి గావించితిమని, దీర్మానించియుండు సెనట్ సభికులు గూడ నుండిరి. వారి నేమియుననక, చరిత్ర యీవిషయమై వ్రాయగలుగునవనియు, తా నాసంగతులు మఱచిపోతిననియుఁ జెప్పి గౌరవించెను.

ఈకాలములోనే, తాను స్థాపించియుండిన బాలికాపాఠశాలం జూచుటకై యకో వెన్ (Ecoven) గ్రామమునకు వెళ్లియుండెను. ఇక్కడ జనిపోయినసైనికుల బిడ్డలు ఆడుచుండిరి. వారు వీనిని తండ్రిగభావించి జూచి సంతోషించిరి.

'వియన్నా'లో సభగూడియుండిన శత్రురాజులు తాము జయించుకొనియుండిన రాష్ట్రవిభాగమందు అనేకకలలుగ పంపకములు గుఱించి, తగవులాడుచుండిరి. ఈవింతఁ జూచుటకు లక్షలకొలదిజనులు వచ్చియుండిరి. 80 వేలసైన్యము లానగరమందుండినవి. 700 రాయబారులు యీచర్చలలో పాల్గొనుచుండిరి. పోలండు, ఇటలి, సాక్సని, రాష్ట్రములపంపకములు గుఱించి, ఆఖరునకు, యొకరిమీఁదనొకరు యుద్ధ

మాడుకొనునట్టి స్థితియేర్పడి, హోరాహోరీగా వాదించుకొనుసమయమందు, నెపోలియన్ 'ఎల్బా' నుండి వెళ్లిపోయెనను వర్తమానమును, యొకభటుడు లార్డు కాసిల్‌రే గారితో (Lord Castle reagh) వచ్చి చెప్పెను. అపుడు 'టెలిరాండు' ఒక నాట్యమునకు బోవుటకై సొగసు జేసికొనుచుండెను. ఇద్దరుమంగలీలు, యీయన వెంట్రుకల జుట్టుచు, రంగువేయుచు నుండిరి. ఇంతలో ఆయన మేజకోడ లొకచిన్నది, యొకజాబును పఱుగెత్తుతు తెచ్చియిచ్చినది. కవరుమీద 'రహస్యము పైగాతొందరలో' (Secret and in haste) అని వ్రాయబడి యుండినది. టెలిరాండు దాని నామెచేతికే యిచ్చి జదువమనెను. ఆమె చదివి "భగవంతుఁడా! బోనపార్టి యెల్బానుండి వెళ్లినాడు!" నాట్యముగతి ఏమి! అనెను. మంచిది పర్వాలేదు. నీనాట్యము జఱుగును." అని చెప్పెను.

వియన్నానగరునందు జఱుగు నాట్యమధ్యలో, ఫిరంగిగుండు పడిననుగూడ, నెపోలియన్ వచ్చుచున్నాడన్న మాటవలన గలుగగల భయకంపములు గలిగియుంజాలవని 'ఆలిసన్'గారు జెప్పియున్నారు.

నెపోలియన్ యేమార్గమున ఎక్కడదూకునో యని, యొకరికిం దెలియక, అయిదురోజులవఱకును, మాఱుసమాచారము దెలియకపోవుటచే, కలవరపడుచుండిరి అన్ని వేడుకలు, నాట్యములు, సంతోషములు, మాయమయిపోయి, యూరపుఖండమంతయు, యీయొక్క మనిషినిఁగూర్చి భయపడసాగినది. ఎక్కడనో, మధ్యధరా సముద్రపుటలలో తేలాడుచు, ద్రవ్యహీనుడై, సైన్యహీనుడై, ఆయుధహీనుడై ద్వీపాంతరవాసస్థుడగు యొకమానవుని నామమహాత్మ్యము, అఖండ యూరపుదేశ మందలి మూర్ధాభిషిక్తులను, సైన్యములను, వణకింపగలిగి యుండెను. చూడుడు.!

మార్చినెల తే ౫ దిన, నెపోలియన్ జయవంతముగ, జనోత్సాహసముద్ర మహాతరంగములలో, పారిసు జేఱినాడనువార్త వచ్చినది. శత్రుమండలివారు తక్షణమే సభజేసిరి. ఫ్రాంసుజనులయందు కోపావేశులయిరి. అయితే జనాభిప్రాయమున కెదిరించి ప్రయోజనముఁ లేదనుకొనిరి. బోర్బన్ల రాజులుగఁజేయుట నిష్ప్రయోజన మనిరి. ఆఖరునకు పోలండును పంచికొనినట్లు, ఫ్రాంసును బంచికొనుటో, లేక తమ యిష్టమగు శక్తివంతుడగు నొకప్రభువును యేర్పాటుజేయుటో, యుక్తమనుకొనిరి యుద్ధములతో విసిగియున్నాననియు, తానింక యుద్ధమాడజాలననియుం, ఆస్ట్రి చక్రవర్తి జెప్పెను బోర్బన్ల పక్షవాదియగు 'టెలిరాండు,' యెట్లయిన

మాడి, ఫ్రాంసుజనుల జయించుడని గోరుచుండెను. మార్చి తే 13 ది వచ్చినది. ఈదినమం దేదోయొక కడపటితీర్మానమున కొచ్చున ట్లనుకొనియుండిరి. అప్పటి సారాంశ మిట్లుండినది.

1. పోలాండుమాదిరి ఫ్రాంసును ఖండించి విభజింపవలసినదేనా?
2. లేక, మన కనుకూలుడును, బోర్బనులకంటె శక్తివంతుడును పలుకుబడి గలవాడును, యగు బొర్నదొట్టివంటివానిని యేర్పఱచుదమా?
3. లేక, బోర్బనులనే తిఱుగ సింహాసన మెక్కింపవలయునా?

అనుహాంశములు తీర్మానింపబడవలసి యుండెను.

ఫ్రెంచిజనుల స్వాతంత్ర్యతనుగురించిగాని, వారి ప్రభువు నేర్పాటుజేసికొనుట యందు వారికుండు హక్కులనుగురించిగాని, ప్రస్తాపనే లేదయ్యెను. టెలిరాండు, యారాత్రియంతయు యీ విషయమునుగురించి యాలోచించికొని, మఱునాడు సభకువెళ్లుచు, తన మేనకోడలితోడను తన కార్యదర్శి (సెక్రటరి) తోడను, యిట్లు జెప్పివెళ్లెను.

> "మిమ్మున సంకటముతో విడిచివెళ్లుచున్నాడను.
> కడపటిప్రయత్నముం జేయుదును నాప్రయత్నము
> విఫలమయ్యెనా, ఫ్రాంసును గోలుపోవుటే గాక,
> నాకుఁగాని, బోర్బనులకుఁగాని, నిలువ నీడయుఁగూడ
> నుండబోదు. సభావిషయ మగుసంగతులు యామంది
> రముఁదాటి బయటఁ బోగూడదు. గనుక నేను మనిషిచే
> కబురంపజాలను నాబండి వచ్చునప్పటికి మీరు కిటికి
> వద్ద నుండుడు. ప్రయత్నము విఫలమయ్యెనా, బండి
> గవాక్షములు మూసికొని యుందును. సఫలమయ్యెనా,
> యొకతెల్లకాకితముచు నాజేతం బట్టికొని, బండిగవాక్ష
> ములగుండ యాడించుదును."

అని జెప్పి వెళ్లియుండెను.

ఆదినము ఉదయప్రభృతి, విశేషబ్రొద్దు బోవఱకును సభ గూడియుండిరి, టెలిరాండుగారివాదన ప్రాముఖ్యత వహించినది. ఆ యన, ఫ్రాంసుదేశము, పంపకార్హ మయినది గాదనియు, అట్లు జేయుటగే ఫ్రాంసు కోపావేశమున [illegible] మీ[illegible] [illegible]

వలసివచ్చుననియు, వంశానుగతముగ వచ్చుచుండురాజులను దొలగింపగూడదనియు. అట్లు జేయుటచే మీమీరాజ్యములకే వందరాగలదనియు, ఫ్రాన్సును బంచికొంటిరేని. యది జాతీయద్రోహ మగుననియు, బోర్బన్ల దొలగించితిరేని, యది సర్వసింహాసన-ద్రోహ మగుననియు ఖండితముగ వాదించి, ఫ్రెంచిజాతినుండి 'నెపోలియన్'ను విడ బఱచి, నెపోలియన్ మీదమాత్రమే పగసాధించి, ఫ్రెంచిజాతివారికి నెమ్మదిగలిగి చుట యుక్తమయినమార్గమని, ప్రబలముగ వాదించెను. ఈవాదనకు శత్రుమండ యంగీకరించి యీక్రిందివిధముగ నొకడిక్రిని సాదరుజేసిరి.

> "నెపోలియన్ 'ఎల్బా' నుండి దప్పించికొని ఆయుధములతో ఫ్రాన్సులోనికి వచ్చియున్నందున, మిత్రమండలిప్రభువులు జనక్షేమముకొఱకును, తమ గౌరవభంగముగాకుండ రక్షించికొనుటకును, యీక్రిందితీర్మానమునకు విధిలేక రావలసినట్లేర్పడినది.
>
> ఎల్బాద్వీపములో నుండవలసినట్లు జేసికొని యుండు యొడంబడికెను దప్పిపోయినందున, నెపోలియన్, ఆయన ప్రాణరక్షణహక్కును బోగొట్టికొని యున్నవాడు. ఫ్రాన్సుప్రభుత్వమును తాఱుమాఱు జేసి, దానిని బ్రష్టపఱచు నుద్దేశముతో, ఫ్రాన్సునకు వచ్చియుండుటచే, చట్టములు తనకు రక్షణ నొసగ జాలకుండునట్లు జేసికొని యున్నవాడు. గనుక యట్టి వారితో సంధిగాని, యుద్ధమాపుదల యొడంబడికె గాని యుండజాలవు.
>
> గనుక 'నెపోలియన్ బోనపార్టి' యేవత్తు నాగరికజనసంఘముల సంబంధమునకుఁ దూరస్థుడయి యున్నవాడు. గనుక ఆయన, శత్రువుగను, ప్రపంచ యల్లరిగాడుగను, భావింపబడినందున, ఆయనమీద యితరు లెవ్వరైనను బహిరంగముగ బగదీర్చికొన నర్హులయియున్నారని, యిందుమూలముగఁ దీర్మానిం చడమయినది."

ఈవిధముగఁ దీర్మానించి, కట్టకడపటివఱకును అందరును తమతమ శక్తి నంతయుఁ ధారవోసి, జనులచే నంగీకరింపబడియుండు యా ప్రభువును హత మొనర్పఁ బ్రమాణములం గావించికొనిరి. ఈడిక్రిని, ఆస్ట్రియా, స్పెయిన్, ఫ్రాన్సు, ఇంగ్లండు, పోర్చుగల్, రష్యా, ప్రష్యా, స్వీడన్ రాష్ట్రములవారు దస్కతులం జేసి యుండిరి.

ఈరీతిగ నేకమానవునిమీదికి యింతమందిరాజులు యేకకాలమందు పైబడ నుండిరి. వీరీవిధమున 10 లక్షలసైన్యములఁ సమగూర్చిరి. ఇంగ్లండు నావికాదళము, ఫ్రాన్సునుఁజుట్టికొని నెపోలియన్ పాఱిపోకుండఁ గాచియుండెను బ్రిటిషు పార్లమెంటువారి తృప్తికొఱకుమాత్రము, ఫ్రెంచిజాతివారు, వారిప్రభువుల నేర్పఱచుకొనుటలో తాము జోక్యము పుచ్చుకొన దలంపులేదని, ఇంగ్లండువారు బ్రకటించికొను చుండిరి.

ఇవ్విధమున శత్రుమండలి యుద్ధమునకై యత్నించుచుండగ, నెపోలియన్ సంధికై బ్రయత్నించుచుండెను. జర్మనిగుండ శత్రుసేనలు ఫ్రాన్సుయెల్లల వచ్చుచున్న పుడును, ఫ్రెంచినావల, నింగ్లీషువారు, అగుపడినవాటినెల్ల బట్టికొనుచున్నపుడునుఁ గూడ, యుద్ధబాధలనుండి యూరపును దప్పించుటకై. నెపోలియన్ సంధికై యత్నించుచుండెను. పారిసులోని ఆస్ట్రియారాయబారి, నెపోలియన్ పారిసు జేఱుటతో డనే వెడలిపోయెను. ఆయన బోవునపుడు, నెపోలియన్ తనభార్య కొకయుత్తర మిచ్చియుండెను. అది ఆస్ట్రియాచక్రవర్తిగారిచేతి కివ్వబడినది నెపోలియన్ తన భార్యను బిడ్డను యెట్లయిన రప్పించుకొనుసేమోనని, యా మాతాశిశువుల తననగరు నకు బంపించి, యామెమీద గాపుంచెను. భర్తగారిమీద యనురాగములేకుండ జేయుటకై, నెపోలియన్, అనేకమంది సుందరవతులగు స్త్రీలోలుడైయున్నాడని గల్పించిరట. నెపోలియన్ సంధికొఱకుబంపు రాయబారములు తమకు జేఱకుండునట్లు జేసియుండిరి. నెపోలియన్, తనకుమార్తెయగు 'హర్టెంసీ'ని రష్యాచక్రవర్తివద్దకు రాయబార మంపినందునకు ఆయన తనవలన ప్రయోజనము లేదనియెను. అంతట తనఅన్నగారగు 'జోసఫ్' గారి నంపినను ప్రయోజనము లేదయ్యెను.

ఆఖరున సంధి నభిలషించి యీ క్రిందియుత్తరమును వ్రాసి ఆస్ట్రియా, రష్యా, ప్రష్యా మొదలగురాజులకు నలుగురివద్దకు ప్రత్యేక రాయబారుల నంపియుండెను.

"ప్రభో, అన్నగారు,

పారిసు

1814 సం॥ ఏప్రిల్, 4 ది.

గడచినమాసమందు నేను ఫ్రాంసుతీరముం జేఱుటయు, పారిసు బ్రవేసించుటయు, బోర్బన్‌లు వెళ్లియుండుటలు మీకుం దెలిసియుండవచ్చును. ఈవిషయముల నిజస్వభావము యిప్పటికి, ఏలినవారికి దెలిసియుండగలదు. తమహక్కులను తమకర్తవ్యములం దెలిసిన యొకగొప్ప జాతీయోద్యమమగు సర్వజనాభిప్రాయమే దీనికిం గారణము. బలవంతముగ నేర్పరుపబడిన ప్రభుత్వము వారికి రుచింపదయ్యెను. బోర్బన్‌లకు, జనులయం దభిమానముగాని,మర్యాదగాని లేకుండినది. గనుక, ఫ్రాంసు, వారినుండి విడిపోదలచినది. నేను సర్వము సన్యసించి, చూడదలచిన యీసామ్యప్రయత్నము విఫలమయినది ఫ్రాంసు తమవిముక్తికొఱకు న న్నాహ్వానించినందున, నేను తిఱుగ వచ్చినాడను. నేను ఫ్రెంచినేలమీద యడుగుపెట్టిన చోటినుండి, నన్ను, నా జనులప్రేమయే నా రాజధానిగర్భమునం జేర్పగలిగినది. వారు నాయందు జూపియుండుప్రేమకు ప్రతిగా, వారికి శాంతినెమ్మదుల నివ్వవలయునని నాయభీష్టము. ఫ్రెంచివారి క్షేమలాభములకు, చక్రవర్తి సింహాసనపునరోద్ధారణే, యావశ్యకము. ఆమూలముగ, సర్వ యూరపుదేశములకును నెమ్మది గలుగగలదని నమ్మెదను. వివిధజాతీయరాష్ట్రములకును, వారివారి వంతులప్రకారము, చాలినంత కీర్తిప్రతిష్ఠలు రాగలిగినవి అదృష్టమందలి మార్పులచే, సమయానుకూలముగ, చాలినన్ని జయాపజయములును గలిగినవి. ప్రభువులందరు బ్రవేసింపగల మిక్కిలి కీర్తివంతమగు మఱియొకరంగస్థల మిపు డెదురు జూచుచున్నయది. అందులో ప్రపంచమునకు గొప్పయుద్ధముల ప్రద

ర్పింప జేసినయనంతరము, వారివారి శత్రుత్వముల మఱచి, ఆయాదేశములలో, నెమ్మది నెలగొల్పుటయందు, ఒకరి నొకరు మించ ప్రయత్నించుటే మిగుల హర్షింపదగు విషయము"

"ఫ్రాన్సు ముఖ్యోద్దేశమగు నీయభిప్రాయమును బహిరంగపఱుప గర్వపడుచున్నయది. వారికి తమస్వతంత్రతయం దెట్టి యభిమానమున్నదో, ఇతర జాతీయస్వాతంత్ర్యమందును, అట్టిగౌరవ మున్నయది. ఏలినవారి స్వాభీష్టములును, అట్లనేయుండునని దలచితిని. అప్పుడు దేశము చిరకాలము నెమ్మదినొంది యుండగలదు మఱియు నాయారాష్ట్రములందలి న్యాయపాలనలే మనయెల్లల గాపాడగలవు."

నెపోలియన్.

యీాయుత్తరముల గొంపోయెడు రాయబారులలో నొకరిని 'స్ట్రాస్‌బర్గు' దాటి పోనివ్వరైరి. ఇటలికి బంపిన నొకరిని 'ట్యూరిన్' దాటి పోనివ్వరైరి. జర్మనికిఁ బోవుచుండినయొకరిని మెయిన్‌సుదాటి పోనివ్వకుండిరి. ఈవిధముగ నెపోలియన్ వ్రాసియుండుయుత్తరములగూడ వా రంగీకరింప నిష్టపడరైరి. సర్వదేశములు యుద్ధసన్నాహముల నుండిరి.

ఇట్లు జేయుచు, నెత్తురుదాహకుడగు నెపోలియన్ సంధికి రాడనియు, సర్వదా యుద్ధమే గోరుననియు, యెన్నెన్నియో దోషారూపణలం జేసి, పత్రికలు, కరపత్రముల నచ్చొత్తించి, వేనవేలుగ బంచిపెట్టుచుండిరి. సంధికొరకు జేయబడినప్రయత్నము విఫలమయినందున, విధిలేక సైన్యములఁగూర్చికొని తిఱుగబడుయావశ్యత యేర్పడినది.

నెపోలియన్ జూన్ నెల తే 1 దిన 'చాంప్‌డిమారెస్' అనుచోట పునః పట్టాభిషిక్తుఁ డయ్యెను. ఆనాడు పురజను లభిమానపత్రము నొసంగిరి. అందునకు, నెపోలియన్ తనసర్వమునకు, జనులకును సైన్యములకును ఋణపడియున్నానను మొదలగు సంగతులతో జవా బిచ్చియుండెను. అందునకు సర్వజనులును సంతోషించిరి. జయధ్వనులం జేసిరి.

ఇప్పుడు సర్వము సిద్ధము జేసికొనవలసి యుండెను. వ్యవధి చాలదయ్యెను. కాల మతితీవ్రముగ గడచిపోవుచుండెను. బెల్జియందేశమందు శత్రుమేఘములు గూడు గట్టుచుండెను. గనుక ప్రభుత్వ పాలనాపద్ధతుల సవరించుటకుగాని, మఱియే యుపయోగకార్యములకుగాని, కాలము వెచ్చించుటకు చాలినంత లేదయ్యెను.

శత్రుకోటి సాదరు గావించియుండు తీర్మానమునకు ప్రతిగా, నెపోలియన్ యీక్రింది జవాబును వ్రాయించి యూరపుఖండరాజులకు దెలియ పఱచెను.

ఫాంటెన్‌బ్లోసంధి మిత్రమండలివారిచే నిరాదరించబడినది.

(1) చక్రవర్తినికిని యామె కుమారునకును రహదారీలిచ్చి రక్షకభటుల నిచ్చిపంపెదమని వాగ్దానమొనర్చియు, యాప్రకారము జరిగింపరైరి. కష్టదినములలో భార్యాపుత్రాదుల సమక్షముచేనయిన కొంత మనశ్శాంతినొందుటకు, యెంతటి ధైర్యవంతులుగూడ నభిలషించుట సహజమయియుండగ, భర్తనుండి భార్యను, తండ్రినుండి కుమారుని ఎడబాటు గావించిరి.

(2) నెపోలియన్ యొక్కయు వారికుటుంబముయొక్కయు, సేవకావళియొక్కయు ప్రాణముల గాపాడెద మనిరి. అట్లుండియు, ఫ్రెంచిరాజుల కండ్లముందర, ఆయనను, ఆయనతమ్ములను, వారిభార్యలను హత్యగావింప హంతకసమూహముల నేర్పాటు జేసిరి.

(3) ఫర్మా, ప్లసెంటియా, (Parma, Placentia) రాష్ట్రములను, రాణిగారికిని ఆమెపుత్రునకును వారివారసులకు నిచ్చెదమని కాలము జరిపి, యావల నిరాకరించి హరించిరి.

(4) యూజినికి ఫ్రాంసునుండి సరిఅయిన శిబ్బంది నిచ్చెదమని నిరాకరించిరి.

(5) నెపోలియన్ వద్దనుండిన ధైర్యవంతులగు సైన్యములకు జీతములిచ్చెదమని యివ్వరైరి.

(6) చక్రవర్తిగారికుటుంబమునకు సంబంధించిన స్థిరచరసొత్తులు గాపాడెదమని, ఆవల సర్వము హరించిరి.

7. చక్రవర్తికి సం॥ 1-కి 25 లక్షల ఫ్రాంకులను, ఆయన కుటుంబమునకు 25 లక్షల ఫ్రాంకుల నిచ్చెదమనిరేగాని యివ్వరైరి. జినోవా, ఇటలీలోని బ్యాంకులు దయయుంచి 6 కోట్లు ఋణమిచ్చియుండనియెడల, తన రక్షకభటులనుఁగూడ నిలిపివేయవలసివచ్చునట్టి దౌర్భాగ్యస్థితికి ఆయనను దెచ్చియుండిరి.

8. ఎల్బాద్వీపమును సర్వహక్కులతో నిచ్చియుండియు వియన్నా కాంగ్రెసునందు దానినిఁ దొలగింపఁ దీర్మానించిరి. భగవత్కటాక్షము సహాయపడి యుండనియెడల, నెపోలియన్ ప్రాణములకును, స్వేచ్ఛకును, భంగపర్చుప్రయత్నములు యీూరపు జూచియుండును. ఆయనను సెంట్ హెలీనాలో ఖయిదున నుంచదలచిరి.

ఈవిధముగ మిత్రమండలి యొడంబడికె దప్పిపోయి, వారి మానప్రాణముల కపాయస్థితికి దెచ్చియుండగ, నెపోలియన్ జేయవలసిన దెద్ది? అవమానదూషణల కోర్చియును, యీ యొడంబడికెషరత్తులుగూడ జరుపక దప్పినపుడును, యీవిధముగ భార్యాబిడ్డల, సేవకుల దురదృష్టములపాలు గావించి, తాను, తనకు వారేర్పరచు యన్యాయగతికి లొంగియుండవలసినదేనా?

ఇదియునుంగాక, 25 వత్సరములుగ యుద్ధమాడి సంపాదించియుండు ఫ్రాంసుదేశములను లాగుకొంటిరి. జనులక్షేమార్థమయి నెపోలియన్ సింహాసనము త్యజించియుండెనేగాని వేఱుగాదు. చట్టముల నాశన మొనర్చిలిరి. ఫ్రాంసు అల్లరిదేశమని ప్రకటించికొంటిరి. జనుల యభీష్టముగాని యనుమతిగాని లేనిదే యొకప్రభుత్వమును వారినెత్తినం బెట్టితిరి. సైన్యముల వెళ్లగొట్టితిరి. అధికార్ల ఖయిదుననుంచితిరి. ఇట్లెన్నిమార్గములనో బగ దీర్చికొంటిరి. సైన్యముల కివ్వబడుజీతములు మనవర్తులను నిలిపితిరి. యీ మొదలగు అన్యాయ అకృత్యముల జరిగించితిరి. పూర్వ యక్రమప్రభుత్వమునే మఱల స్థాపించితిరి. మతవిరోధములు తిఱుగ ప్రారంభమయినవి. నెపోలియన్ జను

లచే నెన్నుకొనబడి ప్రభువుగ గౌరవింపబడుచుం డెను జనులు స్వేచ్ఛాసమానత్వముల కలవాటుపడి యుండిరి. ఇపుడు కొందరు ప్రభువులక్రింద జనులు బానిసలుగ నుండవలసినట్లు పునః దటస్థించినది.

ఇట్టిపరిస్థితులలో నెపోలియన్ ఎల్బానుండి రావలసివచ్చినది. ఆయన యుద్ధమెన్నడును గోరి యుండలేదు. 700 మయిళ్లు ఒంటరిగా, నిరాటంకముగ దేశమధ్యమున బ్రయాణము జేసివచ్చి బోర్బన్లు విడచి పాఱిపోయిన సింహాసనమును సర్వజనసమ్మత ముగ తిఱుగ నధిష్టించెను. ఇందేమితప్పు? చక్రవర్తి యీఫ్రాన్సు దేశబంధవిముక్తికరుడెంచియున్నవాడు."

అను మొదలగుసంగతులతో ప్రకటించియుండెను.



అఱువదియేడవ అధ్యాయము.



(67)

యుద్ధప్రయత్నము. వెల్లింగ్‌టన్ బ్లుచర్ శిబిరములు. నెపోలియన్ వ్యూహము. విఫలము. వెల్లింగ్‌టన్ నిరాధారస్థితి. వాటర్లూ యుద్ధము అపజయము. పారిసునకు రాక.

యుద్ధసన్నాహముల జేయుటయందు ఒకనిమిషమయినను వృథాపుచ్చగూడకుండెను. సర్వప్రయత్నములం జేసి రెండులక్షల యెనుబదివేల సైన్యముల జేర్పగలిగెను. అయితే యిందులో లక్ష యిఱువదివేల సైన్యములమాత్రమే దీసికొని ఫ్రాన్సు యెల్లలకుఁ బోయి పైనవచ్చెడు 10 లక్షల శత్రుసైన్యముల దాకనెంచెను. శత్రుసైన్యములన్నియు పారిసుమీదికే ప్రయత్నపడి వచ్చుచుండిరి. రష్యాసేనానియగు 'స్వార్‌ట్‌జన్‌బర్గు' రైన్‌నదీతీరమందు రెండులక్షల అఱువదివేల సైన్యములతోడను, బ్రస్సల్సు (Brussels) వద్ద వెల్లింగ్‌టన్, బ్లుచర్, (Wellingtom, Blucher) రెండు లక్షలసైన్యములతోడను విడిసియుండిరి. ఇవిగాక రెండులక్షల రష్యన్‌సైన్యములు జర్మనిదేశమధ్యనబడి వచ్చుచుండినవి. ఇంతేగాక ఆల్‌ప్స్‌పర్వత పాదభాగమందు ఆస్ట్రియా, అఱువదివేలసైన్యములతో ఫ్రాన్సులో జొఱబడ గాచియుండినది. మఱియును విధిలేక అయిష్టముతో స్విట్‌జర్‌ల్యాండు ముప్పదివేలసైన్యముల ఫ్రాన్సు మీదికై బంపియుండెను. ఇంగ్లండు యుద్ధనావలు, ఫ్రాన్సుతీరమందు జెప్పరాని యల్లరుల జేయసాగినవి. చూడుడు! ఇంతమందిరాజులు యిట్టి మహాసైన్యములతో ఏకమానవునిమీదికి దండు వెడలియుండిరి.

ప్రపంచాతీతమై మహదాశ్చర్యకరమగు ధైర్యసాహసములతో నెపోలియన్ యింతమంది నెదుర్కొనవలసి వచ్చినది. ఆయన యేకాంగిగ నుండెను. జోసఫయిన్ జనిపోయియుండినది తనభార్యయు, పుత్రుడును శత్రురాజులచేతుల నిర్బంధావాసులుగ నుండిరి. 'యూజిని' పదభ్రష్టుడై మామగారగు బవేరియారాజుగారి చెఱసాలలో

నుండియుండెను. 'మూరట్' ప్రతిగంటలోను తనను గాల్చుదురనుభీతితో మాఱువేషముతో దిఱుగుచుండెను. నెపోలియన్, ముఖ్యసేనానాయకులగు 'లాన్నెసు', 'బెస్సిరస్', 'డ్యూరక్' గార్లు జనిపోయియుండిరి నాయకుడగు 'బెర్తియర్' తనపూర్వయజమానియగు నెపోలియన్‌ను జూడవెఱచి బోర్బన్‌లతోగూడ తానును బోయియుండెను. 'మూర్మంట్' ద్రోహియై గెంట్‌నగరమందుండి యుండెను 'మెడొనల్డు' మేకడొనల్డుగార్లు వారికర్తవ్యము ననుసరించి బోర్బన్‌లక్రింద నుండియుండిరి. 'నే' అప్రమాణికుడై, తనయవమానమునకు సిగ్గుపడి ఖిన్నుడై పరువుప్రతిష్ఠల బోగొట్టికొని యుండెను.

ఇట్టిస్థితులలో రెండేమార్గములు గన్పట్టుచుండినవి శత్రువులను, ఫ్రాంసుదేశము గుండ రాబట్టి, తన స్వల్పసైన్యముల పారిసువద్ద నుంచికొని అక్కడ యుద్ధమాడి యిటో అటో తీర్మానించికొనుటో, లేక, దేశఎల్లల సమీపించి, యకస్మాత్తుగ శత్రుసేనల మీదంబడి, వారిని సంధిజేసికొనునట్లు బలవంతపఱచునంతటి స్థితికిదెచ్చుటో, అను రెండు హంశములుమాత్ర ముండియుండెను. ఇవి రెండును కష్టతరములే. అయినను, రెండవది తక్కువ కష్టమయినదిగ దోచెను. కనుక, బెల్జియంలోనుండిన వెల్లింగ్‌టన్, బ్లుచర్ సైన్యముల దాకి వారికి సహాయ మొచ్చులోపల వారిని నాశనపరచ దలంచెను

జూన్ తే 11 ది రాత్రియంతయు తగునుత్తరువుల నిచ్చుటయందును, తన మంత్రులకు వ్రాయించుటయందును గడపియుండెను. మంత్రులను వదలి శెలవుదీసికొనుచు నీక్రిందివిధమున జెప్పి వెడలియుండెను.

> "ఈరాత్రి నేను వెళ్లుచున్నాడను. మీరు మీ కృత్యములం జేయుడు. సైన్యములును నేనును మా కృత్యముల మేము జూచికొందుము. మీ రైకమత్యముతోడను, పట్టుదలతోడను, శక్తివంతముగను బని జేయుడని జెప్పుచున్నాడను. పెద్దమనుష్యులారా! స్వతంత్రత, కట్టుబాట్లనునవి విచ్చలవిడి, యరాజకత్వములుగ మాఱకుండునట్లు జాగ్రతగ గనిపెట్టియుండుడు. ఐకమత్యతమీదనే, మనజయ మాధారపడియున్నదని మనసులో జ్ఞాపక ముంచికొనుడు"

అని చెప్పివెళ్లెను.

తే 12 ది తెల్లవారుఝామున మూడుగంటలకు టులరిస్‌భవన సోపానములం దిగి వచ్చి, ప్రక్కనయుండు కలెన్‌కోర్టు చేతింబట్టికొని, దుఃఖగంభీరములతో

"కర్లెక్ కోర్టు, నీకు శుభమగుగాక. మనకు జయమో, లయమో, తీర్మానింపగల సమయ మాసన్నమయినది." అని యనెను. సోపానములన్నియుం దిగివచ్చి యొక నిమిష మానగరు నట్టెదిలకించి, బండినెక్కెను. ఆనాటిపగలును రాత్రియు 150 మైళ్లు ప్రయాణము జేసి, తే 13 ది ఉదయమునకు అవెస్‌నెస్. (Avesnes) గ్రామము వచ్చిచేరెను. ఇయ్యది ఫ్రాన్సుచివరన యెల్లమీద నుండియున్నది. ఇక్కడికి సర్వ సైన్యములును వచ్చి గలియున ట్లేర్పాటు జేసియుండెను. ఎంతత్వరగ శత్రువులందాకిన, జయమంత సులభసాధ్యముగ నుండినది. కడకు కొన్నిగంటల యాలశ్యముమాత్ర మయినను అపజయము గలిగింప సమర్థమయి యుండెను.

అక్కడజేఱియుండిన సైన్యములు నెపోలియన్‌ను జూచి జయధ్వనులం జేసిరి. అక్కడికి చాయ నుత్తరదిశయందు 50 మయిళ్లదూరమందు, వెల్లింగ్‌టన్, బ్లుచర్ సైన్యములు, మార్గమున వచ్చుచుండిన రెండులక్షల రష్యాసేనలకొఱకు గాచియుండి శిబిరమం దప్రమత్తులయి యుండిరి.

నెపోలియన్ అక్కడజేఱిన యొకగంటలో, సైన్యములు గదల నారంభించినవి. ఈసైన్యములు పలుమార్గములం బోయి, 'అవెస్‌నెస్'కు 35 మయిళ్లలోనుండు 'చార్లరాయ్' (Charleroi) నకు, ఫలానాగంటకు జేఱవలయునని యుత్తరువు జేసెను. 'జనరల్ బోర్మంట్' అనువానిక్రింద కొన్నిసైన్యము లుండినవి. ఈయన మొదట బోర్బన్‌లపక్షమందుండి, నెపోలియన్ యెల్బానుండి తిఱుగ వచ్చినతరువాత, ఇంపీరియన్‌గార్డు నాయకత్వ మివ్వమని ప్రార్థించి యుండినవాడు. ఈతనిని నెపోలియన్ నమ్మడయ్యెను గాని, 'నే' యొక్కప్రార్థన నిరసింపలేక యీాయనను నాయకునిగ జేసియుండెను. ఈదుర్మార్గుడు నెపోలియన్‌స్థితి అపాయసహితముగ నున్నదని, నీచుడై, విడనాడి, ద్రోహియై సంధి రాయబారివలె శత్రుశిబిరముం జేఱి, చక్రవర్తిసైన్యములు, సన్నాహములు, కదలుటలు, వ్యూహములు మొదలగు యుద్ధమర్మములన్నియు శత్రువులకు వెలిబుచ్చెను.

ఈవర్తమానమును నెపోలియన్ తన సహజశాంతముతో విని యూరకుండెను. ఈద్రోహిని శత్రునాయకుడగు బ్లుచర్ గౌరవించెను. బోర్బన్‌లు బహూకరించిరి. ఈద్రోహముచే నెపోలియన్ తనవ్యూహముల మార్చికొనవలసి వచ్చెను. మార్షల్ 'సౌల్ట్' (Souht) గూడ పూర్వము బోర్బన్‌లపక్షమునుండి వచ్చినవాడు. వీనిని సైన్యములు నమ్మకుండిరి. నెపోలియన్ వీనిని నిర్దోషియని జెప్పుచుండెను.

తే 14 ది సాయంత్రమునకు నెపోలియన్ చార్లరాయి సమీపమున కఱుదెంచి యుండెను. అక్కడ 10 వేల ప్రష్యన్‌సేన లుండినవి. తే 15 ది వుదయమున నే

వారిందాకి యోడించి, చార్లరాయిని స్వాధీన పఱచికొనెను. శత్రువులు రెండు వేల మంది హతులయి వారి ప్రధానసైన్యములం జేరబోయిరి వారిసైన్యములు అక్కడికి ముప్పదిమయిళ్లదూరమున నుండు బ్రస్సల్సులో నుండినవి ఈచార్లరాయ్ గ్రామము నకు 10 మయిళ్లదూరమందు బ్రస్సల్సుకు బోవుమార్గమందు క్వాటర్‌బ్రాస్ (Quatre-Bras) అనుగ్రామ మున్నయది. [బ్రస్సల్సుకు దక్షిణదిశయందు ఆగ్నేయ మూలన, 'నామూర్' యున్నయది. ఈ రెంటికినిమధ్య క్వాటర్‌బ్రా సున్నయది చదువరులు బెల్జియందేశపటమును చూడనగును]

బ్రస్సల్సు

వాటర్లూ

క్వాటర్‌బ్రాస్

నామూర్

క్వాటర్‌బ్రాస్‌వద్ద రెండుమార్గములు + ప్లసు గుర్తుమాదిరి యెదురుగలియుం టచే దీనికీపేరు గలిగినది. నలువదివేలసైన్యముల దీసికొని పోయి, ముందు యాకా టర్‌బ్రాసును యాక్రమించి యుండవలసినదిగ మార్షల్ 'నే' గారి కుత్తరువు జేసి పంపెను.

"అక్కడ నీసైన్యమంతయుం గూర్చుము. రక్షక స్థానముల గట్టింపుము. ఈ నిమిషముననే గదలి, సగమురాత్రికయినను స్వాధీన పఱచుకొంటివేని యెట్టి ప్రబలసేనలనైన నెదిరింపవచ్చును."

అని చెప్పిపంపెను.

'జనరల్ బ్లుచర్' సాంబర్, మ్యూస్ అను రెండునదుల సంగమస్థానమగు నామూర్‌కోటయందు సైన్యములతో వచ్చియుండెను. పైజెప్పిన క్వాటర్ బ్రా దీసికొనియుండినయెడల బ్రస్సల్సులోని 'వెల్లింగ్‌టన్' క్రిందనుండు లక్షసైన్యముం కును బ్లుచర్ క్రిందనుండు లక్ష ముప్పయివేలసైన్యములకును సమావేశమగుటకు లే మధ్యయుద్ధు యేర్పడియుండును.

నెపోలియన్ కొద్దిసైన్యమును వెనుకనుంచి, తక్కినవారితో బ్రస్సల్సు నుండు వెల్లింగ్‌టన్ సైన్యముల దాకి నఱకివేసి, ఆవల నామూరునందుండు 'బ్లుచర్ పని బట్టదలచెను. అప్పుడు, బెల్జియన్‌లు వచ్చి నెపోలియన్‌తో జేఱగలుగు

దలంచియుండెను. బలవంతముగ శత్రుపక్షమునం జేఱియుండు సాక్సని, హంగేరి, పోలండు రాష్ట్రములసైన్యములు, తనపక్ష మవలంబించునని జెప్పియుండెను.

జూన్ నెల తే 15 ది సాయంత్రమువఱకును, నెపోలియన్ వ్యూహము లన్నియు జయప్రదముగ నుండినవి. 'నే' క్వాటర్‌బ్రాసును స్వాధీనపరచికొని యున్నాడనని వర్తమాన మంపియుండెను దానిని నమ్మి తే 16 ది యుదయముననే బయలుదేరి నామూర్ క్వాటరు బ్రాసుమధ్యనుండు 'లిగ్ని' మార్గమున నడచుచుండగ, నకస్మాత్తుగ వెల్లింగ్టన్ సైన్యముల గలియబోవుచుండు 'బ్లుచర్' సైన్యము లగుపడినవి. ఆ దుర్మార్గపుద్రోహియగు 'బోర్మంట్' యిక్కడి వ్యూహములన్నియు శత్రువులకుఁ జెప్పియుండుటచే, బ్లుచర్ నామూర్‌నుండి దప్పించుకొని వెల్లింగ్టన్‌ను జేఱవచ్చుచుండెను. నెపోలియన్‌వద్ద 60 వేల సైన్యములుమాత్రమే యుండినవి. ఈ యుభయులకును లిగ్నివద్ద ఘోరమగుయుద్ధము జరిగినది. పగలంతయు యిటునటు యని జెప్పవీలుగాకుండినది. రాత్రి అయినది. నెపోలియన్ ప్రతిచోటను జయమొందెను. శత్రువులలో 20 వేలసైన్యములు నాశనమయి, 10 వేలు ఖయిదీలుగ జిక్కి, శేషించినవారు పలాయనమయిరి. గాని, నెపోలియన్ యుత్తరువుజేసి యాజ్ఞాపించియుండుమేఱకు, 'నే' క్వాటర్‌బ్రాస్ జేఱియుండి, యీ పాఱిపోవు ప్రష్యన్ సేనల (బ్లుచర్ సేనల) దాకియుండెనేని, యొక్కడునుఁగూడ దప్పించికొనిపోజాలక, నాశనమయి వాటర్లూ (Waterloo) యుద్ధమే లేకపోయ్యెడిది. 'లిగ్ని' మయిదానమందు నెపోలియన్‌ను విడిచి, చదువరులగు మనము యొకనిమిషము 'నే' గారిస్థితి విచారింతము

తే 15 ది సాయంత్రమునకు, నే, క్వాటర్‌బ్రాస్ సమీపించుచుండగ రాత్రి అయినది. ఆనాటిరాత్రి చీకటి, గాలి, కుంభద్వార మగువర్షము. సైనికులు అప్పటికి రెండుదివసములుగ నడచి అలసియుండిరి. ఈ క్వాటర్‌బ్రాస్‌నకు కొద్దిమయిళ్లు దూరములోనికి వచ్చువఱకుగూడ అక్కడ శత్రువులగుపడరైరి. క్వాటర్‌బ్రాస్‌నకు చారుఁ పంపగా శత్రువు లచ్చటలేరని కబురు దెచ్చిరి గనుక నిర్భయముగ రేపటియుదయమునా స్థలము నాక్రమించికొనవచ్చు ననునమ్మకముతో, యా స్థలము తన స్వాధీనమఁ నట్లె భావించికొని, చక్రవర్తికి తానా స్థల మాక్రమించియున్నాడనని వ్రాసి, కొన్ని మయిళ్లలోనే దండు విడిసెను. అలసటచే సగము జచ్చియుండు యాసైనికులు, తమ అపాయకష్టముల మఱచి, యా బురదనేలలనే బరుండిరి. ఈ కొద్దిగంటలకాల విశ్రాంఁ నెపోలియన్ సింహాసనమును, ఫ్రెంచి సామ్రాజ్యమును, అఖిల యూరపుదేశమంద జనస్వాతంత్ర్యతను, నాశనముజేయసమర్థమగునని వారు దలచియుండ రైరి.

ఈ ఫ్రెంచి స్వతంత్రరక్షకు లగుసైన్యములు (National guard) యీ బురదనేలలో నిద్రించుచుండగ, బ్రస్సెల్సునగరమందు డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్ ఒకనాట్యమం దుండియుండెను. ఆయన యొక్కప్రభువు (Lord) తో కిటికివద్ద మాట్లాడుచుండగ నొకభటు డరుదెంచి, నెపోలియన్ యెల్లలందాటి బ్రస్సెల్సునకు 10 మయిళ్లలో వచ్చియున్నాడని రహశ్యముగ చెవులో జెప్పెను ఈ మాట వినగనే, వెల్లింగ్టన్ముఖము పాలిపోయినది ఆకాలమందు డ్యూక్ ఆఫ్ బ్రన్సువిక్ (Duke of Brunswick) గారియొడిలో నొకబిడ్డ నిద్రబోవుచుండెను. ఆయన యీమాట విని, ఒడిలో బిడ్డయున్నసంగతింగూడ మఱచి, భయముతో నులికిపడి, తటాలున లేచుటచే, యాబిడ్డ విసురుతో నేలబడి యుండెను. ఈవర్తమానము తక్షణమే అందరికిని దెలియవచ్చి, ఆటలు నిలిపి యెక్కడివా రక్కడ బఱుగెత్తిరి. బాకా లూదిరి. తప్పెట్లు వాయించిరి సైనికులు వచ్చిచేరిరి. ఫిరంగిబండ్లు, సైన్యములు, సర్వము నొకగంటలోపల యీ బ్రస్సెల్సునగరవీథులలో గ్రిక్కిరిసి నడచుచుండినవి.

ఆరాత్రి కాఱుచీకటి, గాలివాన, మార్గములన్నియు బురదనీళ్లతో నిండి యుండినవి. బ్రస్సెల్సుకు దక్షిణమున 15 మయిళ్లదూరములో నీ క్వాటర్ బ్రాసు గలదు. ఆ స్థలప్రాముఖ్యత నెపోలియన్వలె వెల్లింగ్టన్ గమనించి, తక్షణమందు, యీచీకటి గాలివానలోనే సైన్యముల నడపించికొని వచ్చి యాస్థలము నాక్రమించికొని యుండెను.

తెల్లవారినతరువాత, లోగడిరాత్రె యీవర్షములో వెల్లింగ్టన్ యాస్థలము నాక్రమించి యున్నాడని దెలిసి మార్షల్ 'నే' వెలవెల బోయెను. చింతించి ప్రయోజన మేమున్నది! బలవంతముగ, తిఱుగ నాక్రమింపదలచుట దుస్సాధ్యముగ నుండినది.

ఇక్కడస్థితి యిట్లుండగ, లోగడిదినమందు 'నే' బంపినవర్తమానము నమ్మికొని, క్వాటరుబ్రాసులోనుండు కొంతసైన్యమును బంపి బ్రస్సెల్సుకు పాఱిపోవుచుండెడు బ్లుచర్ను అడ్డగింపమని నెపోలియన్వద్దనుండి 'నే' గారికి వుత్తరువు వచ్చినది. ఆ యుత్తరువులో "ఫ్రాంసుయదృష్టము నీచేతిలో నున్నది" (The destiny of France is in your hands) అని వ్రాయబడి యుండినది.

'నే' యీపాషిష్టి యజాగ్రత చేసియుండనియెడల, బ్లుచర్యొక్కసైన్యములు నాశనమయి యుండెడివి. మఱుదినమందు నెపోలియన్ సైన్యములు వెల్లింగ్టన్ సైన్యములమీద బడి పాడుజేసియుండును. బెల్జియన్ మొదలగు రాష్ట్రసైన్యము

నెపోలియన్ వంక దిఱిగి యుండెడివారు. వారు అయిష్టముతో శత్రుపక్ష మవలం బించి యుండిరి. ఇట్టి ఆకస్మికములమీదనే జనులయదృష్టములు యాధారపడి త్రేలా డుచుండును సుమా.

బ్లుచర్ సేనల నడ్డగించుటకు బదులు 'నే' క్రిందనుండు సైన్యములు, తిఱుగ క్వాటర్ బ్రాస్ స్వాధీనమునకై అతిసాహసముతో బోరాడుచుండెను. వెల్లింగ్టన్ సైన్యములును ప్రాణముల దెగించి పోరుచుండినవి.

'నే' యొక్క జ్ఞానహీనతను గురించి నెపోలియన్ చింతించిచుండెనే గాని, వారి నేమియు ననక, గతజలసేతుబంధన మవ్యక్తమని, వుండినసైన్యములతో తగు కర్తవ్యముల నాలోచించుచుండెను.

క్వాటర్ బ్రాసునందు 'నే' గారిసైన్యములు ఆరాత్రి వెల్లింగ్టన్ సేనలతో యుద్ధ మాడుచుండగ, బ్లుచర్ పక్కప్రక్క పాఱిపోవుచుండెను. ఈతని వెంబడించి, వెల్లింగ్టన్ సేనల గలియకుండునట్లు గాచియుండుడని మార్షల్ 'గ్రౌచి' గారిని నియమించెను.

తాను స్వయముగ క్వాటరుబ్రాసులో నుండువెల్లింగ్టన్ సైన్యముల దాకుట కును నేగారికి సహాయపడుటకును క్వాటర్ బ్రాసునకు వచ్చుచుండగ, వెల్లింగ్టన్ సేనలు అక్కడినుండి వెనుకకు మఱలి వాటర్లూకు బోవుచుండినవి. (ఈవాటర్లూ క్వాటరుబ్రాసున కుత్తరమునను బ్రస్సల్సునకు దక్షిణమున, మధ్యలో నున్నయది.) నెపో లియన్ యును వారిని వెంబడించి బోవుచుండెను.

వెల్లింగ్టన్ సేనలు పోయి, ఆ పగటిపూటనే వాటర్లూమయిదానమందు జేఱి నవి. ఇక్కడ రక్షకస్థానముల నేర్పరచికొని, బ్లుచర్ సైన్యముల రాకకై నిరీక్షించు చుండిరి కొన్నిగంటల ప్రయాణ మాత్రపుదూరముగల 'వేవర్' (Wavre) గ్రామమందు బ్లుచర్ సైన్యములతో నుండియుండెను. వీరిద్దరిసైన్యములును గలసి లక్ష ఏబదివేలసైన్య మగును. ఫ్రెంచిసైన్యములు 71 వేలకుం తగ్గియుండెను.

ఆరాత్రికి యలసి, గాలివాన బురద చీకటిలో నెపోలియన్ సైన్యములు, ఆ మయిదానమునకు వచ్చిచేరినవి. సర్వసైన్యభాగములును వచ్చి జేరునప్పటికి, విశేష రాత్రి అయినది. ఆచీకటి గాలిని చూచి, నెపోలియన్ దైన్యపడసాగెను. శత్రుసేనలు వేయుచుండు మంటలవెలుతురున, సురక్షిత మగుతావుల వారుండుట గమనించి, వారిని తగుస్థలముల నెదిరించుటకై, సైన్యములు వచ్చుకొలదిని అక్కడక్కడ నియ మించుచుండెను. 'బ్లుచర్' క్రిందనుండు ప్రష్యన్ సైన్యములం దఱుముచు, చక్ర

వర్తి సైన్యములకు సమాచార మందగలదూరములో నుండవలసినట్లు గ్రౌచిగారికి వ్రాయించెను.

13 గంటలకాలము, నిద్రాహారవిశ్రాంతుల నెఱుగక, నెపోలియన్ యాదిన మందు బనిచేయుచుండెను. సైన్యములు గాలివాన చలిచే వణకుచు, మంటలయెదుట చలి గాచుకొనుచుండగ యీాయన చలి గాచికొనసైన బ్రయత్నింప డయ్యెను. ఆరాత్రి కుండలతో ముంచిబోసినట్లు వాన గురియుచుండగ, రాత్రిఅంతయు గష్టపడుచుండెను.

వెల్లింగ్టన్ సైన్యములు మొత్తము 72-90 వేలవఱకుండి, యొక యడవి ప్రదేశముగూడ వారికి రక్షణ యుండినది. ఇదియునుగాక నొక మిట్టప్రదేశమందు శిబిరము గూడియుండిరి ఫ్రెంచిసైన్యములు, 65 లేక 75 వేలుమాత్ర ముండిరి. ఒక పల్లప్రదేశమందు, శత్రుసైన్యముల కెదురుగ ఫిరంగిగుండు బారగల దూరమం దుండి యుండిరి కడకా భయంకరరాత్రి గడచని, యుదయ మయినది. అది జూన్ తే 18 ది ఆదివారము ఈ వాటర్లూ మైదానమం దంతకు పూర్వము, దున్ని వైరుజల్లి యుండిరి. వారమురోజులుగ గురియుచుండు వర్షములచే భూమి నాని, దానికిదోడు. యీసైన్యములచే బండ్లు, గుఱ్ఱములచే, త్రొక్కబడి, యా స్థలమంతయు నొ బురదగుంటగ నుండినది గుఱ్ఱములు మోకాళ్లవఱకును దిగబడుచుండినవి. ఫిరంగిబం- చక్రములకు మట్టి పెఱచుకొని కుండలవఱకును దిగబడుచుండెను. ఇట్టిస్థితిలో ఫ్రెంచి సైన్యములు బోయి మిట్టలమీాది శత్రువులఁ దాకవలసిన ట్లేర్పడినది. శత్రుసైన్యము లెత్తుదిబ్బలమీాద, నుండుటచే, 'బ్లుచర్' తమను గలియువఱకును, దెబ్బలు దప్పించు కొనవలసినంతటి యావశ్యతే గాని, జొఱబడి యుద్ధమాడవలసిన ప్రసక్తి వారికి లేకుం డినది. ఉదయమున 8 గంట లగునప్పటికి, యీా భూలోకమందలి మానవు డొకమాన వునకు జేయు యమానుషకృత్యములం దిలకింప నిచ్ఛపొడమి, స్వర్గమందలి దేవత పరజాల నావల దీసిరా యన్నట్లు, యెక్కడిమేఘము లక్కడ హ్రస్వమయి సూర్యు- శుభ్రముగ బ్రకాశింప సాగెను. పదిన్నరగంట యగుసరికి సర్వసన్నాహములును జఱిగింపబడి, సైన్యములు వారివారి స్థానములందు, నిశ్శబ్దముగ నుండిరి. చి[illegible] శాలలు సైన్యముల వెనుకభాగమం దేర్పఱుపబడి యుండినవి. చికిత్సకులు కత్తులు, రంపములు, కట్టుగుడ్డలు, దూది మొదలగు పరికరములతో నుండిరి. నెపోలియన్ గుఱ్ఱమెక్కి సైన్యముల ముందుజూచుచు బోవుచుండగ, ప్రతివారును 'భగవంతు డీయనను రక్షించుగాక,' యని ప్రార్థన జేయుచుండిరి. 70 వేల సైనికుల నోళ్ల--

ఏకగ్రీవముగ నేకమనస్సుతో బయలువెడలు, యా జయధ్వనులు ఆరంగస్థలమంతయు నిండి, శత్రువులచెవులఁ ఘట్టిగ వినబడుచుండినవి 11 గంటలకు యుద్ధ మారంభమయినది. ఉభయపక్షములందును మానవశక్తిసాహసములు జేయగలుగునంతయు జేయబడియుండినది. గంటగంటలకు, చక్రవర్తికి జయమను కేకలతో సేనలుదాడి నారంభించినవి. ఫిరంగి నోళ్లుముందరికే బలుగొత్తి, యుద్ధమాడుచుండగ, ఫ్రెంచిసేన లూచకోతలుగ గోయబడుచుండినవి. ఆలయకాలమహాభూతమున కానాడు, పండుగగ నుండినది. ఫిరంగుల మూతులనుండి వెలువడు ప్రతిగర్జనయును, యెంతయో దూరముననుండు వేనవేల సైనికులభార్యలకు, వైధవ్యసందేశమో, లేక, చిరకాల దారిద్ర్యనశయో, తల్లులకును తోడబుట్టువులకును, తరింపరాని దుఃఖసందేశమో, లేక, బ్రతికినంతకాలపు దారిద్ర్యదశయో, యీలాటిసందేశముల నంపుచుండెను. గోళములు, గుండ్లు రవలు పీటితుపాను వీచుచు, అనేకగంటలకాల మీవిధమున యుద్ధము నడచునప్పుడు, గుఱ్ఱపురౌతుల తాకుడులలో చచ్చిన చావనున్నవారు యీ నెత్తురు బురదలో త్రొక్కివేయబడు చుండిరి. ఆవిశాలమగు రంగస్థలమం దెక్కడజూచినను, పీనుగరాసులుగ నుండినవి. ఫిరంగి ప్రేలునప్పటి వెలుతురులు, చెవులు చిందరపోవు తుపాకిధ్వనులు, చనిపోవువారి కేకలు, హాహారవములు, సగమురాత్రియందలి చీకట్లవలె క్రమ్మికొనియుండు గంధకపొగలు, సైన్యములఁ బురికొల్పు కేకలు, ఈలలు, పలాయను లగువారిని గుఱ్ఱపురౌతులు వెంబడించి నరకుటలు, యివి సర్వముం జూడ, భయంకరమగు మహాఘోరప్రదర్శనముగ నుండినది.

ఇట్టిభయంకర యుద్ధమధ్యలో వెల్లింగ్టన్ సైన్యము లోడిపోయి, బ్రస్సల్సు మార్గముబట్టి వెనుకకు పాఱిపోవుచుండిరి. నెపోలియన్ జయము నిశ్చయ మనుకొనెను. ఇంతలో దూరమున నడివైపున, షుమారు 30 వేలకు మించినసైన్యములు, అడవిం దాటివచ్చుచుండగ, నెపోలియన్ గాంచి, 'మార్షల్ గ్రౌచి' తనసహాయార్థ మరుదెంచుచున్నాడని తలచి యుండెను గాని ఆసైన్యములు, వెల్లింగ్టన్ను జేరవచ్చు బ్లుచర్ పురోభాగసైన్యములై అతనిచే నడపింపబడు చుండినవి అప్పటికి నెపోలియన్ వద్ద 60 వేల సైన్యములకు హెచ్చుగ నుండినవి. ఈ వచ్చునవియును జేరి శత్రువులకు ఒక లక్షసైన్య మేర్పడెను.

నెపోలియన్ను సహాయముగ నమ్మని గ్రౌచికి జెప్పిపంపినను, ఆవుత్తర్వు యడ్డగింపబడియో, లేక ద్రోహముచేసియో, [illegible] మా మన కంపియ్యెను. యుద్ధమందలి ధ్వనులు ఆయునకు వినబడుచుండినను, జనరల్ 'యుక్సల్‌మేన్' గారును,

కవుంట్ జిరార్డుగారును ప్రాధేయపడినను, తనను బ్లుచర్‌ను వెంబడింపమని యుత్తరువు గనుక, తాను రానని నెపోలియన్ సహాయమునకు రాదయ్యెను.

నెపోలియన్ వద్దనుండు 60 వేలలో 10 వేలమందిని, పైనవచ్చుచుండు బ్యూలోసైన్యముల నడ్డగింప బరిచి, మిగిలినసైన్యములతో వెల్లింగ్టన్ సైన్యములతో బోరుచుండగ, వెల్లింగ్టన్‌సైన్యములు బలహీన మయినవి. బ్యూలోసైన్యములు పాఱిపోవుచుండిరి.

వెల్లింగ్టన్ సైన్యములమీదికి తనవద్దనుండు (imperial old guard రక్షకసైన్యములగూడ పంపుటచే నెపోలియన్‌కు జయము నిశ్చయమనుకొని యుండిరి. ఒక యెత్తైన ప్రదేశమందుండి జూచుచుండిన 'వెల్లింగ్టన్' దీనుడై, బ్లుచర్‌రాక కాతుర పడుచుండెను. ఇక కొద్దికాలముమాత్రమే యుద్ధ మాడగలనని దీనుడై యుండెను. సైన్యములు కఱగిపోవుచుండినవి. పలుమారు గడియారముఁ జూచికొని, బ్లుచర్‌గాని, లేదా రాత్రిగాని, తనకు సహాయపడిననే తప్ప తనకు గత్యంతరములేదని జింతించుచుండఁగ యిట్టి సంకట సందర్భసమయమందు, నెపోలియన్ సైన్యములకు వెనుకభాగమున యొక్కొకటి ముప్పదివేలుగల రెండు గొప్పసైన్యభాగములు నల్లగ దూరమున వచ్చుచుండినవి. ఇవి 'బ్లుచర్' బ్యూలోక్రిందనుండు సైన్యభాగములు. ఈ రెండుభాగములే నెపోలియన్‌సైన్యమంత యుండినవి.

నెపోలియన్‌సైన్యము అలసి యుండినవి 20 వేలమంది జనిపోయి యుండిరి. శేషించినవి ౩0 వేలకు తక్కువగ నుండిరి. ఇట్లున్నను, ప్రస్తుతమున రాగల అపాయమునుబట్టి, ఒకప్రక్క పైనవచ్చెడుసేనలను, మఱియొకప్రక్క వెల్లింగ్టన్‌సేనలను దాకిరి.

ఇట్టితాఱుడు, యుద్ధము నిటో యటో తీర్మానించగల మహాసాహసకృత్యము నెపోలియన్ గుఱ్ఱముసెక్కి సైన్యముఖమున తానే నాయకుడై నడపించుచు, సైనికులతోగూడ తానును జచ్చెదనని శత్రుమధ్యమునకు బఱుగెత్తించెను. అపుడు నాయకుడగు 'కాంబెన్ని' చక్రవర్తి గుఱ్ఱపుకళ్లెములం బట్టికొని ముందు బోనివ్వక ఆపి, ఉద్యోగులు, సైనికులును బ్రతిమాలి, వారిమీద ఫ్రాంసు యాధారపడియున్నదని, మనవిజేసి, రక్షణగలచోటికి వెళ్లుడని బ్రార్థించిరి. వారిప్రార్థన నిరసింపజాలక, దుఃఖముతో 'నే' గారికి నాయకత్వ మిచ్చి, తొలగియుండెను. ఈ రెండుకత్యలకును పోరు యతి తీవ్రముగ జఱిగినది. ప్రపంచయదృష్టము లీక్షణమందు త్రాసులో నటు యిటు వణకుచుండినది. ఫ్రెంచిసైన్యములు నిశ్శబ్దముగ, నిర్భయసాహసములతో బ్రిటిషుఫిరంగుల

నోళ్లయెదుటికే నడచుచుండినవి. గుండ్లతుపాను యారంభ మయినది. ఆ ఘోరయుద్ధ మునుగుఱించి వ్రాయ నలవికాదు. [చదువరు లిదివఱకే అనేకయుద్ధముల జదివి, విసిగియుందు రనుభీతితో యుద్ధవర్ణన మానివేసితిని] ఈయుద్ధములో నెపోలియన్కు జయము గలుగగలసమయమందు, అకస్మాత్తుగ అఱువదివేలసైన్యములు, అప్పటికి నిద్రాహారము లెఱుగక, యలసి శుష్కించి అతివీరావేశముతో బోఱి,బడలియుండిన నెపోలియన్ సైన్యభాగముల వెనుకప్రక్కన వచ్చి మీదఁ బడుటచే, శత్రువులు జయ ముందిరనియు, నెపోలియన్ యొక్క విశ్వాసవంతులగు రక్షకసైన్యములు గూడ, యొకడైనను మిగులకుండ తమప్రాణములు లా నెపోలియన్కొఱ కర్పించియుండిరనియు జెప్పిన జాలును. ఇద్దియే, ఫ్రాంసుస్వాతంత్ర్యత నిర్మూలించిన 'వాటర్లూ' యుద్ధము.

ఇప్పుడు తన ప్రాణతుల్యులగు రక్షకసైన్యములుఁగూడ నాశనమగుటఁ జూచి, నెపోలియన్ సాధ్యమయినంతత్వరలో పారిసునకు జేఱి సైన్యములఁ దిఱుగ జేర్చికొని, శత్రువుల నెదిరింపవలసినదే తప్ప వేఱుమార్గము గానరా కుండెను.

కనుక దుఃఖముతో వెనుక తిఱుగవలసినవాడై, ఆదినము పగలు 1 గంటకు క్వాటర్బ్రాసు జేఱి, యొకగంటమాత్ర మక్కడ నిలిచి, ఆ రాత్రియంతయు, దారి నడచి, వుదయమునకు 'చార్లరాయ్' జేఱి, అక్కడనుండి బయలుదేరి. తే 21 ది రాత్రి యొంటిగంట కాలమపుడు, పారిసుఁ జేఱియుండెను. అప్పటికి నగరమందలి దీపము లాఱిపోవుచుండినవి. 'టులరిస్' నగరునకు బోనొల్లక (Elyssee) 'యెలైసి' భవనముఁ జేఱెను. కొద్దిమంది సేవకులుమాత్రమే ద్వారమం దుండియుండిరి. భవన సోపానములమీద స్నేహితుడగు 'కలెన్ కోర్టు' వీరినాహ్వానించెను వెంటనే నగరులోనికిం బోయి, అలసియుండుటచే, నొకసోఫామీదఁ బడి, చేతిని రొమ్మున దాటించి కొని తన రక్షకసైన్యములు జూపియుండు ధైర్యసాహసము లుగ్గడించికొని, వారితో గూడ తానునుఁ జచ్చియుండక పోతినే యని, దుఃఖించుచుండెను. ఆవల కొంతకాలమునకు తా నొంటరిగ నుండదలచితినని జెప్పి, లేచి గదిలోనికి వెళ్లియుండెను.



అఱువదియెనిమిదవ అధ్యాయము.

---

(68)

నెపోలియన్ దుఃఖము. ఫ్రాంచి దుర్మార్గము. యవ్లైసీనగరునందు కల్లోలము. సింహాసన విసర్జన మెల్ మెయిసన్‌కు వచ్చుట. బ్లుచర్ ద్రోహము.

నెపోలియన్ గదిలో సూర్యోదయము వఱకు చెంత తనలో తాను కొంతతడవు చింతించి, లేచి జలకమాడి, పడకమీద కొన్నినిమిషములు పడియుండి, ప్రకృతమం దేర్పడిన పరిస్థితులు విశ్రాంతి నొందనిచ్చునవి గానందున, బయటి కరుదెంచి కలెక్ కోర్టును పిలుపించికొని, జెప్పనలవిగాని శాంత మవలంబించి, ఫ్రాంసునకు ప్రాప్తించిన దుర్గతినిం గూర్చి యిట్లు జెప్పఁదొడఁగెను.

"ఇది నాకు మరణావస్థ! మనసైన్యముల కంటె నాలుగింతలు శత్రుసైన్యము లుండినవి. శత్రుసేనలన్నియు నొకటిగ గలియకుండునట్లు వ్యూహములఁ బన్నితిని. ద్రోహియగు 'బోర్మంటు' నా వ్యూహములఁ బాడుజేసెను. ద్రోహియై సమయములో విడనాడుటచే, అన్నియేర్పాట్లను మార్చికొనవలసి వచ్చినది. యుద్ధసమయమం దాశత్రువులఁ జేఱుట! ఎంతదుర్మార్గము! ఫ్రెంచిదేశీయులనెత్తురు వానితల మీద శాశ్వతముగ నుండుగాక ఫ్రాంసుశాపములు వానికిఁ దగులునుగాక. శుద్ధస్వామిద్రోహము! ఈద్రోహమే యింత యనర్థములకునుఁ గారణము. ఇందుచే ధైర్యము నశించినది. 'గ్రౌచి' సమయమునకు రాడయ్యెను. 'నే' ఆవేశపరవశుడై పోరాడెను. మన సైన్యము లతిశౌర్యవంతముగఁ బోరాడినవి. ఇంత

జేసియు అపజయమే గలిగినది. అధికారులును, నాయకులును సేనాధ్యక్షులును శక్తివంచన లేక కీర్తివంతమగు యుద్ధమాడిరి. (ఒకనిమిష మూరకుండి) రెండు సభల సభ్యులను జేర్చెదను. సైన్యములకు ప్రాప్తించిన దుర్గతినిఁ జెప్పి, దేశమునుఁ గాపాడికొనుమార్గములఁ జూచికొండని బ్రార్థింతును. అటుతరువాత తిఱుగ యుద్ధరంగమునకుఁ బోయెదను.”

అని చెప్పెను

అయితే, పారిసునగర మిప్పుడు అల్లకల్లోలముగ నుండినది. శత్రువుల లక్ష సైన్యములు, నిరాయుధమయి నాశనమయిన సామ్రాజ్యములో జొఱబడుటకై పలు దిక్కులనుండి వచ్చుచుండిరి. యెనిమిదివసములలో బ్లుచర్, వెల్లింగ్టన్ సైన్యములు పారిసు జేఱఁగలిగియుండెను నెపోలియన్ విరోధుల కిపుడు మంచిసమయము దొఱికినది. కనుక శత్రువుల నెదిరింపవలెనన్న ఫ్రాంసుదేశము, నెత్తురుసముద్రములో నీదవలసివచ్చుననియు, నెపోలియన్ మీదమాత్రమే శత్రువులు పగ సాధించుచున్నవారు గనుక నెపోలియన్‌ను బట్టియిచ్చితిమేని, ఫ్రాంసు నెమ్మది నొందగలదనియు తదనంతరము, మన కనుకూలమగు జనప్రభుత్వమో, లెక మఱియొకచక్రవర్తినో, లేక మఱి యెదయిననో, జూచికొనవచ్చుననియుఁ జెప్పసాగిరి. ఇదియును కొంత కారణయుక్తమగువాదనే బోర్బన్ పక్షపాతులగువారు, ఆరాజులనుఁ దిఱుగఁ దెచ్చెదమనిరి జనులు కొందరు, జనప్రభుత్వమే గావలె ననిరి. అల్లరిమూకలు, వారి కనుకూలమగు ప్రభుత్వమునుఁ జెప్పసాగిరి.

సభ్యులలో కొందరు, నెపోలియన్ మీద కక్ష్యగట్టి యుండిరి. శత్రుసైన్యములు గంటగంటకు పారిసు సమీపించుచుండిరి. శాంతముగ నాలోచించుటకా తడవు లేదాయెను. అంతయు కల్లోలము, ఉద్రేకము, తొందరలుగ నుండినది. దుర్మార్గుడగు ‘పోచి’ అప్పుడే శత్రువులతో నుత్తరప్రత్యుత్తరముల జఱుప నారంభించెను.

ఇంగ్లండులోని బ్రిటిష్ పార్లమెంటులోని హవుస్ ఆవ్ లార్డ్స్, హవుస్ ఆవ్ కామన్స్‌మాదిరి, అక్కడనుండు ప్రభువులసభ, ప్రతినిధులసభ (Chamber of Peers and Chamber of Deputeis) యను రెండుసభలునుఁ గూడినవి. ప్రతినిధులసభలోనివారు చాలభాగము అనుభవహీనులగు పసివాండ్రు. వీరు అనుభవశాలులగు తంత్రజ్ఞులమాటలలో బడియుండిరి. ఈ కల్లోలదినములలో ప్రభువులసభ మాట నెక్కుడానివ్వక, రెండవసభవారు అధికారమును వహింప సమర్థులుగ నుండిరి.

ఈసమయములో, నెపోలియన్ సోదరులు లూసియన్, జోసపులును వచ్చిరి. వెంటనే రాష్ట్రమండలి ముఖ్యోద్యోగులును వచ్చిరి. కొంద రొకసలహాను, మరి కొందరు మఱియొకసలహాను, యీవిధముగ నిచ్చిరి ఉదయమున 7 గంటలకు స్టైట్ కవున్ సిల్ వారు సభ జేరి, అప్పటిస్థితులలో నెపోలియన్ కు నిరంకుశ ఆజ్ఞాపకుడు (Dictator) అను యధికారమిచ్చి యీక్షణమందు తగుప్రయత్నములు గావించి కొనినగేగాని ఫ్రాంసునకు గత్యంతరము లేదని తీర్మానించికొనిరి. ఆసభలో ననేకు లీసలహా నామోదించిరి గాని ద్రోహియగు 'పౌచి' ఆసభలోనుండియు యాక్షేపించక, రెండుసభలవారు యిందున కంగీకరింపరనిమాత్రము జెప్పెను అంతలో నెపోలియన్ "నన్నేమయిన సన్యసించమని గోరెదరా" యని యడుగగనే, అట్లనే తోచుచున్న దని జెప్పియుండెను.

ఈసంగతులన్నియు విని, తానేమి జేయదలచినది యాలోచించికొనుచుండగ, నెపోలియన్ యుద్దేశవిరోధముగ, ప్రతినిధుల సభవారుఁజేసిన తీర్మానమొకటి దెచ్చియిచ్చిరి.

'లాఫయట్టి' మంచి దేశాభిమాని నెపోలియన్ సన్యసించెనేని, జనులు బోర్బన్ లయం దయిష్టులగుటచే, బోర్బన్ల నెక్కింపక, జనప్రభుత్వ మొకటిస్థాపింప వీలగునని దలచియుండెను.

యీప్రతినిధివారి సభాతీర్మానమునుఁ జూచి నెపోలియన్ కోపపడి, ప్రకృతమం దేర్పడియుండు స్థితిగతులఁ దెలియ జెప్పుటకు రెగ్నాల్టు అనువారిని ప్రతిధి సభకును 'కార్నాట్' అనువారిని ప్రభుసభకును బంపించగ, ప్రతినిధుల సభాగందరగోళములో, యీసమాచారమే వినకుండిరి ప్రభుసభాసభ్యులుమాత్రము, యీ సందేశముల వినిరి అయితే యీ రెండుసభలలోని సభ్యుల వాదప్రతివాదములతోనే, ఆస్తమానమయి చీకటి పడినది. ఏతీర్మానమునకు వారు రాజాలరైరి.

ఇది యట్లుండగ, లక్షలకొలదిజనులు చక్రవర్తియుండిన యలైసీ, భవనమందు గ్రిక్కిరిసి, వుద్యానమందలి చెట్లమీదను, కిటికీలమీదను, కటకకటాలమీదను యెక్కి చక్రవర్తికి జయమని జయధ్వనులఁ జేయుచు దర్శనమివ్వుడని బ్రార్థింపుచుండిరి.

లూసియన్, నెపోలియన్ గారిని, జనులప్రార్థన యంగీకరించి సర్వాధికారబూని సభలతో జోక్యములేకనే, సైన్యములజేర్చి శత్రువులమీదఁ బోయి, ఫ్రాంసు గాపాడుడని ప్రాధేయపడుచుండెను. అయితే, తన ఫ్రెంచిదేశములో, అంతఃక

మగుటకు ఆయనమన సొప్పదయ్యెను. కనుక వారినొప్పించి నాకు సహాయపడునట్లు జేయమని జెప్పిపంపెను.

ఆకాలమందీ రెండుసభలును, నెపోలియన్ కనుసైగతో, యొక నిమిష కాలములో నాశనమయి యుండెడివేగాని, అట్టి నీచకార్యము నాతడు జేయువాడు గాడు ఈవిషయమయి, యా సభాసభ్యులతో మాటలాడఁబోయిన లూసియన్‌ను దిట్టి, చీవాట్లుఁ బెట్టిపంపిరి. కనుక, సభలలోని పరిస్థితులు నెపోలియన్‌కుఁ జెప్పుటకు కలెన్ కోర్టు వచ్చుచుండగ, బండివచ్చుటకును త్రోవలేక, కష్టముమీదఁ జేఱవచ్చెను. జనులు గ్రిక్కిరిసి, నగరుఁజుట్టిగొని జయధ్వనులఁ జేయుచుండిరి. యీ జనోత్సాహమును జూచి, వీరు యీ రెండుసభలవారికే యుపద్రవము గలిగింతురో యని నెపోలియన్ భయపడవలసి వచ్చెను. కలెన్ కోర్టు వచ్చి, ప్రతినిధి సభలోని వారియుద్దేశములఁ జెప్పగ విని యిట్లనెను.

> "సర్వము నాశనమగును. నే నిపుడు సింహాసనము సన్యసించినవెంటనే, ఖాళీగనుండు దీనిని, వారి కిష్టమగువారి కిచ్చి యెక్కింతురు. బోర్బన్ లనగ విశేషమందికయిష్టము. అట్లయిననుఁగూడ వారినే యెక్కింతురు. అపుడు ఫ్రెంచిదేశీయులు, విదేశీయుల కరుణాపాత్రులయి యుండవలసి యుండును. ఈ ప్రతినిధిసభవారి అశక్తఅవ్యక్తతలకు, దేశము విశేష కష్టములపాలగును"

అని జెప్పుచుండగ 'బెంజమిన్ కాన్‌స్టెంట్' అనువారు వచ్చి, జనులకాయుధములనిప్పించితిరేని, శత్రువుల వెళ్లగొట్టెదరనియు, ప్రతినిధిసభవారు చక్రవర్తిత్వమొసఁగియుండనందున, దానిని సన్యసింపుడని గోరుటకు వారికి హక్కులేదని యుఁ జెప్పెను.

ఇట్టిస్థితులలో, తే 21 ది పగలును, యారాత్రియు, యీ రెండుసభలును వాదప్రతివాదములు జేయుచుండిరి. నెపోలియన్ అలసి బడలియుండుటచే, విశేష ప్రొద్దుబోయినయనంతరము విశ్రమింపఁ బోయెను. ఆరాత్రి నగరమం దెవ్వరుగాని నిద్ర యెఱుగరు. ఆయుధము లిచ్చినట్లయిన, దేశమును, చక్రవర్తినిఁ గాపాడెదమని జనులు వెల్లువలు వెల్లువలుగ వీధుల వచ్చుచుండిరి. ఇక్కడిట్లుండగ, శత్రుసేనలు, నగరదాపునకు సాగి వచ్చుచుండిరి. సభలలోని సభ్యులు చపలచిత్తములతోడను,

విరోధములతోడనుఁ బెనుగులాడుచుండిరి. అంతయు కీలాఖీలముగ నుండినది. యిట్టి స్థితిలో సర్వము నెపోలియన్‌కు విడిచితిమని దీర్మానించియుండిరేని, నెపోలియన్ కర్తవ్యము నాలోచించి తగుయేర్పాట్లఁ జేసి, దేశమునుఁ గాపాడియుండును. ఆ నిర్భాగ్యులగు సభికులు, ఆఖరునకు నెపోలియన్ సింహాసనము త్యజింపవలసినట్టే గోరితిమని తీర్మానము గావించిరి తే 22 ది ఉదయమయినది. గడచిన రాత్రి యెంత యల్లకల్లోలముగ నుండెనో, యీపగలును అట్లనే యుండినది. 8 గంటలకు సభలు సమావేశ మయినవి ఎక్కువమంది సభ్యులు నెపోలియన్ సింహాసనము త్యజింప వలయునని కోరిరి.

ఇది యిట్లుండ, గడచినరాత్రిలో నొకసమాచార మందియుండినది ఏమనగ, సేనానాయకుడగు 'గ్రౌచి' బ్లుచర్, వెల్లింగ్టన్ సేనల దప్పించికొని, 40 వేలసైన్యములతో ఫ్రాంసునకు రాగలిగెననియు, నాయకులగు 'నే' 'జిరోమి' యనువారలు వాటర్లూలోని హతశేషులగు 40 వేలసైనికులతో వారిని గలిసికొనిరనియు, యీవిధమగు శుభసూచన లగుపడినవి. ఇదియునుఁ గాక, అనుభవశాలురగు పదివేలసైనికులు పల్లెపక్కలనుండి, దేశరక్షణ చక్రవర్తి రక్షణార్థములకై, నగరమునకు వచ్చియుండిరి. ఇపుడు నెపోలియన్ మనసు మిక్కిలి త్రొక్కటలో నుండినది. విషమసంధిగ్ధస్థితి యేర్పడినది. ఎట్లన, యిపుడువచ్చిన సైన్యములకుఁ దోడుగ కొందరినిఁ జేర్చికొని పారిస్‌లోని రెండుసభలను రద్దుగావించి, తిఱుగబడువారిని ఖయిదున నుంచి, శత్రువులమీద యుద్ధమాడుటా! అనునది యొకటి. యుద్ధమాడినట్లయిన శత్రువులు నగరమును గాల్చి లక్షలకొలది జనులప్రాణములకు ముప్పు గావింతురు.

అట్లు లేకపోయినచో, సైన్యముతో శత్రువులకు లొంగి, ఫ్రాంసుదేశమును శత్రువులచేతిలో బెట్టుటా? అను సందిగ్ధ మేర్పడినది.

కనుక యీ పరిస్థితులన్నియుఁ జక్కగ నాలోచించి, రెండుసభలవారి అనుమతి అంగీకారముల నొందక భయంకరమగు నీ యుద్ధమాడుట అప్రశస్థమగు జననాశనహేతువని దీర్మానించికొనెను. గనుక ప్రస్తుతమందుండు పైజెప్పిన సాధనసంపత్తియు, దీనితో దేశస్వాతంత్రత నిలుపఁగలుగుదునన్న తన ఆశయమును, ఆ రెండుసభలవారికినిఁ దెలియపఱచి వారియభిప్రాయముల నడిగియుండెను. ఇందునకు వారు పుయుద్ధమాడుట చక్రవర్తిగారికంటె దేశమునకు చాల నష్టకరమనియును, శత్రురాజు ఫ్రాంసునకు నెమ్మదినిచ్చెదమనియు, వారియుద్ధమంతయు నెపోలియన్ మీదనేననియు వాగ్దాన మిచ్చియున్నారనియు, గనుక నెపోలియన్‌గారు మఱియొకమాఱు త్య

సార్వభౌమత్వపదవిని త్యజించితిరేని, తత్క్షణమందు ఫ్రాంసుదేశమునకు శాంతి నెమ్మదులు గలుగగలవనియుఁ దెలియపరచిరి.

ఈ సందేశరాయబారుల గౌరవముగ నాదరించి, త్వరలోనే జవాబంపెదనని జెప్పిపంపి తనవద్దనుండు స్నేహితునితో నిట్లు జెప్పెను.

"ఏకాకినై నేనేమియుం జేయజాలనైతిని. గనుక నా ప్రయత్నముల కేమయిన యనుకూలింతురో యని సభలను జేర్చితిని. నెమ్మదిగలుగుటకు నేనడ్డమని ప్రజలకుఁ జెప్పిరి. ఈ యభిప్రాయమును తొలగించెద నంటినా, కాలములేకున్నయది. నన్ను సన్యసించమనిరి. అందునకు నే నిష్టముగ నున్నాడను. అంతఃకలహముల బెంచుటకుగానే నీ ఫ్రాంసునకు వచ్చినవాడఁ గాను."

అని చెప్పి ప్రక్కనయుండు 'లూసియన్'ను పేనా దీసికొమ్మని చెప్పి యీక్రింది ౦ధమున తన విసర్జనాపత్రమును జెప్పి వ్రాయించెను.

"అస్మద్దేశీయులగు ఫ్రెంచిజనులారా, మన జాతీయస్వాతంత్ర్యతకై బోరాడునపుడు, అధికార్ల యొక్కయు, జనులయొక్కయు సమ్మతిమీద యుద్ధ మాడితిని. జయ మొందగలుగుదు ననుధైర్యముతో శత్రువులఁ దాకగలిగితిని. ఇప్పటిపరిస్థితులు మార్పు జెందినట్లు తోచుచున్నయవి. ఫ్రాంసుదేశ శత్రువుల యసూయతకు నే నాహుతి యగుచున్నాడను. వారు జెప్పియుండుమేఱకు నన్నుమాత్రమే వారసంహ్యాంచు కొందురుగాక! నా రాజజీవితము నేటితో పరిసమాప్తమయినది, రెండవనెపోలియన్ (Napolean II) యను బిరుదుతో నాకుమారునికి సింహాసన మొప్ప గించినాడను. ప్రస్తుతమందుండు మంత్రివర్గము, ప్రభుత్వపాలన సభగ నేర్పడి, తత్కాలప్రభుత్వము జఱుపవలయు. నాకు నా కుమారునియందుండు ప్రీతిచే, సభలవారు శీఘ్రముగ, మయినరు ప్రభుత్వవిషయమగు శాసనమొకటి జేయఁగోరినాడను, దేశ

క్షేమాభిలాషులగు స్వతంత్రజాతిగ నుండుటకు, అందరు నైకమత్యులై యుండగోరినాడను.

యలైసెసు రాజభవనము. }
22 జూన్ 1815 } నెపోలియన్.

నెపోలియన్ బంపిన వ్రైలిఖితమును సభలో జదువగ అందఱుఁ గండ్ల నీరు బెట్టిరి. వయోవృద్ధుడును గొప్పవాడును యగు 'కార్నాట్' విని దుఃఖించెను. వారిశత్రువులుఁ గూడ నేడువసాగిరి. అంతట 'రెగ్నాల్ట్' యనువారు వేదిక నెక్కి నెపోలియన్ ఫ్రాంసు స్వాతంత్ర్యతకును, దేశాభివృద్ధికిని, జేసియుండు మహోపకారములను గురించి యుపన్యాస మిచ్చెను.

ఈ యుపన్యాసానంతరము, నెపోలియన్ జేసిన మహోపకారముల నభినందించుచు, నొక యభిమానపత్రమును వారికి సమర్పించునట్లు సభవారు దీర్మానించినందున, కొందఱు నియమింపబడి, వచ్చి, యాపత్రమును సమర్పించిరి. అందులకు వారీ క్రింది విధమున జవాబుజెప్పిరి.

"నావిషయమయి మీకిట్టి యభిప్రాయము లున్నందులకు వందనములు జేయుచున్నాడను. నాసింహాసన విసర్జనామూలమున, ఫ్రాంసుదేశమునకు శుభప్రాప్తి గలుగవలయునని గోరినాడను. గాని అట్లు సిద్ధించునని దోచకున్నయది. రాజ్యమునకు ప్రధానాంగమగు యొకశిరస్సుగాని, యొకరాజ్యస్థాపనగాని లేకుండ నేర్పడినది నాప్రభుత్వమును దొలగింప ప్రయపర్చియుండు కాలమును, ఫ్రాంసుదేశశత్రువులం బాఱదోలుట కుపయోగించినచో చాల బాగుండెడిది. సభలవారు వారి సైన్యములం గూర్చి కొనవలయునని యాసభలంగోరుచున్నాడను. నెమ్మది నాసించువారు ముందుగ యుద్ధమునకు బ్రయత్నపడి యుండవలయును. ఈ గొప్పవారగు ఫ్రెంచిజాతిని, విదేశీయుల దయాపాత్రులుగం జేసి వారిజేతులం బెట్టకుడు. మీ యాశాభంగము గలుగగలదు. జాగ్రత.

> అపుడు మీ కషాయము గలుగును. నాస్థితి యేవిధముగ బరిణమించినను నేను జింతింపక, సర్వదా ఫ్రాన్సు క్షేమమునే గోరుచుందును. నాకుమారుని ఫ్రాన్సున కొప్పగించినాడను. వానికొఱకును, యిది గాక ఫ్రెంచిజాతికంతయు మేలు గలుగుననియు, నే సన్యసించితినని దెలియగోరినాడను. నావంశస్థు లీదేశ మేలినపుడే, ఫ్రెంచిదేశములో స్వాతంత్ర్యసుఖ మెప్మదు లుండును."

అని జవాబు జెప్పిపంపి యుండెను.

తే 23 ది ఉదయమయినది. శత్రుసేనలు ప్రయాణమయి వచ్చుచుండినవి. ఇక్కడ ప్రతినిధుల సభలోనంతయు గందరగోళముగ నుండినది. అన్నియు నుపపాదింబడునే గాని ఒక్కటియు తీర్మానింపబడకుండెను. ఆఖరున యొకహంగామా ప్రభుత్వస్థాపన జేసి, దానికి 'ఫౌచి'ని అధ్యక్షునిగ నేర్పఱచిరి. ఈదుర్మార్గు డిదివఱకే వెల్లింగ్టన్‌తో నుత్తరప్రత్యుత్తరముల జఱపుచుండెను. వివిధకక్ష్యలుగ నేర్పడిరి. నెపోలియన్ సింహాసనము త్యజింపువర్తమానము శత్రువులకుఁ దెలియజేసిరి. 'ఫౌచి' యిప్పుడు ప్రాముఖ్యుఁ డయ్యెనుగాని, చక్రవర్తి యింకను యలైసెన్‌నం దుండుటచే, భయపడుచుండెను. జనులు చక్రవర్తికి జయమనుచుండిరి. జనులు గుంపులుగుంపులుగ నగరుచుట్టునుఁ జేరి, ఆ విసర్జనాపత్రమును రద్దుజేయుఁడని ప్రార్థించుచుండిరి. రెండు స్వేచ్ఛాసైన్యభాగములు (Voluntary Regiments) వచ్చి, ప్రతినిధిసభ్యులు ద్రోహులై, ఫ్రాన్సును తిఱుగ బోర్బన్‌లకు విక్రయింప బూనికొనియున్నారనియు పూర్వకల్లోల రెండవనెల తే 18 ది నాటివలెనే ప్రభుత్వమునుఁ దీసికొమ్మని ప్రార్థించిరి. అయితే అప్పటిస్థితులకును ప్రస్తుతస్థితికిని భేదమనియు, యిపుడు, ఫ్రెంచినెత్తురు ప్రవహింపంజేసి దీసికొనవలసి యున్నందున, తన కెంతమాత్ర మక్కరలేదని జెప్పెను. 'ఫౌచి' యనుచరులు, నెపోలియన్ యుండుటచే, యెపు డెట్లుతిఱిగి, తమ యాలోచనలన్నియు బాడుచేయునో యని భయపడుచుండిరి. నెపోలియన్‌ను హత్యగావింతు రనుపుకారా లుండుటచే, జనులు గుంపులుగుంపులుగ, నగరిచుట్టును వారినిం గాచి యుండిరి. జనులయొక్క అప్రతిహతమగు యీప్రేమనుండి దొలగియుండఁ దలచి, సామాన్యయుడుపుల ధరించి, తే 25 ది సాయంత్రమందు, యొక గుండ్రటిటోపిని ధరించి, లాన్‌కాన్‌గారి బండినెక్కి, కలెన్ కోర్టుతో నీక్రిందిమాటల జెప్పి, మెల్ మెయిసన్ నగరునకు వెళ్లియుండెను.

> "నీ వున్నచోటనే యుండుము. నీచేత నయి సంతవఱకును చెఱపుగలుగకుండ నాపుము. 'కార్నాట్' నీకు సహాయపడును. నావిషయమంతయు సమాప్త మయినది. మీరు ఫ్రాంసు దేశసేవ జేయుచుంటి రేని, నాసేవ జేసినట్లే భావింతును. 'కలెక్ కోర్టు' ధైర్య మవలంబింపుము. ప్రకృతపరిస్థితులలో మీరును, యింకను గౌరవస్థులగు పెద్దమనుష్యులును శ్రద్ధ వహించ రేని, ఆదుర్మార్గుడగు పౌచి, ఫ్రాంసును విదేశీయుల కమ్మివేయును"

అని చెప్పెను.

సైన్యములు నూతనప్రభువులకు విధేయులై యుండుడనియు ఫ్రెంచి జాతీయ గౌరత గాపాడికొండనియు యొకసందేశ మంపి వెళ్లెను.

ఈ నూతనప్రభుత్వమువారు, తమపక్షమున, తక్షణమే సంధినిగోరి, వెల్లింగ్టన్ వద్దకు రాయబారుల నంపిరి. పైకిమాత్రము యీ క్రిందిషరత్తులతో సంధినడప మని చెప్పిరి.

(1) ఫ్రెంచిదేశమును యథాస్థితిలో నుంచుట.

(2) బోర్బన్ల వెళ్లగొట్టుట.

(3) II వ నెపోలియన్ను రాజుగ జేయుట.

యను మూడువిషయములు. ఇయ్యవి లోకులు తెలియగబడి యల్లరి జేయకుండుటకై బహిరంగపరచిరే గాని, లోపల వారియుద్దేశములు యిందుకు భిన్నముగ నుండి యుండెను.

'పౌచి' యిటు బోర్బన్లకును వెల్లింగ్టన్కును ప్రతినిధిగ నిక్కడ బని చేయుచు, ఎట్లయిన బోర్బన్ల రప్పింప బ్రయత్నించువాడు. గనుక పైరాయబారుల నంపిన దినముననే 18 వ లూయిని పారిసునకు రమ్మని వర్తమాన మంపియుండెను 'శీన్' నదివద్ద శత్రువులు పోవుచుండగ, నీదుర్మార్గు డిదివరలో జేసినకుట్ర జదువరు లెఱిగియున్నవారు. II వ నెపోలియన్ను రాజుగ జేయమని వ్రాయుటంతయు జను లను చిచ్చిగొట్టి సద్దులేకుండ జేయుటకే ననియు, యీప్రకారము కొంతకాలము జనులను నమ్మించి తమయభీష్టము నెరవేర్చుకొనవచ్చుననియు, తన ఆంతర్యులతో జెప్పియుండెను. ఈమోసమును దెలియక జనులు నమ్మియుండిరి.

ఏర్పాటుకాబడిన రాయబారులలో 'బెంజమిన్ కాన్‌స్టెంటు'గా రొకరు. ఈతను మంచివాడు. పొచిమోసమును దెలియక II వ నెపోలియన్‌ను రాజుగ జేయుదురని నమ్మియుండినవాడు. వీరు రాయబారులై శత్రుశిబిరమునకు బోవుటకు ముందు మెల్‌మెయిసన్ నగరున కరుదెంచి చక్రవర్తిగా రెక్కడ నివాస మేర్ప రచుకొనదలచియున్నారని యడిగెను. అందున కాయన యిట్లు చెప్పెను.

> " నేనింకను యీవిషయమయి దీర్ఘాలోచించికొని యుండలేదు. పాఱిపోవుట నాకుఁ గానిపని. శత్రువులు సన్నిచ్చుట నుండనిచ్చిరేని యిక్కడనే యుండదలచితిని. నిరాయుధుండను గనుక నావలన వారు భయపడునవసర ముండదు. ఇంగ్లండునకు పొయ్యెదనంటినా, అక్కడనేనుండుట వారికి హాని కరమని తలచెదరు గనుక నచ్చుటికి నన్ను దీసికొన బో వెఱతురు. అమెరికాదేశమయినచో నెమ్మదిగ నుండ వచ్చును. పారిసుసభలవారు జేసియుండు యక్రమములకు జంతిల్లుచున్నాడను. నేడు దేశమును గాపాడుకొనుటకను మిషమీద నన్ను విడనాడినవారు, రేపు తమరిని గాపాడుకొనునిమిత్తమని ఫ్రాంసుదేశమునే విడనాడుట కేయభ్యంతర ముండబోదు."

అను మొదలగుసంగతుల వారితో ముచ్చటించుచుండెను.

చక్రవర్తిని దర్శింపవచ్చినవారిలో నొకరు II వ నెపోలియన్‌ను చక్రవర్తిగ నుంచమని గోరుచు, రాయబార మంపబడినదని చెప్పగా విని, యింతసులభముగ నిట్టిమాటల నమ్మువాడుగాడు గనుక 'తలపగ తోకచుట్టముగ' నుండ జాలదనియుఁ (The foes of the father cannot be the friends of the son) రాయబారులందరు తన విరోధకోటికి జేరినవారనియు, సభ్యులందరు పొచియొక్క దురాలోచనలకు లోబడువారనియు, వానికి జూపించిన మర్యాదాధిక్యతలను తన యందు గల్పించియుండిరేని తాను ఫ్రాంసును గాపాడియుండియుందుననియుఁ, తన సైన్యములలో తనసమక్షమే, యీరాయబారములు గడించుదానికంటె నెక్కువ లాభకరముగ నుండియుండెడిదనియు జెప్పియుండెను.

ఆంతర్యులగు విహితులతో నాలోచింపగ ఇంగ్లీషువారిని విశ్వసింపగూడదని సలహా నిచ్చిరి. అపుడు పారిసులోనుండు అనేకమంది అమెరికాదేశస్థులు, వాషింగ్టన్ (Washington) లో నివాస మేర్పరచుకొండనియు, తాము తగుయేర్పాట్లు గావించెదమనియు జెప్పిరి.

ఇది యిట్లుండగ పారిసులోని ప్రతినిధిసభవారు నెపోలియన్ త్వరగ వెడలిపోయినట్లయిన, తాము శత్రురాజులతో అన్నివిషయములును బూర్తిగ బరిష్కరించుకో నవకాశము గలుగును గనుక, త్వరగ వెళ్లుట యుక్తమని సూచించి త్వరజేయ నారంభించిరి. రెండునావల నేర్పాటు చేసితిరేని అమెరికాకు వెళ్లిపో నిశ్చయించికొన్నాడనని చెప్పిపంపెను. విదేశమంత్రి ఆలాగు యేర్పాటుజేసి తీరమున యింగ్లీషు నావలు గాచియుండుటచే, రహదారి నిప్పించమని డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్ గారి నడిగిరి.

ఈమధ్యలో జనులు నెపోలియన్ నెక్కడ బ్రార్థించి పిలుపింతురో యని ప్రతినిధిసభ భయభ్రాంతులై కొంతసైన్యమును జనరల్ బెక్కరుగారి యాధిపత్యము క్రింద బోయి మెల్మెయిసన్ నగరు గాచియుండుడని యేర్పాటుజేసిరి. ఇది చక్రవర్తి గౌరవసైన్యమని పైకి జెప్పసాగిరి. నెపోలియన్ యీసంగతి నెఱుగన ట్లభినయించి వారి నాదరించెను.

ఈప్రయత్నముం జూచి, నెపోలియన్‌ను నిర్బంధించి హత్యచేయుదురేమో యని అందఱును భయపడిరి 'హార్టెంసి' పెద్దపెట్టున నేడువసాగెను. వారివద్దనుండు జనరల్ గోర్గార్డు చక్రవర్తిమీద జేయెత్తెడువానిని ముందు జంపుదునని కోపావేశుడై యనెను జనరల్ బెక్కర్' మారెంగోయుద్ధమందు చనిపోయిన జనరల్ డెస్సక్సు' గారి బావమఱది. జనరల్ బెక్కరు యోగ్యతగలవారు. తానును తనసేనయును చక్రవర్తిగారియాజ్ఞకు లోబడియున్నారమని నమ్మచెప్పెను.

త్వరలో నావలు సిద్ధపఱచుడని నెపోలియన్ తత్కాలప్రభుత్వమువారికిం జెప్పిపంపగ తాము సిద్ధపరచియున్నట్టును, అయితే రహదారిచీటీలు వచ్చియుండవనిం జెప్పిపంపిరి.

డ్యూక్ ఆవ్ వెల్లింగ్టన్ రహదారీల నివ్వక నిరాకరించి యుండెను. తీరమునంబడి, దేశమధ్యమున బాఱిపోకుండ, తీరమంతయు గాచియుండిరి. జే 27 దిసాయంత్రమున నావలు సిద్ధముగ నున్నవనియు, బయలుదేఱవలసినదనియు బ్రార్థించిరి. పారిసునుండి రేవుస్థలమువఱకుం బోవుమార్గమందుండు జనులు, నెపోలియ

మిత్రులు. గనుక త్రోవలో నెక్కడ యేమి ప్రాప్తించి పునః వచ్చునేమో నని, జనరల్ బెక్కరును రాచ్‌పోర్టువరకు (Roche fort) వెంబడించి పోవలసిన ట్లుత్తరువు జేసిరి. అంతట నెపోలియన్, జనరల్‌గారి సెక్రిటరియని రహదారి చీటి నొకటిఁ దెప్పించికొని, దానినిఁజూచి యిపుడు నీకు సెక్రిటరి నయితినిఁ గదా యని తమాషగ ననుటతోడనే 'ప్రభో,' "తమరెప్పటికిని నాకు చక్రవర్తిగారే" యని యనెను.

ఇట్లుండగ, వాటర్లూ యుద్ధమందలి హతశేషులును గ్రౌచి క్రిందనుండు సైన్యములును వచ్చుచుండినవి వీనినిజూచి జనరల్ 'యక్సల్‌మాన్' కడకొక మనిషి నంపి యీ వచ్చుసైన్యముల నాయకత్వముం బూని సాహసించి శత్రువులమీదఁ దూకు డనియుం, నాయకులును సైన్యములును సిద్ధముగ నున్నారని రహస్యవర్తమాన మంపి యుండెను, గాని యీవిషయములు నెపోలియన్ చాలసేపు యాలోచించి యిట్టి ప్రయత్నమునకు దేశమంతయు నేకముఖముగ నుండియుండవలయుననియు, ప్రకృత మందు పరిస్థితులు మాఱిపోయి చీకాకుగనున్నవి గనుక, యీ ప్రయత్నములు విఫలము లనియుం, తనయందు జనరల్‌గా రుంచియుండు యభిమానవాత్సల్యతలకు వందనము లర్పించితిననియుం జెప్పిపుచ్చెను.

ఇపుడు, శత్రుసైన్యములు సమీపించుచున్నవని దెలుపు, వారి సైన్యఘోష ములు, మెల్‌మెయిసన్ నగరునందలి తోటలో వినబడుచుండెను. యిది జూ నెపోలియన్ దుఃఖాక్రాంతుడై, యిక కొన్నిగంటలలో, శత్రువులు పారిసుమీదఁ యల్లకల్లోలముం జేయగలుగుదురనియు, యిపుడైన యీ నూతనప్రభుత్వము దెచ్చికొని, నాకు నాయకత్వ మిచ్చిరేని, వారి నాపఁగలుగుదుననియు, పట్టఁ గా పాడఁబడుననియు, దేశగౌరవ ముండుననియు, తన కీరాజ్య మక్కరలేదనిఁ శత్రువులమీద యుద్ధమాడి వారు గౌరవమయిన సంధికొడంబడునట్లు జేయఁగలుగ ననియుం, అటుమీదట, తా నీ ఫ్రాంసుదేశమే విడిచివెళ్లుదుననియు, యియ్యది ప్రః ణముగ భావింపుమనియు, యెన్నివిధములుగనో జెప్పిపంపెను గాని, యీమాటఁ నంగీకరింపక, నెపోలియన్ తిఱుగ నాయకత్వము వహించెనేని, శత్రువులు మఱింత కఠినషరత్తుల విధింతురనియును, యొకవేళ నెపోలియన్ జయించెనేని, నెపో లియన్ తిఱుగ సింహాసన మెక్కుననియు, నీవిధముగ 'పౌచి' తనలోన యుండిన విషమును, తన నిజస్వరూపమును, బయట పెట్టెను. ఈజవాబు రాగనే, నెపోలియన్ ఖిందించి,

"మంచిది. వెనుక దుఃఖపడఁగలరు. సరే, రేపు
నుఁ జేరుటకు తగు ప్రయాణసన్నాహములఁ జేయుండు.
సర్వము సిద్ధపఱచి నాకుం జెప్పుడు."

అని చెప్పెను.

స్నేహితుండగు 'యం, బస్సోనా' గారితో నీవిషయములఁగూర్చి మాటలాడుచు తాను యీనిమిషమందు సైన్యములం దీసికొని, సభవారి యుత్తరువులేకనే, పారిసును తనవంకకు ద్రిప్పికొన సామర్థ్యమున్నదనియు, అయితే, విధి అన్యథా యుద్దేసించెనేని, దేశమును, జనులను కష్టనష్టములపాలు జేయవలసివచ్చుననియు, అట్టిజవాబు దారి నీ విషమసమయమం దావహింప తనకిష్టము గాకున్నదనియు, జెప్పుచుండుసమయములో, 'బేరన్ ఫ్లూరి' (Baron Fleury) యనువొంచి శత్రువులు పారిసునకు వచ్చు చున్నారనియు, చక్రవర్తిగారికి ప్రాణాపాయ మగుస్థితి రానున్నదనియు హెచ్చ రించెను. "ఈరాత్రికి నేను వెళ్లుచున్నాడను గనుక రేపటి భయమునుగుఱించి యాలో చింప నవసర ముండదనియు, ప్రయాణమునకు సిద్ధముగ నున్నాడననియు, వారినిఁ గూడ సిద్ధపడుడనిం జెప్పెను. ఈమాట విని, నిన్నటిదివసమందు నెపోలియన్‌తో జెప్పియుండుమేఱకు బయలుదేరుటకు, తనయింటిలో 74 సం॥ వయోవృద్ధురా లగు ల్లి యున్నదనియు, ఆమె కుమారులందఱునుఁ జనిపోయి తాను యొక్కఁడే జీవించి యున్నందున, తనను వదలిపోవద్దని బ్రతిమాలినదనియు మనవిఁ జేసెను. నెపోలియన్ మంచిది'తల్లి యాజ్ఞానుసారము ఆమెవద్ద నుండవలసినది కుమారునికి విధి" గనుక అట్లనే)లిచి, యెపుడైన వీలుంగలిగినచో రమ్మని జెప్పి పుచ్చెను.

నెపోలియన్ వుత్తరకాలమందే దేశమున నివసించుట యుక్తమా యని యాలో ఎంపం దొడగెను. కొంతసేపు, ఇంగ్లండుప్రభుత్వమువారు గౌరవ మెఱుగరే గాని, ఃనులుమాత్రము గొప్పగుణమును గౌరవమునుగల దయార్ద్రహృదయులు గనుక ఇంగ్లండు బాగుండుననియు, అదియును గానిచో, మెక్సికోనో, లేక కారకాస్కోనో, క బోనసైరస్‌నో, లేదా కలిఫోర్నియానో, వాసస్థల మగుననియు లేదా కట్టకడకు కతీరముచుండి మఱియొకతీరమునకు ఒకసముద్రమునుండి మఱియొకసముద్రమునకుఁ బోవుచు వీరి విరోధాంతమయి ముక్తిగలుగువఱకును కాలము గడపుచుందునని జెప్పు చుండెను. అయితే శత్రువులు చుట్టును వలలుపన్నినట్లుండియుండెరి గనుక వీరిని బోనిచ్చెదరా యనుభీతి గలుగుచుండెను.

సగమురాత్రి యగువఱకు, పారిసునుండి కొందఱు స్నేహితులు వచ్చి, సురక్షితమగు రహదారినిచ్చుటకు శత్రువులు నిరాకరించిరనియు, వీరి జేతులంబడకుండ దప్పించికొని పాఱిపోవుటకుంగూడ వ్యవధిలేనట్లు వచ్చి చెప్పిరి. అథవా పాఱిపో బ్రయత్నించినను, సముద్రములన్నియు నింగ్లీషువారి యాధీనము గనుక, సముద్రమున కావలనుండు భూములకుబోవ వీలు లేకుండెను భూమిమీదనుండు సర్వరాష్ట్రములును, శత్రుకోటిగ నుండిరి. పారిసులోనుండు హంగామా ప్రభుత్వమువారు, డ్యూక్ ఆఫ్ వెల్లింగ్టన్ గారిని రహదారీల నివ్వమని గోరినందుకు, యిచ్చుటకు తమ ప్రభుత్వమువారి యుత్తరువులేనందున యిచ్చుటకు వలనుపడదనెనట. ఈ సంకటములన్నియు, నెవ్విధముగనైన నెపోలియన్‌ను శత్రువులకు బట్టియిచ్చుటకై 'పౌచి' యాకుట్రల బన్నుచుండినట్లు దలంచబడినది. సత్యమెట్లున్నను, పరిస్థితు లీవిధమున నడచియుండినవి.



అఱువదితొమ్మిదవ అధ్యాయము.

(౬౯)

మెల్ మెయిసన్ నగరునుండి ప్రయాణము రాచ్‌ఫోర్టు జేరుట. పడవ నెక్కుట బల్లర్‌ఫోన్ యుద్ధనావ ఇంగ్లండు ప్రయాణము. సెంట్ హెలీనాకు ఖయిదీగ గొంపోవుట శత్రుద్రోహము. నే, గారి మరణము

జూన్ తే 29 దిన సూర్యోదయ మయినది. చక్రవర్తి ఉదయమున లేచి తన గ్రంథాలయమున గూర్చొని, చింతాగ్రస్తుడ య్యుండెను. 'హార్టెంసి' వచ్చి తన తండ్రిగారికి ప్రాప్తించిన దురవస్థకు విశేష దుఃఖమగ్నురా లగుచుండెను. నెపోలియన్ గారి నోదార్చుచుండెను నెపోలియన్‌ను ప్రేమించు నమ్మకస్థులగు కొందరుద్యోగులు, వారికష్టములం దాముసుపాల్గొన కృతనిశ్చయులై, వారివెంటంబోవ సిద్ధపడియుండిరి. నెపోలియన్ యొకబల్లముందు గూర్చొని, వడివడిగ నేమో వ్రాయుచుండగ కలెన్ కోర్టుగారొచ్చిరి వ్రాయుచుండిన పేనా నావల నుంచి, మొగమెత్తి జూచి, చిరునగవు నవ్వి, యిట్లు జెప్పెను.

"మంచిది! వాస్తవముగ, దురదృష్టములలో నెల్ల నిది కట్టకడపటి దురదృష్టము. నేను సేనానాయకత్వము వహించియైనను, శత్రువులను వెడలగొట్ట దలచితిని. ప్రభుత్వమా, చాలకాల మనుభవించినాడను. ఆకోరికె, యిక నాకెంతమాత్రమును లేదు. నేనిపుడు చక్రవర్తినిం గానుగాని యింకను సైనికుడనే. ఫిరంగి ధ్వానములు వినబడుచుండగ, నాసైన్యములకు నాయకుడు లేక, యోడిపోయి యవమానపడుదు రనుదు స్థితిం దలచుకొన్న, నాకు దేహము పరవశ మగుచున్నయది. నే గోరునదంతయు, నాసైన్యమధ్యమున

గౌరవమగు చావుమాత్రమే. నేను సైన్యములతో గలియుందునేని, నిశ్చయముగ నీ ద్రోహుల ప్రయత్నములు విఫలము గావింతును. ఫ్రాంసును విదేశీయులు కమ్మిరిగదా! కడకొక గుండుదెబ్బయుగూడ గాల్పక నే దేశము నొప్పజెప్పిరి గదా! ఇపుడు ఫ్రాంసు నడచియుండు నడవడి, చరిత్రలో నేదేశముగాని, యేజాతిగాని నడచిన ట్లగుపడదు గౌరవము, జాతీయ ఔన్నత్యత, సర్వము నాశనమయ్యెను గదా! ఇట్టి దౌర్భాగ్యస్థియందు నేను తిఱుగ ప్రభుత్వ మాసించెదనని, యాంపాపాత్ముడగు 'ఫౌది' దలచియున్నవాడు. లేదు! లేదు! ఇట్టిస్థితియా, మానవంతుడగు నొక ప్రభువు యాసించునది. ఈస్థితులు, యీమనుష్యులు, వీరిని జూచిన నా కసహ్య మగుచున్నయది. నా భావికాలపు గతినిగురించినదుఃఖము నా కేమియుచు లేదు ఎట్లనో, ప్రాణ మున్నంతదనుక గడపుదును. అయితే బ్రదికియున్నంతకాలమును, యీ ఫ్రాంసు దుస్థితి నన్ను బాధింపగలదు. ఆహా! వాటర్లూ! వాటర్లూ! ఆయుద్ధమందు నాసైనికుల పోరాటము నాజన్మాంతమువఱకు, మఱువజాలను. కొద్దిసైనికులుమాత్రమె మిగిలియున్నపుడు శత్రువులు వారిని శరణుజొచ్చుమనిరి. వారు, రక్షణ సైన్యములు జచ్చుటేగాని శరణుజొచ్చుట నెఱుగమనిరి గదా! సీమీాదను యింకను యిక్కడనుండువారందరిమీాదను వారు పగ సాధింతురు. నామీాద మీాకుండుప్రేమచే మీాకేమియాపద రా గలుగునోగదా! 'కలెక్ కోర్టు' సర్వము పరిసమాప్త మయినది. మనము యొకరినొకరు విడిచిపోవలసినకాల మాసన్న మగుచున్నది. కొద్దిరోజులలో ఫ్రాంసును విడిచిపోవ నున్నాడనుగదా! నేను యునైటెడ్ స్టేట్సులో నుందును. కొంతకాలములో నాసైన్యశేషముల నక్కడికి రప్పించి కొనదగిన స్థితి గలుగగలదు అది వారికి శరణాలయ

మగుచు. నా రక్షణసైన్యములకై, యొకానొకదినమందు,
యునైటెడ్‌స్టేట్సులో నొక చికిత్సాలయ మేర్పరుప
వలసివచ్చునేమో!"

అని యిట్లు మాటలాడుచుండగ, వూర్తిపఱుగునవచ్చు గుఱ్ఱపుగిట్టల టపటప ధ్వనులు వినబడెను. వెంటనే చక్రవర్తి కిటికీవద్దకు బోయిచూడగా, నెపోలియన్ బ్రయాణమునకై గుఱ్ఱపుబండ్లు నగరిముందరి యుద్యానవనముం బ్రవేసించుచుండినవి.

అంతట నెపోలియన్ ముందునకు రెండడుగులం బెట్టి, కలెన్‌కోర్టువద్దకు వచ్చి నిలిచికొని, ఆయునహస్తమును తనచేతిలో నుంచికొని, ఆయనముఖమట్టె దీనవదనుడై చూచి, దుఃఖాతిరేకతో నోట మాటరాక, తన ప్రాణమిత్రుడగు నాతనిజేతిని బట్టుకొని మౌనముతో వందనము లర్పించి, శుభము గలుగుగాక యని దీవించుచున్నట్లు సైగజేసి, గ్రుడ్లనిండ నీరు గ్రమ్మికొనుచుండగ, వెనుకకు తిఱిగి, లోపల బ్రవేశించెను.

వెంటనే హార్టెన్సిని కవుగలించికొని, అక్కడనుండు స్నేహితులనందరిని గవుగలించి, మిత్రములతో వారిసెలవు దీసికొని, భవనమునుండి బయలుదేరి, లోగడ తాను జోసెఫైన్‌తోగూడ విహరించుచుండిన త్రోవలలోవచ్చుచు, అడుగడుగునకు నిలిచి, చుట్టును చూచుచు, ముందునకు నడచుచుండెను. అప్పుడు నిర్జానుష్యమయి చెట్టు గుబురులేని కొండరాళ్లలో, నొక పాడుబడినగుడిసె తనవాసస్థలమయి, ఆఖరున యదే తన కారాగృహమును సమాధియు నగునని ఆయన దలచియుండడు గదా!

ఉద్యానవనద్వారమందు నిలిచియుండు బండినెక్కెను. జనరల్ బెక్కర్, కౌంట్ బెర్ట్రాండ్, సావెరి, యీ ముగ్గురును వారివెంబడి గూర్చొనిరి. ఇంకను గొన్నిబండ్లలో బెర్ట్రాండుగారి భార్యయు, బిడ్డలు, కవుంట్‌మంతోలన్ కుటుంబసహితము, లాస్‌కాస్‌గారును ఆయన కుమారుడును, యింకను వారిమిత్రులగు పదునేనుమంది యుద్యోగులును, నెపోలియన్ కష్టములలో తాము పాల్గొందుమని వచ్చి చేరిరి. ఈబండ్లు రాచ్‌పోర్టునకు మఱియొకమార్గమున బోవుచుండినవి. పారిసు నుండి యిక్కడికి 300 మయిళ్లదూరము. త్రోవలలో నెపోలియన్‌ను హత్యజేయు ప్రయత్నము లుండునని, అందరు నాయుధపాణులయి, జాగ్రతగ నుండిరి. నెపోలియన్ నెమ్మదితో నిర్భీకముగ నుండెను రాత్రి 10 గంటలకు ముప్పదిమయిళ్లు ప్రయాణముజేసి 'రాంబొల్లెట్' అనుగ్రామముం జేరిరి. అక్కడనుండు యొక పురాతనభవనమం దారాత్రి నిద్రించి జూన్ తే 30 ది యుదయముననే బ్రయాణము

సాగించిరి. జూలై తే 1 ది టూర్సు (Tours) జేఱగలిగిరి. మధ్యాహ్నమునకు పాటియర్సు జేరిరి ఎండ బహుతీక్షణముగ నుండినది. మఱునాటి సాయంత్రమునకు నైర్ట్ (Niort) నగరము జేఱవచ్చిరి. ఇక్కడ, రాచ్ఫోర్టునందు చక్రవర్తి కొఱకై యేర్పాటు గాబడియుండిన నావలను, సముద్రములోనికి బోనివ్వక యింగ్లీషు యుద్ధనావ లాటంకపరచుటకు సిద్ధపడియున్నవను వర్తమానము దెలియ వచ్చినది ఇపుడు నెపోలియన్ స్థితి బహుకష్టముగ నేర్పడినది. అక్కడనుండిన సైన్యములు, తమరు నాయకత్వమువహించి నడపింపుడని ప్రార్థించెను. అట్లు నెపోలియన్ జేసియుండెనేని నెపోలియన్ తనను గాపాడికొని యుండువాడు. సర్వసైన్యములును ఆయనను గలిసియుండెడివి. శత్రురాజులు వణకుచు అనుకూలమగు సంధికి వచ్చియుందురుగాని, తన ప్రాణలాభములకై ఫ్రెంచివారిలో ఒకని నెత్తురుబొట్టును గూడ వ్యయపరచుటకు తన కిష్టములేదని గంభీరముగ జెప్పి, యీయుద్యమ మంగీకరింపకుండెను.

ఇట్లు ఆటంక బరుపబడియుండు వర్తమానమును, పారిసునకు దెలియ జేసిరి. అందులో, ఇంగ్లీషువారిట్లు ఆటంకపరుపకుండుటకు, సమ్మతింపనియెడల, నెపోలియన్ నాయకత్వము వహించుటకు సభవారి యంగీకారమొసగవలసినదనియుం గూడ వ్రాసియుండిరి ఇందులకు 'ఫౌచి' ఆలశ్యముగాకుండ చక్రవర్తి పడవ నెక్కవలసినదనియు, అట్లెక్కవలసినదిగ, గౌరవలోపము గాకుండ వారిని బలవంతపరుపవలసినదనియు, నాయకత్వము వహించువిషయమయి, శత్రువులతో జేసికొనియుండు యొడంబడికెను ఫ్రాంసు నెమ్మదికిని భంగమగును గనుక అంగీకరింపజాలకున్నామని బదులు వ్రాసిరి ఈయన కిట్లు వ్రాయించి, నెపోలియన్ యెక్కియుండు నావల సముద్రములో సబురుజేయ సెల వొసగవద్దని, రాచ్ఫోర్టులోనుండిన నావికోద్యోగునికి రహస్యముగ వర్తమానమంపియుండెను. ఇపుడు ఫౌచికుట్ర స్పష్టమయినది. దేశమందు నెపోలియన్ యుండినచో తన [illegible]హాయమని భావించి, పడవల నెక్కించి, దేశమునకు దూరస్థముగ నుంచి, ఇంగ్లీషువారికి [illegible]హాయిమగును గనుక పోనివ్వలేదను మిషతో నిలిపియుంచి, నుల [illegible]రాసస్థితిలో సముద్ర తరంగములలో నుంచవలెననియు, యింతలోపల శత్రువులు పారిసుజేరు వారిసైన్యములు ప్రవేశించి యుండునపుడు, జనులవలన భయము లేకుండును గనుక, అపుడు సముద్రములో నుండిన నెపోలియన్ను సులభముగ బట్టియివ్వవచ్చునని జేసిన మోసమని జదువరు లూహింపగలరు.

ఇది [illegible], నెపోలియన్‌ను పడవల నెక్కించినతరువాత యా పడవనాయ [illegible] ద్రోహమై, దాటిపోవుటకు చాలినంత యవకాశమున్నను, తననావ కపాయ [illegible] కాదారిలేసిది తాను లంగరు యెత్తిపోనివ్వనని జెప్పినట్లును 'పోచి' [illegible] ముష్కంను జదువగలరు

[illegible] తే 3 ది యుదయమునకు చక్రవర్తి రాచ్‌పోర్టు జేరియుండెను. [illegible] ఫ్రెంచిరాజు [illegible] వారివారి కాలములలో జేసిన యభివృద్ధులను మించి [illegible] నెపోలియన్ ప్రభుత్వ స్వల్ప కాలములో జేసియుండెను. ఈ నగరము [illegible] లుండినవి త్వరగ బయలుదేరదలచి యుండెనుగాని, యెదో [illegible], [illegible] యైదురోజులు గడపి, ఆఖరున తే 8 ది సాయంత్రము [illegible] సిద్ధముగనున్నవని జెప్పిరి. ఆ రెండునావలు 'సేలు' మెడూ [illegible]. మఱునాడు సాయంత్రము 4 గంటలకు ఫ్రాన్సుతీరమును [illegible] సముద్రములో [illegible] నావల జేఱుటకై, రేవులో పడవల నెక్కిరి. సముద్రము [illegible] దూరములో నావ లుండుటవలనను, రాత్రి 8 గంట [illegible] నావల సమీపింప లేవయ్యెను. ఆరాత్రి నావలో నిద్రించిరి [illegible] తే 9 ది యుదయమున యీనావలు ఏక్సు (Isle of Aix) అను [illegible] ఫ్రెంచివారిది అక్కడ లంగర్లు వేసిరి. చక్రవర్తిని [illegible] ఆద్వీపవాసస్థు లరుదెంచి జయధ్వనుల జేసిరి ఇంతలో నక్కడి కొక [illegible], శత్రువులు పారిసును స్వాధీనపరచికొన్నారనియు 'పోచి' [illegible] సిద్ధపడినాడనియు జెప్పి, ఫ్రెంచిభూమిమీద నెపో [illegible] పెట్టనిచ్చినయెడల గొప్పరాజద్రోహ నేరమగునని వచ్చినయుత్త [illegible] కాతెలియజేసెను. తే 10 ది యంతయు నావలో నుండెను. తే 11 ది సముద్రములో నుండిన యింగ్లీషుయుద్ధనావ యధికారివద్దకు, సంధి [illegible] 'సవ్యార్క్' ఆఫ్ రావిగోయును 'లాస్ కాస్' గారును బోయి, ఫ్రెంచి [illegible], తటస్థ రాష్ట్రనావలుగాని చక్రవర్తిని అమెరికాకు దీసికొనివెళ్లుటకు [illegible] యాక్షేపణ యున్నదా యని యడుగబోయిరి. నెపోలియన్ యుండు [illegible] బట్టుపడ్చుకొనవలసినదిగ తనకుత్తరువులు వచ్చియున్నవని ఆయన జెప్పెను. [illegible] చక్రవర్తి ఇంగ్లండు బో నిచ్ఛగించెనేని, మీయోడలో నెక్కించి [illegible], మీకేమయిన యాక్షేపణ గలదా యని యడిగిరి అందునకు తాను [illegible] గారికి వ్రాసి కనుగొనవలయుననియు, యింతలో చక్రవర్తిగారు, తన

యోడవద్దికి వచ్చిరేని, తన జవాబుదారిమీద నెక్కించికొనెదననియు అయితే ఇంగ్లండులో వారి యాహ్వానమును గురించి తా నుత్తరవాదిగా జాలననియు; నిష్కపటముగ జెప్పెను. మఱియు రెండురోజులలో తనకుత్తరువు రాగలదనియు, తాను రోడ్సులోనుండును గనుక అక్కడికి వచ్చినట్లయిన సమాచారము జెప్పెదననియుఁ జెప్పెను. ఈసంగతి నెపోలియన్ విని, ఆలోచించి, యేమయిన యగును గాక, లంగరులెత్తి నావల బోనివ్వవలసినదిగ నే జెప్పితినని నావయధికారికి జెప్పుమనెను ఆతను సబురు సాగింపగూడదని తనకుత్తరువు వచ్చినట్లు జెప్పి నావనడపింప దయ్యెను.

'మెడూసా' నావ యధికారిమాత్రము, చక్రవర్తియం దభిమానము గలవాడై, ఇంగ్లీషునావకు దెలియకుండనైనను, పోటీయైనను, సబురు సాగించెదనని చెప్పెను గాని, ఇంగ్లీషునావ 74 ఫిరంగులు గలదియును, ఫ్రెంచినావ 60 ఫిరంగులు గలదియు నగుటచే, యపాయహేతువుగ నుండెను

చక్రవర్తిగారి యొక నోటిమాట, 'సేల్' నావయజమానిని సముద్రములో దొర్లించి, చక్రవర్తిమనుష్యులే నావ నడపించికొని పోగలిగియుండెను గాని చక్రవర్తి తన ప్రాణరక్షణకొరకు కొకనిని జెఱచువాఁడుగాడు గనుక, అట్టిపనికి సమ్మతింప దయ్యెను.

అక్కడ సముద్రములో నొక డేనిష్ యోడయుండి చక్రవర్తిని తనయోడమీద సురక్షితముగ దీసికొనిపోదుననియు, ఒకవేళ యింగ్లీషువారు సోదా వేసినను అగుపడకుండునట్టి స్థలమొకటి చక్రవర్తిగారి కేర్పరుతుననియు, దీనుడై సౌహార్ధ్ర హృదయముతో నాహ్వానించెను. ఆలోచించి, యిట్లు జేయుటయు తన గౌరవలోపమని యంగీకరింప దయ్యెను.

జోసపు బోనపార్టి (నెపోలియన్ జేష్ఠభ్రాత) బోర్డోనుండి అమెరికాకు బోవుటకై యేర్పాటుజేసికొని యుండెను. ఆయన నెపోలియన్ వంటి పోలికలు గలవాడు. గనుక తాను చక్రవర్తిస్థానములో నావలో నుందుననియు, తనకుబదులుగ నెపోలియన్‌ను అమెరికాకు వెళ్లిపొమ్మని ... ప్రార్థించెను. ఇందునకు తనకు సంభవింపగలకష్టము లనుభవింపుమని తనసోదరు నొప్పగించి తాను వెళ్లిపోవుటకు సమ్మతింప దయ్యెను. కొందరు తిఱిగి తీరమునకు బోయి యుద్ధ ముపక్రమింపుద మనిరి. ఇయ్యది జననాశనహేతువుగ నుండునని దానికిని సమ్మతింప దయ్యెను. నావికోద్యోగు లగు కొందరు చిన్నయుద్యోగులు రెండుచేపలఁ బట్టుపడవల నేర్పాటుజేసి వాటిలో తీరము

నుండిస్పెయినుగాని సముద్రములో బోయి అట్లాంటిక్ సముద్రమును దాటుద మనిరి. నెపోలియను తన గౌరవలోపమని సమ్మతింప డయ్యెను.

తే 14 వ తేదిని (Bellerphon) బెల్లర్ఫోన్ నావ నాయకునివద్దకు లాస్ కాస్గారిని బంపగ, చక్రవర్తి ఇంగ్లండునకుబోవుటకు దీర్మానించికొనెనేని తనయోడలో నెక్కించికొనవలయునని యుత్తరువు వచ్చినదనియు, యిష్టమగునేని తనయోడ వారి స్వాధీనపఱచెదననియు జెప్పెను. ఇట్టిపరిస్థితులు నెపోలియన్ తనస్నేహితులతో నాలోచింపగ. యిద్దరుతప్ప మిగతవారందరు ఇంగ్లండువెళ్లుట మంచిదని సలహా నిచ్చిరి. కటకట నింగ్లండునకుబోవుటకే నిర్ధారించికొని, ఱేపటియుదయమున బయలుదేరున ట్లనుకొని, అప్పటి ఇంగ్లండురాణిగారి కిట్లు వ్రాయించెను.

"మహారాణిగారికి నాదేశమును భంగపఱచు కక్ష్య లేర్పడియుండుటవలనను, యూరపురాజులతో శత్రుత్వ మేర్పడుటవల్లను, నా రాజ్యసంబంధముల విసర్జించి, 'తెమిస్టాకిల్సు' (Themis tocles) వలె చలిగాచికొను మీపంచల కొచ్చినాడను. నాశత్రువులలో బలవంతులును, అచలమనస్కులును, దయార్ద్రహృదయులు నగు, మీ న్యాయచట్టములరక్షణ నాకొసగవలయునని యడుగుచున్నాడను."

అని వ్రాయించి యీజాబును జనరల్ గౌర్గార్డ్ (General Gourgaurd) తీసికొనివెళ్లి లండన్లో రాణిగారి కివ్వవలసినదనియును, రేపు 'బెల్లర్ఫోన్' యోడకు వచ్చెదనని ఆ యోడయజమానికి జెప్పుమనియు జెప్పిపుచ్చెను.

ఆరాత్రి యీ బ్రిటిషుప్రభుత్వమువారిని నమ్మవలదని ఫ్రెంచియోడనాయకులనేకులు బ్రతిమాలిరి. వారు, యెట్లయినం దప్పించికొని బో వీలగుననియు, యీ శత్రువులచేతులలో జిక్కికొనవద్దనియుం బ్రతిమాలుచుండు సమయములో 'జనరలు బెక్కర్' పఱుగెత్తి వచ్చి, చక్రవర్తిని బట్టుపఱచికొనుటకై, కొందరు యుద్ధోద్యోగులు బోర్బన్లచే బంపబడి వచ్చియున్నారని జెప్పెను. నెపోలియన్ తక్షణమే యుడుపుల ధరించి, ఒక డింగిపడవ నెక్కి బ్రిటిషుయుద్ధనావం జేరుటకై వెళ్లిపోయెను. చక్రవర్తితోగూడ నుండువారు, స్త్రీలు బిడ్డలు, అందరు జేరి ఏబదితొమ్మిదిమంది గలరు. జనరల్ బెక్కరుగారు నేనును వచ్చెదనాయని యడుగగ, ఎంతమాత్రమును వలదనియు, మీరు నావెంట వచ్చెదరేని, మీరు నన్ను ఇంగ్లీషువారి కొప్పగించితిరను యప

కీర్తి మీఁద రాఁగలదనియు, గనుక రావద్దని చెప్పి నిలిపివేసెను. ఈయన నూతన హంగా మ్యా ప్రభుత్వపువారిచే, నెపోలియన్ మీఁద కాపుదలకై బంపబడినవాఁ డయ్యెను, అందరివలె నెపోలియన్ యందు ప్రేమాభిమాన ముదయించి, దుఃఖముతో మాటాడలేక, ఘోరున నేడువసాగెను నెపోలియన్ ఆయనహస్తమును బట్టికొని తనను గౌగలింపమనెను ఇదివరకే యీ జనరలుపరిచయ మాయనకు లేనందులకు చింతించి, సెలవు దీసికొని వెడలిపోయెను.

అంతట ఇంగ్లీషువారి బెల్లరోఫోన్ సమీపమునకు, నెపోలియన్ డింగి చేరఁగనే ఓడయధికారులు, నవుకరులు, అందరు మర్యాదగ వారి నాహ్వానించిరి. వారి కేర్పాటు జేసియుండు గదిలోనికి పిలిచికొనిపోయి విడిపించిరి. అక్కడ యోడలోనివారినందరిని నెపోలియన్ గారిని దర్శింపజేసిరి. వెంటనే లంగర్లు యెత్తబడి ఓడచాపలెత్తి, నావ ఇంగ్లాండుకు బోవుమార్గమునుఁ బట్టి పోవుచుండినది. ఆసాయంత్రమునకు సుపర్బ్ (SuPurb) అనుయుద్ధనావ యగుపడి, బెల్లరోఫోన్ను లంగరు వేయవలసినదిగ ప్రార్థించినది. అంతట నా యోడయజమాని, యా యోడలోనికి వచ్చి, నెపోలియన్ గారిని దర్శించి, చాలసేపు మాట్లాడి, మఱునా డుదయమున విందునకు రావలసినదిగ ప్రార్థించెను. మరునాడా యోడలోనికివెళ్లి విం దారగించుసమయమున, బెల్లరోఫోన్ కంటె, తనయోడ విశాలముగ నుండును గనుక మార్చికొనిన బాగుండునని ప్రార్థించెను. అయితే, కొద్దిరాజుల ప్రయాణమున కెట్లున్నను చింతలేదనియు, తా నా యోడను విడచివచ్చుటచే వారిమనసున కాయాసము గలిగింతును గనుక రాజాలనందునకు క్షమింపుడనియుం గోరియుండెను. ఇపుడు నావ తిఱుగ సబురుసాగినది. తొమ్మిదిరోజు లగువఱకు, యొకయింగ్లీషు రక్షకస్థానము (Harbour) జేఱఁగలిగినది. ఈ ప్రయాణమందంతయు నెపోలియన్ సంతోషముగ నుండియుండెను. వారికి చక్రవర్తికొసగు మర్యాదగౌరవములే జూపుచుండిరి వారిని యోడలోనివారునుఁ గూడ 'ప్రభూ' యేలినవారు అని గౌరవములతో బిలుచుచుండిరి.

నావ తే 25 ది ఉదయమున 9 గంటలకు టార్బే రక్షకస్థానము జేఱినది. ఇక్కడికి కొన్నిమయిళ్లలో నుండు 'ప్లిమత్' నందలి ఇంగ్లీషు సేనానాయకుడు, తాను నెపోలియన్ దర్శనముజేయ నభిలషించి యున్నాననియు, వారి సౌకర్యము కొరకు యిక్కడ నేమయిన యేర్పాట్లు గావలసినచో జేయ సిద్ధముగనున్నా డననియు, వాటర్లూయుద్ధమందు గాయపడి వారివద్దకు ఖయిదిగ గొంపోబడిన తనమేనల్లునకు,

వారు స్వంతముగ జూచుచుండు ప్రేమావాత్సల్యతలకు పెక్కువందనము లర్పించినాడనని జెప్పవలయుననియు, యీ నావయజమానునకు వ్రాయించెను.

తే 25 ది రాత్రి లంగరులెత్తి నావ మఱునాడు మధ్యాహ్నమునకు 'ప్లిమత్' రేవు జేరినది. ఇక్కడ జేరునప్పటికి, పరిస్థితులు మారియుండినవి. ఈ నావ యజమాని (Captain maitland) కెప్టన్ మెయిట్‌లాండు దుఃఖముతో నుండియుండెను. అనేక యుద్ధపడవలు, యుద్ధనావలు, ఆయుధపాణు లగుసైనికులు, ఫిరంగులతో నీ యోడచుట్టును వచ్చి వాటివాటిస్థానములలో కోటగట్టినట్టు కావలి యుండసాగినవి. ఇవిగాక, యింకను కొంతదూరములో, కొన్ని యుద్ధనావల నుంచియుండిరి. ఒకవేళ ఇంగ్లండుజనులు నెపోలియన్‌ను బిలిచికొని వెళ్లి ఇంగ్లండు సింహాసనమిత్తురను భీతి యున్నను యింతబందోబస్తు జేసికొని యుండరట.

ఇది యిట్లుండగ, నెపోలియన్‌ను బట్టి బోర్బన్‌ల కొప్పజెప్పి కోర్టుమార్షల్ విచారణజేసి శిక్షింపుడని జెప్పవలయునా, లేక బ్రదికియుండునంతకాలము, ఖయిదిగ సెంట్ హెలీనాకు బంపవలయునా, యని ప్రివికౌన్‌సిలులో చర్చ జరుగుచున్నట్లు నావలో పుకారాలు బుట్టినవి.

ఈ ప్లిమత్ రేవులో, టార్‌బేరేవునకు మించి, చుట్టుప్రక్కల ముప్పదిమయిళ్ల దూరమున నుండి జనులువచ్చి గుంపులుగుంపులుగ వెయ్యిపడవల జనులు జయధ్వనులు జేయుచు, వీరిదర్శనార్థమై వచ్చియుండిరి. ఇంగ్లండు మంత్రివర్గమువారు బ్రచురించిన వీరిమీదిదూషణలు పెడచెవినిబెట్టి, ఆయన కరుణ, ఔదార్యము, గౌరవస్వభావములను గొనియాడుచు జనులు వీరిని దర్శించుటకై తా మెక్కియుండు పడవల బెల్లర్‌ఫోన్ వద్దకు రానిచ్చుచుండిరి. ఇంగ్లీషుప్రభుత్వమువారి యుద్ధనావలు వారిని 300 గజములదూరములో నుండునట్లు ఫిరంగులుగాల్చి సమీపింప నివ్వరైరి. ఈ దెబ్బ దగిలి జనులతోనిండియుండు రెండుపడవలు మునిగిపోయినవి. ఇంగ్లీషుయోడలోనుం ఇంగ్లీషురేవులో ఇంగ్లీషుజనులే యీయనను విడుపింతురేమో యనునంతభయ మింగ్లీ వారికి గలుగులాగున యానాటి ప్రబలజనోత్సాహ ముండినది.

ఈ బెల్లర్‌ఫోన్ మీద రాత్రింబగళ్లు రెండు యుద్ధనావలు గాచియుండవలె నట్లు యేర్పాటు గాబడియుండెనట! జూలై తే 30 ది సాయంత్రమునకు ఇంగ్ల అండర్‌సెక్రటరి 'సర్ హెన్రిబాన్‌బరి' అడ్మిరల్ 'కీత్' గారితోగూడ నావలోనికివ దస్కతులు లేనట్టియు, అన్యాయమయినట్టియు అక్రమమయినట్టియు, అప్రసిద్ధమ నట్టియు యీ క్రిందితీర్పును చక్రవర్తికి జదివి వినుపించెను.

> "జనరల్ బోనపార్టికి, యూరపు దేశనెమ్మదిని భంగపరుపగల సదుపాయము లుండజేయుట, మాదేశ పట్లను మా మిత్రులపట్లను, యుండవలసిన మాకర్తవ్యమునకు విరోధముగ నుండగలదు. ఇందుకొరకై ఆయనను ఖయిదులో నుంచుట ముఖ్యావశ్యక మయినది. వారిభవిష్యత్ నివాసార్థమై సెంట్ హెలీనాద్వీపము నేర్పాటు జేయబడినది. అక్కడి శీతోష్ణస్థితులు ఆరోగ్యమయినవి. మఱియొక స్థలమయినపక్షమునకు, వారి దేహరక్షణకొరకు విధిలేక యుంచ నవసర మగు కాపుదల ఖర్చులు, యీ స్థలమయినయెడల తగ్గిపోవుటే గాక, యీ ద్వీపనైసర్గికస్థితి, వారికి తగినంత స్వేచ్ఛ నొసగగలదు జనరల్ బోనపార్టి ఒకశస్త్రజ్ఞుని (Surgeon) (సావేరి, లలిమాండుతప్పు) యేముగ్గు రుద్యోగులనయినను, 12 మంది సేవకులను దీసికొనిపోవచ్చును. వీరును యుద్ధఖయిదీలుగ భావింపబడుదురు. యీ ఖయిదీలవెంట కొద్దిరాజులలో 'సర్ జార్జి కాక్ బరన్' బయలుదేరి వారిఖయిదు స్థానముం జేర్పవలయును."

అని వ్రాసియుండిరి.

ఈ సర్ జార్జి కాక్ బరన్, నెపోలియన్ను జనరల్‌గ భావింపవలయు నేగాని చక్రవర్తియని భావింపగూడదనియు, నెపోలియన్ గారి సామానులు, ఆహారవస్తువులు, నగలు, ద్రవ్యము, వజ్రములు, మార్పుపత్రములు, అన్నివిధములగు చరాస్తిని సోదావేసి పట్టుబఱచికొని, ఇంగ్లండు మంత్రివర్గమున కొప్పగింపవలయుననియు, వాటిమీద రాబడువడ్డిని, వీరి కారాగృహఖర్చులకు వినియోగింపుచుండవలయుననియుం గూడ, యుత్తరువు జేసియుండిరి

నెపోలియన్ యింటిసేవకులు చక్రవర్తితోగూడ వెళ్లినయెడల వారును ఖయిదులోనున్నట్లే భావింపబడు ననిరి.

ఈవిధముగ చట్టవిరోధముగ బ్రిటిషు రాజ్యవిధాన మడుగున ద్రొక్కి, చట్టమునకు న్యాయమునకు విరోధముగ, యొక ప్రసిద్ధపురుషుడగు విదేశీయుని, నేరస్థాపన

గాని, విచారణగాని లేకనే, యావజ్జీవపర్యంతరము ద్వీపాంతరవాసశిక్ష విధించిరి. ఈతీర్మానము కేవల యక్రమమని దెలిసిగాబోలు మంత్రివర్గమువారు దీనిని సంతకములు జేయుటకు సాహసింపకైరి. ఈతీర్పుం జదువుచుండగ నెపోలియన్ శాంతముతో మవునముగ విని.

> "నే నింగ్లండునకు యతిధినే గాని ఖయిదిని గాదు. బ్రిటిషుచట్టముల రక్షణగోరి నేను స్వయముగ వచ్చితిని. నావిషయములో మీ దేశచట్టమును, వివిధ దేశ జాతీయచట్టములను యనాదరించి అతిధియెడల జూపవలసిన పవిత్రమగు కరుణనుగూడ త్యజింప సాహసించితిరి. వా రిట్లుజేయుటకు హక్కులేదని నొక్కి జెప్పుచున్నాడను. బ్రిటిషుప్రజల గౌరవప్రతిష్ఠల గాపాడుకొనుడని ప్రార్థించెదను."

అని చెప్పెను. అంతట అడ్మిరల్ గారును సర్ హెన్రి బాన్‌బరిగారును వెళ్లియుండిరి. నెపోలియన్ స్నేహితులతో నిట్లని చెప్పెను.

> "సెంట్ హెలీనాలో ఖయిదుజేయుట యతి క్రూరమయిన సంగతి. ఆ యుష్ణదేశమందు, భూభాగమున కెంతయోదూరములో, ప్రపంచసంబంధము లేకుండ, నాకు ప్రియమగు ప్రతిదానికి దూరస్థునిగ జేసి, జన్మ మున్నంతవఱకును ఖయిదున నుంచుటా! తామన్లేను యినుపబోనుకంటె కేవల యన్యాయమయినది. నన్ను సేనానాయకు డనిరి! ఇంతకంటె నన్ను బోర్బన్‌ల కొప్పగించిన చాల సంతోషింతును. నన్ను మతబోధకు డనరాదా? నాసైన్యములకును మతమునకును యధిపతిగ నుంటినిగదా! నన్ను లండన్‌గోపురమందుగాని, ఇంగ్లండులోని యేకోటలోగాని ఖయిదు జేసియుండిరేని యింత జింతించియుండను నన్ను, ప్రపంచములోకెల్ల నత్యుష్ణభాగమగు నొక ద్వీపాంతరమునకా బంపుట! ఇంతకంటె యీక్షణమందు నాకు మరణదండన వ్రాసి చేవ్రాలు జేసియుండగూడదా!

ఆ దేశ శీతోష్ణస్థితిలో నాబోటివాడు చాలకాలము జీవింపజాలడు.”

అని చెప్పి యిటునటు శాంతముతో దిరుగుచు, లాస్‌కాస్‌వంక జూచి

“స్నేహితుడా! యొకప్పుడు మీయందరిని విడిచిపోవలయునని తలంపు గలుగుచున్నది. ఇది అంత కష్టమయినది గాదు. కొద్దిమనోద్రేకమే యావశ్యకము. నేను త్వరగ గడతేఱిపోదును అంతయుం దీఱిపోవును. అపుడు మీరుబోయి తిఱుగ మీకుటుంబములతో సుఖముగ జేఱగలుగుదురు.”

అని యనగనే, ఆటువంటి యభిప్రాయముల దలపెట్టకుడని లాస్‌కాస్ బ్రార్థించెను.

“మంచిది! ఒకమనిషి వాని విధిప్రకార మనుభవించి తీరవలెను. నావిధి యెట్లున్నదో యది పూర్తి గావలెను.”

అని యనెను.

ఇంగ్లండుమంత్రుల యక్రమమునకు బెల్లర్‌ఫోన్ యజమానియు, సేవకులును, అసహ్యపడియుండిరి. చక్రవర్తిగారితో వచ్చినవారిలో, యిపుడు నలుగురుమాత్రమే పోవలసినట్లేర్పడినందున అందరును జింతింపసాగిరి ప్రతివాడును ఆ నలుగురిలో నొకడుగ నుండవలెనని గోరుచుండిరి. లండన్‌లోని వార్తాపత్రికలు బ్రిటిషు మంత్రివర్గముయొక్కచర్య నతితీవ్రముగ ఖండించినవి

నెపోలియన్‌ను సెంట్‌హెలీనాకు దీసికొనివెళ్లుటకై ‘నార్తంబర్‌ల్యాండు అనుయోడ నేర్పాటుజేసి, అడ్మిరల్ కాక్‌బరన్ అనునాయకుని క్రిందనుంచిరి ఆ నావ ‘పోర్టుస్‌మత్’ రేవులో సికస్తు స్థితిలోనున్నందున బాగు జేయబడుచుండెను చక్రవర్తియం దభిమాన మాదేశమందు దినదినాభివృద్ధి యగుచుండుటచే, మంత్రులు త్వరపడుచుండిరి. అట్టిస్థితులలో నొక యింగ్లీషున్యాయవాది సలహామీద, యీక్రింది యాక్షేపణాపత్రమును ఇంగ్లీషు ప్రభుత్వమువారికి వ్రాసిపంపెను.

“భగవంతునియొక్కయు అఖండమానవకోటియొక్కయు కండ్లయెదుట, నాపవిత్రమగు హక్కులకు విరోధముగ, నాదేహమును, నాస్వేచ్ఛను దుర్మార్గముగ నిర్బంధించియున్నందున, నేను ప్రమాణముగ నాక్షేపిం

చుచున్నాడను బెల్లర్ఫోన్ యోడమీద నాస్వేచ్ఛగా వచ్చితిని నేను ఖయిదిని గాదు నే నింగ్లండు యాతిథ్యమును గోరివచ్చితిని. నా యిష్టమయినయెడల, నేను నాసహచరులతో తనయోడమీద రావచ్చునని ప్రభుత్వమువా రుత్తరువుజేసిరని, ఆ యోడయజమాని జెప్పినందున నమ్మి, ఇంగ్లండు రక్షణక్రింద నుండగోరి వచ్చితిని. నేను బెల్లర్ఫోన్ మీద నెక్కగనే, బ్రిటిషుప్రజల యాదరణాపాత్రుడగుటకు నాకు హక్కుగలదు. అట్లు బెల్లర్ఫోన్ యజమాని కుత్తర్వనిచ్చుటలో, నన్ను బోనులో బడద్రోయుటకై యుండెనేని, బ్రిటిషు ప్రభుత్వగౌరవమును, యీ పతాకగౌరవమును పోగొట్టికొనుటే! ఇకమీద మీ నిష్కాపట్యతలు, మీ చట్టములు, మీ స్వతంత్రతలను గురించి జెప్పికొను మీ ప్రగల్భములన్నియు నిష్ప్రయోజన మగును. నేను చరిత్ర నుద్ఘోషించుచున్నాడను. ఇరువదిసంవత్సరములు ఇంగ్లీషువారిమీద యుద్ధమాడిన యొకశత్రువు, కష్టకాలమందు తనస్వేచ్ఛగ వారిచట్టముల శరణుజొచ్చుటకు వచ్చెనని చరిత్ర జెప్పును. మీ చట్టములయందు ఆయన కున్న గౌరవనమ్మకముల కింతకన్న, నే రుజువు గావలసియుండును? అయితే యిట్టి గౌరవనడవడిని జూచి ఇంగ్లండు ఎట్లు వర్తించినది? అది ఆదరించుదానివలె చెయిజాపి, నమ్మకముతో శత్రువును దగ్గరకు రానిచ్చి జొచ్చినతరువాత, వానినిఁ బలిదీసికొనియుండెనని చరిత్ర జెప్పితీఱును.”

యుద్ధములోనుండు బెల్లర్ఫోన్లో
తే 4 ది ఆగస్టు 1815.

నెపోలియన్.

ఆమరుదినము సాయంత్రము యోడ పైభాగమందు లాస్కాస్గారితో మాట్లాడుచు, యిటునటు దిరుగుచు, తన లోచొక్కాయి జేబులోనుంచి యొకవిలువగల

వజ్రాల కంఠహారమును గుట్టుగ దీసి, "నాకై దీనిని జాగ్రతగ నుంచుమ"ని మాత్రము జెప్పి ఆయన చేతులంబెట్టి నడచుచుండెను ఆవల మరియొక సంగతినిగురించి మాట్లాడసాగెను.

ఈ చక్రవర్తిని, మంత్రివర్గము బారినుండిదప్పించి, బ్రిటిషుచట్టముల క్రింద ఆయనను గాపాడదలచి, లండన్‌లోని న్యాయవాదులు రెండుపాయముల నాలోచించిరి. ఒకటి 'హెబియస్ కార్పసు' మూలమున దెప్పించుట రెండవది విచారణలో నుండిన యొకవ్యాజ్యములో ఫ్రెంచి నావికస్థితివిషయ మగుసాక్ష్యము గావలయునని, ఆయనను సాక్షిగ గోరి పిలిపించుట అను రెండుపాయముల వెదకిరి

(హెబియస్ కార్పసు అనగా, ఖయిదులో నుంచియుండు యధికారికి, ఖయిదీని హాజరుపరచి, ఎందునిమిత్తమై ఖయిదులో నుంచినది జవాబు చెప్పవలసినదిగ యాజ్ఞాపించు యుత్తరువు) ఈన్యాయవాదులు హెబియస్ కార్పసు యుత్తరువును పొంది, నెపోలియన్‌ను స్వాధీనమందుంచికొనియుండు 'లార్డుకీత్' గారిమీద జారి జేయింప బోయినందుకు, జారి జేసికొనకుండుటకై యొకపడవనెక్కి వెళ్లిపోయెను. జారి చేయుటకై వెంబడించిరి గాని చిక్కక పాఱిపోయెను. వీరినడవడి కనేకులు గోపపడిరి.

ఈస్థితులం జూచి, ప్రభుత్వమువారు భయపడి, బెల్లరోఫోన్ తక్షణము రేవు విడిచి టార్‌బే రేవువెంబడి సముద్రములో, పోర్ట్సుమత్ నుంచి ఏర్పాటుగాబడి పొగయోడ వచ్చువఱకు, యుండవలసినదిగ నుత్తరువు జేసిరి. సముద్ర మల్లకల్లోల ముగనున్నను, ఆయోడ అనేకదినము లాసముద్రములో పడియుండ నిచ్చిరి.

చక్రవర్తి తనతోగూడ గ్రాండుమార్షల్, బెర్‌ట్రాండ్, కవుంట్ మంతోలన్, కవుంట్ లాస్‌కాస్‌గారిని రమ్మనిరి. జనరల్ గోర్‌గార్డు తనను విడిచిపెట్టినందులకు చింతించగ లాస్‌కాస్‌గారిని ప్రయివేటు సెక్రటరి అని చెప్పి, వీరిని ముగ్గురిని యుద్యోగులహోదాలో జేర్పించెను.

తే 7 ది సాయంత్రము నార్తంబర్‌ల్యాండునావ యరుదెంచినది అడ్మిరల్ క్రీత్, అడ్మిరల్ కాక్‌బరన్ అనువారలు నాయకులుగ వచ్చిరి నెపోలియన్‌గారి సొత్తుల స్వాధీనపరచమని యడిగిరి. వీటిని ప్రభుత్వమువా రపహరింపరనియు, దాచియుంచెదరనియు, అవసానమందు వీలునామాద్వారా వినియోగింప హక్కుగల దనియుం జెప్పిరి. కొన్నిమాసముల కావల నెపోలియన్ సిబ్బందిలో నెవరయినను, ఆయన పాఱిపోవుటకు సహాయపడిరేని అట్టివారికి మరణదండన యని పార్లమెంటు వారు చట్ట మేర్పరచిరట.

అడ్మిరల్ కాక్‌బరన్ సోదావేయుట కారంభించెను. చక్రవర్తి సేవకుడు 'మార్చండ్' అనువాడు పెట్టెలు మొదలగునవి తెఅచి చూపించుచుండగ, ఫ్రెంచి నాయకు లిది జూడలేక ఆవలికి వెళ్లియుండిరి. ఆపెట్టెలలో లక్ష బంగారుఫ్రాంకు లుండినవి. నవుకర్ల బహుమానములు మొదలగు ప్రకృతఖర్చులకని పదిరెండువేలా యేనూరుఫ్రాంకులను, ఆ నవుకరువద్ద నిచ్చిరి. మిగతవజ్రములు, నోట్లు వగైరా జేరి 40 లక్షల ఫ్రాంకులం దీసికొనిరి.

ఆయిద్దరు అడ్మిరల్సును చక్రవర్తిగారి గదిలోనికి వచ్చిరి. దుఃఖముతో శాంత మవలంబించి చక్రవర్తి ఆగది కిటికీలవద్ద నిలచియుండెను. ముగ్గురు జనరల్సును యీ జరుగుచుండెడి నడవడిని జూచి కోపావేశులై ప్రక్కన నిలిచియుండిరి 'లార్డుకీత్' విధిలేక, సిగ్గుతో, వణకుచు, 'తమ ఖడ్గమునివ్వ ఇంగ్లం డడుగుచున్నయది' అని చెప్పెను.

ఈవిపరీతమగునడవడి ఆయనను దుఃఖమునుండి లేపినది. తనఖడ్గపు పిడిబట్టి కొని, ఆయనతట్టు జూచుసరికి, సామాన్యులు సహింపజాలని యీ దృష్టిపరంపర ాయనమీద బ్రసరింపగనే, తలవంచి వందనము లర్పించి, యొకమాటనుఁగూడ లుకనేరక, వెనుకకు మఱలివెళ్లెను వెంబడియుండిన కార్యదర్శి ప్రభుత్వపువారు త్తి దీసికోవలసినదిగ కఠినముగ నుత్తరువు జేసిరని హెచ్చరింపగ "అధికప్రసంగ ంనవసరము నీపని నీవు జూడుము" అని జెప్పి వెళ్లుచుండెను.

నెపోలియన్, కెప్టన్ మెయిట్‌లాండు (Captain maitland) (బెల్లరఫోన్ ావయజమాని) గారిని బిలిపించి, తా నీప్రయాణములో వారియోడమీద బొంది యుండు సత్కారాభిమానములకు వందనము లర్పించి, యోడలోని వారికందరికిని తనవందనములు జెప్పుడని బ్రార్థించెను. నిలిచిపోవలసివచ్చిన తన యనుచరులకు దుఃఖ ముతో వందనము లర్పించి సెలవు దీసికొనెను. జనరల్ లల్లిమండ్, డ్యూక్ ఆవ్ రావిగోగార్లను యాలింగన మొనర్చెను. 'సావేరి', 'లల్లిమండ్' గార్లకు ఫ్రెంచి వారు క్షమాపణ నొసగకుండిరి. ఇంగ్లీషువారు నెపోలియన్‌వెంట బోనివ్వరైరి. వీరి తప్పితమంతయు నెపోలియన్‌యందలి ప్రేమ. పాపము. యీదురదృష్టుల ననుభవింప జేసినకష్టములు భయంకరము లయినవి. ఒకపోలండు యుద్యోగస్తుడు, కడకు చక్ర వర్తిగారి నీచసేవకునిగనైనను తనను యోడ నెక్కించికొనుమని ప్రార్థించెను. డాక్టర్ ఒమీరా (Dr O' meara) అనుఆయన బెల్లరఫోన్ యోడలో చికిత్సకుడుగ బోవుటకు సమ్మతించి వెంబడించెను 11 గంటలకు వీరిని నార్థంబర్‌ల్యాండు నావకు

దీసికొనిపోవుటకై పడవ వచ్చినది. వారు బయలుదేరగనే మర్యాద ననుసరించి, తప్పెటవాయించి యొకగుండు గాల్చిరి. మార్గమునకు ప్రక్కనయుండిన మెయిట్ ల్యాండుగారికి, తాను వారిచే బొందియుండు సన్మానమునకు ఆఖరువందనమని అర్పించి ఆనావ యుద్యోగులవంక దిరిగి, నావందనము లర్పించినాడనని జెప్ప, యిదివరకే మీ యజమానిని బ్రార్థించియున్నాడనని జెప్పుచు కొన్నియడుగులు ముందునకు నడచు నప్పటికి అక్కడ జేరియుండు యోడలోనివారికందరికిని రెండుమూడుమార్లు తలవంచి వందనము లర్పించి పడవ నెక్కెను. పడవ యీ యోడసమీపమున కరుదెంచినపుడు పడవలోనుండి లేచి, టోపిని దీసి, అధికార్లకును సరంగులకును వందనములు జేసి కూర్చొనియుండెను.

ఇపుడు నెపోలియన్‌ను వెంబడించిన వారిసంఖ్య 24 గురుమాత్రమే, ఆయనను జనరల్ అని బిలువవలయునే గాని చక్రవర్తి యని బిలువగూడదని యుత్తరువు జేసియుండిరట.

నార్తంబరుల్యాండు యోడలో 1000 మంది యుండిరి. నెపోలియన్ నెమ్మదిగ నా యోడనెక్కి యోడ పైభాగమందు నిలిచికొని అక్కడివారితో కొంతసేపు ప్రసంగించుచుండెను.

ఈ యోడచుట్టును రెండు యుద్ధనావలు 7 స్లూపులు సైన్యములతో నీ యోడ వెంబడి బోవున ట్లేర్పాటుజేసిరి. ఆగస్టు నెల తే 9 ది యీ యోడలన్నియు సెంట్ హెలీనాకు బ్రయాణమయినవి.

ఇక్కడ యిట్లుండగ, బ్లుచర్, వెల్లింగ్టన్ వీరలు తాము వచ్చెడిత్రోవల నోచికొనుచు, దిక్కులేక దుఃఖముతోనుండు పారిసునగరము బ్రవేశించి, టులరిస్ భవనమున జేరియుండిరి. ఫ్రాంసు నవమానపఱచిరి. వారిప్రభువును వారెన్నుకొనుట, క్షమాపణార్హముగాని తప్పుగ పరిగణింపబడెను. బ్లుచర్ త్రాగి, కైపెక్కి సుందరమగు జీనావంతెనను, సీన్ నదిమీది వంతెనను, వెండోమ్‌జయస్తంభమును, నాశనముజేయ యత్నింపగ, విశేష కష్టముమీద నాపివేయించిరి. ఇంతలో శత్రురాజులు నగరమున జొరబడిరి. నిర్దాక్షిణ్యముగ ఫ్రాంసును కాలుచేతులు విరిచిపెట్టిరి. కోటలం దీసికొనిరి. లవరిభవనమందు చిరకాలార్జితమగు శిల్పధనమంతయు లాగికొనిరి. యుద్ధఖర్చులకని నూట యాభయిమూడుకోట్ల డెబ్బది అయిదులక్షల (1, 5375, 00, 000) ఫ్రాంకులను దండుగక్రింద ఫ్రెంచివారి నివ్వమనిరి. శత్రుసైన్యములు ఫ్రెంచిదేశమందు అయిదుసంవత్సరము లుండవలసినదిగను, ఆఖర్చు వీరిని భరింపమనియుం దీర్మానించిరి.

ఇంతలో రష్యన్ సేనలు వచ్చి పడినవి. వారి కిలాకిలారవములు, నగరమందలి జనుల చెవులం బడినపు డవి మరణసందేశములై, నెపోలియన్‌ను బోగొట్టికొనినందులకు జింతించిరే గాని, యిపు డేమి ప్రయోజనము! నెపోలియన్ యొక యింగ్లీషుసావలో నిపుడు ఖయిదీగ గొని పోబడుచుండెను.

తిఱుగ వెల్లింగ్‌టన్ బ్లుచర్‌గార్లు పారిసుతో సంధిజేసికొనిరి. దానిచే, 100 రోజులలోపల రాజవిషయమగు నేయభిప్రాయము గలిగియుండినను నేరస్థులు గారని జెప్పిరే గాని, ఏబదియెనిమిది ఫ్రెంచివారిని విదేశములకు బంపివేసిరి. ముగ్గురిని ప్రాణముల దీసిరి. ఈముగ్గురిలో మార్షల్ 'నే'గా రొకరు. ఈయన యాకాలమందు ధైర్యముతో టోపి చేతబుచ్చికొని, రొమ్మున చేతినుంచికొని, గాల్పించికొని ప్రాణములు విడిచియుండెను.



డెబ్బదియవ అధ్యాయము.

---

(70)

ఫ్రాంసుదేశ వియోగము. సెంట్ హెలీనాకు నావికాయాత్ర నెపోలియన్‌కు ఆద్వీపపాలకులు గలిగించు బాధలు. చక్రవర్తి అని పిలువగూడదని, శాసించుట.

1815 సం॥ ఆగస్టునెల తే 9 ది అన్నియుం జేరిన పదిపడవలు సెంట్ హెలీనాకు బ్రయాణ మయినవి. నెపోలియన్ యోడ పైభాగమున గూర్చొని జూచుచుండగ, ఆకాశమందలి మబ్బువదలి, ఫ్రాంసుతీరపుకొండ లగుపడినవి. వెంటనే పడవలలోని ఫ్రెంచివారు ఫ్రాంసు, ఫ్రాంసు యని గోలజేసిరి. నెపోలియన్ యింతకాలమింతకీర్తివంతముగ నేలియుండు యా దేశపర్వతములను జూచి, దీనవదనుడై లేచి, టోపీని తలనుండి దీసి, తలవంచి నమస్కరించి, "ధైర్యవంతులంగన్న యో ఫ్రాంసు దేశమా! నీకు నమస్కరించి జోహా రొనర్చుచున్నాడను. నీకు శుభమగుగాక. ఫ్రాంసు దేశమా, నీకు శుభము గలుగుగాక" అని డగ్గుత్తికతో యనెను. ఈమాటలు విని ఓడలోని ఇంగ్లీషువారు సహితము గన్నీళ్లుపెట్టిరి. యోడ సాగిపోవుచుండినది.

ఆదినమున తనగదిలోనే యొంటరిగ ప్రాతఃకాలభోజనము జేసియుండెను. నాలుగుగంటలవరకును గదిలోనే జదువుచు, మాట్లాడుచు, మధ్యాహ్నభోజనమునకు అందరితో గలిసి భుజించుటకై భోజనశాల కరుదెంచెను. ఒకయరగంట చదరంగ మాడుచుండెను. అయిదుగంటలకు భోజనము జేసియుండెను. ఆయన సహజముగ 15 నిమిషములలో భోజనము జేయువాడైనను యితరుల సౌకర్యముకొరకై ఆరోజు 2-3 గంట లక్కడయుండెను. ఆయోడలో ననేకులు ఇటాలియన్ లుండిరి. వారు వీరికి తర్జుమాదార్లుగ నుపయోగపడిరి. ఈకాలములో నెపోలియన్ అందరితో గలసి మెలసి తిరుగుచు మాట్లాడుచు ప్రొద్దుపుచ్చుచుండెను.

అక్టోబరు తే 7 దిన ఒకఫ్రెంచియోడ త్రోవలో నగుపడినది. నార్తంబరు ల్యాండు ఓడయజమాని చక్రవర్తి యిందులో నున్నాడని జెప్పెను అందుకు "మమ్మున

బాలింపనెంజిగిన మా యపారధనమును మీరు దొంగలించికొనిపోతిరని దుఃఖముతో జవాబిచ్చెను.

అక్టోబరు తే 15 ది పడవ పైభాగమందుండు యొకడు "భూమి" అని అరచి చప్పట్లు గొట్టెనుగాని మేఘ మడ్డమగుటచే బాగుగ నగుపడకుండెను. మఱునాడు మధ్యాహ్నమునకు సెంట్ హెలీనారేవులోని రక్షకస్థానమందు లంగర్లు వేయబడినవి. దుర్భిణితో జూడగ, చెట్లుచేమలు లేక, సముద్రముమీద తుపానులతోమాత్రమే సఖ్యముగలిగి, ఆచ్ఛాదనరహిత మగుకొండలు గుండ్లుగల యొకబండద్వీప మగుపడినది. ఆ బండప్రక్కన, అక్కడక్కడ గుడిశెలుగల యొకచిన్నపల్లె యగుపడుచుండినది. ఆకొండమీద ప్రతిసందులో, ప్రతిగుండుమీద ఫిరంగు లుంచబడి యుండినవి. ఇప్పటికి ఫ్రాంసువదలి 100 దినములును, ఇంగ్లండువదలి 70 దినములును అయినది. ఆద్వీపములో, నెపోలియన్ కారాగృహము బందోబస్తుగ జేయువరకు, ఆయనను నావలో నుంచమని యుత్తరువు జేసియుండిరట. అయినను ఆ యోడయజమాని మఱునాడు దింపెదనని జెప్పియుండెను.

ఈద్వీపము యూరపునకు 6000 మయిళ్లదూరమున నున్నయది. ఆఫ్రికాకు సమీపతీరమునుండి 1200 మయిళ్లున్నయది ఈ ద్వీపముచుట్టును 600 మొదలు 1200 అడుగులయెత్తున చక్కని ఎత్తైనబండలుగలిగి, 10 మయిళ్ల పొడుగును 6 మయిళ్ల నిడల్పునుగల వైశాల్యముతో, సముద్రతరంగములలో గట్టినకోటవలె యున్నయది. దీనికి మూడుత్రోవలుమాత్రమే గలవు. ఇవిఅన్నియు సురక్షితముగ జేసియుంచిరి. అక్కడ 500 మంది తెల్లవారు గలరు. వీరిలో 200 మంది సైనికులు, 300 మంది వానిస లుండిరి శీతోష్ణస్థితి కేవల అనారోగ్యమయి, రొమ్మునొప్పులు, నెత్తురువిరోచనము లిచ్చోట ప్రబలియుండినవి. ఈద్వీపములో ఏబదిసంవత్సరములకు మించి బ్రదికియుండిన మానవదృష్టాంతమే లేదట!

తే 16 ది అక్టోబరు. ఈదినము సాయంత్రము సెంట్ హెలీనా జేరుటకై నెపోలియన్ బోటునెక్కి తీరముం జేరియుండెను నెపోలియన్ తీరముం జేరి, యా 'జేమ్స్' గ్రామవీథులగుండ నడచునప్పటికి చీకటిపడినది. ఆ దౌర్భాగ్యగ్రామమందు, యొకచిన్నగది వారికి నివాసముగ నేర్పఱచి యుండిరి. నెపోలియన్ స్నేహితులు ఆయనయొక్క మునాఫురి యిుపమంచమును వేసి పరుపు బఱచిరి. నావలో నుండి గొనిరాబడిన కొద్దిసామానులను ఆగదిలో నుంచిరి. ఆయూరివారందరుఁ జూడ వచ్చిరి. నెపోలియన్ శాంతముతో దుఃఖముగ నుండెను. నవుకర్లు నావలబొండని పరుండియుండెను.

ఈద్వీపములో, మూడుమయిళ్లదూరమందు, సముద్ర నీటిమట్టమునకు 15 వందలయడుగులపైన కొండలలో నొకచరియ గలదు. అక్కడ మొండెములుగనుండు కొన్ని తుమ్మచెట్లుమాత్రమే గలవు. ఇక్కడ యొకపాడుబడిన గుడిసెగలదు. ఇది యొకప్పుడు పశువులకొట్టముగ వాడబడుచుండెనట. దానిని కొంతమరమ్మతు జేసి నెపోలియన్ వాసస్థలముగ నేర్పాటుజేసిరి. తే 17 ది యుదయమున జనరల్ బెర్ట్రాండు, అడ్మిరల్ కోబరన్‌గార్లతో యాగుడిసెను జూడఁబోయెను దానికి రెండు మూడుమాసములు మరమ్మతులు జేసిననేగాని, వాసయోగ్యము గాజాలనిస్థితియుం దుండినది. వారు తిఱిగి వచ్చుచుండగ, త్రోవలో దూరమున నొకకాపువాని యిల్లుజూచి, లాన్గ్‌వుడ్ తయారగువఱకు, అక్కడ నుండగూడదా యని యడిగెను. ఆ యింటి యజమాని, ఆయిల్లు యిచ్చుట కొప్పికొన్నందున, రెండుమాసములు వా రక్కడనుండ సమ్మతించిరి. ఆయనకు భార్యయు, ఇద్దరు మొగబిడ్డలును యిద్ద రాడబిడ్డలును గలరు. అందులో నొకయామె పేరు 'మిస్సెస్‌బెల్' ఆమె తన చిన్నతనమందు, నెపోలియన్ యొకరాక్షసుడనియు, నొసటిమధ్య నొక మండుచుండెడు నేత్రముండు ననియు, నోటిలోనుండి యొక పొడుగాటిదంతము పొడిచికొని వచ్చియుండుననియు, దానితో పొడిచి పోకిరిపిల్లలను మ్రింగివేయుననియు వినియుండి అట్టి యభిప్రాయమే గలిగియుండెనట. వార్తాపత్రికె లాయనను రాక్షసుడని జెప్పుచుండెనట. ఆ చిన్న బిడ్డలతో నెపోలియన్ యాటలాడుచుండెను. ఆరాత్రి యాగదిలో నుండెను ఒకటియో రెండో కుర్చీలను దెచ్చిరి గవాక్షములకు తలుపులు లేవు. ఒక యింగ్లీసు యుద్యోగస్థుడు 'బాల్‌కొంబ్' యింటిలో కాపుదలగ బరుండెను. చుట్టును పహరా లుంచిరి. ఈవిధముగ నాద్వీపములో ప్రథమరాత్రి గడపియుండెను.

తే 18 ది అక్టోబరు. బల్లమీదపఱచుట కొకగుడ్డగాని, గిన్నెలుగాని లేకనె భోజనముం జేసెను. తనకాలమును విభజించి, వ్రాయుట, చదువుట, చెప్పి వ్రాయించుట లలో, నిర్ణయించికొని యుండుమేరకు గడపుచుండెను.

అక్టోబరు తే 20 ది. 14 సం॥ ల పిల్లవాడగు లాస్‌కాస్‌గారి కుమారునితో భోజనము జేయుచు, ఆపిల్లవాడు జదువుపాఠములు, యుపాధ్యాయులు, యీవిషయములు ముచ్చటించుచుండెను

అక్టోబరు తే 24 ది. నెపోలియన్ స్నేహితులందరు ఆయన చుట్టుచుంజేరి వారు వా రనుభవించు కష్టసుఖముల దలపోసికొనుచుండిరి నెపోలియన్‌గారి అప్పటి సౌకర్యమునుగురించి లాస్‌కాస్‌గా రీవిధముగ జెప్పియున్నారు.

"అప్రతిహతమగు యధికార మనుభవించిన సార్వభౌమునికి, యొకకొండమీద కొన్ని చదరపుటడుగులుమాత్రమే వైశాల్యముగల యొకగది యివ్వబడినది. ఇదే పడకయిల్లు ఇదే భోజనశాల ఇదే పఠనమందిరము. ఇదే విశ్రాంతిభవనము ఈయిల్లు శుభ్రపరుపవలసి వచ్చునపుడు ఆయన బయటవెళ్లవలసియుండెను. ఎక్కడనోవండి ఖయిదికి దెచ్చునట్లు దెచ్చుచుండిరి. అది, ముట్టుటకునుగూడ నసహ్యాపడునంతటి దౌర్భాగ్యపుభోజనము. నీళ్లు, కాఫీ, వెన్న, నమురు ఇవి లేనేలేవు. అథవా యుండినను యుపయోగింప నర్హమగునవి గావు. స్నానము లేదు. అప్రపరిశ్రమ... సికి నివ్వరైరి వారిస్నేహితులను, సేవకులను, ...మయిళ్లలో నుంచిరి. వారిని, వీరి సమీపమునకు రానివ్వకుండిరి అథవా వచ్చునపుడు యొకసైనికుని కాపలా నుంచిరి ఈవిధముగ మానవక్రూరమునకును, ఆద్వీపనైసర్గికస్థితి క్రూరమునకును, పాలుగావలసి యుండెనది" అని జెప్పియుండెను

... సమయమున, వీరిని డించి తిరిగిపోవుచుండు యొక పడవ నావికుడు వచ్చి నెపోలియన్‌ను దర్శించెను. అపు డీదౌర్భాగ్యస్థితినంతయుం జెప్పి, ... ప్రజలకుం దెలియజెప్పమని గోరిరి. ఈ విషయములన్నియుం విపులముగ వ్రాయించి పంపియుండెను.

అక్టోబరు తే 31 వ నాటికి, యీద్వీపమం దుండసాగి 15 రోజు లయినది. నెపోలియన్ స్నేహితులు వీరిబసవద్ద నొకడేరా వేయించుటచే కొంతవిశాల మేర్పడినది ఇందువలన ఇంతవరకు యిదివరలోవలె 12 మయిళ్లదూరమున గాక, వారివద్దనే ... కవకాశ మేర్పడినది. భోజనబల్లమీద పఱచుట కొకగుడ్డను, పింగాణి గిన్నెలను, పెట్టెలోనుండి దెచ్చియుంచిరి. ప్రొద్దుబోవకుండుటచే చాలభాగము యితరోపాయములు, చదువుటలు, స్నేహితులతో మాట్లాడుటలయందు గడపుచుండెను. ప్రతిదినమును కాపలాయె... యమగు కఠిన యేర్పాట్లు గావింపసాగిరి. చక్రవర్తి యీద్వీపమునుండి తప్పించుకొని పోవునేమోనని, రాత్రింబగళ్లు, ఆయన డేరాచుట్టును పారాలిచ్చుచుండిరి. యుద్ధనావలు, చుట్టును తీరముల నుంచిరి. చక్రవర్తి

యొక్క ప్రతినిమిషమును, గనిపెట్టియుండిరి. చక్రవర్తిగదిలో, ఇంగ్లీషుసైనికు డొకడుండనిది, వారిస్నేహితులను మాట్లాడ నివ్వకుండిరి. ఇటువంటి నిరుప యోగమగు నిర్బంధముల (జూచి, అడ్మిరల్ కోబర్న్ గారికొక రుకా వ్రాయించి, జనరల్ బెర్ట్రాండుగారిని దీనికొనిపోయియివ్వమనెనుగాని, దీనినిజూచి మఱింత కఠిన కాపలా నుంచునేమోనని దానిని వారివ్వరైరి అయితే, జనరల్ బెర్ట్రాండుతాను వ్రాసినట్టుగ, యీవిధముగ నిర్బంధములుగలిగించుట, చక్రవర్తిమనసు నాయాసపఱచుటే తప్ప మఱియొండు ప్రయోజన ముండజాలదనియు, ఇక్కడనుండి దప్పించికొని పోవుటగాని, యేప్రయత్నముగాని దుస్సాధ్యము గనుక,యిట్టినిర్బంధముల దొలగించి, ద్వీపముచుట్టును గావలసినంత బందోబస్తునుంచికొని, ద్వీపమధ్యలో తగినంతస్వేచ్ఛ నను భవించునట్లు జేయుడనియు, తాను చక్రవర్తిసమీపమం దుంచుట కనుజ్ఞ నివ్వవలసిన దనియు గోరి యొకజాబు వ్రాసియుండెను. ఇందున కాయన 'చక్రవర్తి' యొవరో తనకు దెలియదనియును, ఆయన యీద్వీపములో నుండియుండలేదనియు, నార్తం బర్ల్యాండు యోడలో, అట్టిచక్రవర్తి యెవరును వచ్చియుండ గానమనియు, ఇంగ్లీషు యధికారి వెంటనంటిరాకుండ బోనిచ్చుటకు తనకధికారము లేదనియు, తననీచత్వ మును వెల్లడిచేయునట్టియు, చక్రవర్తిమనసు మఱింత నొప్పింపగల్గినట్టియు నొకదుష్ట జవాబును వ్రాసియుండెను.

నవంబరు తే 8 ది చక్రవర్తి సుస్తిగానున్నందున గుఱ్ఱపుసవారిజేయుట మంచి దని చెప్పిరి గాని, ఇంగ్లీషుసేనాని కూడాయుండగ, తన కిష్టపడదని జెప్పెను. నవంబరు తే9 దిన చక్రవర్తిగారి యనారోగ్యమునుజూచి,వారిస్నేహితులు, ఆ డేరామీద కాపలా యుండిన యుద్యోగస్తునితో ఇంటిచుట్టు అయినను, చక్రవర్తి గుఱ్ఱమెక్కి తిఱుగ గూడదా యని ప్రార్థేయముగ నడగిరి. ఆయన పశ్చాత్తాపపడి, వుత్తరువు లెట్లయిన నుండుగాక! నా జవాబుదారిమీద వారు అట్లనే గుఱ్ఱమెక్కి యింటిచుట్టును దేహపరిశ్రమ దీసికొనవచ్చునని జెప్పెను ఈమాట చక్రవర్తిగారికి జెప్పగ, ఒక యధికారికి ప్రార్థేయపడి లోబఱచికొని యనుభవించు యీసౌకర్యము తనకక్కర లేదని నిరాకరించెను. ఇంతలో నాయధికారే వచ్చి, అడ్మిరల్ కోబర్న్ యీమాత్రపు సౌకర్యమునుగూడ నివ్వగూడదని యుత్తరువు చేసినాడని చెప్పెను. అంతట లాస్ కాస్, గుఱ్ఱములు నిష్ప్రయోజనమయినవి గనుక, ఆ యడ్మిరల్ వద్దకే బంపివేసెద నని కోపముతో ననగనే, "నీవు కోపముతో నున్నాడవు. కోపములో జేయబడు పను లెప్పుడును చక్కగ జేయబడుట సామాన్యముగ నసంభవము. పగలు జరిగియుండు తప్పితమును గురించి యొకరాత్రి గడచినతరువాత యాలోచించుట శ్రేష్ఠము"

> "You are now out of temper. It rarely happens that anything is done well under such circumstances. It is always best to let the night pass over, after the offence of the day."

అని చెప్పెను

నవంబరు తే 10 ది లాస్ కాస్ గారును చక్రవర్తియును చాలదూరము షికారు వెళ్లివచ్చుచుండగ, త్రోవలో బాల్ కొంబ్ దొరసానియు, బొంబాయినుండి ఇంగ్లండు నకు బోవుచు నెపోలియన్ యెటువంటిమనిషియో జూడగోరివచ్చియుండిన మిస్సు నుస్టాయస్టుగారును యగుపడిరి. అందరుచుంగలిసి మాటలాడుచుండిరి. వీరు మాటలా డుచుండు త్రోవ యిరుకైనది. ఆత్రోవలో కొందరు బానిసలు మూపుల బరువులుంగలిగి, భారముతో వచ్చుచుండిరి. బాల్ కొంబ్ దొరసాని కోపముతో వారిని వెనుకనిలువు డని యఱచెనట. గాని. నెపోలియన్ త్రోవయిచ్చి, అమ్మా ఆబరువును గౌరవింపు మని నెమ్మదిగ జెప్పెను.

నవంబరు తే 13 ది. ప్రతిదినమును లాస్ కాస్ గారితో నేదోజెప్పి వ్రాయించు చుండెను. ఒకసమయమం దిటునటు దిరుగుచు జెప్పి వ్రాయించుచుండును. మధ్యాహ్న భోజనానంతరమందు కాఫీత్రాగి బాల్ కొంబ్ కుటుంబముతో మాటలాడు చుండును. తనకుమారునకును యితర రాచకుమారులకును యొకవిద్యాశాల నేర్పఱుప దలచియుండి నట్లును యింకను తాను చక్రవర్తిగనుండు దినములలో జరిగియుండిన విషయములను గుఱించియు ముచ్చటించుటలో కాలము గడపుచుండెను.

నవంబరు తే 19 ది. ఫ్రెంచిజను లందరితోగలసి భోజనము జేసెను. ఆనాడు యొకనాటకమును జదివి వినుపించుచుండెను.

నవంబరు తే 25 దిన వారికి కొంచము దేహ మస్వస్థత నొందినది. ఈ భయంకరమగు ఏకాంతావాసమే దీనికి గారణమయి యుండును. ఒకనాడు లాస్ కాస్ గారు వచ్చునప్పటికి, చుట్టును పుస్తకములగుట్టలు పడియుండినవి. వీరు సోఫామీద బడియుండిరి. పలుమారు జలుబుచే బాధపడుచుండెను. ఈకాలమందు దినమునకు 12-13 గంటలు చదువుచుండెను. ఆయన మితాహారుడు. అధికభోజనము బాధగలిగించును గాని, తక్కువదినుటచే నెప్పుడును బాధలేదని జెప్పువాడు. మందులయందాయనకు నమ్మకము లేదు. ఏనాడును మందుదీసికొని యెఱుగడు. తనకుతానే యొకచిత్రమగు చికిత్స నేర్పాటుజేసికొని యుండెను. ఏమన్న,కేవలా నెప్పుడయిన జబ్బుగ నుండెనేని,

ఆ కాలమందు తా నున్నస్థితికి కేవల వ్యతిరిక్తమగుస్థితి నవలంబించుటే, ఆయనచికిత్స. అనగా అప్పటికి చాలరోజులుగ పరిశ్రమ దీసికొనియుండనియెడల, ఆరోజు 60 మయిళ్లు గుఱ్ఱపుసవారియో, లేక యాదినమంతయు వేటాడుటో జేయును. ఒకపుడు బడలి అలసియుండెనేని, ఏపనియును జేయక 24 గంటలు విశ్రాంతి దీసికొనును.

ఆయన, తనకు రెండుముఖ్యానుకూలములు ప్రకృతి గలుగజేసియున్నదని జెప్పుచుండెను. ఒకటి నిద్రబోవలెనని యుద్దేశించినతక్షణమే, యేగంటలోనయినను యెట్టిచోటనయినను, నిద్రవచ్చుట. రెండవది. భోజనమందుగాని, త్రాగుటయందుగాని యెన్నడును మితి దప్పకుండుట. తాను మితిదప్పినతక్షణమున యుదరము తన మీద తిఱుగబడునట. ఒకనాడు 'బాల్కొంబ్' దొరగారితో మాట్లాడుచు తనకు మందుల యందు నమ్మకము లేదనియు, తనమందులంతయు 'లంఖణము, వేడినీళ్లస్నానము' అను నవే యని చెప్పియుండెను. వివిధవృత్తులను గుఱించి యీక్రిందివిధమున తనయభిప్రాయమని జెప్పియుండెను.

> "మందులయందు నాకుమాత్రమునమ్మకము లేకున్నను, వైద్య, శస్త్రవృత్తులయందుమాత్రము నాకు చాలగౌరవము. మానవస్వభావమును కష్టములలో దింపున దీన్యాయవాదివృత్తి. నిజమును మఱుగుపఱచుటకును, అన్యాయము జయప్రదమయినపుడు సంతోషింపను, యలవాటుపడిన మానవస్వభావము, ఆఖరున తప్పొప్పులనుగూడ నిర్ణయింప శక్తిజాలకుండును. రాచవ్యవహారవృత్తియు నట్టిదే. అందులో శాస్త్రసమ్మతమగు మనస్సాక్ష్యత్వ మావశ్యము. మరాధికారులకు లేని యాధిక్యతలు వారి కారోపించుటచే, వారును మోసగాండ్రయిరి. ఇఁక సైనికవృత్తియందమా, అందులో నుండువారందరు గొంతులు గోయువారును, దొంగలును. అయితే శస్త్రజ్ఞులవృత్తి, మానవనాశన మొనర్చునదిగాని, ఒకరినొకరికి వైషమ్యములబెంచునది గాని గాదు. మానవులకు క్షేమకర మయినది"

అని చెప్పియుండెను.

నవంబరు తే 28 ది. ఇప్పటికి ఆఱువారము లయినది. నెపోలియన్ గారి వృత్తాంవాసమునకు 'లాంగ్‌వుడ్' బాగుజేయుచుండిరి ఇక్కడ మలయాద్వీపవాసస్థుడగు

నొక హిందువును, యొకయింగ్లీషు యోడబానిసనుగ బట్టికొని తెచ్చి యిక్కడ అమ్మి యుండెనట పాప మీబానిస, చక్రవర్తిగారి గుడిసెవద్దకు వచ్చి మాటలాడుచుండు వాడు. వారిద్దరు ప్రకృతమందు సరిసమానస్థులుగ నుండిరి. ఆ బానిసపేరు టూబి! ఈయననుగురించి నెపోలియన్ దుఃఖించుచుండెను. వీనిని బానిసత్వమునుండి దొలగింప వలయునని తలచి, అప్పటి ద్వీపయధికారియగు 'సర్ హడ్సన్ లూయి' వద్దకు, డాక్టరు 'ఒమీరా'గారి నంపి, వానివిడుదల కగుక్రయమును దీర్మానించికొని రమ్మనమని బంపియుండెను. ఈద్వీపమందలి నీగ్రోల ప్రేమాకృతజ్ఞతల సంపాదించికొనునిమిత్తమై నెపోలియన్ యీమార్గ మవలంబించెనని భావించి, ప్రపంచమందలి యెంతటి విలువ కైనను వానిబానిసత్వము దొలగింపననెనట. నెపోలియన్ యాశ్చర్యపడి యూరకుండెను. పాపము వా డాబానిసత్వముతోనే జనిపోవలసి యుండెను.

డెబ్బదియొకటవ అధ్యాయము.

(71)

నెపోలియన్ సెంట్ హెలీనాలో ప్రథమసంవత్సరము. దౌర్భాగ్యగుడిసె బాధలు. దూషణలు. క్రొత్తగవర్నరు. దుస్థితి.

డిసంబరు తే 10 ది. నెపోలియన్ నివాసము లాంగ్ వుడ్‌నకు మార్చబడినది. ఇది పూర్వనివాసస్థలమునకు రెండుమయిళ్లదూరమున నున్నది. ఇక్కడికి మయిలుదూర మందు జనరల్ బెర్ట్రాండుగారి భార్యాపుత్రులం గాపుర ముండనిచ్చిరి. జనరల్ 'గోర్ గార్డు' 'లాస్ కాస్' గార్లు యీయింటివెంబడి డేరాలలో చక్రవర్తిగారి వెంబడి యుండ సెల విచ్చుచుండిరి. ఒకడేరా వేసిరి. యొకగది లాస్ కాస్‌గారికొరకై గట్టిరి. అపుడు డాక్టరు ఒమీరాగారు డేరాలో నుండిరి. వీరిఖర్చులకని సం॥ 1-కి మూడు లక్షల ఫ్రాంకుల నింగ్లీషువారు వారిచిరాలలో ఖర్చు వ్రాసికొనుచుండిరి.

ఇపుడు నెపోలియన్ యింటిజనులు చక్రవర్తి, జనరల్ బెర్ట్రాండు, వారి భార్య ముగ్గురుబిడ్డలు, కవుంట్ మాంతోలన్ ఆయనభార్యయు యిద్దరుబిడ్డలు కవున్ట్ లాస్ కాస్ ఆయనకుమారుడు, జనరల్ గోర్ గార్డు, డాక్టరుఒమీరా, గుఱ్ఱపువాండ్లు అందరుగలిసి 11 మంది నవుకర్లుమాత్రమే. వీరందరు చక్రవర్తియందుండు ప్రేమచే వెంబడించినవారు. డాక్టరు 'ఒమీరా' అయిర్లండు దేశస్థుడు. నెపోలియన్‌ను బెల్లర్ ఫాన్ నావలో జూచి యొకవిధమయిన యభిమాన ముదయించి వెంట వచ్చియుం డెను. అపుడు చక్రవర్తిగారివైద్యుడు ఖాయిలాపడి రాజాలనందున, అందుకుబదులు వీ రొప్పికొనిరి. వీరికి ప్రతిదినమును బుద్ధిహీన మగునిబ్బందుల గలిగించుచుండిరి. నిర్ణ యగంటకుమించి బైట రానివ్వరైరి. ఎక్కడికేగినను ఆయుధపాణు లగుసైనికులు వెంటనంటుచుండిరి. ఆద్వీపవాసస్థులతో మాట్లాడనివ్వరైరి. సముద్రతీరమునకుఁ బోని వ్వరైరి. చక్రవర్తిగారి యింటికిటికీలవెంబడి భటు లుండసాగిరి. ఇట్లెన్నివిధములనో మనసు విసికింపసాగిరి

1816 సం॥ జనవరి తే 1 ది సంవత్సరాది. ఈదినమందు చక్రవర్తి పరిజనమంతయు జేరి యొకచోట భోజనము జేసిరి. ఆదినము పక్షుల గాల్చుటకుపాఠకుల నాద్వీప పాలకు డంపియుండెను వాటిని తిరుగ సాయంత్రము పారాలోనుండు యుద్యోగుని పరము జేయవలె ననెను. చక్రవర్తి వీటి నంగీకరింపక నిరాకరించెను.

మార్చి తే 13 ది. ఇంగ్లండుప్రభుత్వాధికారికి చక్రవర్తి యొకయుత్తరము వ్రాసినచో దానిని వారి కందజేయుదురా అని తెలిసికొనుటకై జనరల్ బెర్ట్రాండు గారి నంపెను. ఆ ద్వీపపాలకు డదివిని చక్రవర్తిని తా నెఱుగననియు, ఏకాగితమును గాని తాను విప్పిచదువనిది బంపబడదనియు జెప్పిపంపెను.

మార్చి తే 16 దిన 'సిలోన్' అను పడవయజమాని చక్రవర్తిని జూడవచ్చెను. ఆయన యింగ్లండు ప్రభుత్వాధికారిని జూడగలుగునేని యొక సందేశమున్నదని జెప్పెను అందున కాయన సమ్మతింపగా, యిక్కడ తనను పెట్టుచుండుచిక్కులు, జాబులు విప్పి చదువనిది బంపనీయకుండుటలు, యీ మొదలగుచిక్కులు గలిగించుటచే తనయొక్కయు ఇంగ్లండుప్రభువుయొక్కయు మర్యాదకు లోపమే తప్ప వేఱు ప్రయోజన ముండజాలదనియు, ఇట్లు జేయుటకన్న శిరచ్ఛేదనకు త్వరగ నేర్పాటు జేయమంటినని జెప్పుదని జెప్పిపంపెను

ఏప్రిలు తే 3 ది వాటర్లు యుద్ధానంతరము జరిగిన పరిస్థితులను గురించి తన మనోపరితాపముల జెప్పుచుండెను.

ఏప్రిలు తే 14 దిన యూరపుదేశ వర్తమానపత్రికలం దీసికొని ఆద్వీపమున కొకయోడ వచ్చియుండినది. అందులో, ఫ్రాంసు దిఱుగ నల్లకల్లోలముగనుండు వర్తమానము లుండినవి. చదివి తాను అమెరికాకు వెళ్లియుండెనేని, తిఱుగవచ్చునను భయముతోనైన యీ దుర్మార్గము జఱుగకుండును గదాయని జింతించుచుండెను.

ఏప్రిలు తే 17 ది సెంట్ హెలీనా ద్వీపపాలనకై 'సర్ హడ్ సన్ లూయి' యను క్రొత్తపాలకుడరుదెంచి యుండెను ఆ తే 18 దిన నెపోలియన్ నవుకర్లలోగాని సహచరులలోగాని యెవ్వరేని యూరపునకు తిఱుగ బోదలచినచో దీసికొని పోబడుదురనియు, లేక యిక్కడనే యుండదలచిరేని, వారు యిక్కడనుండ సమ్మతించినట్లు చేవ్రాలు జేయుడనిరి. బెర్ట్రాండుదప్ప మిగతవారందరు జేసిరి. ఈయనయు పోదుననె గాని, తిఱుగ చక్రవర్తిని వదలుటకు సమ్మతింపకుండెను.

ఏప్రిలు తే 20 ది క్రొత్తగవర్నరుకు చార్జి నొప్పగించియుండు 'కర్నల్ విక్సు' తనకుమార్తెతోగూడవచ్చి చక్రవర్తినిదర్శించి చాలసేపు ఫ్రాంసు ఇంగ్లండు పరిస్థితియు మాట్లాడివెళ్లెను.

ఏప్రిలు తే 27 ది చక్రవర్తినవుకర్లలో నిద్దరు పలుమారు తగవులాడుచుండగ వారినిబిలిచి సమాధానపఱచి, మీరు మీదేశమును, భార్యాపుత్రాదులను, సౌఖ్యమును త్యజించి, నాసుఖమును గోరివచ్చి యిట్లుజేయుట నాకు భాధను గలిగించుట యేతప్ప వేఱుగాదని బుద్ధిచెప్పెను.

మేనెల తే 5 ది చక్రవర్తి జ్వరముతో బాధపడుచుండెను. బర్ట్రాండు,లాస్కాస్‌గార్లు వెంబడి గూర్చొని, యుపచరించుచుండిరి. అపుడును ఇంగ్లండు ఫ్రెంచి కల్లోలములనుగూర్చి మాట్లాడుచుండెను

మేనెల తే 11 ది క్రొత్తగవర్నరుగారు విందునకు బిలచిరిగాని పోడయ్యెను. లాస్‌కాస్‌తోగూడ భోజనము జేసెను

మేనెల తే 14 ది అనేకమంది దొరసానులు వీరిని జూడవచ్చి, యీప్రభువున కేర్పాటుజేసిన నివాసమును జూచి ఖిన్నులయి,యీయన గౌరవగాంభీర్యాదిగుణముల కాశ్చర్యపడిరి.

మేనెల తే 16 ది 'సర్‌హడ్సన్‌లూయి' చక్రవర్తిని జూచుట కఱుదెంచెను. చాలసేపు యుంభయులును కోపముతో మాట్లాడుచుండిరి.

మేనెల తే 20 ది గుఱ్ఱముమీద షికారు వెళ్లివచ్చి సుస్థిగానుండెను

మేనెల తే 21 ది బైబిలును జదువుచుండెను.

మేనెల తే 28 దిగుఱ్ఱమెక్కి షికారువెళ్లి ఇంగ్లీషుసైనికు లుండుచోటున రాగా, అందరును లేచి వరుసగ నిలిచి మిలిటెరిమర్యాద ననుసరించి, వందనః ర్పించిరి.

మేనెల తే 31 ది యీద్వీపగవర్నరు నెపోలియన్ యావాసముచుట్టును తిఱిగి వెళ్లెనుగాని యుభయులును మాట్లాడకుండిరి.

జూన్ నెల తే 11 ది వాటర్లూ యుద్ధదినము. ఆదినమంతయు చింతాలోలుడై యుండెను.

జూన్ నెల తే 22 దిన యూరపునుండి కొన్నిపుస్తకములు వార్తాపత్రికలు రాగా వాటిని జదివికొనుచుండెను.

జూన్ నెల తే 25 ది ఇంగ్లండులోని 'హాబ్‌హావున్' దొర "నెపోలియన్ చక్రవర్తి కడపటిప్రభుత్వము" అనుపుస్తకమును వ్రాసి దానిని నెపోలియన్ గారికే అంకిత మిచ్చియుండెను. ఆపుస్తకము నాగవర్నరు వీరికివ్వక నిరాకరించెను.

ఆగష్టునెల తే 18 ది గవర్నరును, నెపోలియనును సంభాషించిరి గాని యతితీవ్రముగ జరిగియుండినది. అందుకు తాను యీ ద్వీపపాలకుడును నెపోలియన్ ఖయిది గనుకను, తనశక్తిని జూపెదననెనట.

ఆగష్టునెల తే 27 ది తనప్రభుత్వకాలమందలి చర్యలు మొదలగునవి ముచ్చటించుచుండెను.

సెప్టంబరు తే 7 ది చక్రవర్తి ఖాయిలాగ నుండెను.

సెప్టంబర్ తే 10 ది కాఫీగాని, పాలుగాని, చక్కెరగాని లేకపోయెనట. గడచిన మూడుమాసములలో చక్రవర్తిగారి సామానులన్నియు నమ్మివేసిరి ఒకవెండి గిల్టుజేసిన కూజాతప్ప అన్నియు నమ్మివేయుబడెను. ఈపరిస్థితులు యూరపునందలి స్నేహితులకు దెలిసి వారును, నెపోలియన్ తల్లియు జోసప్, హార్టెంసి, పాలయన్, ఎలిజా, జరోమి, లూయి వారికి గావలసినంతద్రవ్య మంపియుండిరి.

డెబ్బదిరెండవ అధ్యాయము.



(72)

రెండవ, మూడవసంవత్సరముల ద్వీపవాసము. గవర్నరు దుర్మార్గములు లాంగ్ వుడ్ దౌర్భాగ్యస్థితి.

చక్రవర్తి దేహస్థితి జబ్బులోనికి రాసాగినది. ఆ ద్వీపగవర్న రీక్రిందియొడంబడికెలో నెపోలియన్ నవుకర్లు సంతకములు జేయవలసినదిగ నిర్బంధించిరి.

> "ఈక్రింద సంతకముజేసిన నేను సెంట్ హెలీనాలో నుండుటకును, బోనపార్టిమీద విధింపబడు అన్ని నిర్బంధనలకు బాల్పడుటకును యొప్పుకొనియున్నాడనని యిందుమూలముగ జెప్పుచున్నాడను."

అని యుండెను. ఇందులో బోనపార్టియనుమాటలం దీసి, చక్రవర్తియని సవరించి, అందరు చేవ్రాలుజేసిరి. ఇది ఆయనకు సరిపడక తాను వ్రాసినప్రకారమే చేవ్రాలు జేయమనిచెప్పిరి. అందునకు వీరు నిరాకరించిరి. అదే యాధారముగ దీసికొని, వీ రిక్కడనుండ నిష్టములేనివారుగ దీర్మానించి, వీరిని ద్వీపమునుండి బంపివేయుటకు యొకపడవ నేర్పాటు జేసియున్నామని తెలియపఱచెను. దీనినిజూచి అందరు భయపడిరి. నెపోలియన్ను వదలిపోవుట కిచ్ఛగింపక, ఆఖరున విధిలేక జేవ్రాలుజేసిగి.

అక్టోబరు తే 18 ది ఇంటినవుకర్లలో నలుగురు దుర్మార్గులుగ నుండుటచే, వారి నీద్వీపమునుండి కేప్ ఆప్ గుడ్ హోప్నకు బంపియుండెను. నవంబరు తే 20 దివఱకును విశేషములు లేవు. యీదినమందు, అకస్మాత్తుగ, నెపోలియన్ ప్రాణమిత్రుడును సదా సహచరుడును యగు, లాస్ కాస్ గారిని, వారికుమారుని, ముందుగ నొకమాటుగూడ హెచ్చరికెలేకనే, పట్టి, నెలరోజులు ఖయిదున నుంచిరి. కేపు ఆప్ గుడ్ హోపునకు బంపునట్లును. అక్కడనుండి ఇంగ్లండునకె బంపునట్లును, దీర్మానించికొనిరి. దీనికి గారణమేమన్న, ఇక్కడ చక్రవర్తి యనుభవించుబాధల నింగ్లండులో

ముంకు 'ఫ్లావరింగ్' దొరసానిగారికి వ్రాసి, యీ గవర్నరుకు తెలియకుండ బంపి యుండెనట!

ఈలాస్ కాస్‌గా రొకర్రే, ఇంగ్లీషు చదువుటకును వ్రాయుటకును మాట్లాడుట కును తెలిసినవారు. ఆయనయును ఇట్లగుటచే, నెపోలియన్ బంతింపసాగెను. ఆద్వీపమునకు, ఆస్ట్రియానుండి యొక పృకృతిశాస్త్రజ్ఞుడు వచ్చియుండెను. ఆయన వచ్చునప్పుడు నెపోలియన్ భార్యాబిడ్డలను చూచివచ్చెను. ఆయనను నెపోలియన్ వద్దకు రా నివ్వరైరి ఖయిదులోనుండిన లాస్ కాస్‌ను స్వయముగ జూచి మాట్లా డుటకుగూడ లేకుండ, జేసియుంకుటచే, ఆయన ప్రేమాకృతజ్ఞతలకు, తాను ఋణ పడియున్నాడనను మొదలగుసంగతులతో నొకయుత్తరముమాత్రము నెపోలియన్ వ్రాసి, యాజాబును కవరులోనుంచి మూసి, ఖయిదులోనుండిన లాస్‌కాస్‌గారి కిప్పించమని బంపినందుకు, లోపలసంగతులు గవర్నరు జూచియుండలేదు గనుక,యివ్వ వలనుపడదని వాపసు బంపియుండెను దీనినిజూచి కవరు జించి యిచ్చిబంపెను.

ఒకనాడా ద్వీపపాలకుడు నెపోలియన్ గదివద్దకు వచ్చియుండెను. తలుపు మూసియుండినది. నెపోలియన్ యున్నాడో లేడో జూడవలయును గనుక తలుపు తెఱవమని జెప్పెను. లోపల నెపోలియన్‌గా రుండిరి. తలుపు తెరువనట్లయిన, బగుల గొట్టించెదనని యాగవర్న రనెను. యామాట నెపోలియన్‌తో వచ్చి చెప్పిరి. ఆయన వద్ద తాళపుచెవికిబదులు హంతకునిచేతి గండ్రగొడ్డలి గలదు గనుక, దాని నుప యోగించికొమ్మనియును, అటు యింటిలో ప్రవేసించినచో నొకశవము మీదనడచి రావలసివచ్చునని జెప్పుమని చెప్పి పుచ్చెను. ఇది విని గుట్టుగ నాగవర్నరు వెళ్లి యుండెను

ఒకనాడు కలకత్తా హైకోర్టు న్యాయమూర్తియగు సర్ తామస్ స్ట్రెంజి (Sır Thomas strange) గారికి దర్శన మిప్పించమని యాగవర్నరు గోరియుండెను. సమాధిలోనికి బోయియుండెడువారు దర్శన మివ్వజాలరని యా గవర్నరుకును, యా జడ్జిగారికిని జెప్పమని జెప్పిపంపెను. ఆసమయమందు సర్ తామస్ రీడ్ విశేషముగ నెపోలియన్‌ను దూషించెనట.

ఆకాలమందు నెపోలియన్ నివసించుచుండిన యింటినిగురించి డాక్టరు 'ఒమీరా' గా రిట్లు వ్రాసియుంచినారు.

"లెక్కబెట్టుటకు సాధ్యపడని ఎలుకలున్నవి.
వంటయింటినుండి పాఱవేయబడు తునకలుదినుటక్తై

మందలుమందలుగ వచ్చెడివి. భూమిలోను, గదులుగ విభజించియుండు కొయ్యగోడలలోను, అనేకరంధ్రను లున్నవి. ఈ గోడలమధ్యను, కణిజములలోకి, క్రిందికి మీదికి బయిగెత్తుచు మందలుమందలుగనుండు నాయె లుకలు జేయుచప్పుడు స్వయముగ విన్నవారికి దెలియ వలసినదే గాని, యితరులకు దెలియజాలదు. రాత్రి కాలమందు నాగదిలో జొరబడినపుడును, నామీద సవారిజేయునపుడును, చేతికిజిక్కిన నామోజాలను దీసికొనియో, మఱియొకటి దీసికొనియో వేయుచుం దుసు. దానికవి లక్ష్యముజేయకున్నపుడు విధిలేక, నేను పడకమీదినుండి లేచి, వాటిని దఱుముచుందును. ఆ దౌర్భాగ్యమగు పాడుకొంపకుదోడు, పైకప్పు, కొయ్య పలకలతో గప్పబడి, అందు పైన పచ్చటికాగిత మం టించి, దానిమీద తారును, తారుమడ్డిని గలిపి పూయ బడియుండి, గదులగోడలు కొయ్యలతో జేయబడి యుండుటచే, యీజంతువులకు సుఖావాస మేర్పడి యున్నది. ఇంకొక అన్యాయ మేమన్న, యీతారు యెండలకు కఱిగిపోయి సందు లగుపడుచుండుటచే, అందులోనుండి వర్షము గుఱిసినపుడు, లోపల గాఱు చుండును. మర్ తోలర్ గారిభార్య, వానకు దడియ కుండుటకై, ఆమె యొక్కయు నామె బిడ్డలయొ క్కయు పడకలు, రాత్రిళ్లంతయు నొకచోటినుండి మఱియొకచోటునకు యిట్లనేకచోట్లకు మార్చుచుం డెడిది. ఈ పైకప్పు యిట్టిదగుటచే, యీదుస్థితినుండి గత్యంతరము లేదు. ఈ లాంగ్ వుడ్ వర్ణనగల యీ పుస్తకమును జదువుచునువరులు బహుశాః నమ్మకపోదు రేమో గాని, వారు సెంట్ హెలీనాకు పోయినపుడు, ఆవలసవచ్చిన ఫ్రెంచిసార్వభౌముడు 6 సంవత్సర

నులు ఖయిదుననుండి గతించిన యాయింటిని దర్శింప
ప్రార్థించితిని”

అని వ్రాసియుండెను.

జులై తే 2 దిన లార్డు ఆంహరెస్టు (Lord Amherest) ఇంగ్లండునకు బోవుచు, సెంట్ హెలీనాకువచ్చి చక్రవర్తిని దర్శించి, యిక్కడి దుస్థితులను ఇంగ్లీషువారుజేసిన యక్రమములను నెపోలియన్ జెప్పగా విని దుఃఖించి, యీసంగతులన్నియు నింగ్లండుప్రభువునకు దెలియ జేయుదునని జెప్పి సెలవుదీసికొని వెళ్లియుండెను.

అక్టోబరు తే 7 ది చక్రవర్తి, తనకు విధింపబడిన నిర్బంధనలచే, బయట సంచరించుట కిష్టములేక, కొన్నిమాసములుగ నింటిలోనే యుండుటచే, దేహాము బలహీన మగుచుండినది. గుఱ్ఱపుసవారి జేయవలసినట్లు డాక్టరు జెప్పెను గాని, యిందుకు, యిఙ్గ్లీషువారు వెంట కాపలాయుండుట మొదలగు అవమానములు, తాను సహింపననియు, గనుక బైటషికారు వెళ్లననియుఁజెప్పెను. నెపోలియన్ గారిని ‘జనరల్’ అని యుదహరించవలసినదిగ యాగవర్నరు పట్టుబట్టియుండెను. అందునకు నెపోలియన్ సహచరులు సమ్మతింపకుండిరి.

ఈకాలమందు, చక్రవర్తికి విశేష జబ్బుయేర్పడి, కుడిపార్శ్వమందు నొప్పి, ఆకలి హీనమై ముఖ్యముగ రాత్రికాలమందు కాళ్లవాపు, యీమొదలగుజబ్బు లారంభమయినవి. ఇట్లుండగ లాంగ్ వుడ్ వదలి బయటపోకూడదని యాగవర్న రుత్తరువు జేసెను గనుక ‘డాక్టర్ ఒమీరా’ విధిలేక రాజీనామా నిచ్చి దుఃఖముతో చక్రవర్తి సెలవుదీసికొనుటకై వచ్చెను అపుడు, తనయందు ఆయన జూపియుండు ప్రేమా వాత్సల్యతలకు ఋణపడియున్నాడ నని చెప్పి వందనములర్పించి, యీ దుర్మార్గదుష్కార్యముల బాధదప్పించికొని వెళ్లిపొండనియు, తా నీజబ్బుతోనే సమాప్తమవుదుననియు జెప్పి కన్నీళ్లుపెట్టికొని, సెలవిచ్చి బంపియుండెను. చక్రవర్తిగారి మిత్రులనందరిని యీ గవర్నరు బాధపెట్టుచుండెను. ‘బాల్ కోంబ్’ దొరగారు నెపోలియన్ వచ్చినపుడు ఆదరించి యిల్లు నిచ్చియుండెను. ఆయన తనపనికి రాజీనామా నిచ్చి యూరపుదేశమునకు వెళ్లిపోయెను. వారు బోవునపుడు, ఆయనకు 70 వేలఫ్రాంకుల నివ్వవలసినదిగ నెపోలియన్ తనస్నేహితులకు వ్రాసియిచ్చెను. ఇదిగాక వారి స్వంతద్రవ్యమునుండి సం|| 1-కి 12 వేలఫ్రాంకుల బహుమానవేతన మివ్వవలసినదనియు వ్రాసియిచ్చెను.

‘డాక్టరుఒమీరా’ వెళ్లునపుడు, వారు యూరపు జేఱుటతోడనే, తనకుటుంబీకుల స్థితిగతుల విచారింపుమనియు, వారెవ్వరును తన దౌర్భాగ్యస్థితిలో రానివ్వవద్ద

నియు, తనతల్లిని, లూయిస్, పాలయిక్‌ల నడిగితి నని జెప్పుమనియు, తనకుమారుని జూడ దటస్థించెనేని, తమ మాఱుగ గౌఁగలించికొమ్మనియు యీ మొదలగుసంగతులఁ జెప్పిపుచ్చెను ఆగవర్నరు, యొక యింగ్లీషువైద్యుని అంగీకరించునట్లు జేయవలయునని రెండుమాసముల పొడుగున బ్రయత్నించినను చక్రవర్తి వినకుండెను. సెప్టంబరు తే 28 దిన నిర్బంధముల దొలగించిరి. ఆయన దేహస్థితి క్షీణించుచుండినది. ఆఱు మాసములుగ వైద్యుడే లేడాయెను.



డెబ్బదిమూడవ అధ్యాయము

(73)



నాలుగవ అయిదవసంవత్సరముల నిర్బంధ ద్వీపవాసము.
తోటను వేయుట మత్స్యముల కొలను.
పిల్లవాండ్రతో నాటలు.

1819 సం॥ర మారంభ మయినది. చక్రవర్తిగారి దేహస్థితి క్షీణించుచుండినది. జనవరి తే 10 దిన నొక యింగ్లీషునావలోని వైద్యుని, నెపోలియన్ స్నేహితులు బంపించిరి. ఆయన యొకటిరెండు పర్యాయము లొచ్చిజూచిరి ఆద్వీపములోని యుద్యోగులు ఆయనరాకయే, జాలించికొనినంత తొందర ఆయనకు గలిగించిరి. ఆ వైద్యుడు వీరి దేహస్థితినిగురించి అతిదయారసముతో వ్రాసియున్నను, ఆగవర్నరు మనసు కఱగినది గాదు. ఆఖరున జనవరి తే 21 దిన దుఃఖముతో చక్రవర్తివద్ద సెలవుదీసికొని, వచ్చుట జాలించెను. సర్ హడ్సన్ లూయిగారికార్యము దగ్గకుండెను. ఈ చక్రవర్తివిషయమయి బెర్ట్రాండ్ జరిగించు యుత్తరప్రత్యుత్తరములు అంగీకరింప బడవనియు, చక్రవర్తే యికమీదట నేరుగ జాబులు వ్రాసికొనవలయుననియు, అట్లు గానియెడల, తనయుద్యోగస్థులు అపుడపుడు చక్రవర్తిని తనిఖీజేసి స్థితిగతులు నఱయుదురని జెప్పెను ఈవిషయమయి చక్రవర్తిగారే యీక్రిందివిధమున వ్రాయించి ప్రకటించిరి.

> "ఈస్థితి యేర్పడువఱకు గౌరవముగ జూడ బడిన చక్రవర్తి నివాసస్థలము, 1819 సం॥ ఆగస్టు 11-12-13-14-16 తేదులలో బ్రవేశింప యత్నించిరి. వారట్లు బ్రవేశింపకుండుటకై తలుపులు మూసియు, తాళములు వేసియు యుంచవలసివచ్చినది. ఆఖరున, వారిగదితలుపు వారు మూసికొనుహక్కు భంగపరుప దలచితిరేని, వారి ప్రాణములతోనుండగా నాపని జఱు

గనివ్వబడదనియు, తదనంతరము వారి శవకళేబరము మీద లోపల ప్రవేశింపవలసియుండుననియుఁ జెప్ప వలసి వచ్చినది. మూడుసంవత్సరములుగ సర్వము త్యజించి, దూషణావమానములకు నోర్చి, ఆఱు చిన్న గదులలో కాలముగడుపవలసి వచ్చినది. ఈ స్వల్పవస తులంగూడ నిరాకరించునంతటి నీచమునకు పాల్పడి నపుడు, ఆయనకు సమాధినివ్వ నుద్దేశించియుండును"

"రెండు సంవత్సరములుగ జబ్బులో నుండగ 1818 సం॥ జులైనెలలో మందిచ్చెడువైద్యుని బలవంత ముగ నిలిపియు, 1819 సం॥ జనవరినెలలో డాక్టరు స్టోకిగారిని నిలిపియు నుండుటచే, ఒక్కొకసారి పది యైదు, ఇరువది, రోజులుగ మంచములో నుండవలసి వచ్చినది ఈక్షణమందు తొమ్మిదిరోజులుగ మంచములో నుండియున్నాడను ఈకాలములలో యోర్పు, పత్యము, స్నానము వీటితో జబ్బు నెదిరింపవలసివచ్చినదేగాని మందు లేనేలేదు. గడచిన ఆఱురోజులుగ, నెమ్మదిని భంగపఱచెడుదౌష్ట్యములు, తలుపులం బగులగొట్టెద మను బెదిరింపులతో నున్నది. ఇట్టివి ఆయన సహింప జాలడని ప్రిన్సురీజంటుగారికిని యూరపుదేశమున కంతకును దెలిసియే యున్నది."

అని ప్రకటించిరి.

1819 సంవత్సరమందు, యూరపులోని నెపోలియన్ స్నేహితులు వారి కొక వైద్యుని బంపుటకు సమ్మతించిరి. ఆ సం॥సెప్టంబరు తే 19 దిన డాక్టరు 'ఆంటోమర్చి' (Dr. Antommarchi) యనువారును, పూర్వము నెపోలియన్ తల్లికి మతగురువును గాను (Abbe Bonnavita) అబ్బి బొనవిట్ గారును మఱియొకరును వచ్చి యుండిరి.

సెప్టంబరు తే 22 ది ఆవైద్యుడు చక్రవర్తిని గదిలోనుండగ జూచెను. చక్ర వర్తి కేవలబలహీనమయి హీనస్వరముతో మాటలాడుచుండెను ఆగది, కొంతసేపువఱకు పడుకొనియుండు నెపోలియన్ యగుపడనంత చీకటిగ నుండినది. వైద్యుని దగ్గిరకు

రక్షామని, వారు యీపెక్కుమాలిన బండమీద కెట్లువచ్చినదియు, అందుకు కారణములును, వారు వైద్యవిషయమై యేమేమి జదివియుండినది, విచారించుచుండెను. ఆ మతగురువుగారితోడను ప్రసంగించి యుండెను వీరిని ప్రతిదినము 9-10 గంటల మధ్య మతబోధ జేయుచుండుడని జెప్పెను

కవుంట్ మాంతోలన్, బెర్ట్రాండు, వీరలతో భగవంతు డున్నాడనువిషయములును, వివిధదేశములమతములు మతాధిపతులు, వారిబోధనలు, ఏసుక్రీస్తునకును వారికిని యుండు తారతమ్యములు' 'సీజర్, అలెగ్జాండరు' మొదలగు ప్రముఖులనుగురించియు ముచ్చటించుచుండెను.

సెప్టంబరు తే 22 దిన, యూరపునుండి పుస్తకములేమయిన దెచ్చితిరా యని ప్రశ్నింపుచుండగ, పుస్తకములుగల యొకబండి వచ్చినది ఆపుస్తకములు వారి కిచ్చిరి. ఆపెట్టెలో తనకుమారుని ఛాయాపట ముండినది. దానిని జూచి కన్నీళ్లబెట్టి, ముద్దిడి, మరునా డుదయమువఱకును తనవద్దనే యుంచికొని, ఆవల వాని తల్లిపటమువెంబడి యుంచమనెను.

అక్టోబరు తే 8 దిన దేహము కొంచము నెమ్మదిగ నుండుటచే, ఆనాడు జనరల్ బెర్ట్రాండుగారి బిడ్డలనందరిని బిలుపించి వారితో నాటలాడుచుండెను.

అక్టోబరు తే 15 ది రొమ్ముబాధచే ఆ రాత్రియంతయు, నిద్రబట్టక బాధపడుచుండెను. నవంబరు తే 13 ది, తిఱుగ బాధ బలమయినది. ఈరోజు, కష్టముతో నడువగలిగెను ఈయన దేహస్థితికై, పరిశ్రమ దీసికొమ్మని వైద్యుడు సలహా నిచ్చెను. అయితే యింగ్లీషువారు వెంటనంటి వచ్చుచుండగ, తాను పరిశ్రమ దీసికొనని నిరాకరించెను. ఇట్లుగాకచో తోటలో నేలత్రవ్వుపరిశ్రమ అయినను దీసికొమ్మనగ, యొక పారదీసికొని, కొన్ని నిమిషములు త్రవ్వి, యిది మిగుల కష్టమయినదని, ఆవల నుంచి యుండెను. చికిత్సకు డగు 'ఆంటోమర్చి', షికారు వెళ్లినపుడు యీ యింగ్లీషుభటులు బట్టికొనసాగిరి. ఈ యక్రమమునుగురించి, యీ ద్వీపపాలకునకును బ్రిటిషుమంత్రి వర్గమునకును వ్రాసియుండెను ఈబాధకొరకే నెపోలియన్ యింటినుండి గదలకుండెను.

1820 సం॥ జులై 20 ది చక్రవర్తిదేహస్థితి బలహీన మగుచుండినది. రోము దేశమును గురించియు, తన తల్లిగారినిగూర్చియు, జ్ఞాపకము దెచ్చికొని, అమ్మాయని ఘోరున నేడ్చి దుఃఖించుచుండెను. ఇంతకుపూర్వము, నెపోలియన్ ఆద్వీపమందుండిన చైనావారితో గలిసి యొకచోట నొకగుంటత్రవ్వి కాలువలేర్పరచి నీళ్లుపెట్టి, దానిలో చేపలు దెచ్చివిడిచి, ప్రతిదినము ఆతోట్టివద్ద గూర్చొని, వాటినిజూచి వినోదించుచు కాలము గడపుచుండెను. జులై 31 దిన ఆద్వీపములోని పిల్లవాండ్ర రమ్మనమని, ఆ

తోట్టిలోని చేపలం జూచుచు వినోదించుచుండెను. అక్కడికి బెర్ట్రాండుగారి బిడ్డలును వచ్చియుండిరి. వారిలో 'హర్టెంసి బెర్ట్రాండ్' అను చిన్నపిల్లనుయెత్తికొని, తన జేబులోనుండు పగడాల యంటుజోడును దీసి, దగ్గిరనుండు డాక్టరును పిలిచి, యీ అమ్మాయిచెవులం గుట్టమనెను. అంతట వారు, యొకచెట్టుపీడకుఁ బోయి, పిల్లను బట్టికొని చెవుల గుట్టబోవుచుండిరి. ఈబిడ్డకు ఽగ్రయగు యొకబిడ్డడు యిదిఅంతయుఁ జూచి, కోపపడి, పిడికిలితో గుద్ది, "నాచెల్లె నిట్లు బాధపెట్టకుడు "అని యరచెను. అది విని నెపోలియన్, 'ఒరే కుఱ్ఱదొంగా,' నీవు కుదురుగ నుండకుంటివేని, నీ చెవులం గూడక బొడిపింతును. ఇటురా. కుదురుగ నుండు" "You little rogue If you are not quiet I will hand your ears bored also. Come, be Obiedient." అని జెప్పెను.

అంతట, నాయమ్మాయిని, యెత్తి ముద్దుబెట్టికొని, "అమ్మా, మీయమ్మకు యీ చెవులం జూపుము సరిగాగుట్టలేదని యనెనా, నేనుకాదు, డాక్టరు కుట్టినాడని జెప్పుము" అని జెప్పి ముద్దుబెట్టికొని బంపివేసెను. ఆచిన్నబిడ్డడు గనుపఱచిన ధైర్యసాహసములఁ జూచి, చిన్నతనమందు తానుఁగూడ నిట్లుంటినని జెప్పెను. తనతల్లిగారు క్రమకెట్టివిద్యాబుద్ధులు జెప్పినది జెప్పుచు.

"మర్యాదగౌరవ మగుసంగతులే మామనమున
నాటజేసినది. అబద్ధమనిన యామెకు తలనొప్పి. అవిధే
యత నోర్చునది గాదు మాతప్పితముల బూసిపుచ్చ
యెఱుగదు."

అని చెప్పెను.

సెప్టంబరు సగపడినది. చక్రవర్తి నానాటికి క్షీణించుచుండెను. గాలి చెడుగానున్నందున యింటినుండి బయట రాగూడకుండెను ఆయనచెక్కిళ్లు కళాహీనమై చావుకళ బట్టియుండెను చలికి దేహము వణకుచుండినది కష్టముతో పడకమీదినుండి లేవగలస్థితి యేర్పడినది. అక్టోబరు తే 14 ది వచ్చినది. దీనితో యీ క్రూర ద్వీపాంతరవాసముయొక్క అయిదవసంవత్సరము పరిసమాప్తి అయినది

డెబ్బదినాలుగవ అధ్యాయము.

(74)

తోడబుట్టువు మరణవార్త. దుఃఖము. కుమారునికి వ్రాసిన యుత్తరము అనారోగ్యము, మరణశాసనము. మరణావస్థ. మరణము. సమాధి.

ఇపుడు చక్రవర్తి యీదౌర్భాగ్యస్థితిలో నుండసాగి ఆఱవసంవత్సర మారంభ మయినది. ఆభగవంతుడు వారి కిక నాలుమాసములుమాత్రమే భత్యమిచ్చి భూమి మీద కష్టము లనుభవింపమని నిర్ణయించియుండెను. ఆద్వీపమందలి నల్లటిగుండ్ల మీద మంచుయావరించి, యా ద్వీపశిఖరములమీద గాలివానలు, వాటిపనిఁ జేయు చుండగ, భయంకరమగుదినములు, వారములును గడచిపోవుచుండెను. అక్టోబరు తే 22 ది కొంచెము దేహస్వస్థత నొంది, వైద్యునితో నిట్లనెను.

> "నాకు కొంతదారుఢ్యము గలుగగనే, నిన్ను యూరపునకు బంపుదును. ఇట్టి పాపిష్ఠికొండమీద నిన్నుంచుటకు నా కిష్టములేదు. ఒకపుడు మీరు ఫ్రాంసును జూడలేదని చెప్పినట్లు జ్ఞాపకము. మీరు అపు డాదేశమును నే నాదేశమునకై పాటుపడి, నా ప్రభుత్వకాలమందు త్రవ్వించియుండు కాలువలు, శాశ్వితకట్టడములుఁ జూడగలరు. అయితే యాప్రభుత్వ కాలము మెఱుపుదీగెవలె యంతరించినది. అయినను చింతలేదు. ఉపయోగకరమగు ప్రతిష్ఠాపనలతో నిండి పోయినది చట్టములతో కల్లోలవిజృంభణ మాపివేసి తిని. నాచట్టములు, ఫ్రాంసును అపాయసముద్రమునం బడి గొట్టికొనిపోకుండ లంగరువలెఁ గాపాడి, మన వెనుకటివారు గొనియాడునట్లు జేయగలిగినవి. నేను

ఇటలీకిఁ బోయి, ఫ్రాంసుకును యీదేశమునకును చక్కనిమార్గము లేకుండుటగుర్తెరిగి, రోన్‌నది పల్లపు భూములగుండ మార్గము నేర్పఱచితిని. ఆనదిని నావికాయుక్తమగునట్లుఁ జేసి, అందులో నుండుబండలను బగులగొట్టించదలచి యంత్రజ్ఞులనుఁ బంపియుంటిని. ఖర్చు జాస్తియగున ట్లున్నందున, డైరక్టరివారివద్దకు లెఖ్ఖ పట్టిపంపితిని. ఇంతలో నీజిప్తునకుఁ బోవలసి వచ్చినది. ఆవల యామాటే దలపెట్టువారు లేకైరి. నేను వచ్చినతరువాత ఆవిషయమును పునరాలోచనలోకిఁ దెచ్చితిని. ఆడైరక్టరులఁ దోలఁగించి, అడ్డు లేనందున అల్ప్సు పర్వతములమీద పత్తె నాడం జేసి, రోమనులు చేయలేని యొక శాశ్వతమైన చక్కని విశాలమగుబాటను యేర్పఱుపఁ గలిగితిని" అని చెప్పుచుండెను.

అక్టోబరు తే 26 ది చక్రవర్తి వణకుచు, విదాహముతో నుండియుండెను. చలిగాలిగనుండుటచే మంటవేసి చలి గాచికొనుచుండెను గాని అతిబలహీనముగ నుండెను. అపుడు వైద్యునితో, దేహమం దూపిరిమాత్ర ముండుటేగాని, నిజమయిన ప్రాణలక్షణములు దనయందు శూన్యమయినవనియు, మృత్యువు త్వరలో బాధఁ దొలగించుననియు జెప్పుచుండెను.

నవంబరు తే 6 ది విశేష బలహీనమైయున్నను, తానునిర్మించిన తోటలోనికు ప్రయాసమీఁదఁ బోయెను. అక్కడ నురడుబల్లమీద, పూర్వముగూర్చొని, చేపలకు రొట్టెముక్కల వేయుచు వినోదించువాడు. ఆగుంటలోని చేపలుకొన్ని చచ్చియుండినవి. తాను ప్రేమించుజంతువులు అంత్యదశనొందుటఁ జూచి, తన యంత్యదశగూడ సమీపించుచున్నదని చెప్పెను.

నవంబరు తే 19 ది చాలరాత్రులు నిద్రబట్టక, రొమ్మునొప్పిచే బాధఁబడుచు, కేవల బలహీనుఁడైయుండెను. తనకు పడకే భోగదాయక మయినదనియును, అపారమయిన చుఱుకుదనము వేగములతో కాలముగడపి, యుండు తాను, గదలలేక, తనకు కనురెప్పలుఁగూడ ప్రయత్నముమీద నెత్తవలసిన ట్లేర్పడినదనియు, అపుడు తాను నెపోలియన్‌గ నుండి, యిపుడు వ్యర్థుడయినట్లునుఁ జెప్పుచుండెను. ఈరీతిని కష్టమురోజులు గడచినవి. ఒకనాడు అవుషధముఁ దీసికొమ్మనగ

"నే నేయుద్దేశముతో బ్రతికియుండవలెను.
ఈమందులు నాకేమి యుపకరించును. వైద్యుడా
నిష్ప్రయోజనమగు నదెప్పుడునుం జేయరాదు"

అని చెప్పెను.

డిసంబరు 16 ది లేచి యిటునటు దిఱుగఁజూచెనుగాని శక్తిహీనుఁడై న... లేక కూర్చొనెను. తే 26 దిన యూరపునుండి కొన్ని వార్తాపత్రిక లొచ్చినవి అందులో వీరి తోబుట్టువగు 'ఎలైజా' జనిపోయినటు వర్తమానముండఁగఁజదివి దుఃఖించెను. ఆదినము వైద్యుని బలవంతముచే, ఆరంజిసీళ్లనుఁ బుచ్చికొని, కొంతవడి యిటు నటు దిఱుగవలెనని జెప్పినమాట ననుసరించి, వైద్యునిమూపున చేతులుంచి ఆయన తట్టుఁజూచి, తనచెల్లెలు తనకు త్రోవజూపియున్నదనియు, యింతవరకును అమ్మన మఱచియుండిన మృత్యుదేవత యిపుడు తమమీద దండెత్తినదనియు, మీ రేమో ప్రాయ్యెడు ప్రాణముల నిలువబెట్ట బ్రయత్నించెదరే గాని, విధిమీద మీ ప్రయత్నములు విఫలమగునే గాని ప్రయోజనములేదని జెప్పెను. అంతట తనకుమారునిఁగూర్చి కొంత తడవు దుఃఖించెను.

జనవరి తే 26 దిన స్పెయిన్, నేపిల్సు రాష్ట్రములందు కల్లోల మారంభమయిన దని, సెంట్ హెలీనాకు వర్తమాన మొచ్చినది. ఇది విని, ఆదేశముల స్థితిగతులు, తాను జేసిన ప్రయత్నములు, యభివృద్ధులు, వీటినిఁగురించి ముచ్చటించు...నెను. మార్చి తే 17 ది మతగురువగు 'అబ్బి బౌనవైటా' (Abbe Bounavita) గారు ఈ ద్వీపపయారోగ్యము గిట్టనందున ఖాయిలా పడియుండగ, ఆయనకు సం॥ 1-కి మూడు వేలప్రాంకుల బహుమానవేతన మేర్పఱచి బంపియుండెను.

మార్చి 20 ది మేడెం బెర్ట్రాండుదొరసాని వచ్చినది. ఈయమతో తాను యామెయు, యీద్వీపమందే జనిపోవలసి యుండుననియు, అందరమును స్వర్గమందు గలియుదు మనియుఁ జెప్పుచుండెను.

మార్చి తే 29 ది మందు దీసికొనవలసినదిగఁ జెప్పగా తాను "యుద్ధరంగములలో అపాయమునకు భయపడక దూకియున్నాడనే గాని, యీమందు గిన్నె వద్దకు నా పెదవుల జేర్చుట కధైర్యపడియున్నాడ"నని చెప్పెను. ఆకాలమందు మేడెంబెర్ట్రాండు సమీపమం దుండగ నామెనుఁజూచి ప్రతిదినమును వైద్యుడిచ్చుమందు ఇట్లు దీసికొనెదరు? అనగనే యామె, మందు అని దలంచక, దీసికొందునని జెప్పెను ...మంతోలన్ గారినడుగగ వారును నట్లే జెప్పిరి. అయితే "నేనొకడనేనా మందును దిరస్కరించునది. అట్లయిన యిటుదెమ్ము" అని దీసికొని తక్షణమే మ్రింగివేసెను.

పాస్థితి యిట్లుండగ, నెపోలియన్ భద్రముగనున్నాడో లేక పాఱిపోయెనో యని, ఆద్వీపపాలకునిచే నియమింపబడినవారు ప్రతిదినమును తనకి జేయుచుండిరి. ఇది చాలక, యొకనాడు ఆపాలకుడే స్వయముగ వచ్చియుండెను. అపు డాయనకును డాక్టరు ఆంటోమర్చి'గారికిని యిట్లు సంభాషణ జరిగినది.

వర్నరు.—జనరల్ బోనపార్టి ఎక్కడ? అని గర్వముగ నడిగెను.

డాక్టరు.—ఇక్కడ లేదు జనరల్ బోనపార్టి! అని ఈయనయును గర్వ జవా బిచ్చెను.

:—ఎప్పుడు మాయమయ్యె?

డా:—నాకు నిష్కర్షగ జ్ఞాపకము లేదు. అబొకిరుయుద్ధమందు, మాత్రమాయన నాయకుడుగ నుండియుండెను. నాగరికతం బ్రతిష్ఠింప ఆయన బోఉచుండెను. అరాజకస్థితి మీరు బోఉతుంటిరి. మీ మిత్రమండలి నోడించి సముద్ర ములో నూకియుండెను. ఆయన జయమొందియుండెను. ఆకాలమునుండి, జనరల్ బోనపార్టిసంగతి నేను వినియుండలేదు. గాని, యిక చక్రవర్తి జీవింప బోవు కొద్దిదివసములను, మీరు త్వరజేసి ముగించి, మీపగ పూర్తిజేసికొనుడు.

:—చక్రవర్తి! ఏచక్రవర్తి?

డా —మీ ఇంగ్లండును వణకించినవాడును మీరాచనిరంకుశాధికారమును యిపుడో యింకకొన్నినాళ్లకో, నాశనమొనర్చుటకై మీప్రజలచేతుల నాయుధమిచ్చి యుండు యాచక్రవర్తి''అని దెలియుము.

ని గర్వభంగమగునట్లు కోపముతో జవాబిచ్చెను.

ఏప్రిల్ 2 దికి నెపోలియన్ గారికొఱకై బ్రిటిషు గవర్నమెంటువారు గట్టించుచుండినయిల్లు పూర్తియగుటచే, అక్కడికి వీరిని బ్రవేశపెట్టవలసినదిగ, ఆద్వీప గవర్నరుగారి డాక్టరు 'ఆర్నాట్' సలహా నిచ్చిరి. జ్వరము తీవ్రముగనున్నందున వారిని గదలింపగూడదని నెపోలియన్ డాక్టరుగారు జెప్పిరి. యేప్రిలు తే 5 దిన చక్రవర్తి బాధపడుచుండెను. ఏప్రిలు తే 6 దిన చక్రవర్తి కేశఖండనం జేసికొన్నచో కొంతబాగుండునని డాక్టరుగారు జెప్పిరి. అప్పటికి యిరువైరోజులుగ క్షవరము లేకుండిరి. ఒకరు తనముఖమునుం దాకుట కిష్టములేదనియు, డాక్టరునుమాత్రము, ముఖస్పర్శ జేయనిచ్చెదననిం జెప్పెనుగాని, ఆయనకు క్షవరముజేయుటకుం దెలియకుండెను. యేప్రెలు తే 7 ది ఆయనే తిన్నగగూర్చొని ముఖక్షవరముం జేసికొనెను యేప్రెలు తే 15 ది యంతయు తన మరణశాసనము వ్రాయుచుండెను. అది యిట్లారంభింపబడి యున్నది.

1. ఏబదిసంవత్సరముల క్రిందట రోమన్ అపాస్‌తోలికు మతములో నెట్లు జ
నించితినో, అట్టి మతవిశ్వాసములతోడనే జనిపోవుచున్నాడను

2. ఎవ్వరినైతే నేను అధికముగ ప్రేమించియుంటినో అట్టి నా ఫ్రెంచిజన
మధ్య, సీన్. నదీతీరమందు నాయస్థుల నుంచవలయును.

3. నా ప్రియపత్నియగు 'మేరిలూయిసా' రాణి, నాప్రేమాస్పదురాలయి యున్న
దునకు నేను సంతోషించి నా యాఖరునిమిషమువఱకును ఆమెను ద
చున్నాడను. నాకుమారుడు బాలుడగుటచే, వాని నావరించియుండు వలల
బడకుండ గాపాడవలయునని ఆమెను బ్రార్థించుచున్నాడను.

4. నాకుమారుడు తాను ఫ్రెంచిప్రభువుగ బుట్టితినని జ్ఞాపకముంచికొని యూరపు
రాష్ట్రముల బాధించు యీ త్రిమూర్తుల చేతులంజిక్కక వర్తింపవలె
చున్నాడను. అత నెప్పుడును, ఫ్రాంసుమీద కత్తిగట్టుటగాని యితర
ముగను బాధించుటగాని కూడదు "సర్వము ఫ్రెంచిజనులకే" అను నా నియ
మమునే ఆయన యవలంబింపవలెను. అని వ్రాసి, అప్పటికి బ్రతికియుండు
పూర్వస్నేహితులకు, చనిపోయిన స్నేహితుల భార్యాబిడ్డలకును, సేవకులను
గూడ మఱువక అందరికి విశేష ధనమివ్వవలసినదిగ వ్రాసియున్నాడు.
ఏప్రిలు తే 17 దిన మధ్యాహ్నము మూడుగంటలకు కవుంట్ 'మంతోలన్'
గారిని బిలుపించి, తనకుమారునికి తాను జెప్పదలచినసంగతులు జెప్పి
వ్రాయించెను.

"నాచావునకు ప్రతీకారముగ నేదియు నా
కుమారుడు జేయరాదు దీనివలన అతను జ్ఞానము సంపా
దింపవలెను. నావలెనే అతనును ప్రతియంగుళమును
ఫ్రెంచివాడుగ నెంచికోవలెను. నావలె నుండదలచి
అతను నిర్నిమిత్తముగ యుద్ధము లుపక్రమించెనేని,
ఒకరినిజూచి నటించెడుకోతి సామ్యమగును. ఫ్రాంసు
పురోవృద్ధికై పాటుపడవలెను. నా ప్రతిష్ఠాపన లూర్జిత
పరచవలసినది ...బోర్బన్‌లు విశేషకాలము
ప్రభుత్వ ముంచుకొజాలరు. నావిషయమయిన ప్రేమ
ఇంగ్లండులోగూడ నుద్భవింపగలదు. నాయందు జూపిన
పగకు పరిహారముగ నాకుమారుని ఫ్రాంసునకు రప్పి-

డెబ్బదినాలుగవ అధ్యాయము.

చుటకు ఇంగ్లండు ఒప్పుకోగలదు . . . . . విదేశీయుల సహాయముతో నాకుమారుడు సింహాసన మెక్క గూడదు. నాకుటుంబమువారితో సఖ్యముగ నుండవల యును . . . మాతల్లి పూర్వకాలపు మనిషి. నాసోద రులు జోసఫ్. యూజినిలు వానికి మంచిసలహా నిచ్చె దరు. అతను విదేశావాసములో నుండెనా, నా మేన కోడండ్రలో నొకరిని పెండ్లియాడవలయును. ఫ్రాంసు ప్రభుత్వమునకు బిలువబడెనేని, రష్యాచక్రవర్తి యింటి బిడ్డను పెండ్లియాడవలెను . . . . . అతనికలహాము లంతమయినతరువాత ఫ్రాంసునకు రావలయును. . . . . . మంచి . . . సామాన్యపతు మునసే యుండవలయు ఫ్రాంసుదేశమందు . . . ల ప్రముఖులకు పలుకుబడిలేదు. వారిమీద నాధారపడుట నిష్ప్రయోజనము . సభలలో గంభీరోప న్యాసముల నిచ్చెడువారందరు, రాచవ్యవహారజ్ఞానమందు సామాన్యులు అట్టివారితో వాగ్వాదము బనికిరాదు వారికి మాటలు కరతలామలకముగ నుండును. అయితే వారిని ప్రత్యక్షవాస్తవముతో నెదిరించి యోడింప వలెను. సభలలో నాకంటె వక్తలుండిరి. గాని రెండు రెండు నాలుగని రూపించినట్లు ప్రత్యక్షముగ నిజస్థితి దెలిపి వారిని యోడించెడివాడను. ఫ్రాంసులో బుద్ధి శాలురను అనుభవజ్ఞులు నగువా రెందరోగలరు. అయితే వారిని కనుగొనవలయును. నాగేలుపట్టి దున్నవలసిన వాడు మంత్రిపదవియందును, మంత్రిపదవిలో నుండ దగినవాడు నాగేలుపట్టుచు, నుండియున్నారు. గనుక కనుగొని యాయాపదవుల కెక్కింపవలయును . . . నాకుమారుడు, ముద్రణాస్వాతంత్ర్యత నివ్వవలయును. సామ్రాజ్యములోని ప్రతిమూలలో జ్ఞానోదయమగుటకు మంచినీతి యలవడుటకును ప్రభుత్వమువారి కీముద్ర ణాస్వాతంత్ర మత్యావశ్యకము."

. . . . ఇట్లనేక యుపయోగకరమగుసంగతులు వ్రాయించియుంచెను. ఏప్రిలు తే 19 ది కొంచెము నెమ్మదిగనున్నట్లు యగుపడెను. ప్రసిద్ధినొందిన నాయకులగురించి ముచ్చటించుచుండెను ఏప్రిలు తే 20 ది కొంచెము నొప్పితగ్గి తెలివిగ నుండియుండెను. సమీపవర్తు లగుస్నేహితులు జబ్బు నెమ్మతించినదని యను కొనిరి గాని చక్రవర్తి తనఅంత్యదశ సమీపించుచున్నదని, తాను చనిపోయినతరువాత. వారు యూరపుదేశమునకు బోయి వారిస్నేహితులఁ గలియుదురనియు, తాను యసిస్ యుద్ధరంగమందు, జనిపోయిన తననాయకుల గలియుదుననియు, యీలాగు మాటలాడుచుండెను.

ఇట్లు మాటలాడుచుండగ, యీ పాలకుడివైద్యుడగు "డాక్టరు ఆర్నాట్' వచ్చిరి రమ్మని, వారితో తాను త్వరలో దేహవిసర్జన జేయనున్నాడనని జెప్పి, దగ్గిరనుండు బెర్ట్రాండుగారిని, తాను జెప్పునదంతయు తర్జుమా జేసి యొకమాటయినను బోకుండజెప్పుమని యీ క్రిందివిధమున జెప్పెను.

"నేను బ్రిటిషుప్రజలయాతిథ్యముం గోరివచ్చితిని. నాకు గౌరవమగు రక్షణ నివ్వుదని గోరితిని. ప్రపంచమందు పవిత్రమగు హక్కునిచ్చుటకు బదులు నాకు సంకెళ్ల నిచ్చిరి. రష్యాచక్రవర్తియగు 'యలెగ్జాండరు' గూడ నన్ను గౌరవించి యుండును. ఆస్ట్రియా చక్రవర్తి కరుణా గౌరవముల జూచియుండును. ప్రష్యారాజులయినను కొంత దయఁజూపియుందురు. నలుగురురాజు లేకమై, క్రూరముగ, నొకనిమీద బడుట యనునది యిదివఱ కెన్నడును ప్రపంచ మెరిగియుండని ప్రదర్శనము. దానిని ప్రపంచమునకు జూపుట కీయింగ్లండు, యూరపురాజులను మోసపుచ్చి లేవదీసి పుణ్యము గట్టికొనినది. యూరపుదేశస్థులు మూడుసంవత్సరములకు మించి బ్రతుకజాలని యీబండమీద నన్నంత మొందించుటకై, ఇంగ్లండు మంత్రివర్గము దీని నేర్పాటుజేసిరి. నేను వచ్చినదాదిగాన న్నెన్ని బాముల బెట్టియుండలేదు! ఏరికిగాని నిరాకరింపగూడదని, కుటుంబవిషయమగు నుత్తరప్రత్యుత్తర

ములు హూడ, నాకు నిరాకరించిరి. ఇంటిసంగతులుగాని
యితరసంగతులుగాని, నన్ను విననివ్వరైరి. నా భార్య
బిడ్డలను, నాకు గాకుండ జేసిరి. ఆఱుసంవత్సరములు
ఖయిదుననుంచి బాధించిరి. ఈ దౌర్భాగ్య పుబండ
మీద, అంతకన్న దౌర్భాగ్యమై వాసయోగ్యముగాని
స్థలమొకటి నాకు నివాసముగ నేర్పరచిరి. యూరపు
దేశమందంతట గుఱ్ఱమెక్కి తిరిగియుండిన నన్ను
యీనాలుగు గోడలం దాటగూడదనిరి. ముందుగ
నాలోచించి, కొద్దికొద్దిగ నన్ను హత్యగావించి యంత
మొందింప దలచిరి. మీమంత్రుల దుర్మార్గముల నములు
జరుపుటకై యీ హడ్సన్ లూయని, నియమించిరి.
ఆ వీని సుజన ప్రభుత్వమువలె మీరును అంతమొందు
దురు. నేను, నా ప్రియబంధువుల కెంతయోదూర
ములో, సర్వముం బోగొట్టికొని, యీబండమీద జని
పోవుచు, మీ ఇంగ్లండు రాజకుటుంబమునకు నే దత్త
ము జేయున దేమన్న, యీలోకమందు వారికి శాశ్వత
అపయశస్సును ఘోరమగు నా మరణబాధలనుయిచ్చి
పోవుచున్నాడను ”

అని చెప్పెను.

రాత్రియొంటిగంటకు 'అబ్బివిగ్నాలి' (మతగురువు) ని పిలుపించికొని యొక
గంట వారితో మాట్లాడుచుండెను. యేప్రెలు తే 21 దిన కొంతజెప్పి వ్రాయించు
చుండెను. మధ్యాహ్నకాలమందు మతగురువును బిలిచి, తాను జనిపోయినతర్వాత
అపరకర్మవిషయమగు మంత్రపఠన జేయుచుండమని జెప్పియుండెను,
ఎవరో నొకపూర్వసేవకుడు జ్ఞాపకమొచ్చి, వారికేదో కొంత
...చుచుండుటలో గడపియుండెను. ఏప్రిలు తే 25 ది తన
వ్య
...ర్యయగు జో స్ఫ ... నట్లును, ఆమెనాలింగనము జేసికొనున్న సమయమం
...గా మె యంతర్ధాన మయి ... నసమందు జూచిన ట్లామెరూప ముండియుం
...కైననియు, త్వరలో నుభయులము ... గియు, తిఱుగ విడిపోవుట లేదని
మూమె చెప్పినట్లును, జెప్పుచుండెను.

ఆమఱునా డుదయమున సేవకుండగు 'మార్చండ్‌ను' బిలిచి, పెట్టెలోనుండు వస్తువుల పట్టివ్రాయించెను. ఆపెట్టెలోనుండిన వజ్రాల కంఠహారమును దీసి, మార్చండు తో నిట్లు జెప్పెను.

"దీనిని నీవు దీసికొనుము. యూరపుదేశములో నావ్యవహారము లెట్లుండునో నాకు తెలియదు. ఇది నాకొకపు డుపయోగపడగలదని 'హార్టెంసి' నాకిచ్చినది. అది రెండులక్షలఫ్రాంకుల విలువగలదని తలచెదను. దానిని నీయొడలిమీద దాచికొనుము నీవు ఫ్రాంసు జేరినపుడు నాచరణశాసనములో వ్రాసియుండు మొత్తము నీకు జేఱగలదు గౌరవముగ పెండ్లియాడుము. నా, పూర్వపు రక్షకసైన్యములలోని సైనికుల లేక యుద్యోగస్థుల బిడ్డల బెండ్లియాడుము. వారిలో ననేకులు సుఖముగ నుండియున్నారు. ఫ్రాంసు యీదురదృష్ట మనుభవింపనియెడల వారికి మంచియదృష్టము బట్టియుండెడిది. పరిస్థితులు వేరుగ నుండెనేని, నేను వారికేమి జేయునది, వెనుకటివారు జెప్పుకొనియుందురు."

అని చెప్పెను.

అంతట తా నంతరించినపుడు సర్ హడ్సన్ లూయిగారికి వ్రాయవలసి యుండు జాబును మంతోలన్‌కు జెప్పి యీక్రిందివిధమున వ్రాయించి ంచెను.

"హార్ షియర్ గవర్నరుగారికి.—

చక్రవర్తి విశేషఖాయిలాబాధ ననుభవించితే .... దినస్వర్గస్థు డయినాడు. ఈసంగతిని తమకు దెలియపర్చగలగౌరవము నాకు లభించినది. మీ కిష్టమగునేని, ఆయన అంత్యకాలమందలి యభీష్టములను మీకు దెలియజేయుడని నా కధికార మిచ్చియున్నవాడు వారి కళేబరమును, వారి సిబ్బందిని ఫ్రాంసునుజేర్చుటకు నే యేయేర్పాట్లను తమప్రభుత్వమువారు జేసియున్నది దెలియజేయ వేడుచున్నాడను."

కవుంట్ మంతోలన్

ఏప్రిలు తే 28 ది చక్రవర్తికి భాధ తీవ్రమయినది. ఆయన మరణమును గురించి తెలిసితో నిట్లు జెప్పెను.

"సమీపించుచుండు నా మరణానంతరము, నా దేహమును తెఱువవలయును. ఇంగ్లీషువైద్యుఁడు నా దేహమును తాకనివ్వకుండునట్లు మీరు వాగ్దాన మివ్వ వలసినది. ఒకవేళ విధిలేక మరియొక్కనిసహాయ మావశ్యమగునేని 'డాక్టర్ ఆర్నాట్' గారి కొక్కరికిమాత్రము నేననుజ్ఞ యిచ్చినాడను నాహృదయమును దీసి, ద్రావకములో నుంచి, పర్మాలోనుండిన నాభార్య 'మేరియ లూయిసా' కంపవలయును. ఆమెను మిక్కిలి ప్రేమించితి నని జెప్పుడు. ఇక్కడ మీరు జూచినదియు, నాస్థితి నామరణముల గూర్చి సర్వము జెప్పవలసినది. నాయుదరమును బరీక్షించి, విపులముగ రిపోర్టు వ్రాసి, నా కుమారున కివ్వవలయును. పలుమాఱు నాకు గలుగుచుండెడివాంతులచే, నా యుదరకోశము చెడిపోయి యుండునని దలఁచెదను. మాతండ్రిగారికి సంభవించిన రుగ్మతయు నిట్టిదే. పలుమాఱు ఎడతెగనివాంతు లుండుటచే అదేయని సందేహము. మీరు చక్కగ బరీక్షించి నాకుమారుని జూచినపుడు, మీరు కనుగొన్నసంగతులాయనకు జెప్పి, యిపుడే సరియయిన యౌషధముల దీసికొమ్మని జెప్పగోరినాడను. నేను వెళ్లిపోయినయనంతరము మీరు రోమ్‌దేశమునకు బోవుదురు. అక్కడ మా తల్లితోడను, మా కుటుంబీకులతోడను, ఇక్కడి నాస్థితి, నాజబ్బు, యీబండమీద నా ప్రాణము లర్పించుటలు, సర్వముఁ జెప్పవలయును."

ఈమాటల చెప్పి, తిఱుగ మైకములోనుండి ఏమేమో విన బడనిమాటలు తన గొణ్గాడుకొనుచుండెను. యేప్రిలు తే 29 ది నాఁడి త్వరగ క్షీణించుచుండినది. 3-4 గంటలకాలమందు, తనపడకవద్దకు బల్లనొకటి దెప్పించికొమ్మని, మాంతో

లన్ గారికి జెప్పి, 'Versailles' 'వర్సెల్సు' నగరె ట్లుపయోగించవలసినదియుం, పారిసు నగరరక్షణకు జాతీయసైన్య యేర్పాటువిషయమును జెప్పి, రెండుకాగితములను వారి చేత వ్రాయించియుండెను.

మఱునా డుదయమున, చక్రవర్తియుదరముమీద నొకపట్టిని వేయుదుమనిరి. అందువలన ప్రయోజనరహితమనియు, అయినను మీరు నాయెడలజూపు జాగ్రత వాత్సల్యతలకు, కృతజ్ఞతగా నట్లె వేయుడని జెప్పెను ఆదినము విశేష శీతో దకమును త్రాగ గోరుచుండెను. ఆనీరు ఆయన కాప్యాయతగ నున్నందు "బ్రతికితె నేని యీ యుదకముండుచోట నొక శాశ్వతప్రతిష్ఠ జేయుదు" న జెప్పెను.

తాను మరణించినపుడు తనసమాధికి కొద్ది స్థలమిచ్చుటకుగూడ నిష్టపడరేని, తనకళేబరమును కార్సికాద్వీపములో అజేషియోగుడిలో పాలి యుంచమనియు, తనజన్మభూమిలో తనునుంచుటకు యిష్టపడనియెడల, యీ శుద్ధోదకచెలమవద్ద సమాధి నేర్పర్చుడని జెప్పెను.

మేనెల తే 2 ది జ్వరము జాస్తియై లబ్బిబ్బు మాటలాడుచు, సైన్యముల నడిపించునపు డఱచినట్లు, 'పఱుగెత్తు,' 'త్వర' 'జయము' మనలది. అను మొదలగుమాటలనుచుండెను.


మేనెల తే 3 దిన రెండుగంటలకు యొకనిమిషము తెగివివచ్చి, తాను ... వుచున్నాననియు, అందరు తనతోగూడ కష్టము లనుభవించినారనియు, తనను జ్ఞాపకముంచికొమ్మనియు, మాటలు జెప్పుచుండెను. ఆ ఎల అబ్బినిగ్నాలిగారిని పిలిపించికొని మరణశయ్యమీద 'లార్డ్ స్సప్పర్' అను మంత్రోపదేశము నొందెను. కొంచెమునేపు మాట్లాడి నిండ్రించెను. మఱునా డుదయమున నిద్రలేచి, తలుపుదెఱచి గాలి లో రానివ్వుడని సేవకునితో జెప్పెను మేనెల తే 5 ది లోగటిరాత్రి అంతయు వర్షము, చీకటి, గాలివాన, నెపోలియన్ నాటియుండిన చెట్లన్నియు, వేళ్లతో నెగురగొట్టబడి యుండినవి. చక్రవర్తిగారీసంగతి దెలిసికొనునంత స్పృహలేక, పడకలో పొరాడుచుండెను. బిడ్డలందరు చక్రవర్తిగారి కడపటిసందర్శనమునకై వచ్చి చూచి, సములో మరణబాధలోనుండు చక్రవర్తిని జూచిరి. వీ రంతకుముందు నెలరోజుల జూడకుండిరి. ఇప్పటి భయంకరస్థితిజూచి భయపడిరి. అంతట భోరున నేడ్చుచు పడక సమీపించి చక్రవర్తిహస్తముల ముద్దుబెట్టికొని యేడువసాగిరి. అందరు నేడ్చిరి.

బెర్ట్రాండు చిన్నకుమారుడు ఏడ్చి శోషబోయి నేలమీద బడిపోయెను. ఇట్టిస్థితిలో, అప్పటికి 48 రోజులుగ ఖాయిలాలోనుండిన నవుకరొకడు, చక్రవర్తి బాధలోనుండి, తనను బిల్చుచున్నట్లు, తనజ్వర తబ్బిబ్బులలో కలగని, లేచివచ్చి, పడకవద్ద జేరి, ఆయనకుబదులు తాను జచ్చెదననుచుండెను. ఆ రాత్రియంతయును, స్మారకము దప్పి, అప్పుడపుడు ...లో తాను మాట్లాడుచుండెను. "ఫ్రాంసు, 'సైన్యము' 'నాయకుడు' 'జోసపయిన్'" అనుమాటలు వినబడెనట. ఇదియంతయు వుదయము ఆఱుగంటలకాలమప్పుడు జరిగియుండెను. జీవముతో సాయంత్రము ఆఱుగంటలవఱకు వెల్లకిల బరుండియుండి, మియు బాధనొందక, శాంతమయి సంతోషమగు ముఖవర్చస్సుతో సూర్యు డస్తంచుసమయమున నెపోలియన్ యాత్మ యీభూలోకములో నస్తమించి, యగోచర మగులోకముం జేరియుండెను.

తత్‌క్షణమే కళేబరమును యూరపుదేశమునకు గొనిపోవ నుత్తరువు నిప్పించుడని ద్వీపపుగవర్నరు హడ్సన్ లూయిగారిని గోరగ, కళేబరము సెంట్ హెలీనాలోనే యుంచవలసినట్లు అధికారుల యుత్తరువయినదని జెప్పెను. అందరును బ్రతిమాలిరి. కన్నీళ్లు బెట్టిరి. ఏడ్చిరి. వారిబంధువులును మిత్రులును జూడగోరియున్నారని ప్రార్థించిరి. కడకు వారిహృదయమును, యుదరమును యిప్పించుడని మేడెంబెర్ట్రాండుగారు బహు దీనత్వముతో బ్రార్థించినను కరుణ పుట్టదయ్యెను. ఆవల శవపరీక్ష జేసిరి. సమాధికి సిద్ధపరచిరి. వారు ధరించుచుండుపుల దొడగిరి. సన్నిధి సేవకుడు (Valet de chamber) నెపోలియన్ మారెంగోయుద్ధమందు ధరించిన పెద్దచొక్కాయ వారి కాళ్లమీద బఱచెను. యొకవెండి క్రీస్తువిగ్రహమును (Crucifix) వారిహృదయభాగమున నుంచిరి. బలిపీఠమును వారి తలయొద్దనుంచి మతగురువు మంత్రముల చదువుచుండెను.

ఆద్వీపస్థులందరు వారియం దత్యంత గౌరవము గలిగియుండిరి. తే 6 ది మధ్యాహ్నము తే 7 ది నంతయును, అందరును వచ్చి నిశ్శబ్దముగ యాకళేబరమును దర్శించుచుండిరి. తే 8 ది యుదయ మయినది. ఆదినము గాలివానతగ్గి శాంతముగ నుండె. మంచి సముద్రపుగాలి గొట్టుచుండినది. ఆ ద్వీపవాసస్థులందరు నరుదెంచిరి. చక్రవర్తిగారి సేవకులందరు దుఃఖముతో నుండిరి. ఆపగలు 12-30 గంటలకు, వారి దేహముగల శిబికను, నాలుగుగుఱ్ఱములగట్టిన బండిమీద నుంచిరి. ఆ ద్వీపపాలకుడు మొదలగువారు గుఱ్ఱములనెక్కి వెంబడి వచ్చుచుండిరి. ఆద్వీపమందు నెపోలి

యన్ పాఱిపోకుండ గాచియుండుటకు నియమింపబడియుండు సైనిక ... బారులు దీరియుండిరి. ఆడవాండ్రు, బిడ్డలు, జనులు వెంటవచ్చుచుండగ ... మును స్మశానవాసమునకు గొనిపోవుచుండిరి మార్గమధ్యమందు, గుఱ్ఱములు పో... లని ప్రదేశ మొకటియుండినది. అక్కడ పదిరెండుమంది సైనికు లాకళేబర ము... యుండు శిబికనెత్తికొని, సమాధికిం జేర్చిరి. అక్కడ గౌరవార్థఫిరంగులు మ్రో... చుండగ, సమాధి జేసిరి. ఆసమాధిమీద, జనరల్ బోనపార్టి యనిమాత్రము వ్రా... వలసినదేగాని అంతకుమించి యేమియు వ్రాయగూడదని యుత్తరువు అయినట్టు గవర్నరుగారు జెప్పిరి. నెపోలియన్ యింటియుద్యోగులు, చనిపోయినరోజున యీ క్రిందిశాసనముతో నొకరాతిని జెక్కించియుంచిరి. దీనిచే యాసమాధి న... కరించి వందనము లర్పించిరి.



నెపోలియన్

1769 సం॥ ఆగష్టు తే 15 ది అజేషియోలా జననము.

1821 సం॥ మే నెల 5 ది సెంట్ హెలీనాల మరణము. అని మాత్రమే వ్రాయగలిగిరి. ఆ... చనిపోయిననుగూడ శత్రువైరమున కంత... లేదయ్యెగా !



మే నెల తే 27 దిన నెపోలియన్ గారి మిత్రులందరు యాద్వీపమును ... వెళ్లుటకు సిద్ధపడిరి. ఆముందురోజు వారందరు నేకమయి యాసమాధివద్దకు వెళ్లి ... సమాధిమీద పుష్పములర్పించి, అయిదున్నరసంవత్సరముల పర్యంతము వారి...

ష్టము లనుభవించియుండు యామిత్రులు దుఃఖముతో సెలవు గైకొని బయలుదేరిరి.
రు ఆమహాపురుషుని కష్టనష్టములలో తోడునీడలై యుండి, ప్రపంచమందు,
మ భక్తివిశ్వాసములచే శాశ్వతకీర్తిని గడించి, నెపోలియన్ లోకాంతరము నొందిన
నంతరము, యొక యింగ్లీషువారిపడవలో, స్వదేశమునకై బయలుదేరిరి. వీరిలో
-ర్జంట్ హ్యూబర్ట్, (Searjent Hubert) అను మహాపురుషుడుమాత్రము,
కడకు వీగిసమాధియుంగూడ విడిచివచ్చుట కిష్టపడక, ప్రతిదినమును యాసమాధిమీద
పుష్పము లర్పించుచు, ఆనిర్భాగ్యపు కొండమీదనే, 19 సంవత్సరములు యాసమాధిని
కాపుదారి జేయుచు కాలము గడపుచుండెను. అప్పుడు ఫ్రెంచిజనులు, తెలుగ, యీ
నెపోలియన్ చక్రవర్తి కళేబరమును ఫ్రాన్సులోని సీన్ నదీతీరమునకుఁ గొనివచ్చు
కాలమువఱకు నుండి, ఆ కళేబరనుతోగూడ తానును, పారిసునకు వచ్చియుండెను.
ఇట్టిదికదా భక్తివిశ్వాసము.

డెబ్బదియైదవ అధ్యాయము.

(75)

నెపోలియన్ కళేబరము నిప్పించుడని బ్రిటీషువారిని గోరుట. నావలు సెంట్ హెలీనాకు బ్రయాణము సమాధి త్రవ్వుట కళేబర చిత్రము పారిసునకు వైభవముతో గొనితెచ్చుట సీన్‌నదియొడ్డున సమాధి.

అనేకులచరిత్రలు వారిసమాధితో సమాప్తమగును. అయితే నెపోలియన్ చరిత్ర మట్టిదిగాదు. వారి యనంతరమునుగూడ వారి కళేబరాదులగూర్చిన యద్భుతాంశములు జఱిగియున్నవి.

1830 సం॥ జులై మాసమందు, ప్రసిద్ధినొందిన మూడురోజులలో, నెపోలియన్ జ్యోతిషము జెప్పియున్నట్లె, ఫ్రాంసులో బోర్బన్‌ల పదభ్రష్టులజేసి 'లూయి ఫిలిప్పి (Louis Philippe) అను ఆర్లియన్సు ప్రభువునకు, (Duke of Orleans) కిరీ ధారణ గావించియుండిరి. గనుక జనులు నిర్భీతులై, ఆ యక్టోబరుమాసములో నెపోలియన్‌గారి కళేబర మిప్పించుడని, బ్రిటిషు గవర్నమెంటువారి నడుగవలనదిగ, పారిసులోని ప్రతినిధిసభవారికి మహజరుల నంపి, తొందర జేయసాగిరి. అనేలీవిధముగ మనవుల నంపుచుండిరి.

1831 సం॥ జులై తే 8 దిన నెపోలియన్‌గారి శిలావిగ్రహమును యథాస్థానమలంకరింపజేసిరి. 1832 సం॥ జులై 29 దిన, నెపోలియన్‌కుమారుడు 21 సం॥ వయస్సున, ఆస్ట్రియా రాజనగరులో మృతిజెందియుండెను.

1834 సం॥ ఆగస్టు తే 1 దిన 'రాయల్‌హోటల్ ఆఫ్ ది యిన్‌వాలిడ్స్' పురోద్యానమందు నెపోలియన్ విగ్రహమొకటి స్థాపించిరి. ఆసంవత్సరము సెపబరు తే 14 ది, న్యాయసభలోని గొప్పమందిరమందు, నెపోలియన్ చట్టనిర్మాణము డను జ్ఞాపకార్థమయి, వారిపటమును వ్రేలాడగట్టించిరి. నెపోలియన్, తనమర

సనమందు, తనకళేబరము ఫ్రెంచిజనులమధ్య, సీన్ నదీతీరమందు, స్థాపింపవలయు నని వ్రాసియున్నాడని చదువరు లెఱిగియున్నారు. గనుక యిపు డాకళేబరము నప్పించుడని, అఖిలజనులును ఇంగ్లీషుప్రభుత్వమువారిని గోరియుండిరి. నెపోలియన్ సంవత్సరాబ్దికదినమగు, 1840 సం॥ మేనెల తే 5 దిన, ఫ్రెంచిప్రభుత్వమువారు ఇంగ్లండురాణిగారి కొకయుత్తరము వ్రాసిరి. దానికి వారు హర్షించి, ఫ్రాన్సు ఇంగ్లండుమధ్య విరోధాంతమయినట్లు సూచనగ, చక్రవర్తిగారి కళేబరమును దీసి కొనిపోవుటకు తాము సమ్మతించితిమని వ్రాసియుండిరి. ఆలేఖలో నెపోలియన్‌ను సేనానాయకు డనుమాట వదలి, " The Government of Britanic Majesty hopes that the promptness of its answer, may be considered in France as a proof of its desire to blotout the last trace of those national animosities which, during the life of the *Emperor*, armed England and France against each other, * * * చక్రవర్తియని వ్రాసిరి. ఈవిధముగ, నెపోలియన్ సమాధిలో నుండియు, చక్రవర్తి యని ఇంగ్లీషువారిచే బిలువించికొన గలిగెను.

అంతట, ఫ్రాన్సుదేశమునుండి ప్రిన్సు డి జాయిన్‌విల్లి (The brince de Join ville)యనువారు, ప్రభుత్వమువారి యుత్తరువుమేఱకు, రెండు యుద్ధనావలఁ గీసి కొని జనరల్ గోర్గార్డు, జనరల్ బెర్ట్రాండు, కవ్వుంట్ లాస్‌కాస్, గార్లు వెంట రాగా, సెంట్ హెలీనాకు బ్రయాణమయి అక్టోబరు తే 8 దిన జేరి అక్టోబరు తే 15 దితో నెపోలియన్ యాద్వీపమునకు వచ్చి 25 సం॥ లు పరిసమాప్త మగు చుండెను. ఆదినమందు సమాధిని త్రొవ్వ నిశ్చయించిరి. ఆరోజు అర్ధరాత్రికి సరిగ, బ్రిటిష్‌రాచయంత్రజ్ఞులు (Royal Engineers) ఆద్వీపపాలకుని యాజమాన్యము క్రింద, సమాధిని త్రొవ్వ నారంభించిరి తొమ్మిదిగంటలకాలము పనిచేసి బహిరంగ పరచిరి. సమాధిమీద మూతవేయబడినబండ నొక యంత్రసహాయముచే నెత్తి, ప్రార్థనలుజేసి, టోపీలు దీసి, శ్రద్ధాభక్తులతో పాదులోనుండినశిబిక నెత్తి, అందు రకై, నిర్మించియుండు డేరాలోనికి గొనితెచ్చి, నమ్ములై, కొయ్య, సీసము, స ర్వా మూతుశిబికల నొకటొకటిగ దెఱచిరి అంతట కళేబరముమీద గ ప్పయుండు తెల్ల మక్‌మల్‌గుడ్డను దెఱువగ, అందరి కాశ్చర్యముగలుగున శరీరము కొంచమయినను మార్పు జెందకుండెను. నిద్రబోవుచున్న ట్లుండిన... అందరును శోకించిరి. రెండునిమిషము లట్లుంచి, ఆశిబికలన్నియుఁ దిఱుగ మూసి అంతట, పారిసునుండి దెచ్చియుంగు (Ebony) పెట్టెలో నుంచి, దానిని ఓక్ కొయ్యతో జేయబడియుండిన, మఱియొకశిబికలో నుంచిరి. అంతలో, బలమయిన

[illegible] బంధింపబడెను. [illegible] రేవు [illegible] బ్రిటిషు [illegible]

[illegible] చక్రవ [illegible] గౌరవము [illegible] చెప్పవలెను. [illegible]

[illegible] అప్పు [illegible] యుద్ధ [illegible] చెప్ప [illegible] పంపబడి, [illegible] బడెను.

[illegible] చెర్ (Cherburg) [illegible] యుద్ధ [illegible] గౌరవము [illegible] బ్రిటిషు [illegible] infull canon [illegible]

[illegible] చుట్టునుండిరి ప్రిన్స్ [illegible] (Prince de-joinville) [illegible] శవిక పాదభాగమందు [illegible].

[illegible] (Havre) నగరము సమీపించుచుండినవి. [illegible] సూచనలు చెప్పగనే, నగరమంతయు [illegible], గంటలు వాయించువారును, పాటలు [illegible] సమూహముల జాలించికొని, శోకావేశులై నేడ్చువ [illegible] ముసుగు వేయబడి, గంభీరముగు మందగమనముతో నరుదెంచు యా [illegible] నిశ్శబ్దము వహించిరి.

[illegible] 100 మయిళ్లదూరము. ఇక్కడినుండి, సీన్ నదిలో నెక్కి పోవుటకు, యొక చిన్న పొగయోడ సేర్పాటు జేసియుంచిరి. ఈసమయమందు [illegible] కేపాటిలోటును గలుగకుండుటకై, గావలసినంత శ్రీ సంబిధనమును శిల్పనైపుణ్యమును, ఫ్రాంసుజనులు వెచ్చించియుండిరి. 'నర్మియర్' అనుయోడ, [illegible] భాగమందు దారి జూపుచుండెను. దాని వెంబడివచ్చు యోడలో నావికులుండిరి. దీనివెనుక యా రాజకళేబరముం గొనివచ్చు యోడవచ్చినది. దీని వెంబడి పదియోడ [illegible].

[illegible] 10 [illegible], యీ పదమూడుయోడలు సీన్ నదిలో నెక్కి [illegible] పోవుచుండినవి. ఇట్లు బోవునపుడు, నది కిరుప్రక్కల మున్నది [illegible] ప్రముఖులు వడలివచ్చి దర్శించుచుండిరి. ఇట్లు [illegible] పారిసు మధ్య సగముదూరములోనుండు రూయన్ (Rouen) [illegible]. ఈ పురోవృద్ధికై, నెపో [illegible] ఫ్రాంసురాష్ట్రములో ముఖ్య వ్యాపారవర్తకస్థానముగ, జేసి [illegible], రూయన్, హావర్, యీమూడును [illegible] సీన్ నది, [illegible] రాజపథి యగుననియు [illegible] యుండియుండెను. అయితే శత్రువులు [illegible] జేసిరి.

[illegible] గంభీరముగ నడిగితో నీమహానీయుని కళే బరము [illegible] విన్యసించి యుండెను. అక్కడ, లక్షా [illegible] యలంకరించి, బల్లెల నమర్చిరి. గొప్ప

మందిరములు, చప్పరములుగట్టి వాటిగోడలమీద నెపోలియన్ జయించిన యుద్ధప్రములపేర్లు వ్రాసియుంచిరి సీన్ నదియొక్క యీవలియొడ్డునుండి, నావలియొడ్డునకు, వలయాకారమగు నొక మహోన్నత తోరణమును పట్టులో గట్టి, దానితోముపై, బంగారు తేనెటీగల నంటించి యలంకరించిరి. ఈ తోరణనిర్మాణమునకై, ఇరువైవేలగజముల పట్టుగుడ్డలును ముప్పదియారువేల బంగారు తేనెటీగలును పట్టియుండెనట. నదిలో ఇరువంకల బహుచిత్రముగ నలంకరించి, రెండునావలు గౌరవార్థమై యుంచియుండిరి. వీటిమధ్య. యీ రాజకళేబరముం గొనివచ్చెడి యోడలు బోవున ట్లొనర్చియుండిరి ప్రతిచోటను, మూడురంగులజండాల గట్టియుంచిరి.

మధ్యాహ్నములోపలనే, నగరవాసులు, న్యాయవాదులు. న్యాయమూర్తులు, మతగురువులు, జాతీయసైనికులు, విద్యార్థులు, పూర్వయుద్ధములందు గాయపడినసైనికులు, వీరు వారననేల, సర్వజనులు, లక్ష యేబదివేలజనులు వచ్చి, వారివారికి నియమించిన స్థలముల జేరియుండిరి. మధ్యాహ్నసమయమునకు, నిశ్శబ్దముగ, ఆకళేబరముం గొనివచ్చుయోడలు వచ్చినవి. ఆయోడలం జూచి, జనులుపడిన పరితాపదుఃఖముల వ్రాయ సాధ్యముగాదు. జయజయధ్వనులు జేసిరి. గంటలు వాయించిరి. మంత్రములు జదివిరి. వాయిద్యములు వాయించిరి. సైనికులు పుష్పమాలికల నర్పించిరి. యోడలు జనులు జూచుటకై తిన్నగ నడచుచుండినవి. ఈవిధముగ చక్రవర్తి కళేబరమర్యాద జరిగి యుండినవెంటనే, యపుడు చక్రవర్తిగారు వారి ప్రేమాస్పదులయిన జనమధ్యమం దుండుటచే, యికముందు, వారు జీవించియున్నట్లే భావించి, మర్యాదలు జేయవలె నదని, నొకఫిరంగి గాల్చుటమూలముగ దెలియపరచిరి. అప్పటినుండి జీవంతుడై యుండు చక్రవర్తికి జరుగగలమర్యాదలు ఆ శవమునకును జరుపబడుచుండినవి.

ఆసాయంత్రము, యీయోడలు పారిసునకు ప్రయాణమయినవి. తే 14 సాయంత్రము నాలుగుగంట లగునప్పటికి, పారిసునకు నాలుగుమైళ్ళదూరములో సీన్ నదీతీరమునందు పల్లెటూరగు కార్బివో (Courbevoic) కు వచ్చినవి. అక్కడ, నెపోలియన్ ప్రథమపత్నియగు జోసఫయిన్ శిలావిగ్రహ మొకటి, భర్తరాక నాకాంక్షించుచున్నదా యన్నట్లు, నదీతీరమున నుండెను. అక్కడ, రేవు వెంట 150 అడుగుల యెత్తుగలిగి గ్రీకు శిల్పముతో నొకమందిరము గట్టియుంచిరి. అందులో, రాజకళేబరము, రథముమీద నెక్కించువరకును, యుంచుటకై గదిని గట్టిరి. ఈస్థలమందు, సెంట్ హెలీనాలో నెపోలియన్ చక్రవర్తిసమాధిని, యుంచినను, 19 సంవత్సరములకాలము గాచియుండిన 'సర్జంట్ హ్యూబర్ట్' రాజకళేబరముతోగూడ వచ్చి

యుండి వీరును యోడదిగిరి. వెంటనే అందరునాయకులును జనులును, ఆయననుజుట్టి కొని యాలింగనమొనర్చి గౌరవించిరి. ఆరాత్రి, రేవుననుండు సర్వయోడలను, పడవలను, నావలను దీపములతో నలంకరించి కాపుదారి జేయుచుండిరి.

మఱునాడు సూర్యోదయ మయినది. నగరమంతయు జండాలతోడను, తోరణములతోడను యలంకరించిరి. ఆరాజ శవమునుంచ నేర్పాటుగాబడియుండురథము! అయిదుఅంతస్థులు గలదానిగ గట్టిరి. దానిని పట్టుశాలువలు బంగారు నకిషిపనిజేసిన మక్మల్ గుడ్డలతోడను, తివాసులుతో పఱచి నలంకరించిరి. ఆరథమునకు, నాలుగేసి గుఱ్ఱములచాలున, నాలుగువరుసలపొడుగున, 16 గుఱ్ఱములఁ గట్టియుండిరి.

ఆదినము సూర్యోదయమున తొమ్మిదిన్నరగంటలకు, మంత్రములు పఠించి, 24 మంది నావికులు యీ శవికనోడమీదినుండి భూపురముల నెత్తికొని, అక్కడ గట్టబడియుండిన పైబైన శ్రీరసనివాసముగల మందిరమునఁ జేర్చిరి. అక్కడ కొంతసేపుంచి తిరిగి నెత్తికొని, యీరథమునం జేర్చిరి అంతట రథము గదల నారంభించినది. మార్గమున కిరుప్రక్కల, ఫ్రెంచిసేనలు బారులుదీఱి, జోహారు లొనర్చిరి. పారిసు నందలిగంటలు మ్రోగుచుండినవి. వాయిద్యములు వాగుచుండినవి. జనులు పాటలుబాడు వారును, ఏడ్చువారును నై యుండిరి. మార్గమున కిరుప్రక్కల పదిలక్షలజనులకు మించి యుండిరి. ఫిరంగుల గాల్చిరి.

ఇట్లు గొనిపచ్చి (Church of the invalides) జేర్చిరి ఇది యొకరాజభవనముగ నుండెను బంగారు నకిషిపని చేసిన విలువగల మక్మల్ గుడ్డలతో గోడల నలంకరించిరి. యీకట్టడమునకుపైన యొకగుండ్రగోపురము గలదు. ఇయ్యది యెనిమిది స్తంభములమీఁద నమర్చబడి యున్నది. ఈ గోపురముక్రిందనే వారి సమాధిస్థలము.

ఈ భవనపార్శ్వమున, ముప్పదియారువేలజనులు గూర్చొనియుండిరి. ముందరి భాగమున చపకేలో ఆరువేలజను లుండిరి. మధ్యలో మతగురువు లాదిగాగల ప్రముఖు లుండియుండిరి అంతట నెపోలియన్ పూర్వరక్షకసైనికులు 32 మంది నెపోలియను భూపులనుంచికొని వచ్చుచుండగ ప్రిన్స్‌డిజాయిన్ విల్లిగారు ముందు నడచుచుండిరి అందరును లేచి వందనము లర్పించిరి. అక్కడ ఫ్రెంచిప్రభువగు 'లూయీ ఫిలిప్పు' మంత్రులును రాజోద్యోగులును యుండిరి. ప్రిన్స్‌డిజాయిన్ విల్లి రెండడుగులు ముందునకు నడచి, ఫ్రెంచిప్రభువుగారిని సంబోధించి, "ప్రభో, నెపోలియను చక్రవర్తి కళేబరమును తమకు సమర్పించినాడను" అనియనగనే "ఫ్రాన్సు ప్రభుత్వమునే దీసికొన్నాడను." అని ప్రభువు జవాబుజెప్పెను. అంతట మార్షల్ సౌట్

[illegible] నాయకులును బనులును, ఆయననుజుట్టి [illegible] రథమునందు సర్వయోధలను, పడ [illegible] జేయుచుండిరి.

[illegible] రమంతయును జండాలతోడను, తోరణ [illegible] నేర్పాటుగా బడియుండురథము! [illegible] పట్టుశాలువలు బంగారు నకిషిపని జేసిన [illegible] నలంకరించిరి. ఆరథమునకు, నాలుగేసి [illegible] గున, 16 గుఱ్ఱములఁ గట్టియుండిరి.

[illegible] గంటలకు, మంత్రములు పఠించి, 24 మంది [illegible] పురముల నెత్తికొని, అక్కడ గట్టబడియుం [illegible] ముంగిల ముందిరమునఁ జేర్చిరి. అక్కడ కొంతసేపుంచి [illegible] జేర్చిరి. అంతట రథమునదల నారంభించినది. [illegible] ఫ్రెంచిసేనలు బారులుదీఱి, జోహారు లొనర్చిరి. ఫారిసు [illegible] మ్రోగుచుండినవి. వాయిద్యములు వాగుచుండినవి. జనులు పాటలుబాడు [illegible] మార్గమున కిరుప్రక్కల పదిలక్షలజనులకు మించి [illegible]

[illegible] (Church of the invalides) జేర్చిరి ఇది యొకరాజభవన [illegible] మక్మల్ గుడ్డలతో గోడల నలంక [illegible] యొకగుండ్రగోపురము గలదు. ఇయ్యది యెనిమిది స్తంభ [illegible] ఈ గోపురముక్రిందనే వారి సమాధిస్థలము.

[illegible] మున, ముప్పదియారు వేలజనులు గూర్చొనియుండిరి. ముందరి [illegible] లుండిరి. మధ్యలో మతగురువు లాదిగాగల [illegible] నపోలియన్ పూర్వరక్షకసైనికులు 32 మంది [illegible] వచ్చుచుండగ ప్రిన్సుడిజాయిన్ విల్లిగారు ముందు [illegible] పంపినము లర్పించిరి. అక్కడ ఫ్రెంచిప్రభువగు [illegible] రాజోద్యోగులును యుండిరి. ప్రిన్సుడిజాయిన్ విల్లి [illegible] ఫ్రెంచిప్రభువుగారిని సంబోధించి, "ప్రభో, నెపో [illegible] సమర్పించినాడను" అనియనగనే "ఫ్రాన్సు [illegible] ప్రభువు జవాబుజెప్పెను. అంతట మార్షల్ సో [illegible]

మందిరములు, చప్పరములుగట్టి వాటిగోడలమీద నెపోలియన్ జయించిన యుద్ధప్రములపేర్లు వ్రాసియుంచిరి సీన్ నదియొక్క యీవలియొడ్డునుండి, యావలియొనకు, వలయాకారమగు నొక యూన్వ్వాన తోరణమును పట్టుతో గట్టి, యాతోముపై, బంగారు తేనెటీగల నంటించి యలంకరించిరి. ఈ తోరణనిర్మాణమున ఇరువైవేలగజముల పట్టుగుడ్డలును ముప్పదియారువేల బంగారు తేనెటీగలును యుండెనట. నదిలో ఇరువంకల బహుచిత్రముగ నలంకరించి, రెండునావలు గౌరవార్థమై యుంచియుండిరి. వీటిమధ్య. యా రాజకళేబరముం గొనివచ్చెడి యోడబోవున ట్లొనర్చియుండిరి. ప్రతిచోటను, మూడురంగులజండాల గట్టియుంచిరి.

మధ్యాహ్నములోపలనే, నగరవాసులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు మతగురువులు, జాతీయసైనికులు, విద్యార్థులు, పూర్వయుద్ధములందలి గాయపడిన సైకులు, వీరు వా రననేల, సర్వజనులు, లక్ష యేబదివేలజనులు వచ్చి, వారివారికి నిమించిన స్థలముల జేరియుండిరి. మధ్యాహ్నసమయమునకు, నిశ్శబ్దముగ, ఆకళేబరముం గొనివచ్చుయోడలు వచ్చినవి. ఆయోడలం జూచి, జనులుపడిన పరితాపదుఃఖ వ్రాయ సాధ్యముగాదు. జయజయధ్వనులు జేసిరి. గంటలు వాయించిరి. మంత్ర జదివిరి. వాయిద్యములు వాయించిరి. సైనికులు పుష్పమాలికల నర్పించిరి. యోడలు జనులు జూచుటకై తిన్నగ నడచుచుండినవి. ఈవిధముగ చక్రవర్తి కళేబరమర్యా జరిగి యుండినవెంటనే, యపుడు చక్రవర్తిగారు వారి ప్రేమాస్పదులయిన జనమధ్యమ దుండుటచే, యికముందు, వారు జీవించియున్నట్లే భావించి, పట్టాభిమర్యాదలు జేయవల నదని, నొకఫిరంగి గాల్చుటమూలముగ దెలియపఱచిరి. అప్పటినుండి జీవంతుల యుండు చక్రవర్తికి జరుగగలమర్యాదలు ఆ శిబికాసమక్షమున జరుపబడుచుండిన

ఆసాయంత్రము, యీయోడలు పారిసునకు బ్రయాణ మయినవి. తే 14 సాయంత్రము నాలుగుగంట లగునప్పటికి, పారిసునకు నాలుగుమయిళ్లదూరములో సీన్ నదీతీరమునందుండు పల్లెటూరగు కూర్బివో (Courbevoic) కు వచ్చి చేరినవి. ఇక్కడ, నెపోలియన్ ప్రథమపత్నియగు జోసఫయిన్ శిలావిగ్రహ మొకటి, భర్తగారి నాహ్వానించుచున్నదా యన్నట్టు, నదీతీరమున నుండియుండెను. ఇక్కడ, రేఖ వెంబడి 150 అడుగుల యెత్తుగలిగి గ్రీకు శిల్పముతో నొకమందిరము గట్టియుంచిరి. ఇందులో రాజకళేబరము, రథముమీద నెక్కించువరకును, యుంచుటకై దానిని గట్టిరి. ఈమం మందు, సెంట్ హెలీనాలో నెపోలియన్ చక్రవర్తిసమాధిని, యొంటరిగ, 19 సంవత్సరములకాలము గాచియుండిన 'సర్జంట్ హ్యూబర్ట్' రాజకళేబరముతోగూడ వచ్చి

యుండి వీరును యోడదిగిరి. వెంటనే అందరునాయకులును జనులును, ఆయనను జుట్టి కొని యాలింగనమొనర్చి గౌరవించిరి. ఆరాత్రి, రేవుననుండు సర్వయోడలను, పడవలను, నావలను దీపములతో నలంకరించి కాపుదారి జేయుచుండిరి.

మఱునాడు సూర్యోదయ మయినది నగరమంతయు జండాలతోడను, తోరణములతోడను యలంకరించిరి. ఆరాజ శవమునుంచ నేర్పాటుగా బడియుండురథము! అయిదుఅంతస్థులు గలదానిగ గట్టిరి. దానిని పట్టుశాలువలు బంగారు నకిషిపనిజేసిన మక్మల్ గుడ్డలతోడను, లివాసులుతో పఱచి నలంకరించిరి. ఆరథమునకు, నాలుగేసి గుఱ్ఱములచాలున, నాలుగువరుసలపొడుగున, 16 గుఱ్ఱములఁ గట్టియుండిరి.

ఆదినము యుదయమున తొమ్మిదిన్నరగంటలకు, మంత్రములు పఠించి, 24 మంది వాహకులు యీ శిబికనోడమీదినుండి మూపురముల నెత్తికొని, అక్కడ గట్టబడియుండిన పైజెప్పిన గ్రీకుపనితనముగల మందిరమునఁ జేర్చిరి. అక్కడ కొంతసేపుంచి తిఱుగ నెత్తికొని, యారథమునం జేర్చిరి. అంతట రథమంగదల నారంభించినది. మార్గమున కిరుప్రక్కల, ఫ్రెంచిసేనలు బారులుగీఱి, జోహారు లొనర్చిరి. పారిసు నందలిగంటలు మ్రోగుచుండినవి. వాయిద్యములు వాగుచుండినవి. జనులు పాటలుబాడువారును, ఏడ్చువారునునై యుండిరి. మార్గమున కిరుప్రక్కల పదిలక్షలజనులకు మించి యుండిరి. ఫిరంగుల గాల్చిరి.

ఇట్లు గొనివచ్చి (Church of the invalides) జేర్చిరి ఇది యొకరాజభవనముగ నుండెను బంగారు నకిషిపనిచేసిన విలువగల మక్మల్ గుడ్డలతో గోడల నలంకరించిరి. యీకట్టడమునకుపైన యొకగుండ్రగోపురము గలదు ఇయ్యది యెనిమిది స్తంభములమీద నమర్పబడి యున్నది ఈ గోపురముక్రిందనే వారి సమాధిస్థలము.

ఈ భవనపార్శ్వమున, ముప్పదియారువేలజనులు గూర్చొనియుండిరి. ముందరి భాగమున చవికెలో ఆరువేలజను లుండిరి. మధ్యలో మతగురువు లాదిగాగల ప్రముఖు లుండియుండిరి. అంతట నెపోలియన్ పూర్వరక్షకసైనికులు 32 మంది యాశిబికను మూపులనుంచికొని వచ్చుచుండగ ప్రిన్స్‌డిజాయిన్ విల్లిగారు ముందు నడచుచుండిరి అందరును లేచి వందనము లర్పించిరి అక్కడ ఫ్రెంచిప్రభువగు 'లూయిఫిలిప్పి' యును మంత్రులును రాజోద్యోగులును యుండిరి. ప్రిన్స్‌డిజాయిన్ విల్లి రెండడుగులు ముందునకు నడచి, ఫ్రెంచిప్రభువుగారిని సంబోధించి, "ప్రభో, నెపోలియన్ చక్రవర్తి కళేబరమును తమకు సమర్పించినాడను" అనియనగనే "ఫ్రాన్సు పక్షమున నే దీసికొన్నాడను." అని ప్రభువు జవాబుజెప్పెను. అంతట మార్షల్ సౌల్ట్

గారి హస్తములోనుండిన చక్రవర్తిఖడ్గమును ప్రభువందికొని, బెర్ట్రాండుగారి కిచ్చి, "సేనానాయకుడా! యీ మహాప్రఖ్యాతినొందిన చక్రవర్తిఖడ్గమును వారి శిబికమీదనుంచునట్లు నిన్నాజ్ఞాపించితిని" అని చెప్పెను వారు అట్లుంచిరి.

అంతట ఫ్రెంచిరాజును, రాణియు, మంత్రులు, సేనానాయకులు, మరాధిపతులు, మతగురువులు, రాష్ట్రమందలి వివిధశాఖలయుద్యోగులు మొదలగు యనేకవేల జనసమక్షమందు 300 మంది పాటకులు వాయిద్యములు వాయించుచుండగ, చక్రవర్తి యభీష్టప్రకారము సీన్ నదీతీరమందు, ఫ్రెంచిజనమధ్యమున, వారికళేబరము, ప్రపంచ మెన్నడు నెఱిగియుండని అద్భుతచారిత్రముగ పైనజెప్పిన భవనమధ్యమున సమాధిగాబడియున్నది.

1847 సం॥ లో ఫ్రెంచిదేశీయులు తమచక్రవర్తి రక్షణలేక నేకాకిగ సమాధిలోనుండుట కిష్టములేక గాబోలనియన్నట్టు వారియందలి ప్రేమసూచకముగ చక్రవర్తిగారి ప్రాణమిత్రులగు 'జనరల్ బెర్ట్రాండు' 'జనరల్ డ్యూరక్'గార్ల కళేబరములను గూడ వారి సమాధిప్రక్కల సమాధి జేసియున్నవారు.

సమాప్తమ్.



చెన్నపురి 'వావిళ్ల' రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే
శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము:—1929.